# AGE OF EMPIRES

## (B.C.321 To 650A.D.)

## M.A., I Semester, Paper-II


**Lesson Writers**

**Dr.D.Venkateswara Reddy**
Assistant Professor
Dept. of History & Archeology
Acharya Nagarjuna University

**Dr.Konda Srinivasulu (Retd)**
Dept. of History
CSR Sarma College
Ongole, Prakasam

**Dr.J.Krishna Prasad Babu**
Associate Professor
Dept. of History,
D.K.W. Govt. Degree College
Nellore

**Dr.G. Anjaiah**
Associate Professor
Dept. of History
University College of Arts & Social
Sciences, Osmania University, Hyderabad

**Dr.K. Sravan Kumar**
Assistant Professor
Dept. of History
D.K.W. Govt. Degree College
Nellore

**Editor**

**Dr.D.VENKATESWARA REDDY**
Assistant Professor
Dept. of History & Archeology
Acharya Nagarjuna University
Nagarjuna Nagar-522510

**Director**

**Dr.Nagaraju Battu**
M.H.R.M., M.B.A., L.L.M., M.A. (Psy), M.A., (Soc), M.Ed., M.Phil., Ph.D.
Centre for Distance Education
Acharya Nagarjuna University
Nagarjuna Nagar-522510
Phone No.0863-2346208, 0863-2346222, Cell No.9848477441
0863-2346259 (Study Material)
Website: www.anucde.info
e-mail: anucdedirector@gmail.com

M.A.: Age of Empires (B.C. 321 to 650 A.D.)

First Edition: 2021

No. of Copies

(C) Acharya Nagarjuna University

This book is exclusively prepared for the use of students of M.A (History) Centre for Distance Education, Acharya Nagarjuna University and this book is mean for limited circulation only

Published by

**Dr.Nagaraju Battu**

Director

Centre for Distance Education

Acharya Nagarjuna University

Nagarjuna Nagar-522510

Printed at

## *FOREWORD*

***Since its establishment in 1976, Acharya Nagarjuna University has been forging aheadin the path of progress and dynamism, offering a variety of courses and research contributions. I am extremely happy that by gaining 'A' grade from the NAAC in the year 2016, Acharya Nagarjuna University is offering educational opportunities at the UG, PG levels apart from research degrees to students from over 443 affiliated colleges spread over the two districts of Guntur and Prakasam.***

***The University has also started the Centre for Distance Education in 2003-04 with the aim of taking higher education to the door step of all the sectors of the society. The centre will be a great help to those who cannot join in colleges, those who cannot afford the exorbitant fees as regular students, and even to housewives desirous of pursuing higher studies. Acharya Nagarjuna Universityhas started offering B.A., and B.Com courses at the Degree level and M.A., M.Com., M.Sc., M.B.A., and L.L.M., courses at the PG level from the academic year 2003-2004 onwards.***

***To facilitate easier understanding by students studying through the distance mode, these self-instruction materials have been prepared by eminent and experienced teachers. The lessons have been drafted with great care and expertise in the stipulated time by these teachers. Constructive ideas and scholarly suggestions are welcome from students and teachers involved respectively. Such ideas will be incorporated for the greater efficacy of this distance mode of education. For clarification of doubts and feedback, weekly classes and contact classes will be arranged at the UG and PG levels respectively.***

***It is my aim that students getting higher education through the Centre for Distance Education should improve their qualification, have better employment opportunities and in turn be part of country's progress. It is my fond desire that in the years to come, the Centre for Distance Education will go from strength to strength in the form of new courses and by catering to larger number of people. My congratulations to all the Directors, Academic Coordinators, Editors and Lesson- writers of the Centre who have helped in these endeavours.***

***Prof. P. Raja Sekhar***
***Vice-Chancellor (FAC)***
***Acharya Nagarjuna University***

**ACHARYA NAGARJUNA UNNIVERSITY**

**DEPARTMENT OF HISTORY AND ARCHAEOLOGY**

**M.A.: PAPER-II AH 1.2 (COMMON FOR HISTORY AND ARCHAEOLOGY)**

**AGE OF EMPIRES (B.C.321 TO 650 *A.D.)***

Unit-I: The Mauryan empire-Chandragupta I and Bindusara-Asoka and His Dhamma the Mauryan Administrative System-Economic Conditions-Trade-Arts and crafts- Fall of the Mauryan Empire

Unit-II. The Indo and Bactrian Greeks-The kushana Empire-Kanishka II-The Satavahna of Deccan And South India-The Sakas – Kharavela of Kalinga-The Satavahana Imperial Administration Samgam Age.

Unit-III. The Early Guptas and their Rise to Power-Chandragupta I- Samudragupta and the Imperial Expansion-ChandraguptaII-Skandapupta, Budha Gupta and Puru Gupta. The Gupta Administration Beginnings of Feudal Trends-Trends –The Cultural Fluorescence In the Gupta Period-Art and Architecture.

Unit-IV. The Huna Invasions-The Later Guptas-The Mukharis-The Pushyahutis- Harshvardhana-The Chalukyas of Badmi-The Early Pallavas.

Unit-V. Economic and Social Developments-The Mahayana and Vajrayana forms of Buddhism – The Decline of Buddhism-Buddhist contribution to Indian Culture, Art and Architecture the Puranic Theism and the Beginning and Growth of Temple Architecture.

Suggested Readings


1. Basham, A.L. : The Wonder That Was India.
2. Chanmpakalakshmi,R., : Trade, Ideology and Urbanization : South India 300 B.C. to A.D.1300.
3. Chanana, Devraj : Slavery in Ancient India
4. Jha.D.N.(Ed) : Feudal Social Formation in Early India
5. Jha.D.N.(Ed) : Economy and Society in Early India: Issues and Paradigms
6. Maity, S.K. : Economic Life in North India in the Gupta Period 300AD-550AD
7. Majumdar, R.C. et al. (Eds) : History and culture of the Indian People, Vol.III The Classical Age.
8. Sastru, K.A.N.,(Ed) : Comprehensive History of India, Vol.II
9. Majurndar, R.C.(Ed) : A Comprehensive History of India, Vol. III (in two parts)
10. Raychaudhuri, H.C. : Political History of Ancient India (Rev. Edn. with Commentary By Prof. B.N.Mukherji)
11. Sahu, B.P. (Ed.) : Land System and Rural Society in Early India Delhi, Manohar, 1997
12. Sharma, R.S., : Aspects of Political Ideas and Institutions in Ancient India.
13. Sharma, R.S., : Indian Feudalism
14. Sharma, R.S., : Perspectives in Social and Economic History of Early India
15. Sharma, R.S., : Urban Decay in India.c.300-1000.

విషయసూచిక


యూనిట్ - 1

పాఠం - 1 మౌర్య సామ్రాజ్యం

పాఠం - 2 అశోకుడు

పాఠం - 3 అశోకుని ధమ్మ విధానం

పాఠం - 4 కడపటి మౌర్యులు

పాఠం - 5 మౌర్య సామ్రాజ్యపతనం

పాఠం - 6 మౌర్యుల పరిపాలన

పాఠం - 7 మౌర్య యుగ సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులు

యూనిట్ - 2

పాఠం - 8 స్వదేశీ-విదేశీ రాజవంశాలు

పాఠం - 9 కుషాణులు

పాఠం - 10 కనిష్కుడు

పాఠం - 11 శాతవాహనులు

పాఠం - 12 శాతవాహన యుగ ప్రశస్తి

పాఠం - 13 ఛేదివంశం - కళింగ ఖారవేలుడు

పాఠం - 14 సంగం యుగం

యూనిట్ - 3

పాఠం - 15 తొలిగుప్తులు రాజ్యస్థాపన

పాఠం - 16 గుప్త రాజ్యవిస్తరణ

పాఠం - 17 గుప్తుల పరిపాలన

పాఠం - 18 గుప్తుల కాలం నాటి పరిస్థితులు

పాఠం - 19 గుప్తుల కాలం - పురోభివృద్ధి

యూనిట్ - 4

పాఠం - 20 హుణ దండయాత్రలు

పాఠం - 21 బాదామి చాళుక్యులు - యుగ విశేషాలు

పాఠం - 22 ప్రాచీన పల్లవులు

యూనిట్ - 5

పాఠం - 23 మహాయాన, వజ్రయాన బౌద్ధ మత శాఖలు

పాఠం - 24 బౌద్ధమత పతనము

పాఠం - 25 భారతదేశ సంస్కృతి - బౌద్ధమత సేవ

పాఠం - 26 పురాణ కాలము - దేవాలయ వాస్తు నిర్మాణ అభివృద్ధి

ఖండిక - 1

## పాఠం:1

# మౌర్య సామ్రాజ్యం

**1.0 లక్ష్యం:**

మౌర్య సామ్రాజ్య ఆవిర్భావము, ఆధారాలు, చంద్రగుప్త మౌర్యుని రాజ్యవిస్తరణ పరిపాలనా పద్ధతులు వివరించటమే ఈ పాఠం లక్ష్యం.

**విషయక్రమం:**

1.1 ఉపోద్ఘాతం

1.2 ఆధారాలు

1.3 చంద్రగుప్త మౌర్యుడు

1.4 బిందుసారుడు

1.5 సారాంశం

1.1 ఉపోద్ఘాతం:

వాయవ్య భారతదేశంలోని గ్రీకు శాత్రపీలను జయించి విదేశీ పాలనను అంతం చేయటమేకాక ప్రజలను హింసిస్తూ వారిని అనేక బాధలకు గురిచేస్తున్న నందరాజుల నిరంకుశ పాలన నుండి మగధ ప్రజలను విముక్తం చేసి నందరాజ్య శిథిలాలపై మన దేశ చరిత్రలోనే మొట్టమొదటి సువిశాల సామ్రాజ్యాన్ని స్థాపించినవాడు చంద్రగుప్త మౌర్యుడు. ఇతడు స్థాపించిన మౌర్య సామ్రాజ్యం ఉత్తరాన హిమాలయాలు, ఆక్సస్ నది నుండి దక్షిణాన తుంగభద్రనది వరకు విస్తరించింది. దాదాపు భారతదేశాన్నంతా ఏకఛత్రాధిపత్యం క్రిందకు తెచ్చిన ఘనత చంద్రగుప్తునకు దక్కుతుంది. పురాణాలు మౌర్యులు 187 సంవత్సరాలు పరిపాలించారని వివరిస్తున్నాయి.

**1.2 ఆధారాలు:**

మౌర్యుల చరిత్ర రచనకు అవసరమైన ఆధారాలు సమకాలిక రచనల్లోను, మౌర్యుల తరువాత కాలం నాటి రచనల్లోను అపారంగా లభ్యమౌతున్నాయి. ఈ ఆధారాలలో శాసనాలు, వాజ్మయ ఆధారాలు. (స్వదేశీ, విదేశీ రచనలు), భౌతిక అవశేషాలు (నాణేలు, మృణ్మయ పాత్రలు, శిల్ప అవశేషాలు) ప్రధానమైనవి.

**1.2.1 శాసనాలు:**

మౌర్యయుగ చరిత్రను తెలుసుకోవటానికి ఉపయోగపడే శాసనాలలో అశోకుని శాసనాలు, సోహ్ గౌరా తామ్రశాసనం, మహాస్థాన్ శాసనం, దశరథుని నాగార్జుననికొండ శాసనం, రుద్రదాముని జునాగడ్ శాసనం మొదలగునవి ప్రధానమైనవి.

భారతదేశ చరిత్రలో మొట్ట మొదటిసారిగ శాసనాలను జారీ చేసిన చక్రవర్తి అశోకుడు. అశోకుని శాసనాలను పధ్నాలుగు ముఖ్య శిలా శాసనాలు (Rock Edicts), స్తంభ శాసనాలు, (Pillar Edicts), లఘుధర్మ లిపులు (శాసనాలు) (Minor Rock Edicts) అని మూడు రకాలుగా విభజించవచ్చును.

**A. అశోకుని పధ్నాలుగు ముఖ్య శిలా శాసనాలు లభ్యమయిన ప్రదేశాలు**: 1. ఎఱ్ఱగుడి (ఆంధ్ర ప్రదేశ్), 2. గిరినార్ (గుజరాత్) 3. కల్సి (ఉత్తర ప్రదేశ్), 4.కాందహార్ (ఆఫ్ఘనిస్తాన్) 5. మన్ షెహ్రా 6. షాహబాజ్ గర్హి (పాకిస్తాన్) 7. సోపార (మహారాష్ట్ర) 8. జౌగడ 9. ధౌలి (ఒరిస్సా).

**B. లఘు ధర్మలిపులు లభించిన ప్రదేశాలు**: 1. అహోర (ఉత్తర ప్రదేశ్), 2. బహపూర్ (ఢిల్లీ), 3. బైరాట్ (రాజస్థాన్), 4. గావిమఠ్, 5. పాల్కి గుండు, 6. మస్కి, 7. బ్రహ్మగిరి, 8. జతింగరామేశ్వర్, 9. సిద్ధపుర (కర్ణాటక), 10. గుజర్ర, 11. రూపనాధ్ (మధ్య ప్రదేశ్), 12. సస్రామ్ (బీహార్), 13. ఎఱ్ఱగుడి 14. రాజుల మందగిరి (ఆంధ్ర ప్రదేశ్). ,

**C. స్తంభ శాసనాలు లభించిన ప్రదేశాలు**: 1. అలహాబాద్ (ఉత్తర ప్రదేశ్), 2. ఢిల్లీ-తోప్రా (హర్యానా) 3. ఢిల్లీ-మీరట్ (ఉత్తర ప్రదేశ్), 4. నిగలి సాగర్ (నేపాల్), 5. లౌరియనందనగర్, 6. లౌరియ అరరాజ, 7. రామపూర్వ (బీహార్), 8. అమరావతి (ఆంధ్ర ప్రదేశ్), 9. సాంచి (మధ్య ప్రదేశ్) 10. సారనాధ్ (ఉత్తర ప్రదేశ్).

అశోకుని శాసనాల వలన అతని చరిత్రతో బాటు, కళింగ యుద్ధం తరువాత అతనిలో వచ్చిన మార్పు, బౌద్ధమత వ్యాప్తికి అశోకుడు చేసిన కృషి, ప్రజా సంక్షేమానికి అతడు చేపట్టిన కార్యక్రమాలు, ప్రజలను ధర్మానువర్తనులుగా చేయటానికి అశోకుడు చేపట్టిన చర్యలు వివరంగా తెలుస్తున్నాయి. ఈ శాసనాలు ప్రాకృత, గ్రీకు, అరమిక్ భాషలలోను, అరమిక్, గ్రీకు, ఖరోష్టి, బ్రాహ్మి లిపులలోను వ్రాయబడ్డాయి.

**D. బరాబర్ గుహ శాసనాలు**: బీహార్ లో గయకు ఉత్తర దిశలోని ప్రాచీన కాలంలో 'ఖ్యలతిక' పర్వతమని పిలువబడిన బరాబర్ కొండలలోని నాలుగు గుహలలో మూడు గుహలను ఆజీవకుల కొరకు అశోకుడు దానమిచ్చాడు. ఈ కొండలలోని నాగార్జునుని పర్వతంలో అశోకుని మనుమడైన దశరధుడు ఆజీవకులకు మూడు గుహలను దానంగా ఇచ్చినట్లు శాసనాలున్నాయి. బరాబర్ గుహశాసనాలు అశోకుడు బౌద్ధ మతంతో పాటు ఆజీవకులను కూడ ఆదరించినట్లు తెలుపుతున్నాయి.

**E. ఇతర శాసనాలు**: ఉత్తర ప్రదేశ్ లోని గోరఖ్ పూర్ జిల్లాలో లభించిన సోహ్ గౌరా తామ్ర శాసనం, బంగ్లాదేశ్ లోని బొగ్రా జిల్లాలోని మహాస్థాన్ శాసనాలు క్రీ. పూ. మూడవ శతాబ్దం నాటి బ్రాహ్మి లిపిలో ఉన్నాయి. భాష అశోక ప్రాకృతం. అందువలన ఈ శాసనాలు మౌర్య యుగారంభం నాటివని, బహుశా చంద్రగుప్తుని పాలనా కాలానికి చెందినవని భావిస్తున్నారు. సోహ్ గౌరా తామ్ర శాసనం పైనున్న చిహ్నాలు మౌర్య వంశంలోని మొదటి రాజుల విద్దాంక నాణేలపై ఉన్న చిహ్నాలతో సరిపోతున్నాయి. ఈ శాసనాలు క్షామం సంభవించినపుడు తీసుకోవాల్సిన నివారణోపాయాలను వివరిస్తున్నాయి.

మౌర్యల తరువాతి కాలం నాటి శాసనాలలో మౌర్య చరిత్రకు ఉపయోగపడే శాసనాలలో జునాగఢ్ శాసనం ముఖ్యమైనది. మాళవ రాజ్యాన్ని పరిపాలించిన శక క్షాత్రపుడైన రుద్రదాముడు క్రీ.శ. 150 ప్రాంతంలో జారీ చేసిన జునాగఢ్ శాసనం సౌరాష్ట్రం మౌర్య చంద్ర గుప్తుని సామ్రాజ్యంలో ఒక రాష్ట్రమని తెలియజేస్తున్నది. ఈ శాసనంలోని వివరాలను బట్టి పుష్యగుప్తుడు మౌర్య సామ్రాజ్యంలోని సౌరాష్ట్ర పాలకుడని (రాష్ట్రియ), అతడు వ్యవసాయాభివృద్ధికి, నీటి పారుదల సౌకర్యాన్ని కల్పించటానికి సుదర్శన

తటాకాన్ని త్రవ్వించినట్లు తెలుస్తున్నది. అశోకుని కాలంలో అనార్త, సౌరాష్ట్రాలు కలసి ఒక రాష్ట్రమని దాని పై రాష్ట్ర పాలకునిగా యవనరాజు తుషాస్ప ఉన్నట్లు ఈ శాసనం పేర్కొంటున్నది.

**1.2.2 మతవాఙ్మయం**: మతవాఙ్మయ ఆధారాలలో బౌద్ధ, జైన గ్రంథాలు, పురాణాలు మౌర్యుల చరిత్రను తెలుసుకోవటానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

**A. బౌద్ధ వాఙ్మయం**: మతవాఙ్మయ ఆధారాలలో బౌద్ధ వాఙ్మయం మౌర్యుల గురించి ముఖ్యమైన సమాచారాన్ని తెలియజేస్తున్నది. బుద్ధుని పూర్వజన్మల గురించి వ్రాయబడిన జాతక కథల వలన బౌద్ధ యుగం నుండి మౌర్యుల కాలం వరకు అవిచ్ఛిన్నంగా కొనసాగిన సాంఘిక ఆర్థిక పరిస్థితులు, వాణిజ్య సంఘాలు, ప్రజల ఆచారాలు, మత విశ్వాసాలు మొదలగు అంశాలు తెలుస్తున్నాయి.

అశోకావదాన, దివ్యావదాన గ్రంథాలు అశోకుని గురించిన ఎన్నో వివరాలను, అతని చుట్టూ అల్లుకొన్న ఎన్నో గాథలను వివరిస్తున్నాయి. దివ్యావదానం చంద్ర గుప్తుని కుమారుడైన బిందుసారుడు క్షత్రియుడని వర్ణిస్తున్నది. ఈ గ్రంథాలు బిందుసారుని గురించి, అశోకుడు తక్షశిలకు రాజప్రతినిధిగా వెళ్ళి అక్కడ తిరుగుబాటును అణచిన విశేషాలను, అశోకుని బౌద్ధ మత స్వీకరణ గురించి వివరిస్తున్నాయి.

సింహళ దేశ బౌద్ధ గ్రంథాలైన దీపవంశం, మహావంశం, వీటికి వ్యాఖ్యానాలుగా వ్రాయబడిన మహావంశటీక, దీపవంశటీకలు అశోకుడు సింహళానికి బౌద్ధ మత ప్రచారకులను పంపిన అంశాలు. మౌర్య వంశాన్ని గురించిన అనేక విషయాలను విపులంగా ప్రస్తావిస్తున్నాయి. మహాయాన బౌద్ధ గ్రంథమైన 'మంజుశ్రీ మూలకల్పం' కూడ మౌర్యుల గురించి, నందుల గురించిన ఎన్నో ముఖ్యమైన వివరాలను మనకు అందిస్తున్నది.

**B. జైన గ్రంథాలు**: జైన గ్రంథాలలో హేమచంద్రుని 'స్థవిరవలి చరిత్ర' లేక 'పరిశిష్ట పర్వం' అనే గ్రంథం చంద్రగుప్త మౌర్యుని గురించి, అతడు మగధను ఆక్రమించటం, తన జీవిత చివరి కాలంలో జైన మతాన్ని స్వీకరించడం మొదలగు ఎన్నో అంశాలను పేర్కొంటున్నది. ఈ గ్రంథం ప్రకారం మయూర పోషణమే జీవనంగాగల ఒక గ్రామ పెద్ద కుమార్తె చంద్ర గుప్తుని తల్లి. చంద్ర గుప్తుని తండ్రి గురించి కాని, చంద్ర గుప్తుని బాల్యం గురించిన ఎటువంటి వివరాలను జైన గ్రంథాలు తెలియజేయటం లేదు.

**C. పురాణాలు**: పురాణాలలో మౌర్య చక్రవర్తులకు సంబంధించిన కొంత సమాచారం లభ్యమౌతున్నది. పురాణాలు హిందూ మత శాఖల మత బోధనలతోను, ఆయాశాఖల ప్రాబల్యాన్ని ప్రచారం చేసేందుకు ఉద్దేశించబడిన గాథా సంపుటాలయినప్పటికి వాటిలో అతి ప్రాచీన చారిత్రకాధారాలున్నాయి. ఈ పురాణాల సంకలనం క్రీ.శ. నాల్గవ శతాబ్దం నుండి ప్రారంభమైనది. తరువాత కాలంలో జరిగిన ప్రతిలేఖనాలు, ప్రక్షిప్తాలవలన పురాణాలలోని మౌర్యుల పట్టికలలో, రాజుల వరుసక్రమం మారి మౌర్యుల కాలనిర్ణయంలో వివిధ పురాణాలలో భిన్నమైన వివరాలు కన్పిస్తున్నాయి. విష్ణుపురాణం ద్వారా మగధలో నందరాజుల అధికారస్థాపన, తరువాత వారిని కౌటిల్యుని సహాయముతో చంద్రగుప్తుడు ఓడించి రాజ్యాధికారం స్వీకరించడం వంటి వివరాలు తెలుస్తున్నాయి.

**1.2.3 లౌకిక వాఙ్మయం**: లౌకిక సాహిత్య ఆధారాలలో అతి ప్రధానమైన ఏకైక ఆధారము అర్ధశాస్త్రం. చంద్రగుప్త మౌర్యుని ప్రధాన మంత్రి లేదా ఉపద్రష్ట అయిన కౌటిల్యుడు అర్ధశాస్త్ర రచయిత. అయితే ఈ గ్రంథం క్రీ.శ. మూడవ శతాబ్దం తరువాత కాలం నాటిది కాబట్టి మౌర్యుల చరిత్రకు ఆధారంగా అంగీకరించ

కూడదని కొందరు చరిత్రకారుల వాదన. మౌలికంగా అర్థశాస్త్రం మౌర్యుల కాలానికి చెందినదేనని విశ్వసించటానికి అనేక ఆధారాలున్నాయి. అర్థశాస్త్రం తరువాతి శతాబ్దాలలో తరచు ప్రతి లేఖనానికి గురైనది. అనేక సార్లు ఈ గ్రంథాన్ని సంకలనం చేశారు. అయినా కూడ ఈ గ్రంథంలోని మౌలికాంశాలు, మొదటి అధ్యాయాలు మాత్రం చంద్రగుప్త మౌర్యుని కాలానికో లేదా అతని సమీప కాలానికి చెందినవని ఖచ్చితంగా చెప్పవచ్చును. అర్థశాస్త్రంలోని పదాలకు అశోకుని శాసనాలలో కనిపించే పదాలకు మధ్య కనిపించే సామ్యము మౌర్య చక్రవర్తులకు అర్థశాస్త్రంతో వున్న పరిచయాన్ని స్పష్టం చేస్తున్నది. ఆ కాలంలో అమలులో ఉన్న రాజకీయ ఆర్థిక భావాలను విశ్లేషించి వివరించటంలోను, వాటిని సమకాలిక పరిస్థితులకు అన్వయించటంలోను అర్థశాస్త్ర విశిష్టత బోధపడుతుంది. ఈ అన్వయానికి అశోకుని పాలనా విధానానికి, ఆలోచనలకు మధ్య ఎంతో సామ్యం ఉంది. ఈ కారణాల వలన అర్థ శాస్త్రాన్ని మౌర్యుల కాలంనాటి రాజ్యాంగ పద్ధతిని, ఆర్థిక పరిస్థితులను, ఇతర వివరాలకు ప్రధాన ఆధారంగా గ్రహించవచ్చును.

ఇతర సారస్వత ఆధారాలలో క్రీ.శ. 4 వ శతాబ్దానికి చెందిన విశాఖదత్తుని ముద్రారాక్షసం అనే సంస్కృత నాటకం చాణక్యుని సహాయంతో చంద్రగుప్తుడు నందరాజ్యాన్ని కూలద్రోసిన విషయాన్ని వివరిస్తున్నది. కల్హణుని రాజతరంగిణి అశోకుని తరువాత కాశ్మీరులో జలౌకుడు అతని తరువాత దామోదరుడు రాజయినట్లు పేర్కొంటున్నది. సోమదేవుని కథాసరిత్సాగరం, క్షేమేంద్రుని బృహత్కథా మంజరిలలో మౌర్యులకు సంబంధించిన ఐతిహ్యాలు కొన్ని ఉన్నాయి.

**1.2.4 విదేశీ రచనలు**: అలెగ్జాండర్ భారతదేశ దండయాత్రల పర్యవసానంగా ఎంతోమంది గ్రీకులు భారత దేశాన్ని సందర్శించారు. భారతదేశాన్ని గురించిన ఖచ్చితమైన అవగాహన లేకపోయినా మొట్ట మొదటి సారిగ బయటి ప్రపంచానికి భారత దేశాన్ని గురించి తెలియజేసింది వీరే. అలెగ్జాండర్ దండయాత్రలలో అతనితో పాటుగా వచ్చిన నియార్చస్ (Nearchus) సింధు నది నుండి పర్షియన్ గల్ఫ్ వరకు గల ప్రాంతాన్ని పరిశోధించాడు. ఒనిసిక్రిటస్ (Onesicritus) నియార్చస్ తో పాటు సింధునది పరిశోధనలో పాల్గొని సింధునది పరిశోధన, భారతదేశాన్ని గురించి ఒక గ్రంథం వ్రాశాడు. భారతదేశంలో కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం కోసం అలెగ్జాండర్ చే నియుక్తుడైన అరిస్టోబులస్ (Aristobulus) తన రచనల్లో భారతదేశాన్ని గురించిన ఎన్నో వివరాలను పేర్కొన్నాడు.

వీరి తరువాత హెలెనిస్టిక్ రాజ్యాల నుండి మౌర్య సామ్రాజ్యానికి రాయబారులుగా వచ్చిన వారిలో సెల్యూకస్ నికెటార్ రాయబారిగ చంద్రగుప్త మౌర్యుని ఆస్థానంలో ఉన్న మెగస్తనీస్ ప్రముఖుడు. అతని తరువాత రాయబారులుగా వచ్చిన వారిలో బిందుసారుని ఆస్థానంలో చాలా కాలం రాయబారిగా ఉన్న డెమాచుస్ (Deimachus), సెల్యూకస్ నౌకాదళ ఉద్యోగి అయిన పాట్రోక్లస్ (Patrocles), టాలమీ ఫిలడెల్ఫస్ నౌకాదళ ముఖ్యఉద్యోగి అయిన తిమోస్తనీస్ (Timosthenes), డియోనిసియస్ (Dionysius) మొదలగు వారు ముఖ్యులు. కాని మెగస్తనీస్ భారతదేశాన్ని గురించి అందించిన వివరాలకంటే భిన్నమైనవి, కొత్త సమాచారమేదీ వీరి రచనలనుండి లభించటం లేదు. దురదుష్టవశాత్తు మెగస్తనీస్ భారత దేశ విశేషాలను పొందుపరచిన 'ఇండికా' గ్రంథం లభ్యం కావటం లేదు. కాని అతని తరువాత కాలంలోని గ్రీకు రచయితలు తమ గ్రంథాలలో మెగస్తనీస్ 'ఇండికా' లోని కొన్ని విశేషాలను ఉల్లేఖించారు. అటువంటి వారిలో ముఖ్యులు:

1.**స్ట్రాబో** (c 64 BC - 19 A.D): ఇతడు తన గ్రంథంలోని మొదటి అధ్యాయాలలో అలెగ్జాండర్ అనుయాయుల రచనలనుండి, మెగస్తనీస్ ఇండికా నుండి గ్రహించిన వివరాలను పేర్కొన్నాడు. ఇతడు సెల్యూకస్ నికెటార్ చంద్రగుప్త మౌర్యుల మధ్య జరిగిన వివాహ సంబంధం గురించి, చంద్రగుప్తుని స్త్రీ అంగరక్షక దళం గురించిన వివరాలు తెలియజేశాడు.

2. డియోడోరస్ (క్రీ.పూ. మొదటి శతాబ్దం) క్రీ.పూ 36 వరకు జీవించిన ఇతడు మెగస్తనీస్ ఇండికా నుండి కొంత సమాచారాన్ని తనగ్రంథంలో పొందుపరిచాడు.

3. ప్లినీ (క్రీ.శ. మొదటి శతాబ్దం): 'నేచురల్ హిస్టరీ' అనే తన విజ్ఞాన సర్వస్వంలో గ్రీకు రచయితలనుండి, పశ్చిమ దేశాల వర్తకుల నుండి భారతదేశాన్ని గురించి గ్రహించిన వివరాలను వర్ణించాడు.

4. ఎరియన్ (Arrian) (C 130 - 172 A.D): ఇతడు అలెగ్జాండర్ దండయాత్రల గురించి, భారత దేశ భౌగోళిక పరిస్థితులు, సాంఘిక జీవనం, భారతీయ సమాజం మొదలగు విషయాలను నియారచస్, మెగస్తనీస్, ఎరాటోస్తనీస్ (276 - 195 B.C నాటి గ్రీకు భౌగోళిక శాస్త్రవేత్త) రచనల ఆధారంగా విలువైన అంశాలను తన గ్రంథంలో ప్రస్తావించాడు.

5. ప్లూటార్క్ (45 - 125 A.D): ఇతడు అలెగ్జాండర్ జీవితం, భారతదేశాన్ని గురించిన సాధారణ వివరాలతోబాటు చంద్రుగుప్తుడిని ఆండ్రకోటస్ గా పేర్కొని, చంద్రగుప్తుడు అలెగ్జాండర్‌ను కలిసిన విషయాన్ని, చంద్రగుప్తుడు మగధను ఆక్రమించిన తరువాత ఆరు లక్షల సైన్యముతో భారతదేశాన్నంతా జయించినట్లు తెలియజేస్తున్నాడు.

6. జస్టిన్ (క్రీ.శ. 2వ శతాబ్దం): ఇతడు అలెగ్జాండర్ దండయాత్రలు, చంద్రగుప్త మౌర్యుని అధికార స్థాపన, సామ్రాజ్య విస్తరణ గురించి క్రీ.పూ. మొదటి శతాబ్దం నాటి గ్రీకు రచయితల రచనలాధారంగా వివరించాడు. వాయవ్య భారతదేశంలో గ్రీకుల పాలన అంతం చేయటంలో చంద్రగుప్తుడు సాధించిన విజయాన్ని వివరించాడు.

ఈ ఆధారాలే కాకుండా చైనా యాత్రికులైన పాహియాన్, హుయాన్‌త్సాంగ్ లు తమ భారత దేశ పర్యటన సమయంలో మౌర్యుల కాలంలో నిర్మించబడిన అనేక నిర్మాణాలను గురించి ముఖ్యంగా బౌద్ధ కట్టడాలను గురించిన సమగ్ర సమాచారాన్ని తమ తమ గ్రంథాలలో పొందుపరిచారు.

**1.2.5 భౌతిక అవశేషాలు**: పురావస్తు త్రవ్వకాలలో లభ్యమయిన నాణేలు, మృణ్మయ పాత్రలు, శిల్పాలు, పూసలు, జేగురు రంగు మట్టి బొమ్మలు, ఇతర వస్తు సామాగ్రి మౌర్యుల చరిత్ర రచనకు ఉపయోగపడుతున్నాయి.

**A. నాణేలు**: మౌర్యుల కాలం నాటి నాణేలలో విద్దాంక నాణేలు, రజిత శలాక నాణేలు అని రెండు రకాలున్నాయి. భారతదేశం పై బాక్ట్రియన్ గ్రీకులు దండెత్తి వాయవ్య భారతదేశంలో రాజ్యాన్ని ఏర్పరచుకొని నాణేల ముద్రణలో మార్పులు ప్రవేశ పెట్టేంత వరకు ఈ నాణేలు చలామణీలో ఉన్నాయి. పురావస్తు త్రవ్వకాల వలన ఈ నాణేలు వాయవ్య భారతదేశంలోను, గంగా మైదానంలోను, దక్కన్ పీఠభూమి ప్రాంతంలోను లభించాయి. ఈ నాణేలు భారతదేశంలో లభించిన నాణేలన్నింటిలోను ప్రాచీనమైనవి. ఈ నాణేల పై ముద్రించిన చిహ్నాలు మౌర్యుల అధికార లాంఛనాలు.

**B. మృణ్మయ పాత్రలు**: కౌశాంబి, రాజగృహం, పాటలీపుత్రం, హస్తినాపురం, తక్షశిల మొదలగుచోట్ల జరిగిన పురావస్తు త్రవ్వకాలలో లభించిన మౌర్యుల కాలం నాటి మృణ్మయ పాత్రలు ఒక ప్రత్యేక అంశాన్ని సూచిస్తున్నాయి. మౌర్య సామ్రాజ్య ప్రాంతాలలోని పట్టణాలన్నింటిలోను ఉత్తరాది నల్ల మెరుగు ఉన్న మృణ్మయ పాత్రలు (Northern Black Polished ware) దొరికాయి.

**C. శిల్ప అవశేషాలు**: కుమ్రహార్, పాట్నా సమీపంలోని బులందిబాగ్ వద్ద జరిపిన పురావస్తు త్రవ్వకాలలో బయల్పడిన మౌర్యుల రాజప్రాసాదం పారశీకుల పెర్సిపోలిస్ రాజభవన నమూనాతో నిర్మించబడింది. ఇది మౌర్యుల కాలం నాటి వాస్తు పద్ధతులను తెలియజేస్తున్నది.

శిల్ప అవశేషాలలో అశోకుని స్తంభాలు ముఖ్యమైనవి. వీటిలో కొన్ని శాసనాలు లేకుండా జంతు శిల్పంతో కిరీటాలు మాత్రమే కలిగిన స్తంభాలున్నాయి. రాంపూర్వా, బస్రాలలో శాసనాలు లేని ఇటువంటి స్తంభాలున్నాయి. రాంపూర్వాలో ఒక స్తంభం పై ఏక సింహ కిరీటం ఉన్నది. సాంచి, సారనాథ్ లో నాలుగు సింహాలున్న స్తంభ కిరీటాలున్నాయి. ఈ స్తంభాల కిరీటాలలో మూడు భాగాలున్నాయి. స్తంభకాండము పైనున్న కిరీటంలో మొదట అధోముఖ పద్మం, దాని పైన ఫలకం, ఫలకం పైన సింహం లేదా వృషభ శిల్పం. వీటి వలన మౌర్యుల కాలం నాటి శిల్ప సంప్రదాయరీతులను తెలుసుకొనవచ్చును.

### 1.3 చంద్రగుప్త మౌర్యుడు

**ఉపోద్ఘాతము**: వాయవ్య భారతదేశం పై అలెగ్జాండర్ దండయాత్ర జరిగిన కొద్ది కాలం తరువాత చంద్రగుప్త మౌర్యుడు క్రీ.పూ 324లో మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించటం భారతదేశ చరిత్రలో ఒక మహోజ్వల సంఘటన. అలెగ్జాండర్ జయించిన వాయవ్య భారత భూభాగాల పై అతని ప్రతినిధులుగా నియమించబడిన శాత్రపీల పాలన కొనసాగుతుండగా, తూర్పు భారతదేశం పాటలీపుత్రం రాజధానిగా నందవంశరాజైన ధననందుని పాలనలో ఉన్నది. ప్రజాకంటకులు, నిరంకుశులు అయిన నందరాజులలో చివరివాడు ధననందుడు. ఇతడు అధిక పన్నులు, సుంకాలను విధించి ప్రజలను పీడించి వసూలు చేసి ఎంతో ధనాన్ని కూడబెట్టినందున ఇతనికి ధననందుడను పేరు వచ్చింది. పురాణాలు ఇతడిని మహాపద్మనందుడు లేదా మహా పద్మపతి అని వ్యవహరించగా గ్రీకు రచయితలు ఇతడిని అగ్రమెస్ అని పేర్కొన్నారు. ధననందుని అసలు పేరు ఉగ్రసేనుడని, అది రూపాంతరం చెంది గ్రీకుల ఉచ్ఛారణలో అగ్రమెస్ గా మారినట్లు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు.

బౌద్ధ ఆధారాలు, ముద్రారాక్షసం చెబుతున్న కథనం ప్రకారం చివరి నందరాజు ఆస్థానంలో ఉద్యోగి అయిన చాణక్యుడిని నందరాజు అవమానపరచినపుడు చాణక్యుడు నందవంశసమూల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశాడని, తన ప్రతిజ్ఞ నెరవేర్చుకొనుటకు చంద్ర గుప్తుడిని చేరదీసి సకల విద్యలు నేర్పి అతనిచే నంద వంశాన్ని నిర్మూలింపచేయటంతో బాటు వాయవ్య భారత దేశంలోని గ్రీకుల పాలనను అంతం చేయించినట్లు తెలుస్తున్నది.

**1.3.1 తొలిజీవితం**: చంద్రగుప్తుని పుట్టు పూర్వోత్తరాలు, అతని తల్లి దండ్రుల గురించిన అంశాలపై సరిఅయిన ఆధారాలు లేవు. ఇప్పటి వరకు లభ్యమైన ఆధారాలను పరిశీలించినట్లయితే భిన్నాభిప్రాయాలతో కూడిన ఐతిహ్యాలు కనిపిస్తున్నాయి.

పరిశిష్ట పర్వమనే జైన గ్రంథం చంద్రగుప్తుని తల్లి మయూర పోషణమే జీవనంగా ఉన్న ఒక గ్రామ పెద్ద కుమార్తె అనే కథనాన్ని తెలియచేస్తున్నది. చంద్రగుప్తుని తండ్రి గురించి గాని అతని బాల్యం గురించి గాని ఎటువంటి వివరాలను ప్రస్తావించటం లేదు.

విష్ణుపురాణం ప్రకారం మౌర్య పదం ముర అనే పదం నుండి వచ్చినదని, ముర అనే శూద్రస్త్రీ ఒక నందరాజు భార్య అని, ఆమె చంద్రగుప్తుని తల్లి లేదా మాతామహి అని, ఆమె పేరు మీద ఈ వంశం మౌర్యవంశంగా పిలువబడినట్లు వర్ణిస్తున్నది. అయితే ఇదే వాస్తవమైనట్లయితే ముర సంతానాన్ని మౌరేయులని పిలవాలే కాని మౌర్యులని గాదు.

విశాఖదత్తుని ముద్రారాక్షసం నాటకంలో చంద్రగుప్తుడు వృషలుడని, కులహీనుడని సంబోధించబడినాడు. వృషలుడు అనే పదానికి కొందరు శూద్రుడని, మరికొందరు రాజులలో శ్రేష్ఠుడని వ్యాఖ్యానించారు.

బౌద్ధ గ్రంథమైన మహావంశంలో చంద్రగుప్తుడు నేపాలు తరాయి రుమ్మిండై, గోరఖ్ పూర్ జిల్లాలోని కాసియా మధ్య ఉన్న పిప్పల వన గణరాజ్యాన్ని పాలిస్తున్న 'మొరియ' అనే క్షత్రియ తెగకు చెందిన వాడని చెబుతున్నది. మొరియ క్షత్రియగణం బుద్ధుని కాలం నుండి ఉన్నట్లు మహాపరి నిర్వాణ సూత్రం పేర్కొంటున్నది. మొరియ శబ్దం నుండి మౌర్య పదము ఉత్పన్నమైనదనే సిద్ధాంతాన్ని అనేక మంది చరిత్రకారులు అంగీకరిస్తున్నారు.

బౌద్ధ వాఙ్మయం ప్రకారం మొరియ క్షత్రియ తెగకు చెందిన చంద్రగుప్తుని తండ్రి ఒకానొక సరిహద్దు వివాద సందర్భంగా జరిగిన పోరాటంలో మరణించాడని, గర్భవతిగా ఉన్న అతని భార్య రక్షణ కోసం పుష్పపురానికి (కుసుమపురం లేక పాటలీపుత్రం) వలస రాగా అక్కడ చంద్రగుప్తుడు జన్మించాడు. పేదరికంలో ఉన్న చంద్రగుప్తుడ్ని మొదట ఒక పశువుల కాపరి, తరువాత ఒక వేటగాడు చేరదీశాడు. బాల్యంలో చంద్రగుప్తుడు తోటి గ్రామ బాలకులతో ఆటలలో రాజు పాత్రను నిర్వహించేవాడు. నందరాజుచే అవమానింపబడి తన జన్మస్థలమైన తక్షశిలకు వెళ్తున్న చాణక్యుడు సాటి బాలకులతో రాజు పాత్రను పోషిస్తున్న చంద్రగుప్తుడి ప్రజ్ఞా పాటవాన్ని గమనించి తన లక్ష్య సాధనకు చంద్రగుప్తుడే తగిన వాడని తలచి చాణక్యుడు చంద్రగుప్తుడ్ని తనతో తక్షశిలకు తీసుకొని వెళ్ళి అతడికి సకల విద్యలను నేర్పించాడు.

**1.3.2 వాయవ్య భారత విముక్తి**: చంద్రగుప్తుడు తన లక్ష్య సాధనలో భాగంగా నంద వంశం పై తిరుగుబాటు సాగిస్తూనే క్రీ.పూ. 326 - 325 లో అలెగ్జాండర్ ను కలిసినట్లు గ్రీకు రచనల వలన తెలుస్తున్నది. ఈ సమావేశంలో చంద్రగుప్తుడి ప్రవర్తన అలెగ్జాండర్‌కు ఆగ్రహం కలిగించినందున అలెగ్జాండర్ అతడిని వధించమని ఆజ్ఞాపించినట్లు, కాని ఎలాగో చంద్రగుప్తుడు తప్పించుకున్నట్లు గ్రీకు రచయితలు వివరిస్తున్నారు.

చంద్రగుప్తుడు ఏ ప్రాంతంలో ఉంటూ సైన్య సమీకరణను, యుద్ధ ప్రయత్నాలు చేసి తన లక్ష్యాలను సాధించాడో చెప్పడానికి స్పష్టమయిన ఆధారాలు లభించటం లేదు. ఏ రాజు కూడ తన రాజ్యంలో ఇతరులు సైనిక కార్యకలాపాలను నిర్వర్తించటానికి ఖచ్చితంగా అంగీకరించడు. అలా అనుమతించినట్లయితే అది అతని అధికారానికే ప్రమాదం కలిగించే అవకాశం ఉన్నది. అందుచేత చంద్రగుప్తునికి తనదంటూ ఒక రాజ్యముండాలి. లేదా నందుల శత్రురాజు ఎవరైనా అతనికి తన రాజ్యంలో

ఆశ్రయం కల్పించి వుండాలి. కాని మనకు ఇప్పటివరకు లభ్యమయిన ఆధారాలలో ఇటువంటి సూచన లేదు. చాణక్య చంద్ర గుప్తులు వివిధ ప్రాంతాలనుండి సైనిక సమీకరణ చేసి పెద్ద సైన్యాన్ని ఏర్పరచుకున్నట్లు మహావంశం చెబుతున్నది. ముఖ్యంగా పంజాబ్, సింధు ప్రాంతంలో అలెగ్జాండర్ దండయాత్రల సమయంలో అతడిని ఎదిరించిన గణరాజ్యాల సైనికులు తమ రాజులు ఓటమిని పొందటంతో, స్వతంత్ర్యాభిలాషులైన వీరు చంద్రగుప్తుడి సైన్యంలో చేరి వుండటానికి అవకాశమున్నది. ఈ విధంగా ఏర్పడ్డ సైన్యాన్ని గ్రీకు రచయిత జస్టిన్ 'దోపిడి దొంగలని' వర్ణించాడు. అర్ధశాస్త్రం ఐదు వర్గాలనుండి సైన్య సమీకరణ చేయవచ్చునని చెబుతున్నది. అవి. 1. చోరులు, 2. కిరాతకులు మొదలగు మ్లేచ్ఛులు, 3. దారి దోపిడి దొంగలు, 4. ఆటవికులు, 5. శస్త్రోపజీవి శ్రేణులు. అర్ధశాస్త్రం చెప్పిన ప్రకారమే చంద్రగుప్తుడు సైన్య సమీకరణ చేసి ఉండవచ్చును.

చాణక్య, చంద్ర గుప్తులు సాధించవలసిన ఘనకార్యాలు రెండు. అవి గ్రీకుల పాలనలో ఉన్న వాయవ్య భారత దేశాన్ని విముక్తం చేయటం. నందరాజుల నిరంకుశత్వాన్ని నిర్మూలించి మగధను ఆక్రమించడం. తమ లక్ష్య సాధనకు అవసరమైన సైన్యాన్ని పంజాబ్, సింధు ప్రాంతంలో యుద్ధ విద్యలలో ఆరితేరి ధైర్య సాహసాలకు పేరుపొందిన జాతులవారినుండి సమీకరించాడు. జైన, గ్రీకు ఆధారాలను అనుసరించి చంద్రగుప్తుడు మొదట వాయవ్య భారతంలోని గ్రీకుల పాలనను అంతం చేసి ఆ ప్రాంతాన్ని ఆక్రమించాడు. అందుకు వాయవ్య భారత దేశంలోని ఆనాటి రాజకీయ పరిస్థితులు చంద్రగుప్తునికి అనుకూలించాయి. భారతదేశ దండయాత్రల తరువాత స్వదేశానికి తిరిగి వెళ్తున్న అలెగ్జాండర్ మార్గమధ్యంలో అనారోగ్యంతో బాబిలోనియా నగరంలో క్రీ.పూ. 323 లో మరణించాడు. సింధు ప్రాంతం పై అలెగ్జాండర్ ప్రతినిధిగ నియమింపబడిన ఫిలిప్పస్ క్రీ.పూ.324 లోనే హత్యకుగురైనాడు. అలెగ్జాండరు మరణంతో సింధునది పరివాహక ప్రాంతంలోని గ్రీకు ఆక్రమిత రాజ్యాలలో వారి అధికారం నామమాత్రంగా కొనసాగింది.

అటు వాయవ్య భారతదేశంలో గ్రీకుల పాలన పట్ల ప్రజలలో అసంతృప్తి ప్రజ్వరిల్లుటం ప్రారంభమైనది. కాందహార్ లో వీరి పాలనకు వ్యతిరేకంగా ఒక భారతీయుని నాయకత్వంలో తిరుగుబాటు జరిగినది. గ్రీకు శాత్రపి నికనార్ (Nicanor) ను అస్సకనోయి చంపాడు. ఇటువంటి రాజకీయ అశాంతికి, ఘర్షణలకు మాసిడోనియన్లకు ఇతర గ్రీకులకు వున్న విద్వేషాలే కారణం.

ఇటువంటి పరిస్థితులలో ఆ ప్రాంతంలోని రాజ్యాల రాజులైన అంభి, పురుషోత్తముడు, శశిగుప్తుడు మొదలగు వారు తాము గతంలో ఎదుర్కొన్న సమస్యల అనుభవంతో తగిన విధంగా తమ రాజ్యాల పటిష్టతకు ఎటువంటి కృషిచేయలేదు. తత్ఫలితంగా ఈ రాజ్యాలు క్రమముగా విచ్ఛిన్నమౌతున్నందున ఈ ప్రాంతాన్ని ఎవరైనా సులభంగా జయించటానికి అవకాశం ఏర్పడింది. దీనికి తోడు అలెగ్జాండరుకు వారసులు లేనందున అతని సామ్రాజ్యం కోసం అతని సేనానులు కలహించుకొంటున్న కారణంగా భారత దేశంలోని గ్రీకు ఆక్రమిత ప్రాంతాల పై ఎవరూ ప్రత్యేక శ్రద్ధ వహించటానికి వీలు కలుగలేదు. అంతేకాకుండా అలెగ్జాండరు పంజాబ్, సింధు ప్రాంతంలో ఉన్నప్పుడే ఆ ప్రాంత ప్రజలలో విదేశీయులైన గ్రీకు పాలన పై ప్రజ్వరిల్లుతున్న ద్వేషము ఈ సమయానికి పెచ్చు పెరిగింది. ఇటువంటి అనుకూల పరిస్థితిని చంద్రగుప్తుడు చక్కగా వినియోగించుకొని వాయవ్య భారతదేశంలోని గ్రీకులను ఓడించి వారిని తరిమివేసి

పంజాబ్, సింధు ప్రాంతాలను తన స్వాధీనంలోకి తెచ్చుకొన్నాడు. ఆ తరువాత దక్షిణంగా మధ్య భారతం వరకు తన రాజ్యాన్ని విస్తరింపచేసుకొన్న చంద్రగుప్తుడు క్రీ.పూ 313 నాటికి అవంతిని ఆక్రమించాడు. జైన వాఙ్మయ ఆధారాలు కూడ చంద్రగుప్తుని పాలన మగధలో కాక పంజాబ్, అవంతీలలో ప్రారంభమైనట్లు ధృవీకరిస్తున్నాయి.

**1.3.3 మగధ ఆక్రమణ**: వాయవ్య భారతదేశాన్ని గ్రీకు పాలననుండి విముక్తం చేసిన తరువాత చంద్రగుప్తుడు నందరాజు ధననందుడిని ఓడించి మగధను ఆక్రమించుటకు పూనుకున్నాడు. దురదృష్టవశాత్తు చంద్రగుప్తుని మగధ ఆక్రమణ గురించిన స్పష్టమైన వివరాలు తెలియటం లేదు. జైన గ్రంథమైన పరిశిష్ట పర్వం చంద్రగుప్తుడు హిమాలయ పర్వత ప్రాంత రాజైన పర్వతకుని మైత్రిని, సైనిక సహాయాన్ని చాణక్యుని ద్వారా పొంది మగధ పై దండయాత్రకు ఉపక్రమించాడు. సరిహద్దు గ్రామాలను, పట్టణాలను ఆక్రమించటంతో చంద్ర గుప్తుని మగధ రాజ్య ఆక్రమణ ప్రారంభమయ్యింది. బౌద్ధ, జైన ఐతిహ్యాలను అనుసరించి మగధను ఆక్రమించుటకు చంద్రగుప్తుడు రెండు పర్యాయాలు దండెత్తవలసి వచ్చినట్లు తెలియవస్తున్నది. మొదటి దండయాత్రలో సంపూర్ణ విజయం లభించనందున రెండవ దండయాత్ర చేసి మగధను జయించాడు. పరిశిష్ట పర్వం నందరాజును చంద్రగుప్తుడు ప్రాణాలతో వదలినట్లు పేర్కొంటుండగా మిళిందపన్హా మొదలైనవి నందరాజు యుద్ధంలో మరణించినట్లు చెబుతున్నాయి. ఈ ఐతిహ్యాలు పరస్పర విరుద్ధమైన సమాచారం ఇస్తున్నా మనకు తెలుస్తున్న స్పష్టమైన ఫలితం మగధలో నందవంశ పరిపాలన అంతమొందటంతో చంద్రగుప్తుడు మగధ సింహాసనాన్ని అధిష్టించాడు. పాటలీపుత్రంలో మౌర్య వంశపాలన ప్రారంభమైనది.

**1.3.4 సెల్యూకస్ దండయాత్ర**: అలెగ్జాండరు మరణించిన తరువాత అతని సేనానులు క్రీ.పూ 321 సంవత్సరంలో 'త్రిపరడిసస్' (Tripardisus) లో సమావేశమై అతని సామ్రాజ్యాన్ని పంచుకొన్నారు. ఈ సామ్రాజ్య పంపిణీలో పశ్చిమాసియా ప్రాంతం సెల్యూకస్ నికెటార్ కు దక్కినది. బాబిలోనియాలో సింహాసనమధిష్టించిన సెల్యూకస్ నికెటార్ భారతదేశంలో అలెగ్జాండరు జయించిన సింధు, పంజాబ్ తదితర ప్రాంతాలను చంద్రగుప్తుడు ఆక్రమించినందున ఆ ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని తలచాడు. క్రీ.పూ 305 లో భారత దేశం పై దండెత్తి మార్గ మధ్యంలో బాక్ట్రియన్లను జయించి, సింధునదిని దాటి చంద్రగుప్తుడ్ని ఎదుర్కొనుటకు సిద్ధమైనాడు. కాని అదే సమయంలో సెల్యూకస్ మిత్రులయిన కాస్సాండర్ (Cassandar), లిసిమాచస్ (Lysimachus), టాలెమి (Ptolemy) లు ఒక కూటమిగ ఏర్పడి ఆంటిగోనస్ (Antigonus) తో యుద్ధం చేస్తూ సెల్యూకస్ సహాయమర్థించినందున సెల్యూకస్ ఈ దండయాత్రను పూర్తి చేయకుండా అర్ధాంతరంగా వెనుతిరిగి వెళ్ళవలసి వచ్చింది. ఈ కారణం వలన చంద్ర గుప్తునితో యుద్ధం మాని సంధి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడినది. ఫలితంగా పరోపనిసదె (కాబూల్), ఏరియా (హీరట్), గెడ్రోషియా (బెలూచిస్తాన్), అరకోషియా (కాందహార్) ప్రాంతాలను చంద్రగుప్తునికి ఇచ్చి దానికి ప్రతిగా ఆంటిగోనస్ తో యుద్ధంలో ఉపయోగించుటకు 500 గజబలాన్ని సెల్యూకస్ తీసుకొని సంధి చేసుకొన్నాడు. అంతేకాకుండా అపియన్ పేర్కొంటున్న వివరాల ప్రకారం తమ రెండు సామ్రాజ్యాల మధ్య స్నేహ సంబంధాలు మరింత పటిష్టపరచుటకు సెల్యూకస్ చంద్రగుప్తునికి తన కుమారైనిచ్చి వివాహం చేశాడు. ఈ వివాహ ఫలితంగా గ్రీకు రాకుమారై తన పరివారంతో మౌర్య అంత: పురానికి వచ్చింది.

సెల్యూకస్ తన రాయబారిగ మెగస్తనీస్ ను పాటలీపుత్రం పంపాడు. మెగస్తనీస్ తరువాత కూడ గ్రీకు - మౌర్య రాజ్యాల మధ్య మరికొన్ని రాయబారాలు కూడ నడిచాయి. మౌర్య సామ్రాజ్యంలోని విదేశీయుల సంక్షేమాన్ని చూడటం కోసం పాటలీపుత్ర నగర పాలక సంఘంలో ఒక పంచాయతీ ప్రత్యేకంగా ఉండేది. ఆ కాలంలో పాటలీపుత్రానికి విదేశీయులు గణనీయ సంఖ్యలో వస్తుండేవారనే విషయాన్ని ఈ పంచాయితీ ఏర్పాటు సూచిస్తున్నది. మెగస్తనీస్ పాటలీపుత్రంలో రాయబారిగా ఉన్నకాలంలో భారత దేశంలో తాను చూసిన విన్న విశేషాలతో 'ఇండికా' అనే గ్రంథాన్ని రచించాడు. అయితే ప్రస్తుతం ఇండికా గ్రంథం పూర్తిగా లభ్యం కావటం లేదు. అందులో కొన్ని భాగాలు మాత్రమే తరవాత కాలంలోని గ్రీకు రచయితల రచనల్లో ఉల్లేఖించబడ్డాయి.

**1.3.5 దక్షిణ భారత దండయాత్రలు**: చంద్రగుప్తుడు మగధలో తన అధికారం పటిష్టం చేసుకొన్న తరువాత దిగ్విజయ యాత్రలు చేసి తన సామ్రాజ్యాన్ని దక్షిణాన కర్ణాటక వరకు విస్తరింపజేశాడు. గ్రీకు చరిత్రకారుడు ప్లూటార్క్, చంద్రగుప్తుడు ఆరులక్షల సైన్యంతో భారత దేశాన్ని జయించాడని వర్ణించాడు. చంద్రగుప్తునికి 600000 కాల్బలము, 30000 అశ్వికబలం, 9000 గజదళం, ఎన్నో వేల రథాలతో కూడిన అపార సైనిక బలం ఉన్నట్లు మెగస్తనీస్ ఇండికాలో పేర్కొన్నాడు. చంద్రగుప్తుని మనుమడైన అశోకుని శాసనాలున్న ప్రదేశాలను పరిశీలించినట్లయితే అతని సామ్రాజ్యం దక్షిణ భారత దేశంలో కర్ణాటకలోని సిద్ధపురం వరకు వ్యాపించినట్లు తెలుస్తున్నది. అశోకుడు తన శాసనాలలో చోళ, పాండ్య, సతియపుత్ర, కేరళపుత్ర రాజ్యాలను సరిహద్దు రాజ్యాలుగా పేర్కొన్నాడు. అశోకుడు సింహాసన మధిష్ఠించిన తరువాత కళింగ రాజ్యం పైన దండెత్తి ఆ రాజ్యాన్ని జయించాడు. అందువలన మిగిలిన సామ్రాజ్యం అంతా అతనికి వారసత్వంగా సంక్రమించిందేనని స్పష్టమౌతుంది. అశోకుని తండ్రి బిందుసారుడు యుద్ధాలు చేసి ఏ ప్రాంతాన్ని ఆక్రమించిన దాఖలాలు లేవు. కాబట్టి అశోకునికి వారసత్వంగా వచ్చిన సామ్రాజ్యాన్ని నిర్మించిన వాడు చంద్రగుప్తుడే అనుటలో ఎటువంటి సందేహం లేదు.

చంద్రగుప్తుని దక్షిణాపథ దండయాత్రలకు సంబంధించిన సూచన తమిళ వాఙ్మయంలో కన్పిస్తుంది. అహనానూరు, పురనానూరు అనే తమిళ కావ్యాల వలన మౌర్యులు మొహర్ రాజును జయించి కొంకణంనుండి కన్ననూరు మండలం దాటి కొడుగు రాజ్యం మీదుగా తిరునల్వేలి జిల్లాలో పోదియిల్ కొండల ప్రాంతం వరకు తమ రాజ్యాన్ని విస్తరింపజేశారని వర్ణిస్తున్నాయి.

మాళవరాజ్యపాలకుడైన శక క్షాత్రపుడు రుద్రదాముని క్రీ.శ. 150 సంవత్సరాల నాటి జునాగఢ్ శాసనం సౌరాష్ట్రం చంద్రగుప్త మౌర్యని సామ్రాజ్యములో ఒక రాష్ట్రమని తెలియజేస్తుంది. ఈ శాసనం ప్రకారం చంద్రగుప్త మౌర్యని రాష్ట్ర పాలకుడైన (రాష్ట్రీయ) పుష్యగుప్తుడు నీటి పారుదల సౌకర్యాన్ని పెంపొందించుటకు జునాగఢ్ లో సుదర్శన సరోవరాన్ని తవ్వించాడని తెలుస్తున్నది.

ఈ విజయాల వలన చంద్రగుప్తుని సామ్రాజ్యం పశ్చిమాన ఆక్సస్ నది నుండి తూర్పున బెంగాల్ వరకు ఉత్తరాన హిమాలయాల నుండి దక్షిణాన కర్ణాటక వరకు విస్తరించింది.

చంద్రగుప్తుడు సువిశాల సామ్రాజ్యాన్ని స్థాపించుటమేగాక, ఈ సామ్రాజ్య స్థాపనలో అసాధారణ బుద్ధి కుశలతలతో తోడ్పడిన చాణుక్యుని సహాయంతో సమర్ధవంతమైన పాలనా యంత్రాంగాన్ని రూపొందించాడు.

**1.3.6 చివరి దశ**: చంద్రగుప్తుడు తన పరిపాలనా చివరి కాలంలో జైన మతం స్వీకరించినట్లు పరిశిష్టపర్వం ద్వారా తెలుస్తున్నది. ఈ గ్రంథం మగధలో పన్నెండు సంవత్సరాల పాటు క్షామం సంభవించినట్లు పేర్కొంటున్నది. క్షామనివారణోపాయాలను వివరిస్తున్న సోహ్ గౌరా, మహాస్థాన్ శాసనాలు ఈ క్షామాన్ని ధృవీకరిస్తున్నాయి. క్షామం సంభవించటంతో తన కుమారుడైన బిందుసారునికి రాజ్యం అప్పగించి జైనమతాచార్యుడు, తన మత గురువు అయిన భద్రబాహుతో కలసి కర్ణాటకలోని శ్రావణ బెళగొళకు వెళ్ళాడు. శ్రావళ బెళగొళలో చంద్రగుప్తుడున్న కొండను చంద్రగిరి అని, అక్కడున్న జైన దేవాలయాన్ని చంద్రగుప్త బసది అని నేటికి పిలుస్తున్నారు. జైనసనాతన సంప్రదాయం ప్రకారం సల్లేఖనం ద్వారా చంద్రగుప్తుడు మరణించినట్లు జైన గ్రంథాల వలన తెలుస్తున్నది.

**1.3.7 పరిపాలనా కాలం**: చంద్రగుప్తుడు సింహాసన మధిష్టించిన సంవత్సరం గురించి, అతడు రాజ్యపాలనా కాలపరిమితి గురించి చరిత్రకారులలో అనేక అభిప్రాయ భేదాలున్నాయి. మౌర్య వంశం పై పరిశోధన చేసిన రొమిల్లా థాపర్ అభిప్రాయం ప్రకారం చంద్రగుప్తుడు క్రీ.పూ 321 లో రాజ్యా ధికారం చేపట్టి 24 సంవత్సరాలు పాలించి క్రీ.పూ 297 లో మరణించాడు.

**1.4 బిందుసారుడు**

చంద్రగుప్తుడు జైనమత దీక్ష స్వీకరించి రాజ్యత్యాగం చేయటంతో అతని కుమారుడైన బిందుసారుడు క్రీ.పూ.297 లో మగధ సింహాసనమధిష్టించాడు. జైన గ్రంథాలలో ఇతని తల్లి దుర్ధర అని చెప్పబడింది. పురాణాలు ఇతడిని బిందుసారుడని, 'రాజావళీ' కథ అను జైన గ్రంథం ఇతడిని సింహసేనుడని వ్యవహరిస్తున్నది. గ్రీకు రచయితలు ఇతడిని 'అమిత్ర ఖేట్స్' అని పేర్కొన్నారు. అమిత్రఖేట్స్ అనేది అమిత్రఖాద (శత్రుభక్షకుడు) లేక అమిత్ర ఘాత (శత్రు విధ్వంసకుడు) అనే సంస్కృత పదానికి గ్రీకు రూపం.

**1.4.1 పరిపాలనాకాలం**: బిందుసారుడు 25 సంవత్సరాలు పరిపాలించాడని పురాణాలు చెబుతుండగా, బర్మాదేశ బౌద్ధ గ్రంథాలు 27 సంవత్సరాలని, సింహళదేశ బౌద్ధ గ్రంథాలు 28 సంవత్సరాలు పాలనా కాలం అని పేర్కొంటున్నవి. చరిత్రకారులలో ఎక్కవమంది బిందుసారుడు క్రీ.పూ 297 నుండి క్రీ.పూ 272 వరకు 25 సంవత్సరాలు పరిపాలించాడని అంగీకరిస్తున్నారు.

కౌటిల్యుడు కొంతకాలం బిందుసారునికి అగ్రామాత్యునిగా (ప్రధాన మంత్రి) వుండి బిందుసారునికి సామ్రాజ్య రక్షణలో తోడ్పడినట్లు టిబెట్ చరిత్రకారుడు తారానాథ్ రచన వల్ల తెలుస్తుంది. కౌటిల్యుని తరువాత ఖల్లాటకుడు కొంతకాలం బిందుసారునికి ప్రధాన మంత్రిగా ఉన్నాడని ఆ తరువాత రాధాగుప్తుడు ప్రధాన మంత్రియైనట్లు దివ్యావదానం పేర్కొంటున్నది.

బిందుసారుడు తాను పరిపాలించిన 25 సంవత్సరాల కాలంలో అతడు సాధించిన విజయాలు కాని, సామ్రాజ్య విస్తరణకు చేపట్టిన చర్యల గురించి ఎటువంటి వివరాలు లభించడం లేదు.

**1.4.2 తక్షశిల తిరుగుబాటు**: బిందుసారుడు తన కుమారులలో సుసీముడిని తక్షశిలలో రాజప్రతినిధిగాను, అశోకుడిని ఉజ్జయినిలో రాజప్రతినిధిగాను నియమించాడు. సుసీముడు రాజప్రతినిధిగ ఉన్న సమయంలో తక్షశిలలో ప్రజలు తిరుగుబాటు చేశారు. ఆ తిరుగుబాటును అణచడానికి బిందుసారుడు ఉజ్జయినిలో రాజప్రతినిధిగా ఉన్న అశోకుడిని తక్షశిలకు రాజప్రతినిధిగా పంపాడు. సైన్య

సమేతుడైన అశోకుడు తక్షశిల నగరంలో ప్రవేశించకముందే ప్రజలు అతనిని కలిసి తాము రాజప్రతినిధికి గాని, బిందుసారునకు గాని వ్యతిరేకంగా తిరుగుబాటు చేయలేదని ప్రజలను అవమానించి బాధిస్తున్న దుష్ట అమాత్యులకు వ్యతిరేకంగా మాత్రమే తిరుగుబాటు చేశామని మనవి చేసుకొన్నట్లు అశోకావదానం, దివ్యావదానం వలన తెలుస్తున్నది. అశోకుడు తక్షశిలలో పరిస్థితులను చక్కదిద్ది శాంతిని నెలకొల్పి రాజప్రతినిధిగా కొనసాగాడు. తక్షశిలలో రాజప్రతినిధిగా ఉన్న కాలంలో 'ఖశ' రాజ్యాన్ని జయించాడు.

**1.4.3 విదేశాంగ విధానం**: బిందుసారుడు తనకు వారసత్వంగా సంక్రమించిన సామ్రాజ్యాన్ని కాపాడుకొనుటయేకాక తన తండ్రియైన చంద్రగుప్తుని విదేశాంగ విధానాన్నే అనుసరించాడు. స్ట్రాబో అందిస్తున్న సమాచారం ప్రకారం శాండ్రకోట్టోస్ కుమారుడైన అమిత్రఖేట్స్ ఆస్థానానికి సిరియా రాజైన మొదటి ఆంటియోకస్ సోతర్ తన రాయబారిగా డిమేఖస్ (Deimachos) ను, ఈజిప్టు రాజైన రెండవ టాలమీ ఫిలడెల్ఫస్ తన రాయబారిగా డియోనిసియస్ (Dionysios) ను పంపినట్లు తెలుస్తున్నది. .

క్రీ.శ. మూడవ శతాబ్దానికి చెందిన ఎథీనియన్ అను గ్రీకు రచయిత హెగేసాండర్ (Hegesander) రచన ఆధారంగా బిందుసారుడు సిరియా రాజైన మొదటి ఆంటియోకస్ సోతర్ కు మధువును, అత్తిపండ్లు, సోఫిస్ట్ ను పంపమని కోరగా దానికి ఆంటియోకస్ మధువును, అత్తి పండ్లను పంపుతానని, తమ దేశంలో సోఫిష్టులను అమ్మడం, కొనడం చట్టవిరుద్ధమని బదులిచ్చినట్లు వ్రాశాడు.

**1.4.4 మతం**: బౌద్ధ గ్రంథాలలో బిందుసారుని గురించిన ప్రస్తావన ఎక్కువగా కనిపించదు. దానికి కారణం అతడికి బౌద్ధం పట్ల ఎక్కువ ఆసక్తి లేకపోవడమే. దివ్యావదానం బిందుసారుని ఆస్థానంలో పింగళి వత్స అనే ఆజీవక పరివ్రాజకుడు ప్రముఖ స్థానాన్ని సంపాదించినట్లు చెబుతున్నది. ఈ ఆజీవకదైవజ్ఞుడే అశోకుడు జన్మించినపుడు చక్రవర్తి అవుతాడని జోస్యం చెప్పాడు.

**1.4.5 వారసులు**: అశోకుని ఐదవ ముఖ్యశిలాశాసనం ప్రకారం అశోకునకు చాలమంది సోదరీ సోదరులున్నట్లు తెలుస్తుంది. దివ్యావదానం సుసీముడు, విగతాశోకుడు అను ఇద్దరి సోదరుల పేర్లు మాత్రమే పేర్కొంటున్నది. వీరినే సింహళ బౌద్ధ గ్రంథాలు సుమన, తిష్య అని చెబుతున్నది. వీరిలో సుసీముడు అశోకునికి అగ్రజుడు, సవతి తల్లి కుమారుడు.

క్రీ.పూ 272 లో బిందుసారుడు మరణించిన తరువాత అతని కుమారుల మధ్య సామ్రాజ్యాధికారం కోసం నాలుగు సంవత్సరాల పాటు వారసత్వ యుద్ధం జరిగింది. వారసత్వ యుద్ధంలో విజయం సాధించిన అశోకుడు క్రీ.పూ. 269 - 68 లో బిందుసారుని వారసునిగా పాటలీపుత్రంలో రాజ్యాధికారాన్ని చేపట్టాడు.

**1.5 సారాంశము**:

నందరాజులను చాణుక్యుని సహాయంతో వధించి మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించినవాడు చంద్రగుప్త మౌర్యుడు. ఇతడు మౌర్యులలో సుప్రసిద్ధుడు. చతురంగ బలాలతో మౌర్య సామ్రాజ్యాన్ని విస్తరింపజేసినాడు. పరమత సహనం పాటించాడు. జైనమతంను ఆదరించాడు. తాను స్వయంగా స్వీకరించాడు. చరిత్రలో మౌర్యులకు ఒక సుస్థిర స్థానం సంపాదించినవాడు చంద్రగుప్తుడు.

1.6. **మాదిరి ప్రశ్నలు**:

1. చంద్రగుప్త జీవిత విశేషాలు గూర్చి వ్రాయుము?

2. వాయవ్య భారత విముక్తికి చంద్రగుప్తుడు ఏ విధంగా పాటుపడ్డాడు?

3. చంద్రగుప్తుడు భారత్ లో జరిపిన దండయాత్రల గూర్చి వ్రాయుము?

4. బిందుసారుడు గురించి వివరింపుము?

సంక్షిప్త ప్రశ్నలు

1. మగధ ఆక్రమణ గూర్చి వ్రాయుము?

2. సెల్యూకస్ దండయాత్ర గూర్చి వ్రాయుము?

3. చంద్రగుప్తుని చివరి దశను గూర్చి వ్రాయుము?

**డా॥ కొండా శ్రీనివాసులు**

## పాఠం 2

# అశోకుడు

**2.0 లక్ష్యం:**

అశోకుని పేర్లు, బిరుదులు, కాలనిర్ణయం, వారసత్వ యుద్ధం – పట్టాభిషేకం, కళింగయుద్ధం, భౌద్ధమత స్వీకరణ, వ్యాప్తి, మొదలగు అంశాలు వివరించడమే ఈ పాఠం లక్ష్యం.

**విషయక్రమం :**

2.1 ఉపోద్ఘాతం

2.2 అశోకుని పేర్లు, బిరుదులు

2.2.1 కాలనిర్ణయం

2.2.2 రాజప్రతినిధి - తక్షశిల తిరుగుబాటు

2.2.3 వారసత్వ యుద్ధం – పట్టాభిషేకం

2.2.4 కళింగ యుద్ధం

2.2.5 పశ్చాత్తాపం – యుద్ధవిముఖత

2.2.6 బౌద్ధ మత స్వీకరణ

2.2.6 బౌద్ధ మత స్వీకరణ

2.2.7 బౌద్ధ మత వ్యాప్తి

2.2.8 మూడవ బౌద్ధ సంగీతి

2.2.9 మత సహనం

2.2.10 బౌద్ధక్షేత్రాల సందర్శనం

2.2.11 చివరికాలం

2.2.12 ముగింపు

2.4 సారాంశం

**2.1 ఉపోద్ఘాతం:**

క్రీ.పూ. 272 సంవత్సరంలో బిందుసారుడు మరణించిన తరువాత జరిగిన వారసత్వ యుద్ధంలో విజయం సాధించిన అశోకుడు క్రీ.పూ. 269 - 68 లో మగధ సింహాసనమధిష్టించాడు.

భారతదేశాన్ని పరిపాలించిన చక్రవర్తులలోనే కాక ప్రపంచ ప్రసిద్ధి పొందిన వారిలో అశోకుడు సుప్రసిద్ధుడు. అశోకుడు దిగ్విజయయాత్రలు చేసి సామ్రాజ్యం విస్తరింపజేసినందువల్లనే ప్రసిద్ధుడు కాలేదు. అశోకుడు ఒకే ఒక యుద్ధం కళింగ యుద్ధం చేశాడు. ఆ యుద్ధంలో విజయం సాధించి కూడ యుద్ధ విముఖతను ప్రకటించిన మహామనీషి అశోకుడు. ప్రజా శ్రేయస్సుకు ధమ్మ విధానాన్ని రూపొందించి తన పాలనా కాలమంతా ప్రజలను ధర్మానువర్తనులుగా చేసి వారి సంక్షేమం కోసం

పాటుపడిన మానవతావాది అశోకుడు. అశోకుని ఘనతకు అతని అత్యుత్తమ ఆదర్శాలు, సర్వమానవ సంక్షేమానికి అతడనుసరించిన విధానాలు మాత్రమే కారణాలు.

భారతదేశ చరిత్రలో మొట్ట మొదటి శాసనాలను జారీ చేసిన ప్రధమ భారతీయ చక్రవర్తి అశోకుడు. ఈ శాసనాలు బ్రాహ్మి, ఖరోష్ఠి, గ్రీకు, అరమిక్ లిపులలో ఉన్నాయి. అశోకుని శాసనాలు, భారతదేశ బౌద్ధ గ్రంథాలు, సింహళదేశ గ్రంథాలు అశోకుని చరిత్రను తెలుసుకోవటానికి ఆధారాలు.

**2.2 పేర్లు, బిరుదులు**: అశోకుని శాసనాలు దేవానాంప్రియ అని, ప్రియదర్శి అనే అతని బిరుదులను పేర్కొంటున్నాయి. మస్కీ శాసనంలో మాత్రమే 'దేవానాంప్రియ అశోక' అని గుజర్ర శాసనంలో 'ప్రియదర్శిరాజా అశోక' అని ఉంది. అశోకుని పూర్తి బిరుదు దేవానాంప్రియ ప్రియదర్శి రాజా అశోకుడు. దేవానాం ప్రియ బిరుదుకు దేవతలకు ప్రియమైన వాడు అని, ప్రియదర్శి అనగా సుందర రూపం గలవాడు ధర్శనీయుడు అని అర్థం. అశోకుడు తన ఎనిమిదవ శిలాశాసనంలో తనకు పూర్వం పరిపాలించిన రాజులకు దేవానాం ప్రియ బిరుదున్నట్లు ప్రస్తావించాడు. చంద్రగుప్తునకు, అశోకుని మనుమడైన దశరధుడికి కూడ దేవానాం ప్రియ బిరుదున్నది. పురాణాలు అశోకవర్ధనుడని ఇతడిని వ్యవహరిస్తున్నాయి. అందువలన అశోక అనేది పేరు అని ప్రియదర్శి పట్టాభిషేక సమయంలో వాడిన బిరుదుగాను దేవానాం ప్రియ అనేది మౌర్యులు సర్వసాధారణంగా వాడిన రాజబిరుదని తెలుస్తున్నది.

**2.2.1 కాలనిర్ణయం**: బిందుసారుడు మరణించిన తరువాత అతని కుమారుల మధ్య మగధ రాజ్య సింహాసనానికై వారసత్వ యుద్ధం నాలుగు సంవత్సరాలపాటు జరిగింది. ఈ వారసత్వ యుద్ధంలో అశోకుడు విజయాన్ని సాధించి పట్టాభిషేకం చేసుకొన్నాడు. వారసత్వ యుద్ధం గురించి, నాలుగు సంవత్సరాల అరాచకత్వాన్ని గురించి సింహళ గ్రంథాలు వివరిస్తుండగా పురాణాలు ఎటువంటి సమాచారాన్ని ఇవ్వటం లేదు. మహావంశం "రాజ్యాధిపత్యాన్ని సాధించిన నాలుగు సంవత్సరాలకు అశోకుడు పాటలీపుత్ర నగరానికి చక్రవర్తిగా పట్టాభిషేకం జరుపుకొన్నాడు" అని పేర్కొంటున్నది. బౌద్ధ గ్రంథాలు అశోకుని రాజ్యాభిషేకం బుద్ధుని మహాపరినిర్వాణానంతరం 218 సంవత్సరాలకు జరిగినట్లు చెబుతున్నాయి. అశోకుని పదమూడవ శిలాశాసనంలో లభిస్తున్న సాక్ష్యం అశోకుని కాలనిర్ణయానికి ముఖ్యమైన ఆధారం. ఈ శాసనంలో అశోకుని సమకాలికులైన ఐదుగురు గ్రీకు రాజులు అంతియోక, తులమయి, అంతికిని, మాగసుల పేర్లు ప్రస్తావించబడ్డాయి. వీరిలో అంతియోకస్ సెల్యూకస్ నికెటార్ మనుమడు సిరియా రాజైన రెండవ యాంటియోకస్ థియోస్ (క్రీ.పూ. 261 - 246), తులమయి ఈజిప్ట్ రాజయిన రెండవ టాలెమి ఫిలడెల్ఫస్ (క్రీ. పూ. 285 - 247), మూడవ రాజు అంతికిని మాసిడోనియా పాలకుడైన యాంటి గోనస్ గొనతాస్ (క్రీ.పూ 276 - 239) గను, నాల్గవ రాజు మాగసు సైరీన్ రాజైన మగస్ ( క్రీ. పూ 300 - 250), గాను గుర్తిస్తున్నారు. ఇక చివరి రాజైన అలక సుందరుడు కొరింత్ పాలకుడైన అలెగ్జాండర్ (క్రీ.పూ. 252 -244) లేదా ఎపిరస్ రాజైన అలెగ్జాండర్ (క్రీ.పూ 275 - 255) కావచ్చునను అభిప్రాయాలున్నాయి. శాసన శైలిని బట్టి అందులోని అంశాల ప్రకారం పదమూడవ శిలాశాసనాన్ని అశోకుడు తన 14 వ రాజ్య సంవత్సరంలో జారీ చేసినట్లు చరిత్రకారులు నిర్ణయిస్తున్నారు. గ్రీకు రాజుల పరిపాలనా కాలాన్ని బట్టి, అశోకుని 14 వ శిలా శాసనం జారీ చేసినది క్రీ.పూ 254లో అని ఈ శాసన ఆధారంగా అశోకుడు క్రీ.పూ. 268 లో పట్టాభిషేకం చేసుకొన్నట్లు చరిత్ర కారులు నిర్ణయించారు.

బిందుసారుడు క్రీ.పూ 272 లో మరణించిన తరువాత జరిగిన నాలుగు సంవత్సరాల వారసత్వ యుద్ధంలో విజయం సాధించి అశోకుడు పట్టాభిషేకం చేసుకొన్నాడు.

**2.2.2 రాజప్రతినిధి - తక్షశిల తిరుగుబాటు**: అశోకుడు అవంతీ రాష్ట్ర రాజప్రతినిధిగా కొంతకాలం ఉజ్జయినిలో ఉన్నాడు. రాజప్రతినిధిగా సమర్ధుడైన సైన్యాధిపతి అని, రాజనీతిజ్ఞుడని, పరిపాలనాదక్షుడని ఋజువు చేసుకొన్నాడు. అశోకుడు ఉజ్జయినిలో రాజప్రతినిధిగా ఉన్న సమయంలో తక్షశిల పౌరులు దుష్టామాత్యుల దుర్మార్గాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. తక్షశిలలో రాజప్రతినిధిగా ఉన్న సుసీముడు ఆ తిరుగుబాటును అణచలేకపోయాడు. అందువలన బిందుసారుడు అశోకుడ్ని తక్షశిల తిరుగుబాటు అణచుటకు తక్షశిల రాజప్రతినిధిగ నియమించి సైన్యసమేతంగా పంపినట్లు అశోకావదానం తెలుపుతుంది. తక్షశిల తిరుగుబాటును అణచడంలోను, ఉజ్జయినిలో రాజప్రతినిధి పదవిని సమర్ధవంతంగా నిర్వహించటం తన శక్తి సామార్థ్యాల పై అశోకునికి నమ్మకం కలిగింది. ఈ ఆత్మ విశ్వాసమే అశోకుడిని రాజ్యాన్ని ఆక్రమించే ప్రయత్నానికి ప్రేరేపించి ఉంటుంది. అశోకుడు మౌర్య సింహాసనానికి వారసుడు కాదు. బిందుసారుని జ్యేష్ఠ కుమారుడైన సుసీముడే వారసుడు. ఆ విషయము దివ్యావదానంలో స్పష్ఠంగా చెప్పబడింది. పింగళవత్స అనే ఆజీవిక మహర్షి బిందుసారునికి అతని కుమారులలో అశోకుడే సమర్ధుడని, అతడే మౌర్య సింహాసనాన్ని ఆక్రమించటంలో విజయాన్ని సాధించగలడని జోస్యం చెప్పినట్లు దివ్యావదానం వివరిస్తున్నది.

**2.2.3 వారసత్వ యుద్ధం - పట్టాభిషేకం**: బిందుసారుడు తన మరణకాలంలో సుసీముడే రాజుగా నిర్ణయించాడని కాని మంత్రులు దానికి విరుద్ధంగా అశోకుడ్ని రాజుగా చేసినట్లు, ఈ ప్రయత్నంలో బిందుసారుని ప్రధాన మంత్రి రాధాగుప్తుడు ఎక్కువ సహాయ పడినట్లు దివ్యావదానం చెబుతుంది. సింహళ దేశ బౌద్ధ గ్రంథాలైన దీపవంశం, మహావంశాలు అశోకుడు తన 99 మంది సోదరులను వధించి రాజ్యాధికారం చేపట్టాడని పేర్కొంటున్నాయి. కాని అశోకుడు జరిపిన ఈ హత్యాకాండకు ఇతర సాక్ష్యాలేవీ లేవు. అంతేకాక అశోకుడు తరువాత కాలంలో జారీ చేసిన తన శాసనాలలో తన సోదరీ సోదరులను, వారి కుటుంబాల పట్ల ఎంతో బంధుభావాన్ని వ్యక్తపరచాడు. అందువలన అశోకుడు బౌద్ధ మతాన్ని స్వీకరించిన తరువాత అతనిలో వచ్చిన పరివర్తనకు కారణం బౌద్ధ మతం గొప్పతనమేనని ప్రచారం చేయటానికి బౌద్ధ గ్రంథాలు ఇటువంటి కథను సృష్టించినట్లు చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. అందువలన 99 మంది సోదరుల హత్యాకాండను ఊహాకల్పితమని త్రోసిపుచ్చ వచ్చును. ఈ కథనం ప్రకారం బిందుసారుని మరణం తరువాత సింహాసనం కోసం జరిగిన వారసత్వ యుద్ధంలో అశోకుడు తన అన్న సుసీమునితో బాటు ఇతర సోదరులను వధించి ఉండటానికి అవకాశం ఉన్నది. బౌద్ధ మత స్వీకారానికి అశోకుడు నీతి నియమాలు లేని దుష్టునిగా చిత్రించడమే ఆ వాఙ్మయ లక్ష్యమైనందున బౌద్ధ గ్రంథాలలో అశోకుని సోదరుల సంఖ్యను గురించిన అతిశయోక్తి చోటు చేసుకుంది.

**2.2.4 కళింగ యుద్ధం**:- అశోకుని పరిపాలనా కాలంలో జరిగిన ముఖ్య సంఘటన అశోకుని కళింగ యుద్ధము, కళింగ దేశ ఆక్రమణ. అశోకుని 9 వ రాజ్య పాలనా సంవత్సరంలో అనగా క్రీ.పూ. 260 లో కళింగ యుద్ధం జరిగినట్లు అశోకుని 13 వ శిలా శాసనం పేర్కొంటున్నది. అశోకుడు కళింగ రాజ్యం పై దాడి చేయటానికి ప్రత్యేక కారణాలున్నాయి. అశోకుడు సింహాసనమధిష్ఠించే నాటికి మౌర్య సామ్రాజ్యం దక్షిణాన

కర్ణాటకలోని సిద్ధాపురం వరకు వ్యాపించింది. కళింగ రాజ్యం స్వతంత్ర రాజ్యంగానే ఉన్నది. సామ్రాజ్య తూర్పు తీరంనుండి సింహళం, బర్మా, ఆగ్నేయ ఆసియా దేశాలకు వాణిజ్యం విస్తృతంగా జరుగుతుండేది. మహానది, గోదావరి నదుల మధ్య కళింగ దేశం కీలక స్థానంలో వ్యాపించి ఉండడంవల్ల కళింగ రాజ్యం దక్షిణ దేశాల మధ్యనున్న వాణిజ్యాన్నే కాక సముద్రం ద్వారా జరిగే విదేశీ వాణిజ్యాన్ని కూడ. హస్తగతం చేసుకొన్నది. ఉత్తర దక్షిణాపథాల మధ్య ఉన్న భూమార్గాలు నదీలోయలను అనుసరించి కళింగ రాజ్యం నుండి వెళ్తున్నాయి. కళింగ రాజ్యం శత్రువుల చేతిలో ఉన్నట్లయితే ఈ మార్గాలకు ఆటంకం ఏర్పడుతుంది. ఇటువంటి కీలక ప్రాంతంలో ఉన్న కళింగ రాజ్యాన్ని మౌర్య సామ్రాజ్య ఆర్థిక వాణిజ్యాభివృద్ధి ప్రయోజనాన్ని ఆశించి ఆరాజ్యాన్ని ఆక్రమించుటకు అశోకుడు కళింగ పై దండయాత్రకు పూనుకొన్నాడు.

**2.2.5 పశ్చాత్తాపం - యుద్ధవిముఖత**: అశోకుడు కళింగ యుద్ధంలో విజయం సాధించాడు. కాని యుద్ధం వలన జరిగిన అపార ప్రాణనష్టం, ప్రజలు పడిన బాధలు గమనించిన అశోకుడు 13 వ శిలా శాసనంలోనే తన విచారాన్ని, పశ్చాత్తాపాన్ని ప్రకటించాడు. క్షణికమైన భావోద్వేగంతో జరిగిన స్వయంకృతాపరాధాన్ని గుర్తించిన అశోకుడు పడిన పశ్చాత్తాపం అర్ధవంతము, గాఢమైన అనుతాపము ఆ శాసనంలో ధ్వనిస్తుంది.

"ఈ కళింగ యుద్ధంలో లక్షాయాభై వేల మంది బందీలైనారు. లక్షకు పైగా సైనికులు మరణించారు. అంతకంటే ఎన్నో రెట్లు ప్రజలు నశించారు. ఈ మారణహోమం జరిగిన తరువాత కళింగను తన సామ్రాజ్యంలో కలుపుకోవడం జరిగింది. కళింగ యుద్ధంలో జరిగిన ప్రాణ నష్టానికి దేవానాంప్రియుడు పశ్చాత్తప్తుడైనాడు. యుద్ధం, ఆ కారణంగా సంభవించే మారణహోమాలు, దు:ఖం, జన సంక్షోభం, బందీలైన వారి ఆర్తనాదాలు విన్న దేవానాంప్రియుని మనస్సు వేదనతో నిండిపోయింది. ఆ రాజ్యంలో నివసిస్తున్న సాధారణ ప్రజలు, బ్రాహ్మణులు, శ్రమణులు, ఇతర మతాల వారు, తల్లి దండ్రులు, గురువులకు శుశ్రూష చేస్తూ, బంధుమిత్ర, సహచర, దాస, భృత్యుల పట్ల వాత్సల్యంతో ప్రవర్తించే గృహస్తులు కూడ హింసకు, దుర్మరణానికి గురికావడం దేవానాంప్రియునకు మరింత దు:ఖం కలిగించింది. పైశాచికమైన యుద్ధ ప్రభావాన్ని తప్పించుకొన్న అదృష్టవంతులలో కూడ ప్రేమాభిమానాలు క్షీణించాయి. మిత్రులకు, సహచరులకు, బంధువులకు కలిగిన బాధలకు వారు కూడ దు:ఖిస్తున్నారు. ఈ విధంగా ప్రజలంతా అనుభవిస్తున్న దు:ఖం దేవానాంప్రియుని మనోవేదనను పెంచింది".

ఈ మనోవేదన ఫలితంగా అశోకునిలో కలిగిన వినూత్న భావాలను కళింగ ప్రజానీకానికి తన శాసనం ద్వారా తెలియపరిచాడు. "ఇక ముందెప్పుడూ యుద్ధాలు చేయను; ఆటవికులతో సహా సమస్త ప్రజలతో సామరస్యంగా మెలుగుతాను. నా సామ్రాజ్యంలోనే గాక ప్రపంచమందంతటా ప్రజలు సత్క్రియలు చేయడానికి ప్రోత్సహించబడే ధర్మాన్ని వ్యాపింపజేయడమే నా జీవిత పరమావధి, దీని ఫలితంగా ప్రజలందరు అహింసాపరులు, స్వార్థరహితులు అయి సత్ప్రవర్తనను, నమ్రతను పాటించి సుఖిస్తారని నా విశ్వాసం".

తన ఈ వినూత్న భావాలను ఆచరణలో పెట్టడానికి అశోకుడు తన జీవితకాలమంతా కృషి చేశాడు. యుద్ధాల ద్వారా లభించే విజయాలను విస్మరించి ధర్మబోధనల ద్వారా సాధించే ధర్మ విజయాలను జీవిత లక్ష్యంగా నిర్ణయించుకొన్నాడు. తన పుత్రులు, పౌత్రులు కూడా ఈ ఆశయాలను

లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని పరిపాలన చేయాలని, తమ జీవన విధానాన్ని రూపొందించుకోవాలని ఉద్బోధించాడు.

**2.2.6 బౌద్ధ మత స్వీకరణ**:- కళింగ యుద్ధానంతరం అశాంతితోను, ఆవేదనతోను ఉన్న అశోకునికి బౌద్ధం ఉపశమనం కలిగించింది. కళింగయుద్ధం ముగిసిన అనతికాలానికే అశోకుడు ఉపగుప్తుడనే బౌద్ధాచార్యుని వద్ద బౌద్ధ మత దీక్షను స్వీకరించాడు. అశోకుడు తన జీవితంలో కొంతకాలంపాటు యదార్ధంగా బౌద్ధ భిక్షువైనాడని కొందరు చరిత్రకారుల అభిప్రాయం. మరికొందరభిప్రాయంలో అతడిది 'భిక్కుగటిక' దశ అనగా ఉపాసక, భిక్కు దశలకు మధ్య దశ. గృహస్థాశ్రమంలో ఉంటూ కొన్ని సమయాలలో భిక్కుగటిక విహారాలలో ఉంటుండేవాడు. కొందరు అశోకుడు బౌద్ధుడు కాదని బ్రాహ్మణ మతస్థుడైన హిందువేనని వాదిస్తున్నారు. కాని అశోకుని శాసనాలనుండి లభ్యమయ్యే ఆధారాల వలన అతడు బౌద్ధ మతం స్వీకరించినట్లు స్పష్టమౌతుంది.

**2.2.7 బౌద్ధ మత వ్యాప్తి**: అశోకుని మొదటి లఘుశాసనం (Minor Rock Edict) లో అశోకుడే స్వయంగా ఆ శాసనాన్ని రూపొందించినట్లు, అశోకుడు తాను రెండు సంవత్సరాల క్రితం ఉపాసకుడైనానని, మొదటి సంవత్సర కాలం బౌద్ధ ధర్మాచరణానికిగాని, వ్యాప్తికి గాని తగిన విధంగా పాటుపడలేదని, సంఘంలో ప్రవేశించి, బౌద్ధ ధర్మాన్ని పాటించి సంవత్సరం పైగా అయినట్లు చెప్పుకొన్నాడు. బాబ్రా శాసనంలో బుద్ధుడు, ధర్మము, సంఘములపట్ల తన విశ్వాసాన్ని ప్రకటించి, బౌద్ధ ధర్మాన్ని తాను అంగీకరించినట్లు అశోకుడు పేర్కొన్నాడు. బౌద్ధ మత స్వీకరణ తరువాత అశోకుడు బౌద్ధ మత వ్యాప్తికి, అభివృద్ధికి కృషిచేయడమేకాక తాను స్వయంగా రూపొందించిన ధమ్మ (ధమ్మ అనేది ధర్మ అనే సంస్కృతపదానికి ప్రాకృతరూపం) విధానాన్ని కూడ తన సామ్రాజ్యంలోను, పొరుగున ఉన్న ఇతర రాజ్యాలలోను ప్రచారం చేశాడు. తన ధమ్మ శాసనాలను దేశమంతటా అనేక ప్రాంతాలలో ముఖ్యంగా జనసమ్మర్ధం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో, బౌద్ధ క్షేత్రాలలో, ప్రధాన రహదారుల కూడలి ప్రదేశాలలోను నెలకొల్పాడు. బౌద్ధ మత వ్యాప్తికి. ధమ్మ ప్రచారానికి ఎన్నో విధాలుగా కృషి చేశాడు. అశోకుడు దేశంలో వివిధ ప్రాంతాలలో 84000 స్థూప, విహారాలు నిర్మించినట్లు బౌద్ధ గ్రంథాలు తెలుపుతున్నాయి.

అశోకుడు పట్టాభిషేకానంతరం పది సంవత్సరాలకు అంటే క్రీ.పూ. 259 -258 లో గయకు వెళ్ళి బోధి వృక్షాన్ని దర్శించాడు. ఆ తరువాత క్రీ.పూ. 257 - 256 సంవత్సరాలలో 256 రోజులు ధర్మయాత్ర చేసి తన సామ్రాజ్యం అంతటా పర్యటించి, పుణ్యక్షేత్రాలు దర్శించి తన పర్యటనలో తటస్థపడిన ముఖ్య ప్రదేశాలన్నింటిలోను తన ధర్మయాత్రలకు సంబంధించిన శాసనాల ప్రతులను వేయించాడు.

బౌద్ధ మత వ్యాప్తికి, తన ధమ్మ విధానం ప్రచారానికి భారతదేశంలోను, విదేశాలలోను అశోకుడు ప్రచారక సంఘాలను నెలకొల్పాడు. తాను స్వయంగా తన సామ్రాజ్యంలో పర్యటించి ధమ్మ ప్రచారం చేసి, బ్రాహ్మణులకు, ఇతర మతాల వారికి దానాలు చేసి గ్రామీణ ప్రజలను ధమ్మ విషయంలో చైతన్యవంతులను చేశాడు. ధర్మ బోధనే ముఖ్య బాధ్యతగా విధించి ధర్మ మహామాత్రులనే ఉద్యోగులను నియమించాడు. వీరితో పాటు ప్రాదేశికులు, రాజుకులు, యుక్తులు మొదలగు ఉద్యోగులు మూడు లేదా ఐదు సంవత్సరాలకొకసారి సామ్రాజ్యమంతటా పర్యటించి ధమ్మ సందేశాన్ని సామ్రాజ్యం నలుమూలల

వ్యాపింపచేయాలని అశోకుడు శాసించాడు. మతం పేరు మీదుగా జరిగే జంతు బలులను, అటువంటి బలులకు కారణమైన జాతర్లను, హింసాయుతమైన వినోదాలను నిషేధించాడు.

**2.2.8 మూడవ బౌద్ధ సంగీతి**:- అశోకుని పట్టాభిషేకం జరిగిన 18 సంవత్సరాలకు బౌద్ధ విహారాలలో అధార్మిక మత శాఖలు ప్రవేశించడం వలన బౌద్ధ విశ్వాసాలలోను, ఆచారాలలోను ధర్మ శైథిల్యం ఏర్పడినట్లు దీపవంశం పేర్కొంటున్నది. అశోకుని శాసనాల వలన బౌద్ధ మత శాఖలకు ఇతర మతశాఖలకు మధ్య తరచు సమావేశాలను అతడు ప్రోత్సహించాడని తెలుస్తున్నది. బౌద్ధ విహారాలలో ఆజీవికులు నిర్గంధులు నివశించి వారి మధ్య స్నేహపూర్వక చర్చలు జరిపి తద్వారా తన సామ్రాజ్యంలో మత సామరస్యాన్ని సాధించాలని అశోకుడు ఆశించాడు. ఇలా ఒకే ప్రదేశంలోని వివిధ మతశాఖల మధ్య వాదోపవాదాలు తీవ్రంగా జరిగి ఏదో ఒక సమయంలో ఘర్షణలుకూడ జరిగేందుకు అవకాశం ఉన్నది. ఫలితంగా సంఘ ప్రక్షాళనకు అశోకుడు పూనుకొన్నాడు. సంఘ సమైక్యాన్ని గురించి, విరుద్ధ భావాలు గల పరివ్రాజకుల, తపస్వినుల సంఘ బహిష్కారం గురించి అశోకుని శాసనాలు ప్రస్తావిస్తున్నాయి.

ఈ సంఘ ప్రక్షాళన పూర్తయి, సంఘ సమైక్యం పునరుద్ధరించబడిందని అశోకుని అలహాబాద్ స్తంభశాసనాలలోని విభేద శాసనం సూచిస్తున్నది. ఈ శాసనంలో సంఘ విచ్ఛిన్నానికి ప్రయత్నించే భిక్షువులు, తపస్వినులు కాషాయవస్త్రాలు వదలి శ్వేతాంబరాలు ధరించి సంఘంనుండి వెళ్ళాలని అశోకుడు హెచ్చరించాడు. బౌద్ధ ధర్మ ఆచార్యుడైన మొగ్గలి పుత్త తిస్సకు ఆదేశాలు పంపి పాటలీపుత్రంలోని అశోకారామవిహారంలో బౌద్ధ భిక్షువులను సమావేశపరచాడు. ఈ సమావేశంలో విభాజ్య వాదాన్ని విశ్వసించిన వారినే యధార్ధ బౌద్ధులుగా నిర్ణయించి మిగిలిన వారిని సంఘంనుండి బహిష్కరించారు. ఈ సంఘ ప్రక్షాళన తరువాత బౌద్ధ ధర్మాని స్పష్టంగా నిర్వచించి, భిన్న బౌద్ధ శాఖల మధ్య శాంతిని నెలకొల్పడానికి అశోకుడు పాటలీపుత్రంలో మూడవ బౌద్ధ సంగీతిని ఏర్పాటు చేసినట్లు బౌద్ధ గ్రంథాలు వివరిస్తున్నాయి. ఈ గ్రంథాలు బుద్ధుని మహాపరి నిర్యాణానంతరం 263 సంవత్సరాలకు సంఘ ప్రక్షాళన, బౌద్ధ సంఘ సమావేశం జరిగినట్లు వివరిస్తున్నాయి. క్రీ.పూ. 486 పరినిర్యాణం జరిగిందని భావించి దాని ప్రకారం గుణిస్తే అశోకుని 19 వ రాజ్య సంవత్సరంలో అంటే క్రీ.పూ 250 లో మూడవ బౌద్ధ సంగీతి పాటలీపుత్రంలో జరిగినట్లు తెలియవస్తున్నది. ఈ సంగీతికి మొగ్గలిపుత్త తిస్స అధ్యక్షుడు. ఈ సంగీతిలో భిన్న బౌద్ధ శాఖల మధ్య తీవ్రమైన వాదోపవాదాలు జరిగాయి. ఈ సంగీతిలో ఆంధ్ర బౌద్ధ భిక్షువులు కూడ ప్రముఖ పాత్ర వహించినట్లు బౌద్ధ గ్రంథాల వల్ల తెలుస్తున్నది. ఈ సంగీతిలో విభాజ్య వాదమే యధార్ధ ధర్మంగా ప్రకటించారు. త్రిపిటకాలలో మూడవదైన 'అభిదమ్మ పిటకం' ఈ సంగీతిలోనే రూపొందినది. ఈ సంగీతిలో జరిగిన వాదోపవాదాలను 'కథావత్తు' అనే పేర గ్రంథస్థం చేశారు.

మూడవ బౌద్ధ సంగీతి సమావేశము తరువాత దేశ విదేశాలలో బౌద్ధ మత ప్రచారానికి ప్రసిద్ధులైన బౌద్ధ భిక్షువులను అశోకుడు పంపాడు. కాశ్మీర్, గాంధారలకు మంతికను, మహిషమండలానికి మహదేవను, బనవాసికి రక్షితను, అపరాంతకు యోన ధర్మ రక్షితను, మహారట్టకు మహాధర్మ రక్షితను సిరియా, ఈజిప్ట్, మాసిడోనియా, సైరీన్, ఎపిరస్ మొదలగు గ్రీకు రాజ్యలకు మహారక్షితను, హిమాలయ ప్రాంతానికి మజ్జిమను, బర్మాదేశానికి సోణ, ఉత్తరలను, శ్రీలంకకు మహేంద్రను, సంఘమిత్రను పంపించాడు.

మూడవ బౌద్ధ సంఘు సమావేశం అశోకుని పోషణలో జరిగిందనే అనే అంశంలో చరిత్రకారులలో సందేహాలున్నాయి. అశోకుడే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉన్నట్లయితే ఈ అంశాన్ని తప్పకుండా తన శాసనాలలో ప్రస్తావించి ఉండేవాడే. బహుశ అశోకుని ప్రమేయం లేకుండానే మొగ్గలి పుత్త తిస్స పాటలీపుత్రంలో స్థానిక బౌద్ధ సంఘు సమావేశాన్ని ఏర్పరచి ఉండవచ్చని కొందరు భావిస్తున్నారు. అశోకుడు తన ధమ్మ ప్రచారానికి విదేశీ రాజ్యాలకు రాయబార వర్గాలను పంపాడు. ఈ రాయబార బృందాలు బౌద్ధ మత ప్రచారకుల కంటే ఐదారు సంవత్సరాలు ముందుగా వెళ్ళాయి. అశోకుని దౌత్యవర్గాలకు బౌద్ధ సంఘు ప్రచారకులకు ఎటువంటి సంబంధం లేదు. కాకపోతే ఈ రాయబార వర్గాలు బౌద్ధ మత ప్రచారకులకు ఏదో విధంగా సహాయపడి ఉండవచ్చు.

**2.2.9 మత సహనం**: అశోకుడు బౌద్ధ మతాన్ని, స్వీకరించి ఆ మత ప్రచారానికి కృషి చేసి ఆదరించినా ఇతర మతాల పట్ల ద్వేషభావాన్ని వహించలేదు. అన్ని మతాల వారిని సమభావంతో చూడాలని శాసనాలలో ఆదేశించాడు. అశోకుడు తన శాసనాలలో 'ఎల్లవేళల ఇతర మతస్థుల పట్ల అభిమానం చూపుట అత్యవసరం. ఎవ్వరైతే తన మతమే శ్రేష్ఠమైనదని, అందువలననే తాను ఆ మతాన్ని అవలంభించానని పలుకుతూ పరమత దూషణ చేస్తాడో అటువంటి వ్యక్తి తన మతపతనానికే కారకుడౌతాడు'. మాటలలో సంయమనం వలన ఒక మతం వారి పై మరొక మతం వారికి గౌరవాభిమానాలు పెరిగి ధర్మచింతనకు దోహద పడుతుందని స్పష్టంగా మత సామరస్యాన్ని గురించి ప్రబోధించాడు. బౌద్ధులకే గాక ఆజీవికులకు దానాలను చేశాడు. తన 12, 19 రాజ్యపాలనా సంవత్సరాలలో ఆజీవికులకు బారాబర్ కొండలలో మూడు గుహలను తొలిపించి దానంగా ఇచ్చాడు.

**2.2.10 బౌద్ధక్షేత్రాల సందర్శనం**: అశోకుడు క్రీ.పూ 256 - 255 సంవత్సరంలో బుద్ధుని జన్మస్థలమైన లుంబినీ వనాన్ని (రుమ్మిండై) దర్శించి అక్కడ పూజలు జరిపాడు. లుంబినీలో ఒక శిల్పాశ్వాన్ని, శాసనం చెక్కించిన శిలా స్తంభాన్ని ప్రతిష్ఠించాడు. ఈ సమయంలోనే నిగలి సాగర్ సమీపంలోని కనకముని స్తూపాన్ని దర్శించి దానిని మరమ్మత్తులు చేసి అక్కడ ఒక స్తంభ శాసనాన్ని నెలకొల్పాడు.

**2.2.11 చివరికాలం**: ఈ స్తంభ శాసనాలతో బాటు తన 27వ రాజ్యపాలనా సంవత్సరాలలో స్తంభశాసనాలను అశోకుడు జారీ చేశాడు. తన ధమ్మప్రచారం వలన జరిగిన ధర్మవికాసాన్ని సమీక్షిస్తూ అశోకుడు తన 28 వ రాజ్యాపాలనా సంవత్సరం చివరి స్తంభ శాసనం చెక్కించాడు. ఈ శాసనం తరువాత అశోకుడు. క్రీ.పూ 232 లో మరణించేవరకు అతని శాసనాలు ఏమి కన్పించటం లేదు. అతని చివరి పది సంత్సరాల కాలంలో అతని గురించిన శాసనాధారాలు ఏమీ లేవు. అయితే బౌద్ధ గ్రంథాలు మాత్రం అతని చివరి పాలనా కాలంలో ప్రభుత్వం అతని వశం తప్పిందని చెబుతున్నాయి. అశోకుని 29 వ పాలన సంవత్సరంలో పట్టమహిషి అసంధిమిత్ర మరణించింది. ఆ తరువాత క్రీ.పూ 234 లో తిస్సరక్ష ను పట్టమహిషినిగా చేశాడు.

ఈ కాలంలోనే అశోకుని అధికారం క్షీణించటమేకాక ఉద్యోగుల దౌర్జన్యం మితిమీరిందని, రాకుమారులు సామ్రాజ్య పాలనను సమర్ధవంతంగా నిర్వహించలేకపోయారని కొందరు చరిత్రకారుల అభిప్రాయం. ఫలితంగా అశోకుడు పాలనా బాధ్యతను తన వారసునికి, తన విధానాలను వ్యతిరేకించిన

మంత్రులకు అప్పగించి వృద్ధాప్యంలో రాజ్యాధికార బాధ్యతనుండి తొలగినాడని మరికొందరు చరిత్రకారుల ఉద్దేశం.

**2.2.12 ముగింపు**: క్రీ.పూ. మూడవ శతాబ్దం నాటి సంక్లిష్టమైన సాంస్కృతిక పరిస్థితులలో ధమ్మాన్ని రూపొందించి, నిర్వచించి ప్రబోధించుటలో అశోకుడు చాల తెగువ చూపాడు. మత గ్రంథాలు చెప్పిన మతం పట్ల, తమ పూర్వీకుల సంప్రదాయాల పట్ల మనిషికి గల బాధ్యతల కంటే అశోకుడు సాటి మానవుని పట్ల మనిషికి కల బాధ్యతను తన ధమ్మ విధానంలో భాగంగా శాసనస్థం చేశాడు. అశోకుడు దేశ సంస్కృతిని, మారుతున్న సామాజికావసరాలను గ్రహించి తన స్వయంకృషితో తన ఆదర్శాలను తన సామ్రాజ్యమంతటా వ్యాప్తం చేయటానికి కృషి చేశాడు. 'సమకాలిక పరిస్థితులతో ప్రయోగం చేయటానికి, వాటికి అపూర్వమైన పరిష్కారం సూచించే ధైర్యం ఉండటమే అశోకుని ఘనతకు కారణం' అని రోమిల్లా థాపర్ అభిప్రాయం.

**2.4 సారాంశం:** అశోకుని కాలం భారతదేశచరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది. ఇతని కాలంలో ఇవ్వబడిన శిలాశాసనాలు ఆధారంగా భారతీయులు అప్పటికే భాషాకోవిదులని తెలియచెప్పటమేకాక భారత చరిత్రకు కాల నిర్ణయం చేయటానికి ఉపయోగపడుతున్నాయి. అశోకుని దమ్మపథం జాతిని సంఘటతపరచింది. అశోకుడు అవలంభించిన పద్దతులవల్ల విదేశాలలో కూడ బౌద్ధమతం విరివిగా వ్యాప్తి చెందింది. భారత దేశం శాంతికాముక దేశంగా విలసిల్లడానికి అశోకుని శాంతి ప్రవచనాలు ప్రామాణికంగా మారాయి.

**2.5 మాదిరి ప్రశ్నలు:**

1. ప్రజల సంక్షేమం కోసం అశోకుడు ఏ విధంగా పాటు పడ్డాడు?
2. అశోకుని కళింగ యుద్ధం గూర్చి వ్రాయుము ?
3. మూడవ బౌద్ధ సంగీతి గూర్చి వ్రాయుము ?

**సంక్షిప్త ప్రశ్నలు:**

1. అశోకుని కాలనిర్ణయం గూర్చి వ్రాయుము ?
2. అశోకుని యొక్క బిరుదులు తెలుపుము ?
3. తక్షశిల తిరుగుబాటు గూర్చి వ్రాయుము ?
4. బౌద్ధమత వ్యాప్తి గూర్చి వ్రాయుము ?
5. అశోకుని చివరి దశను గూర్చి వివరింపుము ?

**డా॥ కొండా శ్రీనివాసులు**

# పాఠం 3
# అశోకుని ధమ్మ విధానం

**3.0 లక్ష్యం:**

**ధమ్మ ఉద్దేశం** అశోకుని సామ్రాజ్య నిర్మాణం, కళింగయుద్ధం, భౌద్ధమత స్వీకరణ, వ్యాప్తి, అశోకుని ధమ్మవిధానం మొదలగు అంశాలు వివరించడమే ఈ పాఠం లక్ష్యం.

**విషయక్రమం** :

3.0 లక్ష్యం

3.1 ఉపోద్ఘాతం

3.1.1 ధమ్మ ఉద్దేశం

3.1.2 ధమ్మ నిర్వచనం

3.1.3 ధమ్మప్రకటన

3.1.4 ధమ్మ సూత్రాలు

3.1.5 ధమ్మవ్యాప్తికి కృషి

3.1.6 ధమ్మప్రచారం

3.1.7 ధమ్మయాత్రలు

3.1.8 ధమ్మ ప్రచార సాధనాలు

3.1.9 ప్రజా సంక్షేమం

3.1.10 ధమ్మవ్యాప్తి – వికాసం

3.1.11 ధమ్మం – వ్యాఖ్యానం

3.1.12 ముగింపు

3.2 సారాంశం

**3.1** ఉపోద్ఘాతం: అశోకుడు ప్రవేశ పెట్టిన ధమ్మ స్వభావాన్ని అర్థం చేసుకోవటానికి ముందు, ఆ నూతన విధానం ప్రవేశపెట్టుటకు కారణమైన పరిస్థితులను గురించిన అవగాహన అవసరం. నందుల పాలనలో మహా పద్మనందుని అధికారంలో కేంద్రీకృత సామ్రాజ్య నిర్మాణానికి జరిగిన ప్రయత్నం విఫలమయ్యింది. దానికి కారణం నందరాజులు కేంద్రీకృత సామ్రాజ్య పాలనను అర్థం చేసుకోలేక పోవడమే. నందవంశాన్ని కూలద్రోసి మగధను ఆక్రమించిన చంద్రగుప్త మౌర్యుడు కేంద్రీకృత అధికార విధానాన్ని ప్రవేశ పెట్టడంలో విజయం సాధించాడు. సమర్ధవంతమైన కేంద్ర ఉద్యోగులు, దేశ వ్యాప్తమైన రవాణా సౌకర్యాలతోను, సమర్థుడైన చక్రవర్తి అదుపులో ఉన్న సామ్రాజ్యం ఆనాటి పరిస్థితులలో కేంద్రీకృత పాలనా వ్యవస్థ కలిగినదని చెప్పవచ్చును. ఈ మూడు లక్షణాలు మౌర్య సామ్రాజ్యానికి ఉన్నట్లు అర్థ శాస్త్రం ద్వారా గ్రహించవచ్చును. ఐతే చక్రవర్తి తన కేంద్రాధికారాన్ని ఏ విధంగా పరిరక్షించుకోవాలనేది ప్రధాన సమస్య. దీనిని అధిగమించడానికి రెండు విధానాలున్నాయి. 1. సైనిక బలం ద్వారా ప్రజలను నిర్దాక్షిణ్యంగా అణచి

అదుపులో ఉంచడం. చక్రవర్తి తాను దైవ స్వరూపుడని ప్రకటించడం మొదలైనవి. 2. ప్రజలలో బాగా వ్యాప్తమైన ఒక నూతన సిద్ధాంతానికి కాని, సమదృష్టితో భిన్న వర్గాలనుండి సేకరించిన భావాల పట్ల కాని తన అనుకూలతను ప్రకటించడం. ఈ రెండవ పద్ధతి ద్వారా రాజ్యంలోని ఇతర వర్గాల ప్రాబల్యం క్షీణించి నశించటంతో బాటు చక్రవర్తి తన బలాన్ని, అధికారాన్ని పెంచుకొనుటకు వీలవుతుంది. ఉద్యోగుల ప్రచారం వల్ల పాలకుల భావాల పట్ల ప్రజలు గౌరవం కలిగి ఉంటారు. అశోకుడు ఈ పద్ధతినే అనుసరించి ధమ్మ విధానాన్ని ప్రవేశపెట్టాడు.

**3.1.1 ధమ్మ ఉద్దేశం**: 'బహుజన హితాయ బహుజన సుఖాయ' అనే బౌద్ధ సూక్తిని అనుసరించి అశోకుడు తన ధమ్మ విధానాన్ని రూపొందించుకున్నాడు. అశోక ధమ్మంలోని కొన్ని సూత్రాలను అశోకుడు హిందు, బౌద్ధ సిద్ధాంతాలనుండి గ్రహించి ఉండవచ్చును. అశోకుని ధమ్మంలోని నీతి సూత్రాలకు దీర్ఘనికాయంలో బుద్ధుడు శ్రీగాలునకు బోధించిన ఉపదేశాలకు ఎక్కువ పోలికలు కనిపిస్తున్నాయి. ప్రజలకు అనుకూలం ఆచరణీయమూ అయిన నైతిక సూత్రాలను, ఉన్నతమైన జీవన విధానాన్ని అందించటమే అశోకుని ధమ్మ ఉద్దేశం. అందువల్లనే అశోకుడు సామాన్య ప్రజలకు పరిచయమున్న స్వర్గలోక ప్రాప్తి ప్రసక్తిని తన శాసనాలలో ప్రస్తావించాడు. నైతిక జీవనం వలన, ధర్మాచరణ వల్ల స్వర్గలోక ప్రాప్తి ప్రతిఫలంగా కలుగుతుందనే భావనను ప్రచారం చేశాడు. ధర్మాపేక్ష, శ్రద్ధ, విధేయత, పాపభీతి, సామర్థ్యం లేకపోతే ఇహపరలోక సుఖాలను పొందలేరని బోధించాడు.

**3.1.2 ధమ్మ నిర్వచనం**: అశోకుని దృష్టిలో ధమ్మం అనేది ఒక జీవిత విధానం. అశోకుడే తన శాసనంలో ధమ్మం అంటే ఏమిటి అనే ప్రశ్న వేశాడు (ధమ్మేసాధూ కియం చు ధమ్మేతి). దీనికి సమాధానంగా అశోకుడే తక్కువ దోషాలు (అపాసినవే); ఎక్కువ పుణ్యకార్యాలు (బహు కయానె) చేయడమే ధమ్మం - అని చెప్పాడు. ఈ రెండింటిని పాటించినట్లయితే ధమ్మాన్ని అనుసరించినట్లేనని అశోకుని భావన. మానవుడు తాను చేసే పాపాలు గుర్తించాలని, క్రూరత్వం, కాఠిన్యం, ఆగ్రహం, గర్వం, అసూయలు పాప హేతువులని వాటిని అధిగమించాలని శాసనాలలో బోధించాడు.

**3.1.3 ధమ్మప్రకటన**: ధమ్మం పట్ల ప్రజలలో ఏ విధంగా ఆసక్తిని కలిగించాలి. వారి చేత ఆ ధమ్మాన్ని ఏ విధంగా అనుసరింపచేయాలని ఆలోచించి అశోకుడు ప్రజలు ధర్మాను శాసనాలను వినేటట్లు, వారికి ధమ్మ పరిజ్ఞానం ప్రబోధించేటట్లు చేశాడు. ధమ్మ మార్గాన్ని విన్న ప్రజలు దానిని ఆమోదించి ఉన్నతిని పొంది ధమ్మంలో అధిక ప్రగతిని సాధిస్తారని ఆశించి అశోకుడు ధమ్మ ప్రకటనలు చేయించాడు. ధమ్మ శాసన ప్రకటనకు ఉద్యోగులను నియమించాడు. నాలుగు నెలల కొకసారి తిష్యా నక్షత్రం అష్టమ దినాన ధమ్మ శాసనాలను ప్రకటించాలని ఆజ్ఞాపించాడు. తిష్యా నక్షత్రాల మధ్య రోజులలో కూడ అప్పుడప్పుడు ఈ శాసనాలను ఒక్క మనిషి ఉన్నప్పటికి బిగ్గరగా చదవి వినిపించాలని ఆదేశించాడు.

**3.1.4 ధమ్మ సూత్రాలు**: సామాన్య ప్రజలు కూడ సులభంగా అర్థం చేసుకొని తన ధమ్మ మార్గాన్ని అనుసరించటానికి అశోకుడు తన శాసనాలలోనే మార్గాన్ని వివరించాడు. అవి:

సుసూసం (శుశ్రూష): తల్లి దండ్రులు, పెద్దలు, గురువులు మొదలైన వ్యక్తుల పట్ల వినయ విధేయతలు కలిగి వుండటం.

అపచితి / అపచాయితవియె (అపిచితి / అపచాయితో): గురువుల యెడల గౌరవం.

సంపటిపతి (సంప్రతి పత్తి): సన్యాసులను, బ్రాహ్మణులను, శ్రమణులను, బంధువులను, బానిసలను, సేవకులను, పేదలను, దీనులను, స్నేహితులను, మన పై ఆధారపడి ఉన్న వారిని దయతో సత్కరించాలి.

దానం: బ్రాహ్మణులకు, శ్రమణులకు, స్నేహితులకు, బంధువులకు, వృద్ధులకు, బానిసలకు, సేవకులకు దానం చేయవలెను.

అనరంభే పానానం (అనారంభో ప్రాణానాం): జంతు బలి నిషేధం.

అవిహిస భూతానాం (అవిహింసాయె భూతానాం): జీవులను హింసించరాదు.

అపవయత - అపభడత (అపవ్యయతా - అపభాండతా): మిత వ్యయం, మిత సంపాదన మాత్రమే చేయవలెను.

మార్దవం: సర్వ ప్రాణుల పట్ల దయ, కరుణ చూపవలెను.

సత్యం: ప్రతి వారు సత్యాన్నే పలుకవలెను.

ధమ్మరతి (ధర్మరతి) : ప్రతివారు ధర్మాన్నే చాటవలెను.

భావ నుధి (భావ శుద్ధి): పవిత్రమైన మనస్సు, సౌశీల్యత కలిగి ఉండాలి.

**3.1.5 ధమ్మవ్యాప్తికి కృషి**: అశోకుడు తన సామ్రాజ్యంలో ధమ్మ వ్యాప్తి ఎన్నో విధాలుగా కృషి చేశాడు. ప్రజలు ధమ్మాన్ని అనుసరించి ఇహలోక సౌఖ్యాన్ని, స్వర్గప్రాప్తి పొందాలనే ఆశయంతో ధమ్మ సూత్రాలను గండ శిలల పైన, శిలా స్తంభాల పైన చెక్కించి జన సమ్మర్ధం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలోను, బౌద్ధ క్షేత్రాలలోను, ప్రధాన రహదారుల కూడలి ప్రదేశాలలోను ధమ్మ లిపులున్న శాసనాలను నెలకొల్పినాడు. తిష్యా నక్షత్రం రోజున, సంవత్సరం మధ్య మధ్యన తరుచుగా, ముఖ్యమైన సందర్భాలలోను ఈ శాసనాలను గట్టిగా చదివి ప్రజలకు వినిపించాలని అశోకుడు ఆదేశించాడు.

**3.1.6 ధమ్మప్రచారం**: అశోకుడు ధమ్మ ప్రచారమే ముఖ్య విధిగా గల ధర్మ మహామాత్రులనే ఉద్యోగులను తన పద్నాల్గవ రాజ్య సంవత్సరంలో నియమించాడు. అశోకునికి పూర్వం ధర్మమహామాత్రులనే రాజోద్యోగులు లేరు. అశోకుడే వీరిని మొట్టమొదటి సారిగ నియమించాడు. ఈ ఉద్యోగుల ముఖ్య విధి వివిధ మతాలను అనుసరించే వారిలో ధమ్మ ప్రబోధం చేయడం, ధర్మ నిర్వహణ సక్రమంగా జరుగునట్లు చూడటం వీరి బాధ్యత. చక్రవర్తి ధర్మమహామాత్రులకు ప్రత్యేకాధికారాలు ఇచ్చాడు. రాజ కుటుంబ ప్రాసాదాలు, రాజ బంధువుల నివాసాలతో సహా అన్ని వర్గాల ఇళ్ళలో ప్రవేశించడానికి వీరికి అనుమతి ఉంది. అశోకుని రాజ్యంలోనే కాక పొరుగున ఉన్న యవన, కాంభోజ, గాంధార రాజ్యాలలో కూడ వీరు తమ విధులను నిర్వర్తించేవారు. ధమ్మ ప్రచారాన్ని ఎక్కువ వ్యాప్తిలోకి తీసుకొని రావడానికే ధర్మ మహామాత్రులకు ఎక్కువ అధికారాలనిచ్చాడు. స్త్రీ జనాల కోసం ప్రత్యేకంగా ఇథీఝక మహామాత్రులను నియమించాడు. ధర్మ మహామాత్రుల ద్వారా ప్రతి వ్యక్తికి ధమ్మం చేరాలని స్పష్టం చేశాడు. వీరు ఆర్యులు, బ్రాహ్మణులు, పాలకులు మొదలగువారి యోగక్షేమాలు చూచుటయే కాక దీనులు, అనాథలు, వృద్ధులైన వారి బాధలను గూడ నివారించుటకు పాటుపడాలి. వీరు శిక్షలననుభవిస్తున్న ఖైదీల సంసారాలకు అవసరమైన ధన సహాయం చేయటం, ఇతరుల ప్రోద్బలం పై నేరాలు చేసి శిక్షలు అనుభవిస్తున్న వారికి విముక్తి కలిగించడం, వయో వృద్ధులకు అవసరమైన సహాయం చేయటం వంటి బాధ్యతలను కూడ

నిర్వర్తించాలని అశోకుడు ఆదేశించాడు. వీరే కాకుండా రాజుద్యోగులయిన రాజుకులు, ప్రాదేశికులు ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకసారి తమ అధికారం లోని ప్రాంతమంతటా ధమ్మ ప్రచారం చేయటానికి, పర్యటించాలని కూడ అశోకుడు ఆజ్ఞాపించాడు. ఈ విధమైన కార్యాచరణ ఫలితంగా సమాజంలోని అన్ని స్థాయిలలోని ప్రజలలో వీరికి సాన్నిహిత్యమే ఏర్పడి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలలోకి ధమ్మ విధానం చొచ్చుకొని పోవటానికి ఉపయోగపడింది. ధమ్మమహామాత్రుల నియామకాన్ని ఉదారబుద్ధితో, ధమ్మ ప్రచారం కోసం ప్రారంభించినా నాడు అటువంటి ఉద్యోగుల అవసరం కూడ ఉన్నది. అన్ని స్థాయిలలో సంఘ సంక్షేమ కృషి జరుగుతున్ననాడే కేంద్రీకృత పాలనా విధానం ఎక్కువ సమర్ధవంతంగా పని చేస్తుంది. వీరి ద్వారా అశోకుడు తన లక్ష్యాన్ని సాధించగలిగాడు.

**3.1.7 ధమ్మయాత్రలు**: ధమ్మ ప్రచారానికి అశోకుడు చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా తన సామ్రాజ్యంలో ధమ్మయాత్రలు సాగించాడు. పట్టాభిషేకానంతరం పది సంవత్సరాలకు అశోకుడు గయలోని బోధివృక్షాన్ని దర్శించాడు. ఆ తరువాత 256 రోజులలో తన సామ్రాజ్యంలో అనేక ప్రదేశాలలో ధమ్మయాత్రలు చేశాడు. ఈ యాత్ర వలన కలిగే ప్రయోజనాలను అశోకుడే తన శాసనాలలో వివరించాడు. బ్రాహ్మణులను, శ్రమణులను దర్శించి వారికి దాన ధర్మాలు చేయడం, వృద్ధులకు బంగారం పంచి, వారికి భృతిని కల్పించటం, ఉదాత్తమైన నీతి సూత్రాలను బోధించి ప్రజల నైతిక ప్రవర్తన గురించి పరామర్శించటం, గ్రామీణ ప్రాంతాలలోని జానపదులను కలిసి వారితో ధమ్మ చర్చ జరిపి వారి సందేహాలను తీర్చి వారిని ధమ్మనిరతులను చేయటానికి ప్రయత్నించటం మొదలగునవి ఈ ధమ్మ యాత్రలలో అశోకుని ముఖ్య కార్యక్రమాలు. ఈ ధమ్మ యాత్రల ద్వారా ఆయా ప్రాంతాలలోని వేరు వేరు మత శాఖలను, రైతులను గ్రామస్తులను, వృద్ధులను కలసి ప్రజలతో తన సంబంధాలను పెంచుకొనేందుకు, ప్రజలలో అన్ని తరగతుల వారికి తన ధమ్మ విధానాన్ని ప్రబోధించేందుకు అశోకుడు ప్రయత్నించాడు.

**3.1.8 ధమ్మ ప్రచార సాధనాలు**: తన సామ్రాజ్యములో రెండు సాధనాల ద్వారా ధర్మ ప్రచారం జరిగిందని అశోకుడు వివరించాడు. అందులో మొదటిది శాసనం, రెండవది ప్రోత్సాహం. అశోకుడు శాసనాల ద్వారా కొన్ని రకాల జంతు బలిని, జీవహింసకు కారణమైన జాతర్లను నిషేధించాడు. కాని దీనికంటే జంతు వధ, జీవహింస కూడదని చేసిన ప్రోత్సాహం ద్వారానే ప్రజలలో ధర్మానువర్తనం పెరిగింది. తాను బోధించిన ధమ్మాన్ని తానే ఆచరించుట ధమ్మవ్యాప్తికి ఎక్కువ దోహదకారి అవుతుందని భావించి రాజాంత:పురంలో ఆహారం కొరకు ప్రతి దినం జరిగే వేలాది జంతువుల వధకు బదులు రోజుకు ఒక జంతువు, రెండు పక్షులను మాత్రమే ఆహారం కోసం ఉపయోగించాలని నిర్ణయించి క్రమేణా అంత:పురంలో జంతు వధను మాన్పించుటకు ప్రయత్నించాడు.

**3.1.9 ప్రజా సంక్షేమం**: ప్రజల అవసరాలను రాజుకు నివేదించే ఉద్యోగి బృందాన్ని అశోకుడు పటివేదకులని, మంత్రి పరిషత్తు అభిప్రాయాలను రాజుకు విన్నవించే వారిని మహామాత్రులని వ్యవహరించేవాడు. అశోకుడు తాను భోజనం చేస్తున్నప్పుడు గాని, అంత:పురంలో ఉన్నప్పుడు గాని, శయ్యాగృహంలో ఉన్నప్పుడు కాని, వాహ్యాళికి వెళ్తున్నప్పుడుగాని, వాహనాలలో ప్రయాణిస్తున్నప్పుడుగాని, జైత్రయాత్రలో ఉన్నప్పుడు కాని, వ్యక్తిగత కార్యక్రమాలలో ఉన్నప్పుడుగాని ఏ

సమయంలోనైనా ఈ ఉద్యోగులు తనను కలుసుకొని ప్రజల అవసరాలను నిర్భయంగా నివేదించవచ్చని ఆరవ శిలా శాసనంలో తెలియచేశాడు.

ధమ్మ ఆచరణలో భాగంగా అశోకుడు ప్రవేశ పట్టిన ప్రజా సంక్షేమ కార్యాలు కొన్నింటిని రెండవ శిలా శాసనం పేర్కొంటున్నది. అశోకుడు తన సామ్రాజ్యమంతటా మనుషులకు, పశువులకు వైద్యశాలలు నిర్మించాడు. రహదారుల కిరువైపులా బాటసారుల మార్గాయాసము పోగొట్టుటకై నీడనిచ్చే మర్రిచెట్లు నాటించి, మామిడి తోటలు పెంచాడు. బావులు త్రవ్వించాడు. ఎనిమిది క్రోసులకు ఒకటి చొప్పున సత్రాలు నిర్మించి మానవులకు, పశువులకు సౌకర్యాలను చేకూర్చాడు.

**3.1.10 ధమ్మవ్యాప్తి - వికాసం**: అశోకుడు చేపట్టిన ఈ వివిధ కార్యక్రమాల ద్వారా ధమ్మ వ్యాప్తి రాజ్యంలోని బ్రాహ్మణుల మొదలు మావటీల వరకు అన్ని సాంఘిక వర్గాలలో జరిగింది. మొదటి స్తంభ శాసనంలో ధమ్మ వ్యాప్తిని సింహావలోకనం చేస్తూ సంవత్సరాలు గడిచిన కొద్దీ ధమ్మం వికసించిందనే సంతృప్తిని అశోకుడు ప్రకటించాడు. సమాజంలోని అన్ని సమస్యలకు కొత్త పరిష్కార మార్గంగా ధమ్మ గుణాలను వర్ణించాడు. అంతకు పూర్వం సామాన్య సద్గుణాలు. ఉన్నత మనస్తత్వం గల సామాజిక నీతి ద్వారా పుణ్యం లభిస్తుందని విశ్వసించేవారు. కాని అశోకుని కాలానికి సామాజిక నీతి ధమ్మం పైనే ఆధారపడింది. తన ప్రబోధం ద్వారానే ధమ్మ వికాసం జరిగిందని అశోకుడు ఈ శాసనంలో చెప్పాడు. అశోకుని తొలి శాసనాలలో కనిపించే స్వీయ బాధ్యతాభావం క్రమంగా ఆజ్ఞలుగా మారి వ్యక్తి అభీష్టానికి అవకాశం తగ్గిపోయింది. వ్యక్తుల ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా ధర్మ మహామాత్రులు అమలు చేసే నిర్దిష్టమైన - ఆజ్ఞాపన రూపాన్ని ధమ్మం వహించినట్లు కనిపిస్తుంది. సర్వ సమస్యలకు ధమ్మం ఇంద్రజాలిక పరిష్కారంగా రూపుదిద్దుకొంది. ధమ్మ ప్రచారకులు ఒక మత వ్యవస్థగా రూపొంద సాగారు. ఈ శాసనంలో చివరి వాక్యాలైన “ఇది నా సిద్ధాంతం. ధమ్మం ద్వారా రక్షణ, ధమ్మ పరిపాలన, ధమ్మం ద్వారా ప్రజాసుఖం, ధమ్మం ద్వారా సామ్రాజ్య పరి రక్షణ" అనేవి ధమ్మోన్మాదానికి, అహంభావానికి నాందిగా కన్పిస్తున్నాయి.

రెండవ స్తంభ శాసనంలో కూడ అశోకుడు ఇటువంటి ధోరణినే వ్యక్తం చేశాడు. దయ, దాక్షిణ్యం, సత్యం, శౌచం అంటూ ధమ్మాన్ని వర్ణించాడు. తాను అనేక విధాలుగ చక్షుదానం చేసినట్లు చెప్పుకొన్నాడు. ధమ్మ ఆచరణ వలన వ్యక్తి సంబంధాలు, సాంఘిక సంబంధాలు స్పష్టమై, సాంఘిక జీవితాన్ని, సత్కర్మల వల్ల లభించే పుణ్యాన్ని అవగాహన చేసుకోవటానికి వీలు కలిగించడమే 'చక్షుదానం' భావము. అశోకుడు తానే జ్ఞానాన్ని ప్రసాదించినట్లు చెప్పడానికి లేదా తానే మార్గదర్శకుడైనాడని చెప్పడానికి చక్షుదానం పదాన్ని వాడాడు. ఈ శాసనంలోనే మరొక చోటు మానవులకు, జంతువులకు అనేక వరాలను ప్రసాదించినట్లు, వాటికి ప్రాణ రక్షణ చేసినట్లు సత్కర్మలు చేసినట్లు కూడ చెప్పాడు. ఈ వాక్యాలను గమనించినట్లయితే అశోకునిలో స్వోత్కర్ష పెరుగుతున్నట్లు స్పష్టమౌతున్నది. దీని వలన స్వాతిశయం అధికమైన కారణంగా ప్రజాభిప్రాయంలో పూర్వం ఏర్పడిన పరిచయానికి ప్రతిబంధకం ఏర్పడడానికి అవకాశం కలిగింది. అయితే అశోకుడు ఈ దశలో కూడ ధమ్మం పట్ల అభిమానం ఎంతో పెరిగినా ధమ్మాన్ని నైతిక సూత్రంగా పరిగణించాడే కాని మత సిద్ధాంతంగా

పరిగణించలేదు. ధమ్మ ప్రచారానికి అశోకుడు అవలంభించిన విధానాలు మత సంస్థలతో పోటీ పడ్డాయే కాని అతని బోధనలు మాత్రం మత స్వరూపాన్ని పొందలేదు.

**3.1.11 ధమ్మం - వ్యాఖ్యానం**: అశోకు ధమ్మాన్ని బౌద్ధ ధర్మంతో కాని, ధర్మమనే సాధారణంగా వ్యవహరించబడుచున్న ఏ ఇతర విధానంతోగాని కలిపి వేయడం సరి అయినది కాదు. అందుచేత ధమ్మాన్ని వ్యాఖ్యానించేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించడం అవసరం. ధమ్మ పదాన్ని వాడిన దెవరు, ఏ సందర్భంలో వాడారు అని విశ్లేషణాత్మక వివరణ చేసిన తరువాతనే నిజమయిన వ్యాఖ్యానం లభిస్తుంది. ప్రాచీన భారత సాహిత్యంలోను, వివిధ మతాలలోను కనిపించే ధర్మాలు లేదా ధమ్మాలు అశోకుని ధమ్మం ఒకటేనని చెప్పడం మూర్ఖత్వమే అవుతుంది. అశోకుని ధమ్మం ఏమిటి అనే పశ్నకు ఇప్పుడు అపారమైన సారస్వతమున్న అశోకుని శాసనాలే సమాధానమిస్తున్నాయి.

**3.1.12 ముగింపు**: మౌర్యయుగ భారతదేశంలో న్యాయం, సాంఘిక విధానం అనే అర్థంలో ధర్మ సూత్రాన్ని ఉపయోగించడం సాధారణమైన విషయం. ధర్మాన్ని ప్రచారం ద్వారా సభ్యమైనదిగా చేయటానికి అశోకుడు ప్రయత్నించాడు. మత బోధకుల సంకుచిత దృక్పధాన్ని సంస్కరించటానికి సామ్రాజ్యమంతటా సాంఘిక ప్రవర్తనా చైతన్యాన్ని కలిగించటానికి అశోకుడు ధమ్మ ప్రచారం ద్వారా ప్రయత్నించాడు.

అశోకుని మరణంతో అతని ధమ్మ విధానం కూడ అంతరించింది. అశోకుని తరువాత మగధ పాలకులైన మౌర్యులు ఎవరూ కూడ ధమ్మ విధానాన్ని అనుసరించలేదు. జేమ్స్ ప్రిన్సెప్ 1837 లో అశోకుని శాసనాలను చదివేంతవరకు అంటే సుమారు రెండు వేల సంవత్సరాల వరకు అతని ధమ్మ సంప్రదాయాన్ని స్మరించినవారు కాని, లక్ష్య పెట్టినవారు కాని లేరు.

**3.2 సారాంశము:**

అశోకుని దమ్మపథం జాతిని సంఘటితపరచింది. అశోకుడు అవలంభించిన పద్ధతులవల్ల విదేశాలలో కూడ బౌద్ధమతం విరివిగా వ్యాప్తి చెందింది. భారత దేశం శాంతికాముక దేశంగా విలసిల్లడానికి అశోకుని శాంతి ప్రవచనాలు ప్రామాణికంగా మారాయి.

**3.3 మాదిరి ప్రశ్నలు:**

1. అశోకుని దమ్మ విధానం గూర్చి వ్రాయుము ? దాని ఫలితము గూర్చి వ్రాయుము.

**సంక్షిప్త ప్రశ్నలు:**

1. దమ్మవిధాన వ్యాప్తి గూర్చి వ్రాయుము ?
2. అశోకుని ధమ్మ సూత్రాల గూర్చి వ్రాయుము?

**డా॥ కొండా శ్రీనివాసులు**

## పాఠం - 4

# కడపటి మౌర్యులు

**4.0 లక్ష్యం:**

కడపటి మౌర్య రాజుల చరిత్రను వివరించి మౌర్య సామ్రాజ్య పతనానికి గల కారణాలను వివరించడమే ఈ పాఠం లక్ష్యం.

**విషయక్రమం:**

4.1 ఉపోద్ఘాతం

4.2 పురాణాలు - కడపటి మౌర్యుల జాబితా

4.3 మౌర్య సామ్రాజ్యపతనం – కారణాలు

**4.1 ఉపోద్ఘాతం:**

అశోకుడు మరణించిన తరువాత 52 సంవత్సరాల పాటు అనగా క్రీ.పూ 187 వరకు మౌర్యులు పరిపాలించారు. కాని ఈ చివరి రాజుల కాలంలోనే మౌర్య సామ్రాజ్యం క్షీణించి తుదకు వారి అధికారం కేవలం మగధ పరిసర ప్రాంతాలకే పరిమితమయ్యింది. అశోకుని గురించి తెలుసుకోవటానికి ఎన్నో శాసనాలు, ఎంతో సారస్వత ఆధారాలున్నాయి. కాని అతని తరువాత మగధ సింహాసనమధిష్ఠించిన మౌర్యుల గురించిన ఆధారాలు చాలాస్వల్పం. ఈ ఆధారాలు కూడ అస్పష్టంగాను, సంశయాస్పదంగాను, క్రమరహితంగాను ఉన్నాయి. ఈ కారణం వలన చివరి మౌర్యుల చరిత్రను క్రమబద్ధంగా పునర్నిర్మించటానికి వీలుకాకపోవటమే కాక వారి చరిత్ర గురించి చరిత్రకారులలో ఏకాభిప్రాయం కుదరటంలేదు.

పురాణాలు, జైన, బౌద్ధ సాహిత్యాలు తమ తమ గ్రంథాలలో చివరి మౌర్యులను గురించి విభిన్న కథనాలను వివరిస్తున్నాయి. ఈ ఆధారాల కంటే మరికొన్ని నూతన విషయాలతో కల్హణుని రాజతరంగిణి, టిబెట్ చరిత్రకారుడు తారానాథ్, తమ రచనల్లో అశోకుని తరువాత మౌర్య రాజ్యాన్ని గురించి పేర్కొంటున్నారు.

**4.2 పురాణాలు - కడపటి మౌర్యుల జాబితా:**

అశోకుని శాసనాల ద్వారా మనకు తెలుస్తున్న అశోకుని కుమారుడు తీవరుడు. కాని అశోకుని తరువాత అతని ప్రసక్తి మౌర్య చరిత్రలో కనిపించదు. సారస్వత ఆధారాలు మహేంద్రుడు, కుణాలుడు, జలౌకుడు అనే ముగ్గురు కుమారులు అశోకున్నట్లు తెలుపుతున్నాయి. వాయు, బ్రహ్మాండ పురాణాలు అశోకుని తరువాత కుణాలుడు ఎనిమిది సంవత్సరాలు పరిపాలించాడని, అతని తరువాత బందుపాలితుడు, ఇంద్రపాలితుడు, దేవవర్మ, శతధనుష్, బృహద్రథుడు మొత్తం ఆరుగురు రాజులు 48 సంవత్సరాలు పరిపాలించారని వివరిస్తున్నాయి. మత్స్యపురాణం ప్రకారం అశోకుని తరువాత దశరథుడు, అతని తరువాత సంప్రతి, శతధన్వుడు, బృహద్రథుడు 34 సంవత్సరాలు పరిపాలించినట్లు పేర్కొంటున్నది. విష్ణుపురాణం అశోకుని తరువాత ఏడుగురు రాజులు పరిపాలించారని వారు సుయశ,

దశరధ. సంగత, శాలిశుక, సోమవర్మ, శతధన్వ, బృహద్రధుడు అని చెబుతున్నది. ఈ పురాణాలలో ఇచ్చిన వివిధ పట్టికలలో జాబితాలను పోల్చడం వలన వచ్చిన పట్టిక ప్రకారం అశోకుని తరువాత కుణాలుడు, బంధుపాలిత, ఇంద్రపాలిత, దశోన, దశరధ, సంప్రతి, శాలిశుక, దేవవర్మ, శతధన్వ, బృహద్రధుడు మొత్తము పదిమంది రాజులు 85 సంవత్సరాలు పరిపాలించినట్లు చివరి మౌర్యుల కాలక్రమం వస్తుంది.

కాని ఈ జాబితా మౌర్యుల కాలనిర్ణయం ప్రకారం అమోద యోగ్యం కాదు. చివరి మౌర్యులను గురించి పురాణాలలో విభిన్న సమాచారమున్నప్పటికి మొత్తం మౌర్య వంశం 137 సంవత్సరాలు పరిపాలించిందన్న అంశంలో పురాణాలన్ని ఏకాభిప్రాయంతో ఉన్నాయి. పురాణాలు ఇస్తున్న సమాచారం ప్రకారం మౌర్యులలో మొదటి ముగ్గురు చక్రవర్తులైన చంద్రగుప్త, బిందుసార, అశోకుడు మొత్తం 85 సంవత్సరాలు పరిపాలించారు. మిగిలిన 52 సంవత్సరాలు అశోకుని తరువాత మౌర్య సామ్రాజ్యాన్ని పరిపాలించిన మౌర్య రాజులందరి పాలనా సంవత్సరాలు. కాని పురాణాల వివిధ పట్టికలలోని జాబితాల ప్రకారం చివరి మౌర్యుల పాలనా సంవత్సరాలు 85 సంవత్సరాలు వస్తున్నాయి. కాని చివరి మౌర్యులు 85 సంవత్సరాలు పాలించారనడం పూర్తిగా అసమంజసమౌతుంది. అలాగే ఈ పురాణాల పట్టికలలో పాలనా సంవత్సరాలలో కూడా చాల తేడాలున్నాయి. చివరి మౌర్యుల పాలనా సంవత్సరాలు 52 సంవత్సరాల కంటే ఎక్కువగా గానీ తక్కువగా గానీ పేర్కొంటున్నాయి. ఈ పరిశీలన వలన పురాణాలు చెబుతున్న ఏ పట్టికా పూర్తి ప్రామాణికమని అంగీకరించడానికి వీలుగా లేదు.

**4.2.1 బౌద్ధ గ్రంధాలు - కడపటి మౌర్యుల జాబితా**: బౌద్ధ ఆధారాలలో అశోకావదానం చెబుతున్న వివరాల ప్రకారం అశోకుని తరువాత సంప్రతి, బృహస్పతి, వృషసేన, పుష్యధర్మ, పుష్యమిత్రులు మగధను పరిపాలించారు. జైన గ్రంథాలు ఇస్తున్న సమాచారం ప్రకారం అశోకుని అనంతరం అతని మనుమడు, కునాలుని పుత్రుడు అయిన సంప్రతి మౌర్య సామ్రాజ్యధినేత అయినాడు. టిబెట్ చరిత్రకారుడు తారానాథ్ వివిధ బౌద్ధ గ్రంథాల ఆధారంగా ఇచ్చిన జాబితా ప్రకారం అశోకుని తరువాత విగతాశోక, వీరసేనులు మగధను పరిపాలించారు. కల్హణుడు తన రాజతరంగిణిలో మిగిలిన ఆధారాలలోలేని జలౌకుడు అశోకుని తరువాత కాశ్మీర్ కు రాజైనట్లు అతని తరువాత దామోదరుడు పరిపాలించినట్లు తెలియజేశాడు.

**4.2.2 తీవరుడు**: అశోకుని అనంతరం అతని కుమారుడైన తీవరుడు సింహాసనం అధిష్ఠించే అవకాశం ఉన్నది. అశోకుని చివరి పాలనా కాలంలో వేసిన అలహాబాద్ స్తంభం పైనున్న మహారాణి శాసనంలో తల్లి కారవాకితో పాటు తీవరుడు ప్రస్తావించబడ్డాడు. కాని వాఙ్మయాధారాలలో ఎక్కడా తీవరుని ప్రస్తావన కన్పించదు. అశోకుని మరణం తరువాత తల్లి కారవాకి (తిస్సరఖ్ఖ) తో సహా తీవరుని ప్రసక్తి మనకు ఏ సారస్వత ఆధారాలలోనూ కన్పించదు.

**4.2.3 కునాలుడు**: బౌద్ధ గ్రంథాల కథనం ప్రకారం అశోకుని కుమారుడు కునాలుడు కొంతకాలం తక్షశిలలో రాజప్రతినిధిగా పదవిని నిర్వహించి తరువాత అతని వారసునిగా మౌర్య సామ్రాజ్యన్ని పరిపాలించినట్లు తెలుస్తున్నది. విష్ణు పురాణంలో లభ్యమౌతున్న సమాచారాన్ని బట్టి అశోకుని తరువాత సుయశ, అతని తరువాత దశరధుడు మౌర్య రాజ్యధికారం చేపట్టారు. విష్ణుపురాణం ఒక్కటే సుయశను పేర్కొంటున్నది.

చరిత్రకారులు కొంత మంది సుయశ అనేది రాజు అయిన తరువాత కునాలుడు ధరించిన బిరుదుగా భావిస్తున్నారు. దివ్యావదానం ఇతడికి ధర్మవివర్ధన అనే పేరును వాడింది.

**4.2.4 దశరథుడు**: మత్స్య పురాణం చెబుతున్న వివరాల ప్రకారం అశోకుడి తరువాత అతని పౌత్రుడు దశరథుడు మౌర్య సింహాసనమధించినట్లు తెలుస్తున్నది. అశోకుడి తరువాత వారసులుగా సారస్వత ఆధారాలు పేర్కొంటున్న వారిలో దశరథుడు ఒక్కడే శాసనాల ద్వారా తెలుస్తున్నాడు. ఇతడి శాసనాలు బరాబర్ పర్వతాలలోని నాగార్జుని కొండలో ఉన్నాయి. ఈ శాసనాలు దశరథుడు నాగార్జుని కొండలలోని గుహలను ఆజీవికులకు దానం చేసిన సందర్భంగా జారీ చేసినవి. దశరథుడు సింహాసనమెక్కిన వెంటనే ఆ గుహలను ఆజీవికులకు అంకితం చేస్తూ దేవానాంప్రియ దశరథుడు ఇచ్చిన ఆజ్ఞలే శాసనాలుగా చెక్కారు. శాసనలిపి అశోక లిపి, అంతేకాకుండా శాసన శైలి, స్వభావాలు కూడ అశోకుని శాసనాలను పోలి ఉన్నవి. అందువలన అశోకుని తరువాత వెంటనే ఈ శాసనాలు జారీ అయినట్లు రోమిల్లా థాపర్ వంటి చరిత్రకారులు భావిస్తున్నారు. ఈ శాసనాలలోని "సూర్య చంద్రులున్నంత వరకు ఈ నివాసం నిలిచి ఉండాలన్న" దశరథునికి కోరికకు, ఏడవ స్తంభ శాసనంలోని 'ఆచంద్రార్కం ధర్మసూత్రాలను స్త్రీ పురుషులు అనుసరించాలి' అనే అశోకుని ఆకాంక్షకు దగ్గర సంబంధముంది. ఆజీవికులకు గుహలను అంకితం చేయడం, శాసనాలు వేయించటం, దేవానాంప్రియ బిరుదు ధరించటం మొదలగు అంశాలన్నీ దశరథుడు తన పితామహుడైన అశోకునికి సన్నిహితంగా మెలిగినట్లు సూచిస్తున్నాయి. అశోకుడు బౌద్ధ మతం స్వీకరించి కూడా తన మత సామరస్య సిద్ధాంతానుగుణంగా బరాబర్ గుహలను తొలిపించి ఆజీవికులకు దానం చేశాడు. అటువంటి విధానాన్నే దశరథుడు అనుసరించాడు. ఈ శాసనాల వలన దశరథుడు ఆజీవికుల యెడల ప్రత్యేక ఆభిమానాన్ని ప్రదర్శించాడని చెప్పవచ్చు కాని ఇతర మతాల పట్ల నిరాదరణ వహించాడని చెప్పడానికి ఎటువంటి సూచన ఈ శాసనంలో లేదు.

**4.2.5 సంప్రతి**: మత్స్య పురాణం దశరథుని తరువాత అతని కుమారుడు సంప్రతి రాజైనట్లు చెప్పగా, జైన బౌద్ధ గ్రంథాలు కుణాలుని కుమారుడిగా సంప్రతిని పేర్కొంటున్నాయి. అశోకుని పౌత్రుడైన సంప్రతిని జైన మత పోషకునిగా జైన గ్రంథాలు కీర్తిస్తున్నాయి. జిన ప్రభసూరి అందిస్తున్న సమాచారం ప్రకారం సుహస్తి అనే ఆచార్యుని వద్ద సంప్రతి జైన మత దీక్ష స్వీకరించాడు. అప్పటి నుండి పాలకుడిగా బౌద్ధ మత వ్యాప్తికి అశోకుడు చేసినంత కృషి జైన మత వ్యాప్తికి సంప్రతి చేసినట్లు, అతని ఆదేశం పైన జైన మతాచార్యులు దేశ విదేశాలలో జైన మత ప్రచారం చేసినట్లు జైన గ్రంథాలు వర్ణిస్తున్నాయి. అంతేకాకుండా సంప్రతి పాటలీపుత్రము నుండి, ఉజ్జయిని నుండి పరిపాలించినట్లు కూడ ఈ గ్రంథాలు వర్ణిస్తున్నాయి. అయితే ఈ అంశాలను బలపరచే శాసనాలు కాని ఇతర ఆధారాలు గాని ఇంత వరకు లభించలేదు.

**4.2.6 జలౌకుడు**: 12 వ శతాబ్దంలో కల్హణుడు రచించిన రాజతరంగిణి కాశ్మీరు రాజ్యాన్ని పరిపాలించిన రాజుల చరిత్ర. ఈ చారిత్రక గ్రంథం ప్రకారం జలౌకుడు అశోకుని వారసునిగా కాశ్మీరును పరిపాలించాడు. జలౌకుడు తీవ్రమైన శైవమతాభిమాని. విజయగర్వంతో బలవంతులై ఉన్న బౌద్ధులను జలౌకుని గురువు ఓడించి అణచి వేశాడని రాజతరంగిణి వర్ణిస్తున్నది. దేశం పై దాడి చేసి పీడిస్తున్న మ్లేచ్ఛులను ఓడించి తరిమివేసి సమస్త భూమండలాన్ని జలౌకుడు జయించాడని రాజతరంగిణి ద్వారా తెలుస్తున్నది. కాని

రాజతరంగిణిలో ప్రాచీన రాజుల గాథలు అస్తవ్యస్తంగా ఉన్నందున జలౌకుడు అశోకుని కుమారుడు కాదనే అభిప్రాయం కూడ చరిత్రకారులలో ఉన్నది.

**4.2.7 శుభగసేనుడు**: గ్రీకు రచయిత పోలిబియస్ పేర్కొన్న వివరాల ప్రకారం క్రీ.పూ 206 సంవత్సరంలో సిరియా రాజైన యాంటియోకస్ వాయవ్య భారతదేశ ప్రాంతంలో రాజైన సోఫగసేనస్ (శుభగసేన) ఆస్థానానికి యాండ్రోస్తనీస్ ను రాయబారిగా నియమించి శుభగసేనుడిచ్చే ఏనుగులను, ధనాన్ని తీసుకురావాల్సిందిగా ఆజ్ఞాపించినట్లు తెలుస్తున్నది. ఈ అంశాల వలన శుభగసేనుడు యాంటియోకస్ సామంతుడని స్పష్టమౌతున్నది. బహుశా శుభగసేనుడు కాని అతని పూర్వీకులు కాని ఈ ప్రాంతంలో మౌర్యుల రాజప్రతినిధిగా ఉంటూ స్వాతంత్ర్యాన్ని ప్రకటించి ఉండవచ్చును. కాని శుభగ సేనునికి మౌర్యులకు ఉన్న సంబంధాలు తెలియటం లేదు.

**4.2.8 శాలిశుకుడు, చివరి రాజులు**: శాలిశుకుడిని అశోకుని తరువాత నాల్గవ మౌర్య రాజుగా విష్ణు పురాణం పేర్కొంటున్నది. ఇతర వాఙ్మయాధారాలు కూడ దీనిని బలపరుస్తున్నాయి. గార్గి సంహిత శాలిశుకుడు దుష్టుడు, ప్రజాకంటకుడైన రాజుగా చెబుతున్నది. శాలిశుకుని పాలన ముగిసిన తరువాత యవనులు భారతదేశం పై దండెత్తి పాటలీపుత్రం వరకు పురోగమిస్తారని గార్గి సంహిత జోస్యం చెప్పింది. శాలిశుకుని తరువాత దేవవర్మ ఏడు సంవత్సరాలు పాటలీపుత్రాన్ని పరిపాలించినట్లు వాయు పురాణం పేర్కొంటున్నది. వాయు, మత్స్య, విష్ణుపురాణాలు చివరి ఇద్దరు మౌర్య రాజులైన శతధన్వ, బృహద్రథుల గురించి ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాయి. వీరిలో శతధన్వుని పాలనా కాలం ఎనిమిది సంవత్సరాలు కాగా బృహద్రథుడు ఏడేండ్లు పాలన చేశాడు. బృహద్రథుడ్ని అతని సేనాని పుష్య మిత్రుడు సర్వ సైన్య ప్రదర్శన అనే నెపంతో వధించాడు.

**4.2.9 ముగింపు**: అశోకుని తరువాత పాలించిన మౌర్య రాజుల చరిత్రను నిశితంగా పరిశీలించిన రోమిల్లా థాపర్ విశ్లేషణ ప్రకారం అశోకుని మరణానంతరం క్రీ.పూ. 233 - 232 లో మౌర్య సామ్రాజ్యం తూర్పు, పశ్చిమ విభాగాలుగా విభజించబడింది. తక్షశిల రాజధానిగా పశ్చిమ ప్రాంతాన్ని మొదట కుణాలుడు ఆ తరువాత సంప్రతి కొద్దికాలం పాటు పాలించారు. సామ్రాజ్యం తూర్పు ప్రాంతంలో పాటలీపుత్రం రాజధానిగా దశరథుడు, సంప్రతి, శాలిశుక, దేవవర్మ, శతధన్వ, బృహద్రథులు, 52 సంవత్సరాల కాలం పరిపాలించారు. బృహద్రథుడి మరణంతో మౌర్యవంశం అంతరించింది.

**డా॥ కొండా శ్రీనివాసులు**

## పాఠం - 5

# మౌర్య సామ్రాజ్యపతనం

### 5.1 మౌర్య సామ్రాజ్య పతనం - కారణాలు:

అశోకుడు మరణించిన తరువాత అర్ధ శతాబ్ది కాలం తరువాత మౌర్య సామ్రాజ్యం పతనమయ్యింది. మౌర్య రాజులలో చివరివాడైన బృహద్రధుడ్ని అతని సేనానీ, బ్రాహ్మణుడు అయిన పుష్యమిత్ర శుంగుడు క్రీ.పూ 187 ప్రాంతంలో వధించి మగధ రాజ్యాన్ని ఆక్రమించి శుంగ వంశ పాలన ప్రారంభించాడు. మౌర్య సామ్రాజ్య పతనానికి గల కారణాల పై చరిత్ర కారులలో భిన్నాభిప్రాయాలున్నాయి.

**5.1.1 అశోకుని మత విధానం**: మౌర్య సామ్రాజ్య పతనానికి అశోకుడు అనుసరించిన విధానాలే ప్రధాన కారణాలని కొందరు చరిత్రకారుల అభిప్రాయం. ఈ ఆరోపణ రెండు ముఖ్యవాదాలపై ఆధారపడింది. మొదటి వాదం అశోకుడు బౌద్ధమత విధానానికి, అతని తరువాత సంప్రతి మొదలగు వారి జైనమత అనుకూల విధానానికి వ్యతిరేకంగా బ్రాహ్మణ మతం విజృంభించి పుష్యమిత్రశుంగుని నాయకత్వంలో తిరుగుబాటుచేసి మౌర్యసామ్రాజ్యాన్ని క్రూలద్రోసింది. బ్రాహ్మణులు యజ్ఞాలను నిర్వహిస్తు తద్వారా వారు దేవతలకు ప్రజలకు మధ్యవర్తులుగా ఉండేవారు. యజ్ఞాల వల్లనే బ్రాహ్మణుల అధికార, ప్రతిష్ఠలు పెరిగాయి. అశోకుడు జంతు బలులను నిషేదించటం, ప్రత్యక్షంగా బ్రాహ్మణులను దెబ్బతీయడమేనని కొందరభిప్రాయం. అయితే నాటి బ్రాహ్మణ వాఙ్మయం కూడ అహింసను సమర్ధిస్తూ కేవలం యజ్ఞాలు మాత్రమే చేస్తూ ఉండటం నిష్ప్రయోజనమని చాటుతున్నది. అందువలన జంతు బలి నిషేధం బ్రాహ్మణుల పట్ల అశోకుడు విరోధం వహించడం కాదని కొందరభిప్రాయం. అశోకుడు శాసనం వేసిన ప్రత్యేక స్థలంలోనే జంతువులను వధించరాదని, జంతు బలినే కాక ఆహారయోగ్యమైన జంతువులను కూడ కొన్నింటిని చంపరాదని శాసనాలలో వ్రాయించడం గమనించాల్సిన అంశం. అశోకుడు తన ధమ్మ విధానంలో భాగంగా జాతరలను నిషేధించడం ప్రజల తిరుగుబాటుకు ఒక కారణమనే వాదన ఉన్నది. జాతర్ల వేడుకలను, మాంసాహారాన్ని నిషేధించి అశోకుడు ప్రజాదరణ కోల్పోయాడు. కాని ఈ నిషేధం పూర్తిగ అమలు జరిగిందనడం అనుమానాస్పదం. అశోకుడు తన పాలనా కాలం చివరి సంవత్సరాలలో కొంత నిరంకుశంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఆ కాలంలో ప్రజలకు కష్టం కలిగించే చర్యలు అశోకుడు అమలు జరిపి ఉండవచ్చును. అయితే ఈ విధానాలనే తరువాత మౌర్య రాజులు అనుసరించారనే భావం పైనే ప్రజా విప్లవవాదం అధారపడి ఉన్నది. కాని తరువాత రాజులు అశోకుని విధానాలను తు.చ. తప్పకుండా అనుసరించ లేదు. మౌర్య రాజుల నిరంకుశత్వమే నిజమైనట్లయితే దానికి వ్యతిరేకంగా పుష్పమిత్రుడిని సమర్థిస్తూ తిరుగుబాటు చేయటానికి ప్రజలలో తగిన సమైక్య జాతీయ చైతన్యం లేదు.

**5.1.2 బ్రాహ్మణుల ఆగ్రహం**: అశోకుడు న్యాయ విధానంలో నెలకొల్పిన వ్యవహార సమత, దండ సమతల వల్ల అంతకుపూర్వం నుండి బ్రాహ్మణులు అనుభవిస్తున్న ప్రత్యేక హక్కులు కోల్పోయారని, ఆ కారణంచేత బ్రాహ్మణులు తిరుగుబాటు చేశారనే అభిప్రాయం ఉన్నది. అశోకుని శాసనాలలో బ్రాహ్మణులను,

శ్రమణులను గౌరవించాలని, వారికి దానాలు చేయాలని తరుచుగా విజ్ఞాపనలు చేసినందున అశోకునికి బ్రాహ్మణ ద్వేషం లేదనే విషయం స్పష్టమౌతుంది.

అశోకుడు బౌద్ధమతాన్ని స్వీకరించి ఆ మత ప్రచారానికి, మత వ్యాప్తికి ఎన్నో విధాల కృషి చేశాడని అందులో భాగంగానే 84000, స్తూప, విహారాలు మొదలగు బౌద్ధ నిర్మాణాలు చేపట్టాడని, బౌద్ధ మతాదరణ వలన ఇతర మతాల పట్ల ముఖ్యంగా బ్రాహ్మణ మతంపట్ల నిరాదరణ వహించాడని, ఆ కారణంగానే బ్రాహ్మణుడూ వైదిక మతాభిమాని అయిన పుష్యమిత్ర శుంగుడు మౌర్యుల పై తిరుగుబాటు చేసి అశోకుడు నిర్మించిన బౌద్ధ నిర్మాణాలను ధ్వంసం చేయుటకు సంకల్పించాడని బౌద్ధ వాఙ్మయం వివరిస్తున్నది. అశోకుడు తన శాసనాలలో మత సామరస్యాన్ని, మత సహనాన్ని ప్రచారం చేయటమేకాక అన్ని మతాలను సమానంగా ఆదరించాలని పేర్కొన్నాడు. అంతే కాకుండా మౌర్య యుగానంతర వాస్తు శిల్పాలను పరిశీలించినట్లయితే ముఖ్యంగా సాంచీ, బార్హుత్ స్తూపాల విస్తరణకు కారకులు శుంగులే అని బోధపడుతుంది. అందువలన కేవలం అశోకుని బౌద్ధమత స్వీకరణయే మౌర్యుల పతనానికి కారణం అనేది సరియైన భావం కాదు.

**5.1.3 రాజాస్థాన కుట్ర**: చివరి మౌర్యుల కాలంలోని రాజులు తమను తామే రక్షించుకోలేని పరిస్థితులలో ఉన్న సమయంలో బృహద్రధుడ్ని పదభ్రష్టుడ్ని చేయటానికి పెద్ద విప్లవం అవసరం లేదు. బాణుని హర్ష చరిత్రలో బృహద్రధుడ్ని సైనిక పర్యవేక్షణ సమయంలో పుష్యమిత్రుడు వధించినట్లు చెప్పబడింది. ఈ సంఘటన ఒక పెద్ద విప్లవాన్ని కాక రాజాస్థానకుట్రను సూచిస్తున్నది. చివరి మౌర్యుల పాలనలో సమర్ధమైన ప్రభుత్వాన్ని వాగ్దానం చేసే ఎవరినైనా రాజుగా అంగీకరించడానికి ఉద్యోగులు సిద్ధమైన దుస్థితికి ప్రభుత్వ యంత్రాంగం దిగజారి పోయింది. ఇది బ్రాహ్మణుల విప్లవమే అయినట్లయితే పొరుగు రాజ్యాల సహాయం పుష్యమిత్రుడికి లభించి ఉండేది.

**5.1.4 అశోకుని అహింసా విధానము - సైనిక బలహీనత**: అశోకుడు అవలంబించిన అహింసా విధానం వలన మౌర్యుల సైన్యం నిర్వీర్యమై తరువాత వచ్చిన గ్రీకుల దాడులను ఎదుర్కోలేకపోయాయనే విమర్శ ఉన్నది. ఈ కారణంగానే అశోకుని మరణానంతరం కొద్ది కాలంలోనే సామ్రాజ్యం పతనం అయ్యిందని, ఈ అహింసా విధానం వల్లనే సైనిక బలం క్షీణించటమేకాక, రాజ్యాధికారం బలహీనమై రాష్ట్రాల అధికారుల దౌర్జన్యాలు మితిమీరటం వలన తిరుగుబాటు జరిగింది అని రాయ్ చౌదరి అభిప్రాయం. అశోకుని పాలనా విధానం, ప్రభుత్వ స్వభావం ఆ కాలపు సాంప్రదాయానికి విరుద్ధమైనదే. అతడు తన ధమ్మ విధానానికి అనుగుణంగా సాధ్యమైనంతవరకు తన పాలనా విధానాలను రూపొందించుకున్నాడు. అహింసా విధానంలో భాగంగా జంతువధ నిషేధంతోబాటు, జంతువుల పట్ల కరుణ ప్రదర్శించాలని తన శాసనాలలో ప్రకటిస్తూ వచ్చాడు. అయినా అతని అంత:పురంలో కూడ ఆహారం కోసం జంతువులను వధిస్తూనే ఉన్నారు. అయితే వీటి సంఖ్య పూర్వం కంటే చాల తగ్గింది. సాధ్యమైనంత వరకు మాంసాహార వాడకం తగ్గింది కాని పూర్తిగా నిషేధించినట్లు ఎక్కడా ఆధారాలు లేవు. ఆహింసావాది అయిన అశోకుడు మరణశిక్షను రద్దు చేయకపోవడం గమనించాల్సిన అవసరం ఉంది. ఇతని అహింసా విధానం ప్రజలను ధర్మానువర్తనులుగా చేసి సామ్రాజ్యం శాంతి సుస్థిరలతో విలసిల్లడానికుద్దేశించినది. అశోకుడు పాలనా వ్యవహారాలలో కఠినంగా వ్యవహరించిన తీరు అతని శాసనాలలోనే కన్పిస్తున్నది.

కళింగను అశోకుడాక్రమించటంతో దాదాపు భారతదేశంలో అధికభాగంలో మౌర్య సామ్రాజ్యం విస్తరించింది. దక్షిణాన ఉన్న చోళ, పాండ్యాది రాజ్యాలు మౌర్యులకు ప్రమాదకారులు కాదు. పైగా ఆ రాజ్యాలు మౌర్యుల పట్ల విధేయులుగా ఉన్నందున వారిని జయించనవసరం లేదు. పశ్చిమ దిక్కున ఉన్న ఆంటియోకస్ పరిపాలిస్తున్న సిరియా సామ్రాజ్యం పై దాడి చేయడం అవివేకమని, ఆ రాజ్యలతో మైత్రి చంద్రగుప్తుని కాలం నుండే కొనసాగుతున్నది. ఈ కారణాల వలన అశోకుడు విజయ యాత్రలు కొనసాగించలేదు. అందువలన అశోకుడు తన కాలంలో అహింసా విధానం అనుసరించినంత మాత్రాన మౌర్య సామ్రాజ్యం బలహీనమై విచ్ఛిన్నం కాదు. తరువాత తరం వారు అసమర్ధులైనందున, దండయాత్రలు చేసి ఆక్రమించాల్సిన రాజ్యాలు లేనందున సైనికంగా మౌర్య సామ్రాజ్యం క్షీణ దశకు చేరుకొన్నది.

**5.1.5 ఆర్ధిక విధానం**: కడపటి మౌర్యుల కాలంలో మౌర్యుల ఆర్ధిక విధానం పై అధిక భారం ఏర్పడిందని ఆ కారణం కూడ మౌర్యుల పతనానికి తోడ్పడిందనే ఆభిప్రాయమున్నది. ఆర్థికాభివృద్ధికి పన్నులను పెంచటానికి చర్యలు తీసుకొన్నారని దీనికి ఉదాహరణ. నటుల మీద, వేశ్యల మీద పన్నులు విధించటం. దీనికి తోడు తరువాతి మౌర్యుల విద్ధాంక నాణేలలో నకిలీ నాణేలు ఎన్నో ఉన్నాయని తెలుస్తున్నది. దేశ ఆదాయానికి పన్నులు ముఖ్య ఆధారమని గుర్తించిన మౌర్యులు దానికనుగుణంగా పన్నులను విధించే పద్ధతులను అనుసరించారు. వేశ్యా వృత్తి పైన పన్నులు విధించడం న్యాయబద్ధమేనని, వ్యవసాయదారుల పై పన్నులు వంటివి సాధరణమైనవని, ఖజానా ఖాళీ అయిన సమయంలో తీసుకోవలసిన అత్యవసర చర్యలలో భాగంగా విధించాల్సిన పన్నుల జాబితాలో నట వేశ్యా వృత్తుల పై పన్నుల వంటివి లేవు అని అర్ధశాస్త్రం వలన తెలుస్తున్నది. ఆర్థిక విధానం పై భారం కారణంగానే నకిలీ నాణేలు తయారయ్యాయని కౌశాంబి అభిప్రాయపడ్డారు. ఇంటువంటి నాణేలు చివరి మౌర్యుల కాలంలో రాష్ట్రాల పై కేంద్రాధికారం అదుపు తప్పినందున ఆ ప్రాంతాలు స్వతంత్రమైన కారణంగా ఆ ప్రాంతాలలో ఇవి చెలామణిలోకి వచ్చాయి. పురావస్తు త్రవ్వకాలలో లభ్యమయిన భౌతిక అవశేషాలు నాటి ఆర్థిక విధానం పైన ఒత్తిడిని సూచించడం లేదు. హస్తినాపురం, శిశుపాలఘర్ మొదలగు ప్రదేశాలలో త్రవ్వకాలలో బయల్పడ్డ సామాగ్రి నాటి ఆర్థిక విధానంలో ముఖ్యంగా వాడుకలో ఉన్న వస్తువుల గుణంలోను, సాంకేతిక విజ్ఞానంలోను పురోగతిని సూచిస్తున్నాయి. ఇటువంటి అభివృద్ధి మౌర్యుల తొలి దశ కంటే చివరి కాలంలో సామ్రాజ్యమంతటా సమంగా విస్తరించినట్లు ఈ ఆధారాల వల్ల తెలుస్తున్నది. పూసలు, ఉంగరాలు, జేగురు మట్టిబొమ్మల తయారీలో కూడ అభివృద్ధి కనిపిస్తుంది. దేశం సమైక్యం కావడం వలన రవాణా సౌకర్యాలు పెంపొందడం వలన, ఆంతరంగిక శాంతి భద్రతల కారణం వర్తకం అభివృద్ధి చెంది కొత్త వాణిజ్య శ్రేణులనేకం ఏర్పడి ఆర్థిక పురోగతిని మౌర్యయుగం సాధించగలిగింది. మౌర్య సామ్రాజ్యం క్షీణించే దశలో కూడా సామ్రాజ్యం సుసంపన్నంగానే ఉన్నది.

**5.1.6 పన్నుల భారం**: మౌర్యుల కాలంలో వ్యవసాయదారుల పై విధించిన భూమిశిస్తు భారమే ప్రజలు చేసిన తిరుగుబాటుకు కారణమనే అభిప్రాయమున్నది. గ్రీకు రచనల ప్రకారం మౌర్యుల కాలంలో పంటలో నాల్గవ వంతు భూమి శిస్తుగా విధించేవారు. కాని భూసారాన్ని బట్టి, నీటి వనరులనుబట్టి ప్రాంతానికి ప్రాంతానికీ మధ్య పన్నులలో వ్యత్యాసాలున్నాయి. మెగస్తనీస్ పంటలో నాల్గవంతు శిస్తుగా విధించేవారని

ఇండికాలో పేర్కొన్నాడు. బహుశా అది పాటలీపుత్ర ప్రాంతమై ఉంటుంది. ఈ ప్రాంతం సారవంతమైనదేకాక నీటి వనరులు కూడ పుష్కలంగా కలిగివున్న కారణంగా అక్కడ నాలుగోవంతు వంతు శిస్తుగా విధించి ఉండవచ్చును. రుమ్మిండై వంటి ప్రాంతాలలో శిస్తు ఆరో వంతు మాత్రమే ఉండేది. అత్యవసర పరిస్థితులలో శిస్తును నాల్గొవంతు లేదా మూడో వంతుకు పెంచవచ్చని అర్థ శాస్త్రం సూచిస్తునది.

**5.1.7 అసమర్థులైన వారసులు**: అశోకుని తరువాత బలహీనులైన రాజులు మౌర్య సామ్రాజ్యాన్ని పరిపాలించడం ఆ సామ్రాజ్య పతనానికి ముఖ్య కారణంగా పేర్కొంటున్నారు. వారసుల మధ్య జరిగిన సామ్రాజ్య విభజన కూడ సామ్రాజ్య పతనానికి కారణమయ్యింది. సామ్రాజ్యంలోని తూర్పు ప్రాంతానికి దశరథుడు రాజుగా, పశ్చిమ ప్రాంతానికి కుణాలుడు రాజుగా సామ్రాజ్య విభజన జరిగింది. ఈ విభజన కారణంగా బలహీనమైన మౌర్య సామ్రాజ్యం వాయవ్య ప్రాంతం పై జరిగిన బాక్ట్రియన్ గ్రీకుల దండయాత్రను సమర్థవంతంగా ఎదుర్కొన లేకపోయింది. సామ్రాజ్య విభజన వలన పాలనా వ్యవస్థ కూడ బలహీన పడింది. తొలి మౌర్య చక్రవర్తులైన చంద్రగుప్త, అశోకుడు నిర్మించిన కేంద్రీకృత పాలనా వ్యవస్థ సక్రమంగా పని చేయడానికి కేంద్ర పర్యవేక్షణ అవసరం. సామ్రాజ్య విభజన తరువాత పాటలీపుత్రం రాజధానిగా గల తూర్పు ప్రాంతంలో కేంద్రీకృత మౌర్యుల పాలనా వ్యవస్థ కొనసాగింది. కాని పశ్చిమ ప్రాంతంలో తక్షశిల రాజధానిగా ఏర్పడిన ప్రాంతంలో ఆ రాజ్య పాలనను విస్తృతపరచి కేంద్రీకృత పాలనా వ్యవస్థకు అనుగుణంగా ఏర్పరచవలసి వచ్చింది. సరిగ్గా ఈ ప్రయత్నాలు జరుగుతున్న సమయంలోనే వాయవ్య ప్రాంతం పై గ్రీకు దండయాత్రలు ప్రారంభమయ్యాయి. అధికారాన్ని సుస్థిరం చేసుకొనక ముందే తమ రాజ్యానికి సమస్యగా తయారయిన ఈ గ్రీకు దండయాత్రలను అరికట్టి తమ రాజ్యాన్ని వాయవ్య ప్రాంతంలోని మౌర్యులు కాపాడుకోలేకపోయారు.

అశోకుని తరువాత రాజ్యాధికారం చేపట్టిన వారు అందరూ అసమర్థులే. అశోకుడు అనుసరించిన విధానాలు సంప్రదాయ సిద్ధమైనవి కావు. అతడనుసరించిన విధానాలనే కొనసాగించడమా లేక సాంప్రదాయ సిద్ధమైన పాలనా పద్ధతికి మారడమా అనేది అశోకుని తరువాత రాజులైన వారికి సమస్యగా మారింది. క్రీ.పూ 3వ శతాబ్దంలో మౌర్య సామ్రాజ్యానికి ధమ్మం ఎందుకు అవసరమయ్యిందో, అశోకుడు ఆ విధానాన్ని ఎందుకు అనుసరించాడో తరువాతి మౌర్యులు అవగహన చేసుకోలేకపోయారు. దశరథుడు మాత్రం అశోకునివలే ఆ జీవిక శ్రమణులకు బరాబర్ కొండలలో గుహలను దానంగా ఇచ్చాడు. ఈ ఒక్క శాసనం తప్ప అశోకుని తరువాత మౌర్యుల శాసనాలు కన్పించకపోవడం అశోకుని విధానంలో వారికి గల అనాసక్తిని సూచిస్తున్నది. పురాణాలలో లభిస్తున్న సాక్ష్యాధారాల ప్రకారం చివరి మౌర్యుల పట్టికల పేర్లలో ఎన్నో వ్యత్యాసాలున్నట్లు తెలుస్తున్నది. దీని వలన రాజకుమారులేకాక, రాజ బంధువులు, దాయాదులు సింహాసనం పై తమకుగల హక్కులను ప్రకటించి అధికారం కోసం ప్రయత్నించినట్లు కన్పిస్తున్నది. మౌర్య వంశంలో రాజ్యాధికారం కోసం వారసత్వ యుద్ధాలు, అంతర్గత కలహాలు కొత్తగా వచ్చినవేమి కాదు. అశోకుడే అధికారం కోసం సోదరులను వధించాడన్న విషయాన్ని మనం మరవరాదు. అటువంటి ప్రయత్నమే అశోకుని తరువాత మౌర్యులలో కొందరు చేయడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఇటువంటి వారిలో కొంత మంది రాష్ట్రాలలో స్వతంత్రాధికారాన్ని ప్రారంభించారు. అశోకుని తరువాత దాదాపు ఆరుగురు రాజులు యాభై రెండు సంవత్సరాల స్వల్ప కాలం పరిపాలించటం వారి రాజకీయ దుర్బలత్వాన్ని

సూచిస్తున్నది. ఇటువంటి బలహీనులైన చక్రవర్తుల పాలనలో సామంత రాజులు, సరిహద్దు రాష్ట్రాల పాలకులు స్వాతంత్ర్యం కోసం ప్రయత్నించటం అసాధారణ విషయము కాదు. కేంద్రాధికారం బలహీనమైనందున ఆంధ్రులు, కళింగులు మొదలగు బలవంతులయిన సామంతులు ఇతర రాష్ట్ర పాలకులు, స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొన్నారు.

**5.1.8 రాష్ట్ర పాలకుల దౌర్జన్యాలు**: చివరి మౌర్యుల కాలంలో రాష్ట్ర పాలకుల దౌర్జన్యాలు మితిమీరి ప్రజలు తిరుగుబాటు చేయటం వలన కూడ మౌర్య సామ్రాజ్యం పతనమయ్యింది. సమర్ధులైన తొలి మౌర్యుల కాలంలోనే అమాత్యుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తక్షశిలలో ప్రజలు తిరుగుబాటు చేశారు. ఇక అసమర్ధులైన చివరి మౌర్యుల కాలంలో ప్రబలిన రాష్ట్ర పాలకుల దౌర్జన్యాన్ని అదుపులో ఉంచే శక్తి వారికి లోపించింది.

**5.1.9 ముగింపు**: మౌర్య సామ్రాజ్య పతనానికి సైనిక బలహీనత, బ్రాహ్మణుల ఆగ్రహం, ప్రజల అసంతృప్తి, పన్నుల భారం, ఆర్థిక ఒత్తిడి మొదలగు కారణాలేకాక, పాలనా వ్యవస్థ స్వరూపం, జాతీయ ఐక్యత లోపించడం వంటివి ముఖ్య కారణాలైనాయి. మౌర్య పాలనా వ్యవస్థ కేంద్రీకృత విధానం పై ఆధారపడి రూపొందినది. సమర్ధుడైన చక్రవర్తి ఈ విధానాన్ని తన శ్రేయస్సుకు ప్రజల శ్రేయస్సుకు, సామ్రాజ్య రక్షణకు ఉపయోగించుకోగలడు, కాని అసమర్ధులైన వారి పాలనలో కేంద్ర అధికారం దుర్బలమైనపుడు సామ్రాజ్యానికి అది ప్రమాదకరంగా పరిణమించి, అరాచక శక్తులు విజృంభించి సామ్రాజ్య విచ్ఛిన్నానికి అవకాశం కలుగుతుంది. మౌర్య సామ్రాజ్యంలో జాతీయ సమైక్యతా భావం లేదు. భారతీయులందరూ గ్రీకులను ద్వేషించారు. అయినా భారతీయులు సంఘటితంగా గ్రీకులను ఎదుర్కొనకపోవటానికి కారణం వారిలో జాతీయ ఐక్యత లేకపోవడం. అలెగ్జాండర్ ను పురుషోత్తముడు ఎదుర్కొనప్పుడుగాని, ఆంటియోక్ కు శుభగసేనుడు లొంగిపోయినప్పుడు కాని, స్థానిక పాలకులు మాత్రమే గ్రీకులను ఎదిరించి పోరాడారు కాని పాటలీపుత్రం నుండి వారికెటువంటి సహాయం లభించలేదు. కాబట్టి మౌర్య సామ్రాజ్య ప్రజల మధ్య మౌలికమైన రాజకీయ ఐక్యత లేనందున రాజకీయంగా మౌర్య సామ్రాజ్య విచ్ఛిన్నం అనివార్యమై ఆ సామ్రాజ్యం పతనమయ్యింది.

**5.4 మాదిరి ప్రశ్నలు**:

1. కడపటి మౌర్యుల జాబితాలను వివరింపుము ?
2. మౌర్య సామ్రాజ్యం పతనానికి గల కారణాలు వివరింపుము ?

**సంక్షిప్త ప్రశ్నలు**:

అశోకుని అహింసా విధానం, ఏ విధంగా మౌర్య సామ్రాజ్య పతనానికి కారణమయ్యెను ?

**డా॥ కొండా శ్రీనివాసులు**

## పాఠం - 6

# మౌర్యుల పరిపాలన

6.0 లక్ష్యం:

మౌర్యుల పరిపాలనా లక్షణాలను, ఆకాలం నాటి ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక, మత లక్షణాలను వివరించడమే ఈ పాఠం లక్ష్యం.

**విషయక్రమం:**

6.1ఉపోద్ఘాతం

6.2 చక్రవర్తి

6.3 రాష్ట్ర పాలన

6.4 సైనిక వ్యవస్థ

6.5 న్యాయ వ్యవస్థ

6.6 నీటిపారుదల - వ్యవసాయం

6.7 జనాభా లెక్కల సేకరణ

6.8 ముగింపు

6.9 మౌర్య యుగ సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులు

**6.1 ఉపోద్ఘాతం:**

చంద్రగుప్త మౌర్యుడు తాను స్థాపించిన సువిశాల మౌర్య సామ్రాజ్యంలో తన ప్రధానమంత్రి అయిన చాణుక్యుని సహాయంతో పటిష్ఠమైన కేంద్రీకృత పాలనాయంత్రాంగాన్ని ఏర్పరచాడు. చంద్రగుప్తుడు ప్రవేశపెట్టిన పాలనా విధానాలకు అశోకుడు మరికొన్ని నూతన పాలనా సంస్కరణలు ప్రవేశపెట్టి మౌర్యులకు పాలనా వ్యవస్థకు మరింత మెరుగులు దిద్దాడు. మౌర్యుల సువిశాల సామ్రాజ్యంలో మతంలోను, ఆచార వ్యవహారాలలోను, భాషలోను వైవిధ్యము, వైరుధ్యము ఉన్న అనేక ప్రాంతాల ప్రజలు, జాతులు ఉన్నారు. వీరందరి సంక్షేమానికి, వారందరికి అనుకూలమైన పాలనా విధానాన్ని రూపొందించుటలో తొలి మౌర్య చక్రవర్తులు సఫలీకృతులైనారు. చంద్రగుప్త, అశోకులు రూపొందించిన విధానాలే తరువాత మౌర్యులు ఎటువంటి మార్పులు లేకనే అమలు జరిపారు. మౌర్యుల పరిపాలనా విధాన స్వరూపాన్ని తెలుసుకొనుటకు కౌటిల్యుని 'అర్థశాస్త్రం', మెగస్తనీస్ 'ఇండికా', అశోకుని శిలాశాసనాలు ముఖ్యమైన ఆధారాలు.

భారత సాంప్రదాయక రాజరిక విధానం ప్రకారం ప్రజల సాంఘిక స్థితిగతులను పరిరక్షించడమే చక్రవర్తి ప్రధాన కర్తవ్యం. ప్రజలు వర్ణాశ్రమ ధర్మాలను పాటిస్తూ, తమ వృత్తులను అనుసరించేటట్లు చేయటమే అతని భాధ్యతలలో ముఖ్యమైనది.

**6.2 చక్రవర్తి:**

సామ్రాజ్యంలోని అన్ని విభాగాల పాలనా విధాన నిర్దేశకుడు, శాసనాలు చేయటంలోనే, న్యాయాధిపతిగా తీర్పులను ఇవ్వడంలోను, సైనిక వ్యవహారాలలోను కాక ప్రతి పాలనా విషయంలోను చక్రవర్తే అత్యున్నత అధికారి. పాలనా వ్యవహారాలలో తనకు తగిన సలహాలు ఇచ్చి సహాయపడే మంత్రులను, ఇతర ఉద్యోగులను తానే స్వయముగా నియమించుటయే కాక వారి కార్యకలాపాలను అదుపు చేస్తూ, ప్రణాళికా బద్ధమైన పర్యవేక్షణ తో ప్రజా శ్రేయస్సుకు నిర్విరామంగా కృషి చేస్తుండేవాడు.

అర్ధశాస్త్రంలో కౌటిల్యుడు 'చక్రవర్తి ప్రజలకు ఉద్యోగులకు అన్ని సమయాలలో అందుబాటులో ఉండాలని సూచించాడు. అలా లేనట్లయితే అసంతృప్తికి, సంక్షోభానికి కారణమై, శతృవులకు బలికాక తప్పదని' హెచ్చరించాడు. ఈ సూచనను మౌర్యులు పాటించారనుటకు అశోకుని ఆరవశిలా శాసనమే ఉదాహరణ ఆరవ శిలాశాసనంలో తాను ఎక్కడ ఉన్నా, భోజనం చేస్తున్నా, అంతఃపురంలో ఉన్నా, విశ్రాంతి తీసుకుంటున్నా, నివేదకులు తనను దర్శించవచ్చునని, అశోకుడు చాలా స్పష్టంగా పేర్కొన్నాడు. కౌటిల్యుని సిద్ధాంతం ప్రకారం పరిపాలన సమర్ధవంతంగా కొనసాగడానికి రాజు అనుసరించవలసిన పద్దతులు మూడు. 1. పాలనలో అన్ని అంశాలకు సమాన ప్రాముఖ్యతను ఇవ్వడం. 2. అన్ని సమయాలలో అప్రమత్తుడై కార్యాచరణకు సన్నద్ధుడై ఉండటం. 3. విధి నిర్వహణలో ఎటువంటి జాప్యం కలుగకుండా చూడటం. చక్రవర్తి ఈ ఆదర్శాన్ని సాధించుటకు సామ్రాజ్యంలో సమర్ధులైన ఉద్యోగుల నియామకం అత్యంత అవసరం.

**6.2.1 కేంద్ర ప్రభుత్వము**: విస్తృతమైన తమ సామ్రాజ్య పాలనకు మౌర్యులు కేంద్రీకృత పాలనా విధానాన్ని ప్రవేశపెట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఇటువంటి కేంద్రీకృత పాలనా బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలంటే వివిధ స్థాయిలలో సమర్ధులైన అధికారులను, ఉద్యోగులను నియమించి వారు ప్రజాసంక్షేమానికి నిరంతరం కృషి చేయుటకు తగిన మార్గదర్శక సూత్రాలను రూపొందించాలి. మౌర్యులు తమ పాలనా యాంత్రాంగాన్ని 1. చక్రవర్తి 2. రాజప్రతి నిధులు, 3. మంత్రులు, 4. వివిధ శాఖల అధిపతులు 5. పౌర విధుల నిర్వహణకు దిగువశ్రేణి ఉద్యోగులు. 6. గ్రామీణ స్థాయిలో అధికారులు, ఉద్యోగులతో రూపొందించారు.

**6.2.2 మంత్రి పరిషత్తు**: చక్రవర్తి పరిపాలనా వ్యవహారాలలో సలహాలిచ్చి సహాయపడుటకు వివిధ మంత్రులతో కూడిన మంత్రి పరిషత్తు ఉండేది. మంత్రి పరిషత్తులో ఎంత మంది సభ్యులుండాలి అనే విషయంలో ఎటువంటి నియమ నిబంధనలు లేవు. మంత్రుల సంఖ్య అవసరాన్ని బట్టి మారుతుంది. బిందుసారుడు యాభై మంది మంత్రులతో మంత్రి పరిషత్తును ఏర్పాటు చేశాడు. ఈ మంత్రుల జీతం సంవత్సరానికి 48000 పణాలు. మంత్రి పరిషత్తు సభ్యులను చక్రవర్తే స్వయముగా ఎన్నిక చేసేవాడు. అర్ధశాస్త్రం 'కులీనత, బుద్ధికుశలత, న్యాయవర్తనలను మంత్రులకుండ వలసిన లక్షణాలని' పేర్కొంటూ వివిధ పద్ధతుల ద్వారా ఈ గుణాలను పరీక్షించాలని చెబుతున్నది. ఈ మంత్రులను తాను పేర్కొన్న ఏడువర్ణాలలో ఏడవ వర్ణం నుండి ఎన్నిక చేస్తారని ఇండికాలో మెగస్తనీస్ వ్రాశాడు. సాధారణంగా మంత్రులను బ్రాహ్మణుల నుండి ఉన్నత క్షత్రియుల నుండి ఎంపిక చేసేవారు,. మంత్రి పరిషత్తులో పురోహిత, సేనాపతి, యువరాజు, మరికొంత మంది మంత్రులు సభ్యులుగా ఉంటారు. మంత్రి పరిషత్తు కార్యదర్శిని మంత్రి పరిషాధ్యక్షుడని వ్యవహరించే వారని అర్ధశాస్త్రం పేర్కొంటున్నది.

చక్రవర్తి మంత్రి పరిషత్తును సంప్రదించి నిర్ణయాలు తీసుకోవాలనే నియమనిబంధన లేమీ లేవు, కౌటిల్యుడు అర్థశాస్త్రములో 'సహాయరహితమైన రాజరికము అడుగు ముందుకు వేయలేని ఏక చక్రశకటము వంటిది' అని సూత్రీకరించాడు. అందువలన చక్రవర్తి మంత్రులను నియమించి వారితో సంప్రతించాలని సూచించాడు. మంత్రి పరిషత్తు నుండి ప్రధాన మంత్రుతో బాటు ముగ్గురు లేదా నలుగురు సభ్యులతో చిన్న సంఘాన్ని ఎన్నిక చేసి చక్రవర్తి తన సన్నిహిత సలహాసంఘంగా నియమించేవాడు. చక్రవర్తి ఏదైనా అంశం గురించి ముగ్గురు లేదా నలుగురు మంత్రులను రహస్యంగా సమావేశపరచి సలహాలను స్వీకరించవచ్చును. లేదా చిన్న సలహాసంఘాన్ని సంప్రదించవచ్చును. చర్చించిన విషయాలను రహస్యంగా ఉంచటానికి ఇటువంటి చిన్న సమావేశాలు ఉపయోగపడతాయి.

అశోకుడు మంత్రి పరిషత్తును మూడవ, ఆరవ ముఖ్యశిలా శాసనాలలో ప్రస్తావించాడు. మూడవ ముఖ్యశిలాశాసనంలో అశోకుడు తాను నూతనంగా ప్రవేశ పెట్టిన కార్యక్రమాలను నమోదుచేసి ప్రజానీకానికి స్పష్టంగా వివరించ వలసినదిగా ఉద్యోగులను మంత్రి పరిషత్తు ఆదేశిస్తుందని పేర్కొన్నాడు. ఆరవ ముఖ్య శాసనంలో మౌఖికంగా చెప్పిన శాసనాన్ని గురించి కాని, ఉద్యోగులకు ఆదేశించిన అత్యవసర విషయాల గురించి మంత్రి పరిషత్తులో చర్చించినపుడు వాటి పై ఏదైనా వివాదం వచ్చినట్లయితే దానిని తాను ఎక్కడున్నా వెంటనే నివేదించాలని ఆదేశించాడు. దీనిని బట్టి మంత్రి పరిషత్తు సలహాసంఘం మాత్రమేనని ఏవ్యవహారంలోనైనా అంతిమ నిర్ణయం చక్రవర్తి దేనని స్పష్టమౌతుంది. ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమాలను కొనసాగించడం, నూతన పథకాలను అమలు చేయడం, వివిధ ప్రభుత్వ శాఖలను సమన్వయం చేయటం కూడ మంత్రి పరిషత్తు బాధ్యతలలో ముఖ్యమైనవి.

పరిపాలనా బాధ్యతలను సక్రమంగా కొనసాగడానికి అవసరమైన ఉద్యోగ బృందాన్ని చక్రవర్తి స్వయంగా నియమించేవాడు. సన్నిధాత, సమాహర్త అక్షపటలాధ్యక్ష, సితాధ్యక్ష, ఆకరాధ్యక్ష, లవణాధ్యక్ష, నవాధ్యక్ష, సులాధ్యక్ష్య, సురాధ్యక్ష్య, పౌతవాధ్యక్ష మొదలైన పేర్వరులయిన 32 మంది ఉన్నతోద్యోగులను కేంద్ర ప్రభుత్వంలో నియమించి వివిధ పాలనా శాఖలను ఏర్పరచి ప్రభుత్వ పాలనా యంత్రాంగాన్ని పటిష్ఠంగా రూపొందించుకోవాలని కౌటిల్యుడు అర్థశాస్త్రంలో పేర్కొన్నాడు.

**6.2.3 ధర్మమహామాత్రులు**: అశోకుడు తన పదమూడవ రాజ్య పాలనా సంవత్సరంలో మొట్టమొదటి సారిగా ధర్మమహామాత్రులనే ఉద్యోగులను నియమించాడు. అంతకు పూర్వం ఇటువంటి ఉద్యోగులు మౌర్యప్రభుత్వంలో లేరు. అర్థశాస్త్రం మహామాత్రులను మంత్రులనే అర్థంలో ఉపయోగించింది. అశోకుడు తనశాసనాలలో ఈ పదవిని అనేక రకాల ఉద్యోగులకు వర్తించేటట్లు వాడాడు. కొన్నిచోట్ల పాలనా యంత్రాంగానికి సంబంధించినట్లు సలహాసంఘానికి కూడ వాడాడు, ధర్మమహామాత్రులలో కొందరు సాధారణ పరిపాలనకు సంబంధించిన ఉద్యోగులుగా శాసనాలలో కన్పిస్తున్నారు. మొదటి ముఖ్య శిలాశాసనంలో ధర్మ మహామాత్రులను న్యాయాధికారులుగా ఉద్దేశించి వాడాడు. అంతేకాకుండా న్యాయాధికారుల చర్యలను పర్యవేక్షించడానికి సామ్రాజ్యంలో పర్యటించే ఉన్నతాధికారులకు కూడా ఇదే పదాన్ని ఉపయోగించారు. రాజకుటుంబీకుల అంతఃపురం, స్త్రీలకు సంబంధించిన శాఖలను పర్యవేక్షించి నిర్వహించడానికి ఇథీజ్ఞక మహామాత్రులను నియమించారు. అశోకుని శాసనాలను పరిశీలించినపుడు

మహామాత్రులు చాలా బాధ్యతలు కలిగిన ఉద్యోగులని స్పష్టమౌతున్నది. నగరాలలో న్యాయవ్యవహారాలను పరిష్కరించడానికి మహామాత్రులను ప్రత్యేకంగా నియమించాడు. అంతమహామాత్రులనే ఉద్యోగులు సరిహద్దు ప్రాంతాలలో తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నట్లు అశోకుని శాసనాల వలన తెలుస్తున్నది. సరిహద్దు ప్రాంతాల ప్రజలకు అశోకుని ధమ్మ విధానాన్ని అందించటం అంతమహామాత్రల ప్రధాన కర్తవ్యం.

స్త్రీ సంక్షేమం కోసం అశోకుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నాడు. స్త్రీ సంక్షేమ కార్య కలాపాలను నిర్వహించటానికి ప్రత్యేక మహామాత్ర వర్గాన్ని నియమించాడు. అటువంటి అధికారులే ఇధీజ్జక మహామాత్రులు. కొందరు చరిత్రకారుల అభిప్రాయంలో వీరికి గణికాధ్యక్షులకు సంబంధం ఉన్నది. ఈ మహామాత్రులు పాటలీపుత్రంలోను, ఇతర ప్రాంతాలలోని చక్రవర్తి కుటుంబం, ఇతర సమీప రాజబంధువుల అంతఃపుర నిర్వహణ, రాజకుటుంబ సభ్యులు దానధర్మాలు చేయటం, వారు ధమ్మమార్గాన్ని అనుసరించేటట్లు చూడటం వంటి వ్యవహారాలను నిర్వర్తించేవారు. వీరు కాకుండా నేత మొదలగు కుటీర పరిశ్రమలలో స్త్రీలకు ఉపాధి కల్పించటం, గణికలను అదుపులో ఉంచడం మొదలగు ఇతర స్త్రీ సంక్షేమ వ్యవహరాలకు దిగువశ్రేణి ఉద్యోగులుండేవారని అర్థశాస్త్రం వలన తెలుస్తున్నది.

తమ సువిశాల సామ్రాజ్యంలో కేంద్రం నుండే పరిపాలనను నిర్వహించటం అసాధ్యం కాబట్టి మౌర్యులు పాలనా సౌలభ్యం కోసం సామ్రాజ్యాన్ని జనపదాలు (రాష్ట్రాలు) ప్రదేశాలు, ఆహారాలు, విషయాలు అనే ప్రాదేశిక విభాగాలుగా విభజించారు.

**6.3 రాష్ట్ర పాలన:**

చంద్రగుప్తుని పరిపాలనా కాలంలో మౌర్య సామ్రాజ్యాన్ని ఎన్ని రాష్ట్రాలుగా విభజించారో తెలుసుకోవటానికి ఆధారాలు ఏమిలేవు. అశోకుని శాసనాల వలన అశోకుని పాలనలో మౌర్య సామ్రాజ్యం లో నాలుగు ప్రధాన రాష్ట్రాలునట్లు తెలుస్తున్నది. అవి తక్షశిల రాజధానిగా ఉన్న వాయవ్య రాష్ట్రం, ఉజ్జయినీ రాజధానిగా ఉన్న అవంతీ రాష్ట్రం, తోసలి రాజధానిగా ఉన్న కళింగ రాష్ట్రం, సువర్ణగిరి రాజధానిగా ఉన్న దక్షిణాపథ రాష్ట్రం. సామ్రాజ్యంలో ప్రధాన పరిపాలనా విభాగాలైన ఈ రాష్ట్రాలపై రాజప్రతినిధులుగా రాజకుమారులను నియమించేవారు. రాజకుమారులను రాజప్రతినిధులుగా నియమించడంలో కొన్ని అనుకూలాలు, కొన్ని ప్రతికూల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నది. రాజకుమారులకు పరిపాలనలో శిక్షణ లభిస్తుంది. రాజకుమారుడు చక్రవర్తి అమలుపరచే శాసనాలకు, విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తాడు. రాజకుమారుడు చక్రవర్తి విధేయుడుగా ఉన్నప్పుడు ఆ రాష్ట్రాలలో తిరుగుబాట్లకు అవకాశం లేదు. ఇవి అనుకూల పరిస్థితులు. రాజకుమారులే రాజప్రతినిధులుగా ఉన్నప్పుడు వచ్చే ప్రమాదాలు కూడ కొన్ని ఉన్నాయి. అవిధేయుడైన రాజకుమారుడు రాజప్రతినిధిగా ఉన్న కాలంలో చక్రవర్తికి వ్యతిరేకంగా తన బలాన్ని పెంపొందించుకోవటానికి అవకాశం ఉన్నది. రాష్ట్రం పై సంపూర్ణాధికారం ఉన్నందున రాజకుమారుడు బాధ్యతారహితంగా ప్రవర్తింవచ్చును. రాజప్రతినిధులుగా ఉన్న సోదర రాజకుమారుల మధ్య సామ్రాజ్యాధికారం కోసం పోటీ ఏర్పడి వారసత్వ యుద్ధాలకు అవకాశం ఏర్పడుతుంది. ఇటువంటి వారసత్వ యుద్ధాలలో రాష్ట్రాల సైన్యాలను ఉపయాగించుకోవటానికి వీలవుతుంది.

సౌరాష్ట్ర, అనార్త వంటి చిన్న రాష్ట్రాలు కూడ ఉండేవని శాసనాల వలన తెలుస్తున్నది. చంద్రగుప్తుని కాలంలో పుష్యగుపుడు సౌరాష్ట్రకు ప్రతినిధి (రాష్ట్రీయ) కాగా అశోకుని పరిపాలనా కాలంలో యవనుడైన తుషాస్పుడు ప్రతినిధిగా ఉన్నాడు. కేంద్ర ప్రభుత్వంలో మంత్రి పరిషత్తు వలే రాష్ట్రాలలో రాజప్రతినిధులకు పాలనలో సహాయకారిగ మంత్రి పరిషత్తులుండేవి. రాష్ట్ర మంత్రి పరిషత్తుకు నేరుగా చక్రవర్తితో సంబంధం కలిగి ఉండేది. రాజప్రతినిధుల అజమాయిషీలో మంత్రి, రాజుకులు, ఉపదేష్ట మొదలయిన అధికారులు పనిచేసేవారు. రాష్ట్రంలో పన్నులు వసూలు చేయటం, శాంతి భద్రతలు కాపాడటం వీరి ముఖ్య విధులు. అశోకుని పాలనలో వీరు మూడు సంవత్సరాలకు గాని, ఐదు సంవత్సరాలకుగాని తమ అధికారంలోని ప్రాంతాలలో పర్యటించి ధమ్మ ప్రచారం చేసి ప్రజలు ధర్మానువర్తనులుగా ఉన్నారో లేదో చూడటం వీరి అదనపు బాధ్యత అయ్యింది.

**6.3.1 ప్రదేశ పాలన (మండల పాలన):** పాలనా సౌలభ్యం కోసం మౌర్యచక్రవర్తులు ప్రతి రాష్ట్రాన్ని కొన్ని ప్రదేశాలుగా విభజించారు. మండల పాలన కొరకు ప్రత్యేకంగా ఒక ఉద్యోగి బృందముండేది. ఈ ఉద్యోగులలో ప్రాదేశిక, రాజుక, యుక్త అనే వారు ప్రధాన ఉద్యోగులు, వీరికి సహాయంగా ఇతర ఉద్యోగులు చాలా మంది ఉండేవారు. ప్రాదేశికుడు మండలం పై అధికారి, మండలంలో పర్యటించి మండల, గ్రామాధికారుల కార్యకలాపాల పై సమాహర్తకు నివేదికలు పంపించేవాడు. తీవ్రమైన నేరాలను ముగ్గురు ప్రాదేశికులు కలిసి విచారించే అధికారమున్నది. అధ్యక్షుల, చిన్న ఉద్యోగుల పనితీరును ప్రాదేశికుడు తనిఖీ చేయవలెను. ప్రాదేశికుని విధులలో ముఖ్యమైనవి మండలంలోని నగర, గ్రామీణ ప్రాంతాలలో రాజశాసనాలను అమలుచేయటం, శాంతి భద్రతల నిర్వహణ మొదలగునవి.

రాజుకులు ప్రాదేశికుని క్రింది ఉద్యోగులు. ప్రాదేశికుడు ఐదు సంవత్సరాల కొకసారి మండల పర్యటనకు వెళ్ళినపుడు రాజుకులు, యుక్తులు అతడిని అనుసరించి వెళ్ళేవారు. రాజుకులు రాజస్వ బాధ్యతలు నిర్వర్తిస్తూ న్యాయవిధులను కూడ చేపట్టారు. అశోకుని కాలంలోనే రాజుకులకు ఇటువంటి అదనపు విధులు ఇవ్వబడినవి. ఫలితంగా రాజుకులకు ఎక్కువ అధికారాలు సంక్రమించాయి.

పంట పొలాలను సర్వే చేసి పన్నులను విధించే బాధ్యత కూడ రాజుకులదే, భూమి విస్తీర్ణము, భూసారాన్ని బట్టి రాజుకులు భూమిశిస్తును నిర్ణయించేవారు. స్థానిక పాలనలో రాజుకులు కీలకమైన ఉద్యోగులైనందుచేత అశోకుడు రాజుకుల విధులను గురించి ఒక పూర్తి శాసనాన్ని వ్రాయించాడు. వివాదాలలో అధిక భాగం వ్యవసాయ సమస్యలకు సంబంధించి పన్నుల విధింపు, పన్నుల మినహాయింపు వివాదాలు , రైతులకు పాలకులకు మధ్య వచ్చే భూమి తగాదాలు, నీటి తగాదాలు, పచ్చికమేత తగాదాలు మొదలయిన వాటిని రాజుకులు పరిష్కరించే వారు. రాజుకుని అధికారాలు పెరిగినందున అతడు గ్రామాణ ప్రజలపట్ల నిరంకుశంగా ప్రవర్తించే ప్రమాద మేర్పడుతుంది. అందువలన అటువంటి ప్రమాదం కలుగుకుండా ఉండటానికి రాజుకుని కార్యకలాపాలను ప్రాదేశికుడు పర్యవేక్షించేవాడు.

ప్రాదేశికులు, రాజుకుల కంటే క్రింది స్థాయి ఉద్యోగులు యుక్తులు. వీరు గణాంక, కార్యనిర్వాహక విధులను నిర్వహించేవారు. ఉన్నతోద్యోగుల నిర్ణయాలను నమోదు చేసి వాటి ఆధారంగా మంత్రి పరిషత్తుకు, మంత్రులకు నివేదికలు అందించడానికి రాజుకులను, ప్రాదేశికులను అనుసరించి వెళ్ళేవారు.

**6.3.2 నగరపాలన**: మౌర్య సామ్రాజ్యంలోని పాటలీపుత్రం, తక్షశిల, ఉజ్జయిని, కౌశాంబి, తోసలి, సమాప మొదలగు నగరాల పాలనకు, శాంతి భద్రతల రక్షణకు, న్యాయనిర్వహణకు నాగరకుడు అనే ఉద్యోగిని నియమించారు. నగరంలో ప్రవేశించిన కొత్త వ్యక్తులు తమ పేర్లను నాగరకుని వద్ద నమోదు చేసుకోవలెను. ప్రత్యేక అనుమతి ఉన్నవారు మినహా ఇతరులెవ్వరు రాత్రులలో నగరంలో సంచరించరాదని నిషేధం విధించేవారు. కరువు సంభవించినపుడు ధాన్యాగారాల నుండి ధాన్యాన్ని ప్రజలకు పంపిణీ చేసే బాధ్యత కూడ నాగరికునిదే. నగర పాలనలో నాగరకునికి సహాయంగా గోప, స్థానిక అనే ఉద్యోగులుండే వారు. గోపుడు పది, ఇరువై లేదా నలభై ఇండ్ల లెక్కలను సేకరించేవాడు. ప్రతి వ్యక్తి పేరు, కులం, వృత్తి, గోత్రం మొదలైనవి నమోదు చేసి ఉంచేవాడు. నగరంలోని వేరువేరు విభాగాల లెక్కలను సేకరించే బాధ్యత స్థానికునిది.

మెగస్తనీస్ ఇండికాలో పాటలీపుత్ర నగర పాలన గురించి వ్రాస్తూ నాగరకునికి 30 మంది సభ్యులు గల సంఘం నగర పాలనలో సహాయపడుతుండేదని తెలియజేశాడు. ఈ సంఘం ఐదుగురు సభ్యులు గల ఆరు పంచాయతీలుగా ఏర్పడి 1. పరిశ్రమలు, 2. విదేశీయుల సౌకర్యాలు, 3. జనన మరణ లెక్కలు, 4. వాణిజ్య వ్యాపారాలు, తూనికలు, కొలతలు., 6. వస్తు విక్రయం, 6. సుంకాల వసూలు అనే బాధ్యతలను నిర్వహిస్తుండేది.

**6.3.3 గ్రామ పాలన**:- సామ్రాజ్యంలో అతి చిన్న ప్రాదేశిక విభాగం గ్రామం. చాల వరకు గ్రామాలు స్వయంప్రతిపత్తిని అనుభవిస్తుండేవి. గ్రామ పెద్దల సహాయంతో గ్రామికుడు గ్రామపాలనా బాధ్యతలను నిర్వహించేవాడు. గ్రామంలో పన్ను వసూలు, క్రమశిక్షణ, శాంతి భద్రతల రక్షణ మొదలయిన గ్రామ సంబంధ వ్యవహారాలను పర్యవేక్షించే వాడు. పెద్ద గ్రామాలలో గ్రామికునకు పాక్షికోద్యోగులయిన గణక, లేఖక మొదలగు వారు పాలనా నిర్వహణలో సహాయపడుతుండేవారు. ఈ ఉద్యోగులకు పన్ను మినహాయింపు రూపంలో జీతాలు చెల్లించేవారు. పది గ్రామాల పై అధికారిగా గోపుడు ఉండేవాడు. గోపుని అధికారంలో గ్రామికులు తమ విధులను నిర్వర్తించేవారు. నూరుగ్రామాల పై అధికారి స్థానికుడు.

**6.3.4 ఆదాయ వ్యయాలు**:- కోశాగారాన్ని సర్వకాలాలలోను నిండుగా ఉంచడమే చక్రవర్తి ప్రధానమైన బాధ్యతల్లో ముఖ్యమైనదని, రాజ్యాభివృద్ధికి నిండైన కోశాగారమే ప్రధాన సాధనమని కౌటిల్యుడి సిద్ధాంతం. ప్రభుత్వ ఆదాయం అనేక రకాల మార్గాల ద్వారా వస్తుండేది. ఈ ఆదాయం ధన రూపంలోను, ధాన్యరూపంలోను, వజ్రవైఢూర్యాది రూపాలలో ఉండేది. ఈ విధంగా వచ్చిన ఆదాయాన్ని భద్రపరచి ఉంచాల్సిన బాధ్యత సన్నిధాత అనే ఉద్యోగిది. సమాహర్త అనే ఉద్యోగి సామ్రాజ్యంలోని వివిధ ప్రాంతాలనుండి రాజ్యస్వాన్ని వసూలు చేసేవాడు. గనులు, అడవులు, రహదారులు, వివిధ రకాల సుంకాలు, అపరాధ రుసుములు, అనుజ్ఞా పత్రాలు, ఉత్పాదక వస్తువుల పై పన్నులు, వివిధరకాల క్రయ విక్రయాల పై పన్నులు, వజ్ర వైఢూర్యాలు మొదలగునవి ప్రభుత్వ ఆదాయానికి మార్గాలు. వ్యవసాయమే సామ్రాజ్యంలోని అధిక సంఖ్యాకుల వృత్తి కనుక ప్రభుత్వాదాయంలో అధిక భాగం భూమిశిస్తు ద్వారా లభించేది. భూమిశిస్తు పంటలో నాలుగో వంతుగా వసూలు చేసేవారు. కాల పరిస్థితులను అనుసరించి ఈ శిస్తు హెచ్చుతూ తగ్గుతూ ఉంటుంది. భూమి శిస్తును దనరూపంలో గాని ధాన్యరూపంలోగాని చెల్లించవచ్చు. అయితే సాధరణంగా ధాన్యరూపంలోనే ఎక్కువగా భూమిశిస్తు వసూలయ్యేది. ఈ విధంగా

వసూలు అయిన ధాన్యాన్ని భద్రపరచడానికి సామ్రాజ్యంలో పెద్ద పెద్ద గిడ్డంగులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గ్రామాలలో జనాభా లెక్కలను ఇతర వివరాలను సేకరించడానికి నియుక్తుడయిన గోపుడనే అధికారే గ్రామాలలో భూమిశిస్తును వసూలు చేస్తుండేవాడు. ప్రధాన నగరాలలో స్థానికుడు అనే అధికారి పర్యవేక్షణలో కొందరు అధికారులు గ్రామ సమూహాల లెక్కలను సేకరిస్తూ భూమిశిస్తును కూడా వసూలు చేసేవారు. సామ్రాజ్య ఆదాయ వ్యయాలకు సంబంధించిన వ్యవహారాలలో ప్రధమ గణకుడు సమర్పించిన లెక్కలను సమాహర్త తనిఖీ చేస్తుండే వాడు.

సామ్రాజ్య ఆదాయంలో అధిక భాగం ఉద్యోగుల జీతాలకు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు, రాజాస్థానానికి, రాజకుటుంబానికి ఖర్చయ్యేది. ప్రజాసంక్షేమ కార్యక్రమాలలో రహదారులు, బావులు, సత్రాల నిర్మాణం, పోషణలు, సుదర్శన తటాకం వంటి ఆనకట్టల నిర్మాణం, మనుషులకు, పశువులకు వైద్యశాలలను నిర్మించటం, మూలికల మొక్కలు, చెట్లు నాటడం మొదలగు కార్యక్రమాలకు ధనాన్ని కేటాయించేవారు. సైన్య పోషణ కూడ రాజ్య వ్యయంలో ప్రధానమైనది. మత సంస్థలకు, దానధర్మలకు కూడ విరివిగా ధనాన్ని ఖర్చుచేసేవారు.

**6.4 సైనిక వ్యవస్థ:** మౌర్య చక్రవర్తులు సుశిక్షతమైన, క్రమశిక్షణ కలిగిన పెద్ద సైన్యాన్ని పోషించారు. ఈ సైన్యం సంప్రదాయ సిద్ధమైన పద్ధతులలో నిర్మింబడినది. చక్రవర్తే సర్వ సైన్యాధ్యక్షుడు. యుద్ధ సమయాలలో స్వయంగా సైన్యాన్ని పర్యవేక్షించేవాడు. చక్రవర్తి అస్తిత్వం సైన్యం పైనే ఆధారపడి ఉంది కాబట్టి తగిన జాగ్రత్తలతో సైన్యవ్యవహారాలను నిర్వహించేవారు. కౌటిల్యుడు, మెగస్తనీస్ రచనల వలన సైన్యాలను మూడు ప్రధాన వర్గాలుగా విభజించినట్లు తెలుస్తున్నది. అవి వంశానుగత సైన్యాలు, కిరాయి సైన్యం, శ్రేణుల సైన్యం. మొదటి విభాగమైన వంశానుగత సైన్యం చక్రవర్తి మూలబలం. సామ్రాజ్యంలో రైతుల తరువాత జనాభాలో సంఖ్యా బలం సైనికులదే. గ్రీకు రచనల్లో మౌర్యుల సైనిక బలాన్ని గురించిన వివరాలున్నాయి. చంద్రగుప్తుని సైన్యంలో 9000 గజదళం, 30000 అశ్వికదళం, 600000 కాల్బలం ఉన్నట్లు ప్లినీ తెలుపగా 6000 గజదళం, 80000 అశ్వికదళం, 8000 రథబలం, రెండు లక్షల కాల్బలం ఉన్నట్లు ప్లూటార్క్ వివరించాడు. విస్తృతమైన ఈ సైన్యపాలనా బాధ్యతను ముప్పయిమంది సభ్యులున్న పంచాయితీ నిర్వహిస్తుంది. ఈ పంచాయతి ఐదుగురు సభ్యులు గల ఆరు ఉపసంఘాలుగా ఏర్పడి సైనిక శాఖల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించేది. మొదటి ఉపసంఘం నౌకాయుద్ధ నిర్వహణకు సంబంధించినది. నదుల పై రవాణా, నదుల మీదుగా దండయాత్రలకు అనుకూలంగా ఉన్న ప్రదేశాలలో యుద్ధాలలో నౌకలను ఉపయోగించేవారు. రెండవ సంఘం సైన్యానికి భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయటం, రవాణా కొరకు ఉపయోగించే ఎడ్ల బండ్లను పర్యవేక్షిస్తుంది. మిగిలిన నాలుగు సంఘాలు రథ,గజ, అశ్విక, కాల్బల విభాగాల నిర్వహణ బాధ్యతను స్వీకరించాయి.

**6.4.1 గూఢచారి దళం:-** గూఢచారులను నియమించి రాజ్యం నలుమూలలనుండి సమాచారాన్ని సేకరించడం రాజరిక వ్యవస్థలో అనూచానంగా వస్తున్న సంప్రదాయం. గూఢచార వ్యవస్థ సమర్ధవంతమైన పాలనా విధానంలో అంతర్భాగం. సమాజంలోని భిన్న వర్గాల నుండి అనాథ బాలలు, బ్రాహ్మణ వితంతువులు మొదలుకొని శూద్ర స్త్రీలు, వివిధరకాల ప్రభుత్వోద్యోగులు మొదలయిన వారి నుండి గూఢచారులను నియమించేవారు. గూఢచారి దళం చురుకుగాను, దక్షతతోను పనిచేస్తుండేది. ఏ వర్గం

వారి పై గూఢచారి పని చేయాలో వారితో పూర్తిగా కలసి పోవడమే గూఢచారులు చేయవలసిన పని. అందువల్లనే కౌటిల్యుడు సన్యాసినులు, వ్యభిచారులు, గృహస్థులు, వర్తకులు, బైరాగులు, విద్యార్థులు, సర్వసంగ పరిత్యాగులు మొదలగు వేషాలలో గూఢచారులు పని చేయాలని సూచించాడు. ఈ విధంగా రకరకాల గూఢచారులున్నప్పుడే సమాజంలోని విభిన్న వర్గాలలో పనిచేయగలుగుతారు. గూఢచారి వ్యవస్థలోని అతి ముఖ్యమైన అంశం గూఢచారులెవరో ప్రజలకు తెలియకూడదు. అంతేకాకుండా గూఢచారులు పరస్పరం తెలిసి ఉండకూడదని అధికారులకు కూడ కార్యసాధకులైన గూఢచారులు తెలియకూడదని, తమ సూచనలను అధికారులు లిఖిత పూర్వకంగా గూఢచారులకు అందచేయాలని కౌటిల్యుడు నిర్దేశించాడు. గూఢచారులను స్వదేశంలో నేరపరిశోధనకు, ప్రజాభిప్రాయ సేకరణకు ఉపయోగించు కోవడమేగాక విదేశాలకు కూడా పంపేవారు.

**6.5 న్యాయ వ్యవస్థ:** మౌర్యుల న్యాయ విధానంలోనూ ఇతర నిరకుంశ రాజరికాలవలె రాజాస్థానమే ఉన్నత న్యాయస్థానం. రాజే ఉన్నత న్యాయాధీశుడు. ఆస్తి హక్కుతగాదాల విచారణకు ధర్మ స్థేయ అని, అపరాధ విచారణ కోసం కంటక శోధన అనే ప్రత్యేక న్యాయ స్థానాలుండేవి. నగరాలలో న్యాయ పాలన కొరకు ప్రత్యేకంగా నియమింపబడిన మహామాత్రులు నిర్వహించే వారు. అశోకుడు తన శాసనాలలో న్యాయవర్తన, పక్షపాతరహిత తీర్పుల ప్రాముఖ్యాన్ని, ఆగ్రహం, విసుగు, అసహనము, అలసత్యము మొదలగు బలహీనతలు న్యాయాధికారులకుండరాదని హెచ్చరించాడు. నగర న్యాయ శాఖలు ఎటువంటి అన్యాయాలు చేయకుండా చూడటానికి ఐదు సంవత్సరాలకొకసారి ఈ న్యాయ శాఖలను తనిఖీలు చేస్తుండే వారు. వృత్తి పనివారు, వర్తకులు, ఇతర నగరవాసులకు సంబంధించిన సమస్యలను న్యాయ మహామాత్రులు విచారణ చేసేవారు. గ్రామాలలో రాజుకులు న్యాయ నిర్వహణ చేసేవారు. 'విచారణ క్రమంలో, శిక్షలలో సమత ఉండటం ఆపేక్షణీయమని' అశోకుడు తన శాసనాలో పేర్కొన్నారు. ఈ శాసనం నేరస్తుని సాంఘిక హోదా పట్లగల పక్షపాత బుద్ధితో శిక్ష విధించరాదని సూచిస్తున్నది. ఈ విధానము అప్పటి వరకు అమలులో ఉన్న సాంప్రదాయ న్యాయ పద్ధతికి విరుద్ధంగా ఉన్నది. అర్థశాస్త్రం సాంప్రదాయక న్యాయవిధానాన్ని స్పష్టంగా వివరిస్తున్నది. "వ్యక్తుల సాంఘిక హోదాను, నేరస్వభావాన్ని, నేర కారణాలను, నేరానికున్న పూర్వాపరాలను, కాలాన్ని, స్థలాన్ని, నేరస్తుల మధ్య ఉన్న విభేదాలు అనగా నేరస్తులు రాజకుటుంబానికి లేక ఉన్నత వర్గానికి చెందినవారా లేక సామాన్య ప్రజలా అన్న అంశం, అన్నీ పరిశీలించిన తరువాతనే న్యాయాధికారి అధమ, మధ్యమ, ఉన్నత శిక్షలలో ఏది తగినదో నిర్ణయించాలి". వర్ణవ్యత్యాసాలను పాటించి నేరస్థుడు బ్రాహ్మణుడైతే తక్కువ శిక్ష, హీన వర్గానికి చెందిన వాడైతే కఠిన శిక్షలు విధించే వారని అర్థశాస్త్రం నుండి తెలుస్తున్నది. అయితే అశోకుడు శిక్షలు విధించడంలో వర్ణవ్యత్యాసాలను, సాంఘిక హోదాను నిషేధించి నేరస్తులందరికి ఒకే రకం శిక్షలను విధించేటట్లు ఆదేశించడం ద్వారా తన సామ్రాజ్యంలో చట్టం ముందు అందరూ సమానులే అనే భావనను, ఒకే విధమైన శిక్షాస్మృతిని, మొదటిసారిగా ప్రవేశపెట్టిన వాడైనాడు.

నేరస్తులకు విధించే శిక్షలు సామాన్యంగా జరిమానా రూపంలో ఉండేవి. ఈ అపరాధ రుసుం చెల్లించలేని నేరస్తులు బానిసలుగా అమ్ముడుపోయి అపరాధ రుసుం చెల్లించడానికి అనుమతిని ఇచ్చేవారు. అశోకుడు అహింసా సిద్ధాంతానికి ప్రముఖ స్థానం ఇచ్చినప్పటికి మరణ శిక్షను రద్దు

చెయ్యలేదు, కాని ఉరి శిక్ష పడిన నేరస్థునికి మూడు రోజుల కాల వ్యవధిని ఇచ్చారు. ఈ కాల వ్యవధిలో పునర్విచారణను కోరుతూ న్యాయాధికారులకు విజ్ఞాపన చేసుకోవచ్చును.

**6.6 నీటి పారుదల - వ్యవసాయం**: సామ్రాజ్య ఆర్థికాభివృద్ధికి వ్యవసాయ ప్రాముఖ్యతను గుర్తించిన మౌర్యులు నీటి పారుదల వనరులు, కాలువల నిర్వహణకు ప్రత్యేకంగా ఒక శాఖను ఏర్పాటు చేశారు. వ్యవసాయాభివృద్ధికి చెరువులు, బావులు, కాలువలు త్రవ్వించి నీటి వనరులు కల్పించారు. నీటి పారుదల వ్యవహారాలను రాజుకుల కార్యస్థానం నిర్వహిస్తుంది. ఈ ఉద్యోగులు నదులను, తూములను తనిఖీ చేసి రైతుల మధ్య జరిగే నీటి పంపిణీని పర్యవేక్షించే వారు. పరిసర గ్రామ ప్రాంత భూములకు నీటి వనరులను కల్పించేందుకు, చంద్రగుప్తుని కాలంలో సౌరాష్ట్ర రాష్ట్ర పాలకుడైన పుష్యగుప్తుడు గిరినార్ లో సుదర్శన తటాకాన్ని నిర్మించినట్లు రుద్రదాముని జునాగడ్ శాసనం పేర్కొంటున్నది. ఈ శాసనమే అశోకుని కాలంలో సౌరాష్ట్ర, అనార్త రాష్ట్రాల పాలకుడైన తుషాస్ప ఈ సుదర్శన తటాకానికి అనుబంధంగా తూములను ఏర్పరచాడని చెబుతున్నది. క్షామం సంభవించినపుడు రైతులకు వ్యవసాయ పరికరాలు, ఎద్దులు, నారు విత్తనాలు అనసరమైనంతగా ప్రభుత్వం సరఫరా చేసి రైతుల సంక్షేమానికి తోడ్పడింది.

**6.7 జనాభా లెక్కలు - సేకరణ**: మౌర్యుల పాలనా విధానంలో విశిష్టమైన విభాగం జనాభా లెక్కల సేకరణ విభాగం. మెగస్తనీస్ ఇండికా నుండి, కౌటిల్యుని అర్ధశాస్త్రం నుండి మౌర్య సామ్రాజ్యంలో జనాభా లెక్కల సేకరణకు ప్రత్యేకంగా ఒక విభాగమున్నట్లు తెలుస్తున్నది. సామ్రాజ్యంలోని ప్రతి పౌరుని జనన మరణ వివరాలను,  వాటిని నమోదు చేయుటకు ఏర్పాటు చేసిన రిజిష్టర్ లో నమోదు చేసేవారు. ప్రపంచంలోనే మొట్ట మొదటి జనాభా లెక్కల సేకరణను ప్రవేశ పెట్టినవారు మౌర్యులు. నగరాలలో జనాభా లెక్కలను నాగరికుడు స్థానికుడు, గోవుడు అనే ఉద్యోగుల సహాయంతో సేకరించేవాడు. నగరాలలో ప్రవేశించే విదేశీయులను, వలస వచ్చే ఇతర రాజ్యల వ్యక్తుల వివరాలను, వర్తక వాణిజ్యాల కొరకు వచ్చే వ్యాపారులు, విద్యాభ్యాసం కొరకు వచ్చే విద్యార్థుల వివరాలు ఒక ప్రత్యేకమైన రిజిష్టర్ లో పొందు పరచుటమే గాక వారికి అవసరమైన సదుపాయాలు కల్పించటం కూడ ఈ జనాభా లెక్కల విభాగము నిర్వహిస్తుంది. నగరాలలో ప్రవేశించిన క్రొత్త వారిలో అనుమానాస్పద ప్రవర్తన కలిగిన వారి జాబితా ప్రత్యేకంగా తయారు చేసి వారి పై గట్టి నిఘా ఉంచేవారు. గ్రామాలలో గోపులు గ్రామీణ ప్రజల సంఖ్య, వారి కుల గోత్రాలు, జీవనోపాధి, వృత్తి వివరాలు, మతము, వారి ఆదాయం మొదలైన పూర్తి వివరాలతో జనాభా లెక్కలను సేకరించేవారు. ఈ జనాభా లెక్కల సేకరణ వలన సామ్రాజ్యంలోని అన్ని వర్గాల ప్రజల వివరాల తెలియటమే కాక వారిపై పన్నులు విధించేందుకు, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టుటలో తగిన మార్గదర్శక సూత్రాలను, ఇతర విధానాలను సక్రమంగా రూపొందించుకొనుటకు, అమలు జరుపుటకు ప్రభుత్వానికి అవకాశం కలుగుతున్నది.

**6.8 ముగింపు**:

సువిశాల సామ్రాజ్యాన్ని స్థాపించుటయే కాక తమ సామ్రాజ్యంలో పటిష్టమైన కేంద్రీకృత పాలనా యంత్రాంగాన్ని ప్రవేశపెట్టిన వారు మౌర్యులు. వ్యవసాయ, పశు సంవర్ధక, వ్యాపార, వాణిజ్య, విద్య, సైనిక వ్యవస్థ మొదలగు అంశాలలో అనేక నూతన పాలనా పద్ధతులను తొలిసారిగా ప్రవేశ పెట్టారు. సమకాలీన ప్రపంచంలో సువిశాల సామ్రాజ్యన్ని సుస్థిరత, శాంతి భద్రలతో పరిపాలించిన ఫలితంగానే సామ్రాజ్యంలో

వాణిజ్యాభివృద్ధి జరిగి ఆర్థిక వికాసానికి అవకాశం ఏర్పడింది. స్థానిక ప్రభుత్వాలకు తగినంత పాలనాధికారాలను కలుగజేసి సమర్ధవంతమైన కేంద్రీకృతపాలనను, ఉద్యోగ బృందాన్ని రూపొందించటంలో మౌర్యులు కృతకృత్యులయ్యారు. పాలనా లక్ష్యమైన ప్రజా శ్రేయస్సును సాధించారు. మౌర్య వంశం పతనమైనా పాలనలో వారు ప్రారంభించిన విధానాలను పెద్దగా మార్పులు లేకుండా తరువాత కాలంలోని రాజ వంశాలు అనుసరించాయి.

**డా॥ కొండా శ్రీనివాసులు**

## పాఠం - 7

# మౌర్య యుగ సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులు

### 7.1 మౌర్య యుగ సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులు:

**7.1.1 సాంఘిక పరిస్థితులు**:- వర్ణవ్యవస్థ మౌర్యుల పాలనలో భారత సమాజంలో వర్ణ వ్యవస్థ పరిపూర్ణ రూపం ధరించింది. వర్ణాశ్రమ ధర్మమాధారంగా రూపొందిన వ్యవస్థను కాపాడటం ప్రభుత్వ బాధ్యత. అర్థశాస్త్రం వర్ణాశ్రమ వ్యవస్థపై ధర్మశాస్త్రాలకు భిన్నంగా వ్యవహరించలేదు. అయితే స్మృతి వాఙ్మయ నిబంధనలంత కఠినంగా కౌటిల్యుడు వర్ణవ్యవస్థను అనుసరించ లేదు. అర్థశాస్త్రం అన్నివర్ణాల ప్రజలనుండి సమర్థులైన వారిని సైనికులగా నియమించమని చెప్పటం చాలా విశేషాంశం. అయితే అర్థశాస్త్రంలో నాలుగు ప్రధాన వర్ణాలను పేర్కొని ఒక వర్ణం వారు మరొక వర్ణంవారి వృత్తిని చేపట్టరాదని ఆంక్షలు విధించింది. సమాజంలో బ్రాహ్మణులకు అధిక గౌరవం ఇచ్చేవారు. వారు అధ్యాపక, ఆధ్యాత్మిక వృత్తిని అనుసరించేవారు అయినప్పటికి పుష్యమిత్రశుంగుని వంటి కొందరు రాజోద్యోగాలను నిర్వహించేవారు. వ్యవసాయం, పశుపాలన, వాణిజ్యాలను వైశ్య శూద్ర కులాల వృత్తులని అర్థశాస్త్రం పేర్కొంటున్నది. సమాజంలో కులాల సంఖ్య క్రమంగా పెరగటం ప్రారంభమయ్యింది.

గ్రీకు రచయితలు భారత సమాజంలోని కులవ్యవస్థ గురించి కొన్ని వివరాలను అందిస్తున్నారు. మెగస్తనీస్ అందిస్తున్న వివరాల ప్రకారం భారత సమాజంలో ఏడు కులాల వారున్నట్లు తెలుస్తున్నది. వారు బ్రాహ్మణులు, వ్యవసాయదారులు, పశుపాలకులు, వృత్తి పని వర్తక జనులు, వేటగాళ్ళు, సైనికులు, ఆవేక్షకులు లేదా ఉద్యోగులు. మెగస్తనీస్ ఇచ్చిన సమాచారం బట్టి ప్రతి వృత్తి ఒక కులంగా మారడం మౌర్యయుగంలో ప్రారంభమైనట్లు తెలుస్తున్నది. అయినా కూడా సమాజంలో జైన బౌద్ధ మతాల ప్రభావం వలనను, అధిక సంఖ్యలో భారత దేశానికి విదేశీయులు వస్తుండటం వలననూ మౌర్యుల కాలంలో సమాజంలో వర్ణ భేదాలు పూర్తిగా పాటించబడలేదు. వివాహ సంబంధాలలో కూడ వర్ణ విభేదాలను అనుసరించ లేదు. మౌర్య చక్రవర్తి గ్రీకురాకుమార్తెను వివాహ మాడాడు. ఆశోకుని భార్యలలో క్షత్రియేతరులున్నారు.

**7.1.2 వర్ణాశ్రమ ధర్మాలు**: ఆశ్రమ ధర్మాలను అగ్రవర్ణాల వారు మాత్రమే పాటించేవారు. సన్యాస ఆశ్రమాన్ని ఎక్కువ మంది స్వీకరిస్తుండే వారు. జైన బౌద్ధ, ఆజీవక మతాల ప్రభావమే దీనికి కారణం. మౌర్య సామ్రాజ్యంలో పరివ్రాజక సంఘాలు చాలా ఎక్కువ సంఖ్యలో ఉండేవి. చంద్రగుప్త మౌర్యుడు కూడ తన జీవిత చరమాంకంలో రాజ్య త్యాగంచేసి జైనమతాన్ని స్వీకరించాడు. అర్థశాస్త్రం సన్యాశ్రమ స్వీకారానికి కొన్ని నిబంధనలు విధించింది. వృద్ధులు సన్యాస ఆశ్రమం స్వీకరించవచ్చును.

**7.1.3 కుటుంబ వ్యవస్థ**: నాటి కుటుంబాలు చాలవరకు ఉమ్మడి కుటుంబాలే. బాలికలకు పన్నెండు సంవత్సరాలు, బాలురకు పదహారు సంవత్సరాల వయస్సును యుక్త వయస్సుగా అర్థశాస్త్రం చెబుతున్నది. ఎనిమిది రకాల వివాహాలలో నాలుగు రకాల వివాహలు మాత్రమే సక్రమమైనవిగా కౌటిల్యుడు అర్థశాస్త్రంలో నిర్ణయించాడు. భార్యాభర్తలిద్దరి అంగీకారంతో కాని, వారిద్దరిలో ఎవరైన దీర్ఘకాలం

సంసారం నుండి దూరమైనా కాని విడాకులు పొందవచ్చును. వివాహిత స్త్రీలకు స్త్రీధన రూపంలో ఆస్తి ఉండేది. మగ సంతానం లేనట్లయితే మొదటి భార్యకు ఎటువంటి నష్ట పరిహారం చెల్లించకుండా భర్త రెండవ వివాహం చేసుకొనవచ్చును. వివాహ నిబంధనలు గురించి, భార్యా భర్తల సంబంధాల గురించి అర్థశాస్త్రం మూడు అధ్యాయాలను కేటాయించింది. వితంతువులు స్వేచ్ఛాగా జీవించే వారని వారికి తగిన గౌరవం సమాజంలో లభించేదని, వారిని గూఢచారిణులుగా కూడ వినియోగిస్తున్నట్లు అర్థశాస్త్రం వలన తెలుస్తున్నది.

**7.1.4 సమాజంలో స్త్రీ స్థానం**: సమాజంలో స్త్రీలకు ఉన్నత స్థానంకాని, గౌరవం కాని ఉండేది కాదు. స్త్రీలను విలాసవస్తువులుగా పరిగణించేవారు. ఇంటి నాలుగు గోడల మధ్యే వారి జీవితం పరిమితమైనది. పరదా పద్ధతి అమలులో ఉన్నది. స్త్రీలను చాల సులువుగా బేరమాడి కొనడం, అమ్మడం జరుగుతుండేదని మెగస్తనీస్ ఇండికాలో పేర్కొన్నాడు. వరకట్న సంప్రదాయం అమలులో ఉన్నది. స్త్రీలకు పునర్వివాహం చేసుకునేందుకు, విడాకులు తీసుకునేందుకు హక్కు కలదు. బౌద్ధ మతం స్వీకరించిన స్త్రీలు విద్యావంతులై బిక్షుకవృత్తిని అవలంబించేవారు. వివాహిత స్త్రీలకు మత గ్రంథాలు చదివే హక్కులేదు, అశోకుని శాసనాలు ఆనాడు స్త్రీలలో మూఢ విశ్వాసాలు, నిరర్థకమైన ఆచారాలు ఎక్కువని తెలియచేస్తున్నాయి. మెగస్తనీస్ ఇండికా చంద్రగుప్తునికి అంగరక్షకులుగా స్త్రీలుండేవారని పేర్కొంటున్నది. ఇటువంటి స్త్రీలను ప్రభుత్వం ఆ స్త్రీల తల్లిదండ్రుల వద్దనుండి కొనేది. భార్యకు భర్తతో పాటు మత కార్యక్రమాలలో పాల్గొనే అర్హత ఉన్నది. సతీ సహగమనం అమలులోకి వచ్చింది. ప్రభుత్వం గణికా వృత్తిని గుర్తించింది. వేశ్యా వాటికలు నగరాలలో ఉండేవి. మౌర్య ఉద్యోగులలో గణికాధ్యకు డొకడుండేవాడు.

**7.1.5 బానిస వ్యవస్థ**: బౌద్ధవాఙ్మయం, అశోకుని శాసనాల వలన మౌర్య యుగంలో బానిస వ్యవస్థ ఉండేదని తెలుస్తున్నది. మెగస్తనీస్ ఇండికాలో భారతదేశంలో బానిసలు లేరని ప్రజలందరు స్వేచ్ఛా జీవులని వ్రాసినట్లు తరువాత గ్రీకు రచయితలు ఉల్లేఖిస్తున్నారు. మెగస్తనీస్ మూల గ్రంథంలో బానిసత్వాన్ని ప్రస్తావించి ఉన్నప్పటికి తరువాత సంపాదకులు దానిని తొలగించి అదే యదార్థమైన పాఠమని నమ్మి దానికి తమ స్వంత వ్యాఖ్యానాలు చేర్చి ఉంటారు. బానిసలలో మూడు రకాల వారున్నట్లు బౌద్ధ గ్రంథాలు పేర్కొంటున్నాయి. అవి. 1. తమ ఇంటిలో జన్మించిన వారు. 2. ధనమిచ్చి కొన్నవారు లేదా బహుమతిగా లభించిన వారు. 3. వారసత్వంగా తండ్రి నుండి సంక్రమించిన వారు. యుద్ధాలలో పట్టుబడ్డ సైనికులను బానిసలుగా చేసే ఆచారమున్నది. అర్థశాస్త్రంలోను, జాతక కథలలోను దండదాసులనే బానిసల ప్రసక్తి కనిపిస్తుంది వీరు శిక్ష ఫలితంగా బానిసలైన వారు. అశోకుడు తన శాసనాలలో సేవకులకు బానిసలకు మధ్య తేడాను స్పష్టంగా చెప్పాడు. బానిసల యెడల దయతో మెలగాలని కూడ అశోకుడు తన శాసనాలో ప్రబోధించాడు. గ్రీకు దేశంలో వలె బానిసల స్థితి భారతదేశంలో కఠినంగా ఉండేది కాదు. సాధారణంగా బానిసల పట్ల మానవతా భావాన్ని ప్రదర్శించాలని అర్థశాస్త్రం, జాతక కథలు సూచిస్తున్నాయి. బానిసగా అమ్ముడు పోయిన వ్యక్తి సంతానం బానిసలు కారు. బానిస సంపాదించిన ధనం అతనికే చెందుతుంది. యజమాని వలన స్త్రీ బానిసకు సంతానం కలిగితే మాత శిశువులిరువురు స్వతంత్రులవుతారు. బానిసల హక్కులను అలక్ష్యం చేసిన యజమానులను రాజు శిక్షించ వచ్చును.

**7.1.6 ఆర్థిక పరిస్థితులు**: ప్రజల ముఖ్య వృత్తి వ్యవసాయమే అయినందున మౌర్య ప్రభుత్వం వ్యవసాయరంగ అభివృద్ధికి ఎన్నో చర్యలను చేపట్టినది. సామ్రాజ్యంలో నగరాలు, పట్టణాలు ఉన్నప్పటికి రాజ్య, సాంఘిక ఆర్థిక వ్యవస్థలకు గ్రామమే పునాది. వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం బావులు, చెరువులు, కాలువలు త్రవ్వించింది. కరువు సమయాలలో రైతులకు వ్యవసాయ పరికరాలు, ఎద్దులు, నారు విత్తనాలను అవసరమైనంతగా సరఫరా చేసి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పాటు పడింది. గ్రామాలలో భిన్న రకాల వరి, నూనె గింజలు, మిరియాలు, గోధుమ, చక్కెర, కూరగాయలు, అన్ని రకాల పండ్లను పండించే వారు. వ్యవసాయ భూముల పై విధించే భూమిశిస్తు ప్రాంతాలను బట్టి మారుతుంటుంది. పండిన పంటలో నాల్గవ వంతునుండి ఆరవ వంతు వరకు శిస్తు వసూలు చేసేవారు. వ్యవసాయంతో పాటు ఎన్నో రకాల పరిశ్రమలు కూడ మౌర్య యుగంలో అభివృద్ధి చెందాయి. భారత ప్రజలు అందమైన నగలను తయారు చేయటంలోను, ఉత్తమ తరగతికి చెందిన వస్త్రాలను నేయటంలోను సిద్ధహస్తులని మెగస్తనీస్ ఇండికాలో పేర్కొన్నాడు. వస్త్ర పరిశ్రమలో భారతదేశం అద్భుత ప్రగతిని సాధించింది. నూలు, ఉన్ని, పట్టు వస్త్రాల ఉత్పత్తి విరివిగా జరిగింది. కాశి, వత్స, మధుర, వంగ, అపరాంత మొదలగు ప్రదేశాలు వస్త్రోత్పత్తికి కేంద్రాలుగా ఉండేవి. మగధ, కాశి రాజ్యాలు జనుప నార పరిశ్రమకు కేంద్రాలుగా ఉండేవి. ఈ పరిశ్రమలే కాకుండా వడ్రంగం, పానీయాలను, యుద్ధ పరికరాలను తయారు చేయడం, నౌకా నిర్మాణంలోను ఆనాటి ప్రజలు సిద్ధహస్తులు.

**7.1.7 వర్తక వాణిజ్యాలు**: మౌర్య చక్రవర్తులు వర్తక వాణిజ్య అభివృద్ధికి శ్రద్ధాసక్తులను ప్రదర్శించి తగిన చర్యలను తీసుకొన్నారు. రవాణా సౌకర్యాలు సక్రమంగా లేనట్లయితే వాణిజ్యాభివృద్ధి జరగదని గ్రహించిన మౌర్య చక్రవర్తులు రహదారులను నిర్మించారు. దీని వలన సరుకులు ఒక ప్రాంతాన్నుండి మరొక ప్రాంతానికి సులభంగా రవాణా జరుగుటకు అవకాశం ఏర్పడింది. సామ్రాజ్యంలోని ప్రముఖ వాణిజ్య కేంద్రాలయిన పాటలీపుత్రం, కాశి, ఉజ్జయిని మొదలగు నగరాలను కలుపుతూ రహదారులు నిర్మించబడ్డాయి. ఉత్తరాపథ, దక్షిణాపథాల మధ్య రాకపోకలు ఎక్కువైయ్యాయి. ప్రభుత్వ అధికారులు ఈ రహదారులపై వివిధ ప్రదేశాల మధ్య గల దూరాన్ని తెలిపే మైలురాళ్ళను. కూడలి ప్రదేశాలలో వివిధ నగరాలకు వెళ్ళే మార్గాలను తెలిపే సూచికలను ఏర్పరచారు. రహదారులను నిర్వహణకు నియమించబడిన ప్రభుత్వాధికారులను గురించి మెగస్తనీస్ ఇండికాలో పేర్కొన్నాడు.

**7.1.8 విదేశీ వాణిజ్యం**: అతి ప్రాచీన కాలం నుండి బాబిలోనియా మొదలగు పశ్చిమ ఆసియా దేశాలకు వెళ్ళే ముఖ్యమైన రహదార్లను ఎక్కువగా అభివృద్ధి చేశారు. ఈ మార్గం ద్వారా వెళ్ళే భారతీయ వర్తకులు టైగ్రీస్ నది తీరాన ఉన్న సెల్యూసియా నగరానికి చేరుకోని వాణిజ్యాన్ని సాగించేవారు. తూర్పు తీరంలోని తామ్లుక్ (తామ్రలిప్తి) పశ్చిమ తీరంలోని బరుకచ్చం, సోపార రేవుల ద్వారా విదేశీ వాణిజ్యం సముద్ర మార్గాన జరుగుతుండేది.

భూమార్గం ద్వారా కాని, సముద్ర మార్గం ద్వారా కాని విదేశాలతో వాణిజ్యం చేసే వర్తకులు తప్పని సరిగా అందుకు తగిన అనుమతి పత్రాలను ప్రభుత్వం నుండి పొందాలి. పాటలీపుత్ర నగరపాలనకు ఉద్దేశించబడిన నగర సభలోని ఆరు పంచాయతీలలో మూడు పంచాయతీలు వాణిజ్యం, వ్యాపారాలు, వస్తువిక్రయం, పరిశ్రమల కొరకు, విదేశీయుల సౌకర్యాలకు ఏర్పాటుకు చేయడం మౌర్య యుగంలో

వాణిజ్య రంగానికి నాటి పాలకులు అధికప్రాముఖ్యతనిచ్చినట్లు తెలుస్తున్నది. పశ్చిమ ఆసియా రాజ్యాలకు ప్రధానంగా సిరియా, ఈజిప్ట్ రాజ్యాలకు నీలి మందు, వివిధ రకాల మందులు, నూలు వస్త్రాలు, పట్టు వస్త్రాలు ఎగుమతి చేసేవారు. విదేశాలనుండి పానీయాలు, విలాసవస్తువులు. చీనాంబరాలు దిగుమతి చేసుకోనేవారు. భారతదేశ. బాక్ట్రియాల మధ్య వాణిజ్యాభివృదికి సిరియా చక్రవర్తి మొదటి ఆంటియోకస్ భారత నాణేల ప్రమాణాలను అనుసరించి తన నాణేలను ముద్రించాడు.

**7.1.9 స్వదేశీ వాణిజ్యం**: దేశీయ వాణిజ్యంలో ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య వాణిజ్యానికి మంచి ప్రోత్సాహం లభించింది. దక్షిణ దేశం నుండి వజ్రాలు, ముత్యాలు, నూలువస్త్రాలు ఉత్తర భారతదేశానికి ఎగుమతి చేసేవారు. ఉన్ని వస్త్రాలు, కంబళ్ళు, గుర్రాలను ఉత్తర భారతదేశం నుండి దక్షిణ భారతదేశానికి దిగుమతి చేసుకునే వారు. వర్తకులు సుసంఘటితమై శ్రేణులుగా ఏర్పడి వాణిజ్యాన్ని సాగించేవారు. వడ్రంగం, లోహకార వృత్తి, నగల తయారీ మొదలగు పద్దెనిమిది రకాల చేతివృత్తుల వారు శ్రేణులనే వర్తక సంఘాలుగా ఏర్పడ్డారు. ప్రతి శ్రేణికి ప్రముఖ అనే పేరుతో అధ్యక్షుండేవాడు. శ్రేణి కార్యదర్శిని 'జెట్టక' అని పిలిచేవారు. ఈ వర్తక శ్రేణులు. బ్యాంకులవలె వ్యవహరించి తాము తీసుకోన్న నిధుల పై 15 శాతం వరకు వడ్డీని ఇస్తుండేవి.

ప్రభుత్వం అన్ని రకాల వాణిజ్యాలను అదుపులో ఉంచి వ్యాపారం సక్రమంగా నిర్వహించడానికి ఉద్యోగులను నియమించింది. పణ్యాధ్యక్షుడు సరుకుల ధరలను నిర్ణయించేవాడు. దొంగరవాణా, కల్తీలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించేవారు. తూనికలలో, కొలతలలో మోసాలు జరగకుండా పౌతవాధ్యక్షుడనే అధికారి ఉండేవాడు. నగర ప్రవేశ ద్వారాల వద్దనే సరుకుల పై సుంకాలను వసూలు చేసేవారు.

**7.1.10 మతం**:- మౌర్యయుగంలో బౌద్ధ జైన, వైదిక మతాలు ప్రధానమైన మతాలు. ఈ మతాలను అనుసరించి సామ్రాజ్యంలోని ప్రజలు బౌద్ధులు, జైనులు, హిందువులని మూడు ముఖ్యమైన తరగతులుగా విభజించబడ్డారు. వీరు గాక ఆజీవకులు అనే మరొక మతం వారు కూడ ఉన్నారు.

**7.1.11 బౌద్ధమతం**: ఈ నాలుగు మతాలలోను మౌర్యయుగంలో బౌద్ధమతం విశేషంగా ఆదరించబడింది. అశోకుని పాలనలో బౌద్ధం ఇంచుమించు దేశమంతా వ్యాపించింది. అశోకుని బౌద్ధమత ఆదరణ వలన ఆ మతం విదేశాలలో కూడ ప్రచారమయ్యింది. బౌద్ధమత వ్యాప్తికి అశోకుడు ఎన్నో విధాల కృషిచేశాడు. తాను రూపొందిన ధమ్మ విధానాన్ని ప్రజలు అనుసరించేటట్లు చేయుటకు అనేక ప్రయత్నాలు చేశాడు. మౌర్యులనుసరించిన మత సహన విధానాల వలన సామ్రాజ్యంలో అన్ని మతాల వ్యాప్తికి అవకాశం కలిగింది.

**7.1.12 జైన మతం**: జైన మతం కూడ చక్రవర్తులు, వృత్తిపనివారు వర్తకుల పోషణ వల్ల సామ్రాజ్యమంతటా వ్యాపించింది. చంద్రగుప్త మౌర్యుడు తన పరిపాలనా చివరి సంవత్సరాలలో జైన మతాన్ని స్వీకరించాడు. సంప్రతి జైనమత వ్యాప్తికి కృషి చేశాడు. జైనమతానికి అయోధ్య, బీహార్, ఒరిస్సా ప్రాంతాలలో విశేషాదరణ లభించింది.

**7.1.13 వైదిక మతం**: బౌద్ధ, జైనమతాలు అమితంగా ఆదరించబడినా అతి ప్రాచీనమైన వైదికమతం పూర్తిగా నశించలేదు. మెగస్తనీస్ ఇండికా, కౌటిల్యుని అర్థశాస్త్రాల వలన మౌర్య సామ్రాజ్యంలో వైదిక

మతావలంబికులు అధికసంఖ్యలో ఉన్నట్లు తెలుస్తున్నది. అశోకుడు అహింసావిధానాన్ని అనుసరించి జంతుబలులను నిషేధించినప్పటికి వైదిక క్రతువులు జరుగుతూనే ఉన్నాయి. అశోకుని మరణం తరువాత వైదికం మతం విజృంభించింది. అయితే జైన బౌద్ధమతాలతో పోటీని తట్టుకోవటానికి వైదిక మతంలో మౌర్యయుగంలోనే కొన్ని మార్పులు ప్రవేశించాయి. వైదిక క్రతువుల కంటే భక్తి మార్గం ద్వారా మోక్షసాధనకు అధిక ప్రాముఖ్యతను ఇచ్చారు. ఫలితంగా శైవ, వైష్ణవాలు ప్రచారమయ్యాయి. యదునాయకుడైన వాసుదేవ కృష్ణుని తత్వం వైష్ణవ మతానికి మూలమై 'వాసుదేవ మతం' గా రూపొందింది. ఈ మతానికి మధురా నగరం ప్రముఖ కేంద్రమయ్యింది. క్రమంగా 'వాసుదేవుడు' 'విష్ణువు'కు నామాంతరమయ్యాడు. భక్తి మార్గ ప్రచారం వలన ప్రజలలో విగ్రహారాధన పట్ల ఆసక్తి పెరిగింది. శివ, విష్ణు, ఇంద్ర, స్కంధ, విశాఖాది దేవతల విగ్రహాలను పూజించటం ప్రారంభమయ్యింది.

**7.1.14 భాషా-సారస్వతాలు**: భాషా సారస్వత రంగాలలో మౌర్యయుగం ఎంతో పురోగతిని సాధించింది. తొలిసారిగా బ్రాహ్మి, ఖరోష్టి లిపులలో అశోకుడు తన శాసనాలను శిలలపై చెక్కించి సామ్రాజ్యమంతటా నెలకొల్పాడు. సామాన్య జనంలో వాడుకలో ఉన్న ప్రాకృత భాషలో అశోకుడు ఈ శాసనాలను చెక్కించాడు. సంస్కృత, ప్రాకృత భాషలలో మౌర్యుల కాలంలో విశేషమైన పరిశ్రమ జరిగింది. తక్షశిల, వారణాశి నగరాలు ఆనాటి ప్రసిద్ధ విద్యాకేంద్రాలు. ఈ విద్యాకేంద్రాలలో తర్కం, వ్యాకరణ, వార్త, రాజనీతి, ఇతిహాసం మొదలగు విద్యలను బోధించేవారు. మౌర్య యుగానంతరం పుష్యమిత్రుని సమకాలికుడైన పతంజలి 'మహాభాష్యం'లో పాండురాజు ఇతిహాసాన్ని గురించిన ప్రసక్తి ఉన్నది. మహాభాష్యం ఇస్తున్న సమాచారాన్ని బట్టి ఆ కాలంలో కంసవధ, బలిబంధ నాటకాలు ప్రదర్శించేవారని యయాతి, వాసవదత్తల కథలు ప్రచారంలో ఉన్నాయని తెలుస్తున్నది. గ్రంథ రచనలో ప్రాకృతం, సంస్కృతం రెండు భాషలను ఉపయోగించారు. కౌటిల్యుని అర్ధశాస్త్రం, వైదిక వాఙ్మయ గ్రంథాలయిన ధర్మసూత్రాలు, గృహ్యసూత్రాలు సంస్కృతభాషలో రచించారు. రామాయణ, మహాభారతాలలోని కొన్ని భాగాలను మౌర్యయుగంలోనే రచించారనే అభిప్రాయమున్నది. బౌద్ధ, జైనమత గ్రంథాలు ప్రాకృత బాషలో రచించబడ్డాయి. మౌర్యుల యుగంలో తయారయిన బౌద్ధ గ్రంథాలలో అభిదమ్మ పిటకము, కథావత్తు ముఖ్యమైనవి. జైన గ్రంథాలలో బద్రబాహు రచించిన కల్ప సూత్రాలు ప్రముఖమైనవి.

**7.1.15 వాస్తు శిల్పాలు**: మౌర్యుల పాలనా కాలంలో భారత దేశ వాస్తు శిల్ప కళా చరిత్రలో ఒక నూతన శకం ప్రారంభమయ్యింది. సింధునాగరకత పతనమైన తరువాత భారత ప్రజలు అనుసరించిన శిల్పకళా సంప్రదాయాలు మౌర్యుల కాలం వరకు కనిపించవు. కొంతమంది శిల్పకళా విమర్శకులు సింధు సంస్కృతీ సంప్రదాయాల సహజ పరిణామమే మౌర్యుల శిల్పంలో వ్యక్తమౌతున్నదని వాదిస్తున్నారు. కాని ఈ వాదనకు స్పష్టమైన ఆధారాలు కనిపించవు. గ్రీకు, పారశీక శిల్పకళారీతుల ప్రభావ ఫలితంగా మౌర్యశిల్పం రూపుదిద్దుకొన్నదని విన్సెంట్ స్మిత్ మొదలగు వారి అభిప్రాయము. ప్రభావమెవ్వరిదైనప్పటికి భారతదేశ చారిత్రకయుగానికి సంబంధించిన మొట్టమొదటి వాస్తుశిల్పాలు మౌర్యుల కాలం నుండే లభిస్తున్నాయి. మౌర్యులకు పూర్వము వాస్తుశిల్ప నిర్మాణంలో దారువును ఉపయోగించినందున అవి పూర్తిగా నశించాయి. వాస్తు నిర్మాణాలలో దారువు నుండి శిలకు మారడం మౌర్యుల కాలంలో ప్రారంభమయ్యింది. కుమ్రాహర్ ప్రాంతంలో జరిగిన పురావస్తు త్రవ్వకాలలో

చంద్రగుప్తుని రాజప్రాసాదం బయల్పడింది. ఈ ప్రాసాద నిర్మాణం పారశీక చక్రవర్తుల రాజప్రాసాదం పెర్సిపోలిస్ నమూనాగా నిర్మించబడింది.

**7.1.16 బౌద్ధ స్తూపాలు**: బౌద్ధ గ్రంథాలు అశోకుడు 84,000 స్తూపాలను నిర్మించినట్లు తెలియచేస్తున్నవి. వీటిలో సాంచీ, సారనాధ్, బార్హుత్ స్తూపాలు ప్రముఖమైనవి. ఈ నిర్మాణాలు భారతీయ శిల్పకళలో మౌర్యయుగ భారతీయులు సాధించి నైపుణ్యానికి నిదర్శనాలు.

**7.1.17 గుహాలయాలు**: అశోకుడు దశరథులు గుహలయాలను తొలపించారు. వీరు తొలిపించిన గుహాలయాలు బీహారులోని గయ జిల్లాలో ఉన్న బరాబర్ కొండల్లో నాలుగు, నాగార్జుని కొండలో మూడు, సీతామర్హిలో కొండలలో ఒకటి ఉన్నాయి. బరాబర్ పర్వతాలలో ఉన్న గుహాలయాలలో సుదామగుహాలయం, లోమస్ రిషి గుహాలయాలు ప్రధానమైనవి.

**7.1.18 అశోక స్తంభాలు**: బౌద్ధ పుణ్యక్షేత్రాలలో అశోకుని ఏకశిలాస్తంభాలు మౌర్యుల కాలంనాటి శిల్పకళా వైభవానికి నిదర్శనాలు. ఈ స్తంభాలు 30 అడుగుల నుండి 40 అడుగుల ఎత్తైన కాండంతో ఉన్నాయి. ఈ స్తంభాలు లోహంతో చేసినట్లు నిగనిగలాడుతూ మెరుస్తున్నాయి. ఈ స్తంభాల పైన శీర్షిక అధోముఖ పద్మం, దాని పైన ఫలకం, ఫలకం మీద జంతువు లేదా జంతు సముహాల శిల్పం ఉన్నాయి. అశోకుని స్తంభాలలో రాంపూర్వా, బఖీరా, లారియ నందనగర్, రుమ్మిండై, సాంచి, సారనాధ్ స్తంభాలు ముఖ్యమైనవి. బఖీరాలోని స్తంభం పై పరిపూర్ణ దశకు చెందిన కాండం, చతురస్రాకార ఫలకం, సింహపు శిల్పం ఉన్నాయి. రాంపూర్వ స్తంభం పై వృషభశిల్పం, లారియ నందనగర్ స్తంభం పై సింహంశిల్పం ఉన్నాయి. సారనాధ్ లో గల స్తంభం పైన గల ఫలకం పై నాలుగు వైపుల నాలుగు జంతువుల శిల్పాలు చెక్కబడి ఉన్నాయి. ఫలకం పై నున్న జంతువుల మధ్య అశోకచక్రమున్నది. పై భాగాన నాలుగు సింహాల శిల్పమున్నది. ఈ స్తంభాల నిర్మాణం పై పారశీకుల శిల్ప ప్రభావం కలదని విన్సెంట్ స్మిత్ అభిప్రాయం.

**7.2 మాదిరి ప్రశ్నలు**:

1. చక్రవర్తి యొక్క స్థానం, అధికారాల గూర్చి వివరింపుము?
2. చక్రవర్తి యొక్క పాలనా వ్యవస్థ గూర్చి వివరింపుము?
3. సైనిక వ్యవస్థ, న్యాయ వ్యవస్థ గూర్చి వ్రాయుము?
4. మౌర్య యుగ సాంఘిక, ఆర్థిక సాంస్కృతిక పరిస్థితులను గూర్చి వ్రాయుము?

**సంక్షిప్త ప్రశ్నలు**

1. సమర్ధవంతమైన పరిపాలనకు రాజు అనుసరించవలసిన మూడు పద్ధతుల గూర్చి వ్రాయుము?
2. ఆదాయ వ్యయాలు గూర్చి వ్రాయుము?
3. వాణిజ్యాభివృద్ధి ఆర్థిక వికాసానికి ఎలా తోడ్పడింది?
4. మౌర్య యుగంలో ప్రధాన మతాల గూర్చి వ్రాయుము?
5. వాస్తు శిల్పాలను వివరింపుము?
6. భాషా - సారస్వత రంగాలలో మౌర్యయుగం సాధించిన పురోగతిని వివరింపుము?

**డా॥ కొండా శ్రీనివాసులు**

# పాఠం : 8
# స్వదేశీ - విదేశీ రాజవంశాలు

8.0 లక్ష్యం:
మౌర్య సామ్రాజ్య పతనానంతరం ఉత్తర భారతదేశాన్ని స్వదేశ, విదేశ రాజవంశాలు పరిపాలించాయి. శుంగవంశం, కాణ్వవంశం, మొదలగు స్వదేశరాజులు, విదేశరాజవంశీయులైన ఇండోగ్రీకులు, శకులు, కుషాణులు వరుసక్రమంలో ప్రముఖపాత్రను పోషించారు. వీరికాలంలో జరిగిన రాజకీయ, సాంఘిక, సామాజిక, మత విషయాలకు వివరించడమే ఈ పాఠం ముఖ్యలక్ష్యం.

**విషయక్రమం**:

8.1 ఉపోద్ఘాతం
8.2 శుంగవంశం
8.3 కాణ్వవంశం
8.4 విదేశీ రాజవంశాలు
8.5 శకులు
8.6 ఇండోపార్థియన్లు (పహ్లవులు)
8.7 సారాంశం

**8.1 ఉపోద్ఘాతము:**

మౌర్య సామ్రాజ్యం పతనమైన తరువాత క్రీ. శ. 4వ శతాబ్దంలో గుప్తులు ఉత్తర భారతదేశంలో తమ సామ్రాజ్యాన్ని స్థాపించేంతవరకు దాదాపు ఐదు శతాబ్దాలకాలం ఉత్తర భారతదేశాన్ని సమైక్యం చేసి సామ్రాజ్యాన్ని ఏర్పరచగల రాజవంశం ఆవిర్భవించలేదు. ఈ ఐదు శతాబ్దాల కాలంలో ఉత్తర భారతదేశం అనేక చిన్న చిన్న వంశాల పాలనను అనుభవించింది. ఇదే సమయంలో భారతదేశం ఇండోగ్రీకులు, పార్థియనులు, శకులు, కుషాణుల వంటి విదేశీయుల దాడులకు గురైనది. ఈ విదేశీ జాతులవారు వాయవ్య భారతదేశంలోను, ఉత్తర భారతదేశంలోను రాజ్యాధికారాన్ని స్థాపించి, కాలక్రమేణా బౌద్ధ, హిందూ మతాలను స్వీకరించి స్థానిక రాజవంశాలతో వివాహ సంబంధాలను ఏర్పరచుకొని భారత సమాజంలో కలసిపోయి భారతీయ సంస్కృతిని సుసంపన్నం చేశారు. స్వదేశీ వంశాలలో మౌర్యుల తరువాత మగధలో రాజ్యాధికారం చేపట్టిన శుంగవంశం విదేశీ దాడులను ఎదుర్కొనుటలో విజయం సాధించింది.

**8.2 శుంగవంశం - స్వదేశీ రాజ వంశాలు**: దుర్బలుడైన చివరి మౌర్యచక్రవర్తి బృహద్రధుడిని అతని సేనాధిపతి పుష్యమిత్రుడు సైనిక పర్యవేక్షణ సందర్భంలో వధించినట్లు మహాకవి బాణుడు రచించిన హర్షచరిత్ర వర్ణిస్తున్నది. పురాణాలు పుష్యమిత్రుడిని శుంగవంశానికి చెందినవాడని చెబుతున్నాయి. పాణిని తన 'అష్టాధ్యాయి'లో శుంగులు భారద్వాజ గోత్ర బ్రాహ్మణులని పేర్కొన్నాడు. శుంగవంశస్థులు పాటలీపుత్రం రాజధాని క్రీ. పూ.185 నుండి 75 వరకు పరిపాలించారు. పురాణాలు శుంగులు 10 మంది రాజులని వారు 112 సంవత్సరాలు పరిపాలించినట్లు వివరిస్తున్నాయి.

**8.2.1 పుష్యమిత్రుడు**: శుంగవంశ స్థాపకుడైన పుష్యమిత్రుడు శుంగరాజులందరిలో సుప్రసిద్ధుడు. ఇతడు క్రీ.పూ. 185 నుండి క్రీ.పూ 148 వరకు 36 సంవత్సరాలు పరిపాలించాడు. సింహాసనమధిష్ఠించిన వెంటనే పతనావస్థలో ఉన్న మగధరాజ్యానికి పూర్వ వైభవాన్ని సమకూర్చుటకు పుష్యమిత్రుడు ఉపక్రమించాడు. కళింగులు, ఆంధ్రులు, మహారాష్ట్రులు,

ఇతర సరిహద్దు ప్రాంతాల రాష్ట్రాలు స్వాతంత్ర్యం ప్రకటించినందున మగధరాజ్యం బలహీనపడింది.. ఇటువంటి స్థితిలో మగధరాజ్య పటిష్టతకు పుష్యమిత్రుడు కృషిచేశాడు. మొదట ప్రాచి, అకర, వత్స, అవంతి, కోసల ప్రాంతాలను జయించాడు. తరువాత రాజ్యంలో శాంతిభద్రతలు నెలకొల్పాడు. రాజ్యరాజధాని నగరానికి అవంతివంటి రాష్ట్రాలు దూరంగా ఉన్నందున వాటిని అదుపులో ఉంచటానికి విదిశ నగరాన్ని రెండవ రాజధానిగా చేసి అక్కడ తన కుమారుడైన అగ్నిమిత్రుడ్ని తన ప్రతినిధిగా నియమించాడు.

**8.2.1.1 విదర్భ ఆక్రమణ**: పుష్యమిత్రుడి సామ్రాజ్య విస్తరణ సందర్భంగా విదర్భ రాజ్యంతో వైరం ఏర్పడింది. మౌర్యుల కాలంలో మగధ సామ్రాజ్యాంతర్భాగమైన విదర్భలో మౌర్య రాజ్య పతనాన్ని అరాచక పరిస్థితులను అవకాశంగా తీసుకొని యజ్ఞసేనుడు స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొన్నాడు. కాళిదాసు రచించిన మాళవికాగ్నిమిత్రం నాటకం వలన విదర్భరాకుమార్తె, మాళవిక, విదిశలో రాజప్రతినిధిగ ఉన్న అగ్నిమిత్రుల ప్రణయ కథ తెలుస్తున్నది. ఈ నాటకం వలన అగ్నిమిత్రుడు యజ్ఞసేనుని బంధువైన మాధవసేనుని సహాయంతో విదర్భను జయించినట్లు తెలుస్తుంది. ఈ విజయం తరువాత విదర్భను రెండుగా విభజించి ఒక భాగంపై యజ్ఞసేనుడిని, రెండవ భాగంపై మాధవసేనుడ్ని పాలకులుగా నియమించి విదర్భరాజ్యాన్ని మగధరాజ్యంలో పుష్యమిత్రుడు కలిపి వేసుకున్నాడు.

**8.2.1.2 యవనుల దండయాత్ర**: పుష్యమిత్రుని పరిపాలనా కాలంలో జరిగిన ముఖ్యసంఘటన భారతదేశం పై రెండుసార్లు జరిగిన యవనుల దండయాత్ర. యవనుల దండయాత్రను పుష్యమిత్రుడు విజయవంతంగా ఎదుర్కొన్నట్లు పతంజలి రచించిన మహాభాష్యం, గార్గి 'సంహిత', మాళికాగ్నిమిత్రనాటకం ధృవపరుస్తున్నాయి. మౌర్య సామ్రాజ్యపతనం తరువాత భారతదేశంలోని అరాజక పరిస్థితులను అవకాశంగా తీసుకొన్న బాక్ట్రియన్ గ్రీకులు వాయవ్య భారతదేశంలోని ప్రాంతాలలో రాజ్యాన్ని స్థాపించారు. వీరిని భారతీయ సాహిత్యం యవనులని వ్యవహరిస్తుంది. అక్కడినుండి భారతదేశంలో తమ రాజ్య విస్తరణకు ప్రయత్నించారు. మొదటి బాక్ట్రియన్ గ్రీకుల దండయాత్ర డెమిట్రియస్ ఆధ్వరంలో జరిగింది. అయోధ్య, మధుర, పాంచాల ప్రాంతాలను జయించి పాటలీపుత్రం పై దండెత్తివచ్చిన డెమిట్రియస్ ను పుష్యమిత్రుడు ఓడించి పారద్రోలాడు. రెండవసారి మీనాండర్ ఆధ్వర్యంలో జరిగిన యవన దండయాత్రను పుష్యమిత్రుని మనుమడైన వసుమిత్రుడు ఎదుర్కొని సింధునదీ తీరాన జరిగిన భీకర యుద్ధంలో యవనులను ఓడించినట్లు మాళవికాగ్నిమిత్రం తెలియజేస్తున్నది.

హాతిగుంఫా శాసనంలో ఖారవేలుడు తాను రెండుసార్లు మగధపై దండెత్తి రాజైన బహసతిమిత్రుడ్ని ఓడించి మగధ రాజ్యాన్ని కొల్లగొట్టినట్లు చెప్పుకున్నాడు. ఈ శాసనంలో పేర్కొన్న బహసతిమిత్రుడు పుష్యమిత్రశుంగుడని స్మిత్ మొదలగు చరిత్రకారులు అభిప్రాయం. కాని ప్రాకృతంలోని బహసతిమిత్ర సంస్కృతీకరణలో బృహస్పతిమిత్ర అవుతుందే కాని పుష్యమిత్రకాదు. అందువలన స్మిత్ అభిప్రాయాన్ని చాలామంది చరిత్రకారులు వ్యతిరేకిస్తున్నారు.

విధర్భ ఆక్రమణ, యవనుల పై విజయం సాధించిన తరువాత పుష్యమిత్రుడు తన విజయాలకు సూచనగా రెండు అశ్వమేధ యజ్ఞాలను చేశాడు. ధనదేవుని అయోధ్య శాసనం పుష్యమిత్రుడు రెండు అశ్వమేధ యాగాలు చేసినట్లు ధృవపరుస్తున్నది. ఈ యజ్ఞాలు చేసి పుష్యమిత్రుడు చక్రవర్తి బిరుదును ధరించాడు.

పుష్యమిత్రుని విజయాలవలన శుంగరాజ్యం పశ్చిమాన సింధునుండి తూర్పున బెంగాల్ వరకు దక్షిణాన నర్మదా నది వరకు విస్తరించింది.

**8.2.2 పుష్యమిత్ర శుంగుని అనంతర రాజులు**: క్రీ. పూ.148 సంవత్సర ప్రాంతంలో పుష్యమిత్రుడు మరణించిన తరువాత అతని కుమారుడు అగ్నిమిత్రుడు రాజైనాడు. ఇతడు ఎనిమిది సంవత్సరాలు పరిపాలించాడు. విదిశలో రాజప్రతినిధిగా చాలాకాలం పనిచేసి పాలనానుభవం సంపాదించాడు. కాళిదాసుని సంస్కృత నాటకమైన మాళవికాగ్నిమిత్రం కథానాయకుడితడే. ఇతని తరువాత ఇతని కుమారుడు వసుజ్యేష్ఠుడను రాజు ఏడు సంవత్సరాలు మగధను పరిపాలించాడు. ఆ తరువాత వరుసగా వసుమిత్రుడు - 10 సంవత్సరాలు, అంధ్రక 2 సంవత్సరాలు; ఇతడినే కొన్ని పురాణాలు అంతక అని, భద్రక అని, ఆర్ధిక అని పేర్కొన్నాయి. పుళింకుడు 3 సంవత్సరాలు, ఘోష 3 సంవత్సరాలు, వజ్రమిత్ర లేదా విజయమిత్ర 9 సంవత్సరాలు, భాగవతుడు 32 సంవత్సరాలు, దేవభూమి లేదా దేవభూతి 10 సంవత్సరాలు మగధరాజ్యాన్ని పాలించారు. కాని వీరిలో ఎవరు కూడ మగధరాజ్య వ్యాప్తికిగాని, తమ రాజ్యాన్ని సమర్ధవంతంగా కాపాడుకోవటానికి గాని ప్రయత్నించలేదు. వాస్తవానికి అగ్నిమిత్రుని మరణంతోనే శుంగరాజ్య పతనం ప్రారంభమైనది. భిల్సాలోని బెసనగర్ శాసనంలో తక్షశిల వాస్తవ్యుడైన హిలియోడోరస్ అను యవనరాయబారి ఆంటియోల్కిడస్ తరపున భాగభద్ర కాశీపుత్ర ఆస్థానానికి అతని 14వ పాలనా సంవత్సరంలో వచ్చినట్లు, మరొక గరుడధ్వజ శాసనంలో భాగవతరాజు పన్నెండవ రాజ్యపాలనా సంవత్సరంలో హెలియోడోరస్ వాసుదేవుని మీద భక్తితో గరుడస్తంభాన్ని ప్రతిష్ఠించినట్లు ఉన్నది. ఈ రెండు శాసనాలలో పేర్కొన్న రాజు శుంగులలో తొమ్మిదవ రాజైన భాగవతుడిగా చరిత్రకారులు నిర్ధారించారు. ఈ వంశంలో చివరిరాజైన దేవభూతిని అతని మంత్రి వాసుదేవుడు క్రీ.పూ.75 సంవత్సరంలో చంపి శుంగుల పాలనను అంతం చేసి మగధలో కాణ్వవంశ పాలనను ప్రారంభించాడు.

మౌర్య వంశ పతనం తరువాత భారతీయ సాహిత్య కళాభివృద్ధికి శుంగులు గణనీయమైన కృషిచేశారు. శుంగులు భారతదేశం పై దండెత్తి వచ్చిన యవనుల దండయాత్రను సమర్ధవంతంగా ఎదుర్కొని దేశాన్ని విదేశీ దాడులనుండి రక్షించారు. విదేశీ దండయాత్రను అరికట్టి దేశ సమగ్రతను స్వాతంత్ర్యాన్ని కాపాడారు. దీనికి మించి సాంస్కృతికరంగ పురోభివృద్ధికి ఎనలేని సేవచేశారు. మతంలోను, వాస్తుశిల్పంలోను, సాహిత్యంలోను, శుంగ వంశరాజులు నూతనమైన మార్పులు రావటానికి దోహదపడ్డారు. గుప్తుల కాలంనాటి సాంస్కృతికాభ్యుదయానికి శుంగులు పునాది వేశారు.

**8.2.3 మతం**: శుంగవంశ రాజులందరు వైదిక మతాభిమానులే. అంతకు పూర్వం మౌర్యులకాలంలో విశేష ఆదరణ పొంది ఇంచుమించు రాజ్యమతంగా దేశమంతా వ్యాప్తి చెందిన భౌద్ధమతం స్థానంలో బ్రాహ్మణమతోద్ధరణకు శుంగులు పాటుపడ్డారు. మౌర్యుల బౌద్ధమత అదరణకు వ్యతిరేకంగా పుష్యమిత్రుడు తిరుగుబాటు చేశాడనే భావనను కొందరు చరిత్రకారులు ప్రకటించడం గమనార్హం. శుంగుల కృషివలన ప్రజల మత విశ్వాసాలలో ఎన్నో మార్పులు వచ్చాయి. ప్రజలు కార్తికేయుడు మొదలగు దేవతల విగ్రహాలను పూజించడం ప్రారంభించారు. శుంగులు ప్రారంభించిన వైదికమతోద్ధరణ గుప్తులకాలంనాటికి పరాకాష్టనందుకొన్నది. పుష్యమిత్రుడు రెండు అశ్వమేధయజ్ఞాలను చేసి వైదిక మతంపట్ల తనకున్న గాఢాభిమానాన్ని చాటుకున్నాడు. అయినప్పటికి శుంగులు పరమతద్వేషాన్ని ప్రదర్శించలేదు. వీరు అనుసరించిన మతసహన విధాన ఫలితంగా సాంచీ, బార్హుత్ లోని బౌద్ధస్తూప, విహారాలకు శిలాతోరణాలు, ప్రాకారాలు నిర్మించబడ్డాయి.

**8.2.4 సాహిత్య పోషణ**: సాహిత్యరంగంలో కూడ శుంగుల పాత్ర శ్లాఘనీయమైనది. శుంగవంశరాజులు సాహిత్య, విద్యారంగాభివృద్ధికి తమ వంతు పాత్రను నిర్వహించారు. శుంగుల పాలనలోనే ప్రసిద్ధ సంస్కృత వ్యాకరణ పండితుడు పతంజలి, పాణిని రచించిన 'అష్టాధ్యాయి'కి వ్యాఖ్యాన గ్రంథమైన 'మహాభాష్యాన్ని' రచించాడు. శుంగుల పోషణలో సంస్కృత సాహిత్యం పునరుజ్జీవనం పొందింది. మనుస్మృతి శుంగుల కాలంలోనే గ్రంథస్తం చేయబడిందని విమర్శకుల అభిప్రాయం, మహాభారత, రామాయణాల మూలభాగాలు శుంగుల కాలంలోనే రూపొందాయని కొందరు పండితుల అభిప్రాయం. వాత్సాయనుని కామసూత్రం కూడ వీరిపాలనా కాలంలోనే రచించబడింది.

**8.2.5 వాస్తు శిల్పాలు**: శుంగుల కాలంలో వాస్తు, శిల్ప, చిత్ర లేఖనాలలో నూతన శైలి ఆవిర్భవించింది. మౌర్యుల కాలంలోని శిల్పకళ విదేశీ వాస్తు ప్రభావంతో రూపొందగా శుంగుల కాలంలో శిల్పకళ స్వదేశీయశైలితో అభివృద్ధి చెందింది. శుంగులు అందమైన పెద్ద పెద్ద రాజభవనాలను పాటలీపుత్రం, వైశాలి, మధుర, కౌశాంబి, హస్తినాపురం, తక్షశిల మొదలైన చోట్ల నిర్మించారు. బార్హుత్, సాంచి, బుద్ధగయలు శుంగుల కాలంనాటి వాస్తుశిల్పకళ కేంద్రాలు అశోకుడు బార్హుత్ వద్ద నిర్మించిన స్తూపంచుట్టూ నాలుగు ద్వారాలు కలిగిన శిల్ప సమన్వితమైన 2.13 మీటర్ల ఎత్తైన శిలాప్రాకారాన్ని శుంగుల కాలంలోనే నిర్మించారు. ఈ ప్రాకార శిలాఫలకాల పైన, స్తూప వేది విహారాలలో 20 బుద్ధుని జాతక కథలు, బుద్ధుడిని దర్శించుటకు ప్రసేనజిత్తు వెళ్తున్న దృశ్యం, అజాతశత్రువు బుద్ధుడి వద్దకు వెళ్తున్న చారిత్రక దృశ్యాలు ఆరు, యక్షి యక్షిణీ దేవతలు, నాగరాజు నాగశిల్పాలు, మానవ శిల్పాలు, జంతువుల శిల్పాలు, బౌద్ధమత ఆరాధనా వస్తువులైన, స్తూపం, ధర్మచక్రం, బోధివృక్షం, బుద్ధుని పాదాలు, త్రిరత్న చిహ్నం మొదలయిన శిల్పాలు అసంఖ్యాకంగా ఉన్నాయి. శిల్ప కళారీతిలో తొలిసారిగా శుంగకాలపు శిల్పులు కథావివరణ శిల్పాలను (Narrative sculpture) ప్రవేశ పెట్టారు. ఈ శిల్ప ఫలకాల క్రింద శిల్పాల పేర్లు బ్రాహ్మీలిపిలో చెక్కారు.

సాంచీలోని బౌద్ధ నిర్మాణాలకు కూడ శుంగుల కాలంలో మరమ్మత్తులు చేపట్టటమేగాక మరికొన్ని నూతన నిర్మాణాలను, వాటికి అనుబంధంగా నిర్మించారు. అశోకుని కాలంలో ఇటుకలతో నిర్మించిన స్తూపానికి శుంగుల కాలంలో శిలాఫలకాలను అమర్చి స్తూపం ఎత్తును 16.5 మీటర్లకు, వ్యాసాన్ని 36 మీటర్లకు పెంచినందున ఈ స్తూపం రెండింతలు విస్తరించింది. స్తూపం పైన అండం, ఛత్రం, హర్మిక, వేదిక, సోపానాలను శుంగుల కాలంలోనే నిర్మించారు. వీటన్నింటికంటే స్తూపానికి ఏర్పాటు చేసిన అద్భుత శిల్పసమన్వితమైన శిలాతోరణాలు ప్రపంచ ప్రసిద్ధమైనవి.

బుద్ధగయలోను శుంగుల కాలంనాటి శిల్పాలున్నాయి. భాజాలోని చైత్యగృహం కూడా శుంగుల కాలానికి చెందినదే. శుంగులకాలంలో చిత్రాలను చరణచిత్రాలని వ్యవహరించేవారు. వస్త్రాలపై బుద్ధుని జీవిత ఘట్టాలు చిత్రించేవారు.

మొత్తం మీద మౌర్యుల వాస్తుశిల్ప కళారీతికి భిన్నమైన పద్ధతిని శుంగులు అనుసరించారు. మౌర్యుల కాలంలో వాస్తులో వారు ఎక్కువగా ఉపయోగించిన దారువు, ఇటుకలకు బదులు శుంగకాలపు శిల్పులు శిలను ఉపయోగించారు. మౌర్యయుగంలో మౌర్యచక్రవర్తుల పోషణలో వాస్తు శిల్ప కళ అభివృద్ధి చెందగా శుంగుల కాలంలో బౌద్ధ సంఘం, భూస్వాములు, ధనికులు, వ్యాపారులు, సామాన్య ప్రజలచేత శిల్పకళ పోషణనందుకొంది. విదేశీ ప్రభావం వలన మౌర్య శిల్ప కళలో పరిణితి కనిపిస్తుండగా దేశీయ శిల్పరీతి ప్రారంభదశ కావడంచేత శుంగుల శిల్పంలో పరిపక్వత కనిపించదు.

**8.2.6 ముగింపు**: ఈవిధంగా శుంగులకాలంలో మత, సాహిత్య, వాస్తు, శిల్పకళల్లో వచ్చిన నూతన పోకడల వలన శుంగుల పాలనకు ప్రత్యేకమైన స్థానం భారతదేశ చరిత్రలో దక్కినది. ఈరంగాలలో శుంగుల సాగించిన ఆదరణమూలంగా మౌర్యయుగానికి గుప్తయుగానికి మధ్య భారతీయ సంస్కృతికి వారధిగా శుంగయుగాన్ని చరిత్రకారులు వర్ణిస్తున్నారు.

### 8.3 కాణ్వ వంశం

బాణుని హర్షచరిత్ర అందిస్తున్న ఆధారాల ప్రకారం శుంగవంశరాజులలో చివరివాడైన దేవభూతిని అతని మంత్రి వాసుదేవుడు చంపి మగధలో రాజ్యాధికారం చేపట్టాడు. వాసుదేవుడు సింహాసనమధిష్ఠించడంతో మగధలో కాణ్వవంశపాలన ప్రారంభమైనది. వాసుదేవుని గోత్రనామమైన కాణ్యాయన పేరుమీదగా ఈ వంశానికి కాణ్వ వంశమనే పేరువచ్చింది. కాణ్వవంశరాజులు నలుగురు 45 సంవత్సరాలు మగధరాజ్యాన్ని పరిపాలించినట్లు పురాణాలు పేర్కొంటున్నాయి. వీరు క్రీ.పూ.75 నుండి క్రీ.పూ.30 వరకు పరిపాలించారు. కాణ్వుల గురించిన సమగ్రమైన చరిత్ర లభించడం లేదు. పురాణాలు పేర్కొన్న వివరాల ప్రకారం వాసుదేవుడు 9 సంవత్సరాలు, అతని తరువాత భూమిమిత్ర 14 సంవత్సరాలు, నారాయణ 12 సంవత్సరాలు, సుశర్మ 10 సంవత్సరాలు పరిపాలించినట్లు తెలుస్తున్నది. కాణ్వులందరు వైదిక మతాన్ని అనుసరించారు. కాణ్వుల పాలనలో మగధరాజ్య వైభవం పూర్తిగా క్షీణించింది. వీరి పాలనాధికారం కేవలం పాటలీపుత్ర పరిసర ప్రాంతాలకు మాత్రమే పరిమితమయ్యింది. కాణ్వ వంశంలో చివరి రాజైన సుశర్మను చంపి శాతవాహన రాజైన సీముకుడు మగధను ఆక్రమించినట్లు పురాణాలు వర్ణిస్తున్నాయి.

### 8.4 విదేశీ రాజవంశాలు

మౌర్య సామ్రాజ్యం పతనమయిన తరువాత ఉత్తర భారతదేశంలో శుంగులు, దక్షిణభారతదేశాన్ని శాతవాహన వంశం పరిపాలిస్తున్న కాలంలో పంజాబ్, సింధు తదితర వాయవ్య భారత సరిహద్దు రాజ్యాలపై విదేశీ అనాగరక సంచార జాతులవారు దండయాత్రలుచేసి ఆరాజ్యాలను జయించి స్వతంత్ర రాజ్యాలను స్థాపించారు. ఈ విధంగా దండెత్తి వచ్చిన వారిలో మొదటివారు ఇండో-బాక్ట్రియన్లు లేదా ఇండో గ్రీకులు, పురాణులు వీరినే యవనులని పేర్కొన్నాయి. బాక్ట్రియన్ గ్రీకుల తరువాత శకులు (సిధియనులు), పార్థియనులు (పహ్లవులు) దండెత్తి వచ్చారు. వీరి తరువాత చైనాప్రాంతంనుండి వచ్చిన వారు కుషాణులు. ఈ విదేశీ జాతులవారు దాదాపు నాలుగు శతాబ్దాల కాలం వాయవ్య భారతదేశంలో సాగించిన పాలన ఫలితంగా విదేశీ సంస్కృతీ సంప్రదాయాలు కొన్ని భారత సమాజంలో ప్రవేశించినందున భారతీయ సంస్కృతి సుసంపన్నమయింది. అంతేకాకుండా వీరి పాలనలో చైనా, మధ్య ఆసియాలోని రాజ్యలతో సన్నిహిత సంబంధాలు ఏర్పడడం వలన భారతదేశ చరిత్ర ఆసియా చరిత్రలో అంతర్భాగమయింది.

**8.4.1 ఇండో - గ్రీకులు**: ఉత్తర ఆఫ్ఘనిస్తాన్ లో హిందూకుష్ పర్వతాలకు ఆక్సస్ నదికి మధ్య ఉన్న ప్రాంతమే బాక్ట్రియా. ఈ ప్రాంతాన్ని పురాణాలు బాహ్లికదేశంగా వ్యవహరించాయి. అలెగ్జాండరు మరణం తరువాత సెల్యూకస్ నికెటార్ పశ్చిమాన మెడిటరేనియన్ సముద్రం నుండి తూర్పున బాక్ట్రియా, పార్థియాల వరకు తన సామ్రాజ్యాన్ని విస్తరింపజేశాడు. ఫలితంగా బాక్ట్రియా సెల్యూకిడ్ సామ్రాజ్యంలో ఒక రాష్ట్రమై అక్కడ గ్రీకు పాలన ప్రారంభమైనది. రెండవ ఆంటియోకస్ పాలనలో బాక్ట్రియాలోని గ్రీకులు డియోడోటస్ నాయకత్వంలో క్రీ. పూ. 250 లో తిరుగుబాటు చేసి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొన్నారు. తరువాత రెండవ సెల్యూకస్, తరువాత అతని వారసుడు మూడవ ఆంటియోకస్ లు బాక్ట్రియాను తిరిగి స్వాధీనం చేసుకొనుట చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. రోమన్ల దండయాత్రలో మూడవ

ఆంటియోకస్ ఘోరపరాజయం పొందటంతో బాక్ట్రియా స్వాతంత్ర్యానికి ఎటువంటి ఆటంకం లేకపోయింది.

**8.4.1.1 డియోడోటస్**: రెండవ ఆంటియోకస్ రాజ్యంలో బాక్ట్రియాకు గవర్నరుగా జీవితాన్ని ప్రారంభించిన డియోడోటస్ క్రీ.పూ.250లో తిరుగుబాటు చేసి స్వాతంత్ర్యం ప్రకటించుకొని బాక్ట్రియా పైనే కాక పరిసర ప్రాంతాల పై కూడా తన రాజ్యాధికారాన్ని స్థాపించాడు. ఇతని రాజ్యం దాదాపుగా తూర్పున సోగ్డియా (Sogdia) పడమర మార్జియానా (Margiana) వరకు విస్తరించింది. మొదటి డియోడోటస్ మరణించిన తరువాత బాలుడైన అతని కుమారుడు రెండవ డియోడోటస్ కొంతకాలం రాజ్యమేలినాడు. ఆ తరువాత సేనాని యూథిడెమస్ రెండవ డియోడోటస్ ను చంపి బాక్ట్రియా సింహాసనమాక్రమించాడు.

**8.4.1.2 యూథిడెమస్**: క్రీ.పూ.208 లో మూడవ ఆంటియోకస్ బాక్ట్రియాను జయించుటకు ఎన్నో ప్రయత్నాలు చేశాడు. దాదాపు రెండు సంవత్సరాలు యుద్ధంజరిగినా బాక్ట్రియా అతనికి స్వాధీనం కాలేదు. విసిగిపోయిన ఆంటియోకస్ యూథిడెమస్ తో సంధి చేసుకొని తన కుమార్తెను యూథిడెమస్ కుమారుడైన డెమిట్రియస్ కు ఇచ్చి వివాహం చేశాడు. ఈ సంధి జరిగిన తరువాత మూడవ ఆంటియోకస్ భారతదేశంపై దాడి చేశాడు. ఆ సమయంలో గాంధార ప్రాంతాన్ని మౌర్య వంశానికి చెందిన శుభగసేనుడు పరిపాలిస్తున్నాడు. ఆంటియోకస్ ను ఎదుర్కొనలేక శుభగసేనుడు అతనితో సంధిచేసుకొని ఏనుగులను కప్పంగా చెల్లించాడు. ఈ దండయాత్ర తరువాత బాక్ట్రియా పాలకుడైన యూథిడెమస్ కు వాయవ్య భారతరాజ్యాల బలహీనతలు తెలిసివచ్చింది. అందువలన తన దృష్టి వాయవ్య భారతదేశంవైపు మరల్చాడు. శుభగసేనుడ్ని ఓడించి కాబూల్, కాందహార్లను ఆక్రమించాడు.

**8.4.1.3 డెమిట్రియస్**: క్రీ.పూ.180 లో యూథిడెమస్ మరణించిన తరవాత అతని కుమారుడు డెమిట్రియస్ బాక్ట్రియా పాలకుడైనాడు. డెమిట్రియస్ బాక్ట్రియస్ గ్రీకులలో సుప్రసిద్ధుడు. క్రీ.పూ.185 - 184 ప్రాంతంలో భారతదేశంపై దండెత్తాడు. డెమిట్రియస్ దండయాత్రను పతంజలి 'మహభాష్యం', గార్గి 'సంహిత' పేర్కొంటున్నాయి. ఈ దండయాత్రలో డెమిట్రిమస్ అయోధ్య, పాంచాల, సింధు, పంజాబ్ ప్రాంతాలను జయించాడు. ఆ తరువాత పాటలీపుత్రంపై దండెత్తాడు. కాని పుష్యమిత్రశుంగుడు డెమిట్రియస్ ను ఓడించి తరిమివేశాడు. పుష్యమిత్రుని చేతిలో ఓడినప్పటికి డెమిట్రియస్ పంజాబ్, సింధు, సౌవీర ప్రాంతాలలో తన అధికారాన్ని స్థాపించాడు. భారతదేశంలో తాను జయించిన ప్రాంతానికి పంజాబ్ లోని శాకలాను రాజధానిగా చేసుకొని దానికి తన తండ్రి జ్ఞాపకార్ధం 'యూథిడెమియా' అని పేరు మార్చాడు. సౌవీరలోని ఒకనగరానికి 'దత్తమిత్ర' అని తన పేరును పెట్టాడు.

**8.4.1.4 యూక్రటైస్ తిరుగుబాటు**: డెమిట్రియస్ భారతదేశ దండయాత్రలలో ఉండగా బాక్ట్రియాలోని అతని సేనాని యూక్రటైడిస్ తిరుగుబాటు చేసి సింహాసనాన్ని ఆక్రమించారు. ఫలితంగా డెమిట్రియస్ బాక్ట్రియాను శాశ్వతంగా కోల్పోయి పంజాబ్ లోనే స్థిరపడవలసి వచ్చింది. యూక్రటైడిస్ బాక్ట్రియాతో తృప్తిపడక దండెత్తి వచ్చి గాంధారను జయించి తక్షశిలను రాజధానిగా చేసుకున్నాడు. యూక్రటైడిస్ నాణేలు బాక్ట్రియా, కాబూల్, కపిస, గాంధారలలో లభించాయి. అయితే యూక్రటైడిస్ జీలం నదిని దాటి రాలేదు. అందువలన జీలం నదికి పడమరన యూక్రటెడిస్ రాజ్యం తూర్పున డెమిట్రియస్ రాజ్యం సింధు, పంజాబ్ ప్రాంతాలలో రెండు ఇండో-గ్రీకుల రాజ్యాల ఏర్పడ్డాయి.

**8.4.1.5 మీనాండర్**: పార్థియనులు బాక్ట్రియారాజ్యాన్ని ఆక్రమించడంతో బాక్ట్రియన్ గ్రీకులు అధికారం ఆఫ్ఘనిస్తాన్, వాయువ్య భారతదేశానికి మాత్రమే పరిమితమయ్యింది. ఈ ప్రాంతాలలోని యూక్రటైడిస్ సంతతి డెమిట్రియస్ సంతతి నిరంతరం యుద్ధాలను

కొనసాగించారు. నాణేలవలన డెమిట్రియస్, యూక్రటైడిస్ వారసులు మప్ఫైమంది బాక్ట్రియన్ గ్రీకురాజులు రెండు వందల సంవత్సరాలు పరిపాలించినట్లు తెలుస్తున్నది. వీరందరిలో మీనాండర్ సుప్రసిద్ధుడు. గ్రీకు, బౌద్ధ వాఙ్మయాలనుండి ఇతడి వివరాలు తెలుస్తున్నాయి. మీనాండర్ కాబూల్ సమీపంలోని కలాసి గ్రామంలో జన్మించాడు. ఇతడు క్రీ.పూ.160 నుండి 140 వరకు పరిపాలించాడు. ఇతని రాజధాని పంజాబ్ లోని సాకలానగరం. స్ట్రాబోరచన ప్రకారం మీనాండర్ అలెగ్జాండర్ కంటే ఎక్కువ రాజ్యాలను జయించినట్లు తెలుస్తున్నది. కథియావార్, బ్రోచ్, గంగా యమున మధ్యనున్న ప్రాంతాలను మీనాండర్ జయించాడు. క్రీ.పూ.148 ప్రాంతంలో ఇతడు పాటలీపుత్రంపై దండెత్తాడు. కాని మగధను పరిపాలిస్తున్న పుష్యమిత్రుని మనుమడైన వసుమిత్రుని చేతిలో పరాజయం పాలైనాడు. కాబూల్, సింధు, పంజాబ్, వాయవ్య సరిహద్దులు ఉత్తరప్రదేశ్ లోని పశ్చిమ ప్రాంతాలు, కథియవార్ తో అతివిశాల సామ్రాజ్యాన్ని మీనాండర్ పరిపాలించారు.

మీనాండర్ నాణేలు కాబూల్ నుండి ఘాజీపూర్ వరకు మధుర, బుందేల్‌ఖండ్ మధ్య ప్రాంతాలలో లభించాయి. ఇతని నాణేలు లభించిన ప్రదేశాలు ఇతని సామ్రాజ్య విస్తృతిని సూచిస్తున్నాయి.

బౌద్ధ వాఙ్మయం మీనాండర్ ను 'మిళిందుడ'ని వ్యవహరిస్తున్నది. బౌద్ధ గ్రంథాలవలన మీనాండర్ బౌద్ధమతాభిమాని అని తెలుస్తున్నది. ఇతని ఆస్థానంలో ఎంతోమంది బౌద్ధ పండితులు ఆదరణ పొందారు. వారిలో ప్రముఖుడు నాగసేనుడు. మీనాండర్ కు ఆచార్య నాగసేనునికి మధ్య బౌద్ధమత సిద్ధాంతాలపై జరిగిన చర్చ 'మిళిందపన్హా' అనే గ్రంథంగా రూపొంది తరువాత కాలంలో బౌద్ధమత సిద్ధాంతానికి ప్రామాణిక గ్రంథంగా ఖ్యాతిని పొందింది.

**8.4.1.6 యూక్రటైడిస్ వారసులు**: మీనాండర్ అనంతరం పరిపాలించిన యూథిడెమస్ వంశస్తుల వివరాలు తెలియటం లేదు. అయితే ఆఫ్ఘనిస్తాన్ ప్రాంతంలోని యూక్రటైడిస్ వారసులలోని హెలియోక్లిస్, ఆంటియోల్కిడాన్ మొదలైనవారి వివరాలు తెలుస్తున్నాయి. హిలియోక్లిస్ పాలన చివరలో శకులు, పార్థియనులు బాక్ట్రియాను ఆక్రమించడంతో వారి అధికారం ఆఫ్ఘనిస్తాన్ లోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమయ్యింది. వీరిలో ఆంటియోల్కడాన్ ప్రసిద్ధుడు. ఇతుడు మగధను పరిపాలిస్తున్న శుంగవంశరాజైన భాగవతుని ఆస్థానానికి తన రాయబారిగ హెలియోడోరస్ ను పంపాడు. హెలియోడోరస్ వాసుదేవుని భక్తుడు ఇతడు బిల్సా సమీపంలోని బెస నగర్ లోని దేవాలయంలో వాసుదేవుని మీద భక్తితో రెండు గరుడ ధ్వజస్తంభాలను ప్రతిష్టించి వాటి పై శాసనాలను చెక్కించాడు. ఈ శాసనాల వలన వాయవ్య భారతదేశంలో స్థిరపడిన ఇండో-గ్రీకులు వాసుదేవ భక్తి మార్గానికి మూలమైన వైష్ణవాన్ని స్వీకరించి హిందూ సమాజంలో విలీనం అవుతున్నట్లు తెలుస్తున్నది.

**8.5 శకులు**

భారతదేశంలో శకుల అధికారాన్ని ప్రారంభించిన మొదటి శకరాజు మౌస్. ఇతడి నాణేలు స్వాట్ లోయలోను, గాంధార ప్రాంతంలోను ఎక్కువగా లభించాయి. ఈ నాణేలపై ఇతని పేరు ఖరోష్ఠి లిపిలో 'మోవ'గాను, గ్రీకులిపిలో 'మౌస్'గాను వ్రాయబడింది. ఇతుడు క్రీ.పూ.80 ప్రాంతాలలో పరిపాలించాడు. కొంతమంది చరిత్రకారులు ఇతని పాలనాకాలం క్రీ. పూ 20 నుండి క్రీ.శ.22 వరకు అని అభిప్రాయ పడుతున్నారు. సిథియో-పార్థియన్ శకం 78 సంవత్సరం నాటి తక్షశిల తామ్రశాసనం పేర్కొంటున్న 'మహారాజమోయ', మవుస్ ఒకరేనని చరిత్రకారుల అభిప్రాయం. ఇతడిదే మరొక ఖరోష్ఠి శాసనం సాల్ట్ పర్వత ప్రాంతాలలోగల మైరావద్ద లభించింది. మవుస్ ఎన్నో రాగి, వెండి నాణేలను జారీచేశాడు. ఇతని 'మహారాజ

మహాత్మ' అనే బిరుదు నాణేల పైన ఒకవైపున ఉన్నది. ఈ నాణేలపై ఒకవైపున రకరకాల గ్రీకుదేవతల ప్రతిమలు, కొన్నింటి పై శివుడు, మరికొన్నింటి పై బుద్ధుని ప్రతిమ ముద్రించబడ్డాయి. తక్షశిలలో లభించిన శాసనం ప్రకారం ఇతని పాలనా కాలంలో తక్షశిలలో బౌద్ధ స్తూపాన్ని నిర్మించినట్లు తెలుస్తున్నది.

మవుస్ తరువాత మొదటి అజస్ రాజైనాడు. ఇతడు తూర్పు పంజాబ్ లోని హిప్పొస్టాటస్ (Hippostratos) రాజ్యాన్ని ఆక్రమించడం ద్వారా ఆ ప్రాంతంలోని గ్రీకు పాలనను అంతం చేశాడు. మొదట అజస్, అజిలితో కలసి సంయుక్తంగా జారీచేసిన నాణేలు కొన్ని దొరికాయి. వీటిని బట్టి తరువాతి కాలంలో మొదట అజస్, అజిలిసితో కలిసి పాలన చేసినట్లు తెలుస్తున్నది. అజిలిసెస్ జారీచేసి ఒక నాణెం పై 'అభిషేక గజలక్ష్మి' ప్రతిమ కలదు. రెండవ అజస్ పాలనాకాలంలో భారతదేశ పశ్చిమ ప్రాంతంలోని శకుల ఆధీనంలోని ప్రాంతాలను పహ్లవులు ఆక్రమించారు.

మొదట పహ్లవుల దాడులవలన తరువాత కుషాణుల దండయాత్రవలన శకులు ఐదుశాఖలుగా విడిపోయి వారిలో ఒక శాఖ ఆఫ్ఘనిస్తాన్ లో మిగిలిన నాలుగుశాఖలు భారతదేశంలోను స్థిరపడ్డారు. ఈ ఐదు శాఖల పాలకులు క్షాత్రపులని, మహాక్షాత్రపులని పిలువబడినారు.

**8.5.1 గాంధార క్షాత్రపులు**: లైక కుసులుక అనుశక రాజు చుక్షను పాలిస్తున్న క్షాత్రవుడని తక్షశిల తామ్రశాసనం వలన తెలుస్తున్నది. ఇతడు మవుస్ రాజ ప్రతినిధిగ ఉన్నట్లు ఈ శాసనం పేర్కొంటున్నది. ఇతని కాలానికే చెందినవి 68వ సంవత్సరంనాటి మన్ షెహ్రా శాసనం, జెడాశాసనాలు. ఇతడు జారీచేసిన నాణేలు తక్షశిలలో లభించాయి. వీటి పై లైక కొజలో (Liaka Kozalao) అనే పేరు గ్రీకు భాషలోనున్నది. లైక కుసులుక తరువాత అతని కుమారుడు పటిక రాజైనాడు. కుజులువ పట్టికకు 'మహదానపతి', 'జీవ(యవుగ)' అనే బిరుదులున్నాయి. శాసనాల వలన నాణేలవలన గ్రనహవ్యక జ్ఞాతవుడు, తిరౌహరణక్షాత్రప, శివసేన జిహానిక, మొదలగు క్షాత్రపుల పేర్లు తెలుస్తున్నాయి.

**8.5.2 మధుర క్షాత్రపులు**: మధురలో బయల్పడిన సింహస్తంభకిరీట శాసనాలవలన మధురను పాలించిన శకక్షాత్రపుల వివరాలు తెలుస్తున్నాయి. వీటిలోని ప్రధానశాసనం మహాక్షాత్రప రాజువులకు చెందింది. ఇతడు మోర బ్రాహ్మీ శాసనాన్ని కూడ జారీచేశాడు. ఇతని నాణేలపై గ్రీకు భాషలో 'ఓబసి బొస్టోరస్ రాజూబసిలై' అనే అతని బిరుదున్నది. ఈ నాణేల పై మరొకవైపున ఖరోష్ఠి లిపిలో 'అప్రతిహత నక్రస క్షత్రపన రాజూవులస' అని ఉన్నది. ఇతనివే మరికొన్ని నాణేల పై 'మహాక్షాత్రపన రాజూవులస' అనే ఖరోష్ఠి శాసన మాత్రమే ఉన్నవి కూడా లభించాయి.

రాజూవుల తరువాత అతని కుమారుడు సుదాస మధుర పాలకుడైనాడు. మధుర సింహకిరీట శాసనంలోను, జలిలో దొరికిన రెండు బ్రాహ్మీ శాసనాలలో ఇతడు 'సామీ మహాక్షాత్రప సోమదాస' అని వర్ణించబడ్డాడు. మధురలోని కంకాళతిలలో లభించిన విక్రమశకం 72 సంవత్సరాలనాటి శాసనంలో ఇతడు 'మహాక్షాత్రపశోదాస'గా పేర్కొనబడినాడు. గొదాస నాణేల పై లక్ష్మీప్రతిమ ఒకవైపు మరొకవైపు బ్రాహ్మీలిపి మాత్రమే ఉన్నవి. ఇతని పాలన మధుర పరిసరప్రాంతాలకు మాత్రమే పరిమితమయ్యింది. ఇతని తరువాత తోరనదాస, ఖరోష్ట, ఘతాక, హగాన, హగామష, శివఘోష, శివదత్త అనువారు మధురను పాలించారు. వీరి పేర్లను పరిశీలించినట్లయితే క్రమముగా శకక్షాత్రపులు హిందూమత ప్రభావానికి లోనై హిందువుల పేర్లు ధరించి, హిందూ కుటుంబాలతో వైవాహిక సంబంధాలు చేసుకొని హిందూ సమాజంలో కలిసిపోయినట్లు తెలుస్తుంది.

**8.5.3 మహారాష్ట్ర క్షాత్రపులు**: మహారాష్ట్ర క్షాత్రప రాజ్యాన్ని స్థాపించినవారు క్షహరాట వంశస్తులు. భూమకుడు క్షహరాట వంశంలో మొదటివాడు. ఇతని నాణేలు గుజరాత్ తీర ప్రాంతంలోను, సౌరాష్ట్రలోను, మాళ్వ, అజ్మీర్‌లో లభ్యమయ్యాయి. ఇతని నాణేల పై ఖరోష్ఠి, బ్రాహ్మీలిపులున్నాయి. ఇతని తరువాత రాజైన నహపాణుడు క్షహరాట వంశస్థుల్లో అగ్రగణ్యుడు. ఇతని గురించిన వివరాలు అతనినాణేల వలన శాసనాల వలన తెలుస్తున్నాయి. ఇతని నాణేల పై 'రాజన్' అనే బిరుదున్నది. ఇతడు శాతవాహనులను ఓడించి మహారాష్ట్ర ప్రాంతమంతా ఆక్రమించాడు. ఇతని అల్లుడూ, సైన్యాధిపతి అయిన ఋషభదత్తుని శాసనాలవలన నహపాణుని రాజ్యంలో మహారాష్ట్రలో అధిక భాగము, ఉత్తరకొంకణం, కుకుర, తూర్పు మాళవ, పశ్చిమ మాళవ, అజ్మీర్ ప్రాంతాలుచేరి వున్నట్లు తెలుస్తున్నది. ఋషభదత్తుడు ప్రభాస, శూర్పారక, దశపురాది అనేక పుణ్య క్షేత్రాలను దర్శించి బ్రాహ్మణులకు, బౌద్ధులకు అనేక దానధర్మాలు చేశాడు. ఇతని భార్య దక్షమిత్ర. వీరి పేర్లనుబట్టి, వీరుచేసిన దానధర్మాల వలన క్రీస్తుశకం మొదటి శతాబ్దానికే శకులు హిందూమతం స్వీకరించి హిందూ సమాజంలో కలసిపోయారని స్పష్టమౌతున్నది. ఇతని తరువాత క్షహరాట వంశపాలకుల వివరాలు తెలియటం లేదు. గౌతమీపుత్ర శాతకర్ణి క్షహరాట వంశాన్ని నిరవశేషం గావించి వారి రాజ్యాన్ని ఆక్రమించినట్లు తెలుస్తున్నది.

**8.5.4 మాళవ క్షాత్రపులు**: గుజరాత్, సౌరాష్ట్ర ప్రాంతాలను శకులు ఆక్రమించిన తరువాత ఉజ్జయిని రాజధానిగా మాళవలో స్వతంత్ర క్షాత్రపరాజ్యం ఏర్పడింది. మాళవలో స్వతంత్ర క్షాత్రప రాజ్యాన్ని స్థాపించిన వారు కార్దమక వంశస్తులు. ఈ వంశంలో మొదటివాడు యశమతిక. ఇతని కుమారుడు ఛస్తనుడు. ఇతడు క్రీ.శ. 78 నుండి 100 వరకు పరిపాలించాడు. కొందరు చరిత్రకారులు ఛస్తనుడు కనిష్కుని సామంతుడని భావిస్తున్నారు. ఇతడు తన నాణేలపై గ్రీకు, ఖరోష్ఠి, బ్రాహ్మీలిపులను ఉపయోగించాడు. క్రీ.శ. 130 నాటి ఆంధౌ తామ్ర శాసనం వలన చస్తనుడు చివరిపాలనా కాలంలో తన మనుమడైన రుద్రదామునితో కలిసి రాజ్యపాలన చేసినట్లు తెలుస్తున్నది. ఛస్తనుడు శాతవాహనరాజు పులోమావిని ఓడించి శాతవాహన సామ్రాజ్యంలోని, వాయవ్య, ఉత్తర ప్రాంతాలను ఆక్రమించాడు.

ఛస్తనుని తరువాత రాజైన రుద్రదాముడు కార్దమక వంశస్తులలో అగ్రగణ్యుడు. గిరినార్ శాసనం ద్వారా ఇతని చరిత్ర తెలుస్తున్నది రుద్రదాముడు శాతవాహనరాజు శాతకర్ణిని రెండు సార్లు ఓడించాడు. ఆ తరువాత తన కుమార్తె రుద్రదమనికను ఆతనికి ఇచ్చి వివాహం చేసాడు. ఇతడు అనూప, అనర్త, సౌరాష్ట్ర, స్వభ, మరు, కచ్ఛ, సింధు, సౌవీర, కుకుర, అపరాంత, నిషాదరాజ్యాలను జయించారు. ఇతడు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పరిపాలించాడు. సౌరాష్ట్రంలో మౌర్యచంద్రగుప్తుడు నిర్మించిన సుదర్శన సరోవరాన్ని ప్రజల పై ఎటువంటి పన్నులు విధించక తన స్వంత ధనాన్ని ఖర్చుచేసి మరమత్తులు చేయించినట్లు గిరినార్ శాసనం పేర్కొంటున్నది.

రుద్రదాముని తరువాత దమక్షద, జీవదమన్, రుద్రసింహ I రుద్రసేన I, సంఘదమన్, దమసేన, యశోదమన్, విజయసేన, దమజదశ్రీ III రుద్రసేన II, విశ్వసింహ, భర్పదమన్, విశ్వసేవ మొదలగువారు క్రీ. శ 5వ శతాబ్దం వరకు ఉజ్జయినిని పాలించారు. కార్దమకులలో చివరి రాజైన రుద్రుసింహుడిని చంద్రగుప్త విక్రమాదిత్యుడు జయించడంతో కార్దమక వంశం అంతరించింది.

**8.6 ఇండో-పార్థియన్లు లేదా పహ్లవులు**:

సిరియా సామ్రాజ్యంలోని సామంత రాజ్యమైన పార్థియా క్రీ.పూ 248 నాటికి స్వాతంత్ర్య రాజ్యంగా ఏర్పడింది. అశోకుని తరువాత మౌర్య సామ్రాజ్య పతనాన్ని అవకాశంగా తీసుకొని

బ్యాక్ట్రియన్ గ్రీకులతోపాటు పార్థియన్లు కూడా వాయవ్య భారతదేశం పై దాడులు జరిపి క్రమేణ వాయవ్య భారతంలో రాజ్యాన్ని ఏర్పరచుకొన్నారు. పార్థియన్లనే పహ్లావులని కూడా వ్యవహరిస్తారు. ఇండో పార్థియన్ రాజులలో మొదటివాడు వోనోనీస్. ఇతడు ఎరియా, కాందహార్ (అరకోసియా), సియిస్తాన్ ప్రాంతాలను పరిపాలించాడు. ఇతని నాణేలు ఎక్కువగా కాందహార్, కాబూల్, ఘజనీలలో లభించాయి. ఇతని నాణేల పైనున్న గ్రీకు శాసనం 'బసిలియోస్ బసిలియన్ మోగ్లోవ్ వోనోనోయ్' అని ఖరోష్టిలిపిలో 'మహారాజా భ్రాత ధమికసపల హెూరస' లేదా 'శ్పలహారపుత్రస ద్రమియస్స స్పలగదమస' అని ఉన్నది. ఈ లఘుశాసనాలను బట్టి వోనోనీస్ కు పరిపాలనలో 1. రాజు సోదరుడైన శ్పలహెూర 2. శ్పలహెూర పుత్రుడైన శ్పలగదమ అనేవారు సహాయపడినట్లు తెలుస్తున్నది. వోనోనీస్ తరువాత అతని సోదరుడైన శృలిరిసిస్ రాజయినాడు.

**8.6.1 గండోఫర్నీస్**: పార్థియను రాజులలో అగ్రగణ్యుడు గండోఫర్నిస్. పెషావర్ జిల్లాలోని తఖ్తె - ఇ - బాహి వద్ద లభించిన విక్రమశకం 103 వ సంవత్సరము నాటి శాసనంలో గండోఫర్నీస్ రాజ్యపాలనాకాలం 26వ సంవత్సరం పేర్కొనబడినందున ఇతడి పాలన క్రీ.శ.19వ సంవత్సరంలో ప్రారంభమైట్లు తెలుస్తున్నది. గండోఫర్నిస్ శకులరాజధాని ''మిన్' నగరాన్ని, కాబూల్ ప్రాంతాన్ని జయించాడు. ఇతని పాలనాకాలంలోనే అపోస్టోలు సైయింట్ థామస్, గండోఫర్నీస్ ఆస్థానాన్ని దర్శించి రాజాదరణ పొందినట్లు, గండోఫర్నీస్ క్రైస్తవ మతాన్ని స్వీకరించినట్లు సిరియాదేశ క్రైస్తవ గ్రంథాలవలన తెలుసున్నది. ఇతని నాణేలు పంజాబ్, సింధు, కాందహార్, కాబూల్ ప్రాంతాలలో లభిస్తున్నాయి. ఇతడు కూడా తన పూర్వీకులవలే నాణేలపై గ్రీకు, ఖరోష్టిలిపులను ఉపయోగించాడు. గండోఫర్నీస్ తరువాత భారతదేశంలోని ఇండో-పార్థియన్ రాజ్యాన్ని కుషాణులు ఆక్రమించడంతో పార్థియన్ల పాలన అంతమైనది.

**8.7 మాదిరి ప్రశ్నలు**

1. శుంగవంశం గూర్చి వ్రాయుము. ?
2. విదేశీ రాజవంశాల గూర్చి వ్రాయుము. ?
3. శకుల గూర్చి వ్రాయుము. ?

**సంక్షిప్త ప్రశ్నలు**:

1. కాణ్వవంశం గూర్చి వ్రాయుము. ?
2. ఇండోపార్థియన్లు గూర్చి వ్రాయుము. ?

**డా॥ కొండా శ్రీనివాసులు**

# కుషాణులు

**1.0 లక్ష్యం**:

## విషయక్రమం:

1.1 ఉపోద్ఘాతం

**1.2 కుషాణులు**
**1.3 కనిష్కుడు (క్రీ.శ. 78-102)**
**1.**3.1 **పరిపాలన** :
**1.**3.2 **ఆర్థికపరిస్థితులు**
**1.3.3 సాంఘిక పరిస్థితులు**
1.3.4**మతం**
1.3.5 **వాస్తుశిల్పం**
**1.3.6 గాంధార శిల్పకళ**

**కుషాణులు**

మౌర్యులకు, గుప్తులకు మధ్యకాలంలో ఉత్తర భారతదేశంలో విశాల రాజ్యాన్ని స్థాపించిన పాలకులు కుషాణులు. వీరు ఏ జాతికి చెందినవారనే విషయంలో చరిత్రకారులలో భిన్నాభిప్రాయాలున్నాయి. కుషాణులు తురుష్క జాతికి చెందినవారని కొందరు భావించగా, మరికొందరు మంగోల్ జాతికి చెందినవారని తెలియచేశారు. అయితే ఇంకొందరు చరిత్రకారులు కుషాణులు శక జాతికి చెందినవారని అభిప్రాయపడ్డారు. వీరి అభిప్రాయం ప్రకారం బాక్ట్రియా కుషాణుల స్వస్థలం. కుషాణులనే తొఖారియన్లు లేదా తుఖారులని పిలిచేవారు. అయితే భారతీయులు మాత్రం వీరిని తుషారులని వ్యవహరించారు. తోషియా అనే ప్రాంతాన్ని ఆక్రమించిన తరవాత వీరు 'యూచి' తెగవారిగా, చరిత్రలో కుషాణులుగా ప్రసిద్ధికెక్కారు. వీరిని హూణులు తరుమగా పశ్చిమంగా వెళ్ళి, శకులను ఓడించి, స్థిరనివాసం ఏర్పరచుకొన్నారు. అక్కడి నుంచి ఐదు శాఖలుగా విడిపోయి, పరిపాలన ప్రారంభించారు. ఈ ఐదు శాఖలలోని ఒక శాఖకు చెందిన కుషాణులు భారతదేశ వాయవ్య ప్రాంతంపై దాడిచేసి సామ్రాజ్యాన్ని స్థాపించారు. ఈ ఘనకార్యాన్ని సాధించి, భారతదేశంలో కుషాణ్ సామ్రాజ్యాన్ని స్థాపించిన పాలకుడు కుజులకాడ్ ఫైసిస్. ఇతడు క్రీ.శ. 15 నుంచి క్రీ.శ. 65 వరకు పరిపాలించాడు. మిగిలిన నాలుగు తెగల పై ఆధిపత్యం పొందాడు. అంతేగాక కాబూల్, గాంధార ప్రాంతాలను జయించి, రాజ్యాన్ని తక్షశిల వరకు విస్తరింపచేశాడు. కుజులకాడ్ ఫైసిస్ బౌద్ధమతాన్ని స్వీకరించినట్లు కొందరు చరిత్రకారుల అభిప్రాయం. మహారాజు, రాజాధిరాజు, దేవపుత్ర బిరుదులు - ధరించాడు. రాగి నాణాలను ముద్రించాడు. ఇతడి నాణాల పై రోమన్ నాణాల ప్రభావం కనిపిస్తుంది.

కుజులకాడ్ ఫైసిస్ పాలనానంతరం అతడి కుమారుడు వీమాకాడ్ ఫైసిస్ కుషాణ్ రాజ్య పాలకుడయ్యాడు. ఇతడు క్రీ.శ. 65 నుంచి క్రీ.శ. 75 వరకు కుషాణ్ రాజ్యాన్ని పాలించినట్లు తెలుస్తుంది. వీమాకాడ్ ఫైసిస్ పాలనాకాలంలో కుషాణ్ రాజ్యం సింధూ పరీవాహక ప్రాంతం పంజాబు వరకు విస్తరించింది. ఇతడు చైనా సైన్యాధిపతి పాన్-చావో చేతిలో పరాజయం పొందినట్లు తెలుస్తుంది. కుజులకాడ్ ఫైసిస్ ముద్రించిన వెండి, బంగారు నాణాల పై శివుని ప్రతిమ, మహేశ్వర పదాల వల్ల, అతడు శైవుడని తెలుస్తుంది.

**కనిష్కుడు (క్రీ.శ. 78-102)**

కుషాణ్ రాజ్యపాలకులలో అగ్రగణ్యుడు కనిష్కుడు. కనిష్కుడు క్రీ.శ. 78 నుంచి క్రీ.శ. 102 వరకు కుషాణ్ సామ్రాజ్యాన్ని పాలించి, నూతన శకారంభం చేశాడని చరిత్రకారుల అభిప్రాయం. ఇతడు గొప్ప విజేత, పాలనాదక్షుడు, బౌద్ధమతాభిమాని. "అతడిలో చంద్రగుప్తుని పరాక్రమం, అశోకుని మతావేశం మిళితమై ఉన్నాయని, పుట్టుకచే విదేశీయుడైనా, ఆచార వ్యవహారాలలో భారతీయుడని, జన్మత. విదేశీయుడైనప్పటికీ, భారతదేశాన్ని పెంపుడుతల్లిగా అంగీకరించాడని" ఆచార్య ఘోష్ అభిప్రాయపడ్డాడు.

సింహాసనాన్ని అధిష్టించిన తరవాత కాశ్మీర్ పై దండెత్తి విజయం సాధించాడని, దానికి గుర్తుగా 'కనిష్క పురమనే' నగరాన్ని నిర్మించాడని, కల్హణుని రాజ తరంగిణి తెలుపుతుంది. అనంతరం మగధపై దండెత్తి, పాటలీపుత్రాన్ని ఆక్రమించి, అశ్వఘోషుడనే పండితుడ్ని తన ఆస్థానానికి తీసుకు వెళ్ళాడని బౌద్ధమత గ్రంథాల వల్ల తెలుస్తుంది. అంతేగాక కనిష్కుడు చైనా సేనాధిపతి పాన్ దావోను ఓడించి, వారి వద్ద నుంచి కాష్ గర్, యార్ఖండ్, ఖోటాన్ ప్రాంతాలను పొందినట్లు తెలుస్తుంది. చైనా వారికి అప్పటివరకు చెల్లించే కప్పం కూడా నిలిపివేయడం జరిగింది. అయితే తమకు జరిగిన అవమానానికి ప్రతీకారంగా పాన్ చావోన్ పామీర్ వద్ద కనిష్కుడిని ఓడించి, ప్రతీకారం తీర్చుకున్నాడు. కనిష్కుని చేతిలో ఓడిన చష్టనుడు, ఉజ్జయిని పాలకుడేనని టాలమీ పేర్కొన్నాడు. ఈ విజయాలవల్ల కనిష్కుడు దేవపుత్ర, సీజర్ బిరుదులు పొందాడు.

**పరిపాలన** :

కనిష్కుడు తన పరిపాలనా విధానంలో శకులు అనుసరించిన 'క్షాత్రపి' విధానాన్ని పాటించడం జరిగిందని సారనాథ్ శాసనం ద్వారా తెలుస్తుంది. కుషాణుల రాజధాని పురుషపురం. దీనికి పెషావర్ అనే పేరు కూడా ఉంది. పెషావర్తోపాటుగా తక్షశిల కూడా ఒక ప్రధాన పాలనా కేంద్రంగా గుర్తింపు పొందింది. కనిష్కుడు పరిపాలనలో దేశీయ, విదేశీయ పద్ధతులను ప్రవేశపెట్టడం జరిగింది. వాయవ్య ప్రాంతాల పాలకులుగా సాత్రపీలను, మధ్య ప్రాంతంలో అమాత్యులు, సేనాపతి వంటి అధికారులను నియమించినట్లు రాధాకుముద్ ముఖర్జీ తెలిపాడు. క్షాత్రపులు గవర్నర్లు కాగా, మహాక్షాత్రపులు స్వతంత్ర పాలకులుగా వ్యవహరించారు. వీరు నాణాలను ముద్రించే అధికారం కూడా కలిగి ఉండేవారు. కనిష్కుని నాణాలు కొన్ని గణతంత్ర రాజ్యాలున్నట్లు తెలిపినప్పటికీ, ప్రధానంగా రాచరికమే కొనసాగింది.

కుషాణులు, రాజు దైవాంశ సంభూతుడిగా భావించి దైవదత్తాధికార సిద్ధాంతాన్ని అనుసరించినప్పటికీ, ప్రజాశ్రేయస్సును కాంక్షించి పరిపాలించారు. లభించిన ఆధారాలు మంత్రిమండలి ఉనికిని తెలియచేయడంలేదు. సందర్భాన్ననుసరించి కుషాణులు ద్వంద్వ ప్రభుత్వాన్ని సాగించినట్లు నాణాలవల్ల తెలుస్తుంది.

రాజ్యాన్ని రాష్ట్రాలు, ఆహారాలు, జనపదాలు, విషయాలుగా విభజించారు. విషయాలకు మరో పేరు దేశం. సరిహద్దు ప్రాంతాలను సైనికాధికారులు పాలించగా, దండనాయకుడు పోలీస్ విధులను నిర్వహించాడు. కుషాణు రాజుకు పరిపాలనలో తులకలు అనే సభ్యులతో కూడిన సభ సాయపడినట్లు, రాజామాత్యుడనే ఉద్యోగి రాజుకు ప్రధాన సలహాదారుడైనట్లు, గ్రామ పాలన కోసం గ్రామిక, భద్రపాల అనే ఉద్యోగులున్నట్లు బౌద్ధ సాహిత్యం పేర్కొంది.

**ఆర్థిక పరిస్థితులు**

కుషాణుల పాలనాకాలంనాటి ప్రజల జీవన పరిస్థితులు మెరుగ్గా ఉన్నట్లు తెలుస్తుంది. వ్యవసాయం పైనే ఎక్కువమంది ప్రజలు ఆధారపడి జీవించేవారు. వ్యవసాయంతో పాటుగా వారు అనేక వృత్తులను అవలంభించారు. నాటి సమాజంలో కంసాలులు, సాలెలు, కుమ్మరులు, గానుగ

పనివారు, ధాన్య వర్తకులు వంటి పనులు నిర్వహించేవారున్నట్లు తెలుస్తుంది. వర్తక వాణిజ్యాలు దేశంలోను, విదేశాలతోను విరివిగా జరిగేవి. శ్రేణుల ద్వారా వర్తక వాణిజ్యాలు నిర్వహింపబడేవి. నాడు 18 రకాల శ్రేణులున్నట్లు తెలుస్తుంది. శ్రేణి పెద్దను శ్రేష్ఠి అని పిలిచేవారని బౌద్ధ వాఙ్మయం తెలుపుతుంది. శ్రేణులు వర్తకులకు అప్పులిచ్చేవి. శ్రావస్తి, సోపారాను; తక్షశిల, కాశీలను కలుపుతూ వేయించిన రాజమార్గాలు దేశంలోని వర్తక, వాణిజ్యాలకు బాగా ఉపకరించాయి. ఎన్నో మార్గాలున్నా, దారి దోపిడి దొంగల బారి నుంచి కాపాడేందుకు అనేక ముందు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. వణిక్కులనేవారు స్థానికంగా ఉండి వ్యాపారం చేయగా, సార్థవాహులనేవారు దేశమంతా తిరిగి ముడిసరుకుల వ్యాపారాన్ని నిర్వహించేవారు. కుషాణుల కాలంలో దీనారాలు, కార్షాపణలు అనే నాణాలు ముద్రించబడ్డాయి. బంగారు వర్తకులను హిరణ్యకులని పిలిచేవారు.

ఈ కాలంలో విదేశీ వాణిజ్యం బాగా జరిగినట్లు తెలుస్తుంది. కుషాణుల కాలంలో భారతదేశానికి రోమ్ తో వర్తక సంబంధాలున్నట్లు పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ ద్వారా తెలుస్తుంది. రోమ్ తో వాణిజ్యం వల్ల కుషాణులకు ఎంతో లాభం చేకూరింది. బరుకచ్చం లేదా బ్రోచ్ ప్రధాన రేవు పట్టణం. వజ్రాలు, రత్నాలు, శిల్కు, మజ్లిస్, నూలు వస్త్రాలు ఎగుమతులలో ప్రధానమైనవి. దిగుమతులలో వెండి, బంగారం, రాగి, మద్యం ముఖ్యమైనవి. భారతదేశంలో బంగారు నాణాలను ఎక్కువ జారీచేసిన పాలకులు కుషాణులనే చెప్పవచ్చు. మొత్తం మీద ప్రజలు భోగభాగ్యాలతో సుఖజీవనం గడిపారని సమకాలీన రచనలు పేర్కొంటున్నాయి.

## సాంఘిక పరిస్థితులు

కుషాణుల కాలంనాటి హిందూ సమాజంలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే చాతుర్వర్ణ విధానం కొనసాగిందని 'మిళిందపన్హా' తెలియచేస్తుంది. అయితే 'లలితవిస్తారం' అనే మరో గ్రంథం అన్ని వర్ణాలవారిని ఏకజాతిగానే వర్ణించడం జరిగింది. బౌద్ధ సాహిత్యం సమాజంలో బ్రహ్మణులకు ప్రత్యేక గౌరవం లభించిందని, వారు ధన ధాన్యాలతో తులతూగేవారని పేర్కొంది. నాడు పితృస్వామిక వ్యవస్థ కొనసాగింది. తండ్రే కుటుంబ యజమాని. కుటుంబ పెద్దను గహపతి అనేవారు. అతడే ఇంటి విషయాలలో నిర్ణయాలు తీసుకునేవాడు. తండ్రి తన ఆస్తిని కుమారుల మధ్య పంపకం చేస్తూ వీలునామా రాసే సంప్రదాయం ఉంది. ఈ కాలంలో స్త్రీలు చాలావరకు స్వేచ్ఛను అనుభవించారని చెప్పవచ్చు. నాటి శాసనాలు స్త్రీలు కూడా అనేక దానాలు చేసినట్లు తెలియచేస్తున్నాయి. సంపన్న గృహాలలో స్త్రీలకు ప్రత్యేక వసతి, అంతఃపురం ఉండేవి. పసిపిల్లలను పెంచేందుకై 'ధాత్రి' అనే సేవకురాండ్రు ఉండేవారు. సాధారణంగా వివాహాలు సవర్ణీకుల మధ్య జరుగుతూ ఉండేవి. బహుభార్యాత్వం అమల్లో ఉంది. పురుష సంతానం కోసం మరొక వివాహం చేసుకోవడం పరిపాటి అయింది. వీటితో పాటుగా కన్యాశుల్కం కూడా నాటి కాలంలో ఉన్నట్లు అశ్వఘోషుని 'బుద్ధచరిత్ర'వల్ల తెలుస్తుంది. ధనికులు విలాసవంతమైన జీవితాన్ని గడిపినట్లు సాహిత్యాధారాలు పేర్కొంటున్నాయి. వేశ్యావృత్తి ఉన్నట్లు కూడా అవి తెలియచేశాయి. వేశ్యలు నివసించే వీధిని 'గణికవీధి' అని పిలిచేవారు. స్త్రీ, పురుషులిరువురూ అలంకార ప్రియులు. వీరు రకరకాల ఆభరణాలను ధరించి, సౌందర్య పోషణకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. దుస్తులు ధరించడంలో విదేశీ పోకడలు బయలుదేరాయి. కనిష్కుడు పొడవాటి దుస్తులు ధరించి, కాళ్ళకు బరువైన మూసి ఉంచే పాదరక్షలను ధరించినట్లు మధురలో లభించిన శిల్పాలవల్ల తెలుస్తుంది. ప్రజల వినోదం, కాలక్షేపం కోసం అందమైన ఉద్యానవనాలు, క్రీడాస్థలాలు ఉండేవని 'దివ్యావదానం' పేర్కొంటుంది. సంగీతం, నృత్యం, నాటకం, చదరంగం, వేట నాటి ప్రజల ముఖ్య వినోదాలు.

## మతం

కనిష్కుడి ఘనతకు అతడి సైనిక విజయాలకంటే, అతడు అనుసరించిన మత విధానమే కారణమయింది. ఇతడు తన పూర్వీకుల మాదిరగానే మొదట్లో హిందూ మతాభిమాని. శివుడిని,

సూర్యుణ్ణి, అగ్నిని అతడు ఆరాధించేవాడు. కానీ, అశ్వఘోషుడనే బౌద్ధ పండితుడి వల్ల బౌద్ధమతాన్ని స్వీకరించాడు. అనంతరం బౌద్ధమతానికి ఎనలేని సేవచేసి, 'రెండో అశోకుడి' గా కీర్తి గడించాడు. కనిష్కుని ఆదరణతో బౌద్ధమతానికి నూతన జీవనం వచ్చినట్లయింది. బౌద్ధమతాన్ని స్వీకరించిన తరవాత కనిష్కుడు రాజ్యంలో అనేక స్థూపాలను, విహారాలను నిర్మించాడు. బౌద్ధమత వ్యాప్తి కోసం అశోకుడిలాగా మత ప్రచారకులైన కశ్యప, మాతంగులను టిబెట్, చైనా, జపాన్, మధ్య ఆసియా ప్రాంతాలకు పంపాడు.

అంతేకాక బౌద్ధమత ప్రాశస్త్యాన్ని తెలపడానికి, మత ప్రచార విధానాన్ని క్రమపరచేటందుకు బౌద్ధ సంగీతిని ఏర్పాటుచేశాడు. ఈ సంగీతి కాశ్మీర్‌లోని కుందలవనంలో జరిగిందని కొందరు చరిత్రకారులు అభిప్రాయపడగా, మరికొందరు పంజాబ్ లోని జలంధర్ లో ఏర్పాటయిందని భావించారు. ఈ సమావేశానికి బౌద్ధమతానికి చెందిన పద్ధెనిమిది శాఖల మతాచార్యులు హాజరయ్యారని టిబెటన్ చరిత్రకారుడు తారానాద్ రాశాడు. ఈ సంగీతిని పార్శ్వుడనే వృద్ధ బౌద్ధ ఆచార్యుని సలహా మేరకు నిర్వహించడం జరిగిందని తెలుస్తుంది. దీనికి వసుమిత్రుడు అధ్యక్షత వహించగా, అశ్వఘోషుడు ఉపాధ్యక్షుడిగా వ్యవహరించాడు. ఈ సంగీతికి దేశ విదేశాల నుంచి 500 మంది బిక్షువులు, సన్యాసులు హాజరై త్రిపిటకాలపై వ్యాఖ్యానాలను రాశారని హ్యూయాన్‌త్సాంగ్ తెలిపాడు. ఈ సంగీతిలో బౌద్ధమత సిద్ధాంతాలు సమన్వయపరచబడి, మహావిభాష్య శాస్త్రం అనే పేరుతో వాటిని క్రోడీకరించారు. వీటిని రాగి రేకుల పై చెక్కించి, కనిష్కుడు ఒక స్థూపంలో భద్రపరచినట్లు బౌద్ధ వాఙ్మయం ద్వారా తెలుస్తుంది. ఈ బౌద్ధ సంగీతిలోనే మహా సాంఘికులు ఒక బౌద్ధమత శాఖగా ఆవిర్భవించారు. ఇక్కడే ప్రాచీన స్థవిరవాదులు, సర్వాస్థి వాదులయ్యారు.

కనిష్కుని కాలంలోనే బౌద్ధమతం హీనయాన బౌద్ధమతం, మహాయాన బౌద్ధమతంగా చీలిపోయింది. మహాయాన బౌద్ధమతశాఖకు చెందినవారు బుద్ధుడిని భగవంతునిగా భావించి, హిందూదేవతల మాదిరిగా పూజించడం ప్రారంభించారు. మహాయానులు, సంసారులు, సన్యాసులు అందరూ బుద్ధుడిని పూజించి, బోధిసత్వం పొందగలరని నమ్మగా, హీనయానులు ఐహిక సుఖాలు, త్యజించి, సన్యాసం స్వీకరించినవారు మాత్రమే బోధిసత్వాన్ని పొందగలరని విశ్వసించారు. కాబట్టి మహాయాన బౌద్ధమతాన్ని విశాలమైన మార్గం ద్వారా పయనించే పెద్ద రవాణా సాధనంగా, హీనయాన బౌద్ధమతాన్ని ఇరుకైన మార్గం ద్వారా కొనిపోయే చిన్న రవాణా సాధనంగా అభివర్ణించడం జరిగింది. హీనయాన బౌద్ధమతస్తులు పాళీ భాషను అనుసరించగా, మహాయానులు సంస్కృత భాషను అనుసరించారు.

కనిష్కుడు బౌద్ధమతాన్ని స్వీకరించినప్పటికీ అన్ని మతాలను ఆదరించాడు. అతడి నాణాల పై ముద్రించిన గ్రీకు, సుమేరియన్, పారశీక, హైందవ దేవతల ప్రతిమలు కనిష్కుని పరమత సహనాన్ని సర్వమత ఆదరణను చాటి చెప్తున్నాయి.

సాహిత్య పోషణ లో కనిష్కుడు గొప్ప సాహిత్యాభిమాని. సాహిత్య పోషకుడు. అనేక భారతీయ, యవన విద్వాంసులు, పండితులు అతడి పోషణనందుకున్నారు. వారిలో అశ్వఘోషుడు బహుముఖ ప్రజ్ఞాశాలి. అతడు నాటకకర్త, విమర్శకుడు, తత్వవేత్త. బుద్ధచరిత్ర, సౌందరనందం అతడి కావ్యాలు. శౌరిపుత్ర ప్రకరణం అనే సంస్కృత నాటకాన్ని ఇతడే రచించాడు. మాధ్యమిక సిద్ధాంతాన్ని ప్రతిపాదించి, మహాయాన బౌద్ధమతాన్ని ప్రచారం చేసిన ఆచార్య నాగార్జునుడు కనిష్కుని కాలానికి చెందినవాడేనని భావిస్తారు. మహావిభాష్య శాస్త్రాన్ని సంతరింపచేసిన వసుమిత్రుడు కనిష్కుని ఆదరణ పొందినవాడే. మహావిభాష్యశాస్త్రాన్ని విజ్ఞాన సర్వస్వంగా భావిస్తారు. అంతేగాక ఆయుర్వేద శాస్త్రవేత్త, చరకసంహిత రచయిత చరకుడు, కనిష్కుని ఆస్థాన వైద్యుడు. వీరందరి కృషివల్ల

కనిష్కుడి కాలంలో అపారమైన సాహిత్య సృష్టి జరిగింది. ఇతడికాలంలో ప్రాకృత భాషకు బదులు సంస్కృత భాష అభివృద్ధిచెందింది.

**వాస్తుశిల్పం**

కనిష్కుడు గొప్ప భవన నిర్మాత. ఇతడు అనేక స్థూపాలను, విహారాలను నిర్మించాడు. పెషావర్ విహారాన్ని కనిష్కుడే నిర్మించినట్లు ఆ బెరూని రాశాడు. ఇక్కడే కనిక చైత్యం కట్టించాడని తెలుస్తుంది. ఈ కనిక చైత్యమే కనిష్క చైత్యంగా పిలువబడింది. కనిష్కుడు కాశ్మీర్ లో కనిష్కపురాన్ని నిర్మించాడని కఋని రాజతరంగిణి చెబుతుంది. రాజధాని పురుషపురంలో 13 అంతస్తులు, 400 అడుగుల ఎత్తుగల కొయ్య గోపురాన్ని నిర్మించి, అందులో నిలువెత్తు బుద్ధుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించాడు. పెషావర్, కంచు గోపురాన్ని నిర్మించి, అందులో బుద్ధుడి అవశేషాలను భద్రపరిచాడు.

**గాంధార శిల్పకళ**

కనిష్కుడి పాలనాకాలంలో గాంధార శిల్పకళ వికసించి, ఉత్తరాపథంలో అపార ప్రభావాన్ని చూపింది. ఈ శిల్పకళకు కేంద్రం మధుర. గాంధారం భారతదేశానికి వాయవ్యంగా సింధూ నదికి ఇరువైపుల ఉన్న ప్రాంతం. ఈ ప్రాంతాన్ని క్రీ.పూ. 5, 6 శతాబ్దాలలో ఇరానియన్లు, అనంతరం గ్రీకులు, మౌర్యులు, శకులు, పహ్లవులు, చివరగా కుషాణులు పరిపాలించారు. ఫలితంగా ఇక్కడ మిశ్రమ సంస్కృతి కనిపిస్తుంది. ఇక్కడ వస్తుశిల్పం ఎక్కువగా బౌద్ధపరంగా రూపుదాల్చింది. దీనిలో గ్రీకు, రోమన్ల ప్రభావం కనిపిస్తుంది. గ్రీకుల పల్చటి వస్త్రధారణ, రోమన్ల ఉంగరాల జుట్టు. బలిష్టమైన అంగసౌష్టవం, సీగముడి, బరువైన కనురెప్పలు, త్రిముఖ భంగిమలు, నైష్పత్తిక కొలతలు, దరహాస వదనం గాంధార శిల్పకళ ముఖ్య లక్షణాలు. గాంధారశిల్పికి శిల్పాలు చెక్కడంలో గ్రీకు హస్తం, భారతీయ హృదయం ఉండడం విశేషంగా చెప్తారు. ఇందులో భారతీయ, గ్రీకు శిల్పకళా సంప్రదాయాలు మేళవింపబడి ఉన్నందువల్ల, దీనిని ఇండో-గ్రీక్ కళగా పిలుస్తారు. గాంధార శిల్పంతో చెక్కిన ప్రతి శిల్పంలో సజీవకళ ఉట్టిపడుతుంది. గాంధార శిల్పంలోనే బుద్ధుడు మొదటిసారిగా విగ్రహరూపం దాల్చడం జరిగింది. గాంధార శిల్పకళ మధుర, సారనాథ్, అమరావతిలలో అభివృద్ధిచెందింది. అయితే హూణుల దండయాత్రల కారణంగా ఈ శిల్పకళా ప్రాభవం పూర్తిగా ధ్వంసమయింది.

Questions

1. Explain brief history of Kanishka
2. Explain Gandhara Silpa Kala

**డా.డి.వెంకటేశ్వరరెడ్డి**

# యూనిట్-2

## పాఠం-3

## శాతవాహనులు

విషయ క్రమం

లక్ష్యం

ఉపోద్ఘాతము

ఆధారాలు

వంశం

ఆంధ్రేతరులు

ఆంధ్రులు

కులం

కాలం

రాజకీయ చరిత్ర:

శాతవాహనుడు

శ్రీముఖుడు

కృష్ణుడు

మొదటి శాతకర్ణి

రెండోశాతకర్ణి

కుంతల శాతకర్ణి

**హాలుడు**

**గౌతమీపుత్ర శాతకర్ణి**

**యజ్ఞశ్రీ శాతకర్ణి**

**సామ్రాజ పతనం**

**సారాంశం**

**ప్రశ్నలు**

**ఉపయుక్తగ్రంథాలు**

**లక్ష్యం:** దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి సామ్రాజ్యం స్థాపించిన వారు శాతవాహనులు. మౌర్య సామ్రాజ్య పతనం తర్వాత శాతవాహనులు రాజ్యాన్ని స్థాపించి షుమారు మూడు శతాబ్దాలకు పైగా పరిపాలించారు. ఎంతోఉత్సాహంగా సాగిన శాతవాహన రాజ్య రాజకీయ చరిత్రను వివరించడమే ఈ పాఠం లక్ష్యం.

**ఉపోద్ఘాతము:** దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి సామ్రాజ్యాన్ని స్థాపించిన పాలకులు శాతవాహనులు. నిజానికి దక్కన్ లో రాజకీయ, సాంఘిక సాంస్కృతిక జీవనం శాతవాహనులతోనే ప్రారంభమైందని చెప్పవచ్చు. మౌర్య సామ్రాజ్య పతనానంతరం ఆరాజ్య శిధాలాలపై నిర్మించబడి రమారమి మూడు శతాబ్దాల పాటు కొనసాగి పరిపాలన సంస్కృతి, కళా రంగాలలో విశేషమైన కృషి జరిపి ఉజ్వలంగా సాగిన సామ్రాజ్యం శాతవాహన రాజ్యం.

దక్షిణ భారతదేశ చరిత్ర శాతవాహనులతోనే ప్రారంభ అయిందని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఉత్తరాపధం శక, యవన, పహ్లావుల వంటి విదేశీ దాడులతో సంక్షోభిత మవుతున్న తరుణంలో, దక్షిణపధాన్ని సమైక్యం చేసి శాంతిభద్రతలను నెలకొల్పిన ఘనులు శాతవాహనులు. ఆర్యావర్తం నుంచి దక్షిణ భారతదేశంలోకి విస్తరించి ఉభయ ప్రాంతాల మధ్య వారధిమైన సువిశాల సామ్రాజ్యాన్ని స్థాపించి తద్వారా భారతదేశంలో సాంస్కృతికంగా ఏకత్వాన్ని సాధించటంలో చారిత్రకమైన పాత్రను నిర్వహించినవారు శాతవాహనులని అభిప్రాయపడ్డ ఫణిక్కర్ వాదనలో ఎంతో సత్యం కనిపిస్తుంది.

**ఆధారాలు:** శాతవాహనుల చరిత్రను అధ్యయనం చేసేందుకు అనేక ఆధారాలు లభిస్తున్నాయి. ఆకాలంలో వేయించబడ్డ నానేఘాట్, కన్హేరీ, నాసిక్, కార్లే, భాజాలలో లభించిన శాసనాలు, కళింగ ఖారవేలుని హతిగుంఫా శాసనం, రుద్రదాముని జునాఘడ్ శాసనం నాటి పరిస్థితులను గురించి తెలుసుకోవడానికి ఉపకరిస్తున్నాయి. అలాగే వాఙ్మయాధారాలైన మత్స్య, వాయు, విష్ణు, బ్రహ్మాండ పురాణాలు గుణాఢ్యుని బృహత్కథ, హాలుని

గాధాసప్తశతి, వాత్స్యాయనుని, కామసూత్రాలు, మెగస్తనీస్, ఇండికా పెరిప్లస్ ఆఫ్ దిఎరిత్రియన్ సిప్లీనీ టాలమీ రచనలు, శాతవాహనుల ముద్రించిన నాణాలు వారి చరిత్ర అధ్యయనానికి ఉపయోగపడుతున్నాయి. శాతవాహన చరిత్రకు అనేక ఆధారాలు లభ్యం అయినప్పటికీ అవి అసమగ్రంగాను, సందిగ్ధంగాను ఉన్నందువల్ల వారికి సంబంధించిన అనేక విషయాలలో చరిత్రకారులలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

**వంశం:** భారతదేశ ప్రజలలో అతి ప్రాచీనులలో ఆంధ్రులొకరు. వీరిని గురించి మొదటిగా ఋగ్వేదానికి చెందిన ఐతరేయ బ్రాహ్మణంలో ప్రస్తావించడం జరిగింది. పురాణాలు వీరిని ఆంధ్రులని వర్ణించగా శాసనాలలో శాతవాహనులని పేర్కొనడం జరిగింది. పురాణాలలో ఆంధ్ర అనే శబ్దం ఉండటంతో వారు శాతవాహనులేనా అనే అనుమానం కలుగుతుంది. కానీ పురాణాలు, శాసనాలలో ప్రస్తావించబడ్డ పేర్లు ఒక్కటే కావడంతో వారిని శాతవాహనులు గా భావిస్తున్నారు.

ఆంధ్ర అనేది దేశనామమై ఉండవచ్చు. జాతినిబట్టి దేశానికి, దేశాన్నిబట్టి జాతికి పేర్లు రావటం చరిత్రలో సాధారణమైన విషయం. ఆంధ్ర అనే శబ్దాన్ని అయితే ఐతరేయ బ్రాహ్మణంలో జాతి పరంగానే వాడటం జరిగింది. అందువల్ల ఆంధ్రజాతి నుంచే ఆంధ్రదేశానికి ఆపేరు వచ్చి ఉండవచ్చు.

శాతవాహన అనేది వంశనామం, ఈ పదాన్ని సప్తవాహన అంటే సూర్యునకు పర్యాయపదంగా కొందరు భావించారు. అందుచే ఈ వంశపు రాజులు సూర్యో పాసకులుగా పరిగణించబడ్డారు శాతవాహన అంటే 100 వాహనాలు పొందినవాడని మరికొందరు అభిప్రాయ పడ్డారు సాత అనే యక్షుని వాహనంగా గలవాడగుటచే

**ఆంధ్రేతరులు:** ఆంధ్ర ప్రాంతం దక్కనులో తూర్పు వైపున ఉన్నది. శాతవాహనుల రాజ్యం పశ్చిమ దక్కన్ లో ఉన్నది. శాతవాహనుల తొలి రాజధాని మహారాష్ట్రంలోని పైఠాన్. వారి తొలి శాసనాలు అయిన నానాఘాట్, నాసిక్, కన్హేరి శాసనాలు మహా రాష్ట్రంలో ఉన్నాయి. పులోమావి తర్వాతనే వారికి చెందిన ఆధారాలు ఆంధ్రదేశంలో లభిస్తున్నాయి. ఏ శాసనంలోనూ వారు ఆంధ్రులమని చెప్పుకోలేదు. ఆంధ్రుల భాష తెలుగు, శాతవాహనుల భాష ప్రాకృతం, పురాణాలు వారిని ఆంధ్ర భృత్యులు అని పేర్కొన్నాయి. కనుక శాతవాహనులు ఆంధ్రులకు భృత్యులే గాని ఆంధ్రులు కారని సుక్తాంకర్, శ్రీనివాస అయ్యంగార్, రాయ చౌదరి, డాక్టర్ మిరాషి మొదలైన వారు తీర్మానించారు.

**శాతవాహనులు ఆంధ్రులే:** స్మిత్, బార్నెట్, గొర్తి వెంకట్రావు పై సిద్ధాంతాన్ని ఖండించి వారు ఆంధ్రలే అని చెప్పారు. శాతవాహన రాజ్యం లో పశ్చిమదక్కనేగాక తూర్పు దక్కనూ కూడా చేరి ఉంది. మౌర్య సామ్రాజ్య పతనానంతరం ఉత్తరదేశంపై జరిగిన విదేశీ దండయాత్రలను అరికట్టి దేశాన్ని కాపాడటానికి వారు మహారాష్ట్రలోని పైఠానుకు రాజధానిని మార్చారని, విదేశీ దాడుల ప్రభావం తగ్గగానే వారు మరల ధరణికోటకు తమ రాజధానిని మార్చారని వీరు వాదించారు. ఇటీవల ఉత్తర తెలంగాణలోని కొండాపూర్, దూళికట్ట,

కోటిలింగాలలో తొలి శాతవాహనుల నాణేలు దొరికాయి. శాతవాహనుల మూలపురుషుడైన శాతవాహనుని నాణెం కొండాపురంలో లభించింది. ఇది వారి స్వస్థానం ఉత్తర తెలంగాణ అని స్పష్టంగా నిరూపించింది. శాతవాహనులు తమ శాసనాలను తెలుగులో రాయించలేదు. ప్రాకృతంలో వ్రాయించారు, అనే వాదనకు కూడా విలువ లేదు. సామ్రాజ్య భాషగా వారు ప్రాకృతాన్నే కొనసాగించారు. అయినా హాలుని గాధాసప్తశతిలో అనేక తెలుగు పదాలున్నాయి. వారి నాణాల మీద ప్రాకృతంతో బాటు దేశిభాషలో కూడా రాజుల పేర్లు రాయించారు. దేశి భాష వారి మాతృభాష. ఆంధ్రభృత్య పరిపాలనలో మాతృభాష వాడలనే నియమం ఏమిలేదని శర్మ అన్నారు. ఆంధ్ర భృత్యులు అనే పదాన్ని శాతవాహనులు ఆంధ్రులకు భృత్యులు అనే అర్థంతో తీసుకోరాదు. ఆంధ్రులే భృత్యులు అనే అర్థం తీసుకోవాలి. అంతకుముందు వారు మౌర్యులకు సామంతులు కనుక వారిని పురాణాల ఆంధ్ర భృత్యులు అంటే సేవకులు అనే అర్థంతో ఆ పదాన్ని ఉపయోగించి ఉంటారు. పురాణాలలో పేర్కొన్న పేర్లు శాసనాలలో పేర్కొన్న పేర్లు, సరిపోయాయి. వారు వేరు వేరు వంశాలని భావిస్తే రెండు వంశాలలో అందరూ వరుసక్రమంలో ఒకే పేరు కలిగిన వారు ఒకే కాలంలో ఒకే ప్రాంతాన్ని పాలించడం అనేది అసంభవం. కనుక శాతవాహనులు ఆంధ్రులే అని తీర్మానించారు.

శాతవాహనుడయ్యేనని కధాపరిత్సాగరం కథనం అయితే నాణాల వల్ల శాతవాహనుడనే రాజొకడున్నాడని తెలుస్తుంది. ఈ ప్రాచీన ప్రభువు పేరు వల్ల ఈ వంశానికి శాతవాహన వంశమనే పేరు సంక్రమించి ఉండవచ్చు.

శాతవాహనుల జన్మస్థలం గురించి కూడా అనేక వాదనలున్నాయి. వారి జన్మస్థలం బళ్లారి ప్రాంతమని కొందరు, విదర్భ దేశమని మరికొందరు, ఆంధ్రదేశమని ఇంకొందరు చరిత్రకారులు అభిప్రాయపడ్డారు. అయితే పైమూడింటిలో చివరి అభిప్రాయాన్నే ఎక్కువ మంది చరిత్రకారులు ఆమోదించడం జరిగింది.

**రాజధాని:** శాతవాహనుల రాజధాని ప్రతిష్టానపురం, దీనినే పైఠాన్ అని కూడా పిలుస్తారు. గౌతమీపుత్ర శాతకర్ణి, వాసిష్ఠీ, ప్రతి, ధరణికోట ను రాజధానిగా చేసుకోవడం జరిగింది. అయితే స్మత్ కృష్ణా జిల్లాలోని శ్రీకాకుళం కాకతీయులు రాజధానిగా అభిప్రాయపడ్డారు

**కులం:** శాతవాహనులు బ్రాహ్మణ నాగజాతికి చెందినవారని దత్తాంశ పుత్తాలికలో చెప్పడం అయింది. కానీ నాసిక్ శాసనం లో గౌతమీపుత్ర శాతకర్ణి ఏక బ్రాహ్మణుడని వర్ణించడం జరిగింది. అందువల్ల శాతవాహనులు బ్రాహ్మణులు అని భావిస్తారు.

**కాలం:** శాతవాహనులు పాలనా కాలాన్ని గురించి కూడా అనేక సిద్ధాంతాలు ఉన్నాయి. ఎక్కువమంది ఆమోదించిన సిద్ధాంతం ప్రకారం వారు క్రీ.పూ 3 వ శతాబ్దం నుంచి క్రీశ 3 వ శతాబ్దం వరకు పాలించారు.

**రాజకీయ చరిత్ర:** పురాణాలు 30 మంది శాతవాహన రాజులు 450 సంవత్సరాలు పరిపాలించినట్లు తెలియజేస్తున్నాయి. వారిలో శ్రీముఖుడి నుంచి గౌతమిపుత్ర శాతకర్ణి వరకు తొలి శాతవాహనులని, తర్వాత పరిపాలించిన పాలకులను మలి శాతవాహనులని విభజించవచ్చు.

**శాతవాహనుడు:** పురాణాలు శాతవాహనుల మూల పురుషుడు, రాజ్య స్థాపకుడు శ్రీముఖుడు అని వివరిస్తున్నాయి. కానీ జైన గ్రంధాలు, కథాసరిత్సాగరం శాతవాహన వంశ మూలపురుషుడు శాతవాహనుడని పేర్కొంటున్నాయి. ఇటీవల కొండాపూర్ లో శాతవాహన పేరుతో నాణెం లభ్యం కావడంతో ఆ విషయం నిజమని భావిస్తున్నారు

**శ్రీముఖుడు (క్రిపూ 235-213):** ఆంధ్ర శాతవాహన సామ్రాజ్యానికి పునాది వేసినవాడు శ్రీముఖుడు మౌర్య చక్రవర్తి అశోకుని మరణానంతరం అతడు స్వాతంత్ర్యం ప్రకటించుకున్నాడు. సిముఖుడువే అనే రాజు కాణ్వాయన సుశర్మను వధించి మగధ నా క్రమించాడని వాయు పురాణం పేర్కొంది. శ్రీముఖుడు పరిసర రాజ్యములను జయించి ప్రతిష్టానపురాన్ని రాజధానిగా చేసుకున్నాడు. రధికుల రాకుమారి నాగనిక ను తన కుమారుడు మొదటి శాతకర్ణి తో వివాహం జరిపించి, రధికుల సహకారాన్ని పొంది భోజక, పితినిక, పుళిందులను ఓడించాడు.

**కృష్ణుడు:** అనంతరం అతడి సోదరుడు కృష్ణుడు (కన్హ) రాజై (క్రీపూ 212-195) నాసిక్ వరకు జయించి తన సామ్రాజ్యాన్ని విస్తరింపజేశాడు.

**మొదటి శాతకర్ణి(క్రిపూ 194-184):**

కృష్ణుడి అనంతరం మొదటి శాతకర్ణి రాజ్యానికి వచ్చి శాతవాహన రాజ్యాన్ని పది సంవత్సరాలు పరిపాలించాడు. శాతకర్ణి తొలి శాతవాహనులలో గొప్ప పాలకుడు. ఇతడిని ప్రతీహత వీరుడిని, దక్షిణాదిపతి అని నానాఘాట్ శాసనం వర్ణిస్తూంది. శాతకర్ణి పుష్యమిత్ర శుంగుడు కళింగ ఖారవేలుడికి సమకాలికుడు. ఖారవేలుడు తన హతిగుంఫా శాసనంలో శాతకర్ణిని లెక్కచేయక అతని రాజ్యంగుండా సైన్యాన్ని నడిపి మూషిక నగరాన్ని, పిధుండ నగరాన్ని ధ్వంసం చేసినట్లు చెప్పుకున్నాడు. శాతకర్ణి వైదిక మతాభిమాని, రెండు అశ్వమేధ యాగాలను ఒక రాజసూయ యాగాన్ని నిర్వహించి దక్షిణాపథపతిగా కీర్తి పొందాడు. మొదటి శాతకర్ణి మరణానంతరం అతడి కుమారుడు బాలుడైనందువల్ల భార్య నాగనిక రాజ్యపాలనా భారాన్ని వహించింది. ఈ సమయంలోనే శాతవాహన రాజ్యం శకుల దండయాత్రలకు గురయింది.

**రెండో శాతకర్ణి :** అనంతరం రెండో శాతకర్ణి రాజై 56 సంవత్సరాలు రాజ్యం చేశాడు. ఇతడు శకులనోడించి కళింగ మగధలను జయించినట్లు తెలుస్తుంది. రెండో శాతకర్ణి తొలి శాతవాహనులలో గొప్పవాడు.

**కుంతల శాతకర్ణి:** కుంతల శాతకర్ణి మాళ్వ మహారాష్ట్ర ప్రాంతాలను స్వాధీనం చేసుకొన్నాడు. అతడే సుశర్మను వధించి మగధనాక్రమించాడని కొందరు చరిత్రకారులు అభిప్రాయపడగా, మరి కొందరు పులోమావి ఆ ఘనకార్యాన్ని సాధించాడని భావించారు.

**హాలుడు:** శాతవాహన రాజులలో 17వ చక్రవర్తి అయిన హాలుడి కాలంలో సారస్వత వికాసం జరిగింది. హాలుడి పాలనానంతరం శకుల దండయాత్రల కారణంగా శాతవాహన సామ్రాజ్యం క్షీణించసాగింది. హాలుడు గాధాసప్తశతి అనే గ్రంథాన్ని ప్రాకృత భాషలో రచించాడు. ఇతని కాలం నుండే సంస్కృతభాష ప్రాచుర్యంలోనికి వచ్చింది.

**గౌతమీపుత్ర శాతకర్ణి (క్రీ.పూ. 78-102) :** శాతవాహన పాలకులలోనే గాక దక్షిణ భారతదేశ చక్రవర్తులలో కూడా అగ్రగణ్యుడు గౌతమీపుత్ర శాతకర్ణి. ఇతడు శాతవాహన పాలకులలో 23వ రాజు, 24 సంవత్సరాలు రాజ్యం చేశాడు. గౌతమీపుత్ర శాతకర్ణి తల్లి గౌతమీ బాలశ్రీ వేయించిన నాసిక్ శాసనం అతడి విజయాలను వివరిస్తుంది. శాతకర్ణి సింహాసనాన్ని అధిష్టించేనాటికి శాతవాహన రాజ్యం ప్రతిష్టాన పురానికి తూర్పున ఆంధ్ర ప్రాంతాలకు మాత్రమే పరిమితమై ఉండేది. అనేక దిగ్విజయ యాత్రలను నిర్వహించి ఆ రాజ్యాన్ని సువిశాల సామ్రాజ్యంగా రూపొందించాడు. శక, యవన, పహ్లావ, క్షవరాట వంశాన్ని నిరవశేషం చేశాడు. తన 18వ సంవత్సరంలో క్షాత్రపుల పై దండెత్తి నహపాణుని వధించి అతడి నాణాలను తన పేరు పునర్ముద్రించినట్లు జోగెల్ తంబి నాణాల ద్వారా తెలుస్తుంది. పర్యవసానంగా ములక, అశ్మక, అసిక, విధర్భ, అనూప, అపరాంత, కుకుర, అవంతి ఉజ్జయిని ప్రాంతాలు శాతకర్ణి ఆధీనంలోకి వచ్చాయి. దాంతో గౌతమిపుత్ర శాతకర్ణి రాజ్యం ఉత్తరాన రాజస్థానం నుంచి దక్షిణాన కర్ణాటక లోని వైజయంతి, తమిళనాడులోని కడలూరు వరకు విస్తరించింది. అతడికి త్రిసముద్రతోయాపీత వాహన, క్షత్రియ, దర్పమాణ మర్దన, ఆగమనిలయ, ఏక బ్రాహ్మణ అనే బిరుదులు ఉన్నట్లు నాసిక్ ప్రశస్తి పేర్కొంటుంది.

**యజ్ఞశ్రీ శాతకర్ణి (క్రీ.పూ. 174-203) :** కడపటి శాతవాహన చక్రవర్తులలో గొప్ప పాలకుడు యజ్ఞశ్రీ శాతకర్ణి. ఇతడు క్షీణిస్తున్న శాతవాహన రాజ్యాన్ని పునరుద్ధరించాడు. మహారాష్ట్ర, మధ్య భారత్ నుంచి శకులను పారదోలాడు. ఇతడి నాణాలపై ఓడ ముద్రింపడి ఉండడంతో సముద్రాంతర దేశాలతో వర్తక వాణిజ్యాలు బాగా అభివృద్ధి చెందాయని భావించవచ్చు. పటిష్టమైన నౌక దళాన్ని నిర్మించి సముద్రాధిపతి అనే బిరుదు పొందాడు. ఆచార్య నాగార్జునుడు ఇతడి సమకాలికుడు.

**సామ్రాజ్య పతనం:** యజ్ఞశ్రీ తర్వాత బలహీనులైన రాజుల పాలనలో ఆంధ్ర శాతవాహన సామ్రాజ్యం క్షీణించింది.కడపటి పాలకుడైన మూడవ పులోమావి ని పారద్రోలి ఇక్ష్వాకు శాంతమూలుడు ధరణికోటను ఆక్రమించడం జరిగింది. దీంతో శాతవాహన సామ్రాజ్యం విచ్ఛిన్నమై తూర్పు ప్రాంతం ఇక్ష్వాకులు, ఆగ్నేయ ప్రాంతం పల్లవులు, నైరుతి ప్రాంతం చుట్టు వంశీయులు, పశ్చిమ ఉత్తర ప్రాంతం అభీరుల పరమయింది.

**సారాంశము:** మౌర్య సామ్రాజ్య పతనానంతరం దక్షిణ భారత దేశంలో సామ్రాజ్యం స్థాపించిన వారు శాతవాహనులు. వీరి వంశం, కులం, జన్మస్థానం, పాలనా కాలం పై చరిత్రకారులలో భిన్నాభిప్రాయాలున్నాయి. అయితే ఎక్కువ మంది పండితులు శాతవాహనులు ఆంధ్రులని, వీరు క్రీస్తు పూర్వం మూడవ శతాబ్దం నుండి క్రీస్తు శకం మూడో శతాబ్దం వరకు దక్షిణ భారతదేశాన్ని పాలించారని అభిప్రాయపడుతున్నారు. శ్రీముఖుడు అంధ్ర శాతవాహన సామ్రాజ్యానికి పునాది వేయగా గౌతమీపుత్ర శాతకర్ణి గొప్పవాడుగా పేరు సంపాదించాడు

**ప్రశ్నలు:**

1. శాతవాహనులు రాజకీయ చరిత్రను పేర్కొనండి?
2. శాతవాహనులు ఆంధ్రులా లేక ఆంధ్రేతరులా వివరించండి.?
3. గౌతమీపుత్ర శాతకర్ణి గొప్పతనాన్ని అంచనా వేయండి?

**ఉపయుక్త గ్రంథాలు**

1- Bhandarkar R.G. - Early History of the Deccan

2. Nilakanta Sastry K.N - A History of South India

3.Murthy M.L.K - Pre- and proto- Historic Andhra Pradesh upto 500 BC

4.Romila Thaper - Ashoka and the Decline of Mouryas

5.Satyanarayana.K - A Study of the History and culture of Andhras

డా.డి.వెంకటేశ్వరరెడ్డి

# యూనిట్-2

## పాఠం-2

## శాతవాహన యుగ ప్రశస్తి

### విషయక్రమం

1. లక్ష్యం

2. ఉపోద్ఘాతం

3. పరిపాలనః

రాజు

మంత్రి మండలి

పాలనావికేంద్రీకరణ

గ్రామం

నిగమ సభలు

భూమిశిస్తు

సైనిక బలం

4. సామాజిక వ్యవస్థః

కుటుంబాలు-ప్రస్థానం

ఆభరణాలు- అలంకరణ

5. ఆర్థిక పరిస్థితులు:

వ్యవసాయం

వృత్తులు

శ్రేణులు

వాణిజ్యం

6. మతం:

వైదికమతం

బౌద్ధమతం

జైన మతం

7. భాషా సారస్వతం:

ప్రాకృత భాష

సంస్కృత భాష

దేశీ భాష

8. వాస్తుశిల్పం:

స్తూపం

చైత్యం

విహారం

అమరావతి రీతి

9. చిత్రలేఖనం

10. సారాంశం

11. ప్రశ్నలు

12. ఉపయుక్త గ్రంథాలు

1. **లక్ష్యం:** శాతవాహనుల పరిపాలన, ఆకాలం నాటి సాంఘిక, ఆర్థిక, మత, సాంస్కృతిక పరిస్థితులను అధ్యయనం చేయడమే ఈ పాఠం ముఖ్య లక్ష్యం.

**ఉపోద్ఘాతము:**

సుస్పష్టమైన దక్షిణ భారతదేశ చరిత్ర ఆంధ్ర శాతవాహనుల తోనే ప్రారంభం అయిందని చెప్పవచ్చు. దక్షిణాపథానికి రాజకీయ ఐక్యత సాధించి, విదేశీ శకుల దండయాత్రల నుంచి రక్షించి శాంతి భద్రతలను చేకూర్చడమే కాక కే ఎం. ఫణిక్కర్ చెప్పినట్లు ఆర్యావర్త ద్రావిడ దేశాల మధ్య సువిశాల సామ్రాజ్యాన్ని స్థాపించి, ఉత్తర దక్షిణ దేశాల మధ్య సాంస్కృతిక సమన్వయం సాధించడంలో శాతవాహనులు చారిత్రాత్మక మైన పాత్రను నిర్వహించారు.

**పరిపాలన :** శాతవాహనులు గొప్ప సామ్రాజ్యాన్ని స్థాపించడమేగాక అందులో పటిష్టమైన పాలనా వ్యవస్థను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. వారి పాలనా విధానం మౌర్యుల అడుగుజాడలలో నడిచి, పల్లవులు మొదలుగా గల తరువాతి రాజవంశాలకు మార్గదర్శకమయింది. ధర్మశాస్త్రాలు, కౌటిల్యుని అర్థశాస్త్రం వారికి మార్గదర్శకాలయ్యాయి.

**రాజు:** రాజు దైవాంశ సంభూతుడనే భావం శాతవాహనుల కాలంలోనే ప్రారంభమైనట్లు తెలుస్తోంది. రాజు సర్వాధికారి అయినప్పటికీ నిరంకుశుడు కాదు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పాలించారు. రాచరికం వారసత్వంగా సంక్రమించేది. యువరాజుగా ఉన్నప్పుడే పరిపాలనకు అవసరమైన విద్యలో శిక్షణ ఇచ్చేవారు.

**మంత్రిమండలి:** పాలనలో సహాయపడేందుకు మంత్రిమండలి ఉండేది. వారి సలహాలను రాజు పాటించేవాడు, మంత్రులతోపాటు భాండాగారిక, హైరణిక, ప్రతీహార, లేఖక, నిబంధనాకార వంటి పేర్లు గల ఉద్యోగులు ఉండే వారు. వీరికి జీతాలు ధన రూపంలోనే చెల్లించేవారు.

**పాలనా వికేంద్రీకరణ:** పరిపాలనా సౌలభ్యం కోసం రాజ్యాన్ని సామంత రాజ్యాలుగా విభజించారు. వాటి పాలకులను, రాజు మహారధి మహాభోజ అని పిలిచేవారు. సామంత రాజ్యాలను జనపదాలనేవారు. జనపదాలను ఆహారాలు గా విభజించారు. గోవర్ధనాహార, మామలాహార, సోపారాహార, కోడూరుహారాలనే పేర్లు శాసనాలలో కనిపిస్తున్నాయి. ఆహారానికి అధిపతి ఆమాత్యుడు.

**గ్రామం:** చిట్టచివరి పాలనాంశం గ్రామం, గ్రామణి గ్రామానికి పెద్ద, గ్రామ పాలనలో గ్రామ సభ్యులు సలహాలిచ్చేవి.

**నిగమసభలు :** భట్టిప్రోలు శాసనం లో కనిపించే నిగమసభ వల్ల నగరాలలో, మౌర్య సామ్రాజ్యంలో లాగా పౌరసభలు పరిపాలన నిర్వహించినట్లు తెలుస్తోంది.ఈనిగమసభలు నాటి ప్రధాన పట్టణాలైన పైఠాన్, ధాన్యకటకం, బరుకచ్చం, కళ్యాణి, సోపార వంటి నగరాలను పాలించేవి. ఇందలి సభ్యులను గహపతులు అనేవారు.

నాటి నగరాలకు రక్షణ కోటలు ఉండేవి. ఆంధ్రదేశంలో 30 రక్షణ దుర్గాలున్నట్లు మెగస్తనీస్ ఇండికాలో రాశాడు.

**భూమిశిస్తు :** ప్రభుత్వానికి ప్రధాన ఆదాయం భూమిశిస్తు. దేశంలోని అన్ని పంట పొలాలకు రాజు యజమాని కాదు. రాజు కంఖేటా (రాజుభూమి)అన్న మాటను బట్టి రాజు కొంత పొలానికి మాత్రమే యజమాని అని తెలుస్తుంది. భూమి దానం చేయవలసి వచ్చినప్పుడు రాజు భూమిని కొని దానం చేసిన సందర్భాలు శాసనాల్లో కనిపిస్తాయి.

పంటలో రాజు భాగాన్ని భోగా అని పిలిచారు. భూమి పన్నుతో పాటు రహదారి సుంకాలు వృత్తి పన్నులు వసూలు చేయబడ్డాయి.

**సైనిక బలం:** చక్రవర్తులు సాగించిన జైత్ర యాత్ర వల్ల శాతవాహనులకు పటిష్టమైన సైనిక బలం ఉన్నట్లు తెలుస్తోంది. హాతి గుంఫా శాసనం చతురంగబలాలను గురించి ప్రస్తావించింది. అమరావతి శిల్పాన్ని బట్టి నాటి సైనిక వ్యూహరచనను ఊహించవచ్చు. మహా సేనాధిపతి సైన్యాధ్యక్షుడు అయినప్పటికీ, తరచుగా రాజులే స్వయంగా యుద్ధభూమికి సైన్యాలను నడిపేవారు. శాసనాలలో కటక, స్కందావార పదాలు కనిపిస్తాయి. స్కందావారమంటే తాత్కాలిక శిబిరంకాగా, కటకమంటే సైన్యాగారం, యుద్ధ సమయాల్లో సాధారణంగా పౌర జనాన్ని హింసించేవారు కాదు. కానీ కొన్ని సమయాలలో విజేతలు క్రూరంగా ప్రవర్తించిన సందర్భాలూ లేకపోలేదు. కళింగ ఖారవేలుడు పిధుండ నగరాన్ని గాడిదలతో దున్నించి, ధ్వంసం చేయగా, గౌతమిపుత్ర శాతకర్ణిని "క్షహరాట వంశ నిరవశేషకర" (క్షహరాట వంశాన్ని నిర్మూలించినవాడు) అని గర్వంగా వర్ణించడం జరిగింది.

**సామాజిక వ్యవస్థ :** ఈకాలం నాటికి సమాజంలో వర్ణవ్యవస్థ స్థిరపడినట్లు కనిపించదు. గౌతమిపుత్ర శాతకర్ణి వర్ణ సాంకర్యాన్ని నిలపాలని చెప్పుకున్నప్పటికీ విదేశీయులైనా శక, యువన పహ్లవుల రాకవల్ల జైన బౌద్ధ మతాల ప్రభావం కారణంగా వర్ణ ధర్మాలు సరళతరం అయినట్లు కనిపిస్తుంది. శక యవనులు జైన బౌద్ధ మతాలను

స్వీకరించి భారతీయ పేర్లను ధరించి ఆచార వ్యవహారాల ద్వారా భారతీయులు అయ్యారు. వారిని క్షత్రియులుగా పరిగణించి శాతవాహనులు వారితో వివాహ సంబంధాల నేర్పరచుకొన్నారు.

బ్రాహ్మణులు వైదిక విద్యల అభ్యసించి వైదిక కర్మలు చేసేవారు. వైశ్యులు వర్తక వాణిజ్యాలు కొనసాగించారు. శూద్ర వర్ణంలో హాలక గోలకాదులైన ఉపవర్గాలు ఏర్పడ్డాయి. వర్ణ వ్యవస్థ పొందినప్పటికీ వృత్తి మార్పిడి జరిగింది. బ్రాహ్మణులు, వైశ్యులు ఉద్యోగాలు నిర్వహించడం, క్షత్రియులు వాణిజ్యాన్ని కొనసాగించడం జరిగింది.

**కుటుంబాలు:** కుటుంబాలు సమిష్టిగా ఉండేవి కుటుంబసభ్యులందరూ కలిసి దానాలు చేసేవారు. నాటి కుటుంబం పితృస్వామ్య విధానం పై ఆధారపడి ఉంది.

**స్త్రీస్థానం:** అయినప్పటికీ స్త్రీలకు సమాజంలో గౌరవప్రదమైన స్థానం ఉంది. నాగానిక గౌతమి బాలశ్రీ వంటి స్త్రీలు రాజ్య వ్యవహారాలులో నిర్వహించడం జరిగింది స్త్రీలకు సొంత ఆస్తి ఉంది. వారు స్వయంగా దానధర్మాలు చేపట్టినట్లు ఆధారాలున్నాయి. స్త్రీలు విద్యావంతులై చర్చలు సభలలో పాల్గొనేవారు. గాధాసప్తశతిలోని అనేక కథలను స్త్రీలే రచించారు

రాజుల్లో బహుభార్యత్వం ఉండేది. మాతృ సంజ్ఞల ధారణకు అది ఒక కారణంగా భావించవచ్చు. వివాహం పవిత్రంగా భావించబడింది. వితంతు వివాహాలు లేవు, వితంతువులు నియమబద్ధమైన పవిత్ర జీవనం గడిపేవారు.

**ఆభరణాలు- అలంకరణ:** స్త్రీ పురుషులు ఉభయులు తక్కువ దుస్తులు ఎక్కువ ఆభరణాలు ధరించేవారు. అలంకరణ పట్ల వారికి ఆసక్తి ఎక్కువ, వారు కేశాలంకరణకు, సౌందర్య పోషణకు అధిక ప్రాధాన్యం ఇచ్చేవారు. వృత్తి సంగీతాలు వారి వినోదాలు.

ఈ యుగం నాటి స్త్రీలు తమ భర్త పదవుల పేర్లను తమ పేర్లతో కలిపి పెట్టుకునేవారు మహాసేనాపత్ని, మహా భోజకి, మహారథిని వంటి పేర్లు శాసనాలలో కనిపిస్తాయి. నాటి గ్రామ జీవనం నిరాడంబరంగాను, నగర జీవనం సుసంపన్నంగాను ఉండేది. మొత్తం మీద ప్రజలు ఉల్లాసకరమైన జీవనం గడిపినట్లు హాలుని గాధాసప్తశతి వివరిస్తుంది.

**ఆర్థిక పరిస్థితులు:**

శాతవాహన యుగంలో ఆంధ్ర దేశంతో సహా దక్షిణాపథం యావత్తు సిరి సంపదలతో తులతూగింది. దేశం వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లోనూ దేశీయ విదేశీయ వ్యాపారాలలోను గణనీయమైన ప్రగతిని సాధించింది.

**వ్యవసాయం:**

నాటి ఆర్థిక వ్యవస్థకు మూలాధారం వ్యవసాయం. భూమిశిస్తు ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ మార్గం. దీంతో పాటు వృత్తి పన్నులు, రహదారి సుంకాలు, రేవులపై సుంకాలను వసూలు చేసేవారు. నదీతీరంలో, డెల్టా భూములలో పంట ఎక్కువగా పండేవి. వరి, చెరకు, జొన్న, జనుము, నువ్వు పంటలను గురించిన ప్రస్తావన గాథాసప్తశతి లో కనిపిస్తుంది పండిన పంటలో ఆరో వంతు ప్రభుత్వానికి శిస్తుగా చెల్లించేవారు. వ్యవసాయ పనులకు ఎద్దులను, గాడిదలను ఉపయోగించేవారు. పంట పొలాల్లో స్రీ పురుషులివురు కలిసి పని చేసేవారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ పట్ల ప్రజలు శ్రద్ధ వహించేవారు.

**వృత్తులు:**

సమకాలీన శాసనాలు అనేక చేతివృత్తుల వారిని ప్రస్తావించాయి. వారిలో కోలిక కుల (చేనేతవృత్తి), కులారిక(కుమ్మరి) తలపిసక (నూనెను తయారుచేసేవాడు), కమర(కంసాలి) సువర్ణకార (స్వర్ణకారులు) వధిక(వడ్రంగి) బదయంత్రిక (నీటి యంత్ర కార్మికులు) ముఖ్యులు. వీటి వల్ల దేశంలో ఆయా పరిశ్రమలు విరివిగా సాగినట్లు తెలుస్తోంది.

**శ్రేణులు:**

ప్రతి పరిశ్రమకు చెందిన పనివారందరూ **శ్రేణులుగా** ఏర్పడ్డారు. శ్రేణి నాయకుడు శ్రేష్ఠ అతడి కార్యస్థానం నిగమసభ ఈ శ్రేణులు సుసంఘటితాలై నేటి బ్యాంకుల లాగా పనిచేసేవి. ఇవి ధనాన్ని నిల్వ ఉంచి దానిపై 12 శాతం వరకు వడ్డీ చెల్లించేవి. అంతేగాక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను సైతం అవి నిర్వహించేవి. గోవర్ధన పట్టణంలోని కులికశ్రేణి, రుషభదత్తుడు చెల్లించిన 2000 కార్షాపణాల పై వచ్చే వడ్డీతో బౌద్ధ సన్యాసులకు ప్రతి సంవత్సరం వస్త్రదానం చేసేదని నాసిక్ శాసనం పేర్కొంది.

**వాణిజ్యం:** శాతవాహన యుగంలో దక్షిణాపదంలో దేశీయ విదేశీ వాణిజ్యం విరివిగా సాగినట్లు ప్లినీ స్ట్రాబో రచనల వల్ల తెలుస్తుంది. ప్రతిష్ఠానపురం జున్నార్, నాసిక్, గోవర్ధన, వైజయంతి, ధాన్యకటకం, కోడూర, విజయపురి నాటి ప్రముఖ వర్తక కేంద్రాలు, వీటిని రేపు పట్టణాలతో కలుపుతూ రహదారులుండేవి. ఎడ్ల బండి నాటి ముఖ్య ప్రయాణ సాధనం, వర్తకులు బిడారులుగా ఏర్పడి ప్రయాణం సాగించేవారు. నదులు సైతం రవాణాకు ఉపయోగపడేవి. నాటి వాణిజ్యాన్ని నౌకాశ్రయాలను గ్రీకు గ్రంథం పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియన్ సి వర్ణిస్తుంది. పశ్చిమ తీరంలో బరుకచ్చం, సోపార, కళ్యాణి, తూర్పు తీరంలో కోడూర, ఘంటసాల, మైసోలియా ప్రధాన రేపు పట్టణాలు. సారాయి, మణులు, వజ్రాలు, వెండి, బంగారం నాట్యకత్తెలు దిగుమతులు కాగా, దంతపు సామాన్లు, పట్టు వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు ఆనాటి ముఖ్య ఎగుమతులు.

రోమ్ మార్కెట్లలో దక్షిణ భారతదేశ వస్తువులకు మంచి గిరాకి ఉండేది. విదేశీ వ్యాపారం ద్వారా దక్షిణాపథం అర్జించిన లాభాలకు పుదుచ్చేరి, అరికమేడు, ధాన్యకటకం, కొండాపూర్, నాగార్జునకొండలలో లభించిన రోమన్ నాణాలే నిదర్శనం. ఈ వాణిజ్యం ఫలితంగా వర్తకులు విదేశాలలో వలసలు స్థాపించి, భారతీయ సంస్కృతి వ్యాప్తికి కృషి చేయడం జరిగింది.

**మతం:** శాతవాహనులు విజృంభించే నాటికి ఉత్తరాది మతాలైన వైదిక, జైన, బౌద్ధాలు దక్షిణాది మతాలుగా స్థిరపడ్డాయి. ఈ మతాలు స్థానిక ప్రజల విశ్వాసాలు, ఆచారాలతో సమన్వయం పొంది పరస్పర సహనంతో పురోగమించాయి.

**వైదిక మతం:** తొలి శాతవాహన పాలకులు వైదిక మతస్థులై వైదిక మతోద్ధరణకు కారకులయ్యారు. రెండో శాతకర్ణి అశ్వమేధ రాజసూయాది వైదిక క్రతువులు నిర్వహించి వేలకొలది గోవులను, కార్షాపణాలను బ్రాహ్మణులకు దానమిచ్చి తృప్తి పరిచినట్లు నానే ఘాట్ శాసనం పేర్కొంటుంది. గౌతమీపుత్ర శాతకర్ణి వర్ణ ధర్మాన్ని కాపాడి బ్రాహ్మణులను సంరక్షించి ఆగమనిలయ, ఏకబ్రాహ్మణ బిరుదులను పొందాడు. రాజులు ధరించిన యజ్ఞశ్రీ వంటి పేర్లు కూడా వారి వైదిక మతాభిమానాన్ని సూచిస్తాయి. విదేశీయులైన శక్తులు యవనులు వైదిక ధర్మాలను అనుసరించి భారతీయ సమాజంలో కలిసిపోయారు. శాసనాలలో కనిపిస్తున్న ఇంద్ర సంకర్షణ వాసుదేహ చంద్ర, సూర్య, యమ, వరుణ దేవతల ప్రార్ధనలు మతం వైదికం నుంచి పౌరాణానికి మార్పు చెందడాన్ని సూచిస్తాయి. శైవ, వైష్ణవ మతాలు ప్రజల అభిమానాన్ని చూరగొన్నాయి. ఈమతాలకు భక్తి దానధర్మాలు వర్ణ వ్యవస్థ, వ్రతతీర్ధాటనలు ముఖ్య లక్షణాలు, పురాణాలు వీటికి ప్రామాణికాలయ్యాయి. శాతవాహనుల కాలంలోనే స్థానిక పౌరాణిక వాఙ్మయం ప్రచారంలోకి వచ్చింది.

**బౌద్ధమతం:** శాతవాహన పాలకులు వైదిక మతాభిమానులైనప్పటికీ పరమత సహనం ప్రదర్శించినందువల్ల బౌద్ధమతం మహోజ్వల దశను అనుభవించింది. వాస్తవానికి ఈ కాలంలో బౌద్ధమత ప్రజా ఉద్యమంగా సాగింది. వర్తకులు, పాటకజనం, స్త్రీ జనం బౌద్ధమతాన్ని ఆదరించి పోషించడం జరిగింది. వారి ఆదరణ వల్ల చైత్యాలు, స్తూపాలు, విహారాలు, భట్టిప్రోలు, అమరావతి, నాగార్జునకొండ, జగ్గయ్యపేట, నాసిక్, కార్లే, బేడ్సా అజంతాలలో నిర్మించబడ్డాయి. యజ్ఞశ్రీ శాతకర్ణి కాలంలో ఆచార్య నాగార్జునుడు శ్రీపర్వతంలో ఉంటూ మహాయాన బౌద్ధ మతాన్ని రూపొందించి ప్రచారం చేసినట్లు చరిత్రకారులు అభిప్రాయం. ఇతడు ఆంధ్రదేశంలోని వేదలి అనే గ్రామంలో జన్మించాడు. మాధ్యమికవాదాన్ని ప్రవేశపెట్టాడు. ప్రజ్ఞాపారమిత శాస్త్రం, రసరత్నాకరం, ఆరోగ్యమంజరి, సుహృల్లేఖ ఇతడి రచనలు, నాగార్జునుడి శూన్యవాదం, శంకరాచార్యుడి మాయావాదానికి ప్రాతిపాదిక అని తత్వవేత్తలు భావిస్తారు.

**జైనం:** బౌద్ధం తోపాటు జైనమతం కూడా శాతవాహనుల కాలంలో అభివృద్ధి చెందింది. నాటి జైన మతాచార్యులలో ప్రముఖుడైన కొండ కుందాచార్యుడు రచించిన సమయసార శ్వేతాంబర, దిగంబర శాఖలవారందరికీ ఆదరణీయమయింది.

**భాష సారస్వతం:** ఆంధ్ర శాతవాహనులు భాష సారస్వతాలకు ఎనలేని సేవలనందించారు.

**ప్రాకృత భాష:** వీరు ప్రాకృత భాషను రాజభాషగా కొనసాగించారు. నాటి శాసనాలన్నీ ప్రాకృత భాషలోనూ బ్రాహ్మీలిపిలోనూ లిఖించబడాయి. బౌద్ధ మత గ్రంథాలు కూడా చాలా వరకు ప్రాకృత భాషలోనే రాయబడ్డాయి. నిజానికి ప్రాకృత భాష చరిత్రలో శాతవాహన యుగం స్వర్ణయుగం అని చెప్పవచ్చు.

హాలుడు స్వయంగా కవి, అతడికి "కవివత్సలుడు" అనే బిరుదు ఉంది. హాలుడి ఆస్థానంలో అనేక మంది కవులు కవయిత్రులు ఉన్నట్లు అతడు సంకలనం చేసిన గాథా సప్తశతి వల్ల తెలుస్తుంది. గాథా సప్తశతి వల్ల నాటి ఆంధ్రులు ఎంతటి శృంగార ప్రియులో తెలుస్తుంది. అమాయక గ్రామీణ జీవితం, ప్రకృతి తోటి ప్రజల సాన్నిహిత్యం ఇందులో ప్రతిబింబిస్తాయి.

బృహత్కథను రాసిన గుణాఢ్యుడు కూడా ఈ కాలానికి చెందినవాడే, బృహత్కధ రామాయణం తో సమానమైన కావ్యమని విమర్శకుల అభిప్రాయం. బృహత్కథ లో అధికభాగం నష్టంకాగా మిగిలిన ఒక్క లంబకం సంస్కృత కథాసరిత్సాగరానికి మాతృక అయింది.

**సంస్కృత భాష:** శాతవాహనయుగం ఉత్తరార్థంలో సంస్కృత భాష రాజాదరణ పొందింది. సంస్కృతం సులభంగా నేర్చుకోవడానికి శర్వవర్మ "కాతంత్రవ్యాకరణాన్ని" రచించాడు. అగమనిలయ అనే బిరుదు బట్టి గౌతమీపుత్ర శాతకర్ణి సంస్కృత భాషాభిమాని అని చెప్పవచ్చు. అతడి కాలంలో జరిగిన బ్రాహ్మణ మతోద్దరణ సంస్కృత భాషకు మంచి ప్రోత్సాహాన్నిచ్చి ఉండవచ్చు. బౌద్ధులు సైతం తమ సిద్ధాంత గ్రంథాలను సంస్కృతంలోనే రాయసాగారు. ఆచార్య నాగార్జునుడు, ఆర్య దేవుల రచనలు సంస్కృతంలోనే ఉన్నాయి. నాగార్జునుడి సుహృల్లేఖ జనాదరణ పొందింది. సుహృల్లేఖను ప్రతి విద్యార్థి కంఠస్థం చేసేవాడని. అందులోని విషయాలు పండితులు జీవితాంతం చర్చిస్తూ ఉండేవారని చైనా యాత్రికుడు ఇత్సింగ్ రాశాడు. వాత్సాయనుడి "కామసూత్రాలు"" ఈ కాలంలోనే రూపొందినట్లు కొంతమంది పండితుల అభిప్రాయం.

**దేశీ భాష:** ప్రాకృత, సంస్కృత భాషలతో పాటుగా **దేశి** అనే మరో భాష కూడా వాడుకలో ఉన్నట్లు బృహత్కథ వల్ల తెలుస్తుంది. దేశి అనే మాటకు స్థానిక ప్రజల భాష అని అర్థం చెప్పవచ్చు. ఇది నేటి తెలుగు కన్నడ భాషలకు మాతృక అయి ఉంటుంది. దేశీ భాష తెలుగు కు సన్నిహితంగా ఉందని డి సి సర్కార్ అభిప్రాయపడ్డారు.

**వాస్తు శిల్పం:** వాస్తు శిల్ప కళల్లో కూడా మౌర్యుల వారసత్వాన్ని సంక్రమించుకున్న శాతవాహనులు, వాటికి మరిన్ని మెరుగులతో ఆంధ్ర వాస్తు శిల్ప రీతుల్ని తీర్చిదిద్దారు. నాటి వాస్తు శిల్పానికి మతమే ప్రధాన ప్రేరకం, ఆనాటి లౌకిక నిర్మాణాల అవశేషాలు లభ్యం కాలేదు. హాలుడి **గాధాసప్తశతి** లో గౌరీ, గణేష్ ఇంద్రాది దేవతల ఆలయాల ప్రస్తావన ఉంది. చిత్తూరు జిల్లా గుడిమల్లం లో ఇటీవల జరిపిన తవ్వకాలలో బయల్పడిన దేవాలయ శిధిలాలు శాతవాహన యుగానికి చెందినవనే అభిప్రాయం ఉంది. కానీ వీటి ద్వారా నాటి ఆలయాల పూర్తి స్వరూపం గ్రహించడం కష్టం.

ఇక నాటి వస్తు శిల్ప రంగాల్లో ఆంధ్రుల ప్రతిభను గ్రహించడానికి మిగిలింది బౌద్ధ నిర్మాణం శిథిలాలే బౌద్ధుల నిర్మాణాలలో ప్రధానమైనవి స్తూపాలు, చైత్యాలు, విహారా సంఘా రామాలు.

**స్తూపం:** బుద్ధుడు లేదా ప్రసిద్ధ ఆచార్యుల శారీరిక అవశేషాలపై నిర్మించబడ్డ స్మారక చిహ్నాలే స్తూపాలు. అమరావతి, నాగార్జునకొండ, భట్టిప్రోలు, జగ్గయ్యపేట, ఘంటసాల లో ఇటుకలతో స్తూపాలు నిర్మించి, వాటిపై శిల్ప సమన్వితమైన పాలరాతి ఫలకాలను అమర్చారు. ఆంధ్ర దేశ స్థూపాలన్నిటిలో అమరావతి స్తూపం అద్భుత నిర్మాణం. ఇందులో బుద్ధుడి జీవితంలో ఐదు ముఖ్యమైన సంఘటనలు కొన్ని ప్రతీకల ద్వారా సూచించబడ్డాయి. కమలం బుద్ధుని పుట్టుకను, గుర్రం మహాభినిష్క్రమణాన్ని, బోధివృక్షం జ్ఞానజ్యోతి దర్శనాన్ని, ధర్మచక్రం అతడి దివ్య సందేశాన్ని, స్తూపం మహా పరి నిర్వాణాన్ని తెలుపుతాయి.

**చైత్యం:** పూజా వస్తువుగా చైత్యం లేదా బుద్ధుడి విగ్రహం ఉండి నిత్యార్చనకు ఉపయోగించే ఆలయం చైత్యాలయం. కార్లే, నాసిక్, కన్హేరి, బేడ్సలలో వీటి నిర్మాణం జరిగింది. వీటిలో కార్లే చాలా అందమైన గుహాలయం.

**విహారం:** విహారాలు బౌద్ధ భిక్షువుల నివాసాలు, వీటిని పశ్చిమ ప్రాంతంలో రాతిలో మలిచారు. అమరావతి, జగ్గయ్యపేట, నాగార్జునకొండలో ఇటుకలతో వీటి నిర్మాణం జరిగింది.

**అమరావతి శైలి:** నాటి శిల్పాల కళా కౌశల్యం సాంచీ స్తూపం ద్వారా తోరణాలలోనూ అమరావతి నాగార్జునకొండ శిల్పాలలోని పరాకాష్టకు చేరిందని పండితుల అభిప్రాయం. ఆంధ్రప్రదేశ్ లోని బౌద్ధ క్షేత్రాలన్నిటిని లో ఎక్కువ ప్రసిద్ధి చెందింది

అమరావతి అమరావతి స్తూప శిల్ప పద్ధతులే ఇతర శిల్పాలలో కూడా ప్రతిఫలించాయి. అందువల్ల నాటి ఆంధ్ర శిల్పానికి "అమరావతి శైలి" అనే పేరు వచ్చింది ఇందులో సాంచీ, బార్హుత్ శిల్పంతో సాన్నిహిత్యం, గాంధార శిల్ప ఛాయలు కనిపిస్తాయి, కానీ, కళానైపుణ్యంలో భావ ప్రకటనలో సాంకేతిక లక్షణాలలో అమరావతి శిల్పం తనదైన ప్రత్యేకతను సంతరించుకుంది.

**చిత్రలేఖనం:** నాడు శిల్పం తోపాటు చిత్రలేఖనం కూడా అభివృద్ధి చెందింది. అజంతా పదవ గుహలోని శ్వేతగజజాతక చిత్రం ఈ యుగానిదే. ఆనాటి ప్రజలు తమ ఇళ్ల గోడలపై రామాయణ భాగవతాది పురాణగాథలను చిత్రీకరించుకునేవారు.

**సారాంశం :** శాతవాహన సామ్రాజ్యం మౌర్య సామ్రాజ్యం శిథిలాల పై ఏర్పడినందున పరిపాలనలో కూడా వారి విధానాలనే అనుసరించడం జరిగింది. భారతదేశానికి వచ్చి స్థిర నివాసం ఏర్పరుచుకున్న గ్రీకులు, శకులు, పహ్లావులు, కుషానులు శాతవాహనుల కాలంలో భారతీయతను అలవర్చుకోవడం జరిగింది. వీరి కాలంలో బౌద్ధ మతం ఉన్నత స్థితిలో ఉంది శాతవాహనులు సాహిత్యశిల్ప రంగాలలో ఎంతో కృషి చేశారు,

ప్రశ్నలుః

**1. శాతవాహనుల పరిపాలనా విధానాన్ని వివరించండి ?**

**2. కళ సాహిత్యాభివృద్ధికి శాతవాహనుల కృషి ఎట్టిది. ?**

**3. శాతవాహనుల కాలం నాటి ఆర్థిక సాంఘీక పరిస్థితులను తెలియజేయండి.**

Dr.D. Venkateswara Reddy.

# పాఠం-4

## ఛేదివంశం- కళింగ ఖారవేలుడు

విషయ క్రమం

4.1 లక్ష్యం

4.2 ఉపోద్ఘాతం

4.3 ఖారవేలుడు

4.3.1 ఆధారాలు

4.3.2 పాలనా కాలం

4.3.3 బాల్యం- పట్టాభిషేకం

4.3.4 రాజ్య విస్తరణ

4.3.5 ప్రజా సంక్షేమ కార్యక్రమాలు

4.3.6 మతం

4.4 సారాంశం

4.5 ప్రశ్నలు

4.6 ఉపయుక్త గ్రంధాలు

**4.1 లక్ష్యం :** తొలి శాతవాహనులకు సమకాలికులుగా కళింగ రాజ్యాన్ని ఛేదివంశస్తులైన మహామేఘువాహనాలు పరిపాలించడం జరిగింది. ఈ వంశ పాలకులలో ప్రసిద్ధుడైన ఖారవేలుడు గొప్పతనాన్ని వివరించడమే ఈ పాఠం లక్ష్యం.

**4.2 ఉపోద్ఘాతము:** మహానది, గోదావరి నదుల ముఖ ద్వారం మధ్య నున్న తీరప్రాంతాన్ని కళింగ దేశంగా వర్ణిస్తారు. ఒడిస్సాలోని పూరి, కటక్ గంజాం జిల్లాలో ఉత్తరాంధ్ర లోని కొన్ని ప్రాంతాలు కలిసిన భూభాగమే

అప్పటి కళింగరాజ్యం. ప్రాచీన బౌద్ధ వాఙ్మయంలోనూ, పురాణాలోను కళింగ ప్రసిద్ధ జనపథంగా వర్ణించబడింది. సాధారణంగా కళింగ, ఆంధ్రజనపదాలను కలిపి చెబుతుండేవారు.

**4.3 ఖారవేలుడు:** తొలి శాతవాహనులకు సమకాలికులుగా కళింగ రాజ్యాన్ని ఛేది వంశస్థులైన మహామేఘవాహనులు పరిపాలించడం జరిగింది. ఈ వంశ పాలకులలో సుప్రసిద్ధుడు ఖారవేలుడు.

**4.4 ఆధారాలు:** ఖారవేలుడుకి చెందిన సమాచారం మనకు ప్రస్తుతం ఒడిస్సాలోని ఉదయగిరి, ఖందగిరి గుహలలో లభించిన హాతిగుంఫా శాసనం మరియు ఇతర శాసనాల వల్ల తెలుస్తోంది. అయితే హాతిగుంఫా శాసనం చాలావరకు శిధిలమైనది. 17వశతాబ్దంలో ఈశాసనంలో కేవలం నాలుగు పంక్తులు మాత్రమే పూర్తిగా చదివేందుకు వీలవుతున్నాయి. మిగిలిన పంక్తులు పూర్తిగా పాడైపోవడం గాని, కొంతమేరకు శిథిలం కావడం గానీ జరిగింది. ఆ కారణంగా రకరకాల అభిప్రాయాలకు చరిత్ర కారుల మధ్య వివాదాలకు కారణమవుతుంది. ఈ శాసనం ప్రాకృత భాషలో, బ్రాహ్మిలిపిలో రాయబడింది.

ఖారవేలుడి జీవిత విశేషాలను తెలిపే హాతిగుంఫా శాసనాన్ని ఒక అద్వితీయ శాసనంగా చరిత్రకారులు భావిస్తున్నారు. ఖారవేలుడు సింహాసనాన్నిధిష్టించింది మొదలు 13వ రాజ్య పాలన సంవత్సరం వరకు ఆతడి రాజకీయపరమైన, అధునాతనమైన కార్యకలాపాలన్నీ ఒకదాని తర్వాత మరొకటి పూసగుచ్చినట్లుగా జాబితా ఈ శాసనంలో ఇవ్వబడింది. దీనిని ఖారవేలుడి 13వ రాజ్య పాలనకాలంలో జారవేసి ఉండవచ్చని చరిత్రకారుల అభిప్రాయం

**4.5 పాలనాకాలం:** ఖారవేలుని పాలనాకాలం గురించి చరిత్రకారులలో భిన్నాభి ప్రాయాలున్నాయి. శాతవాహనుల వంశ పాలనాక్రమం విషయంలాగానే ఖారవేలుడి సింహాసనం అధిష్టించిన విషయంలో కూడా పండితులలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దంలో దక్కన్ లో శాతవాహనులు ప్రస్థితులై ఉండి ఉంటారని భావించే చరిత్రకారులు, శాతవాహన పాలకుడు రెండో శాతకర్ణి, ఖారవేలుడు క్రీస్తుపూర్వం 13-15 సంవత్సరాల మధ్య సమకాలీకులని అభిప్రాయపడ్డారు. శాతవాహన పాలన క్రీస్తుపూర్వం ఒకటో శతాబ్దంలో ప్రారంభమైందని వాదించే చరిత్రకారులు క్రీస్తుపూర్వం ఒకటో శతాబ్ద చివర భాగాన గానీ, లేక క్రీశ ఒకటో శతాబ్ది ప్రారంభంలో గానీ వీరిరువురిని సమకాలికులుగా పేర్కొనడం జరిగింది. అయితే ఎక్కువ మంది పండితులు క్రీస్తుపూర్వం 170 ప్రాంతంలో ఖారవేలుడు సింహాసనం అధిష్టించాడని భావిస్తున్నారు.

కళింగ రాజ్యాన్ని మహాపద్మనందుడు ఆక్రమించాడు. నందవంశం అంతరించిన వెంటనే కళింగ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుంది. అనంతరం అశోకుడు క్రీస్తుపూర్వం రెండు వందల అరవై ఒకటిలో కళింగ యుద్ధం చేసి దాన్ని ఆక్రమించడం జరిగింది. పరిపాలనా సౌలభ్యం కోసం అశోకుడు కళింగను రెండుగా విభజించి తోసలి, సమా పాలను రాజధానులుగా చేశాడు. అశోకుడు తర్వాత కళింగలో ఛేది లేక మహా మేఘ

వాహన వంశ రాజులు విజృంభించడం జరిగింది. ఛేదివంశంలో గొప్పవాడు ఖారవేలుడు. ఆకుటుంబంలో మూడవ వాడైన అతనికి మహామేఘవాహనుడు అనే పేరు కూడా ఉంది. మహామేఘవాహనుడు బహుశ ఈ వంశ స్థాపనకై ఉండవచ్చని అతని సంతతివాడే ఖారవేలుడని చరిత్రకారులు భావిస్తున్నారు.

**4.6 బాల్యం- పట్టాభిషేకం:**

ఖారవేలుడు తన బాల్యాన్ని అంతా అంటే మొదటి 15 సంవత్సరములు విద్య వినోదాలతో గడిపాడు. తన పదహారో ఏటా యువరాజడయ్యాడు. యువరాజుగా ఉన్నప్పుడే గణక, న్యాయశాస్త్రంలో, పరిపాలన యుద్ధ నిర్వహణలో సుశిక్షితుడయ్యాడు. 24 సంవత్సరాలు పూర్తవగానే రాజ్యానికి పట్టాభిషకితుడయ్యాడు. కళింగాధిపతి, కళింగ చక్రవర్తి, మహారాజు అనే బిరుదులను ధరించాడు. మహావీరుడనే పేరు పొందాడు. **లలాక** వంశస్థుడైన హస్తిసింహుని ప్రపౌత్రుని కుమార్తెను వివాహమాడాడు.

**4.7 రాజ్య విస్తరణ:** ఖారవేలుడు రాజ్యానికి రాగానే రాజ్య విస్తరణకు నడుంబిగించి దిగ్విజయ యాత్రలకు బయలుదేరాడు.

1. సింహాసనమును అధిష్టించిన రెండవ సంవత్సరంలో శాతవాహన రాజు శాతకర్ణి రాజ్యంపైకి సైన్యాన్ని పంపాడు. కృష్ణానది ప్రవాహం అనుసరించి వెళ్ళిన సైన్యం మూషిక నగరాన్ని ముట్టడించింది. అయితే ఖారవేలుడుకి శాతకర్ణికి ముఖాముఖి యుద్ధం జరిగినట్లు ఆధారాలు లభించడం లేదు.

2. నాల్గవ పాలనా సంవత్సరం లో విద్యాధర రాజు రాజధానిని పట్టుకొని రాష్ట్రిక, భోజక తెగలపై ఆధిపత్యాన్ని సాధించాడు.

3. ఎనిమిదవ సంవత్సరంలో రాజగృహాన్ని ముట్టడించగా, **మానవ**రాజు డెమిట్రియస్ భయపడి మధురకు పారిపోవడం జరిగింది.

4. అనంతరం కృష్ణానది సమీపంలోని పితుండ నగరాన్ని ధ్వంసం చేసాడు.

5. ఆతర్వాత మగధ రాజైన బహుసతి మిత్రుడిని గంగానదీతీరాన ఓడించాడు. శుంగ వంశపు రాజు పుష్య మిత్రుడే బహుసతి మిత్రుడని కొందరు చరిత్రకారుల అభిప్రాయం.

6. అంగ, మగధ రాజ్యాలను కొల్లగొట్టి పూర్వం నందరాజు కళింగ నుండి తీసుకెళ్లిన జైన విగ్రహాలను తిరిగి తన రాజ్యానికి తెచ్చాడు.

7. అంతేగాక దక్షిణ దేశంలోని పాండ్యులను ఓడించి వారి వద్ద నుంచి కప్పం సైతం పుచ్చుకున్నాడు.

**4.8 ప్రజా సంక్షేమ కార్యక్రమాలు:** ఖారవేలుడు గొప్ప విజేత మాత్రమేగాక, ప్రజాసంక్షేమాన్ని గుర్తించి ఉదార బుద్ధితో పాలించిన చక్రవర్తి అని హతి గుంఫా శాసనం ద్వారా తెలుస్తోంది. ఇతడు ప్రజాహిత కార్యక్రమాలకు అసాధారణంగా ధనాన్ని ఖర్చు చేయడం జరిగింది. తుఫాను కారణంగా పాడై పోయిన తన రాజధాని నగరాన్ని మనోహరంగా పునర్ నిర్మించాడు. రాజధానిలోనే మహా విజయ ప్రసాదమునే రాజభవనం నిర్మించుకున్నాడు. నందరాజు ప్రారంభించిన కాలువను విస్తరింపజేసి, రాజధాని వరకు దాన్ని తవ్వించి మంచినీటి సౌకర్యాన్ని కల్పించాడు.

**4.9 మతం:** ఖారవేలుడు జైన మతస్తుడు. అయినప్పటికే మతసామరస్య విధానాన్ని పాటించాడు. జైనుల కోసం ఉదయగిరి కొండలలో గుహాలయాను తవ్వించాడు. కూమారగిరినందు జైన పరిషత్తును సమావేశపరిచి జైనమత గ్రంథాలను క్రోడికరింపజేయడానికి కృషిచేశాడు. ఖారవేలుడి అనంతరం కళింగ చరిత్ర కనుమరుగవుతుంది. ఖారవేలుడి తర్వాత ఒక్కే ఒక్క పాలకుడు పడుంక అనే రాజు పేరు ఒక శాసనంలో కనిపిస్తుంది.

**4.10 సారాంశం :** ఖారవేలుడు శాతవాహన రాజు అయిన శాతకర్ణికి సమకాలికుడు. కళింగ రాజ్యాధిపతి హతిగుంఫా శాసనం అతడి ఘనకార్యాలను వివరిస్తోంది. ఖారవేలుడు ఛేది రాజ కుటుంబానికి చెందిన వాడు. అశోకుడు తర్వాత కళింగను ఆక్రమించి పాలించిన మహామేఘవాహన వంశంలో గొప్ప పాలకుడు. అనేక విజయములను సాధించి. ప్రాచీన భారతదేశ పాలకులలో సుప్రసిద్ద రాజుగా పేరుగాంచాడు.

**4.11 ప్రశ్నలు :**

1. కళింగ ఖారవేలుడి గొప్పతనాన్ని అంచనా వేయండి?

2. హతిగుంఫా శాసనం ప్రాముఖ్యాన్ని తెలియజేయండి?

**4. 12 ఉపయుక్త గ్రంధాలు**

1. Gopala Chari K - Early History of Andhra Country

2. Nilakanta Sastri K.A - Hisroty of South India

3. Smith V.A - Early History of India

**డా.డి.వెంకటేశ్వరరెడ్డి**

యూనిట్-2

పాఠం-5

# సంగం యుగం

విషయ క్రమం

5.0 లక్ష్యం

5.1 ఉపోద్ఘాతం

5.2 సంఘం సమావేశాలు

5.3 రాజకీయ చరిత్రః

చోళ సార్వభౌమత్వం

ఛేర సార్వభౌమత్వం

పాండ్య సార్వభౌమత్వం

సంగం యుగ పతనం

5.4 సంఘం యుగ విశేషాలు :

రాజకీయ పరిస్థితులు

ఆర్థిక పరిస్థితులు

సాంఘిక పరిస్థితులు

మతం

సాహిత్యం

5.5 సారాంశం

5.6 ప్రశ్నలు

**5.7 ఉపయుక్త గ్రంథాలు**

**5.0 లక్ష్యం:**

సంగం యుగం నాటి చోళ, చేర పాండ్య రాజ్యాల రాజకీయ చరిత్రను, ఆ కాలంనాటి విశేషాలను తెలియజేయడమే ఈ పాఠం లక్ష్యం.

**5.1 ఉపోద్ఘాతం:**

తమిళుల చరిత్ర సంగం యుగంతో ప్రారంభమవుతుంది. సంగం అంటే పరిషత్తు, కూడలి లేదా సమావేశం అని అర్థం. దీనిని ప్రాచీన కాలంలో పాండ్య ప్రభువులు మధురై లో ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులోని వందలకొద్దీ కవులు సృష్టించిన సారస్వతమే సంగం వాఙ్మయంగా ప్రసిద్ధికెక్కింది. ఈ వాఙ్మయంలో తమిళ దేశ సంస్కృతి స్పష్టంగా ప్రతిఫలిస్తుంది. ప్రాచీన తమిళ రాజ్యాలైన చోళ, చేర, పాండ్యులను గురించి ఇందులో విశదీకరించడం జరిగింది.

అయితే సంగంయుగకాలం విషయంలో చరిత్రకారులలో భిన్నాభిప్రాయాలున్నాయి. రామచంద్ర దీక్షితార్ క్రీస్తుపూర్వం 6వ శతాబ్దం నుంచి 5వ శతాబ్దం మధ్య కాలం అని అభిప్రాయపడ్డాడు. సుబ్రమణియన్ క్రీస్తు పూర్వం 4వ శతాబ్దం నుంచి మూడో శతాబ్దం వరకు సంగం యుగమని భావించాడు. అయితే ఆచార్య నీలకంఠశాస్త్రి సంగం యుగం క్రీస్తుశకం మొదటి మూడు శతాబ్దాలకు చెందిందని పేర్కొన్నారు.

**5.2 సంగం సమావేశాలు:**

సంగం మూడు సమావేశాలుగా జరిగింది. మొదటి సంగం సమావేశాన్ని మొదల్ సంగం అన్నారు. ఇది మదురై కి దక్షిణంగా, పాండ్యరాజు మకీర్తి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశం 4400 సంవత్సరాలు జరిగిందని అందులో 4449 మంది పండితులు పాల్గొన్నారని, అయితే వారు రాసిన వాఙ్మయం కాలగర్భంలో కలిసి పోయిందని అంటారు.

రెండో సంగం ఇదైసంగంగా ప్రసిద్ధి చెందింది. ఇది పాండ్యుల రాజధాని కపతపురంలో ఏర్పాటయింది. ఈ సమావేశం 3700 సంవత్సరాల పాటు జరిగిందని, అందులో 3700 మంది కవులు పాల్గొన్నారని పేర్కొనడం జరిగింది. చివరిదైన కడైసంగం ఆధునిక మధురై నగరంలో నిర్వహించడం జరిగింది. ఇది 1850 సంవత్సరాలు కొనసాగిందనిస అందులో 449 మంది పాల్గొన్నారని సంగం సాహిత్యం వల్ల తెలుస్తుంది. అయితే పై మూడు సమావేశాలు జరిగిన కాలాలు, వాటిలో పాల్గొన్న సభ్యులు సంఖ్య నమ్మశక్యంగా లేవు. అందువల్ల వాటిని చారిత్రిక సత్యాలుగా గ్రహించలేము. అయితే ప్రాచీన కాలంలో తమిళ దేశంలో మూడు గొప్ప సాహిత్య

సమావేశాలు జరిగాయని వాటిలో అనేకమంది కవులు పండితులు పాల్గొన్నారని, ఆ సమావేశంలో విశేష ప్రజాదరణ పొందిన సాహిత్య సృష్టి జరిగిందని గ్రహించగలం.

**5.3 రాజకీయ చరిత్ర :**

తమిళదేశంలో త్రై రాజ్యాలైన చేర, చోళ, పాండ్య రాజ్యాలు స్వతంత్రంగా ఉన్నట్లు అశోకుని శిలా శాసనం పేర్కొంటుంది. ఈ రాజ్యాలను గురించిన ప్రస్తావన మెగస్తనీస్ రచనలు, ఖారవేలుని హాతిగుంఫా శాసనంలో కూడా కనిపిస్తుంది.

ఆర్కాట్ నుంచి తిరుచనాపల్లి వరకూ ఉన్న కావేరి నది డెల్టాతో కూడింది చోళ రాజ్యం. ఒరయూరు దీని రాజధాని. ఉత్తరాన కోచ్చిన్, దక్షిణాన తిరువన్కూర్ల మధ్యఉన్న ప్రాంతం చేర రాజ్యం. దీని రాజధాని వంజీ. మధుర రాజధానిగా పాండ్యులు పుదుక్కోట నుంచి కన్యాకుమారి వరకు పాలించారు.

ఈ మూడు రాజ్యాలు కలిసిన ప్రాంతాన్ని ప్రాచీన వాఙ్మయంలో "తమిళకం" లేదా "ద్రావిడ దేశం" అని వ్యవహరించడం జరిగింది. తమిళకం పై రాజ్యాధిపత్యం కోసం చోళ, చేర, పాండ్య రాజ్యాల మధ్య తరచుగా యుద్ధాలు జరిగేవి

**(ఎ) చోళ సార్వభౌమత్యం:**

సంగం వాఙ్మయాన్ని బట్టి తమిళకంపై మొదట విజయం సాధించి సార్వభౌమాధికారాన్ని సాధించిన పాలకులు చోళులు. చోళ రాజులలో కరికాల చోళుడు సుప్రసిద్ధుడు. కాలు కాలి నల్లబడి నందువల్ల కరికాలుడనే అనే పేరు వచ్చిందని కొందరు, శత్రువుల గజ (కరి)బలానికి కాలుడి(యముడు) వంటివాడని మరికొందరు భావిస్తారు. ఇతడు పాండ్య, చేర రాజ్యలపై ఆధిపత్యాన్ని ఏర్పరిచాడు. శ్రీలంకను ఆక్రమించాడు. పూహార్ (కావేరిపట్టణం) అనే నూతన రాజధాని నగరాన్ని నిర్మించాడు. అంతేగాక ప్రజో పయోగ కార్యక్రమాలెన్నింటినో చేపట్టాడు. అడవులను నరికించి సేద్య భూములుగా మార్చాడు. అలాగే కావేరి నదికి ఆనకట్టలు నిర్మించి తంజావూర్ పరిసర ప్రాంతాలను సస్యశ్యామలం చేశాడు. కరికాలుడు వైదిక మతాన్ని ఆదరించి అనేక యాగాలను నిర్వహించాడు. పరిశ్రమలను విదేశీ వాణిజ్యాన్ని ప్రోత్సహించి, కళలనూ సారస్వతాన్ని ఆదరించాడు. ఇతడి అనంతరం చోళ ప్రాభవం నశించి చేర వంశస్థులు తమిళకానికి సార్వభౌములయ్యారు.

**(బి) చేర సార్వభౌమత్యం:**

చేర వంశంలో మొదటి పాలకుడు ఉదివాంజెరల్. అతడి కుమారుడు నెడుంజెరల్ నాయకత్వంలో చేరుల విజృంభణ జరిగింది. ఇతడు మలబార్ తీర నౌకా యుద్ధంలో యవనులను, స్థానిక

శత్రువులను ఓడించారు. అంతేగాక హిమాలయాల వరకూ రాజ్యాన్ని విస్తరించి అది రాజు బిరుదాన్ని ధరించాడు. చేర పాలకుల నౌకాదళం వారి విజయాలను వర్ణిస్తుంది. మహాపతివ్రత అయిన పత్తిణిదేవి ఆరాధనను సెంగుట్టువాన్ ప్రవేశపెట్టాడు.

**(సి) పాండ్య సార్వభౌమత్యం:**

పాండ్యుల మొదటి రాజు ముదుకుడుమి పెరువల్లడి. ఇతడు గొప్ప యుద్ధవీరుడు, సాహిత్యాభిమాని, శివభక్తుడు. అనేక గ్రామాలను బ్రాహ్మణులకు దానం ఇచ్చినట్లు వెల్విక్కుడి శాసనం పేర్కొంటోంది. పాండ్య రాజుల్లో అగ్రగణ్యుడు నెడుంజెలియన్. ఇతడి రాజ్యంపై చేర, చోళ, నాయక రాజులు దండెత్తగా తలైయాలంగానం యుద్ధంలో వారిని ఓడించి, చేర రాజును బంధించాడు. పరిసర ప్రాంతాలను జయించి తమిళ రాజ్యాన్ని పటిష్ట పరిచాడు. నెడుంజెలియన్ వైదిక మతాభిమాని. అతడి పోషణలో మధురై కవి, పండితులకు నిలయమయింది.

**(డి) సంగం యుగ పతనం:**

చోళ, చేర, పాండ్య రాజ్యాల మధ్య జరిగిన నిరంతర యుద్ధాల కారణంగా క్రీస్తుశకం మూడవ శతాబ్దం చివరి నాటికి సంగం యుగం పతనావస్థకు చేరుకోవడం జరిగింది. ఆక్రమంలో కలభ్రులు తమిళ ప్రాంతాన్ని ఆక్రమించి, పాలించారు. అనంతరం ఉత్తర తమిళనాడులో పల్లవులు, దక్షిణ తమిళనాడులో పాండ్యులు తన అధికారాన్ని స్థాపించడం జరిగింది.

**5.4 సంగం యుగ విశేషాలు:**

సంగం యొక్క విశేషాలను సంగం వాఙ్మయం కళ్ళకు కట్టినట్లు వర్ణిస్తుంది. ఈ కాలంలో ద్రావిడ దేశం పై ఆర్య సంస్కృతి ప్రభావం అధికం అయినట్లు కనిపిస్తోంది. ద్రావిడ సంస్కృతుల సమన్వయమే సంగం యుగ సంస్కృతి.

**(ఎ) రాజకీయ పరిస్థితులు:**

ఆర్యావర్త దక్షిణాపదాలలో లాగా తమిళంలో కూడా పటిష్టమైన రాచరిక వ్యవస్థ అమల్లో ఉండేది. రాచరికం వంశ పారంపర్యం. రాజు తర్వాత పెద్ద కుమారుడే సింహాసనాన్ని అధిష్టించేవాడు. రాజు సర్వాధికారి అయినప్పటికీ ధర్మ బద్ధుడు. అతడు దైవాంశ సంభూతుడనే భావం ప్రజల్లో ఉంది. రాజుకు సలహాలు ఇచ్చేందుకు మంత్రులు ఉండేవారు. రాజులు రాజ దూతలను, గూఢచారులను సైతం వినియోగించేవారు. రాజే అత్యున్నత న్యాయాధికారి. రాజధానిలోని సభ లేదా మాన్రం ఉన్నత న్యాయస్థానంగా వ్యవహరించేది.

గ్రామాలలోని గ్రామసభ్యలు గ్రామపాలనను సాగించేవి. ఈ గ్రామసభలే చోళుల కాలం నాటి స్థానిక స్వపరిపాలనకు మార్గదర్శకాలయ్యాయి. రాజ్యాలు నిరంతరం యుద్ధాలలో మునిగితేలేవి. యుద్ధం చేసి రాజ్యాలను గెలుచుకోవడం నాటి రాజుల సహజ ఆచారం రాజులను ఓడించి వారి కిరీటాలను మాలగా ధరించి అదిరాజు అనే బిరుదు పొందడం ఆచారంగా తెలుస్తుంది. తరచుగా యుద్ధాలు జరుగుతుండడంవల్ల రాజులూ చతురంగ బలాలను పోషించేవారు. చేర రాజులు నౌకాదళాన్ని కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. యుద్ధంలో మరణించినవారు వీర స్వర్గాన్ని అలంకరిస్తారనే నమ్మకం ఉంది. సేనానాయకులున్నప్పటికీ రాజే స్వయంగా యుద్ధభూమిలో సైన్యాన్ని నడిపేవారిని కళావతి కావ్యం తెలుపుతోంది. యుద్ధంలో పరాజితులైనవారు అనేక అవమానాలను ఎదుర్కొనే వారని సంగేం వాఙ్మయం పేర్కొంటుంది.

**(బి) ఆర్థిక పరిస్థితులు:**

సంగం యుగ ప్రజల ముఖ్య వృత్తి వ్యవసాయం. పాలకులు నీటి వసతి కల్పించి వ్యవసాయాన్ని ప్రోత్సహించేవారు. భూమి సారవంతమై సస్యశ్యామలంగా ఉండేది. ప్రజలు కష్టించి పనిచేసేవారు. వరి, చెరుకు, పప్పు ధాన్యాలు, పండ్లు పండించే వారు. వ్యవసాయం తర్వాత చేపలు పట్టడం, వేటాడటం వారి ఇతర ప్రధాన వృత్తులు. నేత పరిశ్రమ, నౌకా పరిశ్రమ, ఆభరణాల పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందాయి. మధురై, పుహార్, వంజి, తొండి, ఉరయూర్ అనాటి ప్రధాన పట్టణాలు. ఈ యుగంలో స్వదేశీ వ్యాపారంతో పాటు విదేశీ వాణిజ్యం కూడా విస్తృతంగా జరిగేది. తమిళులకు సముద్రం పై ప్రయాణించడం, సముద్రం ద్వారా వ్యాపారాలు చేయడం వెన్నతో పెట్టిన విద్య.

రోమన్ సామ్రాజ్యంతో దక్షిణ భారతదేశం జరిపిన వ్యాపారాన్ని గురించి పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ గ్రంథం వర్ణిస్తుంది. కావేరి పట్టణం క్రాంగనూర్ ఆనాటి ప్రధాన రేవు పట్టణాలు. మిరియాలు, అల్లం, యాలుకలు, టేకు, నూలు బట్టలు, రాగి, సీసం, గాజు, తగరం ఎగుమతులు చెప్పుకోదగినవి. కోయంబత్తూరు, తిరువాన్కూర్, పుదుక్కోట జిల్లాలో అసంఖ్యాకంగా లభించిన రోమన్ బంగారు నాణాలు తమిళకం సాగించిన వాణిజ్యానికి నిదర్శనాలు.

**(సి) సాంఘిక పరిస్థితులు:**

ఈ యుగం నాటికి సమాజంలో వర్ణ వ్యవస్థ బలపడింది. పురనానూర్ కావ్యం తుడియన్, పాణన్, పరైయన్, కడంబన్ అనే చాతుర్వర్ణాలను పేర్కొంది. సంఘంలో బ్రాహ్మణులకు అత్యంత గౌరవ స్థానం ఇవ్వబడింది. నాటి బ్రాహ్మణులు వేదాద్యయనపరులు. వారు నిష్టగల జీవితాన్ని గడిపి, ఇతరులకు ఆదర్శ ప్రాయులయ్యారు. స్త్రీకి గౌరవ స్థానం ఉంది. స్త్రీలు ఆదర్శప్రాయులుగా, పతివ్రతలుగా ఉన్నత స్థానం సంపాదించుకొన్నారు. **అవ్వయ్యార్** నా చెల్లియార్లులు కవయిత్రులుగా రాణించారు. ఆర్య సంప్రదాయాల

ప్రవేశంతో వివాహ వ్యవస్థ క్లిష్టతరం అయ్యింది. వివాహాలు దర్మ శాస్త్రాలనుసారం జరిగేవి. నాటి సంగమ వాఙ్మయం 8 రకాల వివాహాలను పేర్కొంది. సహపంక్తి. భోజనాలు, వితంతు వివాహాలు లేవు. వితంతువుల జీవితం దుర్భరంగా ఉండేది. సతీసహగమనం అమల్లో ఉంది. నాటి సమాజంలో బానిసలుండేవారని తెలుస్తుంది. ప్రజలకు శకునాలు, జ్యోతిష్యం పై నమ్మకం ఉంది. చెడు జరగకుండా ఉండేందుకు పిల్లలకు తాయెత్తులు కట్టేవారు. దేవుళ్ళు మర్రిచెట్టుపై నివసిస్తారనే నమ్మకంతో దాన్ని పూజించే వారు. మొత్తంమీద తమిళ సమాజం విందులు, వినోదాలతో ఉల్లాసంగా ఉండేదని సంగం వాఙ్మయం వల్ల తెలుస్తుంది. ఈ కాలంలో సంగీత నాట్యకళలకు విశేషాదరణ లభించింది. మృదంగం, యాళి, విరళి. మొదలైన వాయిద్యాల పేర్లు నాటి వాఙ్మయంలో కనిపిస్తాయి.

**(డి) మతం :**

సంగం యుగం నాటికి దక్షిణ పదంలో వైదికమతం స్థిరపడింది. ప్రభువుల ఆదరణ ప్రోత్సాహం వల్ల ఆ మతం బలపడింది. రాజులు అనేక రకాల యజ్ఞయాగాలు నిర్వహించేవారు. సన్యాసాన్ని స్వీకరించిన వారికి సమాజంలో గౌరవ స్థానం ఉండేది. ప్రకృతి శక్తులతో పాటు శివుడు, మురగన్ (సుబ్రహ్మణ్యస్వామి), విష్ణువు ఆరాధించ బడ్డారు. మురుగన్ ను ప్రధాన దైవంగా ఆరాధించి, దేవాలయాలను నిర్మించినట్లు సంగం వాఙ్మయం పేర్కొంటుంది. మణిమేఖలై, శిలప్పాధికారంలో సరస్వతీదేవి, ఇంద్రుడి దేవాలయాల ప్రస్తావన ఉంది. పూహార్ లో ఇంద్రుడి కుమారుడైన కామన్ దేవాలయం ఉంది. మధురై, పూహార్ వద్ద కామన్, ఇంద్రుడు పేర ప్రతి సంవత్సరం ఉత్సవాలు జరిగేవి. దిక్పాలకులుగా ఇంద్రుడు, యముడు, వరుణుడు, సోముడు ప్రజల పూజలనందుకొన్నారు. పితృదేవతలకు పిండం పెట్టే ఆచారముంది. జైన బౌద్ధ మతాలు కూడా ఆదరించబడి వైదిక మతంతో సమానస్థాయిని పొందాయి.

తమిళ సారస్వతానికి జైన బౌద్ధ మతాచార్యులు అపారమైన కృషి చేశారు ప్రసిద్ధ నీతి కావ్యమైన కురళ్ రచయిత తిరువళ్లూవార్ జైనుడని ప్రతీతి. జీవక చింతామణి మరొక జైన గ్రంథం, సంగం సాహిత్యానికి మణిపూసలైన మణిమేఖలై, శిలప్పాధికారం బౌద్ధ మత గ్రంథాలు.

**(ఇ) సాహిత్యం:**

సంగం యుగం తమిళ వాఙ్మయ, సాహిత్యాలకు స్వర్ణయుగం సంఘం సాహిత్యంలో తొల్కప్పియం, ఎత్తుతోగై, పట్టుపట్టు, శిలప్పా ధిక్కారం, మణిమేఖలై, తిరుక్కురళ్ సాటిలేని మేటి గ్రంధాలు. అవి ఈ నాటికి తమిళదేశంలో ప్రజాదరణ పొందుతున్నాయి.

తొల్కప్పియం అనే తమిళ వ్యాకరణ గ్రంథాన్ని అగస్త్యమహాముని శిష్యుడైన తొల్కుప్పియార్ రచించాడు. ఇది తమిళ సాహిత్యంలో తొలి రచన. ఈ గ్రంథం నాటి సమాజం ఆచారాలలో గురించిన విలువైన

సమాచారాన్ని అందిస్తుంది. సంగం సాహిత్యంలో ఆణిముత్యం తిరుక్కురల్ కావ్యాన్ని తిరువళ్ళువార్ రాశాడు. దీనిని తమిళ దేశం బైబిల్ గా అభివర్ణిస్తారు. ఇది నాటి జీవన విధానాన్ని, నైతిక విలువలను ప్రతిబింబింప చేసే ఉత్తమ రచన. దీనిని దేశవిదేశాల్లోని అనేక భాషల్లోకి అనువదించడం జరిగింది. తిరుక్కురళ్ లో చిన్న చిన్న పద్యాలతో అనేక విషయాలు గురించి సూక్తులు ఉన్నాయి. నేటికీ తిరుక్కురళ్ లోని బోధనలను తమిళ ప్రజలు నిత్యం గుర్తు చేసుకుంటారు.

శిలప్పాధికారం, మణిమేఖలై జీవకచింతామణి తమిళ ఇతిహాసాలు. ఇందులో శిలప్పాధికారం అతి ప్రాచీనమైనది. ఇళంగో ఆదిగల్ దీని రచయిత. పూహార్ వర్తకుడైన కోవలన్, అతడి భార్య కణ్ణగిల విషాదాంత ప్రేమకావ్యం శిలప్పాధికారం.

శిలప్పాధికారానికి బౌద్ధ అనుబంధమే మణిమేఖలై. దీనిలో నాయకుల విరాగనులై బౌద్ధమతానికి మారతారు.

మధురైకి చెందిన దీనిని రచించాడు. మరో ఇతిహాసమైన జీవక చింతామణి తిరుతక్క దేవార్ సంస్కృతంలో రాశాడు. ఇది గొప్ప వైద్య గ్రంథం. కంబన్ రాసిన తమిళ రామాయణం తమిళజాతికి అత్యంత ప్రీతిపాత్రమైన కావ్యం. కంబన్ తన రామాయణాన్ని ఉత్తరాపథ వాల్మీకి రామాయణానికి భిన్నంగా రచించాడు. సొంత శైలిలో, ఊహలో అతడు తన రచన కొనసాగించాడు. కంబన్ రావణాసురుడిని నాయకుడిగాను, ఉత్తముడిగాను కీర్తించి. రాముడిని నిస్తేజుడుగాను, బలహీనుడి గాను చిత్రీకరించడం జరిగింది.

సంగం యుగం లో వైదికమతంతో పాటు జైన బౌద్ధ మతాలు కూడా తమిళ సారస్వత వికాసానికి కృషి చేశాయి.

**5.5 సారాంశము:** సంగంయుగం దాదాపు క్రీస్తు పూర్వం 300 నుండి క్రీశ 300 మధ్యకాలానికి చెందింది. చోళ, చేర, పాండ్య రాజ్యాలు తమిళకంను పాలించాయి. సంగం అంటే పరిషత్ లేదా సమావేశం అని అర్థం. ప్రాచీన కాలంలో తమిళనాడులో మూడు కవి పండితుల సమావేశాలు జరిగాయి. అందులో విశేష ఆదరణ పొందిన సాహిత్య సృష్టి జరిగింది. సంగం సాహిత్యం ద్వారా ఆనాటి పరిస్థితులు తెలుసుకొనేందుకు వీలవుతుంది.

5.6 ప్రశ్నలు:

1. సంగం యుగం రాజకీయ చరిత్రను పేర్కొనండి?
2. సంగం సాహిత్యం పై వ్యాసం రాయండి.?
3. సంగం యుగం కాలం నాటి సాంఘిక ఆర్థిక మత పరిస్థితులను తెలియజేయండి?

5.7 ఉపయుక్త గ్రంథాలుః

ఉపయుక్త గ్రంథాలు

1. Agnihorti V.K - India History and Culture

2. Nilakanta Sastry K.A - A History of South India

3. Sen S.N - Ancient Indian History and Civilization

4. Yazdani - Early History of the Deccan

డా.డి.వెంకటేశ్వరరెడ్డి

ఖండం: 3

పాఠము: 1 గుప్తులు

(తొలిగుప్తులు రాజ్యస్థాపన )

1. విషయ క్రమం

2. లక్ష్యాలు

3. పరిచయం

4. ఆధారాలు:

4.1 సాహిత్య ఆధారాలు

4.2 పురావస్తు ఆధారాలు

5. రాజకీయ చరిత్ర- చర్చ:

5.1 వంశాను క్రమణిక

5.2 తొలి రాజులు:

5.2.1 మొదటి చంద్ర గుప్తుడు

5.2.1.2 మహారాజు అనే బిరుదును పొందుట

5.2.1.2 కుమారదేవిని వివాహమాడుట

5.2.1.3 రాజ్య విస్తరణ

5.2.1.4 మరణం

5.2.2 సముద్రగుప్తుడు:

5.2.2.1 దండయాత్రలు

5.2.2.2 విదేశీ రాజులతో సంబంధాలు

5.2.2.3 సరిహద్దు రాజ్యాలు

5.2.2.4 గొప్పతనం- అంచనా

5.2.3 రామ గుప్తుడు

6 సారాంశము

7. మాదిరి ప్రశ్నలు

8. ఉపయుక్త గ్రంధాలు

**2. లక్ష్యాలు:**

- గుప్త సామ్రాజ్యం స్థాపించబడిన విధము తెలుసుకొనుట
- తొలి గుప్త రాజుల స్థాపన, విస్తరణ, కార్యక్రమం తెలుసుకొనుట

**3. పరిచయం:**

మౌర్య సామ్రాజ్య పతనానంతరము ఉత్తర భారతదేశంలో కుషాణులు, దక్షిణ భారతదేశంలో శాతవాహనులు రాజ్యాలు స్థాపించారు. వీరు వారి వారి ప్రాంతాలలో రాజకీయ ఐకమత్యమును స్థాపించటమే కాక ఆర్థిక స్వావలంబన సాధించి రోమ్ మొదలగు విదేశాలలో వర్తక వ్యాపారాలు కొనసాగించిరి. క్రీస్తు శకం 3 వ శతాబ్దం నాటికి హుణుల దండయాత్రలతో రోమ్, కనిష్కులు తరువాత కుషాణ సామ్రాజ్యం పతనం చెందటంతో ఉత్తరభారతదేశంలో గుప్తుల రాజ్యము స్థాపించగలగారు. గుప్తులు వైశ్య వర్ణానికి చెందిన వారు. ధర్మశాస్త్రాలు అన్ని వర్ణాల వారికి భిన్న రకాల పేర్లను సూచించాయి. బ్రాహ్మణ వర్ణం వారిని "శ్రమణులు" (పవిత్రమైన) అని క్షత్రియ వర్ణం వారిని వర్మ (బాజబలం కలిగినవాడు) అని, వైశ్యం వర్ణం వారిని "గుప్త" (దాచుకోగలిగిన రక్షింపబడు) అని, శూద్రవర్ణం వారిని దాస అనే పేర్లను సూచించాయి. ఈ విధంగా గుప్తులు అనగా వైశ్య వర్ణములకు చెందినవారిని భావించవచ్చు. మౌర్యుల వలె గుప్తులు కూడా విశాల రాజ్యాన్ని స్థాపించిన వీరు, ప్రధానంగా క్రీస్తుశకం 335 455 వరకు ఉత్తర భారత దేశంలో రాజకీయ ఐక్యత సాధించిరి. గుప్తులు క్రీస్తుశకం మూడవ శతాబ్దం కంతా ఉత్తరప్రదేశ్ బీహార్ ప్రాంతాలకు రాజ్యాన్ని విస్తరింపచేసిరి. గుప్తులకు సంబంధించి బీహార్ కన్నా ఉత్తరప్రదేశ్ ముఖ్యమైన ప్రాంతము. గుప్త తొలి రాజులకు సంబంధించిన నాణెములు మరియు

శాసనములు ఉత్తరప్రదేశ్లో విస్తారంగా లభించినాయి. కొంతమంది గుప్త రాజులు, సామంతులు మరియు కొంతమంది వ్యక్తుల శాసనములు మధ్యప్రదేశ్లో లభించిన గుప్త రాజులు మాత్రం ప్రయాగ కేంద్రాలుగా (ఉత్తరప్రదేశ్) తమ రాజ్యాన్ని నలుదిక్కుల వ్యాపించి వ్యాపింపజేసారు. గుప్తుల కాలం భారత దేశ చరిత్రలో ఒక నూతన అధ్యాయం గా చెప్పవచ్చు

**4. ఆధారాలుః**

గుప్తులకు సంబంధించి ఆధారాలు విశేషంగా లభించాయి. ఈ ఆధారాలను రెండు రకాలుగా చెప్పవచ్చు

(ఎ)సాహిత్య ఆధారాలు

(బి) పురావస్తు ఆధారాలు

గుప్తుల చరిత్రకు ఆధారములు

సాహిత్య ఆధారాలు

పురావస్తు ఆధారాలు

దేశీయ, విదేశీ, శాసనాలు, నాణెలు, కట్టడాలు

పురాణాలు, విశాఖదత్తుని ముద్రారాక్షసము, బాణుని హర్షచరిత్ర, ఫాహియాన్ రచనలు

అలబాబాద్ ప్రశస్తి, మెహరౌల్లి ఇనుపస్తంభ శాసనాలు,

సముద్రగుప్తుని, రెండువ చంద్రగుప్తుని, బంగారు, రాగి, వెండి నాణెములు

బెనారస్, మధుర కట్టడాలు, అజంతా, ఎల్లోరా గుహాలు

**4.1 సాహిత్య ఆధారములుః**

**పురాణాలుః** పురాణాలు ఇచ్చే సమాచారం గుప్తుల కాలానికి చాలా విలువైనది. కొంతమంది చరిత్రకారులు పురాణాల అధికారికతను అనుమానించినా గుప్తుల రాజకీయ చరిత్రను పురాణాలు బాగా వివరిస్తున్నాయి. ముఖ్యంగా వాయు పురాణం గుప్తుల రాజ్యవిస్తరణ గురించి ఈవిధంగా తెలియజేస్తుంది

**శ్లో : అనుగంగ ప్రయాగంచ సాకేతం మగధాస్థధా|**

**ఏతాని జనపదాని సర్వాణి మోక్షయాయంతీ గుప్తవంశజా. |**

**విశాఖదత్తుని ముద్రారాక్షసం:** ఈగ్రంథం ముఖ్యంగా రెండవ చంద్రగుప్తుడు లేక చంద్రగుప్త విక్రమాదిత్యుడు సింహాసనం అధిష్టించునప్పటి రాజకీయ విషయాలను వివరిస్తుంది. అంతేకాక ఆ కాలంలో వైదిక మత పునర్జీవనము, గుప్తుల మత సామరస్య విధానం గురించిన సమాచారం తెలియజేస్తుంది.

**దేవి చంద్రగుప్తనం:** రెండవ చంద్రగుప్త విక్రమాదిత్యుడు తన అన్న అయిన రామగుప్తుని వధించి, వదిన అయిన కుమార దేవిని వివాహం చేసుకున్న సంఘటనలను ఈగ్రంథం తెలియజేస్తోంది

**బాణుని హర్షచరిత్ర:** బాణుని హర్షచరిత్ర ఎక్కువ భాగము హర్షవర్ధనుని గురించి తెలియజేసినప్పటికీ చివరి గుప్తరాజైన స్కందగుప్తుడు, బుధగుప్తుడు, పురుగుప్తుడు మొదలైన వారిని గురించి కొంత విషయాన్ని అందిస్తున్నది.

**పాహియాన్ రచనలు:** పాహియాన్ అనే చైనా యాత్రికుడు భారతదేశాన్ని గుప్తుల కాలంలో రెండవ చంద్రగుప్తుని కాలంలో సందర్శించాడు. ఇతడు క్రీస్తు శకం 405 -411 వరకు సందర్శించి ఆనాటి రాజకీయ, ఆర్థిక, సాంఘిక, మత, సాంస్కృతిక విషయాలను తెలియజేయడం జరిగింది. గుప్తుల పరిపాలన విధానం, పాటలీపుత్ర నగర వర్ణనను తెలియజేస్తున్నాయి.

**4.2 పురావస్తు ఆధారాలు:**

**శాసనాలు:** గుప్తుల చరిత్ర తెలుసుకొనుటకు శాసనములు చాలా ముఖ్య పాత్రను పోషిస్తాయి. ఉదాహరణ అలహాబాద్ స్తంభ శాసనం. ఇది అలహాబాద్ కోటలో ఉన్న స్తంభ శాసనం. దీనిపై సముద్రగుప్తుడు తన ఆస్థాన కవి అయిన హరిసేనుడు సముద్రగుప్తుని కి సంబంధించిన విజయాలను తెలియజేస్తుంది. సముద్రగుప్తుడు ఉత్తర భారతదేశంలో తొమ్మిది మంది రాజులను, దక్షిణ భారతదేశంలో 11 మంది రాజులను, ఓడించినట్లు పేర్కొన్నారు. అంతేకాక సరిహద్దు రాజ్యాలలో వున్న ఆటవిక తెగలు గురించి కూడా తెలుపుతుంది. ఇదేకాక ఢిల్లీలోని మెహారౌలి శాసనాలును చంద్రగుప్తుడు సింధూ నది ప్రాంతంలోని రాజ్యాలను, తూర్పున బెంగాల్ ప్రాంతాలను జయించినట్లు తెలుపుతుంది. ఇవేకాక ఉదయగిరి, సాంచీ, భిత్రి శాసనాలు గుప్తుల పరిపాలన విషయాలను తెలియజేస్తాయి.

**నాణేలు:** గుప్తుల కాలానికి సంబంధించిన నాణేలు కీలకమైన ఆధారాలుగా ఉపయోగపడుతున్నాయి. గుప్త రాజులందరు నాణేలను ముద్రించారు, బంగారు, వెండి, రాగి మొదలైనవి ఈ కాలపు నాణేలు. ఈ నాణాల వల్ల సముద్రగుప్తుడు గొప్ప యుద్ధవీరుడు అని, అతనికి పరమభిట్టారక అనే బిరుదు ఉన్నట్లు తెలుస్తుంది. గుప్తుల

నాణెలు ముఖ్యంగా ఆర్థిక విషయాలతో పాటు, మత, సాంస్కృతిక విషయాలు, అవి దొరికిన ప్రాంతాలను బట్టి వారి రాజ్య విస్తరణ తెలుస్తుంది.

**ముద్రలు:** ఉత్తరప్రదేశ్ లోని ముజఫర్ నగర్ ప్రాంతంలో ముద్రలు ఎక్కువగా లభించాయి. ఈముద్రలు గుప్తుల స్థానిక, ప్రాంతీయ ప్రభుత్వాలకు సంబంధించిన వివరాలను తెలియజేస్తున్నాయి.

**వాస్తు నిర్మాణాలు:** నలంద, మధుర బెనారస్ మొదలగు ప్రాంతాలలో గుప్తులు శిల్పకళా విషయాలు విష్ణువు, శివుడు, దుర్గ, గణపతి, బుద్ధుడు మొదలగు దేవతా విగ్రహాలు వారికి సంబంధించిన దేవాలయాలు, వారి వాస్తు నిర్మాణ కౌశల్యమును తెలుపుతున్నాయి. అదే విధంగా అజంతా ఎల్లోరాలోని గుహలలోని చిత్రాలు వారి చిత్రలేఖనం సౌందర్యమును వివరిస్తున్నాయి.

ఈవిధంగా గుప్తుల కాలం నాటి ఆధారాలు విశేషంగా లభ్యమవుతూ అనేక విషయాలను తెలియజేస్తున్నాయి.

**5. రాజకీయ చరిత్ర- చర్చ:**

గుప్తులు ఎవరు? ఎలా వచ్చారు? అనే అంశంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి

**డా|| రాయ్ చౌదరి గుప్తులు - బ్రాహ్మణులు అని**

**డా|| యస్. చటోపాధ్యాయ - క్షత్రియులు అని**

**డా|| ఎ.ఎ. స్ అల్టీకర్ - వైశ్యులు అని**

**డా|| కే.పి.జయస్వాల్ - శుద్రులు అని**

వారికి లభించిన కౌముది మహోత్సవం విష్ణు పురాణం మొదలైన సాహిత్య ఆధారాలను బట్టి వివరిస్తున్నారు. ఆధునికి చరిత్రకారులైన ప్రొఫెసర్ రొమోలా థాఫర్ ప్రకారం గుప్తులు ఒక సంపన్న భాగస్వామి కుటుంబానికి చెందినవారు. క్రమక్రమంగా మగధ ప్రాంతంలో రాజకీయ అధికారాన్ని వృద్ధి చేసుకున్నారు. చరిత్రకారులలో వారి ప్రాంతంపై కూడా ఏకాభిప్రాయం లేదు.

**డా|| కే.పి.జయస్వాల్** "కౌముది మహోత్సవం" అనే గ్రంథం ప్రకారం గుప్తులు కౌశాంబి ప్రాంతానికి చెందిన వారని అభిప్రాయపడ్డారు. అయితే దీనిని చాలా మంది విమర్శించారు.

**డా|| D.C గంగూలి, డాక్టర్ R.C మజుందార్** మొదలగు వారు చైనా యాత్రికుడైన ఇత్సింగ్ రచనల ఆధారంగా వీరు బెంగాల్ ప్రాంతానికి చెందిన వారని పేర్కొన్నారు.

**డా|| ముఖర్జీ, అయ్యంగార్** మొదలైనవారు పురాణాల ఆధారంగా గుప్తులు తూర్పు ఉత్తర ప్రదేశ్ లేక మగధ ప్రాంతవాసులని పేర్కొన్నారు.

గుప్తులు కుషాణుల సామంతులుగా ఉంటూ తూర్పు ఉత్తర ప్రదేశ్ ప్రాంతం నుండి అధికారంలోకి వచ్చారు. ఉత్తరప్రదేశ్, బీహార్ ప్రాంతాలలోని అనేక ప్రాంతాలలో కుషాణుల ఆధారాలైన ట్రీజర్లు, బూట్లు, గుర్రపుజీన్లు, నాడాలు మొదలగునవి లభించినాయి. కుషాణులు అంతకుముందు యుద్ధరంగం లో వాడుకొన్న ఏనుగులు, రథాలు మొదలగు వాటికి ప్రాధాన్యత తొలగిపోయి, క్రమక్రమంగా అశ్వాలు, వాటికి సంబంధించిన పరికరాలకు ప్రాముఖ్యత పెరిగింది. అశ్వికులు వారి వేషధారణ యుద్ధ ప్రక్రియలో వేగాన్ని పెంచింది. దీనినే తర్వాత వచ్చిన గుప్తులు కొనసాగించారు. అందువల్లే గుప్తుల నాణేలపై గుర్రాల కు సంబంధించిన బొమ్మలు మొదలగునవి ముద్రించుకున్నారు. కుషాణులు ఉత్తరప్రదేశ్, బీహార్ ప్రాంతాలు మొదలగు సారవంతమైన ప్రాంతాలను ఉపయోగించుకున్నారు. దీనికితోడు మధ్య భారతదేశం, దక్షిణ బీహార్ లోని ఇనుప నిక్షేపాలను ఉపయోగించుకున్నారు. ఈ ఆర్థికవనరులువల్ల వీరు కూడా రోం లాక్ బైజాంటిన్ సామ్రాజ్యంతో వర్తక వ్యాపారాలు కొనసాగించారు. ఇటువంటి సహజ వనరులు పుష్కలంగా లభించే ప్రాంతాలైన అనుగంగ, ప్రయాగ, మరియు సాకేత, మగధలలో అధికారాన్ని నెలకొల్పారు. కుషాణులు క్రీస్తుపూర్వం 230 కంతా పతనం చెందడంతో తాత్కాలికంగా ఆఘికారాన్ని చేపట్టారు. క్రీ.శ 230-250 వరకు మురందరులు పరిపాలించారు. 25 సంవత్సరాలు తర్వాత వీరిని ఓడించి గుప్తులు క్రీ.శ. 275లో తమ అధికారాన్ని నెలకొల్పినారు.

**వంశాను క్రమణిక :**

**గుప్త వంశం**

| | | |
|---|---|---|
| శ్రీ గుప్తుడు | - | క్రీస్తు శకం 275 320 |
| ఘటోత్కచుడు | - | తొలి రాజులు |
| మొదటి చంద్రగుప్తుడు | - | క్రీస్తుశకం 325 335 |
| సముద్రగుప్తుడు | - | క్రీస్తుశకం 335 -375 |
| రామ గుప్తుడు | - | క్రీస్తుశకం 375- 380 |
| రెండవ చంద్రగుప్తుడు | - | క్రీస్తుశకం 380- 414 |
| కూమార గుప్తుడు | - | క్రీస్తుశకం 414- 455 |

| తొలిగుప్తులు రాజ్యస్థాపన | | | చరిత్ర |
|---|---|---|---|
| స్కందగుప్తుడు | - | క్రీస్తుశకం 455 467 | బలమైన రాజులు |
| పురు గుప్తుడు | - | క్రీస్తుశకం 467- 473 | |
| రెండవ కుమార గుప్తుడు | - | క్రీస్తుశకం 473- 476 | |
| బుధ గుప్తుడు | - | క్రీస్తుశకం 476- 496 | |
| వినయ గుప్తుడు | - | క్రీస్తుశకం 496- 510 | |
| మూడవ కుమార గుప్తుడు | - | క్రీస్తుశకం 510- 544 | |
| విష్ణు గుప్తుడు | - | క్రీస్తుశకం 544- 550 | బలహీన రాజులు |

**5.2 తొలి రాజులు:** శ్రీగుప్తుడు గుప్త వంశ స్థాపకుడిగా పేర్కొనటం జరిగింది. పురాణాలలో గుప్తులు, సాకేత, మగధ, ప్రయాగ మొదలైన ప్రాంతాలకు అధికారులైనట్లు పేర్కొనబడింది. శ్రీ గుప్తుడు 275- 300 వరకూ, ఘటోత్కచుడు క్రీస్తు శకం 300 320 వరకు పాలించినట్లు తెలుస్తోంది. ఘటోత్కచుని తర్వాత క్రీస్తుశకం 320 లో మొదటి చంద్ర గుప్తుడు స్వతంత్రరాజ్యాన్ని స్థాపించినట్లు తెలుస్తోంది.

**5.2.1 మొదటి చంద్రగుప్తుడు:** మొదటి చంద్రగుప్తుడు స్వతంత్ర గుప్త రాజులలో ప్రథముడు మహా రాజాధిరాజు అని బిరుదు వహించిన మొదటి గుప్త రాజు. అంతకుముందున్న గుప్త రాజులు మహారాజు అని బిరుదు మాత్రమే వహించారు. దీనినిబట్టి ఇతడు వారి పూర్వీకుల కంటే గొప్పవాడు అని తెలుస్తుంది. ఇతని కాలంలో జరిగిన ముఖ్య సంఘటనలు.

**5.2.1.1 మహా రాజాధిరాజు అని బిరుదువహించుట:** మొదటి చంద్రగుప్తుని కాలానికి చెందిన శాసనములు, నాణేలు ఇతని గొప్పతనాన్ని తెలియజేస్తున్నాయి. వాస్తవానికి ఇతడే గుప్త సామ్రాజ్య స్థాపకుడని, గుప్త రాజ్య విస్తరణకు కారకుడని వివరిస్తూ దీనిని ఇతడు వివాహాల ద్వారా, యుద్ధాల ద్వారా గుప్త రాజ్యవిస్తరణ గావించాడని అందువల్లే మహా రాజాధిరాజు అనే బిరుదు భావించినట్లు ఆధారాలు తెలుస్తున్నాయి.

**5.2.1.2 కుమార దేవిని వివాహమాడుట:** మొదటి చంద్రగుప్తుడు కుమారదేవిని వివాహమాడటం అతని దౌత్యనీతికి నిదర్శనం. గుప్తులు, వైశ్యులు. వీరు క్షత్రియ వర్ణ ధర్మాన్ని అనగా పరిపాలనాధికారాన్ని చేపట్టవలెనన్న వారికి క్షత్రియ వర్ణ మద్దతు అవసరం. అందువల్ల క్షత్రియులైన లిచ్ఛవీ రాకుమార్తె కుమార దేవిని వివాహం చేసుకోవడంతో వైశ్య వర్ణానికి క్షత్రియ మద్దతు లభించినట్లయింది. మొదటి చంద్రగుప్తునికి

సంబంధించిన ఒక బంగారు నాణెములో ఒకవైపు చంద్రగుప్తుడు, కుమారిదేవి మరొకవైపు లిచ్ఛవీ అని పేర్కొనబడింది. అంతేకాక సముద్రగుప్తుడు జారీచేసిన శాసనములో సముద్రగుప్తుడు **లిచ్ఛావీ దౌహిత్ర** అని పేర్కొన్నారు.

ఈ వివాహము తో మొదటి చంద్రగుప్తుడు క్షత్రియవర్ణముతో గుర్తింపు, మద్దతు పొందడంలో సఫలీకృతుడయ్యాడు. మగధ చుట్టుప్రక్క రాజ్యాలలో ఒక గొప్ప రాజవంశముగా రూపొందించినాడు. **డా|| V.A స్మిత్**

**5.2.1.3 రాజ్య విస్తరణః** మొదటి చంద్రగుప్తుడు ఎటువంటి యుద్ధాలు నిర్వహించినట్లు ఆధారాలు లభించలేదు. అయితే ఇతని కాలంలో గుప్తరాజ్యము ఈనాటి ఉత్తర ప్రదేశ్ బీహార్ ప్రాంతాలు మొదలగునవి కుమారదేవిని వివాహం ఆడిన తర్వాత కలిసి పోయినాయి. ఒక విధంగా ఇతని రాజ్యంలో నేటి అయోధ్య, బీహార్, తిర్హుత్ ప్రయాగ మరియు మగధలు కలిసి ఉన్నాయని చెప్పవచ్చు. పురాణాలు మొదటి చంద్రగుప్తుని రాజ్యవిస్తరణ గురించి ఈ విధంగా పేర్కొంటున్నాయి.

**శ్లో|| అనుగంగ ప్రయాగంచ సాంకేతం మగధం స్థత|**

**ఏతాని జనపదం సర్వం భోక్ష్యంతే గుప్తవంశజ|| విష్ణుపురాణం**

**5.2. 1. 4 మరణంః**

మొదటి చంద్రగుప్తుని మరణంపై కూడా చరిత్రకారుల మధ్య ఏకాభిప్రాయం లేదు. ఇతడు క్రీస్తు శకం 335 లో మరణించినట్లు ఎక్కువ మంది అభిప్రాయం. ఇతడు క్రీ.శ. 320లో సింహాసనం అధిష్టంచటంతో గుప్తుల యుగం ప్రారంభంగా భావించబడింది.

**5.2.2 సముద్రగుప్తుడుః**

గుప్త వంశంలోనే ఒక గొప్ప యోధుడు సముద్రగుప్తుడు. ఇతడు క్రీస్తు శకం 335 లో అధికారానికి వచ్చినట్లు తెలుస్తుంది. ఒక జావా సాహిత్యం గ్రంథం ప్రకారం గా ఇతడు "ఆర్య -మంజు-శ్రీ- మూల కల్ప" మరియు "తాంత్రిక మండక" అని పిలువబడినట్లు తెలుస్తోంది. హుయాన్ త్సాంగ్ అనే చైనా యాత్రికుడి ప్రకారంగా శ్రీలంక రాజైన శ్రీ మేఘవర్మ బుద్ధగయలో శ్రీలంక బౌద్ధ భిక్షువులు కొరకు ఒక విహారాన్ని నిర్మించటానికి అనుమతి కోరినట్లు తెలుస్తోంది. వీటిని బట్టి సముద్రగుప్తుడు ఒక గొప్ప యోధుడు అని అర్థం అవుతున్నది. హరిసేనుడు రచించిన "అలహాబాద్ ప్రశస్తి" గూడా ఇతని గొప్పతనాన్ని వివరిస్తుంది. ఈ స్తంభ శాసనంలో పైభాగం అశోకుడు, అతని శాంతి సందేశం తెలుపు తుండగా, క్రిందిభాగంలో సముద్రగుప్తుడు అతని యుద్ధ విజయాలు తెలుస్తున్నాయి.

### 5.2.2.1 సముద్రగుప్తుని దండయాత్రలు:

సముద్రగుప్తుడి కంటే ముందు కచుడు అనే రాజు కొంత కాలం పరిపాలించినట్లు కొన్ని నాణాలు పేర్కొంటున్నాయి. అయితే మొదటి చంద్రగుప్తుడు సముద్రగుప్తుడిని తన వారసుడిగా ప్రకటించినట్లు అలహాబాద్ ప్రశస్తి పేర్కొంటున్నది. ఈ ప్రశస్తి ప్రకారంగా:

మొదట చంద్రగుప్తుడు నిండు సభలో ఉద్వేగానికి గురవుతు ఆనందభాష్పాలతో తన కొడుకును కౌగిలించుకుంటు ఈ విధంగా అన్నాడు. నీ భుజబలముతో ఈ ప్రపంచాన్ని పరిపాలించు. ఈ సందర్భంగా సభకు విచ్చేసిన సభ్యులందరికీ సంతోషం కలిగించగా, ఇతని బంధువు వర్గానికి మాత్రం ఖేదంగా తోచింది.

దీనిని బట్టి మొదటి చంద్రగుప్తుని తరువాత గుప్తరాజ్య సింహాసనాన్ని అధిష్టించినది. సముద్రగుప్తుడే కచుడు అనేది బహుశా సముద్రగుప్తుడు అసలు పేరు అయి ఉండవచ్చు.

సముద్రగుప్తుడు గొప్ప విజేత. ఇతనిని V.A స్మిత్ ఇండియన్ నెపోలియన్ గా వర్ణించాడు. ఇది సమంజసం కాదు. ఎందుకనగా చరిత్ర కాలమానానికి సంబంధించినది. కాలమాన ప్రకారం గా సముద్రగుప్తుడు క్రీస్తుశకం 4వ శతాబ్దానికి చెందినవాడు. నెపోలియన్ క్రీస్తుశకం 18వ శతాబ్దానికి చెందినవాడు. ముందు వచ్చిన సముద్రగుప్తునికి తరువాత వచ్చిన నెపోలియన్ పేరుతో బిరుదు పెట్టడం సరియైనది కాదు. వాస్తవానికి ఐరోపా ఖండానికి చెందిన నెపోలియన్ కు సముద్రగుప్తుని పేరుతో బిరుదులివ్వాలి. "ఐరోపా సముద్రగుప్త" లేక "ఫ్రాన్స్ సముద్రగుప్త" అంతేకాదు, సముద్రగుప్తుడు ఓటమి ఎరుగని వీరుడు నెపోలియన్ అనేక పర్యాయాలు ఓడిపోయారు. ఈ విధంగా వర్ణించడానికి కారణం V.A స్మిత్ వలసవాద సామ్రాజ్యవాద చరిత్రకారుడు కావడమే.

సముద్రగుప్తుడు భారతదేశ రాజకీయ ఐక్యతను లక్ష్యంగా పెట్టుకుని తనను తాను సామ్రాట్ లేక ఏకఛత్రాధిపతిగా రూపొందించుకున్నారు.

**డాక్టర్ హెచ్. సి రాయ్ చౌదరి**

సముద్రగుప్తుడు అనేక దండయాత్రలు చేసి ఎంతో మంది రాజులను ఓడించి రాజకీయ ఐక్యతను సాధించిన రాజు అతడి దండయాత్రలను ఈ విధంగా వర్గీకరించవచ్చు.

1. **అర్యావర్త దండయాత్రలు**
2. **దక్షిణ దేశ దండయాత్రలు**
3. **ఆటవిక రాజ్యాల దండయాత్రలు**

**4. సరిహద్దు రాజ్యాల దండయాత్రలు**

**5. రిపబ్లిక్ రాజ్యాలపై దండయాత్రలు**

ఈ దండయాత్రలనన్నింటిని పరిశీలిస్తే సముద్రగుప్తుడు అన్నింటిపై ఒకే లక్ష్యంతో వ్యూహంతో వెళ్లలేదు. కొన్ని రాజ్యాలను ఓడించి ఆక్రమిస్తే మరి కొన్నింటిని ఓడించి తన బలమును తెలియచేసివదిలివేయగా ఇంకొన్నింటిని ఓడించి కప్పం వసూలు చేసి సామంత రాజ్యాలుగా చేసుకున్నాడు. సముద్రగుప్తుడు ఈనాటి అగ్రరాజ్యాల వ్యూహాలను అనాడే అమలు చేసినట్లు తెలుస్తోంది. అంత గొప్ప వ్యూహకర్త మేధావి సముద్రగుప్తుడు.

**1. ఆర్యా వర్త దండయాత్రలు:** ఈ దండయాత్రలలో సముద్రగుప్తుడు వింధ్య పర్వతాలకు ఉత్తరాన, హిమాలయ పర్వతాలకు దక్షిణాన వున్న ఆర్యావర్త ప్రాంతంపై దండయాత్ర చేయుటకు ప్రధాన కారణం అతి సారవంతమైన వ్యవసాయ రంగమైన ప్రాంతాన్ని తమ ఆధీనంలో ఉంచుకునుట. ఈ వ్యూహంలో 9 మంది రాజులను ఓడించి, వారి రాజ్యాలను తన రాజ్యంలో కలుపుకున్నట్లు అలహాబాద్ ప్రశస్తి తెలుపుతుంది. ఆర్యావర్తము లో ఓడిపోయిన రాజులు

1. రుద్రదేవుడు
2 మిధిల
3 నాగదత్త
4. చంద్రవర్మ
5. గణపతి నాగ
6. నాగ సేన
7. అచ్యుత
8. నంది
9. బాలవర్మ

ఈవిధంగా ఉత్తర భారతదేశ ప్రాంతంలో దిగ్విజయ విధానాన్ని అనుసరించాడు.

**2. దక్షిణ దేశ దండయాత్రలు:**

దక్షిణ దేశ దండయాత్రలలో సముద్రగుప్తుడు "ధర్మవిజయ" సూత్రాన్ని అనుసరించాడు. ఈ దండయాత్రలో ఇతర మూడు పద్ధతులను పాటించారు.

(ఎ) గ్రహణ (శత్రువులను లోబరచుకోవడం)

(బి) మోక్ష (విమోచన యివ్వటం)

(సి) అను గ్రహ (దయతో వదిలివేయడం)

ఈ విధంగా ఆలోచించి సముద్రగుప్తుడు దక్షిణ భారతదేశంపై దండెత్తి కోస్తా తీరం వెంబడి 12 మంది రాజులను ఓడించారు. అలహాబాద్ ప్రశస్తి ప్రకారం వీరి వివరాలు:

1. కోసల రాజు - మహేంద్ర
2. వ్యాఘ్రరాజు - మహా కాంతార
3. కురాలరాజు - మంతరాజు
4. పిఠాపురం - మహేంద్రగిరి
5. కొత్తూరు - స్వామి దత్త
6. ఎరండపల్లి - దమన
7. కంచి - విష్ణు గోపుడు
8. అవముక్తి - నీలరాజు
9. వేంగి - హస్తి వర్మ
10. పాలక్క - ఉగ్రసేన
11. దేవరాష్ట్ర - కుబేర
12. కుస్థాలపురం - ధనుంజయ

వీరందరిని ఓడించి వదలివేసి వారి రాజ్యాల నుండి కప్పం వసూలు చేశాడు. వీరిని వదిలివేయడానికి కారణం సముద్రగుప్తుడు ఉత్తరదేశ రాజు. తాను వీరిని ఓడించి ఆక్రమించి తన రాజ్యానికి వెళ్ళిపోతే వీరు

తిరుగుబాట్లు చేస్తే అణచి వేయడానికి తాను తిరిగి రావాల్సి వస్తుంది. ఆచరణలో ఇది కష్టసాధ్యం. అందువల్ల వీరిని వదిలివేసి వారి రాజ్యాలను వారికి ఇచ్చి వేసి, తన అధికారాన్ని అంగీకరించి కప్పం తీసుకోవటం అనే దౌత్యపరమైన ఆలోచనతో తన అధికారాన్ని పటిష్ఠం చేసుకున్నాడు.

**3. ఆటవిక రాజ్యాలపై దండయాత్ర:**

ఆటవిక రాజ్యాలు 18. ఇవి ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్ జిల్లా నుండి మధ్యప్రదేశ్ లోని జబ్బల్ పూర్ వరకు అరణ్య ప్రాంతంలో ఉన్న తెగ రాజులు. వాస్తవానికి ఈ 18 తెగరాజ్యాల వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు. అయితే ఈ తెగరాజ్యాలు ఆర్యావర్త ప్రాంతంపై దాడులు చేయకుండా, తాను దక్షిణ భారతదేశానికి వెళ్ళటానికి ఈరాజ్యాలగుండా వెళ్ళటానికి అనువుగా ఉంటుంది. అందువల్ల 18 తెగ రాజ్యాలను ఓడించి, తన బలం చూపించి వదిలివేశాడు.

**4. సరిహద్దు రాజ్యాలు:** సరిహద్దు రాజ్యాలను లోబరుచుకోనిదే తన రాజ్య సమగ్రతకు, పరిరక్షణకు క్షేమంగా ఉండదని ఆలోచించి సరిహద్దు రాజ్యాలపై దండెత్తి, వారిని ఓడించెను. అలహాబాద్ ప్రశస్తిలోని 12వ వరుసలో ఈ సరిహద్దు రాజుల గురించి పేర్కొనడం జరిగింది.

ఇవి:

a) సమతత - బెంగాల్ దక్షిణ తూర్పు ప్రాంతం

b) దేవక - అస్సాంలోని నీగాంగ్ ప్రాంతం

c) కామరూప - పశ్చిమ అస్సాం

d) నేపాల్ - నేటి నేపాల్ దేశము

e) కర్తార్ పూర్ - జలంధర్ ప్రాంతం

**5. గణతంత్ర రాజ్యాల పై దండయాత్ర:**

సముద్రగుప్తుడు పశ్చిమ భారతదేశంలో ఉన్న తొమ్మిది రాజ్యాల పై దండెత్తి, వారిని ఓడించెను. ఓడిపోయిన రాజ్యాలు:

1) **మాళవులు**

2) **అర్జునాయనులు**

3) **యౌధేయులు**

4) **మద్రికులు**

5) **అభిరులు**

6) **ప్రర్జునులు**

7) **శనకానికులు**

8) **కకులు**

9) **ఖరపరికులు**

ఈ విధంగా అనేక రకాలైన విధానాలను అనుసరించి, దాదాపు భారతదేశంలో ఎక్కువ ప్రాంతాన్ని జయించి తన ఆధీనంలోకి తెచ్చుకొని అశ్వమేధయాగం చేసి ముగించాడు.

**విదేశీ రాజ్యాలతో సంబంధాలుః**

సముద్రగుప్తుడు విజయాలు చూసి అభిమానించిన విదేశీరాజులు, తనతో స్నేహసంబంధాలు కొరకు ఆసక్తి చూపినారు. కుషాణులు, శకరాజులు, శ్రీలంక రాజులూ సముద్రగుప్తునికి అనేక బహుమానాలు, కానుకలు ఇచ్చి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఉదాహరణకు శ్రీలంక రాజైన మేఘ వర్మ గయలో శ్రీలంక బౌద్ధ భిక్షువుల కొరకు విహారం నిర్మించటానికి అనుమతి కొరకు తన దూతను కానుకలు ఇచ్చి పంపినట్లు తెలుస్తోంది.

**5.2.2.3 సముద్ర గుప్తుని రాజ్య సరిహద్దులుః**

సముద్రగుప్తుని రాజ్య సరిహద్దులు ఉత్తరాన హిమాలయ ప్రాంతం నుండి దక్షిణాన కంచి వరకు, తూర్పున బ్రహ్మపుత్ర నుండి పడమర చంబల్ లోయ వరకు విస్తరించి ఉన్నది. ఈ విధంగా రాజ్యాన్ని విస్తరింప చేసిన సముద్రగుప్తుడు అశ్వమేధ యాగం చేసి "మహా రాజాధిరాజు" అని బిరుదు పొంది తన నాణేలపై "అశ్వమేధ పరాక్రమ" అని రాయించుకున్నాడు. బ్రాహ్మణులకు విరివిగా దానధర్మాలు చేసి, వైదిక మత పునరుజ్జీవనానికి నాంది పలకినాడు.

**5.2.2.4 సముద్రగుప్తుని గొప్పతనము- అంచనా :**

సముద్రగుప్తుడు గుప్త రాజులలోనే కాక, భారత దేశ గొప్ప యుద్ధ వీరులలో ఒకరు గా పేరుగాంచినాడు. ఇంత గొప్ప పేరు రావటానికి కారణాలుః

**a) గొప్ప విజేత**

**b) గొప్ప దౌత్యవేత్త**

**c) గొప్ప పరిపాలకుడు**

**d) పరమత సహనం**

**a) గొప్ప విజేత:**

సముద్రగుప్తుడు గొప్ప విజేత, భారతదేశ చరిత్రలోనే ఇన్ని విజయాలు సాధించిన రాజు మరొకరు లేరని చెప్పవచ్చు. విశాలమైన సామ్రాజ్యాన్ని స్థాపించడంలో అశోకుడు, అక్బర్ వలె ఇంత విశాల సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఓటమి ఎరుగని వీరుడు.

**b) గొప్ప దౌత్యవేత్త :**

సముద్రగుప్తుడు ఒక గొప్ప **దౌత్యవేత్త** ఉత్తరాన ఉన్న ఆర్యావర్త ప్రాంతం సారవంతమైనది కాబట్టి తన రాజ్యంలో కలుపుకున్నాడు. అదే విధానం దక్షిణ భారతదేశంలో అనుసరించలేదు. కారణం దక్షిణదేశ రాజ్యాలు దూరంగా ఉండటం, రాకపోకలు, సౌకర్యాలు అనువుగా లేకపోవడం. అందువల్ల ఈ రాజ్యాలను ఓడించి వారికి తిరిగి ఇచ్చి వేసి, వారి దగ్గర నుండి కప్పం తీసుకున్నాడు. అదే విధంగా ఎటువంటి ప్రయోజనం లేని ఆటవిక రాజ్యాలను ఓడించి, తన రాజ్య భద్రతను పటిష్టం చేసుకొనుటకు వారిని వదిలేసి బలపరాక్రమాన్ని చూపించినాడు. అదేవిధంగా దక్షిణ భారతదేశానికి వెళ్ళటానికి మార్గం సుగమం చేసుకొన్నాడు. సరిహద్దు రాజ్యాలను ఆక్రమించి శత్రువులకు తన బల పరాక్రమాన్ని తెలియజేశారు. ఈ విధంగా **దౌత్యవేత్త నీతితో** వివిధ రాజ్యాల పట్ల పలు విధానాలు అనుసరించి విదేశీ రాజుల అభిమానాన్ని పొందటమే కాకుండా, వారితో స్నేహ సంబంధాలు పెంచుకోని యుద్దాలు లేకుండా చేసుకున్నాడు.

**c) గొప్ప పరిపాలకుడు:**

సముద్రగుప్తుడు గొప్ప యుద్ధవీరుడు, **దౌత్వవేత్త** మే గాకా గొప్ప పరిపాలకుడు కూడా మొట్టమొదటి విశాల సామ్రాజ్యాన్ని ఏర్పరిచి తన పటిష్టమైన పరిపాలనతో ఎటువంటి తిరుగుబాట్లు, అల్లర్లు, దోపిడీలు లేకుండా ప్రజలను చక్కగా పరిపాలించగలిగినాడు. అందువల్లనే పరిపాలన రాజ్యం ప్రశాంతంగా ఉండటం వల్ల సాహిత్య సంగీత చిత్రలేఖనం మొదలగు సాంస్కృతిక పరిస్థితులు అభివృద్ధి చెందినవి. సముద్రగుప్తుడు స్వయంగా కవి అనేక పద్యాలు రచించినాడు. ఇతనికి కవిరాజు అనే బిరుదు వచ్చింది. అంతేకాక ఇతడు సంగీత ప్రియుడు. తన

నాణాల మీద వీణ వాయిస్తూ ఉన్నట్లు ముద్రించు కొన్నాడు ఇతని ఆస్థాన విద్వాంసుడు హరిసేనుడు వీరేకాక వసుబంధు, ఆసంగ మొదలగు బౌద్ధ ప్రముఖులు ఇతని ఆస్థానంలో ఉండేవారు,

**d) పరమత సహనం:**

సముద్రగుప్తుడు వైదిక మతాభిమాని. ఇతడు అశ్వమేధ యాగాలు నిర్వహించటం, నాణాలపై లక్ష్మి మొదలగు ఇతర దేవతల బొమ్మలు ముద్రించడం, సంస్కృతాన్ని తన రాజ్య భాష గా ప్రకటించడం మొదలగునవి వైదిక మత పునరుజ్జీవనానికి నాంది అని చెప్పవచ్చు. అదే సమయంలో వసుబంధ, అసంగ, అనే బౌద్ధ ప్రముఖులను తన ఆస్థానంలో నియమించుకోవడం, శ్రీలంకరాజు మేఘవర్మ బుద్ధగయలో బౌద్ధ భిక్షువుల కొరకు విహారాన్ని నిర్మించుకోవడానికి అనుమతిని కోరగా సంతోషంగా ఇవ్వటం, అతని పర మత సహనాన్ని తెలియజేస్తుంది.

**5.2.3 రామ గుప్తుడు:**

సముద్రగుప్తుని మరణానంతరము రెండవ చంద్రగుప్తుడు లేక చంద్రగుప్త విక్రమాదిత్యుడికి మధ్య క్రీస్తుశకం 375- 380 వరకు అనగా ఐదు సంవత్సరాలు రామగుప్తుడు పరిపాలించాడని కొంతమంది చరిత్రకారుల వాదన. రామగుప్తుడు బలహీనమైనరాజు. శకరాజు చేతిలో ఓడిన రామగుప్తుడు తన భార్య ధృవాదేవిని వారికి ఇచ్చివేయగా రెండవ చంద్రగుప్తుడు ఒక స్త్రీ వేషంలో వెళ్లి శకరాజుని చంపివేసి, ధృవాదేవిని రక్షించినట్లు, ఆతర్వాత తన అన్న రామగుప్తుడిని చంపి గుప్త సామ్రాజ్యాన్ని చేపట్టి, ధృవాదేవిని వివాహమాడినట్లు విశాఖదత్తుని ముద్రారాక్షసం, దేవి చంద్రగుప్తము వల్ల తెలుస్తుంది. ఇంతకు మించి దీనికి సంబంధించి ఎటువంటి ఇతర పురావస్తు ఆధారాలు లభించలేదు. కాబట్టి సముద్రగుప్తునికి రెండవ చంద్రగుప్తునికి మధ్య రామగుప్తుడు పరిపాలించాడని చెప్పటానికి సరైన ఆధారాలు లేవు.

**6. సారాంశము:** క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దం నుండి క్రమక్రమంగా బలపడుతూ వచ్చిన మగధ సామ్రాజ్యము, మౌర్య చక్రవర్తుల కాలం నాటికి, ముఖ్యంగా అశోకుని కాలంలో అఖండ భారతదేశం (నేటి పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్, రాజ్యాలతో సహా) ఒకే దేశంగా ఒక రాజకీయ నాయకత్వం ఏర్పడినది. ఎప్పుడైతే మౌర్య సామ్రాజ్యం పతనమైనదో క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నుండి విదేశీ రాజులు, అంతర్గత యుద్ధాలతో విభిన్నమై పోయినది. అటువంటి స్థితిలో క్రీస్తుశకం 3వ శతాబ్దంలో గుప్తులు రాజ్యాన్ని స్థాపించి, మరొక పర్యాయము ఏక్యరాజ్యం ఏర్పరచడానికి ప్రయత్నించారు. ముఖ్యంగా సముద్రగుప్తుడు, రెండవ చంద్రగుప్తు విక్రమాదిత్యుడు అందుకు కృషిచేసారు. గుప్తుల కాలం నుండి రాచరిక ప్రభుత్వాలు కొనసాగాయి.

**7. మాదిరి ప్రశ్నలు**

1. గుప్త చక్రవర్తుల తోలి రాజుల ఘనతను వివరించండి

2. సముద్రగుప్తుడు విజయాలను విశ్లేషణాత్మకంగా తెలుపుము

3. రామ గుప్తుడు

**8. ఉపయుక్త గ్రంధాలు**


| | | |
|---|---|---|
| 1.Jha, D.N | - | Ancient India, an Introductory outline |
| 2.Majundar R.C | - | An Advanced History of India |
| 3. Sharma R.S | - | Ancient India |
| 4.Thapar.R | - | History of India Volume-I |


డా.జె.కృష్ణప్రసాద్ బాబు

ఖండం: 3

పాఠము-2

# గుప్త రాజ్యవిస్తరణ

1. విషయసూచక

2. లక్ష్యాలు

3. పరిచయం

4. రాజ్య విస్తరణ- రెండవ చంద్రగుప్తుడు

4.1 వివాహ సంబంధాలు

4.2 దౌత్యనీతి

4.3 యుద్ధాలు:

4.3.1 బెంగాల్ ను ఆక్రమించుట

4.3.2 శక- క్షత్రపులతో యుద్ధం

4.3.3 పశ్చిమోత్తర భారతదేశంపై దండయాత్ర

4.4 ఫాహియాన్ వర్ణన:

4.4.1 ఇతని వర్ణనలు

4.4.2 రాజకీయ పరిస్థితులు

4.4.3 పాటలీపుత్ర వర్ణన

5. కుమార గుప్తుడు

6. స్కందగుప్తుడు

7. పురు గుప్తుడు

8. పతనానికి కారణాలు:

8.1 బలహీనమైన రాజులు

8.2 విశాలమైన సామ్రాజ్యము

8.3 వారసత్వ తగాదాలు

8.4 బలహీనమైన కేంద్రం

8.5 బలహీనమైన సైన్యం

8.6 హుణుల దండయాత్రలు

8.7 పుష్య మిత్రుని దండయాత్రలు

8.8 సరిహద్దు రాజ్యాలను నిర్లక్ష్యం చేయుట

8.9 ఆర్థిక సంక్షోభం

9. సారాంశం

10. మాదిరి ప్రశ్నలు

11. ఉపయుక్త గ్రంథాలు

2. లక్ష్యాలు:

సముద్రగుప్తుని తర్వాత రెండవ చంద్రగుప్తుడు, కుమార గుప్తుడు, స్కందగుప్తుని కాలంలో గుప్త సామ్రాజ్యం విస్తరణను తెలుసుకొనుట.

స్కందగుప్తుని తర్వాత గుప్త సామ్రాజ్యం పతనమగుటకు కారణఆలను తెలుసుకొనుట

3. పరిచయం:

శ్రీగుప్తునితో ప్రారంభమైన గుప్తరాజ్యం సముద్రగుప్తుని కాలం నుండి విస్తరించి స్కందగుప్తుని కాలానికి సామ్రాజ్యంగా మారినది. ఆతరువాత హుణులు, పుష్యమిత్ర శుంగులు, శకరాజుల దాడులతో క్రీస్తుశకం 550 సంవత్సరానికి పతనం చెందినది. దీనికి ప్రధాన కారణం బలహీనమైన రాజులు, మరీ ముఖ్యంగా గుప్తులు అనుసరించిన భూస్వామ వ్యవస్థ

**4. రెండవ చంద్రగుప్తుడు లేక చంద్రగుప్త విక్రమాదిత్యుడుః**

సముద్రగుప్తుని మరణానంతరము అతడు ఏర్పరచిన విశాల సామ్రాజ్యమును రెండవ చంద్రగుప్తుడు కొనసాగించి, రాజ్య పటిష్టతను చేసినాడు. రెండవ చంద్రగుప్తుడు గుప్త వంశం లో గొప్పవాడు. ఇతడు క్రీస్తు శకం 375- 414 వరకు దాదాపు 40 సంవత్సరాలు పరిపాలించెను. ఇతని కాలంలో జరిగిన అనేక సంఘటనలు ముఖ్యంగా సాంస్కృతిక అభివృద్ధి వల్ల గుప్త వంశమునకు భారతదేశ చరిత్రలోనే గుర్తింపు వచ్చినది. రెండవ చంద్రగుప్తుడు గొప్ప యుద్ధవీరుడు, **దౌత్యవేత్త**, మంచి పరిపాలకుడు, కళాభిమాని. ఎరాన్ మరియు బతరి శాసనాల ప్రకారంగా సముద్రగుప్తుడు సుదీర్ఘ వయస్సులో మరణించెను. ఈశాసనంలో పేర్కొన్న "తత్ పరిగృహిత" అనే మాట ప్రకారంగా రెండవ చంగ్రగుప్తుడు తన తండ్రి సముద్రగుప్తుని చేత గుప్త సామ్రాజ్య చక్రవర్తి గా నియమింపబడినట్లు తెలుస్తుంది. కొంతమంది చరిత్రకారులు సముద్రగుప్తుని తర్వాత కొంతకాలం రామగుప్తుడు పరిపాలన చేసినట్లు తెలుపుతున్నారు. కానీ ఈ వాదన తీవ్ర విమర్శలకు గురైనది. సముద్రగుప్తుడు భారతదేశంలో చాల ప్రాంతాలను ఓడించి రాజకీయ ఐక్యతను సాధించి, మరణించిన తరువాత శత్రురాజుల దాడులు జరిగినవి. ఇటువంటి పరిస్థితులలో రెండవ చంద్రగుప్తుడు పరిస్థితులను చక్కదిద్ది రాజకీయ సుస్థిరతను సమకూర్చడమే కాక గుప్త రాజ్యమును సాంస్కృతికంగా అభివృద్ధి చేశాడు. దీనికి ఇతడు అనుసరించిన పద్ధతులుః

1. **వివాహ సంబంధాలు**
2. **దౌత్యనీతి**
3. **యుద్ధాలు**

**4.1 వివాహ సంబంధాలుః**

తన తాత అయిన మొదటి చంద్రగుప్తుడు మాదిరిగానే రెండవ చంద్రగుప్తుడు కూడా వివిధ రాజ్యాలతో వివాహ సంబంధాలు ఏర్పరుచుకున్నారు. రెండవ చంద్రగుప్తుడు నాగ తెగ రాకుమార్తె అయిన కుబేరనాగను వివాహంగా చేసుకున్నాడు. తన కూతురు అయిన ప్రభావతి గుప్తను బీరార్ ను పాలిస్తున్న వాకాటక రాజు రెండవ

రుద్రదామునికి ఇచ్చి వివాహం చేశాను. తన కుమారుడికి కుంతలరాజు కుమార్తెను ఇచ్చి వివాహము చేసెను. ఈ విధంగా వివాహ సంబధాలతో తన రాజకీయ బలాన్ని పెంపొందించుకొనెను.

### 4. 2. దౌత్యనీతిః

రెండవ చంద్రగుప్తుడు మధ్య దక్కన్ భారతదేశంలో బలంగా ఉన్నా వాకాటకులతో వివాహ సంబంధాలు నెలుకొల్పుటం అతని దౌత్యనీతికి నిదర్శనం. తాను నాగజాతి కుమార్తెను వివాహమాడటం కూడా రాజనీతి చతురత. శకరాజుల నుండి ధృవావదేవిని విడిపించుకొని రావడం అతని బుద్ధికుశలతకు తార్కాణం.

### 4. 3. యుద్ధములుః

#### 4.3.1 బెంగాల్ ను ఆక్రమించుట

రెండవ చంద్రగుప్తుడు తన తండ్రి నుండి లభించిన రాజ్యంతో పాటు తన యుద్ధాలవల్ల రాజ్య సుస్థిరత, విస్తరణ గావించెను. పశ్చిమోత్తర భారతదేశంలో కుషాణులు అవంతి రాజ్యాలను దక్షిణ దేశంలో ఉన్న చిన్నచిన్న తెగ రాజ్యాలను ఓడించి కలుపుకున్నాడు.. శకరాజులను ఓడించి గుప్తుల రాణి అయినా ధృవాదేవిని కాపాడినాడు. బెంగాల్ లో వచ్చిన తిరుగుబాటును అణిచివేసి తన ఆధీనంలోకి తెచ్చుకొనెను.

#### 4.3.2 శక-క్షత్రపులతో యుద్ధంః

రెండవ చంద్రగుప్తుడు కాలంనాటికి శక- క్షత్రపులు గుజరాత్ మాళ్వా, సౌరాష్ట్ర, కధియవార్ ప్రాంతాలను పాలించేవారు. అలహాబాద్ శాసనం ప్రకారం సముద్రగుప్తుడు వారితో సామరస్య పూర్వక సంబంధాలు నెలకొల్పినాడు. కానీ అతని మరణానంతరము సంబంధాలు దెబ్బ తిన్నవి. అందువల్ల రెండవ చంద్రగుప్తుడు వారితో యుద్ధం తలపెట్టవలసి వచ్చినది. శాసనాల ప్రకారంగా ఈయుద్ధాలకు రెండవ చంద్రగుప్తుడు తూర్పు మాళ్వా ప్రాంతాన్ని కేంద్రం చేసుకున్నాడు. ఉదయగిరి గుహాశాసనం ఏ విధంగా రెండవ చంద్రగుప్తుడు తన మంత్రి వీరసేనాపతితో వచ్చి తూర్పు మాళ్వా ప్రాంతాన్ని పరిశీలించి, ఆక్రమించిన విధానమును తెలుపుతుంది. ఈ యుద్ధ ఫలితాలుః

. గుప్తరాజ్య సరిహద్దులు గుజరాత్, సౌరాష్ట్ర వరకు వ్యాపించాయి.

. ఈప్రాంతాలు వర్తక వ్యాపారులకు కేంద్రం అయినందువలన తన రాజ్య ఆర్థిక

అభివృద్ధికి తోడ్పడింది.

. ఈప్రాంతాలు ఆక్రమణతో ఇతర దేశాలతో ఆర్థిక సంబంధాలు ఏర్పడినవి

. విదేశీ వ్యాపారాభివృద్ధితో దేశీయ వ్యాపారం లాగా బాగా అభివృద్ధి చెంది, ఉజ్జయిని ప్రముఖ వ్యాపారకేంద్రం అయినది.

**4.3.3 పశ్చిమోత్తర భారతదేశంపై దండయాత్ర:**

మెహరౌలి ఇనుప స్తంభ శాసనం ప్రకారంగా రెండవ చంద్రగుప్తుడు సింధూనదిని దాటి హుణుల బాక్ట్రియా ప్రాంతాలను జయించాడు. కుషాణుల నాణేలపై చంద్ర అనే పేరును ముద్రించిన నాణేలు ఈ ప్రాంతంలో లభించుట వలన రెండవ చంద్రగుప్తుడు ఈ ప్రాంతాన్ని జయించినట్లు తెలుస్తుంది.

పైయుద్ధాలవల్ల రెండవ చంద్రగుప్తుడు పంజాబ్, మాళ్వా, గుజరాత్, సౌరాష్ట్రలను జయించి బ్రోచ్, ఉజ్జయిని, సోపారా మొదలగు నగరాలను తన ఆధీనంలోనికి తెచ్చుకున్నాడు. ఇది తన ఆర్థికాభివృద్ధికి తోడ్పడింది.

**4.4 ఫాహియాన్:**

**4.4.1 ఇతని వర్ణనలు:**

భారతదేశము తన విభిన్న లక్షణాలతో అనేకమంది విదేశీ యాత్రికులను ఆకర్షించింది. మీరు సందర్శించిన ప్రాంతాలను, ఆ ప్రాంత సమాచారమును గ్రంథస్థం చేశారు. బౌద్ధమతం గుప్తుల కాలానికంతా వ్యాపించడం వల్ల బౌద్ధభిక్షువులు భారతదేశాన్ని సందర్శించారు. ఆ విధంగా భారత దేశాన్ని సందర్శించిన వారిలో ప్రముఖులు ఫాహియాన్. ఇతడు భారతదేశానికి వాస్తవంగా బౌద్ధమతం గురించి అధ్యయనం చేయుటకు సందర్శించినప్పటికీ గుప్తుల పరిపాలన, ఆర్థిక అభ్యున్నతి మొదలగు విషయాలను గ్రంథస్థం చేశాడు. భారతదేశంలో క్రీస్తుశకం 319- 414 వరకు ఉన్నాడు. అయితే ఫాహియాన్ ఎక్కడా రెండవ చంద్రగుప్తుని పేరు ఉపయోగించలేదు. బౌద్ధమతము క్రీస్తు పూర్వం 3వ శతాబ్దానికి చైనాలో వ్యాపించడం వల్ల బౌద్ధ భిక్షువులలో బౌద్ధమతంపై ఆసక్తి కుతూహలము పెరిగిపోయింది. అందువల్ల బౌద్ధమతానికి పుట్టినిల్లు అయిన భారతదేశాన్ని సందర్శించి, పూర్తిగా అధ్యయనం చేయడానికి అనేకమంది చైనా యాత్రికులు వచ్చారు. ఆ విధంగా వచ్చిన ఫాహియాన్ 15 సంవత్సరాలు అనేక కష్టనష్టాలను ఓర్చుకుని, గోబీ ఎడారి మీదుగా పయనించి, ఉదయాన స్వాత్ లోయ, గాంధార, శిక్షశిల ప్రాంతాలను సందర్శించాడు. భారతదేశంలో బుద్ధునికి సంబంధించిన అన్ని బౌద్ధ క్షేత్రాలను మధుర, సారనాథ్, సాంచి, కాశి, కనౌజ్, రాజగృహ, పాటలీపుత్ర మొదలగు వాటిని సందర్శించి గ్రంథస్థం చేశాడు. తాను తిరిగి వెళుతూ శ్రీలంక, జావా ప్రాంతాలకు కూడా సందర్శించినాడు. ఫాహియాన్ నైతిక విలువలు కలిగిన వ్యక్తి. చిన్నతనంలోనే తల్లిదండ్రులు మరణించడంతో జీవితంలో మార్పు చెంది సన్యాస

జీవితాన్ని పుచ్చుకున్నాడు. చైనా భాషలో ఫా అనగా మత, హియాన్ అనగా ఆచార్యుడు, ఫాహియాన్ అనగా మతాచార్యుడు అని అర్థం.

షాహియాన్ ప్రధానంగా భారతదేశానికి మతపరమైన లక్ష్యంతో వచ్చినప్పటికీ, అక్కడక్కడ రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక అంశాలను కూడా తన రచనలో పేర్కొన్నాడు. వీటిగురించి ప్రత్యక్షంగా పేర్కొనలేదు. అధ్యయనం చేయలేదు. కానీ పరోక్షంగా వెల్లడివుతున్నాయి. తాను ఎక్కడా కూడా ఎవరి కాలంలో, ఏ రాజ్యంలో నివసిస్తున్నది కూడా ప్రత్యక్షంగా పేర్కొనలేదు. అతడు పేర్కొన్న అంశాలు:

తాను చూసిన రాజ్యాలలో ప్రజలు చాలా సంతోషంగా జీవిస్తున్నారు. ఎవరి ఇళ్లకు తాళాలు వెయ్యడం జరగలేదు. ఎవరైతే పంటలు పండిస్తారో వారు మాత్రమే రాజ్యానికి పన్నులు చెల్లిస్తారు. ఎలాంటి దొంగతనాలు, దోపిడీలు, అల్లర్లు లేవు. ఎవరైనా తప్పులు చేస్తే శిక్షలు ఉండేవి. శిక్షలు మాత్రము తక్కువ స్థాయిలో ఉండేవి. అయితే చేసిన తప్పులే మరలా మరలా చేస్తే అవయవాల ఖండన ఉండేవి. రాజ్యం అంతా ఎక్కడ చూసినా ప్రజలు శాంతికాములుగా ఉన్నారు. జీవహింస లేదు. తాగుడు అలవాట్లు లేవు. అయితే చండాలుల విషయం వేరు.

### 4.4.2 రాజకీయ విషయాలు:

గుప్తుల కాలంలో ముఖ్యంగా రెండవ చంద్రగుప్త విక్రమాదిత్యుని కాలంలో ప్రజలు చాలా సుఖంగా జీవిస్తూ ఉండేవారు. రాజుల ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఆర్థిక సంపద పెంచి, వారి శ్రేయస్సును కాపాడటమే. అందువల్ల ఆర్థిక విషయాలలో ప్రజలకు పూర్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఉండేవి. ప్రభుత్వం జోక్యం తక్కువ.

### 4.43 పాటలీపుత్ర వర్ణన:

ఫాహియాన్ చైనా నుండి బయలుదేరి గోబీ ఎడారి మీదుగా ప్రయాణించి పశ్చిమోత్తర భారత దేశంలో ప్రవేశించి కనౌజ్ శ్రావస్తిల ద్వారా పాటలీపుత్రం చేరుకున్నారు. పాటలీపుత్రలో మూడు సంవత్సరాలు నివసించాడు. పాటలీపుత్రలోని భవనాలను చూసి ఆకర్షితులై భవనాలు మానవ మంత్రలచే నిర్మింపబడినవికావు. ఆ భవనాల అందచందాలు, రీతులు, నిర్మాణ శైలి అద్భుతం అని పేర్కొన్నారు. అశోకుడు నిర్మించిన ఒక గొప్ప స్తూపం గురించి రెండు హీనయాన, మహాయాన బౌద్ధ విహారాల గురించి వెల్లడించినాడు. ఈ విహారాలలో 300 మందికి పైగా బౌద్ధ భిక్షువులు వసతితో ఉంటూ బౌద్ధ సిద్ధాంతాల అధ్యయనం చేస్తూండేవారు. పాటలీపుత్రం లో ధనవంతులు చాలా ఉదారంగా దానధర్మాలు చేస్తూ, పేదవారి ఆకలి తీర్చుటకు వసతులు, వైద్య కళాశాలలు నిర్మించినట్లు తెలిపాడు. కౌటిల్యుని ఆర్థశాస్త్రం ప్రకారంగా మౌర్యుల కాలంలో పశుపక్ష్యాదులు, జీవహింస, త్రాగుడు ఎక్కువగా ఉండేది. కానీ ఫాహియాన్ ప్రకారంగా గుప్తుల కాలంలో మాంస భక్షణ నిరసించబడినది. ప్రజలు నైతిక విలువలు కూడా పెరిగినట్లు పేర్కొన్నారు.

5. కుమార గుప్తుడు:

రెండవ చంద్రగుప్త విక్రమాదిత్యుని తర్వాత అతని కుమారుడు కుమారగుప్తుడు క్రీస్తుశకం 413- 455 వరకు గుప్త సామ్రాజ్యాన్ని పరిపాలించాడు. ఇతనికి సంబంధించి ఎటువంటి సాహిత్య ఆధారాలు లభించలేదు. అయితే కుమారగుప్తుడుకి చెందిన నాణాలు, శాసనాలు ఇతనిని గూర్చి తెలియజేస్తున్నాయి. సతారాలో దొరికిన నాణాలు, మాళ్వాలో లభించిన కుమారగుప్తుని శాసనమును బట్టి కుమార గుప్తుడు అశ్వమేధయాగము చేసినట్లు తెలుస్తోంది. అంటే తప్పక రాజ్యవిస్తరణ చేసి ఉండవలెను. ఇతని కాలంలో గుప్త సామ్రాజ్యము దక్షిణ, పశ్చిమంగా ఉన్న నర్మద అటవీ ప్రాంతాలలో బంధు వర్మ అనే రాజును ఓడించినట్లు ఆధారాలు తెలుపుతున్నాయి. కుమార గుప్తుడు బలమైన రాజు అయినందువల్లనే శత్రువులు బెడద నుండి రాజ్యాన్ని కాపాడగలిగినాడు. దీనికి సంబంధించి ఇతడు తనకుతాను మహేంద్రాదిత్య, మహేంద్ర వర్మ, మహేంద్ర కుమార, శ్రీమహేంద్ర, రజత మహేంద్ర, అశ్వమేధ మహేంద్ర మొదలగు పేర్లతో పిలువబడినాడు. ఇతనికి **వ్యాఘ్రబలపరాక్రమ** అనే బిరుదు ఉన్నట్లు తెలుస్తుంది.

కుమార గుప్తుని నాణేలు ఇతని పరిపాలన విషయాలను తెలియజేస్తున్నాయి. ఇతడు పటిష్టమైన పాలనా వ్యవస్థను నెలకొల్పినట్లు తెలుస్తుంది. ఇతని సేనాని పృధ్వీసేన. రెండవ చంద్రగుప్త విక్రమాదిత్యుని ప్రధానమంత్రి అయిన శిఖర న్యాయ కుమారుడు. పృధ్వీసేన తన తెలివితేటలతో కుమారగుప్తుని మెప్పించి. ప్రధానమంత్రి పదవిని పొందారు. కుమారగుప్తుని రాజ్యం భుక్తులుగా(రాష్ట్రాలు) విభజింపబడినది. బెంగాల్ చిత్ర దత్తుడు, మాళ్వాకి ఘటోత్కచగుప్తుడు, సౌరాష్ట్రకి, గోవింద గుప్తుడు అధికారులుగా వుండేవారు. కుమారగుప్తుని కాలంలో వర్తక వ్యాపారాలు విస్తృతంగా జరిగాయి. వర్తక వర్గాలవారు శ్రేణులుగా ఏర్పడి వర్తకము నిర్వహించేవారు. పశ్చిమ మాళ్వా ప్రాంతము నూలు, పట్టు వస్త్రాలకు పేరున్న ప్రాంతంగా ఉండేది. కుమార గుప్తుడు ధనస్సు, ఖడ్గము, అశ్వమేధ, అశ్వము, సింహ సంహారక, పులి సంహారక, నెమలి, గజరధిక మొదలగు రకాల నాణాలను జారీ చేసినారు. ఇతని కాలంలో బంగారం తో పాటు వెండి, రాగి, నాణేలు కూడా ముద్రించబడినవి. కుమార గుప్తుడు క్రీస్తుశకం 450 వరకు శాంతియుతంగా నిర్విఘ్నంగా రాజ్యపాలన చేశాడు. అయితే చివరి రోజుల్లో సమస్యలు ఎదుర్కొన్నారు. ఒకవైపు నుండి హుణులు మరొక వైపు నుండి పుష్యమిత్రుడు దాడులు చేశారు. ఏది ఏమైనప్పటికీ కుమార గుప్తుడు పడమర అరేబియా నుండి తూర్పున బంగాళాఖాతం వరకు రాజ్యవిస్తరణ గావించి, 40 సంవత్సరాల పాటు శాంతియుత పరిస్థితులను నెలకొల్పినట్లు అతనికి చెందిన నాణెములు, శాసనాలు తెలియజేస్తున్నాయి.

6. స్కంద గుప్తుడు:

స్కంద గుప్తుడు తన ధైర్యసాహసాలతో, స్వయంకృషితో రాజ్యాన్ని చేజిక్కించుకున్నాడు. ఆర్య- మంజుశ్రీ మూల- కల్ప శాసన ప్రకారంగా కుమార గుప్తుని తరువాత గుప్త రాజ్య సింహాసనాన్ని అధిష్టించినది స్కంద గుప్తుడు.

జునాఘడ్ శాసనం ప్రకారంగా కుమారగుప్తుడు చివరి రోజుల్లో హుణులు దండయాత్ర చేసినపుడు గుప్తుల రాజ్యం శత్రువుల చేతికి వెళ్లకుండా రాజ్యాధికారం చేపట్టినట్లు తెలుస్తోంది. స్కంద గుప్తునికి సంబంధించిన విషయాలను జునాఘడ్, భితర స్తంభ శాసనములు, ఆర్య -మంజుశ్రీ- మూల- కల్ప శాసనము, బంగారు, వెండి, నాణేల విషయాలను తెలియజేస్తున్నాయి. ఇతడు క్రీస్తు శకం 455- 467 వరకు పరిపాలించినట్లు తెలుస్తుంది. వాస్తవానికి స్కంద గుప్తుడు అంతర్గతంగా, బహిర్గతంగా అనేక శత్రువులను ఎదుర్కొవలసి వచ్చింది. తాను సింహాసనాన్ని అధిష్టించిన తరువాత తన సమస్యలన్నింటిని పరిష్కరించుకోగలిగాడు.

స్కంద గుప్తుని కాలంలో జరిగిన ప్రముఖ సంఘటన హుణులు భారతదేశంపై దండెత్తి రావడము. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దంలో హుణులు మధ్య భారతదేశంలో నివసిస్తూ ఉండేవారు. వీరు స్కందగుప్తుని కాలంలో భారతదేశం పైకి దండెత్తి రాగా స్కందగుప్తుడు వీరిని ఓడించి అణచివేశాడు. స్కందగుప్తుని కాలంలో ఓడిపోయినా హుణులు ఏ మాత్రం చలించక పలుమార్లు భారతదేశం పై దాడులు నిర్వహిస్తూ, పశ్చిమోత్తర భారతదేశం పైకి పలుమార్లు దండయాత్ర చేయటంవల్ల గుప్త రాజ్య ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నది. వీరిని ఓడించిన స్కంద గుప్తుడు ఈ విజయానికి చిహ్నంగా యజ్ఞయాగాదులు నిర్వహించి, ఘజియాపూర్ జిల్లాలోని భితర ప్రాంతములో విష్ణు దేవుని విగ్రహాన్ని ప్రతిష్ఠించాడు. ఈ విగ్రహం పై రాయించిన శాసనము అనేక విషయాలను తెలియజేస్తుంది.

స్కంద గుప్తుడు యుద్ధ వీరుడే కాక, గొప్ప పాలన ధీరుడు, హుణుల దండయాత్ర పలుమార్లు జరిగినప్పటికి ఇతని పరిపాలన ఏమాత్రం బలహీనం కాలేదు. ఇతని కాలంలో రాజధాని అయోధ్యకు మారింది. దీనికి కారణం పాటలీపుత్రం రాజ్యానికి మధ్యలో లేదు, అయోధ్య మధ్య ప్రాంతంగా ఉంటుంది. స్కంద గుప్తుడు తన రాజ్యాన్ని భక్తులుగా విభజించి, పరిపాలన అధికారులను నియమించాడు. జునాఘడ్ శాసనం ప్రకారం స్కంద గుప్తుడు తన రాజ్య సరిహద్దుల భద్రత గురించి ఎక్కువగా కలత చెందినట్లు తెలుస్తుంది. సౌరాష్ట్ర భుక్తికి, గవర్నర్ గా ప్రాణదాత అనే వ్యక్తిని చాలా జాగ్రత్తగా ఆలోచించి నియమించినట్లు తెలుస్తుంది.

ఇతని కాలంలో గుప్తుల రాజ్యం ఉత్తరాన ఖథియవార్ నుండి తూర్పున బెంగాల్ ప్రాంతం వరకు విస్తరించింది. జునాఘడ్ శాసనం మరియు ఎద్దు బొమ్మ గల నాణాలు గుజరాత్ లోని కచ్ ప్రాంతంలో విస్తరించినట్లు తెలుస్తుంది. స్కందగుప్తుడు తన పరిపాలనా కాలంలో చేసిన ఒక గొప్ప సంఘటన సుదర్శన తటాకమును మరమ్మతులు చేయుట. గిర్నార్ కొండల మీద మొదటి సారిగా మొదట చంద్రగుప్తుడు దీనిని నిర్మించగా, శకరాజు రుద్రమనుడు ఈ తాటకమును మరమ్మతులు చేసెను. మరలా స్కంద గుప్తుని కాలంలో మరమ్మతులు చేపట్టడం జరిగింది. ఇతని కాలంలో నాణెమునకు ఒక వైపు రాజుబొమ్మ, మరొక వైపు లక్ష్మీ దేవత బొమ్మ

ముద్రించడం ప్రారంభమైనది. స్కంద గుప్తుడు కూడా తన పూర్వీకుల లాగే వైదిక మతాభిమాని. విష్ణుదేవుని అవతారంగా పూజించాడు. అయితే అదే సమయంలో పరమత సహనాన్ని పాటించాడు. ఒకానొక బౌద్ధ శాసనం ప్రకారంగా స్కందగుప్తుడు వసుబంధు అదే బౌద్ధసన్యాసిని తన గురువుగా భావించాడు. ఇతని కాలంలో హిందువులు బౌద్ధులు సామరస్యంగా జీవించారు.

**7. పురు గుప్తుడు:**

స్కందగుప్తుని తర్వాత పురుగుప్తుడు క్రీస్తు శకం 467- 473 వరకు పాలించాడు. ఇతని కాలం నుండి గుప్త సామ్రాజ్యం పతనం ప్రారంభమైంది. ఇతని తరువాత నరసింహ గుప్త బాలాదిత్య క్రీస్తుశకం 473 కొంతకాలం, రెండవ కుమార గుప్తుడు క్రీస్తు శకం 473- 476 వరకు పాలించారు. ఈ విధంగా బలహీనమైన రాజుల కారణంగా గుప్తులు క్రీస్తుశకం 550 కి పతనమైయ్యారు.

**8.గుప్త సామ్రాజ్య పతనానికి కారణాలు :**

మొదట చంద్రగుప్తునితో క్రీస్తుశకం 320లో స్వతంత్ర రాజ్యంగా స్థాపించబడిన గుప్త సామ్రాజ్యము సముద్రగుప్తుడు, రెండవ చంద్రగుప్తుడు, స్కందగుప్తుని విజయాలతో విశాల సామ్రాజ్యంగా మారినది. దీనిని ఆనాటి శాసనాలు, నాణేలు, సారస్వత, దేశీయ, విదేశీ గ్రంధాలు ఉటంకిస్తున్నాయి. ఇటువంటి సామ్రాజ్యము హుణులు, శకులు, సిథియన్లు మొదలగు వారి దాడులతో, అంతర్గత కలహాలతో ఆర్థిక సంక్షోభంతో క్రీస్తు శకం 550లో పతనము చెందినది.

గుప్త సామ్రాజ్య పతనానికి కారణాలకు తీవ్రంగా పరిశోధన చేయనక్కర్లేదు. ఆనాటి ఆధారాలు ఏవియను ఈవిషయంపై పూర్తి సమాచారం ఇవ్వటం లేదు. అయితే గుప్తుల పతనానికి సాధారణంగా ఢిల్లీ సుల్తానులు పతనానికీ ఎటువంటి కారణాలు దోహద మయ్యాయో అటువంటి కారణాలే వీరి పతనానికి కారణమయ్యాయి- **హెచ్ సి రాయ్ చౌదరి**

**8.1 బలహీనమైన రాజులు:**

ఏరాజ్యం కానీ, సామ్రాజ్యంకానీ పతనం కావడానికి ప్రధమ కారణం బలహీనమైన రాజులు అధికారంలోనికి రావటం. ఎప్పుడైతే కేంద్ర బిందువు బలహీనంగా ఉంటుందో మొత్తం వ్యవస్థ బలహీనంగా మారి ఎప్పుడోకప్పుడు పతనం చెందుతుంది. గుప్తుల కాలంలో కూడా స్కంద గుప్తుని తర్వాత వచ్చిన రాజులందరూ బలహీనులు, వీరు వారి రాజ్యాన్ని పరిరక్షించడంలో విఫలం అయ్యారు. దీనిని విదేశ రాజులు అవకాశంగా తీసుకొని గుప్త రాజ్యంపై దండయాత్రలు చేసి, పతనం చేశారు.

**8.2 విశాలమైన సామ్రాజ్యం:**

విశాలమైన సామ్రాజ్యము కలిగి ఉండటం కూడా గుప్తల పతనానికి ఒక కారణం. విశాలమైన సామ్రాజ్యమును సమర్థవంతంగా నిర్వహించ వలెనన్న ప్రతి పర్యాయం బలమైన రాజులు అవసరము. ఎల్లప్పుడూ ఒక వంశం లో వచ్చిన రాజులందరూ బలమైన వారే వస్తారని ఊహించలేము. అది మౌర్యసామ్రాజ్యం కావచ్చు. మొగల్ సామ్రాజ్యం కావచ్చు. కాబట్టి విశాలమైన సామ్రాజ్యమును సమర్థవంతంగా నిర్వహించని రాజుల కాలంలో ఆసామ్రాజ్యం దెబ్బతింటుంది. గుప్తుల సామ్రాజ్యము ఉత్తరాన తక్షశిల ప్రాంతము నుండి దక్షిణాన నర్మదా నది తీరం వరకు, పడమర కచ్ ప్రాంతం నుండి తూర్పున బంగాళాఖాతం వరకు విస్తరించి వున్న ఈవిశాల సామ్రాజ్యాన్ని బలహీనమైన గుప్త రాజులు కాపాడలేకపోయారు.

### 8.3 వారసత్వ తగాదాలు:

రాజరిక పాలన లో వారసత్వంగా తండ్రి తరువాత పెద్ద కుమారుడు సింహాసనాన్ని అధిష్టిస్తాడు. కొన్ని పర్యాయాలు వారసుడు బలహీనమైనప్పుడు అతనని పదవీచ్యుతినిగావించటం, లేక చంపి వేయడం జరుగుతుంది. ఈ విధంగా అంతపుర కలహాలు వారసత్వ తగాదాలు జరుగుతుంటాయి. ఉదాహరణకు రామగుప్తుడు, రెండవ చంద్రగుప్తుడు, కుమార గుప్తుడు, స్కందగుప్తుడు, పురుగుప్తుని కాలంలో వారసత్వ తగాదాలు జరిగాయి.

### 8.4 బలహీనమైన కేంద్రం:

గుప్తరాజులు తమ అధికారాన్ని సైనిక, ఇతర అధికారులకు పన్ను విధింపు సైన్యమును నిర్వహించటం మొదలగు అధికారాలు బదిలీ చేయడం జరిగింది. ఈ విధంగా చేయడం వల్ల బలహీనమైన రాజుల అధికారాలపై ఆధారపడి వలసి వస్తుంది. స్కందగుప్తుని తర్వాత మాళ్వా, వల్లభ, కనూజ్, స్థానేశ్వర్, బెంగాల్, అస్సాం మొదలగు రాష్ట్రాల అధికారులు రాజులకు ఎదురుతిరిగి తిరుగుబాట్లు చేశారు.

### 8.5 బలహీనమైన సైన్యం:

స్కందగుప్తుని తర్వాత గుప్తుల సైన్యం బలహీనం కావటం మొదలైనది. చివర గుప్త రాజులు బౌద్ధమతాన్ని అవలంబించి. శాంతి కాముకులైనారు. వీరు యుద్ధం పట్ల నిరాసక్తత చూపినారు. హుయాన్ త్సాంగ్ పేర్కొన్నట్లు బాలాదిత్య గుప్త రాజు కాలంలో హుణుల రాజైన మిహిరకులుడు దండెత్తి వస్తున్నట్లు తెలిసి కూడా తాను ప్రశాంతంగా ఉండినట్లు తెలుస్తోంది.

### 8.6 హుణుల దండయాత్రలు:

మధ్య ఆసియాలోని బలమైన సమకాలీన ఆటవిక తెగ రాజులైన హుణులు, చంద్రగుప్తుని కాలంలో దండయాత్ర చేయగా వారిని ఓడించి, తాత్కాలికంగా నిలుపుదల చేయగలిగి నాడే కానీ పూర్తిగా అరికట్టలేక పోయినాడు. తరువాత తోరమాణుడి కాలంలో హుణులు గుప్త రాజ్యం పై దండయాత్ర చేసి పతనం చేశారు.

**8.7 పుష్య మిత్రుని దండయాత్రలు:**

పుష్యమిత్రుని దండయాత్రలు కూడా గుప్త సామ్రాజ్య పతనానికి కారణమయ్యాయి. హుణుల వలె వీరు కూడా పలు పర్యాయాలు గుప్తరాజ్యంపై దండెత్తిరి. క్రీస్తుశకం 450 లో కుమారగుప్తుని కాలంలో మొదటి పర్యాయం దండెత్తిరాగ యితడు పెద్ద సైన్యంతో ఎదురించెను. కానీ ఫలితం లేక పోయ్యింది.

**8.8 సరిహద్దు రాజ్యాలను నిర్లక్ష్యం చేయుట:**

గుప్త వంశ చివరి రాజులు సరిహద్దు రాజ్యాల పట్ల నిర్లక్ష్యం వహించి తిరుగుబాట్లను అణచటానికి ప్రయత్నించారే కానీ వాటిని పూర్తిగా నిర్మూలన చేయలేక విదేశీ దాడులకు అవకాశం కల్పించారు.

**8.9 ఆర్థిక సంక్షోభం:**

గుప్త సామ్రాజ్య పతనానికి అసలైన కారణం ఆర్థిక సంక్షోభము దీనికి కారణం గుప్తుడు అనుసరించిన భూస్వామ్య విధానం. దక్షిణ భారతదేశంలో శాతవాహనులతో దేశంలోనే మొదటిసారిగా ప్రారంభమైన భూదానాలను గుప్త రాజులు కొనసాగించారు. వీరు భూదానాలు ప్రారంభంలో బ్రాహ్మణులకు, క్రమక్రమంగా సైనికాధికారులకు ఇచ్చి, భూస్వామ్య విధానము ఏర్పరచిరి. క్రీస్తుశకం మూడవ శతాబ్దం నాటికి భారతదేశానికి రోమ్ లో జరుగుతున్న అంతర్జాతీయ వ్యాపారం దెబ్బతిన్నది. రోమన్లు హుణుల చేతిలో దెబ్బతినటం, రోమన్లు నేరుగా చైనా నుండి పట్టువస్త్రాలను దిగుమతి చేసుకోవటం వల్ల భారతదేశ అవసరం వారికి లేకపోయినది. దీనితో వ్యాపార మధ్యవర్తితత్వాన్ని కోల్పోవటం వల్ల భారతదేశ విదేశీ వాణిజ్యం నష్టపోయినది. ఈప్రభావం రాజ్య ఆదాయంపై పడినది. దీనితో గుప్త రాజులు జీతాలు ఇచ్చే స్థితిని కోల్పోయి, జీతాలకు బదులుగా భూదానాలు చేశారు. ఈ విధంగా ఎవరైతే భూధానాలు స్వీకరించారో, వారు రాజుకు ప్రజలకు మధ్య మధ్యవర్తులుగా లేక భూస్వాములుగా ఏర్పడినారు.

ఈ భూస్వాములు రాజుతో పాటు సమానంగా, ఖరీదైన జీవితం గడిపినారు. అందువల్ల తాము అనుభవించుటకు రాజుకు ఒప్పందం ప్రకారంగా పన్నులు చెల్లించుటకు, సర్వాధికారులు వినియోగించి ప్రజలపై విపరీతంగా పన్నులు విధించి రైతులుగా ఉన్నవారు రైతు కూలీలుగా మారిపోయేటట్లు వ్యవహరించారు. ఈవిధంగా మధ్యవర్తిత్వం లో ఆర్థికంగా, సైనికంగా పరిపుష్ట చెంది, రాజు బలహీనుడైనప్పుడు వీరు స్వతంత్రం ప్రకటించుకున్నారు. ఈ భూస్వామ్య విధానం వల్ల ఒకవైపు ప్రజలు నష్టపోగా, మరొకవైపు రాజులు

దెబ్బతిన్నారని ఈ భూస్వాముల తిరుగుబాట్లే, ఆర్థికంగా గుప్త రాజులు బలహీనంగా మారడం గుప్తుల పతానానికి ప్రధాన కారణం అని చరిత్రకారుల అభిప్రాయము.

**9. సారాంశము:**

గుప్త సామ్రాజ్యము భారతదేశ రాజకీయ చరిత్రలో గొప్ప మార్పులను తీసుకు వచ్చినది. మొదటి పర్యాయము రాజుతో పాటు సమాంతరంగా భూస్వాములు అనే స్థానిక పాలకుల పాలన ప్రారంభమైనది. ఈ తరహా పాలన అటు కేంద్రంలో ఉన్న రాజును బలహీనపరిచినది. ఇటు రాజ్యంలో ఉన్న సామాన్య ప్రజలను అనేక కష్టాలకు గురి చేసినది. అంతేగాక వీరి చేతిలో సైనికబలం ఉండటం వల్ల రాజు వీరి మీద ఆధారపడి ఉండటం వల్ల బలమైన సైన్యం లేకపోవడంతో విదేశీ దాడులను ఎదుర్కొలేక రాజ్యం పతనమైంది.

**10. మాదిరి ప్రశ్నలు:**

1. రెండవ చంద్రగుప్తు విక్రమాదిత్యుని గొప్పతనమును వివరించుము.

2. గుప్త రాజ్య పతనానికి కారణాలు వివరించండి.

3 స్కంద గుప్తుడు

4. ఫాహియాన్

**ఉపయుక్త గ్రంథాలు:**


1. Jha, D.N - Ancient India an Introductory outline

2. Sharma R.S - Ancient India

3. Sharma R.S - Indian Foundation

4. Thapar.R - History of India

5. Maity.S. K - Economic Life In North India In The Gupta Period(300 AD-550 AD)


డా.జె కృష్ణప్రసాద్ బాబు.

UNIT-3

పాఠం-3

# గుప్తుల పరిపాలన

1. విషయ క్రమం

2. లక్ష్యాలు

3. పరిచయం

4. పరిపాలనా విధానము:

4.1 గణతంత్ర పాలన

4.2 రాజరిక పాలన:

4.2.1 కేంద్ర ప్రభుత్వము:

4.2.1.1 రాజు

4.2.1.2 మంత్రులు

4.2.2 భుక్తి పాలన లేక రాష్ట్ర పాలన

4.2.3 విషయపాలన

4.2.4 స్థానిక పాలన:

4.2.4.1 పట్టణ ప్రభుత్వం

4.2.4.2 గ్రామ ప్రభుత్వం

5. రెవెన్యూ పాలన

6. సైనిక పాలన

7. న్యాయపాలన

8. సారాంశము

9. మాదిరి ప్రశ్నలు

10. ఉపయుక్త గ్రంథాలు

3. పరిచయం:

క్రీస్తుపూర్వం 2వ శతాబ్దంలో మౌర్యుల పతనానంతరం ఐక్యంగా ఉన్న భారత దేశము పలు భాగాలుగా విడిపోయి విదేశీయుల దండయాత్రలకు గురై దాదాపు నాలుగు వందల సంవత్సరాలు విదేశీయుల ఆధీనంలో ఉండిపోయినది. అటువంటి భారతదేశాన్ని మరొక పర్యాయం ఏకం చేయడానికి కృషిచేసిన వారు గుప్తులు. గుప్తరాజులలో ముఖ్యంగా సముద్రగుప్తుడు, రెండవ చంద్రగుప్త విక్రమాదిత్యుడు, స్కంద గుప్తుడు మొదలగు బలమైన రాజులు గుప్త రాజ్యాన్ని విస్తరింపచేశారు. సముద్రగుప్తుడు యుద్ధాల ద్వారా ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర భారతదేశంలో అధికారాన్ని ఏర్పరచగా, రెండవ చంద్రగుప్తుడు వివాహ సంబంధాలు, దౌత్యనీతి, యుద్ధాలతో పశ్చిమ, దక్కన్, మధ్య, భారతదేశంలో రాజ్య విస్తరణ చేసి పటిష్ట పరిచినారు. కుమార గుప్తుడు పశ్చిమోత్తర సౌరాష్ట్ర మొదలగు ప్రాంతాలలో గుప్త రాజ్య పటిష్టతకు కృషి చేసినాడు. గుప్త రాజులు కేవలం రాజ్యవిస్తరణ తో ఆగిపోక పటిష్టమైన పాలనా వ్యవస్థను ఏర్పరిచి దాదాపు 250 సంవత్సరాలు తమ అధికారమును నిలబెట్టుకొని అనేక రంగాలలో విజయం సాధించారు. వీరి పరిపాలన శాస్త్రీయ పద్ధతిలో ఏర్పాటు చేయబడినది.

4.1 గణతంత్ర పాలన:

గుప్తుల కాలం నాటికి రాజరిక ప్రభుత్వాలు బాగా విలసిల్లినప్పటికి పంజాబ్, రాజస్థాన్ ప్రాంతాలలో గణతంత్ర రాజ్యాలు కొనసాగినవి. వీటి విషయాలలో గుప్త రాజులు జోక్యం చేసుకొనక వాటి స్వతంత్రమును గౌరవించారు. పరిపాలనా సౌలభ్యం కొరకు కొంత మంది కులీనులు కేంద్ర ప్రభుత్వంగా ఏర్పడి నామమాత్రపు రాజును అధిపతిగా ఎన్నుకుంటారు. కేంద్ర ప్రభుత్వమునకు పరిపాలన విషయంలో సహాయ సహకారాలు ఇచ్చేందుకు కేంద్ర నిర్వహణ కమిటీ ఎన్నుకోబడుతుంది. కాలక్రమేణ గణతంత్రరాజులు రాజ, మహారాజ

మొదలగు బిరుదులు పొందటం గమనార్హం. గుప్తుల కాలం నాటి గణతంత్ర రాజ్యాలు మాళ్వా, అర్జునాయన, సమకాలిక, మాధీయ, ముద్ర, కునింద, కక, ఖరపరిక, అభిర, మొదలగునవి

**4.2 రాజరిక పరిపాలన:**

గుప్తుల కాలం నాటికి రాజరిక ప్రభుత్వాలు బాగా ప్రచారంలోకి వచ్చాయి

**4.2.1 కేంద్ర ప్రభుత్వం:**

**4.2.1.1 రాజు:**

గుప్తులు దైవదత్తాధికార సిద్ధాంతాన్ని విశ్వసించినారు. వీరికాలంలో రాజు దైవాంశ సంభూతుడనే అనే భావన ఏర్పడినది. రాజు ప్రజలను రక్షించి వారిని పాలించడానికి స్వర్గం నుండి దేవదూతగా వచ్చినవాడని వారి అభ్రిపాయం. అందువల్ల రాజును ఎదురించటము అంటే దైవాన్ని ఎదిరించడంతో సమానం. అలహాబాద్ శాసనంలో సముద్రగుప్తుడిని కుబేరుడు, వరుణుడు, ఇంద్రుడు, యముడితో పోల్చడం జరిగినది. రాజ్యంలోని నాలుగు దిక్కులలో ధర్మాన్ని నాలుగు పాదాలతో నడిపించే శక్తి ఉన్న ప్రభువు. ఆనాటి సాహిత్య ఆధారాల ప్రకారంగా రాజు సర్వాధికారి. ఇతని తీర్పులు దేవుని తీర్పుతో సమానము. న్యాయమును పరిరక్షించడంలో విష్ణు దేవునితో పోల్చబడినది. ఇతనిని ఫృధ్వీ వల్లభ అనే పేరుతో పిలిచేవారు. అయితే అక్కడక్కడా దైవ దత్తాధికార సిద్ధాంతానికి వ్యతిరేకత అప్పుడప్పుడు కనిపిస్తూ ఉండేది. బాణుడు ఈ సిద్ధాంతాన్ని వ్యతిరేకించి, ఇది రాజ్య పతనానికి దారి తీస్తుందని అభిప్రాయపడ్డాడు. చైనా యాత్రికుడైన ఫాహియాన్, హుయాన్ త్సాంగ్, అరబ్బు వ్యాపారి సూలేమాన్, వెనీస్ యాత్రికుడు మార్కో పోలో మొదలగువారు రెండవ చంద్రగుప్తుడు, హర్షుడు, మొదటి భోజుడు, రుద్రమదేవి మొదలగు వారు తమ భాద్యతను నెరవేర్చడానికి ప్రజాక్షేమం కొరకు ఈ లోకానికి వచ్చిన దైవాంశ సంభూతులుగా వర్ణించారు.

గుప్తులు కేవలం పరిపాలనా అధికారాలే కాక సాహిత్యం, సంగీతం, వినోదం, క్రీడలు, మల్లయుద్ధాలు మొదలైన వాటిలో ఆసక్తి కనబరిచి తమ ప్రతిభను చూపినారు. ఉదాహరణకు సముద్రగుప్తుడు తనకు సంగీతంలో ప్రవేశం ఉన్నట్లు నాణేల మీద వీణ వాయిస్తున్నట్లుగా ముద్రించుకున్నాడు.

**4.2.1.2 మంత్రులు:**

రాజు మంత్రివర్గ సహకారంచే రాజ్యాన్ని పరిపాలించేవారు. వీరిని సచివులు లేక మంత్రులు అని పిలిచేవారు. సమర్థత, ధైర్యం గల వారిని మంత్రులుగా నియమించే వారని ఆనాటి శాసన, సాహిత్య ఆధారాలు తెలుపుతున్నాయి. మంత్రి పదవికి కావాల్సిన ముఖ్య అర్హత సైన్యాన్ని నడిపించే శక్తి, తెలివితేటలు ఉండాలి. మంత్రులు వారికి కేటాయించిన శాఖలను అమలు చేయగలగాలి. ఆనాటి మంత్రులతో గురించి కాళిదాసు

రచనల ప్రకారం నాటి మంత్రిమండలిలో మూడువర్గాలు మంత్రులు ఉండేవారు. వీరు విదేశీ వ్యవహారాలు, ఆర్థిక విషయాలు, న్యాయ విషయాలు చూసుకునేవారు. రాజ్యంలో శాంతిభద్రతలు చూసుకునేవారిని సంధి విగ్రహాక అని పిలిచేవారు.

1) సర్వాధ్యక్ష :

ఇతడు రాజ్యంలోని అన్ని శాఖల మీద అధికారం కలిగి ఉంటాడు. కేంద్రంలో తీసుకోబడిన నిర్ణయాలను పరిపాలన శాసనాలు గా రూపొందించి, రాష్ట్రాలకు పంప వలసిన బాధ్యత యితనిది.

2) మహా సేనాపతిః

రాజ్యంలోని సర్వ సైన్యానికి సేనాధిపతి. ఇతడి ఆధీనంలో సైన్యం ఉంటుంది. సైనిక వ్యవహారాలు నిర్వహించడం అతని బాధ్యత.

| | | | |
|---|---|---|---|
| 3) | మహా దండనాయక | - | ముఖ్యన్యాయాధిపతి |
| 4) | రణభాండాగారాధికరణ | - | సైనిక ఖర్చులు నిర్వహణ |
| 5) | మహాబలాధికరణ | - | సైనిక విభాగాధిపతి |
| 6) | దండ పాలక | - | రక్షకభటాధిపతి |
| 7) | మహా సంధి విగ్రహాక | - | విదేశీ వ్యవహారాల మంత్రి |
| 8) | భాండా గారాధికృత | - | కోశాధికారి |
| 9) | మహాక్షప్తాలిక | - | శాసనాలను భద్రపరచట |
| 10) | వినయ స్తిత స్థాపన | - | మతాఖాధిపతి |
| 11) | మహా ప్రతీహార | - | రాజు అంతఃపుర భద్రత |

వీరేకాక ప్రతిహారులు, రాజన్యులు, కూమారామాత్యులు, కంచుకిలు మొదలగు అధికారులు ఉండేవారు. వీరందరి సహాయ సహకారాలచే పరిపాలన సమర్థవంతంగా జరిగేది.

4.2.2 భుక్తి పాలన లేక రాష్ట్ర పాలనః

**గుప్తుల పరిపాలన** **చరిత్ర**

పరిపాలనా సౌలభ్యం కొరకు గుప్తులు తమ రాజ్యాన్ని భుక్తులుగా విభజించారు. **ఉపరిక లేక భోగపతిః**

ఇతడు రాష్ట్రానికి లేక భుక్తికి సర్వాధికారి ఇతడు రాజుచే నియమింపబడతాడు. సాధారణంగా రాజకుమారులు లేక రాజ కుటుంబీకులను రాష్ట్రాధిపతులుగా నియమించేవారు. కొన్ని పర్యాయాలు సమర్థులైన వారిని కూడా నియమించేవారు.

**ఉదాహరణ** చిరుతదత్త, ప్రాణదత్త, బంధువర్మ మొదలగు వారు పురంధర్ వర్ధన్, సౌరాష్ట్ర, మందసర్ మొదలగు రాష్ట్రాలకు గవర్నర్ లుగా నియమింపబడినారు. వీరు తమ తమ రాష్ట్రాలలో శాంతిభద్రతలను కాపాడుట, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టుట మొదలగు బాధ్యతలు నిర్వహించే వారు. వీరికి పరిపాలనలో ఇతర పాలనాధికారులు సహాయం చేసేవారు.

**4.2.3 విషయపాలనః**

గుప్తులు తమ రాష్ట్ర ప్రభుత్వాలను లేక భుక్తులను విషయములుగా విభజించారు. విషయానికి అధిపతి విషయపతి. ఇతడు ఐదు సంవత్సరాల పదవీ కాలంలో నియమింపబడతాడు. ఇతనికి పరిపాలనలో సహాయ పడుటకు విషయ మహత్తర అనే ఒక సలహా సంఘం ఉంటుంది.

దీనిలో 30 మంది సభ్యులు ఉంటారు. మీరందరూ విషయపతిచే నియమింపబడతారు. వీరు అనేక శ్రేణులు, వర్గాల నుండి ప్రాతినిధ్యం వహిస్తారు.

| | | | |
|---|---|---|---|
| a) | **సార్ధవహ** | - | **వర్తక వాణిజ్యాల ముఖ్య కార్యదర్శి** |
| వ) | **నగరశ్రేష్ఠి** | - | **శ్రేణి అధిపతి** |
| 3 | **ప్రధమ కాయస్థ** | - | **ప్రధాన లేఖకుడు** |
| 4. | **ప్రధమ కులిక** | - | **ప్రధాన సాంకేతిక సలహాదారుడు** |

ఈ విధంగా విషయ ప్రభుత్వం గుప్తుల పాలనలో ఎంతో ముఖ్య పాత్ర వహించినది.

**4.2.4 స్థానిక పాలనః**

స్థానిక ప్రభుత్వం

పురపాలక, పట్టణ ప్రభుత్వం(సలహాసంఘం)

గ్రామ ప్రభుత్వం గ్రామికుడు (పంమండలి అనే సలహాసంఘము)

### 4.2.4.1 పట్టణ ప్రభుత్వం:

గుప్తుల కాలం నాటి పాటలీపుత్రం, తక్షశిల, మందసర్, ఉజ్జయిని మొదలగునవి నగరాలుగా అభివృద్ధి చెందడం వల్ల వాటి పరిపాలన నిర్వహణ కొరకు ప్రభుత్వం అవసరమైనది. ఈనగరపాలనకు పురపాలిక అధిపతి. ఇతడు విషయపతిచే నియమింపబడతాడు. ఇతనికి సహాయంగా ఒక సలహా సంఘము ఉంటుంది. వీరు ప్రధానంగా ప్రజలపై పన్నులు విధించుట, పన్నులు వసూలు చేయుట మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తారు. పురపాలిక నగరానికి సంబంధించి ఆరోగ్యం, పరిశుభ్రత, ప్రాథమిక విద్య మొదలగు విషయాలు నిర్వహించేవారు.

### 4.2.4.2 గ్రామ ప్రభుత్వం:

గుప్తుల పరిపాలన విషయంలో చివరి భాగము గ్రామము. గ్రామానికి అధిపతి గ్రామీణుడు లేక గ్రామాధ్యక్షుడు. గ్రామంలో శాంతిభద్రతలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించు ఇతని విధులు. ఇతనికి పరిపాలనలో సహాయంచేయుటకు పంచ మండలి అనే అనధికార సలహాసంఘం ఉంటుంది. ఈసలహా మండలి వ్యవసాయం, ఉద్యానవనాలు, నీటిపారుదల, గ్రామసంరక్షణ, గ్రామతగాదాలు, గ్రామసంక్షేమ కార్యక్రమాలు అనే భాగాలుగా విడిపోయి పరిపాలనాభివృద్ధి చేసేవారు.

## 5. రెవెన్యూ పాలన:

గుప్తుల పరిపాలనా విధానంలో రెవెన్యూ పాలన ముఖ్యమైనది. రాజ్యానికి ప్రధాన ఆదాయం వ్యవసాయంపై విధించే పన్ను. ఈపన్ను సాధారణంగా 1/6 వంతు ఉండేది. అయితే భోగ అనే పన్ను కూడా విధించినట్లు తెలుస్తుంది. కేవలం పంటలపైనే కాక అడవులు, పచ్చిక బయళ్ళు, మార్కెట్లు, నిధులు మొదలయిన వాటి నుండి కూడా ఆదాయం వచ్చేది. అత్యవసర సమయాలలో పన్నులు పెంచబడేవి.

## 6. సైనిక పాలన :

గుప్తుల పాలనా కాలంలో సైనిక వ్యవస్థ విస్తృతంగా ఉండేది.సైనిక వ్యవహారాల మంత్రి మహా సేనాపతి కేంద్రంలో ఉండేవారు. ఇతనికి సహాయంగా రణభాండాగారాధి కరణ సైనిక ఆదాయ వ్యవహారాలు చూసుకొనే రాజ్యంలో వీరేకాక బలాధికృత, మహాబలాధికృత మొదలగు సైనిక అధికారాలు కూడా ఉండేవారు. గజదళాధిపతిని చాముప అని, ఒంటెల దళాధిపతిని భటశ్వపతి అని పిలిచేవారు. సైనికులకు శిరస్త్రాణాలు, కవచాలు ఇవ్వబడినాయి. అలహాబాద్ స్తంభ శాసనం ప్రకారం విల్లంబులు, బాణాలు, ఖడ్గాలు, ఈటెలు, బల్లాలు, గొడ్డళ్ళు మొదలగు ప్రధాన యుద్ధ ఆయుధాలు సైనికులకు సరఫరా చేసినట్లు తెలుస్తోంది. అయితే రాను రాను రథ

బలము తగ్గిపోయింది. రాజస్థాన్ మొదలగు ఏడారి ప్రాంతాలలో ఒంటెల దళాన్ని ఎక్కువగా ఉపయోగించేవారు. దక్షిణ భారతదేశంలో నావికాదళాన్ని కూడా నిర్వహించినట్లు తెలుస్తోంది.

### 7. న్యాయ పాలన:

గుప్తుల కాలంలో న్యాయ వ్యవస్థ విస్తృతమైనది. విశాలమైన రాజ్యానికంతటికి రాజు ఒక్కడే న్యాయాన్ని నిర్వహించలేడు. అందువల్ల ప్రతి ప్రభుత్వ వ్యవస్థలో చివరకు గ్రామ ప్రభుత్వం వరకు న్యాయ అధికారులు ఉంటూ తీర్పులు శిక్షలు అమలు పరిచేవారు. అయితే రాజ్యానికం తటికి రాజే న్యాయ నిర్ణయాధికారి. ఇతని న్యాయనిర్ణయం తుది తీర్పు. రాజు తర్వాత కేంద్ర ప్రభుత్వంలో మహా దండనాయక అనే న్యాయాధికారి వున్నట్లు శాసనాల తెలియజేస్తున్నాయి. భుక్తులలో, విషయాలలో, పట్టణాలలో, గ్రామాలలో కూడా న్యాయాధికారులు ఉండేవారు. జ్యూరీ పద్ధతి కూడా ఉన్నట్లు తెలుస్తుంది.

గుప్తుల కాలంలో న్యాయనిర్ణయాలు, తీర్పులు, శిక్షలు, కఠినంగా ఉండేవికావు. మరణశిక్షలు మొదలగునవి ఎప్పుడూ జరగలేదు. చేసిన తప్పు స్వభావం ప్రకారంగా అవయవాలు ఖండన ఉండేవి అని ఫాహియాన్ తన రచనలో పేర్కొన్నాడు. అయితే కొంతమంది చరిత్రకారులు ప్రకారం గుప్తుల కాలంలో మరణ శిక్షలు కూడా అమలు అయ్యేవి. విశాఖదత్తుని ముద్రారాక్షసం జునాఘడ్ శాసనం ప్రకారంగా భయంకరమైన తీర్పులు ఇచ్చినట్లు తెలుస్తుంది. ఉదాహరణ ఏనుగులతో తొక్కించటం, విషం పెట్టడం, మంటలలో తోసివేయడం నీళ్లలో ముంచటం మొదలగు చిత్రహింసలు ఉండేవి.

### 8. సారాంశము :

గుప్తుల పరిపాలన మహోన్నతమైనది. వీరు రాజ్యానికి సంబంధించి అన్ని రకాల ప్రభుత్వ విభాగాలను ఏర్పరచుకున్నారు. అధికార కేంద్రీకరణ అనే కేంద్రీకృత వ్యవస్థ వలే కాక పరిపాలన అనేక విభాగాలుగా ఏర్పడి, వివిధ స్థాయిల్లో వివిధ అధికారులు ఉంటూ వారి పరిధిలో పరిపాలన చేయటం వికేంద్రీకరణకు సూచిక. ఏదిఏమైనప్పటికీ మౌర్యులు వలే వీరు కూడా విశాలమైన సామ్రాజ్యాన్ని పటిష్టమైన పాలనావ్యవస్థతో నడిపించారు.

ప్రశ్నలుః

1. గుప్తుల కాలంలోని ప్రభుత్వ రకాలను వివరించుము.

2. గుప్తుల సాధారణ పరిపాలన విధానమును తెలుపుము.

3. గుప్తుల కాలంలోని రెవెన్యూ, సైనిక, న్యాయ పాలన విధానమును తెలుపుము

10. ఉపయుక్త గ్రంధాలుః


1.Jha, D.N - Ancient India, an Introductory outline

2.Raichudary R.C - An Advanced History of India

3. Sharma R.S - Ancient India

4.Thapar.R - History of India Volume-I


డా.జె కృష్ణప్రసాద్ బాబు.

# యూనిట్-3

## పాఠం-4

## గుప్తుల కాలం నాటి పరిస్థితులు

1. విషయసూచిక

2. లక్ష్యాలు

3. పరిచయం

4. గుప్తుల కాలం నాటి పరిస్థితులుః

4.1. ఆర్థిక పరిస్థితులు

4.1.1 వ్యవసాయం

4.1.2 వృత్తులు

4.1.3 వ్యాపారం

4.14 రహదారి మార్గాలు

4.15 శ్రేణులు

4.2 సాంఘిక పరిస్థితులుః

4.2.1 సమాజము

4.2.2 కుటుంబ వ్యవస్థ

4.2.3 బానిస వ్యవస్థ

4.2.4 స్త్రీల పరిస్థితి

4.2.5 ప్రజల జీవన విధానం

5. సారాంశము

6. మాదిరి ప్రశ్నలు

7. ఉపయుక్త గ్రంధాలు

2. లక్ష్యాలు:

--గుప్తుల కాలం నాటి పరిస్థితుల విశ్లేషణ

--గుప్తుల కాలంలో మార్పు చెందిన ఆర్థిక సాంఘిక పరిస్థితుల విశ్లేషణ

3. పరిచయం:

గుప్తుల కాలం వాస్తవానికి ఒక సంధియుగం. గుప్తులకాలం నాటి రాజకీయ, ఆర్థిక సాంఘిక, మత పరిస్థితులను విశ్లేషించి పరిశీలిస్తే క్రీస్తు పూర్వం నుండి వస్తున్న కొన్ని అంశాలు కొనసాగుతుండగా మారిన అంతర్జాతీయ పరిస్థితులు విదేశీ దండయాత్రలు (ఇండో, గ్రీక్, శకరాజులు, పార్థియన్లు, కుషాణులు) వల్ల అనేక అంశాలలో మార్పులు చోటు చేసుకున్నవి. గుప్తుల కాలంలో ఈ పాత కొత్త పద్ధతులు మిళితం అయినవి. ఈ సంగమం వల్ల కొన్ని నూతన పోకడలు సమాజం లో ఉద్భవించాయి. రాజకీయంగా చూస్తే అశోకుడంతటి చక్రవర్తి కూడా ఎలాంటి బిరుదులను పొందలేదు. కానీ గుప్త రాజులు మహారాజ రాజాధిరాజ మొదలగు బిరుదులు పొందటం పరిపాటి అయినది. సైనిక విషయంలో అంతకుముందు ఉన్న రధబలం కనుమరుగై అశ్వికదళ ప్రాధాన్యత పెరిగింది. ఆర్థిక పరిస్థితుల్లో భూదానాలు అనే నూతన ప్రక్రియ ప్రారంభమై, గ్రామాలు స్వయం సమృద్ధిగా మారి, దేశియ విదేశీ వ్యాపారాలు తగ్గిపోయి, అర్థిక పరిస్థితి బలహీనమైనది. సామాజకంగా చూసినా భూస్వాములు అనే నూతన ఉన్నత వర్గం ఏర్పడి ప్రజలు ఒక గ్రామం మరొక గ్రామంతో కూడా సంబంధాలు కోల్పోయి సేవల మార్పడి jajimani పద్ధతి అనే మార్పు వచ్చినది. మతపరంగా పరిశీలించినా క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దంలో జైన బౌద్ధ మతాల వల్ల పతనమైన వైదిక మతం నూతన స్వరూపంతో వైదిక మత పునరుజ్జీవనం కావింపబడి దేవాలయాలు, విగ్రహ పూజలు మొదలగునవి ప్రారంభమైనాయి. వీటికి తోడు సాంస్కృతిక పరిస్థితులు నూతనంగా ఏర్పడి అత్యున్నత స్థితికి చేరుకున్నాయి.

4. ఆర్థిక పరిస్థితులు:

4.1.1 వ్యవసాయము:

గుప్తుల కాలంలో ప్రారంభమైన నూతన ఆర్థిక వ్యవస్థ భూస్వామ్య వ్యవస్థ. గుప్త రాజులు మారిన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బ్రాహ్మణులకు, ఉన్నత సైనికాధికారులకు జీతాలు ధన రూపంలో ఇవ్వలేక భూదానాల

రూపంలో ఇవ్వడం ప్రారంభించారు. ఈ భూదానాలు గురించి సమకాలీన రాతి స్తంభ శాసనములు, హుయాన్ త్సాంగ్ రచనలు తెలుపుతున్నాయి. ఉదాహరణ ఢిల్లీలోని మెహరుల్లీ ఇనుప స్తంభ శాసనంలో వాడిన ఇనుము అత్యంత విలువైన నాణ్యమైన ఇనుముగా చెప్పబడుతుంది.

### 4.1.2 వృత్తులు:

గుప్తుల కాలం నాటి ప్రధాన వృత్తులు నేత పని, లోహపుపని, వడ్రంగి, కుమ్మరి, విలువైన రాళ్లు మొదలగునవి. భారతదేశ వస్త్రాలకు దేశంలోని ఉత్తర దక్షిణ ప్రాంతాల లోనే కాక విదేశాలలో కూడా మంచి గిరాకీ ఉండేది. క్రీ.పూ 200 నుండి సిల్క్ ను చైనా నుండి దిగుమతి చేసుకుని పట్టు వస్త్రాలు తయారు చేసి రోమ్ నగరానికి ఎగుమతి చేసేవారు. దంతపు వస్తువులు, ఇత్తడి, రాగి, తగరము, ఇనుము, మొదలగునవి లోహ వృత్తులు బాగా కొనసాగినవి. వీటితో పాటు బంగారము, వెండికి కూడా బాగా ప్రాధాన్యత ఉండేది. ముత్యాలు అడవులలో దొరికే విలువైన రాళ్ళు మొదలగునవి కూడా జరిగేవి. మట్టి పాత్రలు తమ ప్రాధాన్యతకు కొనసాగించినేవి.

### 4.1.3 వ్యాపారం:

రాజ్యానికి ప్రధాన ఆదాయం వ్యవసాయమే, అయినా వ్యాపారం కూడా ఒక ప్రధాన ఆదాయ మార్గమే, అయితే గుప్తుల కాలం నాటికి ఉవ్వెత్తున విదేశీ వ్యాపారం జరుగుతూ ఉండేది. చైనా నుండి ముడి పట్టు తీసుకొనివచ్చి భారతదేశంలో పలు రకాల పట్టు వస్త్రాలు తయారుచేసి, రోమ్ కు ఎగుమతులు చేసి విశేషంగా ఆదాయం పొందినారు. అటువంటి వ్యాపారం గుప్తుల కాలం నాటికి రోమ్ దేశము హుణుల చేతిలో ఓడిపోయి తన ప్రాభవాన్ని కోల్పోవటం, పైగా రోమ్ ప్రజలు పట్టువస్త్రాల తయారీ నేర్చుకోవటం, భారతదేశంతో సంబంధం లేకుండా నేరుగా వారు చైనా నుండి దిగుమతి చేసుకోవడంతో, భారతదేశ అంతర్జాతీయ వ్యాపారం దెబ్బతిని, మన దేశ ఆర్థిక వ్యవస్థపై పడింది. దీనికితోడు భూదానాలు ఇవ్వటం, భూస్వామ్య వ్యవస్థ ఏర్పడటం, భూస్వాములు తమ ఆధీనంలో గ్రామాలను ఉంచుకోవటం, ఇతర గ్రామాలతో సంబంధాలు లేకపోవడం వల్ల దేశీయ వ్యాపారం కూడా సన్నగిల్లి గ్రామాలు స్వయంసమృద్ధి గ్రామాలు గా ఏర్పడినాయి. అయితే ఆనాడు జరిగిన వ్యాపారంలో సుగంధ ద్రవ్యాలు, గంధం చక్క, ముత్యాలు, విలువైన రాళ్లు, సుగంధ లేపనాలు, నీల మందు, ఔషధములు మొదలగునవి ఎగుమతి చేయగా పట్టువస్త్రాలు చైనా నుండి దిగుమతి అయ్యాయి. అగ్రహార భూదానాలు మత పద్దితిలో ఇవ్వబడేవి. బ్రాహ్మణులకు బౌద్ధ, జైన, మత, సంస్థలకు ఇచ్చేవారు. ఇలాంటి భూదానాలపై రాజ్యానికి ఎటువంటి పన్నులు వచ్చేవికావు. ఈ భూదానాలు పొందిన బ్రాహ్మణులకు కానీ బౌద్ధ జైన సంస్థలకు కాని పన్నులు వచ్చేవి. ఇలాంటి భూదానాలు వారసత్వంగా ఉంటాయి. అయితే రాజు తనకు ఇష్టమైనప్పుడు వీరిని తొలగించి ఇతరులకు ఇవ్వవచ్చు. ఇక రెండవది ఉద్యోగులకు జీతాలకు బదులుగా ఇచ్చే భూదానాలు, ప్రారంభంలో ఇలాంటివి తక్కువగా ఉండేవి తర్వాత కాలంలో ఇవి ఎక్కువగా జరిగినవి.

**ఆనాటి భూములు మూడు రకాలుగా ఉండేవి.**

**(1) బీడు భూములు (ప్రభుత్వ ఆదీనంలో ఉన్నవి)**

**(2) వ్యవసాయ భూములు (ప్రభుత్వ భూములు)**

**(3) ప్రైవేటు వ్యక్తుల భూములు**

వీటిలో మొదటి రకం భూములను సాధారణంగా రాజు భూదానాలుగా ఇచ్చేవారు. రెండవ రకం భూములను కూడా అప్పుడప్పుడు ఇచ్చేవారు. ఇలాంటి భూములు ఇవ్వటం వల్ల ఆయా భూములలో పనిచేస్తున్న కౌలుదారుల పరిస్థితి దయనీయంగా మారింది. భూదానాలు పొందిన మధ్యవర్తులు తమ పరిధిలోని భూముల లో పనిచేస్తున్న కౌలుదార్ల నుండి 1/2 లేదా 1/3 భాగం పొందేవారు. మిగిలిన ప్రతిఫలము కౌలుదార్లు పొందుతారు. భూముల ధరలు వాటి సారవంతమును బట్టి ఉంటాయి. సాగులో ఉన్న భూములధరలు బీడు భూములు కంటే మూడు రెట్లు అధికంగా ఉంటాయి.

హుయాన్ త్సాంగ్ పేర్కొన్నట్లు గోధుమ చెరుకు పశ్చిమోత్తర భారతదేశంలో, వరి, మగధ, తూర్పు ప్రాంతంలో పండించినట్లు తెలుస్తుంది. అనేక రకాల పండ్లు కూరగాయలు పండించేవారు. ఈకాలం నాటి ప్రముఖ సాహిత్య గ్రంథం అమరకోశం అనేక ఉద్యానవనాలు, మొక్కలు, అడవులు గురించి విలువైన సమాచారం ఇస్తుంది. వ్యవసాయంలో నీటిపారుదలలో నీటి చక్రాలు విరివిగా ఉపయోగించారు. మౌర్యుల కాలంలో నిర్మింపబడిన సుదర్శన తాటకమును మరొక పర్యాయం మరమ్మతులు గావించి ఉపయోగానికి తీసుకొని వచ్చారు. భూమిశిస్తు ప్రధాన ఆదాయాల పంటలు ప్రారంభ దశ నుండి పంట కోతకు వచ్చేవరకు వివిధ దశలలో పన్నులు విధించబడ్డాయి.

వెండి దంతపు వస్తువులు ఇధియోపియో నుండి, గుర్రాలు అరేబియా ఇరాన్, బాక్ట్రియా నుండి దిగుమతి అయ్యేవి. భారతీయ నౌకలు అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రం, చైనా సముద్ర తీరం నుండి నౌకా వ్యాపారం జరిగేది

ఈ నౌకవ్యాపారంలో భారతదేశం తరువాత కాలంలో వెనుకబడింది. దీనికి కారణం. సముద్రం మీదగా వెళ్లి ఇతర దేశాలలోని మ్లేచ్ఛులతో వ్యాపారం చేయటం భారతదేశ ధర్మసూత్రాల ప్రకారంగా నిషిద్ధం. అటువంటి వారిని సమాజం నుండి వెలి వేసే వారు. ఇలాంటి సాంఘిక నియంత్రణ వల్ల తమ వ్యాపారాలను తగ్గించుకోవడంతో వర్తక వ్యాపారాలు దెబ్బతిన్నాయి. దీంతో సాంప్రదాయకంగా వస్తున్న సముద్ర మార్గాలు రేవు పట్టణాలు తమ ప్రాముఖ్యతను కోల్పోయి కనౌజ్ ముఖ్య కేంద్రంగా బెనారస్ మధుర ప్రాంతాలు ప్రముఖ వస్త్ర

కేంద్రాలుగా మారిపోయాయి. అందువల్ల హర్షుడు తన రాజధానిని పాటలీపుత్రం నుండి కనౌజ్ స్థానేశ్వరంనకు మార్పు చేసుకున్నాడు.

**4.14 రహదారి మార్గాలు:**

సముద్రగుప్తుడు తూర్పు దక్షిణ భారతదేశ ప్రాంతాలపై దండయాత్రలు చేయడం మరియు హర్షుని పర్యటనల వల్ల భారత దేశంలోని అన్ని ప్రాంతాలకు రహదారులు సమాచార సౌకర్యాలు బాగా ఏర్పడినాయి. రహదారి మార్గాలలో ఎద్దులు ఏనుగులు ఇతర జంతువులతో బండ్లు నడిచేవి. గంగ యమున గోదావరి కృష్ణ కావేరి నర్మదా నదులు వ్యాపార నీటి మార్గాలుగా ఉండేవి. త్రామలిప్తి, ఘంటసాల కోడూరు మొదలగునవి. ఉత్తర భారతదేశానికి బరుకచ్ఛం, చేల్, కళ్యాణి కాంబ్రీ మొదలగునవి రేవు పట్టణాలు దక్షిణ తూర్పు దేశాలకు పడమర భారతదేశ మధ్యధరా సముద్రంలో వర్తక వ్యాపారాలు జరిగేవి. పాటలీపుత్రం, ఉజ్జయిని, వైశాలి, మధుర, ప్రయోగ కీశాంబి విదేశ మొదలగునవి ప్రముఖ వ్యాపార కేంద్రాలు.

**4.1.5 శ్రేణులు:**

ఈకాలం నాటికి శ్రేణి వ్యవస్థ పూర్తిగా రూపాంతరం చెందినది. ఇవి స్వయం ప్రతిపత్తితో తన అంతర్గత కార్యక్రమాలను జరుపుకున్నాయి. వీటిని ఆనాటి ప్రభుత్వాలు గుర్తించడమే కాక బాగా ప్రోత్సహించినవి. వృత్తుల వారు వృత్తి శ్రేణులు, వ్యాపార వర్గం వారు, వ్యాపార శ్రేణులను ఏర్పరుచుకున్నారు. ఏ శ్రేణి వారు ఆయా శ్రేణులలో సభ్యులుగా చేరాలి. ఈ సభ్యులు కార్యనిర్వాహకులను ఎన్నుకుంటారు. ఎన్నుకోబడిన ప్రతినిధులు శ్రేణి వ్యవహారాలను నిర్వహిస్తారు. ఉదాహరణకు పట్టు వస్త్రాల శ్రేణి, వీరు పట్టువస్త్రాలను నేయటం, అమ్మకాలు, లాభాలను ఆర్జించిన తరువాత సభ్యుల మూల ధనమును తమ దగ్గర ఉంచుకొని తక్కువ వడ్డీతో ఋణాలు తీసుకోవడం ఎక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వటం ఆనాటి బ్యాంకులు వల్లే తమ ధర్మాన్ని నిర్వహించేవారు. వ్యాపారంలో నష్టపోయిన మరణించిన సభ్యులను ఆర్థికంగా ఆదుకోవడం, భూములు కౌలుకు ఇవ్వటం జరిగేవి. వీటితో పాటు సమాజ శ్రేయస్సుకై దేవాలయాల నిర్మాణం మొదలగు కార్యక్రమాలు కూడా చేసేవారు బౌద్ధ సంఘాలు కూడా అర్థిక కార్యక్రమాలలో పాల్గొనేవి.

**4.2 సామాజిక పరిస్థితులు:**

**4.2.1 సమాజము:**

గప్తుల కాలంలో సమాజాన్ని మూడు ప్రత్యేక కారణాలు ప్రభావితం చేశాయి. మొదటిది వైదిక ధర్మ పునరుద్ధరణ, రెండవది విదేశీయులు అయిన శకులు, కుషాణులు, పార్థినులు, యుద్ధ పరంగా గానీ వ్యాపార నిమిత్తంగా భారతదేశంలో స్థిరపడిన వారిని వైదిక ధర్మం లోనికి స్వీకరించడం, మూడవది వాణిజ్య వ్యాపారం

అభివృద్ధి చెందడం ద్వారా ప్రజల జీవన స్థాయి పెరగడం, ఒక ప్రత్యేక వాణిజ్య వ్యాపార తరగతి ఏర్పడి నగర సంస్కృతి ఏర్పడటానికి దోహదం చేసింది. చతుర్వర్ణ వ్యవస్థకు ప్రాముఖ్యత ఇచ్చినా దాన్ని ఆచరణలో అది సరళీకరణ జరిగింది. సంఘములో బ్రాహ్మణులు ప్రాముఖ్యత పెరిగినప్పటికి క్షత్రియులకు బ్రాహ్మణులతో సమానమైన హోదా కల్పించారు. వైశ్యులు, శూద్రుల పరిస్థితి మెరుగైంది. బ్రాహ్మణులు తప్ప ఇతర కులాల వారు ఏ పనైనా చేసుకోవచ్చు. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, ద్విజులు, పవిత్రం అనే భావన పెరిగి శూద్రులు పంచమ కులాల వారు సమాజంలో చిన్నచూపు చూడబడి సమాజానికి దూరంగా ఉంచ బడినవారు. ఆనాటి ధర్మశాస్త్రాలు బ్రాహ్మణులు తమని తాము పవిత్రంగా మార్చుకోవడానికి వీలు ఉండేది. సమాజంలోని వర్ణవ్యవస్థ క్లిష్టతరంగా ఉంది. వీటికి ప్రధాన కారణం ఆనాటి మనుధర్మ శాస్త్రం, యాజ్ఞవల్క్య, నారద, బృహస్పతి మరియు కాత్యాయని శాస్త్రాలు సమాజంలోని అన్ని వర్ణాల పై ఆంక్షలు విధించినవి. చండాలులకు సంఘంలో స్థానం లేదు. వాళ్లు పట్టణానికి బయట నివసించేవారు. ఉన్నతవర్గాలలో వర్ణవ్యవస్థ సరళీకృతం గా వుండినది. అందువల్లే విదేశీయులను వైదికమతం లోనికి మార్పిడి చేసుకున్నారు. కులాంతర వివాహాలు జరుగుతూ ఉండేవి. బ్రాహ్మణుడైన వాకాటకరాజు రుద్రసేనాని వివాహం క్షత్రియురాలైన ప్రభావతి గుప్తాతో జరిగింది.

**4.2.2 సమిష్టి కుటుంబ వ్యవస్థ:**

గుప్తుల కాలంలో పితృస్వామిక కుటుంబం పద్ధతిని అనుసరించబడింది. తండ్రి ఇంటికి పెద్ద. తండ్రి నిర్ణయాల ప్రకారంగా కుటుంబసభ్యులంతా నడుచుకోవాలి. వ్యక్తిగత కుటుంబాలు లేవు. సమిష్టి కుటుంబంలో ఇంటికి పెద్దకుమారుడికి పూర్వీకుల ఆస్తిపై తండ్రితో పాటు కూమారునికి సమాన ఆస్తి ఉంటుంది.

**4.2.3 బానిస వ్యవస్థ:**

గుప్తుల కాలంలో బానిస వ్యవస్థ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. యుద్ధ ఖైదీలు, దివాలా తీసినవారు. జూదంలో ఓడిపోయినవారు, ఋణగ్రస్తులు బానిసలుగా పరిగణించబడ్డాడు. వారు. అయితే రుణం తీర్చిన తరువాత అతడు స్వేచ్ఛను పొందవచ్చు.

**4.2.4 స్త్రీల పరిస్థితి:**

స్త్రీల స్థానం తక్కువ అనే భావన కొనసాగింది. పితృస్వామ్య వ్యవస్థ సర్వసాధారణం అయినందువల్ల స్త్రీలు మగవారి కంటే తక్కువ అనే భావన కొనసాగింది. స్త్రీలు రజస్వల కాకముందే వివాహం చేయాలనే వాదన వెలువడింది. అగ్రవర్ణాల స్త్రీలకి విద్యావకాశాలుండేవి. పరదా పద్ధతి లేదు, కానీ ఆడ మగ దగ్గర సంబంధాలు ఒప్పుకునే వారు కాదు. ఆస్తి బాగా పెరగడం వల్ల పట్టణీకరణ వల్ల సంఘంలో వేశ్యవృత్తి నగర వధువు దురాచారాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. దేవాలయాల్లో దేవదాసీలను నియమించేవారు. స్త్రీలకు సంఘంలో

మగవారి కంటే తక్కువ స్థానం కొనసాగింది. పునర్వివాహానికి అడ్డంకులు లేవు. స్మృతులు, సంహితాలు, అమరకోశం, వాత్యాయనికి, కామసూత్రం ఆనాటి స్త్రీల పరిస్థితి గురించి తెలుపుతాయి. పునర్వివాహానికి అడ్డంకులు లేవు. గుప్తుల కాలంలో సతీసహగమనం ఉన్నట్లు తెలుస్తుంది. భర్త చనిపోతే భార్య తన పవిత్రతను కాపాడుకోవడం కొరకు ఆత్మహుతి చేసుకోవడం సతీసహగమనం గా చెప్పవచ్చు. మొదటి సతీసహగమనం యొక్క ఆధారము క్రీస్తుశకం 510 కి చెందిన ఎరాన్ శాసనంలో పేర్కొనబడినది. అయితే కొన్ని అనాగరిక జాతులతో సామూహిక సతి జరిగింది. తమ భర్తలు యుద్ధంలో వీరమరణం చెందినప్పుడు, వారు తమ పవిత్రతను కాపాడుకోవడానికి జరిగే ప్రక్రియ సామూహిక సతి.

### 4.2.5 ప్రజల జీవన విధానముః

ప్రజలు వ్యక్తిగతంగా నీతికి, ధర్మానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. మానవ సద్గుణాలైన అయినా నీతి, నిజాయితీ, దైవం, దాత్వీత్వం, మొదలగు గుణాలను ఆచరించేవారు. ముఖ్యంగా బ్రాహ్మణులు, క్షత్రియులు తప్పక ఆచరించేవారు. ప్రజలు వస్త్రధారణ, భోజన విషయంలో సామాన్య జీవితాన్ని పాటించేవారు. మద్యం మాంసం మొదలగు వాటిని క్షత్రియులు, వృద్ధులు ఆహారంలో తీసుకునే వారు. ప్రజల ఆహారంలో అన్నం, పప్పు, దినుసులు, గోధుమలు, కాయగూరలు, పండ్లు, పాల ఉత్పత్తులు, ఎక్కువగా తీసుకునేవారు. ఫాహియాన్ రచనల ప్రకారంగా ఆ కాలం నాటి ప్రజలు మాంసాహారము అల్లం ఉల్లిపాయలు ఉపయోగించలేదు. ఇది సత్య దూరమే. ఎందుకనగ ఫాహియాన్ బౌద్ధ బిక్షువు. అతడు బౌద్ధ బిక్షువులను చూసి ఆ విధంగా భావించి ఉంటాడు. కానీ ఇతర రచనల ప్రకారం ప్రజలు శాకాహారులుగా మాంసాహారులుగా ఉన్నారు. ఆనాటి స్మృతులు ప్రకారం స్త్రీలు మత్తుపానీయాలు మాంసాహారం తీసుకోకూడదని నిబంధనలు అంటే అంతకు ముందు స్త్రీలు ఈ రెండిటిని ఉపయోగించేవారని భావించవచ్చు. మగవారు ధోవతి పై అంగవస్త్రాన్ని ధరించేవారు. స్త్రీలు చీర, జాకెట్టు, లంగాలు, ధరించేవారు. శక కుషాణులు ప్రభావంతో రాజకుటుంబీకులు కోట్లు ప్యాంట్లు ధరించేవారు. శక స్త్రీలు జాకెట్లు ధరించేవారు. వస్త్రాలు నూలు పట్టు ఉన్నితో చేసేవారు. వివిధ రకాలైన ఆభరణాలు ధరించేవారు. బంగారం, వెండి, ముత్యాలు,. వజ్రాలతో చేసిన కంఠాభరణాలు, మువ్వలు ఉంగరాలు, గాజులు, వడ్డాణాలు, చెవి కమ్మలు ధరించేవారు.

### 5. సారాంశముః

గుప్తుల కాలం నాటి ఆర్థిక పరిస్థితులు పరిశీలిస్తే ఆర్థిక పరిస్థితులు, ఆర్థిక వ్యవస్థ మారిన వ్యవసాయ ఉత్పత్తులు, వృత్తులు, వ్యాపారం అభివృద్ధి చెందినట్లు కనిపించినా కానీ సంపదను పంపిణీ చేయటం లో దోపిడి విధానం పకడ్బందీగా, కఠినంగా జరగటం వల్ల ప్రజలు ఆర్థికంగా దోపిడీకి గురయ్యారు. భూస్వాములు, రైతులు, కౌలుదారులను దోపిడీ చేయటంతో రైతులగా ఉన్నవారు రైతు కూలీలుగా మారిపోయారు. అనగా సమాజంలోని ఉన్నత వర్ణాలు అయిన బ్రాహ్మణ క్షత్రియుల ఆర్థిక పరిస్థితి మెరుగు పడింది కానీ ఈ క్రింది వర్ణాల అయినా

శూద్ర, పంచమ, కులాల వారి పరిస్థితి ఇంకా దిగజారిపోయింది. సామాజికంగా పరిశీలించిన కట్టుబాట్లు ధర్మశాస్త్రాలు నైతిక విలువలు మొదలైన వాటితో వచ్చిన ధర్మశాస్త్రాలు బ్రాహ్మణ, క్షత్రియ వర్గాల వారికి ఎలాంటి ఇబ్బంది కలగలేదు. క్రింది వర్ణాలవారు అయినా శూద్ర పంచమ కులాలవారికి చాలా ఇబ్బంది కలిగించారు. ఫాహియాన్ తన రచనలలో పేర్కొంటూ పంచమ కులాలవారు ఊరికి దూరం లో నివసిస్తూ, ఎప్పుడైనా ఊర్లోకి వచ్చేటప్పుడు ఒక కర్రతో నేల మీద చప్పుడు చేస్తూ వచ్చేవారు. ఈ శబ్దం తో అందరూ పక్కకు జరిగి పోయేవారు. వీరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ జీవనం కొనసాగించేవారు. వీరి నీడ కూడా పడకూడదు అన్నంత దూరాన ఉండేవారు. వీరు అన్ని రకాల పశుపక్ష్యాదులను భుజించేవారు. స్త్రీల పరిస్థితి మాత్రం ఉన్నత వర్గాలైనా క్రింది వర్గాలైనా పురుషుడి ఆధీనంలో జీవించ వలిసి వచ్చింది.

6. మాదిరి ప్రశ్నలు:

1. గుప్తుల కాలం లోని ఆర్థిక పరిస్థితి లోని మార్పులను వివరించండి.

2. గుప్తుల కాలం లోని సాంఘిక లక్షణాలను గురించి వివరంగా రాయండి.

3. గుప్తుల కాలం నాటి స్త్రీల పరిస్థితి వివరించండి.

**7. ఉపయుక్త గ్రంధాలు**

1.Majundar R.C - An Advanced History of India

2. Mukharji R.K - The Comprehensive History of India

3. Sharma R.S - Ancient India

4. Jha, D.N - Ancient India an Introductory outline

5. Goyal S.R – History of Imperial Guptas

డా.జె.కృష్ణప్రసాద్ బాబు

UNIT: III పాఠం -5 LESSON :V

# గుప్తుల కాలం - పురోభివృద్ధి

(Classical Pattern)

1. విషయ సూచిక
2. లక్ష్యాలు
3. పరిచయం
4. గుప్తుల కాలంలో పురోభివృద్ధి - స్వర్ణయుగం

4. 1 వైదిక మత పునరుజ్జీవనము

4.2 భాగవతము

4.3 సాంస్కృతిక అంశాలు

- 4.3.1 సాహిత్యం
- 4.3.2 శాస్త్ర సాంకేతిక విజ్ఞానం
- 4.3.3 వాస్తుకళ
- 4.3.4 శిల్పకళ
- 4.3.5 చిత్రకళ
- 4.3.6 సంగీతం
- 4.4.7 వినోదములు

5. స్వర్ణయుగం కాదు

5.1 భూస్వామ్య పద్ధతి

6. సారాంశం
7. మాదిరి ప్రశ్నలు
8. ఉపయుక్త గ్రంధాలు

## 2. లక్ష్యాలు

-గుప్తుల కాలం నాటి మత సాంస్కృతిక పురోభివృద్ధిని అవగాహన చేయుట
- గుప్తుల కాలం నాటి భూస్వామ్య పద్ధతి సమాజాన్ని ఎలా కుంగదీసింది అర్థం చేసుకొనుట

## 3.పరిచయం

గుప్తుల కాలాన్ని చరిత్రకారులు సామ్రాజ్యవాద కాలంగా, గుప్తులు సామ్రాజ్యవాదులు, సామ్రాజ్య ప్రభుత్వాన్ని ఏర్పరచారని అభిప్రాయపడుతుంటారు. కాని వాస్తవానికి అది నిజం కాదు. ఎందుకనగా సామ్రాజ్యవాద ప్రభుత్వ ముఖ్య లక్ష్మణం 'కేంద్రీకృత అధికారం' ఇది ఎప్పుడు వీరి ప్రభుత్వంలో లేదు. ఒకవేళ విశాలమైన రాజ్య విస్తరణ అని భావిస్తే కొంత వరకు సమంజసంగా వుంటుంది. అదే విధంగా గుప్తుల కాలాన్ని 'స్వర్ణయుగం' గా వర్ణించారు. ఇది వాస్తవానికి ఉత్తర భారతదేశం ఉన్నత వర్గాల విషయంలో నిజమనిపిస్తుంది. ఎందుకనగా వారి జీవిన విధానం విలాసవంతంగా కనిపిస్తుంది. 20 వ శతాబ్ధ చరిత్రకారులు స్వర్ణయుగం' అనేది ఒక ఊహాజనితమైనదని భావించారు. అయితే గుప్తుల కాలంలో ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో కొన్ని విషయాలలో పురోభివృద్ధి జరిగింది. వైదిక మత పునరుజ్జీవనం, సాహిత్యం, సంగీతం, చిత్రలేఖనం, వాస్తు నిర్మాణం, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం మొదలగుఅంశాలలో చెప్పుకోదిగిన అభివృద్ధి జరిగింది . దక్కన్, దక్షిణ భారతదేశంలో ఈ అభివృద్ధి గుప్తుల తరువాత గోచరిస్తుంది.

### గుప్తుల కాలంలో పురోభివృద్ధి- స్వర్ణయుగం

గుప్తుల కాలంలో పురోభివృద్ధి చెందిన అంశాల వల్ల ఆనాటి ప్రజలు సుఖ శాంతులతో జీవించారని తెలుస్తుంది.

**శ్లో.. గాయంతి దేవాః కిలగీత కాని ! ధన్యస్తుతీ భరత భూమి భాగే !!**
**స్వర్గాపవగా స్వద హేతు భుతీ ! భవింత భూయః పురుషాః సురుస్వబాత్!!**
**- విష్ణు పురాణం**

- భారతదేశంలో నివసిస్తూ స్వర్గలోక సుఖాలను అనుభవిస్తూ దేవతల కంటే మిన్నగా జీవిస్తూ ఉన్న ప్రజలు, దేవతలు కూడా కీర్తిస్తున్నారాని దీని అర్థం.

4.1

## వైదిక మత పునరుజ్జీవనము

గుప్తుల కాలంలోవైదిక మతానికి మరొక పర్యాయము ఆదరణ లభించింది. మౌర్యుల కాలం నుండి జైన, బౌద్ధ మతాలు బాగా విజృంభించినా ఈకాలంలో వైదిక మతం తిరిగి పుంజుకున్నది. గుప్తుల కాలంనాటి శాసనములను పరిశీలించిన గుప్తులు వైదిక మతానికి బాగా ఆదరణ ఇచ్చినట్లు తెలుస్తుంది.గుప్తులు వైదిక దేవాలయాల నిర్మాణం చేసారు. శివుడు, విష్ణువు, శక్తి మొదలగు దేవతా విగ్రహాలను రూపొందించినారు. అశ్వమేధయాగాలు, యజ్ఞాలు ప్రారంభమైనాయి. గుప్తరాజులు తమను తాము 'పరమ భాగవతు'లమని పిలుచుకున్నారు. వీరి కాలంలో వైష్ణవ మతం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. విష్ణువు ఈ ప్రపంచంలోని మానవాళిని కాపాడుటకు రాక్షసులను సంహరించుటకు అనేక అవతారాలు ఎత్తవలసి వచ్చిందనే అభిప్రాయంతో 'దశావతారాలు' అనే భావన తీసుకుని వచ్చారు. విష్ణువు, నారాయణుడు, గదాధరుడు, జనార్ధనుడు, గోవిందుడు మరియు కృష్ణుడు అనే పర్యాయ పదాలతో పూజించారు. వీరు శైవ మతాన్ని కూడా బాగా ప్రోత్సహించినారు. గుప్తరాజుల అధికారులైన పృధ్వీసేన, సబ మొదలైన వారు శైవ మతమును అవలంభించినారు. శివుణ్ణి ఏక ముఖ లింగేశ్వరుడు, చతుర్ముఖ లింగేశ్వరుడుగా చిత్రీకరించినారు. నాణేలపై కూడా శివుడు మూడు ముఖాలతో ఒక ఎద్దుతో ముద్రింపబడినాడు. "శివుడు శంభు భూపతిగా, శూల పాణిగా, మహాదేవుడిగా పిలవబడినాడు.శివుడే కాక శక్తి దేవతలను కూడా పూజించడం ప్రారంభమైనది. లక్ష్మి, దుర్గ, పార్వతి మొదలగు వారు శక్తి మూర్తులుగా భావింపబడినారు. వీరే కాక, కార్తికేయ, గణేశుడు మొదలగు దేవతల ఆవిర్భావం కూడా జరిగినది.

గుప్తుల కాలంలో వైదికమతంలో భక్తిత మార్గము బాగా ప్రచారంలోకి వచ్చినది. భక్తితో భగవంతుడని ప్రార్థిస్తే మోక్షం లభిస్తుందనే భావన ప్రారంభమైనది. ఈవిధంగా వైదికమతంలో నూతన భావం లేక అర్థం రావటమే, పునరుజ్జీవనం. వేదకాలంలో మోక్షం పొంద వలెనంటే ఖర్చుతో కూడకున్న పని. పైగా ఉన్నత వర్గాలు, పురుషులకే సాధ్యమనే భావన ఉండేది. దీనితో విసుగు చెంది క్రింది వర్ణములు, స్త్రీలు అందరికి మోక్షం సమానం, ఖర్చు అవసరం లేని విధంగా చెప్పినందువల్లే జైన, బౌద్ధమతాలు ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఈ తప్పును గ్రహించిన బ్రాహ్మణులు జైన, బౌద్ధమతాల సమానత్వం అనే భావనను గుప్తుల కాలంలో తీసుకుని వచ్చేప్రయత్నం చేసారు. కాబట్టి వైదిక మత పునరుజ్జీవనంలో సరళీకృత పోకడలు కనిపిస్తున్నాయి. మోక్షం పొందుటకు అన్ని వర్గాల వారు సమానము. ఖర్చు పెట్టవలసిన అవసరం లేకుండా కేవలం భక్తితో ప్రార్ధిన చేసిన చాలు. ఇదే భగవద్గీతలో

కృష్ణుడి చేత అర్జునుడికి చెప్పిస్తూ ఫల, పుష్పం, తోయం ఏది ఇచ్చినారని కాదు, నిర్మలమైన భక్తితో భగవంతుడిని అర్చిస్తే మోక్షం కలుగుతుందని ప్రచారం చేసి సమస్త ప్రజలను ఆకర్షించినారు. ఇదీ జైన, బౌద్ధమతాలకు తీరని శరాఘాతం అయినది. దీనికితోడు ప్రజల దృష్టిని మరలకుండా ఉండేదాని కొరకు విగ్రహారాధన, బహుదేవతారాధన మొదలైనవి. ఈ విగ్రహాల సంరక్షణ కొరకు దైవ కార్యాలు నిర్వహించేందుకు ఆలయాల నిర్మాణం ప్రారంభమైనది. వీటికి సంబంధించి పురాణాలు దేవుడి యొక్క గొప్పతనాన్ని, మహిమలను చెప్పటం ప్రారంభమైనది. అయితే గుప్త చక్రవర్తులు పరమత సహనం పాటిస్తూ బౌద్ధ, జైన మతాలను ప్రోత్సహించినారు. ప్రఖ్యాత బౌద్ధ విద్వాంసులు అయిన అసంగుడు, వసుబంధు, కుమారదేవి, దిజ్ఞాగుడు మొదలగు వారు గ్రంథాలు రాశారు. ఈ కాలంలోనే గొప్ప కళా స్వరూపాలు అయిన అజంతా, ఎల్లోరా గుహలలో బౌద్ధస్థూపాలు, విహారాలు వచ్చాయి. జైనమతంలో కూడా కొత్త వ్యాఖ్యానాలు రాయబడినాయి.

### 4.2 భాగవతము

భాగవతము వైదిక మతంలోని వైష్ణవ శాఖకు చెందింది. వాస్తవానికి ఇది క్రీ.పూ. కాలానికి చెందినది. ఈ భావనను విశ్వసించేవారిని భాగవతులు అని అంటారు. ఈశాఖలో ప్రధానంగా విష్ణుమూర్తిని వాసుదేవుడిగా భావిస్తారు. దీనికి భగవద్గీత ఆధారం. తరువాత కాలంలో భాగవత పురాణం మరియు విష్ణుపురాణం మొదలగు గ్రంథాలు వచ్చాయి. క్రీ.పూ. 2 వ శతాబ్దం నాటికి విష్ణువు లేక వాసుదేవుడు నారాయణుడిగా మారిపోయాడు. తొలిరోజులలో విష్ణువు ఒక దేవుడిగా భావించబడిన తరువాత మధుర ప్రాంతంలో వాసుదేవుడుని కృష్ణుడు పేరుతో, దేవుడిగా ఆరాధింపబడి భక్తిగా మారింది. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం ఈ భాగవత భక్తి ... ఉన్నత స్థితిని చేరుకొని పంచరాత్ర ఆగమగా పేరుగాంచినది . రాజపుత్ర రాజులు ఈ ఆరాధనను దేశమంతా వ్యాప్తి చేయగా, తమిళనాడులో 12 మంది అళ్వారులు దీనిని ప్రచారం చేశారు.

## 4.3 సాంస్కృతిక అంశాలు

### 4.3.1

### విద్య, సాహిత్యం

గుప్తుల కాలంలో సాహిత్య, శాస్త్ర కళలు గొప్పగా అభివృద్ధి చెందాయి. ఆనాడు విద్యావ్యవస్థ ఉన్నందువల్ల పాటలీపుత్రం, వల్లభ, ఉజ్జయిని అవరపురం, వాట్సాగుల్మం, కాశి, మధుర, నాసిక్, కంచి మొదలగునవి గొప్ప విద్యా కేంద్రాలే కాకుండా, అక్కడ గొప్ప విశ్వవిద్యాలయాలు కూడా స్థాపించారు. ఈ విశ్వవిద్యాలయాలు స్వయం ప్రతిపత్తితో నడిచేవి. రాజులు, ధనవంతులు, భూమి, ధనం, ఇతర వస్తువులు ఈ విశ్వవిద్యాలయాలకు విరివిగా విరాళాలు ఇచ్చేవారు. ఈ విశ్వవిద్యాలయాలకు ప్రవేశం విద్యార్థి పూర్వ ప్రతిభ, అప్పటి యోగ్యత ఆధారంగా ఇచ్చేవారు. విద్యార్థి ప్రవేశం పొందినచో ఉచిత భోజన , నివాస వసతి కల్పించేవారు. ఆనాడు స్థాపించిన నలందా విశ్వవిద్యాలయం ప్రపంచ ప్రఖ్యాతిని ఆర్జించినది. విద్యార్థి సామర్థ్యం, అతని ఉత్సాహం ఆధారంగా మతసంబంధమైన విద్య లేక లౌకిక విద్య బోధించేవారు. విశ్వవిద్యాలయాలు దేశంలోని అన్ని ప్రాంతాలలో ఉన్నందున ఆనాడు విద్యావ్యాప్తి ఎక్కువగా జరిగేదని భావించవచ్చు.

గుప్త యుగాన్ని పెరిక్లెస్, అగస్టస్ లేదా 'క్లాసికల్ యుగం'గా పరిగణిస్తారు. ఎందుకనగా సాహిత్యంలో మతపరమైన, లౌకిక, సాహిత్యం గొప్పగా అభివృద్ధి చెందింది. హిందు, బౌద్ధ, జైన పండితులు వారి రచనల ద్వారా గొప్ప సాహిత్యాన్ని సృష్టించారు. సంస్కృత భాష జాతీయ భాషగా ఆవిర్భవించింది. ఈ కాలంలోనే సుందరమైన సంస్కృత భాష కావ్య పద్ధతిలో ఉచ్ఛ స్థితికి చేరుకుంది. రామాయణ, మహా భారతం ఆ కాలంలోనే ఈనాటి రూపం సంతరించుకున్నాయి. వివిధ పురాణాలు రాయడం పూర్తి చేసుకున్నాయి.

నారదస్మృతి, బృహస్పతి స్మృతి, వివిధ ధర్మశాస్త్రాలు రాయబడ్డాయి. ఈశ్వర, కృష్ణుడు సంఖ్యాకారిగా, వాత్సాయనుడి కామ సూత్రం , పంచతంత్రం విష్ణుశర్మ, అసంగుడు వసు బంధుడు, దిగ్నాగుడు, ధర్మపాలుడు (నలంద విశ్వవిద్యాలయ కులపతి) మొదలగు గొప్ప బౌద్ధ తత్వవేత్తలు. సిద్ధసేనుడు, రెండవ భద్ర భావుడు, ఉమాపతి గొప్ప జైన పండితులు.

వారు జైన సాహిత్యానికి నూతన వ్యాఖ్యానాలు రచించారు. గుప్తుల కాలంలో లౌకిక సాహిత్యం కూడా బాగా అభివృద్ధి చెందింది. ఆనాటి ప్రముఖ రచనలు వసుబంధుని స్వప్నవాసవదత్త , భట్టి రావణ వధ, భారవి కిరాతార్జునీయం, విశాఖదత్తుడి ముద్రారాక్షసం, శూద్రకుని మృచ్ఛకటకం, దండి రాసిన దశకుమార చరిత్ర, అమరసింహుడి అమరకోశం,

వాత్సాయనుడి కామసూత్రం. సంస్కృతంలో గొప్ప పండితుడు. కాళిదాసు రచనలు ఋతుసంహారం, మేఘదూత, రఘువంశం, కుమార సంభవం, మాళవికాగ్నిమిత్రం , విక్రమాంక చరితం, అభిజ్ఞాన శాకుంతలం. అలహాబాద్ స్తంభ శాసనకర్త హరిసేనుడు గొప్ప సంస్కృత పండితుడు.

4.3.2

**విజ్ఞాన సాంకేతిక శాస్త్రాలు**

ఈ కాలంలో వివిధ శాస్త్రాలు ఖగోళం, గణితం, వైద్యం, వ్యాకరణం ఇతర రంగాలలో అభివృద్ధి సాధించి జ్ఞానాభివృద్ధికి దోహదం చేసింది. ఆర్యభట్ట గొప్ప గణిత శాస్త్రవేత్త . తన గ్రంథం ఆర్యభట్టీయంలో బీజగణితం, త్రిజామితి, రేఖాగణితానికి సంబంధించి ఎన్నో కఠిన ప్రశ్నలకు సమాధానం కనుగొన్నారు. దశాంశ పద్ధతిని వైదిక మతస్థులు కనుగొన్నారు. ఈ పద్ధతిని ఆర్యభట్టు, వరాహమిహురుడు తమ గ్రంథాలలో విరివిగా వర్ణించారు.

వరాహమిహురుడు ఇంకొక గొప్ప ఖగోళ శాస్త్రవేత్త . ఇతడు బృహత్సంహితాన్ని రాశాడు. బ్రహ్మగుప్తుడు బ్రహ్మ సిద్ధాంతాన్ని రాశాడు. ఈ గ్రంథాలు కాకుండా శత పంచ శాఖ, వశిష్ట సిద్ధాంతం ఈ కాలానికి చెందినవే. ఈ కాలంలో వైద్యశాస్త్రం కూడా బాగా అభివృద్ధి చెందినది. నవనీతకం ఈ కాలానికి చెందిన గొప్ప వైద్య గ్రంథం. పశు వైద్య శాస్త్రం కూడా అభివృద్ధి చెందినది. ఆయుర్వేద, అశ్వ శాస్త్ర, ఏనుగులకు, గుర్రాలకు సంబంధించిన వ్యాధులను వర్ణించాయి. దీన్నిబట్టి పశు వైద్యం కూడా ఆ కాలంలో అభివృద్ధి చెందిందని చెప్పవచ్చు. లోహ శాస్త్రం కూడా ఈ కాలంలో పురోగతిని సాధించింది. ఢిల్లీలోని కుతుబ్ మినార్ దగ్గర ఇనుప స్థంభం ఈ కాలానికి చెందినది. వైద్యశాస్త్రంలో ప్రసిద్ధిగాంచిన వాగ్ధటుడు, శుశ్రుతుడు, ధన్వంతరి ఈ కాలానికి చెందిన వారే.

4.3.3

**వాస్తు కళ**

గుప్తుల కాలంలో స్థూపాలు, విహారాలు, చైత్యాలు, ఆలయ నిర్మాణం కొనసాగింది. సమకాలీన సాహిత్యం రాజ ప్రసాదాలు, భవంతుల గురించి తెలుపుతాయి. అజంతాలోని గుహలు ఈ కాలంలో నిర్మింపబడినాయి. రాజగృహంలోని ధమేకా, సాంచీ స్థూపాలు చాలా ప్రాముఖ్యమైనవి. గుప్తుల కాలంలోనే హిందూ దేవాలయాల నిర్మాణం మొదలైంది. దేవాలయాల అవశేషాలు జబల్పూర్, భూమ్రా, ఉదయగిరిలో ఉన్నాయి. దేవగఢ్‌లో దశావతార దేవాలయం, టీగ్వాలో విష్ణు ఆలయం, భూమ్రాలో శివాలయం, నాచనాకుటరాలో పార్వతి ఆలయం నిర్మించారు. ఈ దేవాలయాలన్ని రాతితో కట్టినారు. కానీ కొన్ని మాత్రం ఇటుకతో కట్టినారు.

### 4.3.4

### శిల్పకళ

గుప్తుల శిల్ప కళ పూర్తిగా దేశీయమైనది. మధుర, సార్‌నాథ్, పాటలీపుత్రం ముఖ్య కేంద్రాలు. ఈ కేంద్రాల్లో బుద్ధుడి విగ్రహాలు, హైందవ దేవీ దేవతల విగ్రహాలు తయారు చేసేవారు . మధురలో నిలబడిన బుద్ధుని విగ్రహం, సారనాథ్‌లో కూర్చొని ఉన్న బుద్ధుడి విగ్రహం ముఖ్యమైనవి. హిందూ దేవత, దేవుడి విగ్రహాలు చాలా ప్రదేశాలలో కలవు. శేష సాయి, విష్ణువు, గజేంద్రమోక్షం దృశ్యం, తపస్సు భంగిమలో గల నరనారాయణ మూర్తులు, భీతర్గాములోని వరాహం, మహిషాసుర మర్థిని, ఉదయగిరి ఎరాన్‌లోని వరాహ విగ్రహాలు, భూమ్రాలోని దుర్గ, మహిషాసుర మర్థిని, ముఖ్యమైన హిందూ విగ్రహాలు.

### 4.3.5

### చిత్రకళ

గుప్తుల కాలంలో చిత్రలేఖనం బాగా అభివృద్ధి చెందినది. అజంతాలోని 16, 17 గుహలలోని కుడ్య చిత్రాలు, భాగ్ గుహలోని చిత్రాలు ఈ కాలానికి చెందినవి. అజంతా గుహ 16 లో... చనిపోతున్న రాజకుమారి చిత్రం, 17 లోని తల్లీబిడ్డల చిత్రాలు చాలా అందంగా ఉన్నవి. గుహ కుడ్యాలలో బుద్ధుడి జీవిత విశేషాలు, బోధిసత్వుల బొమ్మలు, యక్షి, యక్ష, పక్షులు, హిందూ దేవి, దేవతల చిత్రాలు కూడా ఉన్నాయి.

### 4.3.6

### సంగీతం , నృత్యం

గుప్తులు సంగీతం, నృత్య కళలను బాగా పోషించారు. సముద్ర గుప్తుడి నాణేలు వీటికి నిదర్శనం. స్త్రీలు ముఖ్యంగా దేవదాసీలు , నగర వధులు , కళలలో శిక్షణ తీసుకునేవారు. వీటికి సంబంధించిన విషయాలు సమకాలీన సాహిత్యంలో రాయబడింది. గుప్త యుగం అభివృద్ధికి చిహ్నంగా నిలుస్తుంది. ముఖ్యంగా ఉత్తర భారత దేశం అన్ని రంగాలల్లో అభివృద్ధి సాధించింది. భారత అధిక భూభాగానికి రాజకీయ ఐక్యత చేకూర్చి ఆర్థిక సుసంపన్నం సాధించడం, పరమత సహనం, వైదిక మతం, సంస్కృత భాష పునరుద్ధరణ దేశంలో స్థిరపడిన విదేశీయులను సాంఘికంగా, మతపరంగా స్వీకరించి తగిన స్థానం కల్పించడం, శాస్త్ర సాంకేతిక, కళలలో అభివృద్ధి సాధించడం, ఆగ్నేయాసియాలో భారత సంస్కృతి విస్తరించడం మొదలగు ఇలాంటి గొప్ప సౌకర్యాలు సాధించింది. ఈ కాలం ప్రాచీన భారతదేశ చరిత్రలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. ఈ కాలం స్వర్ణయుగంగా చెప్పటానికి అర్హత సాధించింది. ప్రొ. రొమిల్లాథాపర్ ఈ కాలాన్ని స్వర్ణయుగంగా ఒప్పుకోలేదు. ఈమె ప్రకారం సౌఖ్య ప్రధమైన జీవితం ఉన్నత వర్గాల వారికే పరిమితం అయినది. గుప్తుల వైభవం అనేది ఉత్తర భారత దేశానికే పరిమితమైనది.

4.3.7

**వినోదములు**

కాళిదాసు ఫాహియాన్ మొదలగు వారి రచనల ప్రకారం గా చదరంగం , జూదము, వేట, కోడి పందెములు, బంతి ఆటలు మరియు రథ పందేలు వినోద క్రీడలుగా ఉండేవి. సంగీతం, నాట్యము, నాటకాలు మొదలగు ఇతర వినోద కార్యక్రమాలు జరిగేవి.

**5. స్వర్ణ యుగం భావన సరైనది కాదు**

పై విషయాలను పరిశీలించినా, గుప్తుల కాలంలో విద్య, సాహిత్యం, విజ్ఞానశాస్త్రాలు, వాస్తు శిల్పకళ, చిత్రకళ, సంగీత నృత్యాలు, వైదికమత పునరుజ్జీవనము మొదలగు వాటితో జరిపిన గొప్ప అభివృద్ధితో వీరి కాలం ఉన్నత కాలమని , స్వర్ణయుగం అని చెప్పక తప్పదు. అయితే వీటి వల్ల వచ్చే ప్రయోజనం ఎవరికి ? వీటిలో ఎంతమందిది భాగస్వామ్యం అని ఆలోచిస్తే తక్కువ శాతం జనాభా కలిగిన ఉన్నత వర్ణాల వర్గాల సుఖశాంతులకే ఇవి పరిమితమయ్యాయి అని చెప్పవచ్చు. అదే కాలంలో సామాన్య ప్రజల పరిస్థితి చూస్తే చాలా దారుణంగా తయారయ్యింది. దీనికి ముఖ్య కారణం గుప్తులు అనుసరించిన భూస్వామ్య విధానం.

5.1

**భూస్వామ్య పద్ధతి**

ఈ భూస్వామ్య పద్ధతి ఆర్థిక రంగానికి చెందినట్లు కనిపించినా దీని ప్రభావం రాజకీయ సాంఘిక సాంస్కృతిక రంగాల పై కూడా పడింది

**భూస్వామ్య పద్ధతి నిర్మాణము**

రాజు-రాణి

|

భూస్వాములు

(బ్రాహ్మణులు, దేవాలయాలు, ఉన్నత ఉద్యోగులు)

|

సేవలు చిన్న భూస్వాములు

| అధికారం

చిన్న చిన్న భూస్వాములు

|

రైతులు

ఈ భూస్వామ్య పద్ధతిలో రాజు తన ప్రజలపై పన్నులు విధించి వసూలు చేయు అధికారాన్ని బ్రాహ్మణులు, దేవాలయాలు, ఉన్నత ఉద్యోగులకు పుణ్యం పేరుతో, జీతాలకు బదులుగా ఇవ్వటంతో భూదానాలు స్వీకరించిన మధ్యవర్తులు లేక భోక్తలు తమకు సంక్రమించిన పన్ను వసూలు అధికారంతో ప్రజలపై విపరీతంగా పన్నులు విధించడం ప్రారంభించారు. ఈ భూస్వాములు అనేక దొంతరలుగా ఉండటం వల్ల పన్నుల ప్రభావం ప్రజలపై పడినది. ప్రతి స్థాయిలో భూస్వాములు తాము విలాసవంతంగా జీవించుటకు మరియు పైఅధికారికి పన్ను వసూలు చెల్లించుట కొరకు మొత్తాన్ని రైతులపై విధించారు. అందువల్ల రైతులకు పన్ను భారం ఎక్కువైంది. అదే రాజు పన్ను విధిస్తే నేరుగా రైతు పన్ను ప్రభుత్వానికి చెల్లిస్తాడు. మధ్యవర్తుల జోక్యం ఉండదు. కాబట్టి పన్ను భారం తక్కువగా ఉంటుంది. ఈ భూస్వామ్య విధానం రైతుకు రాజుకు మధ్య ఉన్న ప్రత్యక్ష సంబంధాన్ని తెంచి వేసింది. భూస్వాములు కేవలం పన్ను విధించే అధికారమే కాక చెల్లించలేని రైతులను శిక్షించటం , ఆస్తిని జప్తు చేయటం మొదలగు పోలీస్, న్యాయాధికారాలు కూడా చెలాయించినారు. ఈ విధంగా రైతులు తీవ్రంగా నష్టపోయి, రైతులుగా జీవించే స్థాయి నుండి రైతు కూలీలుగా మారిపోయారు.

ఇక రాజు వైపు నుండి పరిశీలించి చూస్తే రాజుకు ఈ పద్ధతి వల్ల పెద్ద ప్రయోజనం లేకపోగా రాజుకు ప్రమాదం ఏర్పడింది. రాజు నుంచి భూదానం స్వీకరించే సమయంలో ఒప్పందం ప్రకారంగా పన్నుల మొత్తం ఇస్తూ, అవసరమైనప్పుడు రాజుకు సైనిక సహాయం చేసేవారు. ఇది తప్ప రాజుకు ఆయా గ్రామాలలోని ప్రజల కష్టాలతో సంబంధం లేదు. భూస్వాములు ప్రజల నుండి ఎంత పన్ను, ఎలాంటి పన్నులు వసూలు చేస్తున్నారో రాజుకు తెలియదు. భూస్వామి పూర్తి స్వతంత్రుడు. భూస్వాములు కొన్ని నిర్ణయాలు ప్రజల వ్యక్తిగత జీవితాలలో కూడా జోక్యం చేసుకుని, ప్రజలను ఇబ్బంది పెట్టారు. ఇదే రాజుకు ప్రమాదకరంగా కూడా తయారయింది. రాజు నుండి పన్ను విధించు (ఆర్థిక శక్తి) సైనిక నిర్వహణ (సైనిక శక్తి) పొందిన ఈ భూస్వాములు తమ శక్తులతో రాజు బలహీనంగా ఉన్నప్పుడు ఎదిరించే స్థాయికి వెళ్లేవారు. గుప్తుల పతనానికి ప్రధాన కారణం ఈ భూస్వామి వ్యవస్థ అని చెప్పవచ్చు. ఈ విధంగా భూస్వామ్య పద్ధతి వల్ల ఎక్కువ శాతం ఉన్న సామాన్య ప్రజల ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక పరిస్థితులు దెబ్బతిని ఎన్నో కష్టాలకు గురి అయిఉంటే, ఈ కాలాన్ని స్వర్ణయుగమని చెప్పటం సమంజసం కాదు.

## 6. సారాంశము

గుప్తుల కాలంలో మొదటి చంద్రగుప్తునితో ప్రారంభమైన గుప్త రాజ్య అభివృద్ధి స్కందగుప్తుని తరువాత పతనం కావటం మొదలైనది. ఈ పతనానికి అనేక కారణాలు ఉన్నా, భూస్వామ్య విధానం ప్రధానమైనది . విదేశీ వాణిజ్యం వల్ల ఆర్థిక సుసంపన్నత చేకూరింది. బ్రాహ్మణులు సంఘంలో ఉన్నత స్థానాన్ని అనుభవించారు. స్త్రీల స్థానం నెమ్మదిగా దిగజారడం ఈ కాలం నుండి మొదలైనది. పౌరాణిక మతమైన వైదిక మతం మార్పు చెంది, ఆధునిక హిందూ మతంగా మారింది. సంస్కృత భాష ఉన్నత స్థాయికి చేరుకుంది. ఎందరో కవులు, విద్వాంసులు గొప్ప రచనలు చేశారు. శాస్త్ర సాంకేతిక రంగాలు ముఖ్యంగా ఖగోళం, గణిత శాస్త్రం అధికంగా అభివృద్ధి చెందాయి. వరాహమిహురుడు, ఆర్యభట్టు ఈ కాలానికి చెందిన వారు. శాస్త్రాలు ముఖ్యంగా లోహ శాస్త్రము, ఆయుర్వేదం గొప్ప అభివృద్ధి గుప్తుల కాలంలో జరిగింది. హిందూ దేవాలయాల నిర్మాణం గుప్తుల కాలంలోనే మొదలైనది.

## 7. మాదిరి ప్రశ్నలు

1. గుప్తుల కాలంలోని మత పరిస్థితులలో వచ్చిన మార్పులు వివరించుము.

2. గుప్తుల కాలం నాటి సాంస్కృతిక పరిస్థితులను తెలపండి.

3. భూస్వామ్య విధానం, దాని ప్రభావం వివరించండి.

4. భాగవతము

## 8. ఉపయుక్త గ్రంథాలు


I Jha, DN Ancient India, An Introductory Outline

2. Majumdar, R.C. An Advanced History of India

3. Sharma, R.S Ancient India

4.Thapar, R. History of India Vol.1


Dr.J.కృష్ణప్రసాద్‌బాబు

**Lesson-1**

# హూణ దండయాత్రలు:

4 వ అధ్యాయం :

1) హుణ దండయాత్రలు - కారణాలు - ప్రభావం,

2)మలి గుప్తులు - పతనం

3) మౌఖరి వంశరాజులు - విశేషాలు

4) పుష్యభూతి వంశ రాజులు - విజయాలు
హర్షవర్ధనుడు -విశేషాలు- చరిత్రలో అతని స్థానం.

5) బాదామీ చాళుక్యులు

a) రాజకీయ (సంక్షిప్త చరిత్ర) అంశాలు

b)రెండో పులకేశి- విజయాలు -యుగ విశేషాలు

పరిపాలన వ్యవస్థ -సమాజం ఆర్థిక మత, సాంస్కృతిక, పరిస్థితులు - వాస్తు శిల్పకళలు

**పరిచయం :-**

ప్రాచీన భారతదేశ చరిత్ర ఎన్నో మహోన్నత అంశాల నిధి. ఇక్కడ పేరు తెలియని రాజులు ఏలిన రాజ్యాలతో, నగరాలతో , నాగరికతలతో , చిన్న, పెద్ద మహాసామ్రాజ్యాల అవతరణ, విస్తరణ, సమాజ శ్రేయస్సుకై ఆయా రాజ వంశాలకు చెందిన మంత్రులు, అధికారులు, సమాజంలోని ఇతర బాధ్యతాయుతమైన సమూహాలు చేసిన మహోన్నత కార్యక్రమాలు చరిత్ర - ఆధారాల్లో నిక్షిప్తమై ఉన్నాయి. నేటి తరానికి హర్యాంక, నంద, శిశునాగ, మౌర్య , శాతవాహన, గుప్త, బాదామీ చాళుక్య, మౌఖరీ , పుష్యభూతి మొదలగు రాజవంశాలకు చెందిన పాలకులు, రాజధర్మ నిర్వహణలో, రాజ్యం సప్తాంగ సమన్వితం అనే ప్రాచీన రాజనీతి, ధర్మశాస్త్రవేత్తల సలహా, సూచనల మేరకు తమ విధులను నిర్వర్తించిన తీరు నేటి పాలకులకు, సమాజంలోని ప్రతీ పౌరునికి ఈ మహాసామ్రాజ్యాల నేలిన వారి మహోన్నత ఆశయాలను, స్ఫూర్తిని తెలియచేయాలన్నదే. ఈ చాప్టర్ ముఖ్య ఉద్దేశం.

**హూణ దండయాత్రలు:**

ప్రాచీన భారతదేశ చరిత్రను విశేషంగా ప్రభావితం చేసిన అనేక అంశాల్లో, ఈ దేశంపై వివిధ కారణాల చేత ప్రభావితమై విదేశీ రాజులు చేసిన దండయాత్రలు పేర్కొనదగినవి. భారతదేశ సిరిసంపదలచే, ఇక్కడి రాజకీయ అస్థిరతచే లేదా గ్రీకు, పర్షియన్ బాక్ట్రియన్, శకహూణుల అధికార విస్తరణ లక్ష్యాలు ఈ దేశంపై దండయాత్రలకు ప్రధాన కారణాలని చరిత్రకారుల అభిప్రాయం. ఒక రకంగా చెప్పాలంటే ఆర్యులు కూడా భారతదేశానికి చెందిన సింధు ప్రజలపై దాడిచేసి తమ అధికారాన్ని నెలకొల్పి ఋగ్వేద సంస్కృతికి నాంది పల్కినారన్నది కొందరి వాదన. ఏది ఏమైనప్పటికీ ప్రాచీన భారత దేశ చరిత్ర అధ్యయానానికీ, రచనకూ నేటికీ అందుబాటులోకి వచ్చిన సాహిత్య -పురావస్తు ఆధారాలను జాగ్రత్తగా నిస్పక్షపాతంగా పరిశీలిస్తే, మహాసామ్రాజ్య ఉనికి, స్థాపన, విస్తరణ, ఆయా యుగాల్లో ఆయా సామ్రాజ్యాల అధినేతల పనితీరు, లక్ష్యాల తీరు, ఆ లక్ష్యాల సాధనకై వారు అనుసరించిన విధానాలు, రూపొందించిన పథకాలు నేటి పాలకులకు, సమాజంలోని ప్రతి పౌరునికి మార్గదర్శకంగా మారడం విశేషం.

ప్రాచీన భారతదేశ చరిత్రలో అలెగ్జాండర్ సేనాధిపత్యంలో భారతదేశ వాయవ్య ప్రాంతాలపై జరిగిన ప్రబలమైన దండయాత్ర గ్రీకుల మహోన్నత చక్రవర్తికీ, సైనికశక్తికీ ప్రతిరూపమైతే, అలెగ్జాండర్‌ను అసమాన దైర్య సాహసాలు, వీరోచిత పోరాట పటిమతో ఎదిరించి, భారతమాత పరాయి పాలన పాలు కావద్దనే ఏకైక లక్ష్యంతో, ఈ దేశ ప్రజలు, సంస్కృతీ
పరాయి పాలనలో నశించరాదన్న మహోన్నత లక్ష్యంతో పోరస్ జీలం నదీ తీరాన జరిపిన వీరోచిత పోరాటం, యుద్ధంలో అలెగ్జాండర్ సైన్యం చేతిలో ఓడి, బందీ అయినప్పటికీ ప్రాణాలకు తెగించి, 'పరాజితుడైన నిన్ను ఏ విధంగా చూడాలన్న అలెగ్జాండర్‌కు, ఒక స్వతంత్ర్య చక్రవర్తిగా అని సమాధానమిచ్చిన వీరుడు పురుషోత్తముడు లేదా పోరస, అతని దైర్య సాహసాలను, వీరోచిత పోరాట నిరతిని, మాతృదేశ పరిరక్షణకోసం, తన సంస్కృతి, ప్రజలకోసం అతడు చూపిన తెగువ, తపన, మహోన్నత చక్రవర్తి, ప్రపంచ విజేత కావాలన్న అలెగ్జాండర్‌నే కదిలించిది. పోరస్ దేశ ప్రజలదృష్టిలో ఒక గొప్ప నాయకుడు/ రాజు. సమకాలీన గ్రీకు, పర్షియన్, భారతీయ రచనల్లో అలెగ్జాండర్ పోరస్‌ల వర్ణన ఒక మహోన్నతఘట్టం. ఆ తర్వాత కాలం కూడా దేశంలో ఉత్తర, వాయవ్య, మధ్య, దక్షిణ ప్రాంతాల్లో అనేక రాజవంశాలు తమ తమ అధికారాన్ని నెలకొల్పి పాలన కొనసాగించాయి. మౌర్యులు, శాతవాహనులు, గుప్తులు, పుష్యభూతి వంశస్థులు, బాదామీ చాళక్యులు తమ తమ ప్రాంతాల్లో తమ ప్రజల మనోభీష్టాలను గౌరవించి పాలన చేసారు. కాని గ్రీకు, శక, పార్థియన్, బాక్ట్రియన్, హుణ, అరబ్, తురుష్క, మొగల్, ఆంగ్లేయ దాడులు ఈ దేశ చరిత్ర, సంస్కృతిపై విశేషంగా ప్రభావితం చేసాయి.

భారతదేశాన్ని చివరి గుప్తచక్రవర్తులు పరిపాలిస్తున్న కాలంలో జరిగిన పరదేశీ దండయాత్రలో హూణుల దండయాత్ర ఎంతో చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్నదని ప్రసిద్ధ చరిత్రకారులైన R. C. మజుందార్, డి.డి.కౌశాంబీ, రొమిలా ధాఫర్ మొదలగు వారి అభిప్రాయం . ఈ హూణదండయాత్ర గుప్త సామ్రాజ్య పతనాన్ని శీఘ్రతరం చేయడమే కాకుండా భారతదేశ చరిత్రను ఒక మలుపు తిప్పింది. రాజకీయ సాంస్కృతిక, సాహిత్య, ఆర్థిక, సామాజిక రంగాల్లో ఈ హూణ దాడి విశేష పరిణామాలకు దారి వేసింది.

**హుణులు ఎవరు? వారి జన్మభూమి ఏది? వారు ఏ కారణాలచేత భారతావనిపై దాడి చేసారు ? అన్న విషయాలపై చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి.**

హూణులు చైనాదేశపు సరిహద్దు ప్రాంతానికి చెందిన భీకర సంచార ఆటవిక తెగకు చెందిన వారనీ ఒక వాదన కలదు. వీరి క్రూరకృత్యాలకు అనేక సమూహాలు బలయ్యాయి.

నానారకాల అవస్థల పాలైనాయి. యూచీ, శక జాతులవారు ఈ హూణుల కృత్యాలను భరించలేక చైనా పరిసర ప్రాంతాల నుండి భారత దేశానికి వలసవచ్చారు. క్రీ.శ. 5వ శతాబ్దంలో రోమన్ సామ్రాజ్యంపై తొలిసారిగా వీరు నష్టం కల్గించారు. క్రీ.శ. 480 ప్రాంతంలో ఆక్సస్ నదీ పరివాహక ప్రాంతంలో స్థిరపడిన హూణుల జాతికి చెందిన ఒక తెగవారు భారత దేశంపై దండెత్తినారు. ఆ రోజుల్లో గుప్తరాజ్యాన్ని ఏలుతున్న సమర్థుడు, యువకుడైన గుప్తరాజు స్కందగుప్తుడు (క్రీ.శ.455-467) హూణుల దాడిని సాహసోపేతంగా ఎదుర్కొన్నాడు. పరాజితులను చేసాడు. ఆతర్వాత వచ్చిన అసమర్ధ గుప్తరాజుల బలహీనతనూ, సామంతరాజుల విద్రోహ బుద్ధిని గ్రహించిన హూణులు దండెత్తి విజయం సాధించారు. ఆ తర్వాత బలక ప్రాంతంలో వీరి రాజధాని వెలిసింది. హూణుల సామ్రాజ్యంలోని 'గాంధార ప్రాంత నాయకుడైన తోరమానుడు (క్రీ.శ500 -515) కాలంలో భారతభూమిపై హూణల అధికారం నెలకొల్పబడింది.

**ప్రముఖ హూణరాజులు (క్రీ.శ.500- 538) :**

భారతదేశంపై దాడి చేసిన తర్వాత హూణులు ఇక్కడ స్వతంత్ర రాజులుగా పరిపాలన చేసారు. వీరిలో ముఖ్యులు తోరమానుడు. ఇతడు క్రీ.శ 500 -515 మధ్య పదిహేను సంవత్సరాలు పాలించాడు. ఇతడు గుప్తరాజుల అసమర్థతను ఆసరాగా తీసుకొని అనేక ప్రాంతాలను స్వాధీనం చేసుకొని సమర్థవంతంగా పరిపాలన చేసాడు. ఇతని కుమారుడైన మిహిరకులుడు క్రీ.శ. 515లో హూణ రాజ్యాన్ని అధిష్టించి క్రీ.శ. 538 వరకు పరిపాలన చేసాడు. ఇతడు క్రూరంగా పాలించాడని సమకాలీన రచనలు తెలియచేస్తున్నాయి. 'సాకల' నగరం ఇతని రాజధాని. ఇతడు పరమత ద్వేషి. బౌద్ధమత వ్యతిరేకి. అనేకమంది బౌద్ధులను క్రూరంగా శిక్షించాడు. ఇతన్ని ఎదిరించడానికి కొందరు దేశీయ పాలకులు, ప్రజలు ప్రయత్నాలు చేసారు. యశోధర్ముడు ఇతడిని ఓడించాడు. యశోధర్ముడు భారతదేశం నుండి విదేశీపాలకుల అధికారాన్ని అంతమొందించిన తొలి చక్రవర్తి.

**హూణుల దండయాత్ర ఫలితాలు -ప్రభావం :**

ప్రాచీన భారతదేశ చరిత్రలో జరిగిన విదేశీ దాడులన్నింటి మాదిరిగానే హూణుల దండ యాత్ర, వారి పాలనా వ్యవస్థ స్థానిక రాజకీయ వ్యవస్థను, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను ప్రభావితం చేసింది. వీరి దాడులు విజయవంతమైనందువల్ల గుప్తుల రాజ్యాధికారం బలహీనమై అంతమైంది. అంతవరకు భారతదేశంలో నెలకొని ఉన్న గణతంత్ర రాజ్యాల బాధలు తొలిగినాయి. హూణులు బౌద్ధమతాన్ని తీవ్రంగా ధ్వంసం చేసారు . అనేక హిందూమత సంస్థలు కూడా హూణుల దాడిలో, పాలనలో బలహీనమైనాయి. కాలక్రమంలో హూణుల్లో కొందరు స్థానిక భారతీయ తెగలతో స్నేహ, వైవాహిక సంబంధాలు పెంపొందించుకొన్నారు. భారతీయ సమాజంలో విలీనమైనారు.

**పుష్య భూతి వంశ చరిత్ర :**

మౌర్యులు, శాతవాహనులు, గుప్తులు, పుష్యభూతి వంశస్థులు ప్రాచీన కాలంలో భారత దేశంలోని వివిధ భూభాగాలను సమైక్య పరిచి పాలన చేసిన రాజుల్లో ఘనులు. గుప్తుల పతనానంతరం ఉత్తర-మధ్య భారత దేశాల్లోని అత్యధిక ప్రాంతాలు అనైక్యమైనాయి. ఇలాంటి ప్రమాదాన్ని అరికట్టడానికి నేటి హర్యాణ- పంజాబ్, గుజరాత్ మొదలగు ప్రాంతాలకు విదేశీ పాలన నుండి మోక్షం కల్గించిన వంశాల్లో పుష్యభూతి వంశం విశేషఖ్యాతిని గడించింది. ఇదే కాలంలో గుజరాత్‌లోని 'వల్లభ' కేంద్రంగా మైత్రిక వంశస్థులు, కనౌజ్' కేంద్రంగా మౌఖరులు రాజపుట్న ప్రాంతంలో 'ఘుర్జర్లు, బెంగాల్లో కళింగ గాంగులు, మాళ్వా, మగధ ప్రాంతాల్లో కడపటి మౌర్యులు భారతదేశంలోని వివిధ ప్రాంతాలను పరిపాలించి, వారిదైన రీతిలో ప్రజాభిమానాన్ని పొందారు. ముఖ్యంగా స్థానేశ్వరం - కనౌజ్ కేంద్రంగా క్రీ.శ. 606-647 మధ్య కాలంలో పుష్యభూతి వంశస్థులు పరిపాలించారు. వీరిలో అగ్రగణ్యుడు హర్షవర్ధనుడు. ఇతని కాలంలో పుష్యభూతి వంశ కీర్తిప్రతిష్ఠలు యావత్ మధ్య, ఉత్తరాపథానికి వ్యాపించింది. పుష్యభూతి వంశ రాజుల్లో శివభక్తుడైన పుష్యభూతి, ప్రభాకర వర్ధనుడు, రాజ్యవర్ధనుడు, హర్షవర్ధనుడు ముఖ్యమైన రాజులు.

**మలిగుప్తులు - విశేషాలు :-**
గుప్తరాజులు పరిపాలించిన కాలాన్ని చరిత్రకారులు రెండు దశలుగా విభజించారు.

(A) సార్వభౌమ గుప్తరాజుల కాలం
(B) కడపటి లేదా మలి గుప్తుల కాలం

**సార్వభౌమ గుప్తుల కాలం**

క్రీ.శ. 319 వ సంవత్సరంలో మొదటి మొదటి చంద్రగుప్తునితో ప్రారంభమైన సార్వభౌమ గుప్తరాజుల పరిపాలన కాలంలో గొప్ప రాజులుగా కీర్తి గడించిన సముద్ర గుప్తుడు (క్రీ.శ.335-380), రెండో చంద్రగుప్తు విక్రమాదిత్యుడు (క్రీ.శ. 380 - 414), కుమారగుప్తుడు (క్రీ.శ. 415-435) మరియు స్కంద గుప్తుడు (435-467) ముఖ్యులు. వీరి కాలంలో రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక, రంగాల్లో గుప్తుల కీర్తి ప్రతిష్ఠలు నలు దిశల వ్యాపించాయి.

**(B) కడపటి/ మలి గుప్తుల యుగం** (క్రీ.శ.467-477) మొగల్ చక్రవర్తుల కాలాన్ని రెండు దశలుగా ఇంపీరియల్ లేదా గ్రాండ్ మొగల్స్ (1526-1707) మరియు లేటర్ మొగల్స్ లేదా కడపటి మొగలులుగా (క్రీ.శ. 1707-1857-58) విభజించినట్లే, గుప్తుల కాలాన్ని ముఖ్యంగా రెండోదశను మలి గుప్తుల కాలంగా చరిత్రకారులు వర్ణించారు.

స్కంద గుప్తుడు చివరి గొప్ప గుప్త చక్రవర్తి. ఇతని అనంతరం గుప్త సామ్రాజ్య విచ్ఛిన్నత వివిధ కారణాల చేత ఆరంభమైంది. ఇతని వారసుల్లోని అసమర్థత, స్వార్థచింతన, హూణ దండయాత్రలు రాజ్య విచ్ఛిన్నతకు ముఖ్య కారణాలైనాయి. సువిశాలమైన, సుసంపన్నమైన మహా సాంస్కృతిక వైభవాన్ని సృష్టించి, స్వర్ణయుగంగా కీర్తింపబడిన గుప్త సామ్రాజ్య కీర్తికి హూణ దండయాత్రలు అఘాతాన్ని, భంగాన్ని కలిగించాయి. నిత్యకళ్యాణం, పచ్చతోరణంగా వర్ధిల్లిన పాటలీపుత్ర నగరం తన గత వైభవాన్ని కోల్పోయి మసకబారింది. ప్రజలు కష్టాలపాలైనారు. కవులు, కళాకారులు నిరాశ్రయులైనారు. లలిత కళలు, హిందూ మత సంస్థలు, ఆధ్యాత్మీకరంగం వెలవెలబోయాయి. దశ, దిశ, బలిష్టమైన పాలకుడు లేని ఉత్తర,మధ్య భారతావనిలో గుప్తరాజుల, సామంతుల స్వార్థ బుద్ధితో తిరుగుబాటు చేసారు. స్వతంత్ర రాజ్యాలను నెలకొల్పుకున్నారు. ఈ క్రమంలో కనౌజ్‌లో మౌఖరి వంశస్థులు,

బెంగాల్లో చంద్రవంశ రాజులు, వల్లభిలో మైత్రేకులు, మగధలో అనంతర గుప్తులు, స్థానేశ్వర్‌లో వర్ధన వంశజులు స్వతంత్రాన్ని ప్రకటించుకున్నారు. వీరిలోను అనైక్యత నెలకొని ఉండేది. గుప్తరాజులైన పురుగుప్తుడు కానీ, రెండో కుమారగుప్తుడు (465- 474) ఈక్లిష్ట అరాచక పరిస్థితులను చక్కదిద్దే శక్తి సామర్థ్యాలు కాని, నాయకత్వ లక్షణాలు కాని లేక తమ ఉనికిని కోల్పోయారు. హూణులు బలవంతులైనారు. పుష్యభూతి వంశస్థులు బలవంతులుగా ఆవిర్భ వించారు. ఈ వంశానికి చెందిన ప్రసిద్ధరాజైన హర్షవర్ధనుడు అఖండ విజయాలు గడించి చరిత్రలో శాశ్వత కీర్తిని గడించాడు. దీనితో చరిత్ర పుటల్లో గుప్తవంశం అంతమైంది. అయితే వారి కాలం నాటి సాంస్కృతిక విజయాలు నేటికి మనకు గొప్ప వారసత్వ సంపదగా మిగిలాయి. గుప్తరాజుల్లో చిట్టచివరి రాజు నరసింహ గుప్తుడు. బుదగుప్తుని అనంతరం రాజ్య పతనం వేగవంతమైంది.

**హర్షవర్ధనుడు (క్రీ.శ. 606 - 642)**

**పరిచయం :-**

ప్రాచీన భారతదేశ చరిత్రలో అశోకుడు, సముద్రగుప్తుడు, కనిష్కుడు, రెండోపులకేశి తర్వాత అత్యంత కీర్తి ప్రతిష్ఠలు గడించిన చక్రవర్తి పుష్యభూతి వంశానికి చెందిన హర్షవర్ధనుడు. ఇతన్నే మజుందార్, C.రాయ్ చౌదరీ, KA. నీలకంఠశాస్త్రి, R.K.ముఖర్జీ మొదలగు చరిత్రకారులు ప్రాచీన భారతదేశ చరిత్రలో, మధ్యయుగానికి ముందు, సువిశాల సామ్రాజ్యాన్ని ఉత్తరం పథంలో నెలకొల్పి, ప్రజాహితమే తన ధర్మంగా భావించి, పరమత సహనం ప్రదర్శించి, సమర్థవంతంగా పరిపాలించిన చివరి హిందూ ' గొప్ప చక్రవర్తిగా వర్ణించారు. హర్షవర్ధనుడు, దక్షిణాపథంలో బాదామి రాజధానిగా పరిపాలించిన రెండో పులకేశి సమకాలికుడు. తన శత్రు రాజుల నుండి (ఉత్తర, మధ్యభారతదేశంలోని) తన అధికారాన్ని, రాజ్యాన్ని రక్షించిన తర్వాత, హర్షవర్ధనుడు దక్షిణాపథంపై తన దండయాత్రను చేపట్టినాడు. కాని బాదామి చాళుక్య రాజుల్లో అత్యంత సమర్థుడైన రెండో పులకేశి సేనాధిపతియైన రవివర్మ సేనల చేతిలో హర్షుని సేనలు పరాజయం పొందాయి. దీనితో హుర్షుని అధికారం ఉత్తర, మధ్య భారతావనికే పరిమితమైంది.

**ఆధారాలు :-**

పుష్యభూతి వంశస్థుల చరిత్రను తెలుసుకొనడానికై ఉపకరిస్తున్న పురావస్తు, సాహిత్య ఆధారాలే హర్షవర్ధనుని చరిత్ర, విజయాలు, పరిపాలన వ్యవస్థ, యుగ విశేషాలు, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలు, పొరుగు రాజ్యాల పాలకులు, వారితో హర్షుని సంబంధాలు మొదలగు వివరాలు తెలుసుకొనడానికి ఉపకరిస్తున్నాయి. హర్షుని రాజధాని స్థానేశ్వరం.
హర్షవర్ధనుని చరిత్ర, అతని యుగవిశేషాలను తెలుసుకోవడానికై ఉపకరిస్తున్న శాసనాలలో, మధుభన్, స్థానేశ్వరం, కనౌజ్, మధుర, గయ, ఐహోల్‌లలో లభించిన ఆధారాలు విలువైన విషయాలు అందిస్తున్నాయి. హర్షుడు ముద్రించిన నాణేలు అతడు కట్టించిన కట్టడాలు కూడా ఆనాటి ఆర్థిక స్థితిని, ఆలయ, కోటలు, రాజప్రసాదాలు శైలుల నిర్మాణాన్ని వివరిస్తున్నాయి. హర్షుని బంగారు, వెండి నాణేలపై ముద్రించబడిన శివ, విష్ణు, గణపతి, లక్ష్మీదేవి, బుద్ధుడు మొదలగు బొమ్మలు పరమత సహనాన్ని ప్రతిబింబిస్తాయి. అలాగే పుష్యభూతి వంశచరిత్రను, హర్షవర్ధనుని యుగ విశేషాలను మరియు సమకాలీన రాజ్యాల స్థితిగతులను తెలుసుకొనడానికి హర్షుని ఆస్థాన కవియైన బాణభట్టు రచించిన ( సంస్కృతం) 'హర్ష చరిత్ర' అతి ముఖ్య ఆధారం. దీన్ని కౌటిల్యుని అర్థ శాస్త్రంతో, అబుల్ ఫజల్ ఐనీ అక్బర్. అక్బర్ నామాలతో, శ్రీకృష్ణదేవరాయలు రచించిన ఆముక్తమాల్యదతో కొందరు చరిత్రకారులు పోల్చినారు. దీనికి ముఖ్య కారణం, హర్షచరిత్రలో బాణభట్టు హర్షుని రాజ్యస్థితిని, సింహాసనం అధిష్టించే నాటికి నెలకొని ఉన్న పరిస్థితులను, హర్షుని పూర్వీకుల చరిత్రను, కనౌజ్, స్థానేశ్వరం స్థితిగతులను, హర్షుని శత్రువులైన వారి శక్తి సామర్థ్యాలను, రాజశ్రీ కథనాన్ని, మహామోక్ష పరిషత్ వివరాలను ఎంతో వివరంగా, సరియైన క్రమంలో వర్ణించడం.

హర్షవర్ధనుని చరిత్రను, అతని వివిధ కార్యక్రమాలను, ఆనాటి సామాజిక, ఆర్థిక,మత, సాంస్కృతిక అంశాలను తెలియచేసే మరో ముఖ్య ఆధారం - చైనా బాటసారి, బౌద్ధ సన్యాసిమైన హుయాన్‌త్సాంగ్ రాసిన సి.యూ.కీ. ఈ గ్రంథం చైనీస్ భాషలో వ్రాయబడింది. తర్వాత కాలంలో ఆంగ్లం, ఫ్రెంచి భాషల్లోకి అనువదించబడింది. రాధాకుముద్ ముఖర్జీ, K.M. ఫణిక్కర్, RC. ముజుందార్ మొదలగు చరిత్ర కారులు హర్షవర్ధనుని మహోన్నత చక్రవర్తిగా , సమర్థుడైన పరిపాలనావేత్తగా, ప్రజా సంక్షేమమే తన విధిగా భావించి సమతా దృష్టితో పరిపాలించిన చక్రవర్తిగా వర్ణించడానికి ఈ ఆధారాలలోని వివరాలే ఆధారం.

హర్షవర్ధనుడు గొప్ప చక్రవర్తి మాత్రమేకాదు, అతడు  స్వయంగా సంస్కృత భాషలో గొప్ప పండితుడు. అతని రచనలైన ప్రియదర్శిని, నాగానందం, రత్నావళి ఆనాటి యుగ విశేషాలు కొంత మేరకు తెలియచేస్తున్నాయి. ముఖ్యంగా హర్షవర్ధనుడి కళాపోషణా గుణాన్ని, కవులను, కళాకారులను, ఆధ్యాత్మిక చింతన పరులను, బౌద్ధ సన్యాసులను, బ్రాహ్మణ పండితులను ఆదరించిన, పోషించిన తీరును పై రచనలు కొంతమేరకు వర్ణిస్తున్నాయి. హర్షుని అనంతరం భారతదేశంలో సందర్శించిన మరో చైనా యాత్రికుడైన ఇత్సింగ్ అకౌంట్ కూడా  పుష్యభూతి వంశస్థుల కాలంలో ఉత్తర, మధ్య, దక్షిణ భారతావనిలో నెలకొని ఉన్న రాజకీయ, సామాజిక, సాంస్కృతిక పరిస్థితులను వర్ణిస్తుంది.

**హర్షవర్ధనుడు సింహాసనం అధిష్టించే నాటికి ఉత్తరావనిలో నెలకొని ఉన్న పరిస్థితులు :**

హర్షవర్ధనుడు సింహాసనం అధిష్టించే నాటికి ఉత్తర-మధ్య భారతదేశంలో, గుప్త సామ్రాజ్యం విచ్ఛిన్నత తర్వాత నెలకొన్న రాజకీయ అస్థిరత్వం తొలగిపోలేదు. చిన్న చిన్న రాజ్యాలు, వాటి పాలకుల మధ్య నిరంతర యుద్ధాలు ప్రజాజీవనానికి భంగం కల్గించి, దేశ ఆర్థిక వ్యవస్థకు భంగం కల్గించాయి. హూణదండయాత్రల వల్ల ఉత్తర భారతావని పశ్చిమోత్తర, వాయువ్య ప్రాంతాల్లోని ప్రజలజీవితం తీవ్రంగా ప్రభావితమై ఉండింది. వల్లభి రాజ్యంలో మైత్రికులు, కనౌజ్ కేంద్రంగా మౌఖరులు, రాజపుటాన ప్రాంతంలో ఘూర్జరులు, బెంగాల్, అస్సాం  ప్రాంతంలో గౌడశవాహులు ఆనాటికి రాజ్యాలు ఏలుచుండిరి.
హర్షుని పూర్వీకులలో రాజ్యవర్ధనుడు, ఆదిత్యవర్థనుడు, ప్రభాకర వర్ధనుడు ముఖ్యులు. ప్రభాకర వర్ధనుడు మహారాజాధిరాజు బిరుదాంకితుడు. ప్రభాకర వర్ధనుడి భార్య మాళ్వా రాకుమార్తె.  వీరికి రాజ్యవర్ధనుడు, హర్షవర్ధనుడు, రాజశ్రీ అను ముగ్గురు సంతానం. రాజశ్రీని "కనౌజ్ రాజైన మౌఖరి గ్రహవర్మకిచ్చి వివాహం చేసాడు. ప్రభాకర వర్ధనుడు అనేకమార్లు హూణులతో పోరాడి ' హుణహరిగకేసరి' (హుణులనే  జింకలకు సింహం వంటి వాడని) అనుబిరుదు ధరించాడు. మాళ్వా గుప్తులకు కనౌజ్‌ను పాలించిన మౌఖరి వంశస్తుల మధ్య, గౌడ, కామరూప రాజుల మధ్య సత్సంబంధాలు లేవు.
క్రీ. శ. 604 లో జరిగిన దండయాత్రలో ప్రభాకర వర్ధనుడు మరణించగా రాజవర్ధనుడు సింహాసనం అధిష్టించినాడు. ఇదే సమయంలో మాళ్వారాజు దేవగుప్తుడు కనౌజ్‌పై దండెత్తి వచ్చిన గ్రహవర్మను వధించి రాజశ్రీని బంధించినాడు. ఈ వార్త తెలియగానే రాజ్యవర్ధనుడు కనౌజ్‌పై  దండెత్తి దేవ గుప్తున్ని ఓడించాడు. కాని దేవగుప్తని మిత్రుడైన గౌడ పాలకుడు శశాంకుని చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో క్రీ.శ. 606 లో

రాజపుత్ర అను బిరుదుతో హర్షుడు స్థానేశ్వర సింహాసన మధిష్టించాడు. హర్షుడు సింహాసనమధిష్టించగానే కామరూప రాజైన భాస్కరవర్మతో సంధి చేసుకున్నాడు.

ఇది హర్షుని రాజనీతికి  నిదర్శనం. దీనివల్ల శశాంకునికి ఇరువైపుల ప్రమాదం ఏర్పడింది. బంధీ నుంచి తప్పించుకొని వింధ్య అడవులకు పారిపోయి అగ్ని ప్రవేశం చేయబోవు రాజశ్రీని కాపాడాడు. హర్షవర్ధనుడు, భాస్కర వర్మల సైన్యం తనపై దండెత్తిన విషయం తెలుసుకొని శశాంకుడు  కనోజ్‌ను వదలి గౌడ (బెంగాల్) దేశానికి పారిపోయాడు. హర్షుడు కనోజ్‌ను ఆక్రమించుకొని స్థానేశ్వర - కనోజ్ రాజ్యాలను ఏకం చేసి 'శీలాదిత్య' అను బిరుదుతో కనోజ్ రాజధానిగా పరిపాలించాడు.

**'హర్షుని దండయాత్రలు :**

తన స్థానాన్ని స్థిరపరచుకొన్న తరువాత హర్షుడు మొదట మాళ్వాపై దండెత్తి, దేవగుప్తుని ఓడించి అతని సోదరుడు మాధవ గుప్తుని సింహాసనంపై కూర్చొండ బెట్టాడు. తరువాత హర్షుడు  వల్లభి రాజ్యంపై దండెత్తి దాని పాలకుడైన రెండవ ధృవసేనుడు హర్షుని సార్వభౌమత్వాన్ని అంగీకరింపజేసాడు. హర్షుడు శశాంకుని మీద దండెత్తి ఓడించినట్లు ఏ.టి. బెనర్జీ పేర్కొన్నాడు. అయితే  క్రీ.శ. 619 నాటి గంజల శాసనం ప్రకారం శశాంకుడు రాజ్యపాలన చేస్తున్నట్లు తెలుస్తుంది. బహుశ శశాంకుడు మరణించిన తరవాత హర్షుడు బీహార్, బెంగాల్, ఒరిస్సాలను జయించి తన సామ్రాజ్యంలో కలిపివేసి ఉండవచ్చు. హర్ష చరిత్ర ఆధారంగా హర్షుడు కాశ్మీర్, నేపాల్‌ను జయించినట్లు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. ఈ ప్రాంతాన్ని జయించినట్లు తగిన సాక్ష్యాలు నేటికి లభించలేదు. సింధుప్రాంతాన్ని జయించినట్లు హర్షచరిత్ర ప్రస్తావించింది.

**చాళుక్యులతో యుద్ధం :**

దక్కన్ చాళుక్యుల అధీనంలో ఉంది. చాళుక్య రెండవ పులకేశి హర్షుడి సమకాలికుడు. పులకేశి రాజ్యవ్యాప్తిని అరికట్టుటకు, తన అధికారాన్ని దక్షిణ పథానికి విస్తరింప చేయుటకు హర్షుడు పులకేశితో యుద్ధం చేశాడు. నర్మదా తీరంలో జరిగిన ఈ యుద్ధానికి నర్మదా నది యుద్ధం అని పేర్కొనబడినది. ఈ యుద్ధంలో పులకేశి హర్షున్ని ఓడించినట్లు ఐహోల్ శాసనంలో పేర్కొనబడినది. దీనిని బట్టి హర్షుడు ఉత్తర భారతదేశానికి మాత్రమే సార్వభౌముడని గ్రహించవచ్చు.

**<u>పరిపాలనా వ్యవస్థ</u>**:

హర్షవర్ధనుడు తన రాజ్యంలో రాజకీయభౌగోళిక సమగ్రతను సాధించడానికి ప్రధానంగా తన పరిపాలనను ఒక మాధ్యమంగా తీసుకొన్నాడు. ఈ పరిపాలనలో గుప్తుల కాలం నాటి వ్యవస్థనే కొద్ది పాటి మార్పులతో కొనసాగించడం జరిగింది. తన రాజ్యంలో భద్రతను సైనికబలం ద్వారా అంతర్గతంగాను, వేరు వేరు ప్రభువులతో ఒప్పందాలు, సంధులు మొదలయిన వాటితో బహిర్గతంగాని పైన వివరించిన రీతిలో సాధించాడు. హ్యుయెన్‌త్సాంగ్ రచనలను బట్టి హర్షుడు తన రాజ్యవిస్తీర్ణమును పెంచుకోవడంతో బాటు, తన సైనిక ఒక కేంద్రకృతమైన పరిపాలనా వ్యవస్థను పెంపొందించాడు. వివిధ ప్రాంతాలలో సంచరిస్తూ ఆయా ప్రజలతో ప్రత్యక్షమైన వ్యక్తిగతమైన సంబంధాలను నెలకొల్పుకొన్నాడు.

పరిపాలలో హర్షుడు మంత్రిపరిషత్తు సేవలను పొందాడు. రాజ్యాన్నంతా అనేక భాగాలుగా విభజించాడు. గ్రామం అట్టడుగు పాలనా భాగం. కొన్ని గ్రామాలు కలిసి ఒక పథకం (ప్రస్తుతపు తాలూకాతో సరియినది) గాను, కొన్ని పథకాలు ఒక విషయంగాను, కొన్ని విషయాలు ఒక భుక్తిగాను ఏర్పడ్డాయి. భక్తులన్నీ ఉపారికమహారాజు లేదా లోకపాలుని అధికారంలో ఉండేవి, కొన్ని దూరపు ప్రాంతాలపై రాజస్థానీయులు, సామంతులు వంటి రాజప్రతినిధులు తమ అధికారాన్ని నిర్వహించేవారు. హర్షచరిత్రం, మధుబన్, బన్స్‌ఖేడా శాసనాలు వంటివి ఆధారంగా పటిష్టమైన ఉద్యోగస్వామ్యవ్యవస్థ రాజకీయ భౌగోళిక సమగ్రతా సాధనలో పరిపాలనాపరమైన సౌకర్యాలను కలిగించడంలో విశేషమైన పాత్ర వహించిందని తెలుస్తుంది. మహాసంధి విగ్రహాధికృత, మహాబలాధికృత, సేనాపతి, బృహదశ్వవార: కటుక: చాటభట: రాజస్థానీయ: ఉపారికమహారాజ: విషయపతి: ఆయుక్తక: మీమాంసక: మహాప్రతీహార: భోగిక: దీర్ఘద్వగ: అక్షపటలిక: అధ్యక్ష: లేఖక, కరణిక, సేవక వంటి అత్యున్నత స్థాయి అధికారులు మొదలుకొని అతిసామాన్య అధికారుల వరకు గుర్తించడం జరిగింది. దీనివల్ల వేరు వేరు సామాజిక వర్గాలకు చెందినవారు పరిపాలనాపరమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించడంలో తమ సేవలనందించారని చెప్పవచ్చు. హ్యుయెన్ త్సాంగ్ పరిశీలన మేరకు ఈ వ్యవస్థలో ప్రజాసంబంధాలు ప్రజలు పాలకులు ఆమోదించగలిగిన రీతిలో, సమాంజసమైన ధోరణిలో ఉన్నాయి. ప్రజావర్గాలకు చెందిన వ్యక్తులు, కుటుంబాలు ప్రభుత్వ జోక్యం మితిమీరని స్థితిలోనే తమతమ జీవనాన్ని గడుపుకొనే అవకాశం లభించింది. కేవలం సంప్రదాయికమైన ఆరవవంతు భూమిశిస్తు, కొన్ని పరిమితమైన పన్నులు మినహా సామాన్యునిపై ఆర్థికభారం హెచ్చుగా లేదని హ్యుయెన్ త్సాంగ్ రాశాడు. వివిధ మతవర్గాలకు దానధర్మాలను చేయడంలోను, బౌద్ధికప్రజ్ఞ, విద్వత్తు, ప్రతిభ కనపరచినవారిని సత్కరించడం, హర్షునిపాలనలోని నాగరకశైలిని సూచిస్తాయి.

**<u>న్యాయ వ్యవస్థ</u>**:

హర్షని పరిపాలన నైతికమైన ఔన్నత్యాన్ని సంతరించుకొంది. అది సమాజంలో అభివృద్ధి పొందుతున్న సంస్కృతిపరమైన క్షీణతను కొంతవరకు అడ్డుకోగలిగింది. రహదార్లు, నదీమార్గాలు వంటి చోట్ల దొంగతనాలు జరిగేవి. రెండుమూడుసార్లు తన బట్టలు దొంగలించారని, ఒకసారి తనను బలి చేయడానికి ఎత్తుకొనిపోవడం జరిగిందని రాశాడు హ్యుయెన్ త్సాంగ్. చట్టవ్యతిరేకతను, నేర ప్రవృత్తిని ఏ మాత్రమూ పాలకులు అంగీకరించలేదు. యావజ్జీవ కారాగారశిక్ష విధించడం, వెలివేయడం వంటి శిక్షలు అమలులో ఉండేవి. గుప్తుల కాలంలో కంటే అనైతిక ప్రవర్తనకు హెచ్చు శిక్షలు ఉండేవి. అంగచ్ఛేదన, దేశబహ్కారణ వంటివి ఉండేవి. దివ్యపరీక్షలు కూడా ఉండేవి. వీటివల్ల, సమాజంలో అన్ని వర్గాలవారిలోను నైతికస్థాయి, విలువలు పతనం కాకుండా కాపాడడానికి ప్రయత్నించడం జరిగింది.

**<u>మహామోక్ష పరిషత్</u>**:

ఈ రకమైన నైతికమైన విలువలను, వ్యక్తిత్వ పరమైన సమగ్రతను కాపాడడంలో హర్షుడు ప్రతి అయిదేళ్ళకు ఒకసారి ప్రయాగ వద్ద మహామోక్షపరిషత్తు నిర్వహించడం దృష్టాంతం. ఈ రకమైన మహామోక్షపరిషత్తులో విశాలమైదానంలో రాజన్యులు, శ్రమణులు, నిర్గ్రంథులు, దీనులు వంటివారుండగా సభను నిర్వహించేవారు. మొదటి రోజు బుద్ధుని ప్రతిమను స్థాపించి అనేక దానాలు విరివిగా చేసేశాడు. రెండవరోజు ఆదిత్యదేవుని ప్రతిమను, మూడవరోజు ఈశ్వరదేవుని ప్రతిమను ఉంచి

పూజించి దానాలు నిర్వహించేవారు. ఈ దానాలు తొలిరోజు దానాలకంటే రాసిలోను, వాసిలోను తక్కువనే. నాల్గవరోజు బౌద్ధశ్రమణులకు దానాలిచ్చేవారు. తరువాత ఇరవై రోజులు అనేక మంది బ్రాహ్మణులు హర్షుని దాతృత్వాన్ని అనుభవించేవారు. ఆ పిదప ఒక పదిరోజులపాటు జైనులు మొదలైన ఇతర శాఖలవారిని సత్కరించేవాళ్ళు. ఈ రకంగా ఒక నెలరోజులు జరిగిన ఉత్సవాలలో హర్షుడు తన వ్యక్తిగతమైన సంపదను, ఆభరణాలను కూడా దానంచేసేవాడు. ఈ చర్య రాజ్యం మొత్తం అన్నివర్గాలవారిలోను నైతిక సమగ్రతను ప్రోత్సహించేదిగా, ఉత్ప్రేరకంగా ఉండేది.

<u>హర్షుని మతం</u>:

ఈ రకమైన నైతిక సమగ్రతను ప్రోత్సహించిన హర్షుని మతాచారాలను గురించి కొంత తెలియాలి. హర్షుడు బౌద్ధమతాన్ని వారసత్వంగా పొందలేదు. హర్షుని పూర్వీకులు ముగ్గురు సూర్యుని ఆరాధించినవాళ్ళే. మధుబన్, బన్స్‌ఖేరా శాసనాల ప్రకారం హర్షుడు పరమమాహేశ్వరుడుగా పిలవబడ్డాడు. తన ఇరవయ్యయిదవ పాలనాసంవత్సరం పిదప తన సోదరి రాజ్యశ్రీ ప్రభావంవల్ల, హ్యూయెన్ త్సాంగ్ ప్రాబల్యం వల్ల బౌద్ధమతం పట్ల ఆసక్తిని పెంచుకొన్నాడు. శక్రుని, (ఇంద్రుని) బ్రహ్మను బుద్ధుని సేవకులుగా వర్ణిస్తూ హర్షుడు కొంతవరకూ మహాయానం పట్ల తన అభిమానాన్ని ప్రకటించాడు. కాని బహిరంగ ఉత్సవసమాయాల్లో అతడు హిందూ మతానికి చెందిన దేవతామూర్తులకు, బ్రాహ్మణులకు కూడా తగినంత గుర్తింపునిచ్చాడు. కానికొన్ని సంఘటనలు హర్షుని వ్యక్తిగతమైన బౌద్ధ సంస్కారాన్ని సూచిస్తున్నాయని చరిత్రకారుల అభిప్రాయం. అటువంటివాటిలో ఒకటి కాశ్మీర్ నుంచి బలవంతంగా బుద్ధుని దంతధాతువును తెచ్చి, కన్యాకుబ్జంలోని సంఘారామంలో నిక్షిప్తపరచడం. మరొకటి బౌద్ధ శ్రమణకులకు వార్షికసమావేశాల్పేరచి విద్వత్పరీక్షలు జరపడం. అదేవిధంగా అనేక స్తూపాలను నిర్మించడం, జంతువధ నిషేధించడం వంటివి కేవలం వ్యక్తిగతమైన బౌద్ధధర్మ సంస్కారానికి దర్పణం పడుతున్నాయి. వాస్తవానికి ఇది సమకాలీన రాజన్యవర్గాలలో యుద్ధ వ్యతిరేకతను, యుద్ధం పట్ల ఒక నిరసనను వ్యక్తంచేసే పౌరసంబంధ విధానమే తప్ప పూర్తిగా ఒక మతవిధానమని చెప్పరాదు. ఈ ధోరణి ఉండడం వల్లనే హర్షుడు తాను రాసిన నాటకత్రయంలో ఒకటైన నాగానందం పూర్తిగా అహింసాపరమైధర్మ: అన్న సూత్రంపై రాయబడింది.

హర్షచరిత్రం ప్రకారం, హ్యూయెన్ త్సాంగ్ రచనల వల్ల బౌద్ధమతం, పౌరాణిక హిందూమతం, జైనమతం హర్షుని రాజ్యంలో ప్రధానమైన మతాలుగా గుర్తింపు పొందినట్లు గమనించవచ్చు. వైశాలి, పుండ్రవర్ధనం, సమతట మొదలైన కొన్ని ప్రాంతాలలో తప్ప మిగిలినచోట్ల జైనమతం అంత ప్రాచుర్యంలో లేదు. కౌశాంబి, శ్రావస్తి, వైశాలి మొదలయినచోట్ల బౌద్ధమతం కూడా క్షీణతను కలిగి ఉన్న, హ్యూయెన్ త్సాంగ్ బౌద్ధమతం విలసిల్లినట్లే రాశాడు. మహాయానంలోని పద్దెనిమిది శాఖలలో ఒకదానికి వేరొకదానికి మధ్య అనేక ఆచారవైవిధ్యాలున్నట్లు, విద్యత్తు పరంగా ఒక శాఖ వేరొక శాఖ మీద పోటీ పడ్డట్లు హ్యూయెన్ త్సాంగ్ గమనించాడు. ప్రయాగ, వారణాసి హిందూ పౌరాణిక సంప్రదాయానికి ఆటపట్లుగా ఉండేవి. ఆదిత్యుడు, శివుడు, విష్ణువు అనే దేవుళ్ళు ఎంతో ప్రచారం పొందారు. హోమాగ్నిని గోవును పూజించడం, అనేకవేదాంతశాఖలను కలిగి ఉండడం హిందూమతవ్యవస్థలో చూడవచ్చు. బాణుడు ఇచ్చిన ఆధారం ప్రకారం, కపిల, కణాద,ఉపనిషత్ విధానాలు, ఈశ్వరుడు ఉన్నాడని నమ్మిన మత-సమాజాకి వర్గాలు, నిరీశ్వరవాదులైన లోకాయతులు వంటివారు అప్పటి సమాజంలో ఉండేవారు. ఆచారపరంగా వేరయిన ఈ శాఖలు, కేశలూంచకులు, పాశుపతులు, పాంచరాత్రికులు, భాగవతులు, కాపాలికులు, జూతికులు, సాంఖ్యులు, వైశేషికులు వంటి వివిధ శాఖలుగా గమనించవచ్చు.

<u>కనౌజ్ సదస్సు</u>:

రాజకీయ భౌగోళిక సమగ్రతను, సాంస్కృతిక సమగ్రతను పోషించిన హర్షవర్ధనుడు ఒక ప్రత్యేకమైన వ్యక్తిత్వం కలవాడు. అతని వ్యక్తిత్వానికి అతడు కన్యాకుబ్జంలో నిర్వహించిన గొప్ప సదస్సు, అతని రచనలు దర్పణంపడుతున్నాయి. కన్యాకుబ్జంలో సదస్సు గురించి సమగ్రమైన వివరణను సి.యు.కి. గ్రంథంలో చూడవచ్చు. హర్షుడు గంగానది దక్షిణతీరాన నిర్వహించిన ఈ సదస్సులో హ్యూయెన్ త్సాంగ్‌తో బాటు, ఒక పద్దెనిమిది దేశాల ప్రభువులు పాల్గొన్నారు. ఈ సదస్సు తొంబై రోజుల గడిచింది. దీనికోసం పదివేల మంది పట్టగల రెండు విశాలమైన శాలాప్రాంగణాలను నిర్మించారు. ఒక గొప్ప గోపురం కట్టి, దాని మద్యలో చక్రవర్తి ఎత్తుతో సమానమైన బుద్ధుని ప్రతిమను స్థాపించారు. మూడడుగులు ఎత్తుగల బుద్ధుని స్వర్ణప్రతిమ హౌదాకట్టిన ఏనుగుపై ఉంచి సర్వలాంచనాలతోను సభలో ఉంచారు. హర్షుడు, భాస్కరవర్మ, ఇర్వురూ శక్రుని, బ్రహ్మ వేశధారులై దానిని సేవించారట. ఊరేగింపు అనంతరం బుద్ధవిగ్రహానికి పూజ నిర్వహించి. పెద్ద ఎత్తున సంతర్పణను ఏర్పరిచారు. ఆ పిదప హ్యూయెన్ త్సాంగ్

## హుయాన్‌త్సాంగ్ సందర్శన

హుయాన్‌త్సాంగ్ (630 644) అనే చైనా యాత్రికుడు హర్షుని పాలనా కాలంలో భారత దేశం సందర్శించాడు. అతని రచనలో హర్షుడు సమర్థుడైన పాలుకుడునీ, ప్రజలు సుఖసంతోషాలతో జీవితం గడుపుతున్నారనీ, రాజ్యంలో సిరిసంపదలు పుష్కలంగా ఉన్నాయనీ, వ్యవసాయం, పాడిపంటలు సమృద్ధిగా ఉన్నాయనీ, రైతులపై భూమి శిస్తు భారం తక్కువేననీ, నీటి పారుదల వసతులు పుష్కలంగా అభివృద్ధి చేసినారనీ, ఆహార ధాన్యాలతో పాటు, పండ్లు, నూనెగింజలు, పత్తి, కూరగాయల పుష్కలంగా హర్షుని రాజ్యంలో భారీగా పండిస్తున్నారనీ తన అకౌంట్‌లో (Fo-kuo-KI) పేర్కొన్నాడు. హర్షుని సామ్రాజ్యంలో పరమత సహనం వెల్లివిరిసిందనీ, శైవ, వైష్ణవాలతోపాటు జైన, బౌద్ధమతాలు పూర్తి స్థాయి స్వేచ్ఛను పొందాయని పేర్కొన్నాడు.

## హర్షుని ధర్మనీతి లేదా రాజ ధర్మం

హర్షవర్ధనుడు బహుశా తనకు ముందు భారత దేశాన్ని పరిపాలించిన మౌర్య, గుప్త చక్రవర్తుల రాజధర్మ నిర్వహణ లేదా ధర్మనీతిని కొంతమేరకు చదివి లేదా అవగాహన చేసుకుని ఉంటాడు.

ప్రాచీన రాజనీతి పండితులు సూచించిన ప్రజాసంక్షేమమే రాజు ప్రథమ విధి, ప్రజల ప్రథమ సేవకుడే రాజు అన్న సూత్రాన్ని హర్షుడు గ్రహించి, ఆచరణలో పెట్టాడు. హర్ష చరిత్రలో బాణుడు ఇదే వివరాలను పేర్కొన్నాడు. దండనీతిని, రాజధర్మాన్ని ప్రజాహితానికి, నిష్పక్షపాతంగా ఆచరణలో పెట్టాడు. అర్థశాస్త్రం, నారదస్మృతి ఇతని రాజనీతి ధర్మానికి పునాదిగా ఉండినాయి. రాజ్యం సప్తాంగ సమన్వితం. రాజు ఈ ఏడు అంగాల్లో ఒక్కడనీ, ఒక చక్రంతో బండి సాగదనీ, అతనికి రాజ్యనిర్వహణలో మంత్రి, యువరాజు, సేనాని, మిత్రుడు మొదలగు వారి సహకారం అవసరమన్న సత్యాన్ని హర్షవర్ధనుడు గ్రహించి వారి అండదండలతో సమర్థవంతంగా నిర్వహించి, శాశ్వతకీర్తి గడించాడు.

**భారతదేశ చరిత్రలో హర్షవర్ధనుని స్థానం**

భారతదేశ చరిత్రలో హర్ష వర్ధనుని కీర్తిని, సాధించిన విజయాలను, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను, పరమత సహనాన్ని చూసిన కొందరు చరిత్రకారులు అతన్ని ప్రాచీన భారతదేశ చరిత్రలో చివరి గొప్పరాజుగా వర్ణించారు. ఒక్క నర్మదానది యుద్ధంలో (రెండో పులకేశిన్ 'చేతిలో) పరాజయం తప్ప హర్షవర్ధనుడు ఉత్తర, మధ్య, పశ్చిమ భారత దేశంలోని సమకాలీన రాజులపై 'గొప్పసైనిక విజయాలు సాధించాడు.

అతనిలో అశోకుని పరమత సహనం, కనిష్కుని ఉదారగుణాలు, సముద్రగుప్తుని సైనిక పోరాటపటిమ పుష్కలంగా కనిపిస్తాయని R. C. మజుందార్, R.K. ముఖర్జీ మొదలగు చరిత్రకారులు అభిప్రాయపడినారు. అతడు గొప్ప వీరుడే కాదు. పరమత సహనశీలి, దాన గుణ సంపన్నుడు. సాహితీవేత్త, కవి, పండిత పోషకుడు. ప్రజాహితమే తన పవిత్ర ధర్మంగా పాలించిన గొప్పచక్రవర్తి.

**Questions**

**1. Brief Explain Hunula Danda Yatra**
**2. Explain Talent of Harishudi**

**Dr.G. Anjaiah**

UNIT- IV

**Lesson-I**

# బాదామి చాళక్యులు- యుగ విశేషాలు

**బాదామి చాళక్యులు (క్రీ.శ. 485-744)**

దక్షిణభారతదేశ చరిత్రలో కర్ణాటకలోని బాదామి లేదా వాతాపి కేంద్రంగా పరిపాలించిన చాళుక్యులకు ఎంతో చారిత్రక ప్రాధాన్యం కలదు.

బాదామి చాళక్యుల ఆవిర్భావం గురించి చరిత్రకారులలో అభిప్రాయ భేదాలున్నాయి. బ్రహ్మచుళకం నుంచి ఆవిర్భవించిన వీరుని వంశానికి చెందినవారని విక్రమాంక దేవ చరిత్ర చెబుతుంది. శాసనాల్లో వీరు మానవస్య గోత్రులని (క్రీ.శ.485-510) హరి పుత్రులమని చెప్పుకొన్నారు. చాళుక్య వంశానికి మూలపురుషుడు 'జయసింహుడు' (485-510) ఇతని కుమారుడు 'రణరాగుడు' (క్రీ.శ. 510-533) పాలించాడు. వీరి రాజధాని 'బాదామి'. వీరికాలంలో చాళుక్య రాజ్యం నేటి కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాకు పరిమితం అయింది. వీరికి పుష్యభూతి వంశస్థులు, బనవాసి, కదంబులు, పశ్చిమగాంగలు సమకాలికులు.

**సంక్షిప్త రాజకీయ చరిత్ర:**

**అ) మొదటి పులకేశి :**

(క్రీ.శ. 535-566 ) రణరాగుని కుమారుడు మొదటి పులకేశి. స్వతంత్ర చాళుక్య రాజ్య విస్తరణకు అనేక యుద్ధాలు చేసినట్లు, అనేక అశ్వమేధయగాలు చేసినట్లు బాదామి శాసనం పేర్కొంటుంది. ఇతడు బాదామి కోటను నిర్మించాడు. ఇతనికి సత్యాశ్రయచార్య వల్లభ, రణవిక్రమ అను బిరుదులున్నట్లు శాసనాలు పేర్కొంటాయి. ఇతనికాలంలో చాళుక్య రాజ్యం కర్ణాటక నుంచి మహారాష్ట్ర వరకు విస్తరించింది..

**ఆ) కీర్తి వర్మ (క్రీ.శ. 566-598)**

మొదటి పులకేశి తరువాత అతని కుమారుడు మొదటి కీర్తివర్మ సింహాసనమధిష్టించాడు. ఇతడు బాదామిలో వేయించిన శాసనం ద్వారా ఇతని విజయాలు, పరిపాలనా దక్షత తెలియవస్తుంది. ఇతడు బాదామిలో అనేక రాజప్రసాదాలు, దేవాలయాలు నిర్మించి ఆ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాడు. కీర్తివర్మ అంగ, కళింగ మగధలపై విజయం సాధించినట్లు మహాకూట శిలాశాసనం పేర్కొంటుంది. ఇతడు కదంబులను ఓడించి ఉత్తర కొంకణ, కెనరా ప్రాంతాలను జయించాడు. కీర్తివర్మ మరణించే నాటికి అతని కుమారుడు రెండవ పులకేశి బాలుడైనందున కీర్తివర్మ సోదరుడు మంగళేశుడు రాజ్యాధికారం చేపట్టాడు.

**ఇ) మంగళేశుడు(క్రీ.శ 591-609)**

ఇతను అనేక యుద్ధాలు చేసి చాళుక్య రాజ్యాన్ని విస్తరించాడు. ఇతని సైన్యాలు తూర్పు పశ్చిమ సముద్రాల వరకు దండయాత్రలు నిర్వహించాయి. పశ్చిమ తీరాన ఉన్న రేవతి ద్వీపాన్ని జయించాడు. కాలచూరులను ఓడించాడు. మంగళేశునికి 'పరమ భాగవత ' అనే బిరుదు ఉంది. చాళుక్య సింహాసనం కోసం రెండవ పులకేశికి మంగళేశుడికి మధ్య వారసత్వ యుద్ధం జరిగింది. ఈ వారసత్వ యుద్ధంలో రెండవ పులకేశి విజయం సాధించి చాళుక్య సింహాసనాన్ని అధిష్టించినట్లు ఐహోలు శాసనం పేర్కొంటుంది.

**ఈ) రెండవ పులకేశి (609 -642.(క్రీ.శ)**

రెండవ పులకేశి చాళుక్య వంశంలోనే కాక దక్షిణ భారతదేశంలోని రాజ్య పాలకులలోనే అణగణ్యుడు. ఇతడు అనేక దిగ్విజయ యాత్రలు చేసి అనేక రాజవంశాలను ఓడించి, మహారాష్ట్ర, మాళవ, కళింగ, ఆంధ్ర, కర్ణాటకలను జయించి చాళుక్య సామ్రాజ్యాన్ని నలు దిక్కులకు విస్తరించాడు. దీనితో చాళుక్యుల కీర్తిప్రతిష్ఠలు నాలుగు దిక్కులా వ్యాపించాయి.

**పరిచయం:-**

దక్షిణ భారత దేశ చరిత్రలో పల్లవుల అనంతరం అత్యంత శక్తివంతమైన రాజులుగా కీర్తి గడించిన చాళుక్య వంశరాజుల్లో బాదామి/వాతాపి కేంద్రంగా, కదంబుల అనంతరం కర్ణాటకలో అతి విశాల రాజ్యాన్ని నెలకొల్పి, ప్రజానురంజకంగా పరిపాలించిన బాదామి చాళుక్యులకు సమకాలీన రాజుల్లో విశేషఖ్యాతి గడించారు. వీరి పాలన క్రీ.శ. 535 నుండి744. వీరు బాదామి కేంద్రంగా పరిపాలించారు. సమకాలీన రాజులలో వీరు జరిపిన యుద్ధాలు కర్ణాటక, తెలుగు, తమిళ, పుష్యభూతి, మరాఠ ప్రాంతాల ప్రజలు కొంతమేరకు కష్టాలపాలైనారు. వీరు పల్లవ రాజులతో జరిపిన యుద్ధాలు చరిత్ర పుటల్లో శాశ్వత కీర్తి గడించారు. పుష్యభూతి వంశానికి చెందిన హర్షవర్ధనున్ని ఓడించిన రెండో పులకేశిఅఖండ కీర్తి గడించారు.

**ఆధారాలు :**

రెండో పులకేశి చరిత్రను అధ్యయనం చేయడానికై అతడు వేయించిన శాసనాలతో బాటు, సమకాలీక రచనలు కొంతమేరకు చారిత్రక సమాచారాన్ని అందిస్తున్నాయి. బాదామి, వాతాపి, పట్టడకళ్, మణి మంగళం, మొదలగుచోట్ల లభించిన శాసనాలు , సమకాలీన రచనలు , విదేశీ బాటసారుల అకౌంట్లు ఎంతో సమాచారం అందిస్తున్నాయి.

**రాజ్యకాల పరిస్థితులు :-**

రెండో పులకేశి మంగళేశుని వధించి క్రీ.శ. 609 వ సం.లో బాదామి సింహాసనం అధిష్టించాడు. ఇతనికి ముందు పరిపాలించిన మొదటి పులకేశి (535- 566), కీర్తవర్మ (566-591) మంగళేశుడు(591-609), బాదామి చాళుక్య రాజ్య భూభాగాలను నలుదిశల విస్తరించే ప్రయత్నం చేసారు. కీర్తివర్మ కాలంలో అంగ, కళింగ, మగధ, రేవతి ద్వీపాన్ని జయించారు. వారసత్వ యుద్ధంలో మంగళేశున్ని వధించి రెండో పులకేశి బాదామి రాజ్య సింహాసనాన్ని అధిష్టించారు.

**రెండో పులకేశి దిగ్విజయ యాత్రలు:-** సుప్రసిద్ధ చరిత్రకారులైన A.S. ఆల్‌టేకర్, రెట్టీ, K.A, నీలకంఠశాస్త్రి మొదలగు వారు రెండో పులకేశి సుదీర్ఘ పరిపాలన కాలాన్ని, అతడు పొరుగు రాజ్యాధిపతులపై సాధించిన అద్భుత విజయాలను ఎంతో పొగడినారు. అతని మూడు దశాబ్ధాల పాలన బాదామి చాళుక్య వంశ చరిత్రలోనే కాక యావత్ దక్షిణభారత దేశ చరిత్రలో శాశ్వత కీర్తిని గడించింది. ముఖ్యంగా రెండో పులకేశి సలలోత్తర పథేశ్వరునిగా పేరు పొందిన పుష్యభూతి వంశ హర్షవర్ధనుని సేనలను నర్మదానది ఒడ్డున జరిగిన భీకర యుద్ధంలో చాకచక్యంగా ఓడించిన తీరు, అతని సేనల పోరాటపటిమ, సైనిక వ్యూహరచనా తీరు, రవికీర్తి ఐహోలు శాసనంలో, బాణుడి హర్ష చరిత్రలో అద్భుతంగా వర్ణించబడినాయి.
ఇతని ఆస్థానకవి రవికీర్తి వేయించిన ఐహూలు శాసనం

పులకేశి రాజ్యానికి రాగానే అంతర్యుద్ధకాలంలో తిరుగుబాటు చేసి స్వతంత్రులైన చాళుక్య సామంతులు అప్పాయిక, గోవిందులను ఓడించాడు. తన అధికారం సుస్థిర పరచుకొన్న తరువాత దిగ్విజయ యాత్రలు ప్రారంభించాడు. మొదట తన రాజ్యానికి దక్షిణాన ఉన్న పశ్చిమ గాంగులను, బనవాసి కదంబులను, మలబార ప్రాంతంలోని అలూపులను జయించాడు. తరువాత కొంకణ ప్రాంతంలోని మౌర్యులను ఓడించి, మధ్యభారతంలోని లాట, మాళవ, ఘూర్జర దేశాలపై దండెత్తాడు. మొదట పిష్ఠపురాన్ని జయించి వేంగిలో ప్రవేశించాడు. కొల్లూరు యుద్ధంలో విష్ణుకుండిన రాజైన మూడవ మాధవ వర్మను ఓడించి వేంగిని ఆక్రమించి తన సోదరుడైన కుబ్జ విష్ణువర్ధనుని రాజప్రతినిధిగా నియమించాడు. తరువాత పులకేశి పుల్లలూరు వద్ద పల్లవరాజు మహేంద్రవర్మను ఓడించి పల్లవ రాజ్యంలోని ఉత్తర ప్రాంతాన్ని తన రాజ్యంలో కలుపుకున్నాడు. కావేరి నదిని దాటి చేర,చోళ, పాండ్య రాజ్యాలపై దండెత్తగా వారు పోరాడకుండా కప్పాన్ని సమర్పించి, మైత్రి చేసుకున్నారు. గౌతమి పుత్రశాతకర్ణి తరువాత దక్షిణ దేశాన్నంతటిని ఏకం చేసి మహా సామ్రాజ్యాన్ని నిర్మించినవాడు పులకేశి ఒక్కడే.

హర్షుడు దక్షిణ భారతదేశంపై దండెత్తగా, హర్షుని పులకేశి నర్మదా ఒడ్డున ఓడించాడని కనోజ్ వరకు తరిమి కొట్టాడని, ఐహోలు శాసనం పేర్కొంటుంది. ఈ యుద్ధం పులకేశిన్ జీవితంలోనే గాక చాళుక్య వంశ చరిత్రలో ఒక ప్రముఖ ఘట్టంగా పేర్కొనబడింది. ఈ విజయం తరవాత పులకేశి 'పరమేశ్వర' అన బిరుదు ధరించాడు.

**సామ్రాజ్య విస్తీర్ణం:**

రెండో పులకేశి సామ్రాజ్యం ఉత్తరాన నర్మరానది నుంచి దక్షిణాన నీలగిరి పర్వతాల వరకు, తూర్పున బంగాళాఖాతం నుంచి పశ్చిమాన అరేబియా సముద్రం వరకు విస్తరించింది. రెండో పులకేశి కీర్తి ప్రతిష్ఠలు విని పర్షియా చక్రవర్తి 'రెండవ ఖుస్రూ' అతని స్నేహం కోరి కానుకలను ఒక రాయబారిని ఆస్థానానికి పంపాడని అక్కడి చరిత్రకారుడు తబరీ రచనల వల్ల తెలుస్తుంది. రెండో పులకేశి కాలం నాటి చారిత్రక అంశాలను అధ్యయనం చేయడానికి ఉన్న సాహిత్య ఆధారాల్లో చైనా బాటసారి హుయాన్‌త్సాంగ్ అకౌంట్ ముఖ్య ఆధారం . చైనా యాత్రికుడు హుయాన్‌త్సాంగ్ క్రీ.శ. 640,41 సం..లో పులకేశి రాజ్యాన్ని దర్శించి ఆనాటి పరిస్థితులను గురించి రాసాడు. చాళుక్య రాజ్యం సువిశాలమైందని, సిరి సంపదలతో తులతూగుతున్నదని పులకేశికి గొప్పసైన్యం ఉందని, ప్రజలు యుద్ధప్రియులని, కష్టజీవులని హుయాన్‌త్సాంగ్ రాసాడు.

**రెండో పులకేశి చివరిదశ:**

విశాల సామ్రాజ్యం నిర్మించి, విదేశాలకు కీర్తి ప్రతిష్టలు వ్యాపింప జేసుకున్న పులకేశి చివరి జీవితం విషాదాంతంగా ముగిసింది. పల్లవ రాజైన నరసింహవర్మ తన తండ్రి మహేంద్ర వర్మను పులకేశి పుల్లలూరు యుద్ధంలో వధించినందుకు ప్రతీకారంగా క్రీ.శ. 642 లో పులకేశిపై దండెత్తాడు. మణి మంగళయుద్ధంలో పులకేశిని ఓడించి, చంపినట్లు, వాతాపి పట్టణాన్ని దగ్ధం చేయించినట్లు మల్లిఖార్జున దేవాలయం శాసనం పేర్కొంటుంది. తన విజయానికి చిహ్నంగా నరసింహవర్మ వాతాపికొండ బిరుదు ధరించాడు. ఇతని దండయాత్ర చాళుక్య రాజ్యాన్ని చావుదెబ్బ తీసింది.

## బాదామీ చాళుక్య యుగ విశేషాలు

"దక్షిణభారత దేశంలోని కర్ణాటక ప్రాంతాన్ని సుమారు శతాబ్దంన్నర కాలం వాతాపి లేదా బాదామ కేంద్రంగా పరిపాలించిన చాళుక్యరాజులు చరిత్ర పుటల్లో బాదామి చాళుక్యులుగా విశేష ఖ్యాతి గడించారు. వీరు సమర్థవంతంగా ప్రజానురంజకంగా పరిపాలించారు. ప్రజా సంక్షేమానికి అన్ని రకాల కార్యక్రమాలు చేపట్టినారు. వ్యవసాయం, వర్తక వ్యాపారాలు వీరి పోషణలో పురోగతి సాధించాయి. సమకాలీన రాజ్యాల పాలకులతో, నిరంతర యుద్ధాల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ, కన్నడ, సంస్కృత భాషలకు చెందిన కవి, పండితులను ఆదరించేవారు. వీరి కళాపిపాస, సాంస్కృతిక సేవారంగంలో చేసిన కృషి లలిత కళారంగంలో ఒక నూతన శకానికి పునాదులు వేసి చోళ, కాకతీయ, హోయసాల, పాండ్య,రెడ్డి, విజయనగర రాజులకు, వారి యుగానికి నాందిగా నిలిచింది. దక్షిణ భారత దేశ చరిత్రలో శాతవాహన పల్లవ యుగాల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని, భావితరాలకు వీరు మార్గదర్శకమైనారు, భారతీయ వాస్తు-శిల్పకళారంగంలో బాదామీ, చాళుక్య, ఐహోలు, ఆలంపురం మొదలగు నగరాల్లో అద్భుత దేవాలయాలు, కోటలు, రాజప్రసాదాలు నిర్మించి విశేష ఖ్యాతి గడించిన బాదామి చాళుక్య రాజులు చరిత్ర పుటల్లో శాశ్వత కీర్తి గడించారు.

పరమత సహనం బాదామి చాళుక్యరాజుల గొప్పతనానికి మరో కలికితురాయి. హిందూ మతం పూర్వ వైభవాన్ని పొందింది. రెండో పులకేశి అశ్వమేధ యాగాన్ని చేసి వైదిక సంస్కృతి పట్ల తన అభిమానాన్ని చాటుకున్నాడు. శైవం, వైష్ణవం, బౌద్ధం, జైనం ప్రజాభిమానాన్ని, పాలకుల అధికారుల విశ్వాసాన్ని పొందినాయి. వీరి పాలనా వ్యవస్థ ప్రజా సంక్షేమమే ఏకైక లక్ష్యంగా కొనసాగింది.
సాంప్రదాయబద్ధమైన రాజకీయవ్యవస్థ (రాజరికం) కొనసాగింది. రాజు దైవాంశ సంభూతుడనే భావం బలపడింది. కాని రాజు తనకు తాను సప్తాంగాలలో ఒకడిగా భావించి, ప్రజాహితానికి, అధికార వికేంద్రీకరణే లక్ష్యంగా పరిపాలన చేసాడు.

ఈ రకంగా ప్రాచీన భారతదేశ చరిత్రలో మౌర్య, గుప్త సామ్రాజ్యాల పతనానంతరం, ఉత్తర, దక్షిణ పథంలో వెలసిన హర్ష, చాళుక్య రాజ్యాలు ఉత్తర - దక్షిణాపథ ప్రజలకు, సంస్కృతికి విశేష సేవలు ఒనరించి శాశ్వత కీర్తిని గడించడం విశేషం.

Dr. G. అంజయ్య

Lesson-3

# ప్రాచీన పల్ల లు

## విషయ క్రమం

ఉపోద్ఘాతము

వంశోత్పత్తి

రాజకీయ చరిత్ర

సింహవర్మ

మొదటి శివ స్కంధ వర్మ

రెండో నరసింహవర్మ

నంది వర్మ

పాలక్కడ పల్లవ శాఖ

సారాంశము

ప్రశ్నలు

ఉపయుక్త గ్రంథాలు

## ఉపోద్ఘాతము

శాతవాహనుల తరువాత దక్షిణ భారతదేశాన్ని పరిపాలించిన రాజవంశాలలో ప్రముఖమైనది ప్రాచీన పల్లవ వంశం. వీరి పరిపాలనా కాలంలో రాజకీయ, మత, సాహిత్య, సాంస్కృతిక రంగాలలో వినూత్న ప్రగతిని సాధించింది.

**వంశోత్పత్తి**

శాతవాహన సామ్రాజ్య పతనం తరవాత ప్రాచీన పల్లవులు కంచిని రాజధానిగా చేసుకొని పాలించారు. పల్లవుల వంశోత్పత్తి గురించి చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి.

సింహళదేశ బౌద్ధ గ్రంథం మహా వంశలో కృష్ణానదీ తీరంలో పల్లవ బొగ్గ అనే ప్రదేశాన్ని పేర్కొంటున్నది. ఆ ప్రదేశమే నేటి గుంటూరు జిల్లాలోని పలనాడు. తొలి పల్లవుల శాసనాలు అయిన మంచికల్లు, మైదవోలు శాసనాలు ఈ ప్రాంతంలోనే లభించాయి. అందువల్ల పల్లవులు ఆంధ్రులే అని కొందరు చరిత్రకారుల అభిప్రాయం. వీరి సిద్ధాంతం ప్రకారం పల్లవుల ప్రథమ నివాస స్థలం పల్నాడని, అక్కడ నుంచి వారు తోండై మండలం పోయి

నాగ వంశీయులతో వైవాహిక సంబంధాలు చేసుకొని అక్కడ స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించారు.

అశోకుని శాసనాలలో పేర్కొన్న పాలర్లు లేదా పుళిందులే పల్లవులని సత్యనాథ్ అయ్యర్ అభిప్రాయం. పర్షియా నుంచి వలస వచ్చి స్థిరపడిన పహవులు లేదా పార్ధియన్‌లే పల్లవులని లూయిరైస్, డూబ్రే, విన్సెంట్ స్మిత్, వెంకయ్య మొదలయినవారు అభిప్రాయపడ్డారు. కె.పి. జయస్వాల్ పల్లవులు కూడా వాకాటకుల లాగా బ్రాహ్మణులని, భరద్వాజ గోత్రీకులు, సంస్కృత భాషాభిమానులు కావడంవల్ల పల్లవులు వాకాటక వంశశాఖగా భావించారు. కృష్ణస్వామి అయ్యంగార్ పల్లవ పదం తొండై పదానికి సంస్కృతీకరణగా భావించి పల్లవులు తొండై మండలానికి చెందిన వారని అభిప్రాయపడ్డారు.

పల్లవుల వంశోత్పత్తి మాదిరి... వారి వంశ వృక్షాన్ని గురించి కూడా అనేక వాదాలున్నాయి. శాసనాలను ఆధారంగా చేసుకొని ప్రాచీన పల్లవులు, నవీన పల్లవులు లేదా బృహత్పల్లవులు అనే రెండు ముఖ్య వంశాలున్నట్లు అందరూ అంగీకరిస్తున్నారు. ప్రాచీన పల్లవులకు చెందిన 2 శాసనాలు లభించాయి. వీటిలో నాలుగు ప్రాకృతంలోను మిగిలినవి సంస్కృతంలోను ఉన్నాయి

**రాజకీయ చరిత్ర**

**సింహవర్మ (క్రీ.శ 280-310)**

సింహవర్మ ప్రాచీన పల్లవుల మూల పురుషుడు. దర్శి, వాయలూరు మొదలైన సంస్కృత శాసనాలు పల్లవ వంశకర్తగా పేర్కొంటున్న ఏంకూర్చివర్మ ఇతడూ ఒక్కరేనని పండితుల అభిప్రాయం. ఇతనికి 'బప్పబట్టారకుడు' అనే బిరుదు కూడా ఉంది. సింహవర్మ బహుశా కర్మరాష్ట్రాన్ని (నరసరావుపేట, గుంటూరు, సత్తెనపల్లి, వినుకొండ, పల్నాడు ప్రాంతాలు) ఇక్ష్వాకులకు సామంతునిగా పాలిస్తూ అవకాశం చేజిక్కించుకుని వారిని తుదముట్టించి, విజయపురిని పరశురామ ప్రీతి గావించినట్లు కనిపిస్తుంది. అనంతరం తొండై మండలం నేలే నాగుల రాకుమార్తెను వివాహమాడి వారి మద్దతుతో కంచి రాజధానిగా స్వతంత్ర పల్లవ రాజ్యాన్ని స్థాపించాడు. కంచిలో రాజ్యస్థాపన జరిగిన తర్వాత సింహవర్మ తన కుమారుడైన యువరాజు శివస్కంధవర్మను ఆంధ్రా పథంపై తన రాజప్రతినిధిగా నియమించాడు. ఈ విధంగా క్రీ.శ.300 ప్రాంతంలో పల్లవులు బలవంతులై స్వతంత్ర రాజ్యం స్థాపించారు.

## మొదటి శివస్కంధవర్మ (క్రీ.శ.310-355)

మంచికల్లు శాసనంలో శివస్కంధవర్మ తప్ప మిగిలిన ప్రాకృత శాసనాలలోని శివస్కంధవర్మలందరూ ఒక్కరేనని భావించబడుతోంది. సింహవర్మ కుమారుడైన మొదటి శివస్కంధవర్మ కాలం నాటికి చుటునాగులు అంతరించిపోగా కర్ణాటక ప్రాంతాలను ఆక్రమించాడు. శివస్కంధవర్మ రాజ్యం సువిశాలమై అందులో ఆంధ్రాపథ, శాతవాహనిరట్ట (బళ్ళారి, రాయలసీమ జిల్లాలు), తొండై మండలం, కుంతల ప్రాంతాలు చేరి ఉన్నాయి. అగ్నిష్టోమ, ఆశ్వమేధ, వాజపేయాలు జరిపి పల్లవ సార్వభౌమత్వం ప్రకటించాడు. 'ధర్మమహారాజాధిరాజ' బిరుదు ధరించాడు. ఇతని కుమారుడు బుద్ధవర్మ. శివస్కంధవర్మ కాలంలో ఆంధ్రాపథాన్ని యువమహారాజు బుద్ధవర్మ పాలించాడు. శివస్కంధవర్మ చివరి రోజుల్లో కర్ణాటక నుంచి పల్లవులను పారద్రోలి కదంబ వంశస్థుడైన మయూరశర్మ స్వతంత్ర రాజ్యం స్థాపించినట్లు తాలగుండ శాసనం వల్ల తెలుస్తున్నది. మయూరశర్మను ఎదుర్కొనే సందర్భంలోనే బహుశా శివస్కంధవర్మ మరణించి ఉండవచ్చు.

తర్వాత శివస్కంధవర్మ వారసులలో ఒకరైన విష్ణుగోపుడు సముద్రగుప్తుని చేతిలో ఓడిపోయినట్లు అలహాబాదు ప్రశస్తి పేర్కొంటున్నది. సముద్రగుప్తుని దండయాత్రల వల్ల ఏర్పడిన రాజకీయ సంక్షోభాన్ని ఆసరాగా తీసుకుని ఉత్తరాంధ్రలోని కర్మరాష్ట్రంలో ఆనందగోత్రజులు స్వతంత్రం ప్రకటించుకున్నారు. వీరి రాజధాని కందరాపురం (కంతేరు) తమిళనాడులో తంజావూరు ప్రాంతంలో చోళులు విబ్రుంభించారు. ఇటువంటి కల్లోల పరిస్థితులలో సమర్ధుడైన రాజు సింహాసనంపై ఉండడం అవసరం. అందుచేత విష్ణుగోపుడు రాజ్యాన్ని త్యజించి సమర్థుడైన కుమార విష్ణువును సింహాసనంపై నిలిపాడు. విష్ణుగోపుడు నిస్సంతుగా మరణించి ఉండవచ్చు కనుకనే పల్లవ శాసనాల్లో అతని ప్రసక్తి కనిపించదు.

కుమారవిష్ణువు ప్రతిభాశాలి. కదంబులతో సమాధానపడి, రాజ్యంలో చెలరేగిన ఇతర తిరుగుబాట్లను అణచి పల్లవ ప్రతిష్టను పునరుద్ధరించి అశ్వమేధయాగం చేశాడని మొదటి ఒంగోడు శాసనం తెలుపుతుంది. ఇతర అనేక యజ్ఞాలు చేసి బ్రాహ్మణులకు భూరి దక్షిణలిచ్చి వైదిక మతాన్ని పోషించాడు.కుమారవిష్ణువు పుత్రుడైన విజయస్కందవర్మ మహాశక్తివంతుడు. ఆనందుల నోడించి తిరిగి కర్మరాష్ట్రంలో పల్లవుల ఆదిపత్యాన్ని నెలకొల్పాడు. ఇతడు విజయతాంబ్రవ నుంచి దాన శాసనం జారీ చేశాడు. ప్రజాపాలనదక్ష, పంచమ లోకపాలక, సర్వశాస్త్రార్చ, నిర్ణయతత్వజ్ఞ అనే బిరురులు ధరించాడు. ఈ బిరుదులు అతని ధర్మనిరతిని సూచిస్తున్నాయి.

## రెండో సింహవర్మ (క్రీ.శ.436-480)

ప్రాచీన పల్లవులలో ప్రముఖ రాజుగా పేరొందినవాడు విజయస్కందవర్మ కుమారుడు రెండో సింహవర్మ. లోక విభాగం అనే జైన గ్రంథం పెనుకొండ శాసనం పేర్కొంటున్న సింహవర్మ ఇతడే. ఇతడు తన పాలనా కాలం 41వ సంవత్సరంలో శక్ర పట్టణం శాసనాన్ని వేయించాడు. దీనిని బట్టి ఇతని పాలనా కాలం నిర్ణయించడం జరిగింది. ఇతడు ఉత్తర, పశ్చిమ దిగ్విజయ యాత్రలు జరిపాడని చెప్పడానికి ఇతని వేసంత, శక్రపట్టణం శాసనాలే నిదర్శనం. ఇతడు సింహాసన మధిష్టించిన వెంటనే కర్మ రాష్ట్రం వరకు దాడి జరిపి విష్ణుకుండిన గోవిందవర్మ అక్రమించిన పల్లవ భూభాగాలను తిరిగి స్వాధీన పర్చుకున్నాడు. విష్ణుకుండినుల దక్షిణ విస్తరణ అరికట్టే

ఉద్దేశంతో సామ్రాజ్యపు ఉత్తరభాగాల్లో తన తమ్ముడు యువరాజైన విష్ణుగోపుని రాజప్రతినిధిగా నియమించాడు. అనంతరం పశ్చిమాంధ్ర ప్రాంతాలలో బాణుల విజృంభణ అరికట్టే ఆశయంలో గాంగ -కదంబ సంఘర్షణలో జోక్యం చేసుకుని గాంగ అయ్యవర్మను (హరివర్మ) రాజుగా చేశాడు. సింహవర్మ ధర్మచింతన గల ప్రభువు. రాజర్షిగుణ సర్వసన్నోహుడు, 'ధర్మమహారాజు' బిరుదాంకితుడు. పరమభాగవతుడు.

సింహవర్మ తర్వాత రాజ్యానికి వచ్చిన స్కంధవర్మ సైతం కర్ణాటక రాజకీయాల్లో జోక్యం చేసుకొని మాధవవర్మను గాంగరాజ్య పాలకునిగా చేసి, సహాయ సహకారాలందించాడు.

**నందివర్మ:**

నందివర్మ సింహాసనమధిష్టించడంతో పల్లవరాజ్యానికి చెడ్డరోజులు దాపురించాయి. తెలుగు, తమిళ దేశాలలో త్రిలోచన పల్లవుడని ప్రఖ్యాతుడైన మహారాజు నందివర్మేనని కొందరు చరిత్రకారుల అభిప్రాయం. త్రిలోచన పల్లవునికి కాడువెట్టి అనే బిరుదు ఉంది. దీనికి అడవులను చేదించిన వాడని అర్థం. అడవులను కొట్టివేసి, చదును చేసి వ్యవసాయ భూములుగా అభివృద్ధి చేయడం వలన ఇతనికి ఆ బిరుదు వచ్చింది. నందివర్మ రేనాటి చోడులపై దండెత్తి యుద్ధంలో ఓడించి కప్పం పుచ్చుకున్నాడు. కదంబ రాజ్య పాలకులైన మృగేశ్వరవర్మ (475-90), రవివర్మ (497-537) మొదలైనవారు పల్లవ రాజులను యుద్ధంలో ఓడించి తరిమి వేసినట్టు చెప్పుకున్నారు. వీరు నందివర్మకు సమకాలికులైనందు వల్ల వీరు ఓడించినది నందివర్మ నేనని తెలుస్తున్నది. ఈ పరాజయాలతో కాంచీపురం అలజడి పాలుకాగా, బహుశా శత్రువులు కాంచీపురాన్ని ఆక్రమించారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో కుమార విష్ణువు తన కుమారుడైన బుద్ధవర్మ సహాయంతో కంచిని తిరిగి ఆక్రమించి అక్కడ పల్లవ వంశాన్ని పునరుద్ధరించాడు. బుద్ధవర్మను 'చోళసైన్యాలకు బడబాగ్ని' అని వేలూర్ పాళెయం' శాసనం చెబుతున్నందు వల్ల కాంచీపురిని ఆక్రమించిన శత్రురాజులు రేనాటి చోడులని భావించవచ్చు. ఇతడు కదంబులను, రేనాటి చోళులను మరల ఓడించి తన సామంతులుగా చేసుకున్నాడు. కుమార విష్ణువు తాను సాధించిన విజయానికి చిహ్నంగా అశ్వమేధయాగం నిర్వహించాడు. కుమార విష్ణువు తర్వాత అతని కుమారుడు బుద్ధవర్మ తదనంతరం మూడో కుమార విష్ణువు కాంచీపుర రాజ్యపాలన చేసాడు. ఇతని తర్వాత అంటే క్రీ. శ. 550 ప్రాంతంలో ప్రాచీన పల్లవ శాఖ చరిత్ర నుంచి అంతర్ధానమైంది.

**పాలక్కడ పల్లవశాఖ**

పాలక్కడ నుంచి పాలించిన పల్లవులు కాంచీపురం పల్లవ వంశ శాఖలోని వారే. పల్లవ సింహవర్మ తన రాజ్యంలోని ఆంధ్రప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రంగా చేసి, తన తమ్ముడైన యువరాజు విష్ణుగోపుని తన రాజ ప్రతినిధిగా పాలించమని నియమించాడు. ఈ రాజ్యంలో చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో అధిక భాగం చేరి ఉన్నాయి. వీరి శాసనాలు ఎక్కువగా పాలక్కడ నుంచి ఇచ్చినందున అదే వారి రాజధాని అని భావిస్తున్నారు. ఉరువపల్లి, నెడుంగరాయ, విళపట్టి మొదలైన శాసనాలన్నీ పాలక్కడ నుంచి వేసినవే. నేటి నెల్లూరు జిల్లాలో పులికాట్ ( ప్రళయకావేరి) పాలక్కడగా గుర్తిస్తున్నారు.

యువ మహారాజు విష్ణుగోపుని కుమారుడైన సింహవర్మ పాలక్కడ రాజధానిగా స్వతంత్రంగా పాలించినట్లు కనిపిస్తున్నది. సింహవర్మ వేంగో రాష్ట్రంలో దానధర్మాలు చేసినట్లు ఇతని మంగడూరు శాసనాన్ని బట్టి

తెలుస్తున్నది. సింహవర్మ మరణానంతరం అతని కుమారుడు విజయవిష్ణుగోపుడు పాలక్కడ రాజ్యాన్ని పాలించాడు. చందలూరి శాసనంలో పేర్కొన్న మూడో కుమార విష్ణువుతో కంచి ప్రధానశాఖ అంతరించగా పాలక్కడ శాఖీయుడైన విజయ విష్ణు గోపుని కుమారుడు సింహవర్మ క్రీ.శ. 550 ప్రాంతంలో కాంచీపురం సింహాసనం అధిష్టించి మహా పల్లవులకు మూలపురుషుడు కావడమే కాకుండా,
పల్లవుల అధికార వైభవాలను పునరుద్ధరించాడు. ఇతని సంతతి వారే మహాపల్లవులులేక బృహత్ పల్లవులుగా ప్రసిద్ధి చెందారు.

**సారాంశము**

ప్రాచీన పల్లవుల చరిత్ర గురించి తెలుసుకోవటానికి ఆధారాలు వీరు వేయించిన శాసనాలే. వీరిలో గోవిందవర్మ, రెండవ మాధవవర్మ సుప్రసిద్ధులు. వీరు ఎక్కువ పరిపాలన విధానానికి ప్రాధాన్యత ఇచ్చినారు. రాజు ధర్మబుద్ధుడు, రాజుకి సలహా ఇవ్వటానికి మంత్రి పరిషత్తును ఏర్పాటుచేసారు. పాలన సౌలభ్యం కోసం రాష్ట్రాలు, భుక్తులు, గ్రామాలుగా విభజించారు. వీరి కాలంలో సాంఘిక, ఆర్థిక పరిస్థితి బాగుండేది, భాషా సారస్వతానికి ప్రాధాన్యత ఇచ్చారు. వాస్తు శిల్పకళలు బాగా అభివృద్ధి చెందినాయి.

**నమూనా ప్రశ్నలు**

1. ప్రాచీన పల్లవుల రాజకీయ చరిత్రను వివరించండి.

**ఉపయుక్త గ్రంధాలు**

1. Gopalachari, K. : Early History of the Andhra country

2, Ramna Rao, M.: Studies in the Early History of Andhra Desa

I MA History ఖండం: 5 UNIT-V

**మహాయాన, వజ్రయాన బౌద్ధ మత శాఖలు**

**పాఠం -1**

**విషయ సూచిక**

1. లక్ష్యాలు

2. పరిచయం

3. ఆర్థిక సంస్కరణలు

3.1 వ్యవసాయం

3.2 కుటీర పరిశ్రమలు

3.3 వ్యాపారం

4. సాంఘిక పరిస్థితులు

4.1 సమాజం

4.2.స్త్రీలు

5. మహాయాన బౌద్ధమతం

5.1 ప్రధాన బోధి సత్వులు

5.1.1. అమితభ

5.1.2 అవలోకిటేశ్వర

5.1.3 మంజుశ్రీ

5.1.4 వైరోచన

51.5 సమంత - భద్ర

5.1.6 అక్షోభ్య లేక వజ్రపాణి

5.1.7 రత్న సంభవ

5.1.8 అమోఘ సిద్ధి

5.1.9 మహాస్తమ

5.1.10 మైత్రేయ

6. బుద్ధుని రూపాలు

7.మహాయానం -తత్వాలు

8. హీనయాన -మహాయాన పోలికలు

9.వజ్రయాన బౌద్ధ మతము

9.1 వజ్రయాన బౌద్ధశాఖ (తాంత్రిక బౌద్ధమతము)

9.2 వజ్రయాన మతశాఖలు

9.2.1 కాల చక్రయానం

9.2.2 సహజ యానం

10. సారాంశము

11. మాదిరి ప్రశ్నలు

12. ఉపయుక్త గ్రంధాలు

**1. లక్ష్యాలు**

-క్రీ.శ. 3 వ శతాబ్దం తరువాత ఆర్థిక, సాంఘిక పరిస్థితులను తెలుసుకొనుట

-మహాయాన బౌద్ధమతం- బోధి సత్వుల గురించి తెలుసుకొనుట

-వజ్రయాన & తాంత్రిక బౌద్ధమతమును తెలుసుకొనుట

**2. పరిచయం**

భారత దేశంలో క్రీ.పూ. 6వ శతాబ్ధము నుండి క్రీ.శ. 8వ శతాబ్ధము వరకు జరిగిన మార్పులను పరిశీలిస్తే రాజకీయంగా చాలా వంశాలు పరిపాలించడం జరిగినది. ఆర్థికంగా పరిశీలించి చూస్తే ఈ 1200 సంవత్సరాల కాలాన్ని రెండు భాగాలుగా విభజించవచ్చు.

**1. క్రీ.పూ 6వ శతాబ్ధము నుండి క్రీ.శ. 3వ శతాబ్ధము - ఉన్నత దశ**

**2. క్రీ.శ 3వ శతాబ్ధము నుండి క్రీ.శ. 6వ శతాబ్దము - తిరోగమన దశ**

సామాజికంగా పరిశీలిస్తే భారత సమాజం ఎప్పుడూ మారుతూ వస్తూఉన్నది.

**ఆర్థిక పరిస్థితులు**

భారత దేశం సామ్రాజ్యవాద చరిత్రకారుల దృష్టిలో జఢత్వంతో (Static) వున్న సమాజం. చివరకు సామ్రాజ్యవాద ఆధారాలను, ఆధారంగా చేసుకుని మార్క్స్ కూడా భారత సమాజాన్ని ''Asiatic mode - of Production Society'' గా వర్ణిస్తూ, క్రింది లక్షణాలు వివరించాడు

**a) భూమి అంతా రాజ్యానికి చెందుతుంది. వ్యక్తులకు భూమి ఉండదు .**

**b) గ్రామీణ ఆర్థిక జీవనమే ప్రధానంగా ఉంటుంది.**

**c) వర్తక వాణిజ్యాల కన్నా సైనిక అవసరాలు ఎక్కువగా వుంటాయి.**

**d) స్వయం పోషక, స్వయం ఆధారిత గ్రామీణ వ్యవస్థ వుంటుంది.**

**e) రాజ్యంలో రాజ్య ఆదాయం పోగా మిగులు ఉండదు.**

**f) ఎలాంటి స్వేచ్ఛలేని గ్రామాలు రాజ్యానికి లోబడి వుంటాయి.**

**ఈ విధమైన అభిప్రాయాన్ని చరిత్రకారులు పూర్తిగా వ్యతిరేకిస్తూ, సరియైన ఆధారాలతో భారత సమాజం క్రియాశీలకమైన సమాజంగా (Dynamic) వివరించారు.**

భారత వ్యవసాయ రంగంలో ఇనుము ప్రవేశించటంతో ఉత్పత్తులలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. క్రీ.పూ. 2. వ శతాబ్ధానికంతా వ్యవసాయ ఉత్పత్తులు అనూహ్యంగా పెరగడంతో అనేక వృత్తులు పెరిగి పోయాయి. వీటి ఫలితంగా దేశీయ వ్యాపారాలు పెరిగి భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఉన్నత స్థితికి చేరుకున్నది. వీటికి తోడుగా వీటి సమర్థవంతమైన

నిర్వహణ కొరకు శ్రేణి వ్యవస్థ ఏర్పడినది. ఈ వృత్తి శ్రేణులు, వ్యాపార శ్రేణులు, ఆర్థిక పరమైన అంశాలను అభివృద్ధి చేయడంతో పాటు మతాన్ని ప్రోత్సహించాయి. జైన, బౌద్ధ మత సంస్థలకు దాన ధర్మాలు ఇచ్చి, వాటి ప్రచారానికి కృషిచేశాయి. ఈ పరిస్థితి క్రీ.పూ. 2వ శతాబ్ధములో భారత దేశానికి వచ్చిన విదేశీయుల కాలంలో మరింత వృద్ధి చెందినది. ఈ పరిస్థితుల వల్ల జైన, బౌద్ధ సంస్థలు శిల్ప, వాస్తు నిర్మాణాలలో నూతన పద్ధతులను ప్రవేశపెట్టినాయి. ఈ పద్దతులే తరువాత కాలంలో దేవాలయ నిర్మాణ పద్ధతులకు మార్గదర్శకాలైనాయి.

క్రీ.శ. 3వ శతాబ్ది - క్రీ.శ 6వ శతాబ్ధాల మధ్య భారత దేశంలో ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు జరిగాయి. అనేక కారణాల వల్ల విదేశీ వ్యాపారం దెబ్బతిని ఆర్థిక వ్యవస్థ దిగజారినది. దీనికి తోడు భూస్వామ్య వ్యవస్థ ప్రారంభం కావడంతో ఆర్థిక వ్యవస్థలో భూస్వాముల పాత్ర కీలకంగా మారి, గ్రామాలు స్వయం పోషకాలుగా (Self Sufficientv illages ) రూపొందినాయి. దీని వలన జైన బౌద్ధ మతాలు క్షీణించటం ప్రారంభమైనది. ఇదే సమయంలో రాజులు వైదిక మతానికి చెందిన బ్రాహ్మణులకు, దేవాలయాలకు, భూదానాలు చేయడం, వీటిని పోషించడం వలన వైదిక మత పునరుజ్జీవనం జరిగినది. అందువలన అంతకు ముందు కాలంలో జైన, బౌద్ధమత వాస్తు శిల్పరీతులను అనుకరిస్తూ మారిన పరిస్థితులకు అనుగుణంగా వైదిక మతం సాహిత్యం, శిల్పాలు, దేవాలయ నిర్మాణ శైలిలో విపరీతమైన అభివృద్ధి సాధించినవి.

### 3.1 వ్యవసాయం

వ్యవసాయ రంగంలో గుప్తుల కాలంలో వచ్చిన ప్రధానమైన మార్పుగా భూదాన వ్యవస్థను పేర్కొంటారు. గుప్తులు బ్రాహ్మణులకు విరివిగా భూదానాలు చేయటం జరిగింది. ఈ భూదానాలు రెండు రకాలుగా ఉండినవి.

1.అగ్రహారాలు: బ్రాహ్మణులకు దానంగా ఇవ్వబడిన భూములు

2.బ్రహ్మదేయాలు: దేవాలయాలకు దానంగా ఇవ్వబడిన భూములు

ఈ కాలంలోని భూముల రకాలు:

1. క్షేత్రం - అన్ని రకాల పంటలు పండేవి
2. ఖిల- 3 సంవత్సరాలుగా పండని భూమి
3. వస్తి- నివాసయోగ్యమైన భూమి
4. అప్రహత - అటవీ భూములు
5. గోపథ సరహి- పచ్చిక బయళ్లు

నారదస్మృతి ప్రకారం ఏ రైతు అయినా తన పొలంలో వ్యవసాయం లేకుండ వదిలివేసి, ప్రక్క గ్రామానికి వలసవెళితే ఆ రైతు భూమిని వేరే ఎవరైనా సాగు చేయవచ్చు. మరల ఆ రైతు తిరిగి వచ్చినప్పుడు అతని భూమిని అతనికి అప్పగించాలి. ఈ కాలంలో పన్నులు రకరకాలుగా ఉండేవి.

భోగ - గ్రామ ప్రజలు రాజుకు నిర్ణీత కాలంలో పండ్లు, వంటచెరకు అందివ్వటం

భాగ- రైతులు పంట దిగుబడిలో 1/6 వంతు చెల్లించాలి.

హిరణ్య - రాజుకు బంగారం రూపంలో చెల్లించే పన్ను

శుల్క - వ్యాపారులపై విధించే పన్ను

హాలి వకర - నాగలిపై విధించే పన్ను

బలి- ప్రజలు రాజుకు స్వచ్ఛందంగా సమర్పించే పన్ను

ఉద్రాంగ- నీటి పన్ను

### 3.2 కుటీర పరిశ్రమలు లేదా వృత్తులు

భారత గ్రామీణ వ్యవస్థలో భాగంగా ఉన్నవి కుటీర పరిశ్రమలు. ఇవి ప్రధానంగా వ్యవసాయ ఆధారిత, వ్యవసాయ సంబంధిత పరిశ్రమలు. ఆనాడు ముఖ్య కుటీర పరిశ్రమలు : నూలు మరియు ఉన్ని వస్త్ర పరిశ్రమలు. వీటి తరువాత స్థానంలోని పరిశ్రమలు :మట్టి, లోహ మరియు చెక్క పరిశ్రమలు. ఈ పరిశ్రమలు ఆనాటి వ్యవసాయ అధిక ఉత్పత్తులతో దేశీయ, విదేశీ వ్యాపారాలు జరగడంతో కుటీర పరిశ్రమల సంఖ్య, వాటి అవసరం పెరిగినది . భారతదేశ నూలు వస్త్రాలకు విదేశాలలో మంచి ప్రాముఖ్యత ఉండేది. ఇక గుప్తుల ముందు కాలం నుండి గుప్త వంశ కాలం వరకు జరిగిన ఆర్థిక వృద్ధిలో పట్టుపరిశ్రమ ముఖ్యమైనది. ఈ పట్టు వస్త్రాలకు రోం నుంచి మంచి గిరాకీ, ధర ఉండటం వల్ల భారతీయులు చైనా నుండి ముడి పట్టును దిగుమతి చేసుకొని పట్టుదారం తయారుచేసి, వాటిని పట్టు వస్త్రాలుగా నేసి రోం తదితర దేశాలకు ఎగుమతి చేసేవారు. భారత దేశం అంతటా దేశీయ విదేశీ వ్యాపారాలు కూడా కొనసాగడం వల్ల వృత్తుల సంఖ్య, వృత్తుల వారి సంఖ్య అధికం అయినాయి. అంతేకాక నైపుణ్యత కలిగిన వృత్తిదారులు తయారైనారు.

ఈ నైపుణ్యతతో వృత్తిదారుల సంఖ్య పెరగటం, కార్యకలాపాలు పెరగటం, అవసరాలు వల్ల శ్రేణుల ఆవశ్యకత ఏర్పడింది. ఈవిధంగా వృత్తిశ్రేణులు, వాటిలో వృత్తివారి సభ్యత్వము, వారి శ్రేయస్సుకు సంబంధించిన నిబంధనలు, వ్యక్తిగత, సమష్టి ప్రయోజనాల కొరకు శ్రేణి వ్యవస్థ బాగా పటిష్టంగా పని చేసినది.

ప్రయాణంలో కలుగు నష్టాలను అశ్వమేఘుడు వివరించాడు.తూనికలు -కొలతల గురించి మధుర శాసనం ప్రస్తావించినది. ఎగుమతులలో ప్రధానమైనవి - విలాస వస్తువులు, మసాల దినుసులు, నూలు వస్త్రాలు

దిగుమతులలో ప్రధానమైనవి- గాజు వస్తువులు, వెండి, బంగారు, రాగి, మద్యం

ప్రముఖ కేంద్ర పట్టణం- బరుకచ్ఛం లేదా బ్రోచ్

రోం, చెనా మరియు మధ్య ఆసియాలో వర్తకం ద్వారా సన్నిహిత సంబంధాలు నెలకొల్పడం ఈ యుగ విశిష్టత.

ప్రముఖ వర్తకులు:

| | | |
|---|---|---|
| వణికులు | : | ఒకే చోట నివాసముండి దుకాణములను నడిపేవారు |
| సార్థ వాహులు | : | సముద్రాలపై ప్రయాణాల ద్వారా వ్యాపారం చేసేవారు |
| హిరణ్యకులు | : | బంగారు వర్తకులు |
| మణి ప్రవారకులు | : | సుగంధ ద్రవ్యాలు తయారుచేసేవారు |
| గంధకులు | : | నూనెలను తీసి అమ్మేవారు |
| శెలకులు | : | బట్టలు నేయువారు |
| కొలకని కాయలు | : | కుండలు చేయువారు |

## 4.సాంఘిక పరిస్థితులు

### 4.1. సమాజం

సాంఘిక విషయాలను గమనిస్తే క్రీ.పూ. 6వ శతాబ్దములో జైన, బౌద్ధ మతాలు సాంఘిక దురాచారాలను ప్రప్రథమంగా విమర్శించాయి. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర నిచ్చనమెట్ల వ్యవస్థగా ఉన్న సమాజం, మారుతున్న ఆర్థిక పరిస్థితుల వల్ల ఈ వర్ణ వ్యవస్థ తారుమారైంది. బ్రాహ్మణులు వ్యవసాయం చేయుట, వైశ్యులు పూర్తిగా దేశీయ, విదేశీ వ్యాపారాలకు పరిమితమగుట, శూద్రుల వ్యవసాయానికి ఎదుగుట మొదలగు మార్పులు జరిగాయి. కొన్ని సమయాలలో శూద్రులు పరిపాలన జరిగినది. ఉదా: మౌర్యులు. కొన్ని సమయాల్లో వైశ్యుల పరిపాలన జరిగినది. ఉదా: గుప్తులు. కొన్ని సమయాల్లో బ్రాహ్మణుల పరిపాలన జరిగినది. ఉదా: శాతవాహనులు. అందువలన భారత సమాజము ఎప్పుడు ఖచ్చితంగా జడత్వంగా లేదని చెప్పవచ్చు. అయితే పంచమకుల ప్రజలు క్రమక్రమంగా సమాజానికి దూరంగా, అంటరాని వారుగా చూడబడినారు. వీరు చేసే కార్యక్రమాలలో ఎటువంటి మార్పులు రాలేదు. ఉదా: జంతువుల చర్మంతో కార్యక్రమాలు, మురుగు నీరు,

కాలువల పరిశుభ్రత మొదలగు కార్యక్రమాలకి పరిమితం చేసి, వారిని సమాజంలో కలుపుకోవాలనే ప్రయత్నం ఏనాడు జరగలేదు. ఇదే అంటరాని వ్యవస్థగా నిలిచిపోయినది.

### 4.2 స్త్రీలు:

ఇక రెండవ విషయం స్త్రీల స్థానం. మలి వేదకాలం నుండి స్త్రీ స్థానం తగ్గుతూ వచ్చింది. అయితే జైన, బౌద్ధమతాలు స్త్రీ స్థాయిని పెంపొందించాయి. స్త్రీలకు పురుషులతో పాటు స్వేచ్ఛ, సమానత్వము లభించాయి. అయితే జైన, బౌద్ధ మతాలు దెబ్బతిన్నపుడు మరొక పర్యాయము స్త్రీల స్థాయి దిగజారటమే కాక మూఢ నమ్మకాలు ప్రజ్వరిల్లి, సతీసహగమనము, స్త్రీశిశు హత్య, స్త్రీలు ఇంటికే పరిమితం కావడం మొదలగునవి మరింత విజృంభించినవి. పైగా క్రీ.శ 3 వ శతాబ్ధము నుండి స్త్రీ విలాసవంతమైన వస్తువుగా, అందమైన వస్తువుగా భావించబడినది. ఈ భావన ఆ తరువాత వచ్చిన దేవాలయ నిర్మాణాలలో, శిల్పాలలో ప్రకటితమైనది.

జోరాస్ట్రియన్ ప్రభావం వల్ల మిగిలిన బుద్ధులు వస్తారని అలాగే బుద్ధుని తరువాత మైత్రేయ అనే బుద్ధుడు వస్తారని తెలియచున్నది. మహాయాన బౌద్ధమతంలో వున్న మరో మార్పు బౌద్ధ మతస్తులు తమ నమ్మకాన్ని తరచూ మార్చుకోవచ్చు. బౌద్ధమత బోధనల ప్రకారం ఈ లోకంలో సరియైన వ్యక్తులు- 'బుద్ధులు' ఎవరెతే సత్యాన్ని తమకొరకు కనుగొని అది ఈ తరాలకు బోధిస్తారో వారు బుద్ధిస్టులు; ప్రత్యేక బుద్ధులు' (ఇతర బుద్ధులు ) ఎవరెతే సత్యాన్ని కనుగొని తమ కొరకు ఉపయోగించుకొని ఇతరులకు బోధించకుండా ఉంటారో వారు ప్రత్యేక బుద్ధులు. అర్హతలు అనగా ఎవరెతే ఇతరుల దగ్గరనుండి శక్తులను తమస్వంతం కొరకు ఉపయోగించుకుంటారో వారు 'అర్హాతాలు'. బౌద్ధంపై విశ్వాసం కలవారు 'అర్హతుడు' కావడానికి ప్రయత్నించాలి. ఎందుకనగా ఈ 'అర్హత' దొరకుచున్న వానికి పునర్జన్మ ఉండదు. ఈ విధంగా 'బోధిసత్వ ' భావన నుండి అర్హతకు మారడమే లేక తేడా ఉండటమే బౌద్ధములో వచ్చిన నూతన మార్పు. ఈ కొత్త భావనతో మహాయాన బౌద్ధశాఖ, మహాయాన బౌద్ధ విధానంలో బోదిసత్వుల సాంప్రదాయము వున్నది. వీరందరు పురాణ మనష్యులు.

**ఉదా:** సమంత, భద్ర; విమల - కీర్తి. వీరు ఈ లోకంలోని అజ్ఞానంతో వున్న మనుష్యులను రక్షించడానికి అధికారం ధరించినవారు. తాంత్రిక బౌద్ధమతంలో బోధిసత్వులు భార్యలను కలిగి ఉండవచ్చు. పురుషులను దేవుళ్లుగా వారి భార్యలను దేవతలుగా భావిస్తారు.

**ప్రధానమైన బోధిసత్వ్వులు:**

**1.అమితభ :- ( అనంతమైన కాంతి)**

ఈయన పశ్చిమ ప్రాంత రక్షకుడు. ఈయన ప్రజల మోక్షం కొరకు సుఖావతి అనే పవిత్రమైన భూమిని ఏర్పరచినాడు. ఇతనిపై నమ్మకము మరియు ఇతనికి లొంగిపోవడమే ఈ ప్రదేశమునకు మార్గము. దీనినే మహాయాన మతములో సుఖావతి - వ్యూహ అని అంటారు. అమితభ యొక్క భార్య పందర. ఈయన నాట్య బంగిమలో ఉండి అమితానంద రూపంలో ఉన్న బుద్ధుని రూపం. ఇతనే బౌద్ధుల స్వర్గమైన 'సుఖావతి'కి అధిపతి.

**5.1. 2. అవలోకిటేశ్వర:**

ఈయన ఎల్లపుడు పద్మాన్ని (తామర) చేతిలో కలిగి ఉండడం వలన 'పద్మపాణి' అనే పేరుతో సుప్రసిద్ధుడు. ప్రజల పట్ల కరుణ మరియు దయ చూపుతాడు. ఈయన నివసించే ప్రాంతాన్ని ఆకనిషస్త' అంటారు. ఈయన భార్య తార. ఈయన అజంతా గుహల పేయింటింగ్స్‌లో పద్మపాణిగా కనబడుతాడు.

**5.1. 3.మంజుశ్రీ :**

ఈయన జ్ఞానము కలిగి మరియు ధ్యానంలో ఉండును. ఈయన ఒక చేతిలో పారమిత గ్రంధాలు, కుడి చేతిలో వజ్రాయుధాన్ని (Flaming Sword) కలిగి వుంటాడు. తప్పును తన ఖడ్గం ద్వారా నిర్మూలిస్తాడు. ఈ బోధిసత్వ్వుడు జ్ఞానానికి చిహ్నము.

**5.1.4 వైరోచన:**

ఈయన ప్రపంచ రక్షకుడు.ఈయన భార్య మరచి.

**5.1. 5సమంత -భద్ర**

ఇతనిని చక్రపాణి ' అనికూడా అంటారు. ఇతడు బోదిసత్వ్వుని జీవితంలోని 10 ప్రమాణాలను సుధానకు బోధించాడు.

వీరి తరువాత క్రింది స్థాయి బోదిసత్వ్వులు 5 మంది కలరు.

**5.1.6 అక్షోభ్య లేక వజ్రపాణి:**

ఈయననే వజ్రధర అనికూడా పిలుస్తారు. బుద్ధుని చుట్టూ ఉండే ముగ్గురు రక్షణ దేవుళ్లలో ఇతను ఒకడు. (ఇతరులు ఇద్దరు మంజుశ్రీ మరియు అవలోకటేశ్వర) ఈయన భార్య లోచన.

**5.1.7 రత్న సంభవ**

ఈయననే రత్నపాణి అంటారు.  ఈయన భార్య మమకి.

**5.1 8అమోఘసిద్ధి :**

ఈయనను విశ్వపాణి అని కూడా అంటారు. ఈయన భార్య వజ్రధాతేశ్వరి.

**5.1. 9. మహాస్తమ**

**5.1.10.. మైత్రేయ**

భవిష్యత్ బుద్ధ (Future Buddha) - గౌతమ బుద్ధుడు

మానవ జాతిని కాపాడటానికి మైత్రేయగా మరల జన్మిస్తాడని బౌద్ధుల విశ్వాసం.ఇతనిని అజిత బోధి సత్వ ఉంటారు. ఇతను ఎడమ చేతిలో 'నీటి కలశాన్ని (water Phial) పట్టుకొని ఉంటాడు.

**బుద్ధుని రూపాలు**

మహాయాన బౌద్ధం మూడు రూపాలకు ప్రాధాన్యత ఇస్తుంది. Three Bodies, బుద్ధుడికి మూడు రూపాలు ఉంటాయి.

**1. ధర్మకాయ - అసలు రూపం**

**2. సంభోగ కాయ- ఆనంద రూపం**

**3. నిర్మాణకాయ- మాయ శక్తి**

గౌతమ బుద్ధుడు నిర్మాణకాయ రూపంలో భూమి మీద జీవించాడు. సంభోగ కాయను అనుభవించి, ధర్మకాయ రూపంలో నిర్యాణం చెందాడు. మహాయానం ప్రకారం ఈ విశ్వంలో అనేకమంది సంభోగ కాయలు వుంటారు. వీరందరూ ధర్మకాయ జీవితాన్ని వదలి వచ్చిన వారే.

మహాయాన, హీనయాన బౌద్ధశాఖలు రెండూ సమాంతరంగా భారత దేశంలో క్రీ.శ.  ప్రారంభం వరకు కొనసాగినవి. ఈ కాలంలో వచ్చిన బౌద్ధ విహారాలు కొన్ని హీన యానమునకు మరికొన్ని మహాయానమునకు ఇంకొన్ని మహాయాన శాఖకు చెందినవి. పశ్చిమోత్తర భారత దేశంలో మహాయాన లేక హీనయాన బౌద్ధ బిక్షువులు మహాయాన సిద్ధాంతానికి ప్రభావితమైనారు". హీనయానము ఎక్కువగా పశ్చిమ, దక్షిణ భారతదేశంలో మరియు శ్రీలంకలో కొనసాగినది . పశ్చిమోత్తర భారత దేశం నుండి కనిష్కుని కాలంలోబౌద్ధమతం మధ్య ఆసియా నుండి చెనాకు విస్తరించినది.

మహాయాన బౌద్ధమత ప్రభావం హిందూ మతంపై కూడా ప్రసరించింది. మహాయాన తత్వం ప్రకారంగా రెండు వాదనలు ఉన్నాయి.

**a) మాధ్యమిక సిద్ధాంతము (మధ్య దశ సిద్ధాంతము)**

**b) విజ్ఞాన వాద సిద్ధాంతము (జ్ఞాన సిద్ధాంతము)**

మాద్యమిక సిద్ధాంతమును ఆచార్య నాగార్జునుడు ప్రతిపాదించినాడు. ఈ సిద్ధాంతం ప్రకారంగా మానవులందరు నిజమైన సత్యమును తెలుసుకోవాలి. కనిపించే ప్రతి విషయము వెనుక శూన్యత ఉంటుంది. ఈ శూన్యత విశ్వమంతా వ్యాపించి వున్నది. అందుకే వీరిని మాధ్యమికలు అంటారు. వీరినే శూన్యవాదులు అన కూడా అంటారు. నాగార్జునుని 'మాధ్యమిక కారిక' గ్రంథం ఈ సిద్ధాంతానికి మూల గ్రంథం..

విజ్ఞాన వాద సిద్ధాంతమును ప్రతిపాదించినది మైత్రేయనాధుడు. ఈ సిద్ధాంతం ప్రకారంగా ఈ విశ్వమంత మనం చూసే దృష్టిని బట్టి వుంటుంది. సన్యానికి తాను ధ్యానం చేస్తూ ఏవిషయాలు ఉన్నత మైనవో, ఏ విషయాలు క్రింది స్థాయిలో గ్రహించగలడో లేదు. అయినా అతడు నిజమైన విషయము ఏదో తెలుసుకోగలవారు లేరు. ఈ సిద్ధాంతం మాధ్యమిక సిద్ధాంతమంత ప్రాచుర్యం పొందక పోయినా అసంగ (సూత్రాలంకార గ్రంథము) వసుబందు (అసంగ సోదరుడు), దిజ్ఞాగుడు మరియు ధర్మకీర్తి మొదలగువారిని తయారు చేసినది .

7.**మహాయానం -తత్వాలు**

**మహాయానంలో మరో 4 తత్వాలున్నాయి-అవి**

1.ప్రసాంగిక వాదము - దీనికి మూల కారణం బుద్ధపాలితుడు

2. స్వతంత్రవాదము - దీనికి మూలకారణం - భావ వివేకుడు

3. యోగాకార వాదము- దీనికి మూల కారణం -మైత్రేయనాథుడు (విజ్ఞానవాదం) దీనిలో ఆదర్శవాదం కనిపిస్తుంది.

4. మాధ్యమిక వాదము - దీనికి మూలకర్త ఆచార్య నాగార్జునుడు.

నలంద విశ్వవిద్యాలయం (Bihar) మహాయానానికి ప్రసిద్ధిగాంచినది. క్రీ.శ. 5వ శతాబ్ధము అంతమునకు మహాయానం, హీనయానముల యొక్క ప్రభావంతగ్గి వజ్రయానం మొదలయినది.

8. **హీనయాన మహాయాన పోలికలు**

| **హీనయానము** | **మహాయానము** |
| --- | --- |
| 1. హీనయానము బుద్ధుని ప్రతి అక్షరమును పాటించినది | 1. మహాయానము బుద్ధుని బోధనలలోని ఆంతర్యమును పాటించినది |
| 2. హీనయానం సంఘంగా అభివృద్ధి చెందినది. | 2. మహాయాన అభివృద్ధి వ్యక్తులతో జరిగినది. |
| 3. హీనయాన గ్రంథాలన్ని త్రిపీఠకాలలో పాళీ భాషలో వ్రాయ బడినాయి. | 3. మహాయాన గ్రంథాలన్ని సూత్రాలతో సంస్కృతంలో ఉన్నాయి. |
| 4. హీనయానము ప్రతి మనిషి తన కార్యక్రమాల ద్వారా మోక్షం పొందవచ్చునని చెబుతుంది | 4. మహాయానం కేవలం నమ్మకంతో మోక్షాన్ని పొందవచ్చని చెబుతుంది. |
| 5. హీనయానము బుద్ధుని చర్యలను విశ్వసిస్తుంది | 5. మహాయానం బుద్ధుని జీవిత విశేషాలను విశ్వసిస్తుంది |
| 6. బుద్ధుని యొక్క 'ధర్మచక్రం', 'స్థూపం' పూజిస్తారు | 6. బుద్ధుని పూర్వ జన్మరూపాలు (బోధిసత్వులను) పూజిస్తారు. |
| 7. హీనయానం అనగా చిన్న వాహనం | 7.మహాయానం అనగా పెద్ద వాహనం |
| 8. విగ్రహారాధన చేయలేదు | 8.విగ్రహారాధన చేసారు. |
| 9.శ్రీలంక, మయన్మార్, బర్మా మరియు ఆగ్నేయాసియాలలో విస్తరించింది. | 9. నేపాల్, చెనా, జపాన్, కొరియాలలో విస్తరించింది |
| 10.బుద్ధఘోషుడు దీనికి చెందినవాడు | 10. ఆచార్య నాగార్జునుడు, వసుబందు, అసంగుడు, దిగ్నాగుడు ఈశాఖకు చెందినవారు |

## 9. వజ్రయాన బౌద్ధమతము

క్రీ.శ. 5వ శతాబ్దములో భారత దేశంలో ఎక్కువ మంది ప్రజలు స్త్రీ దేవతారాధకులుగా మరియు తాంత్రిక, మర్మ మత విధానాల పట్ల ఆకర్షితులైనారు. మోక్షాన్ని పొందడానికి ఇది సులభ మార్గముగా ప్రజలు భావించినారు. ఫలితంగా హిందూ మతంలోని తాంత్రిక విద్యలు బౌద్ధమతంలో కూడా చోటు చేసుకున్నాయి. ఈ తాంత్రిక బౌద్ధమతం ప్రధానంగా రెండు భాగాలు :

1. కుడివైపుల భాగము (దక్షిణాచార) 2. ఎడమ వైపు భాగము (వామాచార)

కుడివైపుల తాంత్రిక బౌద్ధమతం ప్రముఖంగా చైనా, జపాన్ దేశాలలో విస్తరించింది. ఈ శాఖ ప్రకారంగా మోక్షం పొందాలంటే పురుష దేవతలను తాంత్రిక విద్యలతో పూజించాలి.

2. ఎడమపు వైపు భాగము (తాంత్రిక బౌద్ధ మత శాఖ) ప్రకారంగా మోక్షం సిద్ధించాలంటే స్త్రీ దేవతలను తాంత్రిక విద్యలతో సంతృప్తి పరిచి పొందవచ్చు. ఈ స్త్రీదేవతలు బౌద్ధుల భార్యలు, భోది సత్వులు మొదలగు వారుగా గుర్తింప బడినారు. వారినే తివరలుగా రక్షకులుగా భావించారు.

### 9.1 వజ్రయాన బౌద్ధ శాఖ (తాంత్రిక బౌద్ధ మతము)

రాజులు బౌద్ధమతాన్ని, శైవమతాన్ని ఆదరించి పోషించడం వల్ల శైవ మత ప్రభావం బౌద్ధమతం మీదపడి వజ్రయాన బౌద్ధ శాఖ ఏర్పడింది.
ఈ మత శాఖ ప్రధాన దేవత తార (ఒక స్త్రీ)
బౌద్ధ తత్వంలో బ్రాహ్మణీయ మత కార్యక్రమాలు కలిసి ఉంటాయి

వజ్రయాన బౌద్ధ శాఖ ముఖ్యంగా మహాయాన బౌద్ధతత్వం మీద ఆధారపడి ఉంది.
ఈ శాఖ ముఖ్యంగా తంత్ర, మంత్ర, యంత్ర పద్ధతులు మోక్షం పొందుటకు సరియైన మార్గాలని భావిస్తుంది.
ఈ శాఖ ప్రకారంగా బుద్ధుని తత్వాన్ని చేరుకొనుటకు మంత్ర పద్ధతి సులభ మార్గమని అంతేగాని మహాయాన బౌద్ధమతంలో వలే 6 నియమాలు పాటించడం కాదని విశ్వసిస్తుంది.

ఈ శాఖ టిబెట్, భూటాన్, మంగోలియా దేశాలలో వ్యాపించింది. ప్రపంచ జనాభాలో దాదాపు 5 శాతం ప్రజలు వజ్రయాన బౌద్ధమతాన్ని అనుసరిస్తున్నారు.

వజ్రయాన మతశాఖలోని ముఖ్య లక్షణం మంత్రాలు వల్లె వేయడం ," ఓం మణి ప్రదదేహం' అనే మంత్రం ఉచ్చరిస్తూ ఉండటం, యోగా, ధ్యానం, అవలంబించడం. బౌద్ధ మతస్థులు కేవలం నైతిక విలువలను పాటిస్తూ జీవించడం వల్ల ప్రయోజనం ఏది లేదని భావించగా జీవితంలో మాంస భక్షణ, మద్యం సేవించడం, శారీరక సుఖాలను అనుభవించడం మొదలెనవి చోటుచేసుకున్నాయి. క్రీ.శ. 5వ శతాబ్దం బౌద్ధమత తత్వం పతనం కావడంతో తాంత్రిక, మాంత్రిక తత్వం అభివృద్ధి చెందినది. వీటిని ప్రచారం చేసినవారిని సిద్ధులు అని సిద్ధాచార్యులు అని పిలవ సాగినారు. ఈ తాంత్రిక, మర్మ బౌద్ధ మత విషయాలకు సంబంధించి గుహ్యసమాజం, మంజుశ్రీ మూలకల్ప మొదలగు గ్రంథాలు వివరిస్తున్నాయి. గుహ్యసమాజంలో యోగ (ద్యానం), అనుత్తర యోగ (తాంత్రిక ద్యానం) మొదలగు విధానాలు చెప్పబడి వున్నాయి.

వజ్రయాన బౌద్ధ తత్వం ప్రకారం మోక్షం సిద్ధించడానికి ప్రధాన విధానము తాంత్రిక, మాంత్రిక విద్యలే. దీనిని వజ్ర (ఉరుము లేక వజ్రము) అని అంటారు. ఈ మత శాఖలో తంత్ర, మంత్రాల విధానాల ద్వారానే మత కార్యక్రమాలు వుంటాయి. ఈ విధమైన వజ్రయాన బౌద్ధ మతము తూర్పు భారత దేశంలో ముఖ్యంగా బీహార్, బెంగాల్ ప్రాంతంలో పాల వంశీయులు కాలంలో బాగా అభివృద్ధి చెందినది.

వజ్రయానానికి మరొక పేరు 'తాంత్రిక బౌద్ధం'. దీనిని 5వ శతాబ్ధానికి చెందిన నాగార్జున కొండవాసి అయిన సిద్ధ నాగార్జునుడు స్థాపించాడు. వజ్రయానం మొదటిలో బెంగాల్, బీహార్ ప్రాంతాలలో విస్తరించింది. దీనికి ముఖ్య కేంద్రంగా విక్రమశిల విశ్వవిద్యాలయం వర్ధిల్లినది. దీనిని పాల వంశరాజులు పోషించారు. దీనియొక్క ముఖ్య లక్షణాలు -

1. వజ్రయానంలో బోదిసత్వులతో పాటు వారియొక్క భార్యలెన తారలను కూడా పూజించడం జరుగుతుంది.

2. ఇందులో బుద్ధున్ని అతీంద్రియశక్తులకు అధినేతగా పూజిస్తారు -(మంత్ర తంత్రాలు)

### 9.2 వజ్రయానంలోని 2 మతశాఖలు

1. కాలచక్రయానం
2. సహజ యానం

### 9.2.1. కాలచక్రయానం

కాలచక్రయానంలో 'మంజుశ్రీ మూలకల్ప' కీలకపాత్ర పోషించింది. ఎవరికైతే మంత్రశక్తులు (క్షుద్రశక్తులు) ఉంటాయో వారికి మాత్రమే మోక్షం లభిస్తుంది. వజ్రయానం ప్రకారం బుద్ధుడు మొదటి ప్రవచనం సారనాద్‌లో చేయలేదు, అమరావతిలో చేసాడు.

### 9. 2. 2. సహజయానం

దీని ప్రకారం మోక్షం పొందాలంటే వారు లెంగిక వాంఛలు (Sexual desires) తీర్చుకోవాలి. ఈ శాఖ ఉన్నత స్థితిలో ఉన్నప్పుడు సంఘాలు వేశ్య గృహాలుగా మారిపోయాయి.

### 10.సారాంశము.

క్రీ.పూ. 6వ శతాబ్దం నుండి ప్రారంభమైన ఆర్థిక పురోగతి విస్తృతంగా మారి, భారతదేశ స్థాయిని ఉన్నత స్థితికి తీసుకువెళ్ళింది. ఈ ఆర్థిక మార్పులు సమాజంలో మార్పులకు కారణమయ్యాయి. అందువల్ల సమాజంలో వ్యక్తుల మధ్య సంబంధాలు, స్త్రీల పరిస్థితిలో మార్పులు తెచ్చాయి. వీటి ప్రభావం మతంపై కూడా పడింది. క్రీ.శ. 3. శతాబ్దం నుండి అనేక కారణాల వల్ల అంతర్జాతీయ వ్యాపారం దెబ్బతినడం, గుప్తుల కాలం నుండి భూదాన ప్రక్రియ ప్రారంభమగుటతో, దేశీయ వ్యాపారం కూడా పతనమైనది. ఫలితంగా ఆర్థిక వ్యవస్థలో భూదాన ప్రక్రియ విపరీతంగా కొనసాగింది. ఈ ఆర్థిక పరిపుష్టితో జైన, బౌద్ధమతాలు ముఖ్యంగా బౌద్ధమతం బహుళ ప్రాచుర్యం పొందింది. బౌద్ధమతంలో రెండు చీలికలు వచ్చి హీనయాన, మహాయాన శాఖలుగా విడిపోయినవి. మహాయానములో విగ్రహారాధన మొదలె బౌద్ధమతములో దేవాలయాలు, వసతి గృహాలు మొదలెన వాస్తు నిర్మాణాలు వచ్చాయి. స్థూపము, చెత్యము, విహారము నిర్మించబడ్డాయి. వీటిలో బౌద్ధ వాస్తుకళలు, పురాణాల స్మృతులు చోటు చేసుకున్నాయి.

11. మాదిరి ప్రశ్నలు

1. క్రీ.శ. 3 వ శతాబ్దం తర్వాత ఆర్థిక, సాంఘిక పరిస్థితులను వివరించుము.

2. మహాయాన బౌద్ధమతం, తత్వమును తెలియచేయుము.

3. వజ్రయాన బౌద్ధమతము, దానిలోని శాఖలను వివరించుము.

II సూక్ష్మరూప ప్రశ్నలు వ్రాయుము

1. హీనయాన, మహాయాన బౌద్ధమత పాలకులను వ్రాయుము.

2. కాల చక్రయానమును వివరించుము.

ఉపయుక్త గ్రంథాలు


1.Basham, A.L - The Wonder that was India

2. Jha B,N - Feudal Social Formation in India

3. Sharma, R.S - Ancient India

4.Thapar, Romila - History of India,


Dr. K. శ్రావణ్ కుమార్

ఖండం: 5 I M.A History

పాఠము: 3 Paper-II

# బౌద్ధమత పతనము

## విషయ సూచిక

1. లక్ష్యం
2. పరిచయం
3. బౌద్ధమత పతనానికి బాహ్యా కారణాలు
3.1 రాజాదరణ తగ్గిపోవుట
3.2 హిందూమత సంస్కరణలు
3.3 దండ యాత్రలు
3.4 దక్షిణ దేశంలో దాడులు
3.5 తురుష్కుల దండయాత్రలు
3.6 హుణుల దండయాత్రలు
4. అంతర్గత కారణాలు
4.1 బౌద్ధమతంలో చీలికలు
4.2 స్త్రీల ప్రవేశం
4.3 రాజపుత్రుల విజృంభణ
4.4 ప్రతిభావంతులైన వ్యక్తులు లేకపోవుట
4.5 వైదిక మత సరళత్వం
4.6 సుఖవంతమైన జీవనము
4.7 విగ్రహారాధన చేయుట
4.8 సంస్కృత భాషను అలవరచుట
4.9 బౌద్ధ భిక్షువుల జీవన శైలిలో మార్పులు
5. సారాంశము
6. మాదిరి ప్రశ్నలు
7. ఉపయుక్త గ్రంథాలు

బౌద్ధమత పతనానికి గల కారణాలు

2. పరిచయం

క్రీ.పూ 6వ శతాబ్దములో ఆవిర్భవించిన బౌద్ధ మతం వివిధ రాజ వంశాల ఆదరణతో ఎదుగుతూ క్రీ.శ 6 వ శతాబ్దానికి ఉచ్ఛస్థితికి చేరుకొని ఆ తరువాత క్రమంగా 12 వ శతాబ్దానికి తాను పుట్టిన దేశంలోనే అంతరించినది. అయితే బౌద్ధ ప్రచారక 'సంఘాల కృషి వలన విదేశాలకు విస్తరించిన బౌద్ధ మతము అనేక దేశాలలో నేటికి దేదీప్యమానంగా కొనసాగుతుంది.

బౌద్ధ మతం దేవుని ఉనికినీ, ఆత్మను గుర్తించదు. భారతదేశంలోని మతాల చరిత్రలో దీన్నొకరమైన విప్లవంగా భావించవచ్చు. తొలినాళ్ళలో బౌద్ధ మతం తాత్విక చర్యల వలలో ఉండిపోవడంచేత సామాన్య ప్రజలకు అది ఆకర్షణీయంగా కనిపించింది. వర్ణ వ్యవస్థను వ్యతిరేకించడం చేత అది క్రింది వర్గాల ప్రజల మద్దతును ప్రత్యేకంగా పొందింది. వర్ణంతో సంబంధం లేకుండా ప్రజలను బౌద్ధమతంలోకి స్వీకరించారు. స్త్రీలను కూడా 'సంఘం' లోకి స్వీకరించి పురుషులతో సమానస్థాయికి తీసుకు వచ్చారు. బ్రాహ్మణీయ మతంతో పోల్చినపుడు బౌద్ధమతంలో ఎంత ఉదారత్వము, ప్రజాస్వామ్యము ఉండేవి.

దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నప్రాంతాలలోని ప్రజలను బౌద్ధమతం ప్రత్యేకంగా ఆకర్షించింది. మత మార్పిడికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించింది. సాంప్రదాయవాద బ్రాహ్మణుల చేత తక్కువగా చూడబడుతూ ఉండడం చేత ప్రజలు బౌద్ధ మతానికి అనుకూలంగా ప్రతిస్పందించారు.

"మగధను పవిత్ర ఆర్యావర్తంలో (ఆధునిక ఉత్తరప్రదేశ్) భాగంగా ఆనాటి సంప్రదాయవాదులు పరిగణించలేదు. ఉత్తర బీహార్‌కు చెందిన ప్రజలు ఈ నాటికె గంగకు దక్షిణంగా మగధ ప్రాంతంలో తమ ఉత్తర క్రియలు జరపడానికి అంగీకరించరు.

బుద్ధుని వ్యక్తిత్వము, మత ప్రచారంలో ఆయన అనురించిన విధానము బౌద్ధమతం విస్తరించడానికి దోహదం చేసింది. ఈయన చెడును- మంచితోను, ద్వేషాన్ని ప్రేమతోను జయించాలని ప్రయత్నించాడు. అతడు తిట్లను, నిందలనూ విని కోపగించుకోలేదు. చాలా క్లిష్టమైన పరిస్థితిలో కూడా ప్రశాంతంగా ఉండటానికి ప్రయత్నించాడు. గాంభీర్యంలో తన ప్రత్యర్థులను తెలివితోను, చమత్కారంతోనూ, బుద్ధికుశలతతోను ఎదుర్కొన్నాడు.

ఒకసారి ఒక మూర్ఖుడు బుద్ధుని తిట్టాడట. బుద్ధుడు ఓపికగా విని, అతడు తిట్టపడం ఆపిన తరువాత ఇలా అడిగాడు. బాబూ, ఇతరులచ్చే బహుమతిని స్వీరించకపోతే ఏమౌతుంది? " ఇవ్వాలనుకున్న వాడి దగ్గరే ఉండిపోతుంది" అన్నాడట ఆ మూర్ధుడు ."చూడుబాబు, నేను నీతిట్లను స్వీకరించడం లేదు" అన్నాడట బుద్ధుడు.

ప్రజల భాష అయిన పాళి భాషను ఉపయోగించడం కూడా బౌద్ధమత విస్తరణకు దోహదం చేసినది. సామాన్య ప్రజానీకంలో బౌద్ధమతం విస్తరించడానికి పాళీభాష దోహదం చేసింది. గౌతమ బుద్ధుడు కూడా 'సంఘం'ను ఏర్పాటు చేసాడు. వర్ణంతోను, లింగంతోను, సంబంధం లేకుండా అందరిని సంఘంలోనికి ఆహ్వానించాడు. సంఘ నియమావళిని నిజాయితీగా అనుసరించడం ఒక్కటే బిక్షువు కావడానికి అర్హత . బౌద్ధ ఆరామంలో సభ్యులు కాగానే వారు పరిశుభ్రమైన శీలాన్ని, పేదరికాన్ని పాటిస్తామని ప్రతిజ్ఞ చేయాలి.

బుద్ధుడు మరణించిన తరువాత రెండువందల సంవత్సరాలకు సుప్రసిద్ధి మౌర్యచక్రవర్తి అశోకుడు బౌద్ధమతాన్ని స్వీకరించాడు. అదియే గొప్ప చారిత్రక సంఘటన. అశోకుడు తన కుమారులు, కుమార్తెలు, ప్రతినిదుల సహకారంతో బౌద్ధమతాన్ని మధ్య ఆసియాలోను, పశ్చిమాసియాలోను, శ్రీలంకలోను వ్యాపింపజేసి, దాన్ని అంతర్జాతీయ మతంగా మార్చివేసాడు. పశ్చిమాసియాలోను, శ్రీలంకలో, బర్మాలో, టిబెట్‌లో, చెనాలోని కొన్ని ప్రాంతాలలో, జపాన్‌లో బౌద్ధమతం నేటికీ అవలంభించబడుతూ ఉంది..

బౌద్ధమతం తాను పుట్టిన దేశం భారతదేశము నుండి అదృశ్యమై పోయినా - ఆసియాలోని దక్షిణ, ఆగ్నేయ, తూర్పు ప్రాంతాల్లో ఇంకా బలంగా స్థిరంగా ఉంది. భారత దేశంలో బౌద్ధమతం 12వ శతాబ్దానికి పతనమైపోయినా -బీహార్, బెంగాల్ రాష్ట్రాలలో మార్పుచెందిన బౌద్ధమతం కొనసాగింది. ప్రతిమతము మారిన పరిస్థితులకు అనుగుణంగా తనను తాను సంస్కరించుకుంటూ పోతుంది. కాని బౌద్ధమతం తాను హిందు మతంలోని ఏ ఆచారాలను, కర్మకాండలను, దుష్టసాంప్రదాయాలను నిరసించిందో అదే ఆచారాలలో కూరుకు పోయింది. కావుననే తరువాత కాలంలో బౌద్ధమతం పతనావస్థకు చేరుకున్నది. భారతదేశంలో బౌద్ధమతం క్షీణించడానికి చరిత్రకారులు అనేక 1.అంతర్గత మరియు 2.బాహ్య కారణాలను వివరించారు.

### 3. బాహ్య కారణాలుః (External causes)

### 3.1 బౌద్ధమత పతనానికి రాజాదరణ తగ్గిపోవుట

బౌద్ధమత వ్యాప్తికి ప్రముఖ కారణము విశేష రాజాదరణ. ప్రథమంగా హర్యాంక వంశ మగధ చక్రవర్తి బింబిసారుడు, ప్రజా సేనజిత్తు (కోసల),అజాత శత్రువు (మగధ) మొదలగు రాజులు, మల్ల, శాక్య, వజ్జి మొదలగు గణతంత్ర రాజ్యాలు బౌద్ధమత ఆదరణకు కృషిచేసారు. బింబిసారుడు భారతదేశంలో మొదటిగా బౌద్ధమతాన్ని స్వీకరించిన రాజు. ఇతను బుద్ధునికి వేణు వనమును దానము చేసెను. శిశునాగ వంశంలో కాలాశోకుడు బౌద్ధం వ్యాప్తికి దోహదపడినా మౌర్య అశోకుని కాలంలో బౌద్ధమతం భారత దేశ ఎల్లలు దాటుటకు తోడ్పడినాడు. కుషాణ చక్రవర్తి కనిష్కుడు, కుందల వనం (కాశ్మీర్)లో నాల్గవ బౌద్ధ సంగీతి ద్వారా, గుప్త చక్రవర్తి కుమార గుప్తుడు నలంద విశ్వవిద్యాలయము స్థాపన ద్వారా, పుష్యభూతి వంశం నుండి హర్షవర్ధనుడు మహాయాన బౌద్ధానికి విశేష సేవచేసారు.

క్రీ.శ 6వ శతాబ్దము తరువాత బౌద్ధమతానికి రాజాదరణ, లేకపోవడము బౌద్ధమత పతనానికి గల బలమైన కారణాలలో మొదటిదిగా చెప్పవచ్చును. మౌర్యులు, కుషాణుల తరువాత వారివలె అటు ఉత్తర భారతదేశంలోగాని , ఇటు దక్షిణ భారత దేశంలో గాని బౌద్ధమతాన్ని ఆదరించిన ముఖ్య వంశాలు లేవు అనుటలో అతిశయోక్తి లేదు. పైగా గుప్తులు తరువాత వచ్చిన రాజవంశాలు బౌద్ధాన్ని విస్మరించి హిందూ మతాన్ని ఆదరించడం బౌద్ధ మతం అంతం కావడానికి ప్రధాన కారణమని చెప్పవచ్చు. బౌద్ధ మతంలో మూడు ప్రధానాంశాలు ఉన్నాయి అవిః బుద్ధుడు, సంఘము, ధర్మము. సంఘం నేతృత్వంలో ఒక పద్ధతిలో జరిగిన ప్రచారం వల్ల బౌద్ధమతం బుద్ధుని కాలంలోనే చాలాముందుకు వెళ్ళింది. మగధ, కోసల, కౌశాంబి మొదలెన రాజ్యాలే కాకుండా అనేక గణతంత్ర రాజ్యాలు, వాటిలోని ప్రజలు బౌద్ధమతాన్ని స్వీకరించినారు.

మరియు రాజపుత్రులు బ్రాహ్మణీయ మత ఉజ్జీవనానికి ప్రాణం పోసి అశ్వమేధ, రాజసూయ లాంటి యజ్ఞ, యాగాలను ఆదరించినారు. పుష్యమిత్రశుంగుడు, గౌడ శశాంకుడు బౌద్ధులను హింసించి, బౌద్ధమతాన్ని అంతమొందించేందుకు ఆజ్యం పోశారు. ఫలితంగా బౌద్ధుల రక్షణ, భద్రతలకు ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. హర్షవర్థనుడు మరియు బెంగాలుకు చెందిన పాల వంశీయుల ప్రయత్నము లేవి బౌద్ధమత పతనాన్ని అరికట్టలేక పోయినాయి. ఇందుచేత రాజాదరణ లేకపోవుట, బ్రాహ్మణీయ పునరుజ్జీవము బౌద్ధమత పతనానికి కారణమయినది.

### 3.2 హిందూమత సంస్కరణలు : (బ్రాహ్మణియ (వైదిక)మతంలో సంస్కరణలు)

భారత దేశంలో పుట్టిన బౌద్ధ మతం ప్రపంచమంతా - వ్యాపించినది. భారత దేశంలో అప్పటి వరకు వైదిక మతంలో ఉన్న మూఢ నమ్మకాలు, దుష్ట సంప్రదాయాలు, అందులోని లోపాలను చాటి చెప్పారేగాని ఆ వ్యవస్థకు ప్రత్యామ్నాయాన్ని చూపించడంలో విఫలమైనారు. బౌద్ధుల సవాలును ఎదుర్కోవడానికి బ్రాహ్మణులు తమ మతాన్ని సంస్కరించుకున్నారు. యజ్ఞ, యాగాల పేరిట చంపబడుతున్న పశు సంపదను రక్షించుకోవాల్సిన ఆవస్యకతను వారు గుర్తించి, దానిని ప్రచారం చేసారు.

-బుద్ధుడు మళ్ళీ పుడుతాడు అనే భావం బౌద్ధంలో రావడానికి బుద్ధుడిని ఒక అవతార పురుషుడుగా చిత్రీకరించి చివరకు తొమ్మిదవ అవతారంగా తమ మతంలో కలుపుకోవడం లోను బ్రాహ్మణ మతం సఫలీకృతమైనది.

-సనాతన ధర్మాన్ని పునరుద్ధరింప చేసే ప్రయత్నంలో ఆదిశంకరాచార్యులు బౌద్ధ మతానికి కోలుకోలేని విధంగా నష్టాన్ని కలిగించాడు. క్రీ.శ. 8 వ శతాబ్ధానికి చెందిన ఆదిశంకరాచార్యులు వైదిక మత పునరుద్ధరణకు కంకణం కట్టుకున్నారు. తన మేధస్సుతో బౌద్ధ మతం బ్రాహ్మణ మతం కంటే ఏవిధంగాను ప్రత్యేకమైనది కాదు అని ఋజువు చేయడం ద్వారా శంకరాచార్యులు బౌద్ధ మత మనుగడను పూర్తిగా దెబ్బ తీయగలిగినాడు.

-శంకరాచార్యులు బుద్ధుడిని  యోగులలో చక్రవర్తిలాంటి వాడు అని పొగిడినాడు, కానీ ఆయన బౌద్ధ మతాన్ని ఖండించి, వైదిక మతాన్ని పునరుజ్జీవింప చేయడానికి ఆయన తన జీవితాన్ని అంకితం చేసాడు. శంకరాచార్యుల కోపం మత ఖండనతో ఆగక, బౌద్ధ శిరః ఖండనకు  కూడా దారి తీసిందని కొందరు చరిత్రకారుల అభిప్రాయము.

-అనేక రాజవంశాల ఆదరణతో హిందూమతం సంస్కరించబడి బలోపేతమైంది.
వైదిక మతం విష్ణువు యొక్క దశా దశావతారాల్లో బుద్ధునికి కూడా చోటు కల్పించి బౌద్ధమతాన్ని తనలో విలీనం చేసుకుంది.

### 3.3  బౌద్ధమతంపై దేశయ, విదేశీ దండయాత్రలు

**బౌద్ధ మతాన్ని  అంతమొందించడానికి అనేక దేశీయ, విదేశీ దండయాత్రలు జరిగాయి. అవి**

1. మౌర్య చక్రవర్తి అశోకుని కాలానికి బౌద్ధ మతం దేశ విదేశాలకు వ్యాపించి అత్యున్నత స్థాయికి  చేరుకున్నది. కాని మౌర్యవంశపు చివరి చక్రవర్తి అయిన బృహధృదుడిని అతని హిందూ సైన్యాధిపతి అయిన పుష్యమిత్ర శుంగుడు (బ్రాహ్మణుడు) హత్య చేసి సింహాసనాన్ని ఆక్రమించినాడు. పుష్యమిత్రుడు రాజుకాగానే (బాహ్మణ(వైదిక) మతాన్ని అధికార మతంగా ప్రకటించాడు. బౌద్ధ మతస్థులను హింసించి, బౌద్ధాన్ని అణచివేశాడు. భారతదేశంలో బౌద్ధ మత పతనానికి ఇదో  పెద్దకారణం.

2. బెంగాల్ రాజు శైవుడైన గౌడ శశాంకుడు బుద్ధ గయలోని బోధివృక్షాన్ని నరికివేశాడు. ఈ వృక్షం క్రిందనే బుద్ధునికి జ్ఞానోదయం కలిగినది . చైనా యాత్రికుడు హుయాత్సాంగ్ కథనం ప్రకారం 1600 స్థూపాలు, ఆరామాలు ధ్వంసం చేయబడ్డాయి. వేలాదిమంది బిక్షువులు, వారి సాధారణ అనుయాయులు చంపివేయబడినారు.

### 3.4 దక్షిణ దేశంలో దాడులు

మధ్య యుగాల తొలి రోజులలో శైవులు, వైష్ణవులు కూడా బౌద్ధులను తీవ్రంగా ఎదుర్కొన్నారు. ఆ సంఘటనలు కూడా బౌద్ధాన్ని బలహీన పరచి ఉండవచ్చు.

### 3.5. తురుష్కుల దండయాత్రలు (విదేశీ దండయాత్రలు)

బౌద్ధారామాలలో ఉన్న సిరిసంపదలు తురుష్క దురాక్రమణదారులను ఆకర్షించాయి. తురుష్కులు నలందలో పెద్ద సంఖ్యలో బౌద్ధ బిక్షువులను చంపారు. మరికొందరు బిక్షువులు నేపాల్, టిబెట్‌కు పారిపోగలిగారు.

తురుష్కులు భారతదేశ దండయాత్రలనాటికి భారతదేశంలో బౌద్ధ మతం గొప్ప ప్రజాదరణ పొందిన మతము. కాబట్టి ఇస్లాంకు మొదటి ప్రతిఘటన బౌద్ధం నుండి ఎదురైనది. అంతేగాక బౌద్ధారామాలు గొప్ప ఐశ్వర్యవంతమైన కేంద్రంగా వర్థిల్లుతున్నాయి. బౌద్ధులు ప్రముఖ వర్తకులుగా వ్యాపార, వాణిజ్యాల మీద అధికారాన్ని చెలాయిస్తున్నారు..

పై కారణాల వల్ల ఇస్లాం మొట్టమొదటి సారి బౌద్ధ మతమును తన ప్రధాన శత్రువుగా భావించింది. ముఖ్యంగా కుతుబుద్ధీన్ ఐబక్ ( బానిస వంశం) సేనాని అయిన భక్తి యార్ ఖిల్జీ బీహార్ ప్రాంతంపై దండయాత్ర చేసి నలంద విశ్వవిద్యాలయమును ధ్వంసం చేయడం జరిగింది.

### 3.6 హుణుల దండయాత్రలు

గుప్తుల కాలంనుండి భారత దేశంపైకి తరచూ విదేశి దండయాత్రలు జరిగేవి. వీరిలో హుణులు, మంగోలియన్ జాతికి చెందిన భయంకర సంచార జాతివారు ఉన్నారు. క్రీ.శ 500 సంవత్సరాల నుండి 515 సంవత్సరముల మధ్య కాలంలో హూణ రాజు తోరమానుడు భారతదేశంపైకి సైన్యాలను నడిపి, పశ్చిమాన పంజాబును ఆక్రమించాడు. ఈయన గాంధారలోని బౌద్ధారామాలను, తక్షశిల విద్యా కేంద్రాన్ని ధ్వంసం చేసాడు. ఇతని కుమారుడు మిహిరకులుడు (క్రీ.శ.515-535) మహాక్రూరుడు. సియల్‌కోట రాజధానిగా చేసుకుని ఆర్యావర్తంపై దాడిచేసి గ్వాలియర్ వరకు ఆక్రమించాడు. బౌద్ధులను అతిక్రూరంగా హింసించి, వారి సంఘారామాలను ధ్వంసం చేసినట్లు, హుయాత్సాంగ్ రచనలు, గ్రీకు రచనలు, 'రాజతరంగిణి' వల్ల తెలియుచున్నది. హుణుల దండయాత్రల వలన దేశంలోని బౌద్ధారామాలు, విద్యాకేంద్రాలు, తక్షశిల విద్యాలయాలు నాశమయ్యాయి. వీరియొక్క దాడులలో భారతీయ సంస్కృతికి పట్టుగొమ్మలైన చారిత్రక గ్రంథాలు నాశనమైనవి.

## 4. అంతర్గత కారణాలు

### 4.1 బౌద్ధమతంలో చీలికలు

క్రీ.పూ. 483 బుద్ధుని మహాపరినిర్యాణం(మరణం) తరువాత జరిగిన మొదటి బౌద్ధ సంగీతి (సమావేశం) మగధ చక్రవర్తి అయిన అజాత శత్రువు కాలంలో మహాకాశ్యప నాయకత్వాన రాజగృహంలో ఎంతో గొప్పగా జరిగినది. క్రీ.పూ. 383 కాలశోకుని కాలంలో సబాకామి అధ్యక్షతన వైశాలిలో జరిగిన రెండవ బౌద్ధ సంగీతిలో బౌద్ధం రెండు శాఖలుగా విడిపోయినది. మహాకాత్యాయన నాయకత్వంలోని అవంతికి చెందిన బౌద్ధులు థేరవాద లేదా 'స్థిరవాధశాఖగా', మహాకాశ్యప నాయకత్వంలోని వజ్జీకి చెందిన బౌద్ధులు మహా సాంఘిక శాఖగాను చీలిపోయారు. క్రీ .పూ 250 లో మౌర్యచక్రవర్తి అశోకుని కాలంలోమొగలిపుత్తతిస్స అధ్యక్షతన పాటలీపుత్రంలో జరిగిన మూడవ బౌద్ధ సంగీతిలో 'థేరవాద', మహాసాంఘిక శాఖలను కలుపుటకు ప్రయత్నం జరిగినా అది ఫలించలేదు.

క్రీ.శ 1వ శతాబ్దములో కుషాణ చక్రవర్తి కనిష్కునికాలంలో కాశ్మీరులోని కుందల వనంలో వశుమిత్రుని అధ్యక్షతన జరిగిన నాల్గవ బౌద్ధ సంగీతిలో బౌద్ధ మతంలోని 18 శాఖలు కలిసి 'హీనయాన', 'మహాయాన' అనే రెండు ప్రధాన శాఖలుగా అవతరించాయి. బౌద్ధమతంలో ఏర్పడిన ఈ చీలికలు బౌద్ధమత పతనానికి కారణమయ్యాయి.

### 4.2 స్త్రీల ప్రవేశం

బౌద్ధ మతం లింగ వివక్షతలను కూడా తూర్పారబట్టింది. మహిళలను నాలుగు గోడల మధ్య బంధీ చేయడము, మహిళలను కేవలము చట్టబద్ధమైన వారసులనిచ్చే, వంశాన్ని కొనసాగించడానికి మాత్రమే పరిమితము చేయడాన్ని బౌద్ధమతం తప్పుబట్టింది. బౌద్ధ సంఘాలలోను మరియు బౌద్ధ విద్యా సంస్థలలోను మహిళలకు ప్రవేశాన్ని కల్పించి, సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది.

బౌద్ధమతం స్వీకరించిన మహిళలలో 'గౌతమి ప్రజావతి " మొదటి శిష్యురాలు, మరియు మహిళా సంఘానికి నాయకురాలు. బుద్ధుని భార్య యశోదర, గౌతమి ప్రజాపతి కుమార్తె ఖేమ నంద, బింబిసారుని భార్య ఖేమ, ప్రముఖ బౌద్ధ సిద్ధాంత ఉపన్యాసకురాలు దమ్మదిన్న, శ్రావస్థికి చెందిన సంపన్నురాలు విశాఖ, మగధ రాజు ఉదయనుని భార్య సామవతి బౌద్ధ మతాన్ని స్వీకరించిన ప్రముఖులు, బుద్ధుని సమకాలికులు.

అయితే తరువాత కాలంలో బౌద్ధారామాలలో నివసిస్తున్న స్త్రీలు బౌద్ధమత పతనానికి మరింత దారి చూపారు. గౌతమ బుద్ధుడు అతని ప్రియ శిష్యుడైన ఆనందునితో స్త్రీలను ఆరామాలలోకి అనుమతించకుండా ఉంటే బౌద్ధ మతం మరో వెయ్యేళ్లు బ్రతికేది; అనుమతించాము కాబట్టి, ఐదువందల సంవత్సరాలు మాత్రమే బ్రతుకుతుంది" అని అన్నాడని చెబుతారు.

కొత్త తరహా బౌద్ధమతాన్ని 'వజ్రయానం' అంటారు. క్రీ.శ. 5వ శతాబ్ధము గుంటూరు జిల్లా అమరావతిలో వజ్రయానము అనే శాఖ ఆవిర్భవించింది. బోదిసత్వుల భార్యలైన తారలను వీరు పూజిస్తారు. నాగార్జున కొండకు చెందిన సిద్ధనాగార్జున భారత దేశములో వజ్రయాన మతాన్ని ప్రచారం చేశాడు. ప్రస్తుతం టిబెట్ వజ్రయానాన్ని పాటిస్తున్న ఏకైక దేశము.

పై విధంగా బౌద్ధమతం శతాబ్దాల కాలంలో అనేక శాఖలుగా విడిపోయి, చివరికి బలహీన పడినది. వీరు అనుసరించిన బుద్ధుని వ్యతిరేక బోధనలు బౌద్ధ మత పతనానికి ఒక ప్రధాన కారణం.

### 4.3 రాజపుత్రుల విజృంభణ

హర్ష వర్ధనుని మరణానంతరము రాజపుత్రులు విజృంభించారు. వీరు బౌద్ధమతం ప్రచారం చేస్తున్న అహింసా వాదాన్ని నిరసించారు. రాజపుత్రులు వీరత్వాన్ని, హింసను ప్రోత్సహించారు. ఈ విధమైన భావాలతో రాజపుత్రులు పరిపాలించడం వల్ల అనేక మంది బౌద్ధులు, బౌద్ధ యాత్రికులు దేశం వదిలి విదేశాలకు వెళ్లిపోయినారు.

### 4.4 ప్రతిభావంతులైన వ్యక్తులు లేకపోవుట

గౌతమ బుద్ధుని తరువాత బౌద్ధమతంలో అంతటి ప్రతిభావంతమైన వ్యక్తులు లేకపోవడం వల్ల బౌద్ధమత ఆదరణ తగ్గిపోయినది. బుద్ధుని తరువాత ఆయన శిష్యులు ఆనందుడు, ఉపాలి, బౌద్ధ సంగీతులకు అధ్యక్షులుగా వ్యవహరించిన మహాకాశ్యప, సుబకామి, మొఘలిపుత్తతిస్స, వశుమిత్రుడు, అశ్వఘోషుడు మొదలైన వారు ఉన్నా బుద్ధుని అంతటి ప్రతిభావంతమైన వ్యక్తులు కాలేక కొద్దిమంది ప్రజలకే పరిమితమైనారు. కావుననే ప్రజలు బౌద్ధమతం పట్ల అనాసక్తి చూపించినారు .

### 4.5 వైదిక మత సరళత్వం

వైదిక మతానికి సరళత్వం అనే గుణం ఉండటం వల్ల తనని వ్యతిరేకించే వారితో కొంతకాలం దూరం ఉన్నా, అది బలహీనమయ్యేటప్పుడు తనలో మార్పులు చేసుకొని ఇముడ్చుకుంటుంది. అదేవిధంగా బౌద్ధమతం క్షీణ దశలో ఉన్నపుడు బౌద్ధమతాన్ని వైదిక మతంలో ఇముడ్చుకొని, బుద్ధుడు దశావతారాలలో ఒకడిగా, హిందూ దేవుడిగా ప్రకటించి బౌద్ధమత ప్రత్యేకతను లేకుండా చేసినది.

క్రీ.శ.5వ శతాబ్ధంలో 'వజ్రాయానం' అనే నూతన విధానం ప్రారంభమై బౌద్ధ మతాన్ని నైతికంగా భ్రష్టు పట్టించింది. ఈ శాఖ క్షుద్ర శక్తులను ఆరాధించడం ద్వారా మరియు, లైంగిక సంపర్కమ ద్వారా మోక్షము సాధ్యమగునని ప్రచారం చేసి, ప్రజలు బౌద్ధాన్ని అసహ్యించుకునే స్థాయికి దిగజార్చింది..

### 4.6 సుఖవంతమైన జీవనము

భక్తుల వద్ద నుంచి కానుకలు గ్రహించటం ప్రారంభించారు. దీనితోపాటు రాజులు బౌద్ధారామాలకిచ్చిన మాన్యాలు భిక్షువుల జీవితంలో కష్టాన్ని తగ్గించాయి.

Ex: నలంద బౌద్ధారామం - దాదాపు 200 గ్రామాల నుంచి పన్నులు వసూలు చేసేది. బౌద్ధారామాలలో పుష్కలంగా ఉన్న సంపదలు, అక్కడే నివసిస్తున్న స్త్రీలు మరింత పతనానికి దారిచూపాయి.

- బ్రాహ్మణులు, తత్సంబంధమైన న్యాయ శాస్త్ర గ్రంథాలు, వ్యాపార వ్యవహారాలను హేయమైనవిగా భావించడం చేత బౌద్ధమతం వర్తకుల నుండి విరివిగా విరాళాలను పుచ్చుకోగలిగింది.

క్రీ.శ.7 వ శతాబ్ధానికల్లా బౌద్ధారామాలు సుఖాన్ని ఆశించే వారితోనూ, గౌతమ బుద్ధుడు తీవ్రంగా నిషేధించిన అవినీతి చర్యలకు బానిసలైపోయిన వారితోనూ నిండిపోయాయి.

### 4.7 విగ్రహారాధన ప్రారంభం

భారతదేశంలో మానవ ప్రతిమలను పూజించే విధానం మొదటిసారిగా, బహుశా బుద్ధుని ప్రతిమలతోనే ప్రారంభమై ఉండవచ్చు. మహాయానం అనేక శాఖలుగా చీలి వాటిలో కొన్ని బౌద్ధానికి బద్ధ వ్యతిరేక భావాలతో, ఆచార వ్యవహారాలతో బౌద్ధమతాన్ని దెబ్బతీసాయి.

క్రీస్తు శకం ఒకటో శతాబ్ధి తర్వాత మహా సాంఘికులు బుద్ధుడిని మానవ రూపంలో ఆరాధించడం మొదలు పెట్టారు. ఆయన విగ్రహాలు వెలిసాయి. వాటికి ఆరాధనలు మొదలయ్యాయి. బుద్ధుడు తాను అవతార పురుషుడునని గానీ, ప్రవక్తనని గానీ ఎప్పుడూ చెప్పలేదు. సంబోధిని పొందానని మాత్రమే చెప్పాడు.

బుద్ధుడు జీవించి ఉన్నపుడే ప్రజలు, శిష్యులు ఆయనను దైవస్వరూపుడిగా భావించేవారు. ఆ తరువాత ఆ భావన మరీ ఎక్కువయింది. మహాయానంలో ఆయన పూర్తిగా దేవుడు అయ్యాడు. మహాయానులు చారిత్రక బద్ధునితో సంతృప్తి పడక అనేకమంది బుద్ధులను సృష్టించారు. ఎందరో బోధిసత్వులను, స్త్రీ పురుష దేవతలను, స్వర్గ నరకాలను సృష్టించారు. ఇదంతా బుద్ధుని బోధనలకు వ్యతిరేకమైంది. బుద్ధుని బోధనలు హేతువాదంపై ఆధారపడ్డవి. మహాయానుల నమ్మకాలు కొన్ని మూఢ విశ్వాసాల మీద ఆధారపడ్డవి.
మహా సాంఘికులు అంతటితో ఆగకుండా మంత్రాల మీద, తంత్రాల మీద నమ్మకంతో మంత్రయానం, తంత్రయానం లాంటి ఉప శాఖలనూ ప్రారంభించారు. మరికొందరు తంత్రవాదులు అలౌకిక శక్తులు పొందడం కోసం, బౌద్ధం పేరుతో చేసిన వికృత చేష్టలే బౌద్ధమతం అపఖ్యాతి పొందడానికి కారణం అయ్యింది.

### 4.8 బౌద్ధ మతము సంస్కృతాన్ని అనుసరించుట

బుద్ధుడు సమాజంలోని ప్రజల భాషయైన పాళిభాషలో భోదించడం ద్వరా ప్రాకృత భాషల అభివృద్ధి జరిగింది. బౌద్ధులకు పవిత్ర గ్రంథాలు అయిన త్రిపీతకాలు బుద్ధుని ప్రియ శిష్యుడైన ఆనందుడు 'సుత్త పీఠికను', మరొక శిష్యుడు ఉపాలి పీఠికను, మూడవ బౌద్ధ సంగీతిలో వ్రాయబడిన అభిదమ్మ పీఠికను ప్రజల భాష అయిన పాళి భాషలో వ్రాసారు. అంతేకాక ఆ కాలంనాటి బౌద్ధ పండితులు 6వ శ!! బుద్ధఘోషుడు, విసుద్ధిమగ్గ (త్రిపీతకాలపై వ్యాఖ్యానము) ధాతుకథ ప్రకరణ, కథావత్తు ప్రకరణ, సామంత ప్రసాదిక (వినయ పీటికపై వ్యాఖ్యానము) కూడా పాళి భాషలో రచించెను.

కాని క్రీ.శ. 1వ శతాబ్ధానికి చెందిన ఆచార్య నాగార్జునుడు (భారతీయ ఐన్‌స్టీన్) మహాయాన మతంలో మాధ్యమిక వాదము మరియు శూన్యవాదము అనే రెండు తత్వాలను భోదించాడు. ఈయన సంస్కృతంలో 24 గ్రంథాలు రచించిన మహా మేథావి. మాద్యమిక కారిక, శూన్య సపత్తి, ప్రజ్ఞాపారమిత, సుహృల్లేఖ, రసరత్నాకర, ఆరోగ్య మంజరి మొదలగు రచనలు చేసాడు. నాగార్జునుడే కాక, క్రీ.శ. 5,6 శతాబ్దంలో భావ వివేకుడు, తర్కజ్వాల, ప్రజ్ఞ ప్రదీప, కరతలరత్న , బుద్ధపాలితుడు, మైత్రేయకుడు దిగ్నాగుడు సంస్కృతంలో రచనలు చేయడం జరిగింది. ఈవిధంగా బౌద్ధ పండితులు పండిత భాష అయిన సంస్కృతాన్ని స్వీకరించడంతో ప్రజల నుండి అమాంతం దూరమయ్యింది.

### 4.9 బౌద్ధ భిక్షువుల జీవన శెలిలో మార్పులు

బౌద్ధ భిక్షువులకు విధించిన నియమ నిబంధనలు క్రీ. పూ 6, 5వ శతాబ్ధాల్లో ఈశాన్య భారత దేశంలోని భౌతిక పరిస్థితులకు అర్థం పడతాయి. వారి ఆహారం, వస్త్రధారణ, లెంగిక ప్రవర్తన మీద కఠినమైన నియమాలు ఉన్నాయి. వారు బంగారాన్ని, వెండిని ధరించకూడదు. కొనడం, అమ్మడం చేయకూడదు. తొలికాలపు నియమాలు గిరిజన సమాజ ప్రత్యేక లక్షణమైన ఆదిమ కమ్యూనిజానికి తిరిగి వెళ్ళడాన్ని సూచిస్తుంది. ఆ వ్యవస్థలో వ్యాపారము, అభివృద్ధి చెందిన వ్యవసాయం ఉండేవికావు. బౌద్ధ బిక్షువులకు విధించిన ప్రవర్తన నియమావళి కొంతవరకు డబ్బు ఉపయోగానికి, సొంత ఆస్తికి, విలాస జీవితానికి వ్యతిరేకంగా వచ్చిన ప్రతిక్రియగా భావించవచ్చు. ఈ నియమావళుల వలన బౌద్ధ భిక్షువులు జన జీవన స్రవంతికి దూరమైనారు.

**5. సారాంశము**

క్రీ.పూ. 6వ శతాబ్ధంలో ఆనాటి ఆర్థిక, సామాజిక, మత పరిస్థితులకు అనుగుణంగా, వైదిక మతానికి ఒక ప్రత్యామ్నాయంగా ఆవిర్భవించిన నూతన మతాలు జైన్, బౌద్ధ, చర్వాక, అజీవిక మొదలగునవి. అయితే వీటిలో బౌద్ధమతం ఎక్కువ మందిని ప్రభావితం చేసిరిది. ఈ మతం యొక్క సరళత్వం, ఆచరణలో పెట్టటానికి వీలెన సిద్ధాంతాల వల్ల బౌద్ధ మతం భారత దేశంలోనే కాక విదేశాలకు సైతం విస్తరించినది. ఈవిధంగా ఆసియా ఖండంలో ఒక గొప్ప మతంగా ప్రభావితం చేసిన బౌద్ధమతం బుద్ధుడు మరణించిన తరువాత చీలిపోయి అనేక కారణాల వల్ల పతనమైపోయినది.

బౌద్ధ మత పతనానికి కారణాలను పరిశీలిస్తే బాహ్య, అంతర్గత కారణాలుగా విభజించవచ్చు. రాజుల పోషణ లోపించటం, విదేశీ దండయాత్రలు బాహ్య కారణాలు కాగా, బౌద్ధ బిక్షువుల ఆలోచన, జీవనశెలి, స్త్రీలను బౌద్ధ మతంలోనికి చేర్చుకోవటం మొదలగునవి అంతర్గత కారణాలుగా చెప్పవచ్చు. ఏది ఏమైనప్పటికీ బుద్ధుడంతటి ప్రతిభావంతుడెన వ్యక్తిత్వము కలిగినవాడు లేకపోవడం వల్ల బౌద్ధమతం పతనం చెందిందని భావించవచ్చు.

**6. మాదిరి ప్రశ్నలు** **వ్యాసరూప ప్రశ్నలు**

1. బౌద్ధ మత పతనానికి బాహ్య కారణాలను వివరించండి.
2. బౌద్ధ మత పతనానికి అంతర్గత కారణాలు తెలియచేయండి.

**7. ఉపయుక్త గ్రంథాలు**

1. Basham A.L The Wonder that was India

2. Mehta, JL History of India

3. Roop Aroora, K. The Guptas in Indian History

4. Sharma, R.S Ancient India

5.Thapar, R History of India

Dr. K. శ్రావణ్ కుమార్

ఖండం : 5

పాఠము :2

# భారతదేశ సంస్తృతి - బౌద్ధ మత సేవ

**విషయ సూచిక**

1. లక్ష్యం

2. పరిచయం

3. భారత దేశ సంస్కృతికి బౌద్ధమత సేవ

3.1 వాస్తుకళ

3.1.1 ధాతు గర్భితాలు

3.1.1.2 పారి భోజకాలు

3.1.1.3 ఉద్దేశిక స్థూపాలు

3.1.2 స్థూప నిర్మాణం

3.1.2.1 డోమ్ (గోళం)

3.1.2.3 హర్మిక

3.1.2.3 చత్రాస్

3.1.2.4 రైలింగ్

3.1.2.5 తోరణాలు

3.1.2.6 ప్రదక్షణాపధ

3.2 విహారము

3.3 చైత్యము

3.4 ఆరామం

4. గుహాలయాలు

4.1 అజంతా గుహలు

4.2 జునాఘడ్ గుహలు

4.3 నాసిక్ గుహలు

5. శిల్పకళ

5.1 గాంధార శిల్పకళ

5.2 మధుర శిల్పకళ

5.3 అమరావతి శిల్పకళ

5.4 సారనాథ్ శిల్పకళ

5.5 అజంతా శిల్పకళ

6. చిత్ర లేఖనము (కళ)

6.1 అజంతా చిత్రకళ

6.2 అజంతా చిత్రకళ లక్షణాలు

6.3 బాగ్ గుహల చిత్రకళ

7. బౌద్ధ సాహిత్యం

7.1 త్రిపీటకాలు

7.1.1 సుత్త పీటక

7.1.2 వినయ పీటక

7.1.3 అభిదమ్మ పీటక

7.1.4 ఇతర హీనయాన గ్రంథాలు

7.2 జాతక కథలు

8. బౌద్ధమత ప్రచారకాలు

8.1 ఆచార్య నాగార్జునుడు

8.1.1 లలిత విస్తార

8.1.2 కరాండ వ్యూహ

8.1.3 సభావతీ వ్యూహ

8.1.4 సధర్మ పుండరీక

8.2 బుద్ధఘోషుడు

8.3 అశ్వఘోషుడు

8. 4 భావ వివేకుడు

8.5 బుద్ధిపాలితుడు

8.6 మైత్రేయనాధుడు

8.7 దిగ్నాగుడు

8.8 ధర్మకీర్తి

9. సారాంశము

10. మాదిరి ప్రశ్నలు

11. ఉపయుక్త గ్రంథాలు

**2. పరిచయం**

ప్రాచీన భారతదేశంలో అనేక శతాబ్ధాల పాటు ప్రముఖ మతంగా కొనసాగిన బౌద్ధమతం భారతీయ సంస్కృతిని మరియు సామాజిక, ఆర్థిక, మత వ్యవస్థలతో పాటు విద్య, లలిత కళలను తీవ్రంగా ప్రభావితం చేసింది. భారత సమాజంలో కొనసాగుతున్న సామాజిక వివక్షత మరియు లింగ వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడి, వాటిని కొంతవరకు తగ్గించడంలో బౌద్ధం కీలకపాత్ర పోషించిందని చెప్పవచ్చు. అణగారిన వర్గాలకు మరియు మహిళల హక్కులకు సంపూర్ణ మద్దతు ఇచ్చింది.

ఆర్థికాభివృద్ధికి అడ్డంకిగా మారిన వైదిక యజ్ఞయాగాలను మరియు వ్యాపార ఆంక్షలను బౌద్ధ మతం తిరస్కరించింది. వడ్డీ వ్యాపారానికి అనుమతులిచ్చి వ్యాపారాభివృద్ధికి దోహదపడింది. అహింసా మార్గం బౌద్ధమతము భారత దేశానికి ఇచ్చిన ప్రధాన బహుమతి. సమకాలీన పరిస్థితులలో అహింసామార్గం భారతదేశ పశు సంపదాభివృద్ధికి ఎంతో మేలుచేసినది. ఆ తరువాత కాలంలో భారత సంస్కృతికి నీతి సూత్రాలలో ఒకటిగా నిలిచనది. అహింసా వాదం భారతీయులను శాంతకాముకులుగా, శాఖాహారులుగా మార్చినది.

బౌద్ధమతం కుల భేదాలను ఖండించి సమతా భావాన్ని పెంపొందించి, సాంఘిక సమైక్యతకు దోహదం చేసింది. అయితే బౌద్ధులు హిందుమతాన్ని స్వీకరించుటతో హిందు సమాజంలో వారు ప్రత్యేక కులంగా, ఉపకులాలుగా ఏర్పడినారు.

మతాలలో కొనసాగుతున్న సంక్లిష్టతను బౌద్ధం కొంత వరకు తగ్గించ గలిగిందని చెప్పవచ్చు. మోక్షం అందరికి సాధ్యమని, దానికోసం ఖరీదైన యజ్ఞయాగాలు అవసరం లేదని బోధించింది. భారత దేశంలో దేవాలయాలు మరియు విగ్రహారాధనను ప్రవేశపెట్టి మత రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలికింది.

భారత దేశంలో విద్య మరియు సాహిత్యానికి బౌద్ధమత సేవలు అత్యద్భుతమైనవి. నలంద (బీహార్) నాగార్జున కొండ (ఆంధ్రప్రదేశ్)వల్లభి(గుజరాత్), విక్రమశీల(బీహార్) మొదలైన ప్రాంతాల్లో అంతర్జాతీయ స్థాయి బౌద్ధ విశ్వవిద్యాలయాలను స్థాపించి, దేశ విదేశాల నుండి వచ్చిన విద్యార్థులకు లౌకిక మరియు శాస్త్రీయమైన విద్యను అందించింది.

**ఉదా:** చైనా యాత్రికులు పాహియాన్, హుయాన్‌త్సాంగ్, ఇత్సింగ్ మొదలగు వారు, దళితులకు మరియు మహిళలను కూడా విద్యా సంస్థల్లో ప్రవేశాన్ని కల్పించడం బౌద్ధుల అభ్యుదయ భావాలకు నిదర్శనము. విద్యతో పాటు అద్భుతమైన సాహిత్యాన్ని అభివృద్ధి చేసారు. తొలి బౌద్ధులు పాళి భాషలో అనేక గ్రంథాలను రచించారు.

లలిత కళారంగానికి బౌద్ధులు విశేషమైన సేవలందించారు. అత్యంత గొప్ప కట్టడాలతో పాటు శిల్పాలను మరియు చిత్రలేఖనాన్ని అభివృద్ధి చేసారు. వీరి ఆదరణలో గాంధార శిల్పకళ, మధుర శిల్పకళ, సారనాథ్ శిల్పకళలు ప్రాచీన భారత దేశంలో అభివృద్ధి చెందాయి. అలానే ఎల్లోరాలో నిర్మించిన బౌద్ధ గుహాలయాల్లో అత్యంత సుందరమైన చిత్రాలు నేటికి దర్శనమిస్తాయి.

బౌద్ధ ప్రచారక సంఘాలు విదేశాల్లో మత ప్రచారం చేస్తూ, బౌద్ధంతో పాటు భారతీయ సంస్కృతి మరియు సాంప్రదాయాలు తీసుకెళ్ళి మన సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేసాయి.

### 3. భారతదేశ సంస్కృతికి బౌద్ధమత సేవ

భారతదేశ సంస్కృతికి బౌద్ధమతం చేసిన సేవ గొప్పది. బౌద్ధమతం హీనయాన, మహాయాన శాఖలుగా విడివయిన తరువాత, మహాయాన శాఖలో విగ్రహారాధన ప్రారంభమై, బుద్ధుడు దేవుడిగా పూజింపబడినాడు. దీనితో బుద్ధుని అస్తికలను దేశమంతటా పలుచోట్ల ఉంచి, దానిపై స్థూపాలను నిర్మించారు. వీటికి దేవాలయాలుగా చైత్రాలు నిర్మించారు. బౌద్ధ భిక్షువులు బౌద్ధమతం అధ్యయనం చేయుటకు, వారి నివాసం కొరకు విహారాలు నిర్మించారు. ఈ నూతన కట్టడాలే తరువాతి కాలంలో హిందూ దేవాలయ నిర్మాణాలకు మార్గదర్శమైనాయి.

**3.1 వాస్తుకళ (Architecture)**

**1.1 స్థూపం (Stupa)**

బుద్ధుని అస్తికలపై నిర్మించిన పవిత్రమైన కట్టడమును స్థూపం అంటారు. స్థూపాలను ప్రధానంగా 3 రకాలుగా విభజిస్తారు.

**3.1.1.1 a. ధాతు గర్భితాలు :**

బుద్ధుని లేదా బౌద్ధ సన్యాసుల శారీరక అవశేషముల పైన నిర్మించే స్థూపాలను ధాతుగర్భితాలు అంటారు. ఆంధ్రలోని ధాతు గర్భితాలు అమరావతి, జగ్గయ్యపేట, ఘంటశాల, భట్టిప్రోలు, శాలిహుండంలో కలవు.

**3.1.2 b. పారి బోజకాలు**

గొప్ప బౌద్ధ బిక్షువులు వాడిన వస్తువులపై (పవిత్ర గ్రంథాలు) నిర్మించిన కట్టడాలు.

**3.1.1.3 c. ఉద్దేశిక స్థూపాలు:**

బుద్ధునిపై భక్తిభావాలు వెల్లడిస్తూ, నిర్మించిన స్థూపాలను ఉద్దేశిక స్థూపాలు అంటారు. వీటి నిర్మాణంలో వస్తువును వాడరు.

**3.1.2 స్థూప నిర్మాణం**

**3.1.2.1 డోమ్ లేదా గోలా**

అర్ధచంద్రాకారపు బోర్లించిన గుమ్మటం వంటి ఆకారం

**3.1.2.2 హర్మిక:**

డోమ్ పైన ఉన్న చతురస్రాకారపు పెవిలియన్.

**3.1.2.3 చత్రాస్:**

మూడు గొడుగు ఆకారపు 'చత్రాస్' అనేవి హర్మిక పైన ఉంటాయి..
ఈ చత్రాస్ అనేవి త్రిరత్నాలకు ప్రతిబింబాలు.
త్రిరత్నాలు: బుద్ధం, ధమ్మం, సంఘం

**3.1.2.4 రెలింగ్స్ :** చుట్టూ ఉన్న పిట్టగోడ

**3.1.2.5 తోరణాలు :** నిర్మాణానికి 4 వైపులా ఉన్న ద్వారాలు (గేట్లు)

**3.1.2.6. ప్రదక్షిణాపథ :** స్థూపం యొక్క అంచులకు, గోలాకు మధ్య గల స్థలం..

భారతదేశంలోనే అతిపెద్ద స్థూపం అమరావతి (ఆంధ్రప్రదేశ్)లో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి స్థూపం ఎంతో ప్రాచీనతను సంతరించుకున్న స్థూపం. ఇది అశోకుని కంటే ముందే, ప్రారంభింపబడి తదనంతర కాలంలో అనేక రాజ వంశాల చేత అభివృద్ధి పరచబడినది.

స్థూపం మధ్యభాగంలో కాల్చన ఇటుకలను మరియు చుట్టూ కాల్చిన ఇటుకలతో నిర్మించి పైన మందపు పూతపూస్తారు. బౌద్ధ మత విశ్వాసం ప్రకారం బుద్ధుని మరణాంతరం బుద్ధుని అవశేషాలతో తొమ్మిది స్థూపాలను నిర్మించారు. తరువాత కాలంలో ఈ అవశేషాలను ఉపయోగించి అశోకుడు దేశం మొత్తం మీద 84,000 స్థూపాలను నిర్మించాడు అని 'దివ్యావదానం' అనే బౌద్ధ మత గ్రంథం పేర్కొంది. ఇది అతిశయోక్తి అయినా అశోకుడు అనేక స్థూపాలు నిర్మించాడు అనేది చారిత్రక సత్యం. అశోకుని యొక్క ముఖ్యమైన స్థూపాలు మధ్యప్రదేశ్‌లోని సాంచీ స్థూపం (స్థూపాల భూమి), తక్షశిలలోని ధర్మార్జిక స్థూపము (దీనిని కుషాణుల కాలంలో పెద్దదిగా చేసారు), మరియు బర్హుత్, అమరావతి స్థూపాలను అశోకుడే నిర్మించాడు.

గుప్తుల కాలంలో భారతదేశం ఎంతో కళా వైశిష్ట్యాన్ని పెంపొందించుకొంది. దేవాలయాలు, స్థూపాలు, గుహాలయాలు ఈ కాలానికి చెంది, లభ్యమవుతున్నాయి. గుప్తుల పూర్వయుగంలో వలె, గుప్తుల కాలంలో కూడా కొన్ని మార్పులతో గుహాలయాల నిర్మాణం కొనసాగింది . క్రీ.శ. 6 వ శతాబ్దానికి చెందిన బాగ్ (మధ్యప్రదేశ్) వద్దగల విహారాలు బుద్ధుని ప్రతిమకు బదులుగా చైత్యం ఉండడం వలన, వాస్తు సాంప్రదాయంలో ఒక ప్రత్యేకమైన శైలిని ప్రవేశపెట్టారు. చిన్నచిన్న గదులతో మలచబడ్డ మహా మండపాన్ని, చైత్యాంతర్భాగంలో నిర్మించారు. ముందు భాగంలో ఏ నిర్మాణాలు లేవు. ఈ గుహాలయ తరగతిలో ప్రముఖమైనవి -

**3.2 విహారం:**

బౌద్ధ సన్యాసుల విశ్రాంత మండపాలను(నివాసం) విహారాలంటారు. ఇవి సాధారణంగా చతురస్రాకారంగా ఉంటాయి. మధ్యలో మద్యశాల ఉంటుంది. ప్రతి 15 రోజులకొకసారి మద్యశాలలో బౌద్ధ సన్యాసులు ఉపోషద సమావేశాలు నిర్వహిస్తారు. భారత్‌లో సాంచి.సారనాథ్, అనురావతి, నాగార్జున కొండలలో ప్రముఖ విహారాలున్నాయి.

### 3.3. చైత్యం :

ఇవి బౌద్ధుల ప్రార్థనా మందిరాలు. ఇవి దీర్ఘచతురస్రాకారంలో  ఉంటాయి. చైత్యములను పూజించేవారిని చైత్యకవాదులు అంటారు. చైత్యకవాదమును మహాదేవ భిక్షువు అనే పండితుడు ప్రారంభించాడు. ఇండియాలో కార్లే, కన్హేరి, నాసిక్‌లు ముఖ్యమైన చైత్యాలు. రామ తీర్థం, నాగార్జున కొండ, శాలిహుండం చైత్యాలను, ఇటుకలచే నిర్మించారు. ఆంధ్రలో అతి ప్రాచీన చైత్యము గుంటుపల్లి (పశ్చిమగోదావరి) లో ఉంది. స్థూపాన్ని వేదికలపై విస్తరించడాన్ని మహాచైత్యం అంటారు. అమరావతిలో ఇలాంటి మహాచైత్యం ఉన్నది.



(అమరావతి చైత్యం)

**3.4 ఆరామం:**

స్థూపం, విహారం, చైత్యం, విద్యాలయం ఒకే చోట ఉంటే ఆ ప్రాంతాన్ని ఆరామం అంటారు. నందలూరు ఆరామం, ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో కలదు. చైనా యాత్రికుడు హుయాన్‌త్సాంగ్ ఆంధ్ర ప్రాంతంలో 40 ఆరామాలు ఉన్నట్లు తన ''సి-యూ-కి' గ్రంథంలో పేర్కొన్నాడు.

బౌద్ధ మతస్తులకు అత్యంత పవిత్రమైన 8 పుణ్యక్షేత్రాలను అష్టమహాస్థానములు అంటారు. అవి లుంబిని, గయ, సారనాథ్, కుషినార, రాజగృహ, వైశాలి, శ్రావస్థి మరియు సంకిస్స.

**4. గుహాలయాలు (Rock-cut Caves)**

భారత దేశంలో గుహాలయాల నిర్మాణం అశోకుని (మౌర్యుల)కాలంలోనే ప్రారంభమైనది. ఈయన ప్రారంభించిన ఈ సాంప్రదాయము భారత దేశముతో 1200 సంవత్సరాల పాటు కొనసాగినది. (క్రీ.పూ. 3 వ శతాబ్దము నుండి క్రీ.శ. 10 వ శతాబ్ధము వరకు భారతదేశంలో గుహాలయాల నిర్మాణము కొనసాగింది) మౌర్యులు రాతి గుహలకు నూతనంగా రెండు అంశాలను జోడించారు. అవి

**1. గుహ అంతర్భాగాలను మెరుగుపర్చటం**

**2. గుహల ప్రవేశ ద్వారాలను అభివృద్ధిపరచడం.**

భారత్‌లో మొట్టమొదటి కృత్రిమ గుహలైన బుద్ధగయలోని బారబర కొండల్లో (4) నాలుగు గుహలను అశోకుడు నిర్మించగా అతని మనుమడైన దశరధుడు (3) మూడు గుహలను నిర్మించినాడు . ఈ ఏడు గుహలను కలిపి. 'సెవెన్ సిస్టర్స్' (Seven Sistes) అని పేర్కొంటారు. అశోకుడు ప్రారంభించిన ఈ గుహాలయ విధానం రాష్ట్రకూటుల వరకు కొనసాగింది. అశోకుని 4 గుహాలయాలకు సుదామ, లోమసబుషి, కర్ణచౌపోర, గోపిక
అనే పేర్లు ఇవ్వబడ్డాయి. ఈ గుహలన్ని అజీవిక మతస్థులకు దానంగా ఇవ్వబడ్డాయని అక్కడున్న శాసనం ద్వారా తెలియబడుతుంది.

**బాగ్ గుహలు (Bagh Caves)**

గుప్తుల కాలంలో మధ్యప్రదేశ్‌లోని బాగ్ నదీతీరంలో బాగ్ గుహలు నిర్మించారు. దీనిలో 9 బౌద్ధమత గుహాలయాలను క్రీ.శ.6 వ - శతాబ్దంలో నిర్మించారు. ఈ గుహలు అజంతా గుహలను పోలి ఉంటాయి. ఇక్కడ వున్న గుహల సంఖ్య 6 కాగా, దీనిలోని ముఖ్యమైన గుహలు పాండవ గుహ (2 గుహ), గజశాల (3 వగుహ) రగమహల్ (4 వగుహ).

### 4.2 అజంతా గుహలు: (Ajantha Caves)

ఈ గుహాలయాలను క్రీ.పూ. 200 నుండి క్రీ.శ 650 వరకు క్రమబద్ధంగా నిర్మించారు. అజంతా గుహాలయాలు ఔరంగాబాద్ జిల్లా సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో వాఘిర నది ఒడ్డున గల 'U' ఆకారపు లోయలో చెక్కబడ్డాయి. ఈ గుహలు చూడటానికి గుర్రపునాడ ఆకారంలో కనబడతాయి. ఈ గుహలను 1819 లో బ్రిటీష్ కల్నల్ జాన్‌స్మిత్ గుర్తించాడు. అజంతాలోని సహ్యాద్రి పర్వతాలలో 30 గుహలు బౌద్ధ మతానికి సంబంధించినవి. ఇందులో విహారాలు మరియు చైత్యాలు ఉన్నాయి. ఈ గుహాలయాలు ఏ కాలంలో, ఏ రాజులు ఆదరణలో నిర్మించబడినాయో తెలియడం లేదు. అయితే ఇక్కడ లభించిన శాసనాలు ద్వారా అజంతా గుహలు క్రీ.పూ. 2వ శతాబ్దము నుండి క్రీ.శ. 8వ శతాబ్దము మధ్య కాలంలో నిర్మించ బడినవని తెలియుచున్నది. ఈ వెయ్యేళ్ల కాలంలో ఈ ప్రాంతాన్ని పాలించిన అనేక వంశాలు ఈ గుహల నిర్మాణములో పాల్గొని ఉండవచ్చు. శాతవాహనులు, అబీరులు, వాకాటకులు, గుప్తులు మరియు బాదామి చాళుక్యులు అజంతా నిర్మాణాలను చేపట్టి ఉండవచ్చు. వీటిని Archaeological Survey of India వారు The Finest Serving Examples of Indian Art, Particularly Painting అని పిలిచారు.

**Note: ఈ గుహలను UNESCO వారు 1983 లో ప్రపంచ వారసత్వ ప్రదేశాలలో చేర్చారు.**

### 4.3 జునాఘడ్ గుహలు (గుజరాత్)

ఈ గుహలలో ఉపార్‌కోట్ (కోట్ అనగా కోట అని అర్థం), ఖాప్రా కోడియా గుహలు మరియు బాబాప్యారె గుహలు ఉన్నాయి. దీని యొక్క ప్రవేశ ద్వారం హిందూ మతం 'తోరణ' ను పోలి ఉంటుంది.ఇది అనేక చిన్న బౌద్ధ గుహాలను కలిగి ఉండటం, ప్రాచీన కాలంలో బౌద్ధ క్షేత్రంగా అభివృద్ధి చెందినది. ఇందులో కృత్రిమంగా నిర్మించిన మెట్లతో అనుసంధానించబడిన ఎత్తైన మిద్దె ఒకటి ఉంది.

### 4.4 నాసిక్ గుహలు

ఇవి నాసిక్ నగరానికి (మహారాష్ట్ర) నైరుతి దిక్కున త్రయంబక్ కొండలలో ఉన్నాయి. ఇందులో హీనయాన బౌద్ధంకు అంకితమిచ్చిన 23 గుహలున్నాయి. బుద్ధుని కాలు అడుగుజాడలు, కిరీటం వంటివి ఇక్కడ ఆధ్యాత్మికతను మరింత పెంచాయి.

**5. శిల్ప కళ**

శిల్పకళా చరిత్రకు ఎంతో ప్రోత్సాహన్ని మహాయాన బౌద్ధం అందించింది. మహాయాన బౌద్ధంతోనే బుద్ధుని అవతారమూర్తిగా మలచటం ప్రారంభం అయినది. హీనయానులు బుద్ధుని విగ్రహాన్ని కాక సంజ్ఞలను మాత్రమే పూజిస్తారు. హీనయానులు బుద్ధుని పాదాలు, బోధి వృక్షం, స్వస్తిక్ గుర్తుగల ఖాళీ సింహాసనం, ఛత్రంలను పూజిస్తారు.
బుద్ధుని విగ్రహాలు గాంధార, మధుర మరియు అమరావతి శెలిలో మలచబడినవి. బుద్ధున్ని విగ్రహంగా మలచడం ప్రథమంగా గాంధార శిల్ప కళలో ప్రారంభమైంది.నిలుచున్న బుద్ధ విగ్రహాలు మరియు బోధిసత్వ విగ్రహాలు గాంధార శిల్పకళలో ప్రముఖమైనవి. గాంధార శిల్పకళలో బుద్ధ విగ్రహం గ్రీకు సంప్రదాయాలకు అనుగుణంగా ఉంటుంది. మధుర శిల్పకళారీతిలో కూర్చుని ఉన్న బుద్ధ విగ్రహాలు అధికంగా చెప్పబడినవి. అమరావతి శిల్పకళా శెలిలో బుద్ధుని చుట్టూ పుష్పాలు, లతలతో అలంకరణలు ఉంటాయి.

మౌర్యుల కాలంలో శిల్పకళను అధికంగా వ్యాపారస్థులు, అధికారులు ప్రోత్సహించారు. ఈ శిల్పకళలో ముఖ్యమైనవి యక్ష మరియు యక్షిణి శిల్పాలు. ఈ శిల్పాలు అధికంగా పాట్నా, విదిశ, మదురలలో లభిస్తాయి.

**1. యక్ష శిల్పం - మధుర (UP)**
**2.యక్షిణి శిల్పం - బేస్ నగర్ (మధ్యప్రదేశ్)**
**3. యక్షిణి శిల్పం - దీదార్ గంజ్ (బీహార్)**
**4. ఏనుగు శిల్పం - ధౌలి(ఒడిస్సా)**

**5.1 గాంధార శిల్పకళ**

కుషాణుల కాలంలో గాంధార శిల్పకళారీతి ఆవిర్భవించింది. మధుర శిల్పకళారీతి కుషాణుల యుగంలో తూర్పు భారతప్రాంతంలో ప్రాచుర్యంలోకి వచ్చింది. గాంధార శిల్పకళ వాయువ్య భారత దేశంలో కన్పించిన శిల్పకళ. గ్రీకు భారతీయ, రోమ్ శిల్పకళారీతుల సమ్మేళనమే గాంధీర శిల్పశెలి. కావున దీనిని ఇండో -గ్రీకు శిల్పకళ అంటారు. ఈ శెలిలో బుద్ధుని విగ్రహాలు,

బుద్ధుని జీవితానికి సంబంధించిన ముఖ్య ఘట్టాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఈ శెలిలో మొదటి దశలో గ్రీకు ప్రభావాన్ని, చివరి దశలో రోమన్ ప్రభావాన్ని గమనించవచ్చు. ఇది మహాయాన జౌద్ధమత అభివృద్ధికి పాటుపడినది.

గాంధార శిల్పకళా ముఖ్య లక్షణాలలో ఈ శిల్ప కళ కేవలం బౌద్ధ మతానికి మాత్రమే సంబంధించినది. ఈ శైలిలో విస్తారంగా నల్లరాయి ( Black stone) వినియోగించబడినది . గాంధార శిల్పంలో బుద్ధుని ముఖ్య లక్షణాలలో గ్రీకు ప్రభావం ప్రధానంగా కనిపిస్తుంది. ఈ శైలిలో మలచిన బోధిసత్వుని విగ్రహాలలో ప్రధానమైనది బోధిసత్వమైత్రేయ, బోధిసత్వ అవలోకితేశ్వర, మరియు బోధిసత్వ పద్మపాణి. ఈ శైలిలో ఆధ్యాత్మికత కన్నా శారీరక సౌందర్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఈ శైలిలో బుద్ధుడు పొడవాటి రింగుల జుట్టు, బలమైన మరియు పుష్టిగల కండలు మరియు అందమైన శరీరాకృతి, పెద్ద మడతలతో కూడిన దుస్తులు కలిగిఉంటాడు.



**గాంధార శిల్పంలో ఉన్న బుద్ధుడి**

గాంధార శిల్పాలు బమియన్ (ఆఫ్ఘనిస్తాన్ ) లో నిర్మించిన బుద్ధుని శిల్పాలు ప్రపంచంలోనే అత్యంత పెద్దవి. ఇందులో 175 అడుగుల బుద్ధుని శిల్పం అత్యంత సుప్రసిద్ధమైనది. UNESCO దీనిని ప్రపంచ వారసత్వ కేంద్రంగా గుర్తించింది. 2001లో తాలిబన్లు ఈ శిల్పాలను ధ్వంసం చేశారు. పెషావర్ (పాకిస్తాన్) సమీపంలోని షాజి-కి-ధేరి వద్ద కనిష్కుడు నిర్మించిన స్థూపంలో బుద్ధుడితో పాటు ఇంద్ర మరియు బ్రహ్మ శిల్పాలు బయల్పడ్డాయి.


### 5.2 మధుర శిల్పకళ

మధుర శిల్పకళ కుషాణు యుగంలో తూర్పు భారతదేశంలో దేశీయ రీతులలో వర్థిల్లిన శిల్పకళారీతి. మధురశిల్పకళారీతిలో బుద్ధుని భారతీయత ఉట్టిపడేలా చిత్రీకరించారు. ఇది భారతదేశంలోని గంగా-యమున మైదాన ప్రాంతంలో అభివృద్ధి చెందినది. ఈ శిల్పకళలో ఒక బుద్ధునితోపాటు భారతీయ దేవతలను విగ్రహాలుగా మలచినారు. మధుర కళారీతిలో బ్రాహ్మణ మతదైవమైన శివున్ని లింగ రూపంలోను,అర్థనారీశ్వరుడుగాను, పార్వతీ సమేతుడుగాను మలచడం జరిగినది. స్త్రీ దేవతలను అత్యంత సుందరంగా మలచడం మధుర శిల్పకళారీతిలో

ఒక విశిష్ట అంశం. కళారీతిలో మత అంశాలతో పాటు లౌకిక అంశాలు కూడా చోటు చేసుకున్నాయి.. యక్షిణులు, సాలభంజికలు, నాగినులు ప్రత్యేకతను సంతరించుకున్నవి. మధుర శిల్పకళారీతిలో శిల్పమునకు ఎర్రని ఇసుకరాయిని (Red Sand Stone) విస్తృతంగా వినియోగించారు. దీనిలో బుద్ధునికి శరీర సౌందర్యం కన్నా ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇవ్వడమైనది. మధుర కళారీతిలో మలచబడిన శిల్పాలు పాటలీపుత్రం, సాంచి,సారనాథ్‌లలో ప్రతిష్ఠించడం జరిగినది. శిల్పకళా చరిత్రలో మౌర్య, గుప్తయుగాల మధ్య వారధి వంటిది కుషాణుల శిల్పశైలి.

### 5.3 అమరావతి శిల్పకళ

శాతవాహనుల కాలంలో ప్రారంభమైన ప్రధాన శిల్పశైలి అమరావతి శిల్పశైలి.. దీనికి గల మరిక పేరు ఆంధ్రశైలి. ఇది చాలా అందమైన శిల్పశైలి. ఈ అద్భుతమైన శిల్పాలను చెక్కే బౌద్ధ శిల్పులను 'శైలవధకులు' అనేవారు. ఖరీదైన తెల్లరాయి పలకలపై బుద్ధుని జీవిత ముఖ్య ఘట్టాలు చిత్రించబడ్డాయి- అమరావతి శిల్పం జీవకళ ఉట్టిపడే శిల్ప సాంప్రదాయాలకు చెందినది.



**ఇక్కడ అమరావతి శిల్పం**

అమరావతి శిల్పంలో రెండు దశలు కన్పిస్తాయి - ప్రథమ దశ దేశీయమైన, సాంచి, భిల్సా శిల్పానికి సన్నిహితంగా ఉంటుంది. రెండవ దశ గాంధార శిల్పం వలే ఉంటుంది. ఉదా. నాగార్జున కొండ, రామిరెడ్డిపల్లి, గోలి. అమరావతి శిల్పకళా లక్షణాలతో జాతక కథలు చిత్రించబడినాయి. ఈ కళలో ప్రకృతిలోని అన్ని వస్తువులను చిత్రించినప్పటికీ మానవులకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రకృతి వస్తువులలో లతలు, తీగలు, పుష్పాలు విరివిగా వాడబడినాయి.

మానవులు పొడవైన కాళ్లతో, సన్నటి దేహాలతో నాజూకుగా కన్పిస్తున్నారు. బుద్ధుని చుట్టూ గంధర్వ, యక్షులు నాట్యం చేస్తూ కనబడతారు. మట్టి కడవలతో జలకాలాడుతున్న శిల్పంలో మధురా ప్రభావం కనబడుతుంది. బుద్ధుడు మదించిన ఏనుగును మచ్చిక చేసుకునే శిల్పంలో జీవం ఉట్టిపడుతుంది. ఈ శిల్పకళలో మనోగత భావాలను (ప్రేమ, కోపం, వాత్సల్యం, గర్వం, దయ) చిత్రించడంలో ఆదర్శం.

**అమరావతి శిల్పకళపై అభిప్రాయాలు:**

1. 'అమరావతి శిల్పం భారతీయ శిల్పానికే తలమానికం' - ఫెర్గూసన్
2. 'తన వ్యక్తిత్వానికి, దేశీయతకు భంగం రాకుండా ఆంధ్ర శిల్పి గాంధార శిల్ప సాంప్రదాయాలను అమరావతిలో జీర్ణింప చేసాడు'- మార్షల్
3. 'అమరావతి శిల్పంలోని శిల్పాలు భారతీయ శిల్పశైలులన్నింటిలో అత్యంత సుందరమైనవి' - కుమారస్వామి

### 5.4 సారనాథ్ శిల్పకళ

గుప్తుల కాలంలో సారనాథ్ శిల్పకళ అనే నూతన బౌద్ధ శిల్పకళా శైలి ప్రారంభమైనది. కాశీ సమీపంలోని సారనాథ్ కేంద్రంగా ఈ శైలి లో అభివృద్ధి చెందినది. గౌతమ బుద్ధుని 'ధర్మచక్ర పరివర్తన ముద్ర'లో చూపించే శిల్పాలు సారనాథ్ శైలిలో ప్రముఖ్యమైనవి. బీహార్‌లోని సుల్తాన్ గంజ్‌లో లభించిన ఏడున్నర అడుగుల ఎత్తున్న రాగి బుద్ధుని శిల్పం గుప్తుల కాలానికి చెందినది. ప్రస్తుతం ఇది ఇంగ్లాండులోని బర్మింగ్‌హోం మ్యూజియంలో ఉంది. గుప్తులు అనేక బౌద్ధ గుహాలయాలను నిర్మించారు. వీటిలో విహారాలు మరియు చైత్యాలున్నాయి. అజంతాలోని 30 బౌద్ధ గుహాలయాల్లో కొన్నింటిని గుప్తులు నిర్మించారు. దీనితో పాటుగా మధ్యప్రదేశ్‌లోని బాగ్‌లో 9 బౌద్ధ గుహాలయాలు కూడా వీరు నిర్మించినవే.

### 5.5 అజంతా శిల్పకళ

అజంతా ఔరంగాబాద్ జిల్లా (మహారాష్ట్ర)లో సహ్యాద్రి పర్వత శ్రేణుల్లోని అటవీ ప్రాంతంలో ఉంటుంది. బౌద్ధమతానికి సంబంధించిన వాస్తు శిల్పం (Architecture) శిల్పం(Sculpture) మరియు చిత్రలేఖనం (painting) యొక్క అద్భుతమైన సమాహారము ఇక్కడ దర్శనమిస్తుంది. భారతదేశంలో UNESCO గుర్తించిన తొలి ప్రపంచ వారసత్వ కేంద్రమిది. అజంతాలోని సహ్యాద్రి పర్వతాల్లో 30 బౌద్ధ గుహాలయాలు నిర్మించబడ్డాయి. ఇందులో విహారాలు మరియు చైత్యాలున్నాయి. ఈ గుహాలయాలు ఏకాలంలో, ఏ రాజుల ఆదరణలో

నిర్మించబడ్డాయో తెలియడం లేదు. అయితే ఇక్కడ లభించిన శాసనాల ద్వారా అజంతా గుహాలయాలు క్రీ.పూ. 2వ శతాబ్దము నుండి క్రీ.శ 8వ శతాబ్దము మధ్యలో నిర్మించబడ్డాయని తెలియుచున్నది. ఈ వెయ్యేళ్ళ కాలంలో ఈ ప్రాంతాన్ని పాలించిన అనేక వంశాలు ఈ గుహాలయ నిర్మాణములో పాల్గొని ఉండవచ్చు. శాతవాహనులు, అభిరులు, వాకాటకులు, గుప్తులు మరియు బాదామి చాళుక్యులు అజంతా నిర్మాణాలను చేపట్టి ఉండవచ్చు.

పాళి భాషలో వ్రాయబడిన జాతకాల నుండి బుద్ధుని మరియు బోధిసత్వుల కథలను స్వీకరించి, వాటిని చిత్రాలు గీసి మరియు శిల్పాల రూపములో చెక్కి, గుహాలయ గోడలను మరియు పై కప్పులను అలంకరించారు. బుద్ధుని జీవితములోని ప్రధాన ఘట్టాలతో పాటు బోధిసత్వులైన వజ్రపాణి, పద్మపాణి చిత్రాలు అందంగా చిత్రీకరించారు. ఈ గుహల్లో మహాపరినిర్యాణం(మరణిస్తున్న) బుద్ధుని శిల్పము సుప్రసిద్ధమైనది. క్రీ.శ. 8వ శతాబ్దములో బౌద్ధము క్షీణించడముతో ఈ గుహలు అజ్ఞాతంలోకి వెళ్లాయి. 1819 లో జాన్స్మిత్ అనే ఆంగ్లేయుడు ఈ గుహలను కనుగొన్నాడు.

## 6. చిత్రకళ Painting

### 6.1 అజంతా చిత్రకళ (AJantha Painting)

గుహల యొక్క గోడలపై కుడ్య మరియు ఫ్రెస్కో చిత్రాలు వేయడం జరిగింది. ఇందులోని చిత్రలేఖనం చేసేటప్పుడు3 స్థాయిలలో పొరలను తయారు చేసారు.

మొదటి పొర- మొదటి శిల యొక్క ముతక ఉపరితలంపై బియ్యపు పొట్టు, ఆవు పేడతో కలిపిన ఒండ్రుమట్టి లేపనాన్ని పూస్తారు.

రెండవ పొర- మొదటి పొరపై సున్నపురాయితో కూడిన మిశ్రమాన్ని పూసి మందంగా తయారు చేస్తారు.

మూడవ పొర - చిత్రించిన చిత్రాలకు రంగులు వేసి అలంకరించే వరకు ఉపరితలాన్ని తేమతో తడిగా ఉంచేవారు. చివరగా చిత్రాల యొక్క అంచులను ఎరుపురంగు గీతలతో గీసి,

వాటి లోపల ఇతర రంగులను వినియోగించేవారు. అజంతా గుహలు కొండ ప్రాంతాల్లో ఉండటం వలన అక్కడ నీలిరంగు లభించలేదు. కనుక అజంతా చిత్రాలలో నీలిరంగు ఉపయోగించలేదు.

**6.2 అజంతా చిత్రకళ లక్షణాలు:**

1. చేతిముద్రల ద్వారా భావోద్వేగాలు వ్యక్తీకరించుట
2. ప్రతి యొక్క జడ వేసుకునే రీతి బిన్నంగా ఉండుట.
3. జంతువులు మరియు పక్షులలో సైతం భావోద్వేగాలు చూపించబడ్డాయి.
4. ఈ చిత్రాలన్ని తడిప్లాస్టర్‌పై వేయబడిన' ఫ్రెస్కో' చిత్రాలు. ఫ్రెస్కో-గోడపైన, రాళ్ళపైన డెరెక్ట్‌గా చేసిన చిత్రాలు.
5. తంపేరా రీతి వాడటం జరిగింది.
6. ఈ చిత్రాలను జాతక కథలలో పేర్కొన్న బోదిసత్వుని ఆధారంగా వేయడం జరిగింది .

**అజంతా గుహాలయాల్లో లభించిన ప్రసిద్ధ చిత్రాలు**

1. రాజకుమారి మరణ దృశ్యం(ముఖ్యమైనది)
2. ఆకాశంలో ఎగురుతున్న అప్సరసలు
3. బోధిస్తున్న బౌద్ధ చిత్రాలు

**అజంతా గుహలలో వజ్రయాన బౌద్ధులకు చెందిన చిత్రాలు**

1. తార
2. మహామయూరి
3. అక్షోభ్య

16 వ నెంబర్ గుహాలోని అత్యంత సుందరమైన చిత్రాలు

1. నందుని సన్యాస స్వీకారం
2. సుజాత పాయసాన్నివ్వడం
3.రాకుమారి మరణ దృశ్యం

17 వ గుహాలో 'శ్రావస్థి చమత్కార్ ' (1000 రకాలు బుద్ధుడు) లోని చిత్రాలు

1. గౌతముని జనన, మరణ దృశ్యాలు (భాతక కథలు)
2. తల్లి -బిడ్డ చిత్రం

### 6.3 బాగ్ గుహలు చిత్రకళ

మధ్యప్రదేశ్‌లోని బాగ్ నదీతీరంలో ఉన్నాయి. దీనిలో 9 బౌద్ధమత గుహాలయాలను క్రీ.శ. 6 శతాబ్ధంలో నిర్మించారు. ఈ గుహలు అజంతా గుహలను బాగ్ గుహాలయాలలోని చిత్రాలన్ని అజంత చిత్రాలకు సమాన లక్షణాలను కలిగి ఉన్నాయి.

## 7 బౌద్ధ సాహిత్యం (Buddhist Literature)

బౌద్ధ మతము ప్రజల భాషలో (ప్రాకృతము) ప్రచారము చేయుట వలన ప్రజలలో విద్యా సక్తి పెరిగి విద్యా వ్యాప్తికి దోహదం చేసింది. ఇట్లు గురుకులములు మరుగునపడి నలందా, విక్రమశిల, ఉద్ధాంతపురి మొదలగు బౌద్ధ విశ్వవిద్యాలయములు భాషాభివృద్ధికి కృషి చేసినవి. బౌద్ధ సాహిత్యం పాళి, సంస్కృత భాషలలో ఎక్కువగా కనబడినది.

### 7.1 త్రిపీటికలు (Three baskets)

త్రిపీటికలు అనగా బోర్లించిన మూడు గంపలు. సుత్తపీటిక, వినయపీటిక, అభిదమ్మ పీటిక అనునవి త్రిపీటికాలుగా పిలవబడ్డాయి. ఇవి హీనయాన బౌద్ధానికి ముఖ్యమైనవి, మరియు పాళి భాషలో వ్రాయబడినవి. సంస్కృత భాషలో గ్రంథ రచనలు గావించిన తొలి మహాయాన బౌద్ధ పండితుడు అశ్వఘోషుడు. త్రిపీటికాలపై వ్యాఖ్యానములు వ్రాసిన ప్రముఖ బౌద్ధ సన్యాసి బుద్ధఘోషుడు.

**7.1.1సుత్తపీటక** - దీనిని సంకలనం చేసినది ఆనందుడు. ఇది త్రిపీటికాలలో ముఖ్యమైనది, పెద్దది. బుద్ధుని ఉపదేశాలు, బోధనలు, తాత్విక విచారాలను వివరిస్తుంది. సుత్తపీటికను 5 విభాగాలుగా విభజించారు. వీటిని 'నికయలు' అంటారు. అవి

a) దిఘనికయ : ఆర్య సూత్రాలు, అష్టాంగ మార్గాలు కనిపిస్తాయి. బుద్ధఘోషుడు దిఘనికయపై వ్రాసిన వాఖ్యానం- 'సుమంగళ విలాసిని'

b) అంగత్తర నికయ : ఇది మహాజన పదాల గురించి పేర్కొంది.

c) మజ్జిమ నికయ : బుద్ధునికి జైనులు మరియు అజీవకులతో గల సంబంధాలను వివరిస్తుంది.

e) సంయుక్త నికయ :

**7.1.2 వినయ పీటక**

దీనిని సంకలనం చేసినది ఉపాలి. దీనిలో బౌద్ధిమతం యొక్క ప్రవర్తన నియమావళి (code of Conduct) మరియు నిబంధనలు, మార్గదర్శక సూత్రాలు గూర్చి పేర్కొనడం జరిగినది. దీనిలో అజాత శత్రువు తన తండ్రియైన బింబిసారుని చంపి సింహాసనం అధిష్ఠించినట్లు ఉన్నది. దీనిలో గల ముఖ్యమైన భాగములు సుత్తవిభాంగా (ప్రతిమొక్క) ఖండక మరియు పరివార.

7. 1. 3. **అభిదమ్మ పీటక**

దీనిని సంకలనం చేసినది మొగ్గలిపుత్తతిస్స. ఇది బౌద్ధ తత్వాన్ని వివరించును. (ప్రవచనములు మరియు బోధనలు). ఇది పైరెండు పీటకల వేదాంత సారము. ఈ పీటికలోని వాదోప వాదాలతో రూపొందించబడిన గ్రంథం 'కథావత్తు'.

7. 1.4 **ఇతర హీనయాన గ్రంథాలు :**

a)మిళింద పన్హా(2 B.C) : మీనాండర్( బాక్ట్రియన్ రాజు) కు మరియు అతని ఆస్థానములో ఉన్న 'నాగసేనుడి'కి మధ్య జరిగిన ప్రశ్నలు, జవాబులు మిళింద పన్హాగా రూపొందింది.
b) దివ్యవదన - టిబెట్ గ్రంథం.

**c) శ్రీలంక ప్రాంతపు గ్రంథాలు :**

1. దీప వంశ - 350 AD
2. మహావంశ - దీప వంశయొక్క కొనసాగింపు
3. వంశతప్రకాసిని - మహావంశంపై వాఖ్యానం
4. కుల వంశ

7.2 **జాతక కథలు** (Jataka Tales).
ఇవి మహాయాన బౌద్ధులచే రచింపబడిన గ్రంథములు. ఇవి బుద్ధుని పూర్వజన్మ వృత్తాంతాన్ని వివరించును. ఇవి బుద్ధుడు ఉన్నత జన్మ పొందటం కోసం అనేక సార్లు జన్మించడాన్ని తెలియచేస్తాయి. సుత్తపీటక చివరి భాగమైన బుద్ధక నికయలో 547 జాతక కథలు ఉన్నాయి. వీటిలోని అధిక భాగం నీతి కథలన్నింటిలో బోధిసత్వుడు కథానాయకుడుగా ఉంటాడు.

**8. బౌద్ధమత ప్రచారకులు**

**8.1 ఆచార్య నాగర్జున**
ఈయన ఆంధ్రప్రాతంలోని 'వేదలి' గ్రామంలో జన్మించాడు. ఈయన శాతవాహన రాజైన యజ్ఞశ్రీ శాతకర్ణికి సమకాలికుడు. ఆచార్య నాగార్జునుడికి ఇండియన్ ఐన్‌స్టీన్, తథాగతుడు (రెండవ బుద్ధుడు), ఇండియన్ మార్టిన్ లూథర్ అనే బిరుదులు కలవు. ఈయన సంస్కృతంలో 24 గ్రంథాలు రచించిన గొప్పమేధావి. వాటితో ముఖ్యమైనవి -

**8.11. లలిత విస్తారః**
ఇది బుద్ధుని చరిత్ర, జీవిత విశేషాలను తెలుపును. దీనిని 'మహాయాన బౌద్ధానికి బెబిల్'గా అభివర్ణిస్తున్నారు. ఇది బుద్ధుడిని 'నారాయణ మహపురష్'గా అభివర్ణించింది.

**8.1.2 కరాండ వ్యూహ :** ఇది అవలోకితేశ్వర, బోధి సత్వుల గురించి తెలుపును

**8.1.3.సభావతీ వ్యూహ :** అమితాభ (బౌద్ధమత స్వర్గానికి అధిపతి) గురించి తెలుపుతుంది.

**8.14. సుధర్మ పుండరీక :** మహాయాన బౌద్ధ తత్వం గురించి తెలుపుతుంది.
పై గ్రంథాలే కాక ఆచార్య నాగార్జునుడు 1.సుహృల్లేఖ, 2.రసరత్నాకర, 3, ప్రజ్ఞాపారమిత శాస్త్రి (ఇది మహాయాన బౌద్ధానికి ప్రమాణికం) 4. మాధ్యమికకారిక 5. ఆరోగ్యమంజరి మొదలగు గ్రంథాలను రచించెను.

**8.2 బుద్ధ ఘోషుడు (5.A.D)**

హీనయాన మత శాఖకు చెందనవాడు బుద్ధఘోషుడు. విసుమగ్గ (The path of Purification) అనే గ్రంథాన్ని రచించినాడు. క్రీ.శ. 5వ శతాబ్దం నాటికి హీనయానం అంతరించే స్థాయికి చేరుకుంది. ఆ సమయంలో బుద్ధఘోషుడు శ్రీలంక, బర్మా వెళ్లి హీనయానంకు సంబంధించిన రచనలను తీసుకువచ్చి, భారత్‌లో హీనయానం సంస్కరించినాడు. **ఈయన వ్రాసిన ముఖ్యాంశాలు**

1. సామంత ప్రసాదిక - వినయ పీటకపై వ్యాఖ్యానం
2. కథావత్తు ప్రకరణ - అభిదమ్మ పీటకపై వ్యాఖ్యానం
3. సుత్తపీటక - సుత్త పీటకలో 5 నికయలపై వ్రాసిన వ్యాఖ్యానాలు

బుద్ధఘోషుడు నికయలు మీద వ్యాఖ్యానాలు రచించెను -అవి

1. దిఘు నికయ మీద సుమంగళ విలాసిని
2. మజ్జిమ నికయ మీద పాపంచ సుదామి
3. అంగుత్తర నికయ మీద మనోరథ పురాణి
4. సంయుక్త నికయపైన సారథ ఏకాసిని
5. ఖుద్ధక నికయపైన పరముద్దర జ్యోతిక అనే వ్యాఖ్యానాలు రచించెను

### 8.3 అశ్వఘోషుడు

అశ్వఘోషున్ని చరిత్రకారులు Indian Milton గా అభివర్ణించారు. ఈయన సంస్కృతంలో వ్రాసిన ముఖ్యమైన గ్రంథాలు

1. బుద్ధ చరిత
2. సౌందర నందనం
3. సౌరిపుత్ర ప్రకరణం

### 8. 4 భావ వివేకుడు(క్రీ.శ. 6వ శతాబ్ధము)

ఇతను మహాయన పండితుడు. ఆచార్య నాగార్జున యొక్క మాధ్యమిక వాద తత్వాన్ని అనుసరించాడు. ఇతను స్వతంత్ర మాద్యమిక వాదము' అనే నూతన తత్వాన్ని ప్రారంభించాడు. 1. తర్క జ్వాల,2 ప్రజ్ఞప్రదీప, 3, కరతలరత్న అనే గ్రంథాలను సంస్కృతంలో రచించెను.

### 8.5 బుద్ధిపాలితుడు(క్రీ.శ. 5-6 వ శతాబ్ధాలు)

ఈయన మహాయాన పండితుడు. ఇతడు కూడ ఆచార్య నాగార్జునుని యొక్క మాద్యమిక వాదాన్ని అనుసరించారు. ప్రసాంగిక మాద్యమిక వాదము అనే కొత్త తత్వాన్ని భోదించాడు. సంస్కృతంలో 'మాధ్యమిక వృత్తి' అనే గ్రంథాన్ని రచించాడు.

### 8.6 మైత్రేయనాధుడు

మహాయాన మతంలో యోగాకార లేదా విజ్ఞానవాద అనే తత్వాన్ని భోదించాడు. లంకావరతార అనే గ్రంధాన్ని సంస్కృతంలో రచించాడు.

### 8.7 దిగ్నాగుడు (క్రీ.శ 5వ శతాబ్ధము)

తమిళనాడులోని కంచి ఈయన యొక్క జన్మస్థలం. హుయాన్‌త్సాంగ్ ప్రకారం ఈయన ఆంధ్రలోని వెంగీ విహారంలో జీవించాడు. ఈయన మహాయానములోని యోగాకార వాదాన్ని అనుసరించాడు. తర్క శాస్త్ర (logic) పితామహుడని పిలువబడ్డాడు. ఈయన సంస్కృతంలో అనేక గ్రంథాలు రచించాడు. 'ప్రమాణ సముచ్ఛయ', 'న్యాయప్రవేశ', 'అలంబన పరీక్ష', 'హేముచక్రధమరు' వాటిలో మొదలెనవి ముఖ్యమైనవి .

### 8.8 ధర్మకీర్తి (క్రీ.శ. 7-8 వ శతాబ్ధాలు)

ఇతను ఆంధ్రా ప్రాంతానికి చెందిన మహాయాన బౌద్ధమతస్తుడు. నలంద విశ్వవిద్యాలయానికి అధిపతిగా పనిచేసాడు. ధర్మకీర్తిని పండితులు "Kyant of India" అని పిలుస్తారు. (ఇమ్మాన్యుయల్ క్యాంట్ జర్మనీకి చెందిన తత్వవేత్త)

## 9. సారాంశము

ఉత్తమ జీవన విధానానికి, ఉన్నతమైన నైతిక ప్రవర్తననకు బౌద్ధ మతము విశేష ప్రాధాన్యతను కల్పించుటవలన భారతీయ జీవన విధానంలో మార్పులు వచ్చాయి. బౌద్ధ సంఘాల వలే, తదనంతర కాలంలో హిందూ మతంలోని పలు శాఖల వారు తమ మఠాలను స్థాపించడం జరిగినది. సర్వమానవ సౌభ్రాతృత్వం, కులవ్యవస్థలో మార్పులకు ఎంతో కృషి చేసినది. భారతదేశంలో ప్రాచీన కాలంలో నలంద, విక్రమశిల, జగద్ధల వంటి విశ్వవిద్యాలయాలు విద్యావ్యాప్తికి ఎంతగానో దోహదపడుటకు కారణం బౌద్ధమతం. వైద్యశాస్త్రం, రసవాదం, తర్కశాస్త్రం వంటి శాస్త్రాల అభివృద్ధికి బౌద్ధపండితులు ఎంతగానో కృషిచేశారు.
**ఉదా:** భారత తర్కశాస్త్ర పితా మహుడు దిగ్నాగుడు. బౌద్ధ జన్మస్థానంగా భారతదేశం ఆసియా దేశాలలో గురుపీఠం ఆక్రమించింది.

## 10. మాదిరి ప్రశ్నలు

### 1. వ్యాసరూప ప్రశ్నలు

1. బౌద్ధమతం వాస్తు నిర్మాణంలోభారతదేశ సంస్కృతికి చేసిన సేవను వివరించండి.
2. బౌద్ధమతం సాహిత్యం, శిల్ప, చిత్రలేఖనంలో భారత దేశ సంస్కృతికి చేసిన సేవను తెలుపుము.
3. బౌద్ధమత ప్రచారకుల గురించి వివరంగా వ్రాయండి.

### సంక్షిప్త ప్రశ్నలు

1. గుహాలయాలు (Rock cave Temples)
2. దిగ్నాగుడు
3. చైత్యం
4. అజంతా గుహలు

## 11 . ఉపయుక్త గ్రంధాలు


1. Basham, A.L. - The Wonder that was India
2. Jha, D. N. - History India ; An Introductiory Outline
3. Sharma, R.S. - Ancient India
4. Thapar, Romila. - History of India


Dr.K శ్రావణ్ కుమార్

**ఖండం : 5**

**పాఠము: 4**

# పురాణ కాలము - దేవాలయ వాస్తు నిర్మాణ అభివృద్ధి

**విషయ సూచిక**


1. లక్ష్యం

2. పరిచయం

3. దేవాలయ నిర్మాణ క్రమము

4. దేవాలయ వాస్తు నిర్మాణ అభివృద్ధి

4.1. మొదటిదశ

4.2 . రెండవ దశ

4.3 . మూడవ దశ

4.4 . నాల్గవ దశ

4.5. ఐదవ దశ

5. వాస్తు నిర్మాణ రీతులు - పట్టిక

5.1 హిందూ దేవాలయాలు

5.1.1 గర్భగుడి

5.1.2 అంతరాళం

5.1.3 మండపం

5.1.4 శిఖరం

5.1.5 విమానము

5.2 నగర శైలి

5.1.1. ఒరిస్సారీతి

5.1.2.ఖజురహో రీతి

5.2.2.1 కైలాసనాథ దేవాలయాలు

5.2.2.2 ఎలిఫెంటా దేవాలయాలు

5.2.2.2.3 సోలంకి దేవాలయాలు

5.3. ద్రవిడ శైలి

5.3.1. మహేంద్ర రీతి

5.3.2 నరసింహ రీతి

5.3.3 రాజసింహ శైలి

5.3.4 నందివర్మ రీతి

5.4 నాయక శైలి

5.5 చోళుల శైలి

5.6 వేసర శైలి

5.7 విజయనగర శైలి

5.8 హోయసాల శైలి

5.9 పాల మరియు సేనశైలి

6. పురాణ అస్తికత్వము

7. సారాంశము

8. మాదిరిప్రశ్నలు

9. ఉపయుక్త గ్రంథాలు

**1. లక్ష్యం :**


- దేవాలయ భావన, అభివృద్ధి తెలుసుకొనుట
- దేవాలయ వాస్తు నిర్మాణ రీతులు తెలుసుకొనుట

**2. పరిచయము**

క్రీ.పూ. 3 వ శతాబ్దంలో ఉత్తర భారత దేశం మౌర్యుల పాలనలో, దక్షిణ భారత దేశం దక్కన్ ప్రాంతం శాతవాహనుల పాలనలో ఉండేది. ఈ కాలంలో ఆలయ నిర్మాణములో తొలి మెట్టు ప్రారంభమైనది. వీరిద్దరు బౌద్ధమత ఆరాధకులు కావడంతో సముద్ర తీరంలోని కొండలను తొలచి బౌద్ధ చెత్యాలుగా, విహారాలుగా తీర్చిదిద్దినారు. ఇవే భవిష్యత్తులో హిందూ ఆలయ నిర్మాణ శైలికి, కౌశల్యానికి స్ఫూర్తినిచ్చాయి. ముఖ్యంగా సహ్యాద్రి పర్వత శిఖరాలను తొలిచి చెత్యాలు, విహారాలు నిర్మాణాలు చేపట్టారు. ప్రారంభంలో ఆలయ నిర్మాణ శైలి, శిల్పకళా నైపుణ్యం వైవిధ్యభరితంగా ఉండేది.

**3. దేవాలయ నిర్మాణాలు**

భారతదేశంలో క్రీ.శ. 6 వ శతాబ్దం నుండి దేవాలయాల అభివృద్ధి జరిగి అధునిక దేవాలయ శైలితో నిర్మించారు. దేవాలయ నిర్మాణ పద్ధతి ఈ క్రింది విధంగా అభివృద్ధి చెందినది.




**ఐదవ దశ ముఖ ద్వారము గోపురము** ఆకారంలో

దేవాలయము నిర్మించబడిన ప్రాంతం ఆధారంగా భారత దేశం మొత్తంలో ఒకే విధమైన లక్షణాలు కనిపిస్తున్నప్పటికి వీటి ఆధారాలను బట్టి రెండు వర్గాలుగా విభజించారు.

1. ఇండో- ఆర్యన్ శైలి (లేక) ఉత్తర భారత శైలి
2. ద్రవిడ శైలి (లేక) దక్షిణ దేశ శైలి

ఇండో ఆర్యన్‌శైలి దీర్ఘ చతురస్రాకారంగా ఉంటూ దేవాలయ పైకప్పు భాగము గుండ్రని శిఖరముతో ఉంటుంది. ద్రవిడశైలి నిర్మాణంలో దీర్ఘచతురస్రం ఉండి, పిరమిడ్ శిఖరం ఉంటుంది.

## 4. దేవాలయ వాస్తు నిర్మాణ అభివృద్ధి

గుప్తుల కాలంలో దేవాలయ గర్భగుడి చతురస్రాకారంగా, స్తంభాలతో ఉన్న, కప్పుతో నిర్మించబడింది. దేవాలయ పై భాగము చదునుగా ప్రారంభమై శిఖరముగా చేరుకున్నది. ఈ మార్పును 5 దశలలో చూడవచ్చు ..

### 4.1 మొదటి దశ

ఈ దశలోని దేవాలయ లక్షణాలు:

-దేవాలయాల పై కప్పు చదునుగా సమాంతరంగా (Flat roof)

-దేవాలయాలు చతురస్రాకారంగా నిర్మించబడినవి.

-వరండా పైభాగము స్తంభాలపై ఆధారపడి వుంటుంది.

- మొత్తం దేవాలయ నిర్మాణ భాగము చిన్న వేదికపై నిర్మించబడి వుంటుంది.

Ex: సాంచిలోని నెం: 17 వ దేవాలయాలు

### 4.2 రెండవ దశ

-ఈదశలో అంతకు పూర్వ లక్షణాలను కొనసాగిస్తునే దేవాలయ నిర్మాణం కొత్త మార్పులతో అభివృద్ధి చెందినది.

- చిన్నవిగా ఉన్న వేదికలు ఎత్తైన వేదికలుగా మారినవి

- రెండవ అంతస్థుల దేవాలయాలు కనిపించాయి

- మరొక ప్రధాన మైన మార్పు గర్భగుడి చుట్టూ ప్రదక్షిణకు అనుకూలంగా మార్గము నిర్మించబడినది.

**ఉదా: మధ్యప్రదేశ్‌లోని నాచనకు తార లోనిది**

### 4.3 మూడవదశ :

ఈ దశలో వచ్చిన ముఖ్యమైన మార్పు శిఖర గోపురాలు అంతకు ముందు చదునుగా ఉండగా ఇప్పుడు  శిఖర గోపురాలు చతురస్రాకారంగా  చిన్నవిగా ఉన్నాయి. వీటిని 'పంచాయత శైలి' అంటారు. ఈ పంచాయత శైలిలో ప్రధానంగా దేవునితో పాటు నాలుగు వైపులా నాలుగు ఇతర సహాయు దేవుడి విగ్రహాలు కూడా ఉండేవి. ప్రధానంగా ఉన్న గర్భగుడి అంతరాళము, మండపాలతో దీర్ఘచతురస్రంగా నిర్మించబడి ఉన్నది.  సహాయ విగ్రహాలు ఒకదానికి ఎదురుగా వేరొక విగ్రహాలు శిలువ ఆకారంలో దేవాలయాలు నిర్మించబడినవి.

**ఉదా:** ఉత్తర ప్రదేశ్‌లోని డియోగర్ ప్రాంతములోని దశావతార దేవాలయము. కర్నాటక ఐహోలు ప్రాంతంలోని దుర్గ దేవాలయాలు.

**4.4 నాల్గవ దశ:**

ఈ దశలోని ముఖ్యమార్పు కేవలం మూల విరాట్టు ఉన్న గర్భ గృహము మరింత దీర్ఘ చతురస్రాకారంగా మారినది. మిగిలిన లక్షణాలన్నీ అంతకు ముందు నుండి వస్తున్నవే.

ఉదా: మహారాష్ట్రలోని తీర దేవాలయము

**4.5. ఐదవ దశ**

ఈ దశలో దేవాలయములు గుండ్రని ఆకారంతో నిర్మించబడినవి. మిగిలిన దేవాలయ లక్షణాలు ఇక్కడ కూడ కొనసాగినదివి.

ఉదా: రాజగృహలోని మనివార్ మఠ దేవాలయము

**5 భారత దేశంలోని దేవాలయ వాస్తు నిర్మాణంలోని శెలి రీతులు**

**వాస్తు నిర్మాణ శెలి రీతులు**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| నాగర శైలి | ద్రవిడ శైలి | నాయక శైలి | వేసర శైలి | హోయసాల శైలి | విజయనగర శైలి | పాల & సేన శైలి |

**5.1 హిందూ దేవాలయము**

హిందూ దేవాలయము ప్రధానంగా ఈ క్రింది విధంగా ఉంటుంది.

**5.1.1 గర్భగుడి :**

గది చిన్నదిగా ఉంటుంది. సాధారణంగా క్యూబిక్ ఆకారంలో ఉంటుంది. దీనిలో ప్రధానంగా మూలవిరాట్టు ఉంటుంది.

**5.1.2. అంతరాళం**

గర్భగుడి ఆనుకుని ఉన్న మరొక గది అంతరాళం - ఇందులో ప్రధానంగా మూలవిరాట్టు పూజ కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

**5.1.3. మండపము :**

దేవాలయంలోని ముఖ్యభాగం మండపము. ఈ మండపం ప్రధానంగా దేవాలయానికి వచ్చే పెద్దసంఖ్యలో భక్తులు ఉండటానికి వీలుండే గది,

**5.1.4 శిఖరం:**

ఇది ఎత్తైన పర్వత ఆకారంలో ఉంటుంది. పిరమిడ్ ఆకారంలోను మరియు గుండ్రని ఆకారంలోను ఉంటాయి.

**5.1.5. విమానము:**

గర్భగుడిలోని మూలవిరాట్టు యొక్క ప్రతిరూపము శిఖరంలో చేర్చబడి వుంటుంది.

**5.2 నాగరశైలి వాస్తు నిర్మాణము :**

క్రీ.శ. 5వ శతాబ్దము నుండి ఉత్తర భారతదేశంలో అభివృద్ధి చెందింది. ప్రత్యేక దేవాలయ నిర్మాణమును 'నగరశైలి వాస్తు' అంటారు. నగర శైలి పశ్చిమ, మధ్య, తూర్పు ఉపరీతులు వేర్వారుగా ఉన్నాయి. నగరశైలి వాస్తు లక్షణాలు.

- ప్రధాన విగ్రహానికి ఎదుటగా విశాల మండపం ఉంటుంది.
- గర్భగృహం బయట గంగా, యమున బొమ్మలు మలచబడి ఉంటాయి.
- దేవాలయ పరిసర ప్రాంతంలో నీటి కాలువలు కాని, రిజర్వాయర్లు కానీ సాధారణంగా ఉండవు.
- ఈ దేవాలయాలు ఎత్తైన వేదికపై నిర్మించబడి ఉంటాయి
- వరండా కప్పు స్తంభాలతో నిర్మించబడి ఉంటుంది.

నగరశైలి దేవాలయ వాస్తు నిర్మాణంలో మూడు ఉపరీతులు ఉన్నాయి.

**a) ఒరిస్సా శైలి b) ఖజురహోశైలి c) సోలంకి శైలి**

5.2.1.

**a) ఒరిస్సా వాస్తు రీతి :**

ఈ వాస్తుశైలి కళింగ సామ్రాజ్యంలో అభివృద్ధి చెందినది. ఈ శైలి లక్షణాలు:

-దేవాలయ బయట గోడలు ఖరీదైన అలంకారముతో, లోపల వైపు గోడలు మామూలుగా వుంటాయి.

-ప్రధాన ద్వారమునకు స్తంభాలు అవసరం లేకుండా ఇనుప దిమ్మలు ఏర్పరచబడి వుంటాయి.

-ఒరిస్సా వాస్తు శైలిలో శిఖరమును రేఖాడ్యూయెల్ అని అంటారు. ఈ శిఖరము పొడవుగా, వంకర ఆకారములో ఉంటాయి.

-ఈ మండపాన్ని జగ మోహనం అని అంటారు.

-దేవాలయాల చుట్టూ రక్షణ ప్రాకారం నిర్మించబడి ఉంటుంది.

ఉదా: కోణార్కలోని సూర్యదేవాలయం, పూరిలోని జగన్నాద దేవాలయం

**కోణార్క్ సూర్యదేవాలయం, పుణెలోని జగన్నాథ ఆలయం బొమ్మలు ఇక్కడ ఉండాలి.**

5.2.2

**b) ఖజురహో రీతి**

మధ్య భారతదేశంలో చెందేల పాలకులు అభివృద్ధిచేసినది. దీనిని ఖజురహో వాస్తు శైలి లేక చెందేల శైలి అని అంటారు. దీని ముఖ్య లక్షణాలు.

- దేవాలయము బయట, లోపలి గోడలు ఖరీదైన ఆకృతులతో వున్నాయి..

-దేవాలయాలన్ని ఇసుకరాయితో నిర్మించబడినాయి.

-ఈ దేవాలయాలలో ప్రధానంగా మూడు భాగాలుగా ఉంటాయి.
గర్భగృహం, మండపం, అర్ధ మండపం . కొన్ని దేవాలయాలలో గర్భగుడికి మండపానికి మధ్య అంతరాళం వుంటుంది.
-ఈ దేవాలయాలు సాధారణంగా ఉత్తర వైపు కాని తూర్పు ముఖంలో కాని ఉంటాయి.

-ఈ దేవాలయాలన్నీ ఎత్తైన వేదికలపై నిర్మించబడి వూంటాయి.

**ఉదా:** మహా దేవాలయం, లక్ష్మణ దేవాలయం (ఖజురహో)

### 5.2.2.1 కైలాసనాథ దేవాలయాలు

రాష్ట్రకూట రాజు మొదటి కృష్ణుడు క్రీ.శ. 8.వ శతాబ్ధంలో ఈ దేవాలయ నిర్మాణం చేసాడు. ఈ దేవాలయ నిర్మాణం గుహాలయాల భావన నుండి మార్పు చేసినది . మొదటి కృష్ణుడు కొండను ఒక గుహగా మలచి బౌద్ధ దేవాలయాలను నిర్మించే పద్ధతితో తృప్తిచెందక, కొండముందు భాగాన్ని , విశాలంగా చెక్కి గర్భగుడి, స్తంభాలు, విశాలమైన ద్వారము, మూలవిరాట్ పరిసర ప్రాంతాలలో ఇతర దేవుడి విగ్రహాలతో దేవాలయ నిర్మాణం చేపట్టినాడు. కైలాసనాధ్ దేవాలయ విస్తీర్ణము పార్ధినియన్ (గ్రీకు దేవాలయాలు) దేవాలయముతో సమానంగా ఉన్నది. ఈ దేవాలయ శిల్ప చాతుర్యము భారతదేశ కళా రంగంలో ఒక మచ్చుతునక.



### 5.2.2.2 ఎలిఫెంటా దేవాలయము

గుహాలయ నిర్మాణంలో అధునాతనమైనది ఎలిఫెంటా గుహాలయము. ఈ దేవాలయాలు ఎల్లోరా దేవాలయ శైలిలో నిర్మించబడినవి . ఇక్కడ నిర్మించబడిన శివుని మూడు తలలతో త్రిమూర్తి, చెక్కబడిన విగ్రహం చాలా గొప్పది. ఇవి పశ్చిమ భారత దేశంలో విలసినవి . ఈ దేవాలయాలు స్తంభాలతో, పైకప్పు సాధారణ చదునైన భాగంగా, ద్వారాలు పురాణగాథలను తెలిపే శిల్పాలతో చిన్న చిన్న దేవాలయాలుగా నిర్మించబడినవి. అయితే ఈ దేవాలయ ఇంజినీరింగ్ ప్రతిభ అంతగా మెరుగు పడలేదు.




### 5.1.2.3 డియోగర్ దేవాలయము క్రీ.శ. 6వ శ.

ఈ దేవాల్లయాలు ఝాన్సి ప్రాంతానికి దగ్గరలో నిర్మించబడిన దేవాలయాలు. దీనిలో దేవాలయ గర్భగుడిపై కప్పు భాగం ఎత్తైన నిర్మాణంతో చేపట్టబడినది. దేవాలయంలో ప్రదక్షిణకు వీలుగా కొంత రహదారి మార్గముతో నిర్మింపబడినది.

### 5.2.2.3 సోలంకి వాస్తు శైలి

ఈ వాస్తుశైలి దేవాలయాలను మరు - గూర్జర శైలి అని కూడా అంటారు. భారతదేశ పశ్చిమ ప్రాంతములో గుజరాత్, రాజస్థాన్ ప్రాంతాలలో సోలంకి పరిపాలకులచే అభివృద్ధి చేయబడి ఉన్నాయి. వీటి లక్షణాలు.

-దేవాలయ గోడలు వి ఆకృతులతో వుంటాయి.

-గర్భగృహం మండపంతో కలుపబడి వుంటుంది.

-వరండాలు అందమైన తోరణాలతో నిర్మించబడి వుంటాయి.

-ఈ దేవాలయాలలో మెట్లతో కూడిన నీటి కొలనులు ఉంటాయి.

-ఈ నీటి కొలనులో ఇతర విగ్రహాలు అమర్చబడి ఉంటాయి .

-ఈ దేవాలయాలు ప్రధానంగా ఇసుకరాయితో మార్బుల్స్‌తో ఉంటాయి.

-ప్రధానంగా దేవాలయాలు తూర్పు ముఖాలుగా వుంటాయి.

**ద్రవిడ దేవాలయ వాస్తునిర్మాణము**

ఏవిధంగానైతే ఉత్తర భారత దేశంలో నగర వాస్తుశైలి అభివృద్ధి చెందినదో, దక్షిణ భారత దేశంలో మరొక ప్రత్యేక వాస్తుశైలి అభివృద్ధి చెందినది. దక్షిణ భారతదేశంలో దేవాలయ వాస్తుశైలి నిర్మాణాలు పల్లవ రాజైన మహేంద్రరవర్మతో ప్రారంభమైనవి. అయితే పల్లవులు, వివిధ రాజులు వివిధ రకాలుగా దేవాలయాలను నిర్మించారు. ఈ అభివృద్ధిని 4 దశలుగా విభజించవచ్చు .




5.3.1

**a) మహేంద్ర శైలి:**

పల్లవుల వాస్తు నిర్మాణములో ఇది మొదటి దశ. మహేంద్రవర్మ కాలంలో గుహాలయాల నిర్మాణం జరిగినది. ఇతని కాలంలో నగర శెలి వలె మండపము అంటే కేవలం సమావేశగది. కాని పల్లవుల వాస్తుశెలిలో దేవాలయాలే మండపాలుగా ప్రసిద్ధికెక్కినవి.

**5.3.2 б) నరసింహ శైలి:**

ఈశైలి దక్షిణ భారతదేశంలోని దేవాలయ వాస్తు నిర్మాణంలోన రెండవదశ. గుహాలయాలు అందమైన శిల్పాలతో నిర్మించబడినవి . పల్లవ రాజైన నరసింహవర్మ కాలంలో మండపాలు రథములుగా విభజింపబడినవి. మహాబలిపురంలోని పంచ పాండవుల రథాలలో పెద్దది ధర్మరాజు రథం కాగా ద్రౌపది రథం అతిచిన్నది.



**5.3.3 c) రాజసింహశైలి:**

మూడవ దశకు చెందినది రాజసింహశైలి. రాజసింహుని కాలంలో గుహాలయాల స్థానంలో నేలమీద దేవాలయ నిర్మాణం ప్రారంభమైనది.

**ఉదా:** మహాబలిపురంలోని తీరదేవాలయం, కంచిలోని కైలాసనాథ దేవాలయము .



**మహాబలిపురంలోని తీర దేవాలయం**

**5:3.4 d) నందివర్మ శైలి**

పల్లవుల కాలంలోని నిర్మాణాలలో నాల్గవ శైలికి సంబంధించినది నరదివర్మశైలి. దేవాలయాలు చిన్నవిగా నిర్మించబడినవి. ఈ దేవాలయాలు దాదాపుగా ద్రావిడ వాస్తు నిర్మాణానికి దగ్గరగా ఉన్నవి.

పల్లవుల తరువాత చోళుల కాలంలో అభివృద్ధి చెందిన ద్రవిడ వాస్తుశైలి నిర్మాణాలు. ఇది దక్షిణ భారత దేశంలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నది. తరువాత కాలంలో ఈ ప్రాంతంలో వేసర, నాయక, విజయనగర శైలి అభివృద్ధి చెందినవి.

**5.4 నాయక వాస్తుశైలి.**

నాయక వాస్తుశైలి నాయక రాజుల కాలంలో అభివృద్ధి చెందినది . ఈ శైలి క్రీ.శ. 16-17 శతాబ్ధాలలో కొనసాగినది. దీనినే మధుర శైలి అని కూడా అంటారు. ఇది ద్రవిడ శైలిని చాలావరకు పోలిఉండి విస్తృతంగా ఉంటుంది. ఈ శైలిపై ఇస్లాం ప్రభావం కనబడుతుంది.

**చోళుల శైలి**

చోళుల కాలంలో దక్షిణ భారతదేశంలో వందల సంఖ్యలో దేవాలయాలు నిర్మించబడినవి. ఈ దేవాలయాలన్ని అంతకు ముందు ఉన్న పల్లవుల రీతిలోనే కొనసాగుతూ కొన్ని ప్రత్యేకతలను సంతరించుకున్నవి. అందువల్ల ఈ శైలిని ద్రవిడ వాస్తు శైలి అని పిలుస్తారు.

**దీని ముఖ్య లక్షణాలు**

-ఈ శెలిలో దేవాలయ ప్రహరీ గోడలు ఎత్తైనవిగా ఉంటాయి .

- దేవాలయ ముందు భాగము ఎత్తైన ద్వారము 'గోపురం' పేరుతో నిర్మించబడి ఉంటుంది.

-దేవాలయ ప్రాంగణంలో పంచాయతి శెలి ప్రకారంగా చిన్న చిన్న దేవుళ్ళ విగ్రహాలు వుంటాయి.

-గర్భగుడి పైన నిర్మించిన గోపురం పిరమిడ్ ఆకారంలో వుంటుంది. దీనిని విమానము అంటారు.

-గోపురం పై భాగంలో శిఖరం ఉంటుంది. ఇది నగర శెలిలో కలశం వుంటుంది..

-ఈ శెలిలో ప్రధాన దేవాలయ పైకప్పు మీద వాలిన విమానాలు ఉంటాయి. ఇతర విగ్రహాల పై కప్పులుండవు.

-దేవాలయంలో మండపం అంతరాళంతో గర్భగుడికి కలపబడి వుంటుంది.

-గర్భగుడికి బయట ఇరుప్రక్కల ద్వార పాలకులుంటారు.

-దేవ్వాలయ లోపలి భాగంలోని కోనేరు లేక జలాశయం ఉండటం ద్రవిడ దేవాలయ వాస్తుశెలికి ప్రత్యేకత.

**ఉదా:** తంజావూరులోని బృహదీశ్వరాలయము. గంగైకొండ చోళపుర దేవాలయాలు



**తంజావూరులోని బృహదీశ్వరాలయం**

చోళుల దేవాలయ వాస్తుశైలిలో మరొక ప్రత్యేకత దేవాలయాలు శిల్పాలతో అలంకరించబడి ఉండటం.

- ఎత్తైన ప్రాకారములు, విశాలమైన వరండాలు, విశాలమైన గర్భగుడి

-ఎత్తైన గోపురములను నాయకరాజులు అనుసరించిరి. మధురెలోని మీనాక్షి దేవాలయ గోపురం ప్రపంచంలోనే ఎత్తైన గోపురం.



**మధుర మీనాక్షి గోపురం**

ఉదా. మధురెలోని మీనాక్షి దేవాలయము

**వేసరి వాస్తుశెలి**

దీన్నినే కర్నాటక వాస్తుశెలి అని కూడ పిలుస్తారు. ఈ శెలి క్రీ.శ 6వ శతాబ్ధంనుండి కనిపిస్తుంది . ముఖ్యంగా పశ్చిమ లేక బాదామీ చాళుక్యుల కాలంలోదక్షిణ భారత దేశంలో బాగా కన్పిస్తుంది . ఈ శెలిలో వాస్తుకు ఉత్తర భారత దేశానికి చెందిన నగర వాస్తు + దక్షణ భారత దేశానికి చెందిన ద్రవిడవాస్తు రెండు కలగలసిన విగ్రహ లక్షణాలు కనిపిస్తాయి .

**దీని ముఖ్య లక్షణాలు:**

-విమాన గోపురమునకు మరియు మండపమునకు ప్రాధాన్యత ఇవ్వడం.

-స్తంభాలు, ద్వారాలు, పైకప్పు లోపలి భాగము వివిధ ఆకృతులతో చక్కగా చెక్కుబడి వుంటుంది.

**ఈ వేసర వాస్తు శైలిని బాగా అనుసరించిన రాజవంశాలు:**

-పశ్చిమ మరియు కళ్యాణి చాళుక్యులు

-రాష్ట్రకూటులు ఉదా: ఎల్లోరాలోని కైలాసనాధ్ దేవాలయము

-హోయసాలులు ఉదా: హాళిబేడు, బేలూరు మొదలగు ప్రాంత దేవాలయాలు.

-ఉత్తర భారత దేశానికి చెందిన నగర వాస్తుశైలిని అనుసరిస్తూ దేవాలయ పైభాగంలో శిఖరం ఉంటూ చతురస్రాకార వేదిక కలిగి ఉంటుంది..

-దక్షణ భారత దేశానికి చెందిన ద్రవిడ వాస్తుశైలిని అనుసరిస్తు వివిధ ఆకృతులు, శిల్పాలు, విమానము లేదా వేసర శిఖరాలను కలిగి వుండటం.

**ఉదా:** దంబల్‌లోని దొడ్డ బస్సప్ప దేవాలయము, ఐహోల్, బాదామిలోని దేవాలయాలు.

**విజయనగర వాస్తు శైలి**

విజయనగర రాజులు ప్రధానంగా వీరి రాజధాని హంపి పరిసర ప్రాంతాలలో దేవాలయాలను విస్తృతంగా నిర్మించారు. వీరి నిర్మాణంలో చోళ, హోయసాల, చాళుక్యుల వాస్తుశైలి పోలికలు కలిసి ఉంటాయి. ఇంతేకాక వీరిపై బీజాపూర్ ఇస్లామిక్ ప్రభావం కూడా కనబడుతుంది. వీరి వాస్తు శైలి లక్షణాలు-

-దేవాలయ ప్రాకారాలు ఎత్తు గా ఉండి అవి వివిధ డిజైన్లతో మలచబడి వుంటాయి.

-ఒకవైపు మాత్రమే వుండే గోపురములు నాలుగు వైపుల నిర్మించబడినవి.

-ఏకశిలా రాతి స్తంభాలు

-సాధారణంగా స్తంభాలన్ని పూరాణ గాథలతో చెక్కబడి వుంటాయి.

-ప్రతి దేవాలయంలో అనేక మండపాలు వుండటం, దేవుడి కళ్యాణం కొరకు విశాలమైన కళ్యాణ మండపము ఉంటుంది.

-దేవాలయ పరిసర ప్రాంతంలో మతేతర భవనాలు ఉండటం.

- దేవాలయం సరిహద్దు ప్రాకారాలను కలిగి ఉండుట.

**ఉదా:** విఠలా స్వామి దేవాలయాల సముదాయము, లోటస్ మహల్, హంపిలోని విరూపాక్ష, రఘునాథ దేవాలయాలు.

**హంపిలోని విఠలస్వామి ఆలయం**



## హోయసాల వాస్తు శెలి

హోయసాలులు మైసూరు (కర్నాటక) పరిసరప్రాంతాలలో తమదైన రీతిలో దేవాలయ వాస్తుశెలిని అనుసరించారు. దీనినే హోయసాల వాస్తుశెలి అని అంటారు. వీరి దేవాలయాలు హలిబేడు, బేలూరు, శృంగేరిలో కనిపిస్తాయి. వీరి దేవాలయాలు వాస్తుశెలిలోని ముఖ్య లక్షణాలు-

- దేవాలయంలోని ప్రధాన గుడి చుట్టూ అనేక విగ్రహాలు ఏర్పరచబడి వుండట.

- పంచాయితీ శెలి వలె శిలువ ఆకారంలో కాక, నక్షత్ర ఆకారంలో దేవాలయాలు నిర్మించబడి ఉంటాయి. దీనినే 'స్టెల్లేటి పద్ధతి' (Stellate Plan) అని అంటారు.

-దేవాలయంలో నునుపైన రాళ్ళను ఉపయోగిస్తారు.

-దేవాలయ లోపలి, బయటి గోడలు విపరీతంగా శిల్పాలతో చెక్క బడి, విగ్రహాలు నగలను ధరించి ఉండటం దీని ప్రత్యేకత

-దేవాలయ నిర్మాణం ఎత్తైన వేదికలపై జరిగింది. దీనిని 'జగతి శైలి ' అని అంటారు.

-గోడలు, మెట్లు దేవాలయ ఆకారం ప్రకారంగా వంపు కలిగి వుంటాయి .

**ఉదా:** సోమనాథంలోని చెన్నకేశవ దేవాలయం.

### 5.9పాల మరియు సేన దేవాలయ వాస్తు శైలి

క్రీ.శ. 8-12 శతాబ్ధాల మధ్య కాలంలో బెంగాల్ ప్రాంతంలో వచ్చిన దేవాలయ వాస్తుశైలిని పాల మరియు సేన వాస్తు శైలి అంటారు. పాలవంశ రాజులు ప్రాథమికంగా 'మహాయాన బౌద్ధ' మతస్తులు. అయినా హిందూమతాన్ని ఆదరించి దానిని పోషించారు . పాల వంశ రాజులు అనేక విహారాలను, చెత్యాలను, స్థూపాలను నిర్మించారు. సేన వంశ రాజులు అనేక హిందూ దేవాలయాలను నిర్మించారు. వీరు బౌద్ధ సంస్థల నిర్మాణాలు చేశారు. అందువల్ల వారి దేవాలయ నిర్మాణంలో బౌద్ధ వాస్తు ప్రభావం కనిపిస్తుంది. వీరి వాస్తుశైలిలోని ముఖ్య లక్షణాలు-

-వెదురు బొంగులతో నిర్మించుకున్న గుడిసెల ఆకారంలో వీరి దేవాలయాల పైకప్పు వంపు తిరిగి లేక వాలి ఉంటుంది.

- దీనిని ' బంగ్లారూఫ్' అంటారు.

-దేవాలయ నిర్మాణంలో కాల్చిన ఇటుకలు, కుళ్లిన మట్టి కలిపి టెర్రకోట ఇటుకలతో నిర్మాణం జరిగింది.
-శిఖర భాగం ఎత్తుగా ఉంటూ ఒరిస్సా దేవాలయాల మాదిరిగా పైభాగం చివర అమలికం ఉంటుంది.

-రాళ్ళతో చెక్కిన విగ్రహాలు ఉంటాయి

**ఉదా:** బరకార్‌లోని సిద్ధేశ్వర మహాదేవ దేవాలయము

**6. పురాణ ఆస్తికత్వం**

క్రీ.పూ. 1వ శతాబ్ద కాలంలో వాసుదేవుడిని కృష్ణుడుగా భావించి, యజ్ఞయాగాదులు, క్రతువులు మొదలగునవి లేకుండా కేవలం ప్రార్థించే వారిని ప్రత్యేకంగా ' భాగవతులు' అని పిలచినారు. కొంత కాలం తరువాత పశుపతిని ప్రార్థించిన వారిని పాశుపతులు' అని పిలిచేవారు.

**వైష్ణవము :**

వైష్ణవ మత భక్తిలో ' పంచరాత్ర ' అనే ఒక సిద్ధాంతము ప్రారంభమైంది. ఈ సిద్ధాంతం ప్రకారం ( ఐదు రాత్రులు) వాసుదేవ-కృష్ణుడిని విశ్వసంబంధమైన దేవుళ్ళుగా చిత్రీకరించారు. వీరేకాక వీరికి ఒక కుటుంబం వుంటుందని, వారందరు విశ్వదేవతులుగా భావించారు. ఈ పంచరాత్ర సిద్ధాంతం ప్రకారంగా 5గురు కుటుంబ సభ్యులు 5 అవతారాలుగా భావింపబడ్డారు .

1) వాసుదేవుడు విష్ణువుతో పోల్చబడినాడు

2) సంకర్షణ - బలరాముడు -(కృష్ణుడి అన్న) (పకృతి సంబంధమైన దేవుడు.

3) కృష్ణుడు - వాసు దేవునిగా (మాయాశక్తి)

4) ప్రద్యుమ్నుడు - మనస్సు లేక జ్ఞాన చింత (కృష్ణుని కుమారుడు)

(5) అనిరుద్ధుడు - అహంకారంతో ( కృష్ణుని మనుమడు) గుర్తింపబడినారు.

పంచ తంత్ర పద్ధతిలో సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధులు కేవలం దైవత్వమేకాక, దేవుళ్ళుగా కూడ భావింపబడినారు. వీరు తొలి భాగవతులుగా కూడా భావింపబడినారు . అంటే వీరే ఒకరిగా - మరియు అనేక రకాలుగా చూడబడినారు . ఈ పంచ తంత్ర సిద్ధాంతము, వ్యూహము మొదట కాశ్మీరులో మొదలైనది. తరువాత దీని పరిణామ క్రమము తమిళనాడులో జరిగినది. తొలి భాగవతులు భక్తి విషయాల గురించి భగవద్గీతలో వివరించబడలేదు.

భగవద్గీతలో కృష్ణుడు తాను గొప్ప దేవుడనని, తనకు అతీంద్రియ శక్తులు ఉన్నాయని, సమస్త జీవకోటిలో ఉన్న అన్ని ప్రాణులలో తాను వున్నాడని, తాను దుఃఖము సముద్రములో మునిగి వున్న వారిని కాపాడగలనని, తనను.. భక్తితో ఎవరైతే దగ్గరకు చేరువ అవుతారో వారిని కాపాడగలనని, అర్జునునికి బోధించినాడు. అర్జునుడు మానవ మాత్రుని వలే సావధానంగా వింటాడు. అర్జునుడు కుష్టుడిని ఒకస్నేహితునిగా, తండ్రిగా, ప్రేమికుడిగా, ప్రియుడిగా భావిస్తాడు. కాబట్టి తొలి రోజులలో భక్తిలో ప్రేమ కంటే గౌరవము కనబడుతుంది. తరువాత కాలంలో భగవంతుని పట్ల భక్తునికి భక్తునిపట్ల భగవంతునికి అనిర్వచనీయమైన, అవిభాజ్యమైన ప్రేమ ఏర్పడుతుందిఈ పద్దతి మనకు తమిళనాడులో విపరీతంగా జరిగినట్లు తెలుస్తుంది.

తామర భక్తులు విష్ణువు యొక్క అవతారము, మాయ మహిమలు, గొప్పతనమును దేశమంతటట తిరిగి ప్రచారము చేయాలనుకున్నారు. వీరినే ఆళ్వారులు అన్నారు. ఇదే పద్ధతిలో శివ భక్తులు అనుసరించినారు . దీనిని నయనార్లు అంటారు. వీరి రచనలే భారత దేశ మత సాహిత్యంలో గొప్పవి. ఈ విష్ణు తత్వానికి ప్రతీకగా రామానుజాచారుడు నిలబడెను. శివ తత్వానికి శంకరాచార్యులు కనిపిస్తారు.

**సారాంశము**

భారతదేశంలో ఆలయాల నిర్మాణం బౌద్ధ, జైన మతాల నుండి గ్రహించినప్పటికీ గుప్తుల కాలంలో హిందూ దేవాలయల అభివృద్ధి చెప్పుకోదగ్గది. హిందూ దేవాలయ నమూన కాలమాన పరిస్థితుల ప్రకారంగా దశ,దశలుగా అభివృద్ధి చెందింది. వీటికి తోడు దేవాలయ నిర్మాణంలో, శైలి, రీతులు(styles) గొప్పగా వెలసినవి. ఈ దేవాలయాల అభివృద్ధి, అందము, నైపుణ్యం మొదలగు వాటికి భూమిక పురాణ అస్తికత్వం. విష్ణువు, శివుడు అనే భావనలు ముఖ్యంగా విష్ణుభక్తి, ఆ తత్వాన్ని ప్రచారం చేయటానికి అళ్వారులు వారి ప్రకారంగా దేవాలయాలు తయారైనవి.

మాదిరి ప్రశ్నలు

I. వ్యాస రూప ప్రశ్నలు

1. భారతదేశ హిందూ దేవాలయాల వాస్తు దశలను వివరించుము.

2. భారతదేశ హిందూ దేవాలయ రీతులను తెలియచేయుము.

3. పురాణ అస్తికత్వం ప్రాధాన్యతను తెలియ చేయుము.

II. సూక్ష్మ రూప ప్రశ్నలు

1. కైలాసనాథ దేవాలయము

2. విమానం

3. విజయనగర శైలి

9.ఉపయుక్త గ్రంథాలు


| | |
|---|---|
| 1. Basham, AL | The Worder that was India |
| 2.Mahajan, V.D. | History of India vol. I |
| 3. Kosambi, D.D. | An Introductory Outline of Indian History |
| 4.Roop Arora, K. | The Guptas in Indian History |
| 5. Thapar, R | History of India, Vol.1 |


Dr. K. శ్రావణ్ కుమార్